# ప్రజ్ఞాయుగ సమాజం ఎలా ఉంటుంది

నేను భవిష్యత్తుయొక్క Flash ను చూశాను. అది ఒక గొప్ప యుగంగా చూశాను. నా కల్పనలో రాబోయే యుగము ప్రజ్ఞాయుగము. ప్రజ్ఞ అనగా దూరదర్శి, వివేకశీలత కలిగిన వ్యక్తుల సముదాయము, ఇప్పుడు కన్పిస్తున్న లోభ మోహవశులై, కూడబెట్టుకొనుట, పరస్పర వేర్పాటు ప్రవృత్తులు, రాబోయే కాలంలో ఒక చేదు స్మృతివలె మిగిలిపోతుంది. ప్రతి వ్యక్తి ఒక ఆదర్శ ప్రమాణమై (Unit) ప్రతికుటుంబం అటువంటి వ్యక్తుల సముదాయమై, ఆదర్శసమాజానికి ఒక అవయవముగా రూపొందుతుంది. అందరి ఆలోచనలు ఉచ్ఛస్థాయిలో ఉంటాయి. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత లాభం చూడకుండా సామూహిక హితము కోసము ఆలోచిస్తారు.

ప్రజ్ఞాయుగంలోని ప్రతివ్యక్తి సామాజిక నీతి - మర్యాదలకు ప్రాముఖ్యమిస్తాడు. మానవ సహజమైన విలువలను, సమాజవ్యవస్థను భంగపరిచే ఏ పనీచేయడు. శిష్టాచారము, సౌజన్యము, పరస్పర సహయోగము, త్రికరణ శుద్ధి, నిశ్చలంగా ఉండగల్గుట, అతని జీవితానికి గీటురాళ్ళుగా ఉంటాయి.

ప్రజ్ఞాయుగంలో ప్రతిగృహం, భూమిమీద స్వర్గంవలె స్నేహ, సద్భావ, ఉత్సాహ, ఉల్లాసాలతో నిండి వుంటుంది. ప్రతికుటుంబ సభ్యుడు, శ్రమశీలత, సువ్యవస్థత (Organised), ఉదార, సహకారం, సుసంస్కార పూరితమైన సజ్జనత్వము అనే పంచశీలములు సుఖశాంతులకు ఆధారములని పరిపూర్ణంగా విశ్వసిస్తారు. ఒక సంయుక్త సంస్థగా అభివృద్ధి చెందించుటకు తమ వంతు పాత్రను నిర్వహిస్తారు తప్ప దొరికినది దొరికినట్టు తీసుకుపోదాం అనుకోరు.

ప్రజ్ఞాయుగంలో అందరూ సంతోషపూర్ణమైన, నీతివంతమైన ఉదార, సరళ, సౌమ్య జీవన పద్ధతిని కలసి మెలసి పంచుకొని, నవ్వుతూ, నవ్విస్తూ, జీవిస్తారు. అందువలన వారన్ని పరిస్థితులలోను, ఆనందోల్లాసాలతో నిండి ఉంటారు. అందరి శరీరాలు రోగరహితంగా, శాంతిమయ మస్తిష్కాలతో ఉంటాయి.

పైన నేను వ్రాసిన పంక్తులలో వ్యక్తి, కుటుంబ, సమాజము యొక్క ఆదర్శ సంరచన, ఒక Eutopia గా, ఒక కల్పన అని అనుకోవద్దు. ఒక ద్రష్టయొక్క రాబోయే దశాబ్దాలలో సాకారమయి తీరే ఒక భవిష్యవాణిగా తెలుసుకోండి. ఇది ఎవరు చేస్తారు? ఈ ప్రశ్న అంతముఖ్యం కాదు. ఉచ్ఛస్థరీయ భావనలు, బీజ రూపంగా ఉన్న ప్రతివ్యక్తీ పరోక్ష జగత్ సహకారముతో ప్రజ్ఞాయుగ అవతరణ కొరకు తమవంతు పురుషార్థము చేసి తీరుతాడు. ఈనాడు అవరించియున్న కషాయ కల్మషాలు లోభ-మోహ బంధనాలు వారు త్వరలోనే తెంచేసుకుంటారు. ఇటువంటి తరం జన్మించినది, వికసింపబడుతుంది. నా సూక్ష్మీకరణ సాధన దానికి అవసరమైన పోషణ ఇవ్వడానికి వినియోగింప బడుతుంది.

Printed & Published by Editor P. SITA RAMUDU, SWARNAYUGAMU, Gayatri Building Constructions, Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, BHIMAVARAM, W.G. Dist. Pin - 534 202.

రూ. 30-00

రు. 6/-

# స్వర్ణయుగము

## వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక



సంపుటి - 2    ఫిబ్రవరి, 1998    సంచిక - 1



**కుసంస్కారాలను కూకటివేళ్ళతో పెకిలింప**
**మీ నిద్రలోకి నన్ను రానివ్వండి బిడ్డలార!**
**నా అలకను మీరు గుర్తించకపోతే**
**పంచ వీరభద్రులు మీ పనిపడతారు జాగ్రత్త !**



## విషయసూచిక


1. స్వర్ణయుగము — 1
2. సంపూర్ణ సమర్పణే నిజమైన కుండలినీ జాగరణ - డా॥ ఎం. శ్రీరామకృష్ణ — 2
3. హనుమంతుడు, అర్జునుడు, వివేకానందుల స్థాయికి ఎదగండి - డా॥ ఎం. శ్రీరామకృష్ణ — 9
4. సూర్య విద్యా కేంద్రానికి నాందీ ప్రస్తావన -డా॥ ఎం. శ్రీరామకృష్ణ — 15
5. సాధకులకు అతి ముఖ్యమైనది నిద్రాస్థితి - డా॥ ఎం. శ్రీరామకృష్ణ — 17
6. న్యూస్ లెటర్ (4 పేజీలు అనుబంధం)



From :-
P. SITA RAMUDU, ☏ 231755.
8-3-5, R.T.C. Depot Back Road,
BHIMAVARAM - 534 203.


స్వర్ణయుగము

### చందా వివరములు

| | | | |
|---|---|---|---|
| 6 నెలలకు | - | 60-00 | (రూ. 30/-లు విలువజేసే 2 పుస్తకాలతో) |
| సంవత్సరము | - | 120-00 | (రూ. 60/-లు విలువజేసే 4 పుస్తకాలతో) |

(పోస్టు ఖర్చులతో కలిపి)


ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా
పి. సీతారాముడు
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202 - ప॥గో॥ జిల్లా.


# స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారములు,

## నూతన వరవడితో స్వర్ణయుగము పత్రిక

పత్రికను ప్రారంభించి ఒక సంవత్సరము పూర్తయి రెండవ సంవత్సరములోకి అడుగిడుతున్న సందర్భముగా ఒక క్రొత్త విధానములో పత్రికను అందించటానికి ప్రయత్నము చేస్తున్నాము. ప్రస్తుతము 40 పేజీలతో వస్తున్న పత్రిక మరియు 4 పెద్ద సైజు పేజీల న్యూస్ లెటర్‌ను కలిపి 28 పేజీలకు (24+4) తగ్గించి ప్రతీ 3 నెలలకు ఒక ప్రత్యేక అంశంపై సుమారు 120 పేజీల పదిహేను రూపాయలు విలువ జేసే పుస్తకాన్ని అందిస్తే ఇంకా ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది అనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ విధానం వలన కలిగే ప్రయోజనాన్ని ఆలోచించినట్లయితే, వివిధ అంశాలపై ఉదాహరణకు గాయత్రీ విద్య, కుండలినీ జాగరణ విద్య, శ్రీవిద్య, యజ్ఞవిద్య, సూర్య నమస్కారాలు, దత్త ప్రదక్షిణాలు, సీక్రెట్ డాక్ట్రిన్, భగవద్గీత, వేదాలు మొదలైన వాటిపై వివిధ చోట్ల, వివిధ సందర్భాలలో మాష్టారు అందించిన జ్ఞానాన్ని క్రోడీకరించి ఒక్కొక్క అంశాన్ని సమగ్రంగా మనం అర్థం చేసుకునే అవకాశం ప్రతి 3 నెలలకు ప్రత్యేకంగా వచ్చే ఈ పుస్తకం వలన వీలవుతుంది.

ఈ విధానంలో భాగంగా గాయత్రీ విద్యపై మొదటి పుస్తకము మార్చి సంచికతోపాటు అందించబడుతుంది. పరిజనులు ఈ విధానం వలన కలిగే ఉపయోగాన్ని గుర్తించి ఆదరించవలసినదిగా కోరుచున్నాము. 400 మంది చందాదారులతో పత్రికను నడపటం ఆర్థికంగా ఎంత ఇబ్బందికరమో పరిజనులు గ్రహించి రంగుల కవరు పేజీ విషయంలో పడిన రాజీని అర్థము చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. మనందరి యొక్క సమిష్టి కృషితో చందాదారులను అతి వేగంగా పెంచుకుని, అతి త్వరలో స్వర్ణయుగము పత్రికను తిరిగి స్వర్ణిమ కాంతులతో వెలిగేటట్లు చేయటానికి ప్రయత్నం చేద్దాం.

భారతీయ సంస్కృతీ ప్రాభవాన్ని తిరిగి ప్రపంచం నలుమూలలా చాటి చెప్పాల్సిన ఆవశ్యకతను గుర్తించి, కుండలినీ జాగరణ విద్యలాంటి అపురూప, అత్యద్భుత విద్యలను కూడ సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో మాష్టారు ఇస్తున్న జ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ఈ రెండు సంవత్సరాలలో ఆధ్యాత్మిక జగత్తులో జరుగుచున్న విప్లవాలలో భాగస్వామ్యము వహించటానికి తీవ్ర కృషి చేద్దాము.

**జై మహాకాల్ - జైజై మహాకాల్**

# సంపూర్ణ సమర్పణే నిజమైన కుండలినీ జాగరణ

(13-1-98న కాకివాయిలోని శ్రీ హంస రామ ఆశ్రమములో సంక్రాంతి సందర్భంగా)



## గురువుల అనుగ్రహానికి ఇది ఒక పెద్ద నిదర్శనం

గురువు కంటె గురునామము యొక్క శక్తి గొప్పదని చెప్తూంటారు. గురునామము కంటే ఆ గురువుతో కలిసి మెలిసి తిరిగిన వ్యక్తుల సాంగత్యం ఇంకా గొప్పదంటారు. మన అదృష్టం కొద్దీ ఈనాడు మన మధ్య వెంకయ్యస్వామిగారితో కలిసి మెలిసి తిరిగి ఆయనను పూర్తిగా జీర్ణించుకున్నటువంటి మహానుభావుడు మాకాని వెంకట్రావుగారు మన దగ్గరే ఉన్నారు. వెంకయ్యస్వామి జీవితచరిత్ర మనలో చాలా మంది పారాయణ చేస్తూ ఉంటాం. ఆ పుస్తకం వ్రాసినాయన, వెంకయ్యస్వామి ఆశీస్సులతోనే ఆయనకి చూపించి, ఆయన పూర్తిగా అందులోని సంఘటనలు పూర్తిగా కరెక్టే అని accept చేసింతర్వాత దాన్ని పబ్లిష్ చేసినటువంటి పుస్తకం అది. మీరు చదివే ఉంటారు మీలో చాలా మంది. ఆయన మన మధ్య ఇప్పుడు ఉన్నారు. మన అదృష్టం. ఇప్పుడు చేస్తోన్నటువంటి సాధనకి గురువుల అనుగ్రహం ఉన్నది అన్నదే ఈ సంఘటన ఒక పెద్ద నిదర్శనం.

## గురుస్థానంలో మీ గురుమూర్తిని సుస్పష్టంగా ప్రతిష్ఠించుకోండి

కళ్ళు మూసుకోండి. నడుం నిటారుగా ఉంచుకొని గురుస్థానంలో గురుమూర్తిని ప్రతిష్ఠించుకోండి. నిన్న నేను మీకు చెప్పాన్నేను. అంతర్యాత్ర. అంతర్యాత్ర చాలా ముఖ్యం. అది సాధించలేకపోతే ఇంక ఎంత పెద్ద సాధనయినా వేస్ట్. సాధించగలుగుతే గురుమూర్తిని మన గురుస్థానంలో ప్రతిష్ఠించుకుంటే చాలు. మన జీవితాలు మారిపోతాయి. దానినే అనేక పేర్లతో మనం పిలుస్తాం. మౌనం అంటాం, పరబ్రహ్మం అంటాం. సదా శివుడు అంటాం. తాంత్రిక భాషలో చెప్పుకోవాలీ అంటే కుండలినీ అంటాం. అది. బాహ్య జగత్తులో లక్షలాది కాంతి సంవత్సరాలు మనం ప్రయాణం చేయగలిగే స్థితికి ఎదిగాం. లక్షలాది కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నటువంటి గ్రహాలను, నక్షత్రాలను, గ్రహమండలాలను మనము గమనించుకోగలుగుతున్నాం. అంత



లోతుగాను మన యాత్ర అంతర్ముఖంగా వెళ్ళాలి. అది గుర్తుంచుకోండి ఈ రెండు రోజుల్లో. అంత లోతుల్లోకి వెళ్ళాలి మీరు. బాహ్య జగత్తులో లక్షలాది కాంతి సంవత్సరాలకి ఎలాగు వెళ్ళగలుగుతున్నామో అదే విధముగా మన అంతర్యాత్ర, అంతఃకరణములో, గురుస్థానములో గురుమూర్తిని ప్రతిష్ఠించటము ద్వారా జరుగుతుంది. ఇక్కడ టైమ్ వేస్ట్ చేయకండి మీరు. అలిసిపోయాం మాష్టారు, అలిసిపోతేనే అది జరుగుతుంది. దాని కోసమే మిమ్మల్ని అలసట పెట్టేది. ఎంత అలుస్తే అంత గురుస్థానం దగ్గర ఆ గురువు తన సామర్థ్యాన్ని ఇవ్వగలుగుతాడు. విశ్రాంతి, శాంతి కష్టపడిం తర్వాతే. మీరు శాంతంగా ఉంటే మళ్ళా శాంతి ఎందుకు మీకు. ఉపయోగించుకోండి ఈ క్షణాలను. నిన్న చెప్పిన గురుస్థానములో (భృకుటి స్థానములోగాని, హృదయ స్థానములోగాని, హృదయ స్థానము అంటే ఎడమ వైపు కాకుండా అదే వరుసలో కుడి వైపున. ఏదో ఒక చోట మాత్రమే) మీ గురువుని ప్రతిష్ఠించుకోండే. దేవాలయాలలో విగ్రహ ప్రతిష్ఠాపన జరిగిన తర్వాత అక్కడ ఆ భగవంతుడే ఉన్నట్టు భావించి మనము కార్డులు వేసినా, కార్యక్రమాలు అచ్చు గుద్దించినా, చెప్తాం. వేంచేసియున్న, ఆ భగవంతుడి పేరు వ్రాస్తాం. ఆయనే అక్కడ ఉన్నట్టు. మీ గురుస్థానములో కూడ గురువుని సుస్పష్టంగా ప్రతిష్ఠించుకోండి. ఇంక ప్రతిష్ఠించుకున్న తర్వాత ఆయన అక్కడే ఉంటాడు. మళ్ళీ మళ్ళీ వేరుగా ప్రతిష్ఠించుకో అక్కర్లే. చూసుకుంటూ ఉండటమే. చూసినప్పుడల్లా ఆయనక్కడ కన్పించాలి మనకి. విగ్రహ ప్రతిష్ఠ జరిగిపోయిం తర్వాత చూస్తే విగ్రహం మనకి ఎలాగ కనిపిస్తుందో, మన గురుస్థానంలో ఆ గురువు మూర్తి స్పష్టంగా కన్పించాలి, చూడండి.

## ప్రపంచం యొక్క స్విచ్ ఆఫ్ - గురువు యొక్క స్విచ్ ఆన్

అంతర్యాత్ర. మర్చిపోండి బాహ్యప్రపంచాన్ని. ఈ అయిదు ఇంద్రియాలతో సంబంధించినటువంటి ప్రపంచమును మర్చిపోండి. ఇది మరుస్తే తప్ప అది రాదు. ఇక్కడ ఉండి అక్కడ ఉన్నాము అనుకునేటటువంటి భ్రాంతి మీకు లోను కాకూడదు. ప్రపంచాన్ని మర్చిపోండి. ప్రపంచము అంటే 5 ఇంద్రియాలతో ఉన్నటువంటి సంబంధము. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు. మర్చిపోండి వీటిని ద్దీ. స్విచ్ఛ్ ఆఫ్, ఆన్ చేసుకున్నట్టే. ప్రపంచము యొక్క స్విచ్ఛ్ ఆఫ్. గురువు యొక్క స్విచ్ఛ్ ఆన్. గురుస్థానములో సర్వజ్ఞుడైనటువంటి గురువు, బ్రహ్మ స్వరూపుడైనటువంటి గురువు, సర్వాంతర్యామి అయినటువంటి గురువు, విష్ణు స్వరూపుడైనటువంటి గురువు, సర్వసమర్థుడైన, సర్వశక్తిమంతుడైనటువంటి గురువు, రుద్ర రూపుడైనటువంటి శివస్వరూపుడైనటువంటి గురువుని దర్శించండి.

## మీ దగ్గరకి వస్తానని ఆతృతపడుతున్న గురువుని రానివ్వండి మరి

నిన్న చెప్పిన ఉదాహరణ మళ్ళీ మళ్ళీ గుర్తు చేసుకోండి. సినిమాలో మీరు ఎలా లీనమైపోతారో బాహ్య ప్రపంచాన్ని మరిచి, ఆ గురుమూర్తిని దర్శిస్తూ బాహ్య ప్రపంచాన్ని మర్చిపోండి. ఆయన లీలలు, ఆయన సామర్థ్యము దానికి సంబంధించిన ఏదైనా ఒక సంఘటన గుర్తు చేసుకోండి. మీకు నచ్చిన సంఘటన. ఇన్ని పుస్తకాలు చదివారు, ఇన్ని సంఘటనలు చదివారు ఆ సంఘటనను నెమరేసుకుని ఆనంద భాష్పాలు రాల్చండి. అంత అద్భుతమైనటువంటి గురువు ఈనాడు తను ఆతృత కనిపిస్తున్నాడు, నేను మీ దగ్గరికి వస్తాను అని. మనం రానివ్వటం లే వాళ్ళని. ఏదో బాధ, ఏదో వ్యథ. మర్చిపోండి వాటిని. ఉంటాయి అవంతా, సముద్రంలో అలలు ఆగవు. అలల్ని మర్చిపోండి. సముద్రపు లోతుల్లోకి వెళితే ఏ అలా ఉండదు. ఆ గురువు యొక్క సర్వసమర్థత, మూకం కరోతి వాచాలమ్, పంగుం లంఘయతే గిరిం యత్కృపా తమహం వందే పరమానంద సద్గురుం. మాటలు రాని వాడికి మాటలు ఇవ్వగలడు. కాళ్ళు లేని వాడిచేత కొండలు దాటించగలడు. మరి దాటించనివ్వండి. మీ చెయ్యి ఆయనకి ఇచ్చేయ్యండి. మీ బదులు మీ ద్వారా ఆయనని,పని చేయనివ్వండి. అయిదు ఇంద్రియాలు ఆయన కిచ్చేయ్యటమే షట్చక్రజాగరణ.

# మూలాధారము

## గురువుకు ఏంకావాలో అదే వాసన చూద్దాం

మూలాధారము, నాసిక ఆయనికిచ్చేస్తాం. మూలాధారం దగ్గర తేజోవంతమైనటువంటి వంటి బిందువు. మీ నాసిక గురువు కర్పించండి. ఇక మీరు ముక్కును ఉపయోగించుకోకండి. గురువు మీ ముక్కును ఎలా ఉపయోగించుకుంటాడో అలా ఉపయోగించుకోనివ్వండి. మూలాధారం దగ్గర అద్భుతమైనటువంటి జ్యోతిర్మయ బిందువు. మీ ఇష్టం వచ్చిన రంగులో ఆలోచించుకోండి. హాయిగా, మనమేమీ యుద్ధం చేయటం లేదు. హాయిగా గురువు యొక్క సన్నిధానంలో సహజీవనం చేస్తున్నాం. ఏ టెన్షన్లు వద్దు. పృథ్వీతత్వము, మన స్థూల శరీరము. మూలాధారము పృథ్వీ తత్వానికి సంకేతము. మూలాధారము వాసనలకి సంకేతము. గురువు కర్పణ చేసేయ్యండి. ఇచ్చేయ్యండి గురువుకి. డొనేట్ చేసేయ్యండి గురువుకి, శరీరాన్ని మూలాధార చక్రము ద్వారా వాసనలను, గంధమును, నాసికను ఇచ్చేయండి గురువుకి. ఆయనకేం కావాలో అదే వాసనను చూద్దాం. మన సుఖం గురించి, మన గురించి, ఈ క్షణం నుంచి ఇంక ఆలోచించటం మానేద్దాం మనం. కొన్ని జన్మలబట్టి మనం ఆలోచిస్తున్నాం. ఇంక చాలు. ఆ సాహసం ఉన్నటువంటి వీరులకి ఇదే ఆహ్వానం.

## మన వాసనలు సంబంధ బాంధవ్యాలు గురువుకి ఇచ్చేయండి

ఉంటుంది, కుటుంబాలు అవీ. ఎన్ని జన్మలబట్టి ఎన్ని తల్లులున్నారో, ఎన్ని తండ్రులున్నారో, ఎంత మంది కొడళ్ళున్నారో, ఎంత మంది అత్తలున్నారో, ఎంత మంది మావలున్నారో, ఎంత మంది తమ్ముళ్ళున్నారో, ఎంత మంది అక్కలున్నారో మనకి. ఎంతసేపు వాటన్నిటిని మన నెత్తి మీద వాసనల్ని మూట కట్టుక్కూర్చుంటాం. వదిలేయండి వాటిని. వదిలేసి ఎక్కడికి పారిపోనక్కర్లే. మీ శరీరాన్ని, మీ మూలాధారాన్ని, ఈ శరీరమే మనకు ఆధారము, పృథ్వీతత్వము. మన వాసనలు, సంబంధ బాంధవ్యాలు ఇచ్చేయండి గురువుకి. ఏం చేస్తాడు? ఆయనిష్టం. దాన్నే మనం ఎప్పుడూ గూడ Nature is always right అంటాం. జరగనివ్వండి, ఏం జరుగుతుందో. ఏమి జరిగినా అదే కరెక్ట్. ఏది జరుగుతోందో అదే కరెక్ట్. గురువు సర్వజ్ఞుడు. అంటున్నాం మనం. గురువు సర్వజ్ఞుడు ఆయనకి మనం చెప్పటం ఏంటి? బాధగా ఉందా, బాధగా ఉంది అనుకోండి. అనుకోవటంలో తప్పులే బాధగా ఉంది అని. పారిపోకండి. ఎక్కడికెళ్తారు పారిపోయి? హృదయంలో, లేకపోతే మీ గురుస్థానంలో ఉన్న గురువు, సర్వాంతర్యామి అయినటువంటి ఆ సర్వసమర్థుడికి ఇంక ఇచ్చేయండి అంతా. అది నేర్చుకోండి, ఇవ్వటానికి చేయటం ఏముంది? పుచ్చుకోవాలంటే కష్టం కాని. ఇచ్చేయండి, మొత్తం. ఏదీ మీ దగ్గర ఉంచుకోకండి. ఏదీ, Nothing ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, ఆరోగ్య విషయాలు ఈ వాసనలన్నీ గూడ మూలాధారంలో వెలుగుతోన్నటువంటి ఆ దేదీప్యమానమైనటువంటి జ్యోతి బిందువులో, ఆ ధునిలో సమర్పణ.

## అంతా ఇచ్చేశాక ఆయన ఏం చేసుకుంటాడో మనకెందుకు?

ఇంక సమర్పణ చేశాక కూడ ఈ బాధలున్నాయి అంటే మీరు సమర్పణ చేయలేదు. ఇచ్చేశాం గురువుకి, ఇంక ఆయనేం చేసుకుంటాడో మనకెందుకు? ఎలా చేసుకుంటాడో మనకెందుకు? ఏమి చేస్తాడో మనకెందుకు? హాయిగా నిశ్చింతగా ఎక్కడ ఉండమంటే అక్కడ ఉంటాం. రాజభవనాలలో ఉండమంటే ఆనందించం. ముళ్ళ కంచె మీద పడుకోమంటే హాయిగా పడుకుంటాం. ఆరోగ్యంగా శరీరాన్నుంచితే ఓ.కె. అనారోగ్యంగా శరీరం ఉన్నా గూడ ఆయన పనికి వెనుదీయము. పడిపోతే, పనిచేస్తూ పడిపోతాం. ఏమీ ఫర్వాలేదు, ఒక జన్మ ఆ విధంగా గురువుకి అర్పించేసుకుంటే అంతకంటే అద్భుతమైనటువంటి పరిస్థితి మరి కాదు. సమర్పణ. వాసనల సమర్పణ మూలాదారం వద్ద.



# స్వాధిష్టానము

## మీలో ఉన్న భాగవత విత్తనాలను మహావృక్షంగా మార్చటానికి ఒప్పుకోండి

కొంచెం పైకె ఆ జ్యోతి బిందువుని స్వాధిష్టానం దగ్గరికి తెచ్చుకోండి. రుచి, జలతత్వము. జలము యొక్క లక్షణం ఏమిటి, విత్తనాలను పగలకొట్టి, విత్తనాలలో అంతర్గతంగా ఉన్నటువంటి చేతనా శక్తిని మహావృక్షంగా మారుస్తుంది. చిన్న చిన్న విత్తనాలను మహావృక్షాలుగా మారుస్తుంది. మనము కూడా మనలో ఉన్నటువంటి విత్తనాలను. మనలో ఉన్నటువంటి సుసంస్కారాలను గురువు అనెటటువంటి జలానికి అర్పిద్దాం. బ్రద్దలు కొడతాడు ఆ విత్తనాలను ఆయన. మహావృక్షంగా మారుస్తాడు. మరి తప్పదు, విత్తనం మహా వృక్షంగా మారటం బాధాకరమైనటువంటి ప్రోసస్సే. జన్మ నివ్వటం అనేది ఎప్పుడూ గూడ కొంచెము క్లేశముతో కూడినటువంటి పరిస్థితే. కాని అది ఎంత ఆనందంగా మనం దాని కోసం చూస్తాం తొమ్మిది నెలలు నుంచి? మిమ్మల్ని కూడ మీ గురువు ఆ కృపా జలధారలలో, జలతత్వములో కరుణాంబుధిలోఆయన ప్రేమ జలాలలో మిమ్మల్ని ముంచి మీలో ఉన్నటువంటి ఆ భాగవత విత్తనాలను మహావృక్షంగా అంకురింపచేయటానికి ఒప్పుకోండి మీరు. మారండి మీరు, ఓ మీరాబాయిలాగ మారండి. ఓ కబీరు దాసులాగ మీ జీవితాలు మలుచుకోండి. వాటిని ఆదర్శంగా తీసుకోండి. మీరు ఎంత సుఖంగా జీవిస్తున్నారు, అది ముఖ్యం కాదు. అనేక మంది భక్తుల చరిత్రలు, అనేక మంది గురువుల చరిత్రలు మీకు ఆదర్శంగా ఇలాగ జీవించండి అని చెప్తూ ఉంటే, మళ్ళీ మనం నాకే మొచ్చింది గురువు దగ్గరికి వెళ్తే? మీకేం రాదు గురువు దగ్గరికి వెళ్తే. పోతాయి అన్నీ. ఉన్నవి పోతాయి. పోగొట్టుకోండి. ఆ మహాంభుధిలో, ఆ జలప్రవాహంలో, ఆ కరుణ యొక్క ప్రవాహంలో కొట్టుకుపోండి. ఆపుకోకండి మీరు ఫ్రీ అయిపోండి. ఇక్కడైనా వదులుకోకపోతే ఎట్లా మీరు? హాయిగా ఏ భావావేశం వచ్చినా ప్రకటీకరించండి దాన్ని. ఆర్తిని, ఏమీ పర్వాలేదు, మనమందరము కూడ ఒక అద్భుతమైనటువంటి అంతర్యాత్రకి వెళ్తున్నాం. అంతర్యాత్ర ఎవరిది వాళ్ళదే. కలలు ప్రక్కవాళ్ళతో పంచుకోలేము. మీ అంతర్యాత్ర మీదే. మీరు పొందే గురువు అనుగ్రహం మీదే. ఎవ్వరూ అందులో పాలు పంచుకోలేరు. ఎవ్వరూ ఆపుకోకండి, ఏంటిట బాధ? ఇక్కడ కూడా ప్రక్కవాళ్ళు ఏమనుకుంటారో అనెటటువంటి ఆవేదన ఎందుకు? ఏవనుకుంటారు, అందరము కూడ ఆ గురువు చరణాలలో మన జీవితాలను పూర్తిగా అర్పించుకోవటానికి వచ్చిన వాళ్ళమే. అర్పించుకోండి. ఆ గురువు యొక్క కరుణ, ఆ గురువు యొక్క ప్రేమ, వర్షింపనివ్వండి మీ మీద, ఆ జలధారని. కళ్ళు తెరవకండి ఎవ్వరూ గూడ. ఏమి అయినా కళ్ళు తెరవకండి. లీనమయిపోండి, మీరొక్కళ్ళే ఉన్నారు ఇక్కడ. మీరూ, మీ గురువు గురుస్థానములో, నివేదన చేసుకోండి ఆత్మనివేదన.

## మీరు లేకుండా పోవటమే ఒక మహత్తరమైన సిద్ధి

స్వాధిష్టానము, మారండి మీరు గూడ మహావృక్షాలుగా, ఆ గురువు గర్వించాలి. గురువుని మించిన శిష్యులుగా ఎదుగుదాం మనమందరం కూడ. దానికి సంకల్పం తీసుకుందాం. అలలు మీద పడవ ఎలా తేలుతుందో గురువు అనుగ్రహాంభుధి మీద పడవలాగ జీవించాలి. హాయిగా, నిశ్చింతగా, ఎంత హాయి! అంతా ఆయనే చేయిస్తూ ఉంటాడు. మనం చేస్తున్నాము అనుకోకుండా మన ద్వారా ఆయన ఎంత పనులు చేయిస్తున్నాడో అని ఆనందించండి. హాయిగా. నిజమైన కుండలినీ జాగరణ ఇదే. ఏదో అద్భుత సిద్ధులు మీకు వస్తాయని కాదు. మీరు లేకుండా పోవటమే ఒక మహత్తరమైనటువంటి సిద్ధి. మీరు ఉంటే గదా బాధలు. Negation. లేరు మీరు. గురువే ఉన్నాడు గురుస్థానంలో. ఇంకేటి ఆవేదన మీకు? ఆనందమే ఆనందం. ఇంకెందుకు బాధ? మళ్ళీ తవ్వుకోకండి. మళ్ళీ ఆ బంధాలను పెంచుకోకండి. బాధ్యతల్ని పెంచుకోండి, నెరవేర్చండి. కుటుంబంలో మిమ్మల్ని గురువు అక్కడ ఉంచాడు. ఫలానా వాళ్ళకి భార్యగా, ఫలానా వాళ్ళకి భర్తగా, ఫలానా వాళ్ళకి కొడుకుగా, ఫలానా వాళ్ళకి ఆఫీసరుగా, ఫలానా వాళ్ళకి అసిస్టెంటుగా గురువు పెట్టాడు మిమ్మల్ని

అక్కడ. మీరు కాదు అక్కడ ఉన్నది. అందువల్ల మీ కుటుంబ బాధ్యతల్ను మాత్రము సెంట్‌పర్సెంట్ నెరవేర్చాలి. కాని అది గురువు బాధ్యతగా. మీ మోహాలకోసం కాదు. మీ కోరికలు తీర్చుకోవటం కోసం కాదు. గురుదేవులు మిమ్మల్ని అక్కడ ఉంచారు. ఉన్నాం. ఎక్కడ ఉండమంటే అక్కడ ఉంటాం.

## కుటుంబ బాధ్యతల నుంచి సమస్యల నుంచి పారిపోకండి

The boy stood on the burning deck. క్యాసబయాంక కథ మీరు అందరూ వినే ఉంటారు. యుద్ధంలో ఒక పడవ Edge మీద తన కొడుకుని నిలబెడతాడు తండ్రి. నేను వచ్చేవరకూ నువ్వు వెళ్ళకు ఎక్కడికి అంటాడు తండ్రి. నీకు ఇక్కడ నియమిస్తున్నాను నేను అని ఒక పడవ మీద తన కొడుకును నించోబెట్టి వెళ్ళిపోతాడు. చనిపోతాడు తండ్రి. పడవకి నిప్పు అంటుకుంటుంది. అందరూ వచ్చేయ్ అంటారు క్యాసబయాంకాని. రాను నేను నా తండ్రి నన్ను ఇక్కడ నిలబెట్టాడు. నా తండ్రి నన్ను ఇక్కడ్నుంచి తీసివేస్తే తప్ప నేను వెళ్ళను. కుటుంబ బాధ్యతల్నుంచి పారిపోకండి. సమస్యల్నుంచి పారిపోకండి. సమస్యలు మీవి కాదు, కుటుంబ బాధ్యతలు మీవి కాదు, గురువువి. గురుస్థానంలో ఉన్నటువంటి గురుమూర్తిని ప్రతిష్ఠించాక ఆ సమస్యలు మీవి అవ్వవ్. మీవి అనుకుంటే మీ అపోహ అది. మీ పిచ్చి అది. బాధ్యతల్ని పూర్తిగా నెరవేర్చండి. నెరవేరుస్తూ, ఆ గురువు అనుగ్రహాన్ని, గురుమూర్తిని చూస్తూ మణిపూరక చక్రము.

## మణిపూరకము

## ఆదర్శాల జ్వాలలో మండిపోండి

అగ్ని, నిప్పు, వేడి. ఆదర్శాల జ్వాలలో మండిపోండి. కుత్సితమైనటువంటి భావాలకి లోను కాకండి. మీ జీవితాలను ఆదర్శం వేపుకు మళ్ళించండి. ఆ మహాజ్వాలలో, ధునిలో అన్నీ కాలిపోయి పవిత్రమైపోతాయి. ఆ జ్వాల, ఆ జ్యోతి, మణిపూరక చక్రములో ఉన్నటువంటి ఆ జ్యోతి. మీ దృష్టిలో ప్రతీ స్త్రీ కూడా ఆ మాతే. ఆ దృష్టిని అలవర్చుకుందాం మనం. ఆ పవిత్రతను అపాదించుకుందాం మనం. అగ్ని, పవిత్రతకు సంకేతము. మన దృష్టి పవిత్రంగా ఉండాలి, పవిత్రమైనటువంటి దృష్టి ఎవడిలోను లోపము చూడదు. లోపము కనిపించింది అంటే ఆ లోపం మనలో ఉంది. ఎదుటివాడిలో చూడకండి ఆ లోపాన్ని. ఎదుటివాడిలో లోపాలను దయచేసి ఎంచకండి. కనిపించకూడదసలు మీకు. కనిపించని స్థితికి ఎదగలేకపోతే ప్రస్తుతం కనిపించిందానికి వాక్ రూపం యివ్వకండి. ఆ పరిపూర్ణ పవిత్ర దృష్టి, రామకృష్ణ పరమహంస యొక్క జీవితంలో మనకు లభించినటువంటి దృష్టి, సాయి యొక్క జీవితంలో మనకి లభించేటటువంటి దృష్టి, వెంకయ్యస్వామి జీవితంలో లభించినటువంటి దృష్టి, అనేక సంఘటనలు మీకు చెప్పాన్నేను. ఎప్పుడు ఆయనకి ఏ విధమైనటువంటి ఇబ్బంది కలిగినా, మనుష్యులు ఆయన దగ్గరి కొచ్చి ఏమైనా చెప్తే, ఏమనే వారు ఆయన, 'మనం పోతే పోలా'? ఎందుకు వాళ్ళ దగ్గర మనంవుండి అవంతా మూటగట్టుకోవటం. ఎక్కడికి పోతాం, ఎక్కడకు పోకండి. దృష్టిని మార్చుకోండి. లోపాలు చూడవద్దు. పవిత్రత, ఆ గురు స్వరూపాన్ని అణువణువునా దర్శించగలిగేటటువంటి స్థితికి ఆ మణిపూర చక్రంలో ఎదుగుతున్నామనే భావన. నిరంతరము ఆ సర్వవ్యాపకమైనటువంటి గురుతత్వము, ఆ బ్రాహ్మీతత్వము, ఆ వైష్ణవీతత్వము, ఆ శాంభవీతత్వము, గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః దర్శించండి ప్రతీ చోటా, ముందు మీలో దర్శించుకోండి. మీలో ఉన్నదే బయట కన్పిస్తుంది. ఎదగండి. గురుస్థానంలో ఉన్నటువంటి గురుమూర్తులు మీరు. మీరే ఆ గురువు. గురువుకి, శిష్యులకి తేడా లేదు ఎప్పుడూ. దర్శించండి.

## సముద్రంలో పడిన ఉప్పుబొమ్మలా సర్వత్రా వ్యాపించండి

అనుభూతి చెందండి ఆ విశ్వవ్యాపకత్వాన్ని. శరీరంలో మిమ్మల్ని మీరు కుచించుకు పోకండి. మీరు ఈ



శరీరం కాదు అని చెప్తే ఏం లాభం? మీరు కాదూ అంటే బయటకి రండి. వ్యాపించండి సర్వత్రా. ఆపుకోకండి, ఏమీ అయిపోరు మీరు. వ్యాపించండి. గురుస్థానంలో ఉన్నటువంటి గురువులు మీరు. ఆ సర్వవ్యాపకత్వము, అలా లీనమైపోండి. సర్వత్రా వ్యాపించిపోండి. సముద్రంలో ఉప్పుతో చేసిన బొమ్మ పడితే ఏమవుతుంది అని అడిగాడు రామకృష్ణ పరమహంస. ఏమవుతుంది, సముద్రం అంతా వ్యాపించిపోతుంది. కరిగిపోతుంది. కరిగిపోండి. ఎప్పుడో కాదు, ఇప్పుడే. ఇంటికెళ్ళి కూర్చుని కరిగిపోతాం. ఎందుకు, ఇప్పుడే కరిగిపోండి. కరగండి. ఈ స్థానంలో కరగ్గలుగుతే ఇంటిదగ్గర కరగ్గలుగుతారు. అలవాటు చేసుకోండి, కరిగిపోవటం. ఉప్పు బొమ్మ సముద్రంలో పడితే ఏమవుతోందో మీ గతి అంతే. పద్దారు గురువులో. ఇంక మీరు లేరు. కరిగిపోండి, హాయిగా కరిగిపోండి. మణిపూరక చక్రము దగ్గర ఉన్నటువంటి జ్యోతి. ఈ క్షణము నుంచి కరిగిపోయారు మీరు గురువులో. దయచేసి కళ్లు తెరచాక మళ్ళా బయటకి రాకండి ఇంక గురువునే ఉండనివ్వండక్కడ. మళ్ళా మీ సోది, మన వ్యక్తిత్వాలు, మన అహంకారాలు, మన కుత్సితమైన ఆలోచనలు మళ్ళా ఎందుకు తెచ్చుకోవటం? కరిగిపోయారు. అలాగే ఉండి పోండి కరిగిపోయి. కళ్ళు తెరిచినా ఆ స్థితిలోనే ఉండండి.

## అనాహతము

## మన అణువు అణువులో గురువు యొక్క స్పర్శ

కళ్ళు మూసుకునే ఉంటూ అనాహత చక్రము. స్పర్శ, దివ్యస్పర్శ, గురువు యొక్క స్పర్శ. మన అణువు అణువులో గురువు యొక్క స్పర్శ. మన శరీరమంతా ఆ గురువు యొక్క హస్తము. ఒక తల్లి మన శిరస్సును నిమురుతూ ఉంటే ఎలా ఉంటుందో ఆ భావన. ఆ స్పర్శ. ఆ ఆనందము. ఆ సుఖాన్ని పొందండి. గురువు యొక్క స్పర్శ, శరీరమంతటా, అణువణువునా. సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ గురువు స్పర్శ, అనాహత చక్రము.

## విశుద్ధి

## వాక్కుని గురువుకి సమర్పించండి

ఇచ్చేయండి మీ వాక్కుని గురువుకి. ఇంక సార్థకమైన మాటే మీ నోట్లోంచి వస్తుంది. అప్పుడు మీరు ఏమంటే అది జరుగుతుంది. ఎంచేత, గురువు అన్నాడు కనక. మీరు అనేసి గురువు నెత్తిమీద ఆ మాటల యొక్క ప్రభావాన్ని పెట్టేస్తే ఏం లాభం లేదు. గురువు స్పందించి, మనలో ఉన్నటువంటి ఆ అంతర్యామి స్పందించి మననోటి ద్వారా ఏదైనా పలికిస్తేనే విశుద్ధి చక్రము ద్వారా మాట్లాడుతాము. లేకపోతే మాట్లాడము. ఎందుకు వాక్శక్తిని దురుపయోగం చేసుకుంటామో నాకు ఇప్పటికి అర్థంగాదు. నిరంతరము నేను చెప్తూనే ఉంటా. ఉహుఁ. ఇప్పుడు ఇచ్చేయండి వాక్ని గురువుకి. ఈ సాధన తరవాత కళ్ళు తెరచినా మీరు అంతర్ముఖంగానే ఉండండి. కళ్ళు బైటికి కనిపిస్తున్నా, దృష్టి అంతర్ముఖంగా, సాయి కళ్ళు చూస్తే, వెంకయ్యస్వామి కళ్ళు చూస్తే, ఓ మహాత్ముడి కళ్ళు చూస్తే మీకర్థమవుతుంది అదేంటో. ఏం చెప్తున్నానో నేను. మనని చూడరు వాళ్ళు. లోదృష్టి ఉంటుంది. మీలో కూడా వాళ్ళకి ఆ పరమాత్మే కనిపిస్తాడు. ప్రయత్నించండి అలా చూట్టానికి. ప్రయత్నించండి ఇక్కడున్న రోజుల్లో. ఇంటి దగ్గర కుదరదు ఎలాగు. ఇక్కడ కూడా ఇంటిలాగే ఉంటే ఎట్టా మీరు? ప్రయత్నించండి.

## దయచేసి దీన్ని గమనించుకోండి

వాక్కు, ఉహుఁ మాట్లాడం. ఎప్పుడు మాట్లాడతాం? అసంకల్పితంగా, గురువు మన నోట ఏదైనా పలికిస్తే. కొన్ని సంస్థలలో కొంత మందికి అలవాటుంటుంది, నేను చెప్పటం లేదు, గురువు చెప్తున్నాడు అని. నేను చెప్పటం లేదు అని మీ నోట్లోంచి మాట వస్తేనే అర్థమయింది మీరు ఉన్నారు అని అక్కడ. ఇంక గురువు

పలికేదేముంది నా మొహం. అంచేత నటనలు వద్దు. అసంకల్పితంగా మీ నోట్లోంచి వస్తే మీకే తెలీదు ఏం వచ్చిందో. మీకు తెలిసింది అంటే నువ్వు కూడ అక్కడున్నావ్, ఆ వాక్కు వస్తున్నప్పుడు. ఇంక అది వేస్ట్ అది. అది నీ వాక్కు అయింది, గురువు వాక్కు అవలేదు., దయచేసి దీన్ని గమనించుకోండి. చాలా చోట్ల మనమీ తప్పు చేస్తాం. నీకు తెలీదు గురువు పలికిస్తే, నీకెట్టా తెలుస్తుంది, నువు లేవుగా. నీకు తెలిసింది అంటే నువ్వున్నావు అక్కడ. వాక్కు, విశుద్ధి, ఇచ్చేయండి గురువుకి. చాలా జన్మలలో అద్భుతంగా మనం ఈ వాక్కుని ఉపయోగించుకుని అనేక మందికి బాధ కలిగించాం. ఇంక ఆపండది. ఈ వాక్కుని మనం ఉపయోగించం. గురువుకి ఇచ్చేస్తున్నాం మనం. ఎంత హాయిగా ఉంటుందో కంఠం వద్ద వాక్కుని ఇచ్చేస్తే ఆలోచించుకు చూడండి. కంఠము వద్ద ఆ రిలాగ్జేషన్. ఆ విశ్రాంతి. హమ్మయ్యా! ఇంక మాట్లాడక్కర్లే.

## ఆజ్ఞా చక్రము

### గురువు ఆజ్ఞకు మాత్రమే బద్ధులై జీవించే టెక్నిక్ నేర్చుకోండి

జ్యోతిని ఆజ్ఞా చక్రము. గురువు యొక్క ఆజ్ఞకు సమర్పణ. అయిదు ఇంద్రియాలను, శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ, విశుద్ధి చక్రము వరకూ ఉన్నటువంటి ఈ పంచతన్మాత్రలను గురువు ఆజ్ఞను సమర్పణ. ప్రతి మహాత్ముని చరిత్రలోను కొన్ని సంవత్సరాల గాప్ కనిపిస్తుంది మనకి. షిర్డిసాయి జీవితంలో 12 సంవత్సరాలు, జీసస్ క్రైస్తు జీవితంలో గూడా 10, 12 సంవత్సరాలు, వెంకయ్యస్వామి జీవిత చరిత్రలో 13 సంవత్సరాలు. ఈ గ్యాప్పులో వాళ్ళు ఈ సమర్పణ చేసుకున్నారు. గురువు ఆజ్ఞకి మాత్రమే బద్ధులమై జీవించేటటువంటి టెక్నిక్ నేర్చుకున్నారు వాళ్ళు, ఈ సంవత్సరాలలో. ఇది నేర్చుకోండి మీరు. ప్రయత్నించండి. గురువు ఆజ్ఞ లేనిదే ఏ పని చేయము. చాలా విచిత్రంగా ఉంటుంది ఆ జీవితం. చాలామంది మనల్ని మూర్ఖులనుకోవచ్చు. పిచ్చివాళ్ళు అనుకోవచ్చు. కాని ఆ పిచ్చి మంచిది. తెలివైన ఈ మూర్ఖుల జీవితాలు, ఈ తెలివైన మూర్ఖుల యొక్క ఒపీనియన్స్ కంటే గురువు యొక్క ఆజ్ఞ, గురువు యొక్క అనుగ్రహం అనేక రెట్లు మేలు మనకి. ఆ ఆజ్ఞకి సమర్పణ చేసుకుని మళ్ళీ మెల్లిగా క్రిందకి వద్దాం.

### మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు గురువుకి సమర్పణ

ఆజ్ఞ, విశుద్ధి, అనాహతం, మణిపూరకం, స్వాధిష్ఠానం, మూలాధారం. అంతర్యాత్ర. సావిత్రీ సాధన, గురువు, ఆజ్ఞా చక్ర స్థానానికి వచ్చేయండి. అక్కడ్నుంచి అంతర్యాత్ర. మొదటిది, మనస్సు గురువుకి సమర్పణ. రెండవ మజలీ, బుద్ధి గురువుకి సమర్పణ. మూడవ మజలీ చిత్తము గురువుకి సమర్పణ. నాలుగవ మజలీ సహస్రారము, అహంకారము గురువుకి సమర్పణ. మళ్ళీ వెనక్కి

అహంకారము, సహస్రారము గురువుకి సమర్పణ.

చిత్తము గురువుకి సమర్పణ.

బుద్ధి గురువుకి సమర్పణ.

ఆజ్ఞా చక్రము వద్ద మనస్సు గురువుకి సమర్పణ.

### ఈ సమర్పణా భావాన్ని పోగొట్టుకోకండి

ఆ సమర్పిత స్థితిలో కొన్ని నిముషాలు ఉండిపోండి. అదే స్థితిలో ఉంటూ కళ్ళు తెరుద్దాం. కాని ఈ సమర్పణా భావాన్ని పొగొట్టుకోకండి. ఇంక అలా ఉండిపోండి. ఏ పని చేసినా, భోజనం చేసినా, మంచి నీళ్ళు త్రాగినా, ప్రహ్లాద చరిత్రలో ఆ స్మరణ మానడు. మీరూ మానకండి ఇక్కడ్నుంచి. నిరంతరము ఆ స్మరణలో ఉంటూ మెల్లిగా కళ్ళు తెరచి మనమందరము గూడా ఆ గురువు యొక్క చేతనత్వంలో కలిసి మెలిసి జీవిద్దాం.

- స్వస్తి -



## హనుమంతుడు, అర్జునుడు, వివేకానందల స్థాయికి ఎదగండి

(1-2-98 వసంత పంచమి, పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆధ్యాత్మిక జన్మదినం సందర్భంగా మధ్యాహ్నం 3 గంటలకు నంబూరులోని విశ్వమాత గార్డెన్ ఎస్టేట్స్ నందు)





శ్రీరామశర్మ ఆచార్య

### పాల్ బ్రింటన్ వ్రాసిన రెండు పుస్తకాలు

పాల్ బ్రింటన్ ఒక పుస్తకం వ్రాశాడు. యాక్చువల్‌గా ఒక పుస్తకం కాదది, రెండు పుస్తకాలు కలిసి ఒక పుస్తకం అది. ఆ పుస్తకాల పేర్లు ఏంటీ అంటే, ఒకటి Hiden Teaching beyond yoga. యోగం వెనకాతల ఉన్నటువంటి, దాగి ఉన్నటువంటి సందేశాలు. Hiden Teaching beyond Yoga. యోగం వెనకాతల ఉన్నటువంటి సందేశం ఏమిటి? అది రెండు మూడు సార్లు నేను ఆ టైటిల్ చెప్తున్నాన్నేను మీకు. కాస్త దాన్ని జాగ్రత్తగా గమనించుకుంటే దాంట్లోనే అనేక అర్థాలున్నాయి. Hiden Teaching beyond Yoga. యోగాకి అవతల, యోగా యొక్క అవల తీరములో ఆ మాట వాడగలుగుతే మనం, వాడవచ్చు అనుకుంటే. Hiden Teaching beyond yoga అని వ్రాసి ఊరుకోలేదు. ఇంకో పుస్తకం వ్రాశాడు దానికి, The Wisdom of the overself. Overself అంటే జీవాత్మ. Wisdom అంటే ప్రజ్ఞ. అంచేత జీవాత్మ యొక్క ప్రజ్ఞ. ఆ రెండు పుస్తకాలు వ్రాస్తూ, దానికి ఒక Introduction వ్రాశాడాయన. తొలి పలుకులు, పుస్తకానికి ముందు. అది మనం కనక కాస్త జాగ్రత్తగా గుర్తుంచుకుంటే మనకి అనేక రకాలైనటువంటి సంశయాలు, అనేక రకాలైనటువంటి కన్‌ఫ్యూజన్స్ ఉండవు. సందేహాలు కూడ.

### ఆధ్యాత్మిక స్థాయికి ఎదిగిన వ్యక్తుల అంచనాలలో మనస్థాయి

అతను మొట్టమొదట వ్రాసిందేంటంటే, ఈ పుస్తకం అందరూ చదువుతారని నేను అనుకోవటం లేదు. అదీ ఆయన తొలి పలుకుల్లో వ్రాసింది. I do not believe that anybody will read these lines. నేను ఈ పుస్తకాన్ని ఎవరూ చదువుతారని నేను అనుకోవటం లేదు. కాని కాలక్రమములో ఈ పుస్తకాల్లో ఉన్నటువంటి పేజీలు గాలికి ఎగురుతూ, ఎవడి టేబుల్ మీదయిన ఒక రెండు సెకన్ల పాటు ఆగి, మళ్ళా గాలికి కొట్టుకుపోతే అవి నాకు చాలు అన్నాడు. దాని భావం అర్థం చేసుకోండి అసలు. మనం ఆధ్యాత్మికత ఏమనుకుంటున్నామో, ఆధ్యాత్మిక స్థాయికి ఎదిగిన వ్యక్తులు మన గురించి ఎలాంటి అంచనా వేస్తున్నారో? ఏంటంటున్నాడతను, నేను ఈ పుస్తకం వ్రాశాను సరే, కాని ఈ పుస్తకం నేను వ్రాస్తే ఇది ఎవరో చదువుతున్నారు అని నేను అనుకోవటం లేదు. చదువుతారని నేను ఆశించటంలేదసలు పుస్తకాన్ని. ఏం ఆశిస్తున్నాట్ట ఆయన, ఈ పుస్తకంలోని పేజీలు ఏవయినా చిరికిపోయి, అమ్ముతాం కదా తూకానికి. అమ్మినప్పుడు వాడు పేజీలు చింపి ఏదో కారప్పూసో ఏదో కడతాడు. కట్టినప్పుడు ఈ పుస్తకంలోని ఏద్రైనా ఓ రెండు పేజీలు, మూడు పేజీలో, ఒకసారి మనకి అలవాటు కదా చూస్తూ ఉంటాం ఒకసారి. అలా ఒకసారి, రెండుసార్లు మీరు లైన్లు చదివుతే చాలు అన్నాడు. అంతకంటే నేను ఎక్కువ ఆశించటం లేదు అన్నాడు. అంటే ఆధ్యాత్మికత గురించి అవగాహన ఉన్నవాళ్ళు పుస్తకం వ్రాస్తే, వాళ్ళు ఏ ఉద్దేశ్యంతో వ్రాస్తారో అర్థం చేసుకోండి. అది మనం చదువుతాం, చదివి అర్థం చేసుకుంటాం అని

వాళ్ళు అశించరు. పుస్తక రూపంగా, ఆకస్మికంగా, ప్రమాదవశాత్తు, ఎక్కడో ఓ రెండు పేజీలు బై ఛాన్స్.

## మనము ప్రమాణము అని స్వీకరించి వేదాల గురించి మనకి ఎంత తెలుసు?

అది కొన్ని నెలల క్రితం వరకు కూడ జరుగుతూ వచ్చింది. పండిత శ్రీరామశర్మ ఆచార్య ఏం చెప్పాడు, కొంచెం ఆలోచిద్దాం మనం. కేవలం మనమే ఇక్కడ కూర్చుని ఉన్నాం కనక ఈ మాటలు మాట్లాడుతున్నాం. బయటయితే మాట్లాడను నేను, అబ్బో చాలా సాధనలు చేసుకోవాలి అని చెప్తా. మీరు కొంచెం జాగ్రత్తగా ఆలోచించండి. ఆర్ష సాహిత్యాన్ని అంతా ఆయన అనువదించాడు. ఆయన పుట్టిన రోజు, ఆధ్యాత్మిక (జన్మదినం రోజు) కొంచెం ఆయన గురించే మాట్లాడుకుందాం మనం. ఆర్ష సాహిత్యం అంటే శృతి, అంటే దేన్ని అవుతే మన భారతీయులందరూ కూడ ప్రమాణము అని స్వీకరిస్తామో, అది శృతి అంటే. దాన్ని కూడ మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోండి, ఎందుకు పాల్ బ్రింటన్‌లాంటి మహావ్యక్తి కూడా, పుస్తకం వ్రాసినా అందులోంచి ఒక రెండు కాయితాలు మీ టేబుల్ మీద రెండు నిముషాలు పాటు ఉంటే చాలు అని ఎందుకనుకున్నాడో మనం ఎందుకనుకోవాలి అంటే శృతి మనకి ప్రమాణం. వేదాలు మనకి ప్రమాణం. వేదాలలో లేనిది శ్రీకృష్ణుడు చెప్పినా వినం మనం. మన వేదాల యొక్క, భారతీయ ఆర్ష సాహిత్యం యొక్క గొప్పతనం అది. శ్రీకృష్ణుడు కూడ భగవద్గీత గురించి ఏదైనా చెప్పదల్చుకుంటే, భగవద్గీత చెప్పినా ఏం చెప్తాడు అంటే ఇది ఋషులు ఇలా చెప్పారు. వేదాలలో ఇలా చెప్పబడి ఉంది కనక, నేను చెప్తున్నాను కనక నమ్మండి. **ఆ వేదాల గురించి మనకి ఎంత తెలుసు? ఆ వేదాలు మన టేబుల్ మీద ముఖ్యంగా శ్రీరామశర్మ ఆచార్య గురించి తెలుసున్న వ్యక్తుల టేబుల్స్ మీద ఈ వేదాలు ఎంతసేపు ఉన్నాయి?** దాని గురించి చెప్తున్నాన్నేను, అంతకంటే ఇంకేం లే అది.

## ఆ 3,652 పుస్తకాలలో మనం ఎన్ని పుస్తకాలు చదివాం?

మనని మనం గురుదేవుల ఆధ్యాత్మిక జన్మదినము నాడు సరియైన విశ్లేషణ చేసుకుంటే మనకే దారి తెలుస్తుందనలు మనమేం చేద్దాము, ఏం చెయ్యాలి అని. **అంచేత ఈ ఆర్ష సాహిత్యము అంటే వేదాలతోపాటు మళ్ళా 108 ఉపనిషత్తు, మళ్ళా 24 స్మృతులు, 24 గీతలు, భగవంతుడికి తెలియాలి ఇంకా ఏవేం ఉన్నాయో అవంతా కూడ ఆయన హిందీలోకి అనువదించిన తరువాత సరిపోలేదాయనకి, అనుమాన మొచ్చింది. మనుష్యులకి ఏమీ అర్థం కాలేదని. 3,652 పుస్తకాలు వ్రాశాడాయన, స్వయంగా.** వేదాలకి సంబంధించినటువంటి **జీవిత విధానం ఎలా ఉండాలి అని.** ఆ 3,652 పుస్తకాలలో మనం ఎన్ని పుస్తకాలు చదివాం? అంటే పాల్ బ్రింటన్ వ్రాసినప్పుడు ఆ మాట అంటే మనకు కొంచెం కోపం అనిపిస్తుంది. హాత్, మాకంత చేత కాని వాళ్ళమా మేము? కాని మన గురుదేవుల జీవిత చరిత్రని చూసుకుని **ఆయన పుస్తకాలలో ఎన్ని పేజీలు మన దగ్గరకొచ్చాయి? ఆ చదివిన పేజీలలో ఎన్ని మనం ఆచరణలోకి పెడుతున్నాం?** అది. మరి అన్నీ చదవగలమా, చదివి మనం ఆచరణలోకి పెట్టగలమా? మరవుతే ఇదంతా వేస్టేగా మరి ఇంక. గురువు గారు వ్రాసిన 3,652 పుస్తకాలే మనం చదవలేం. ఇంక వేదాలెక్కడ చదువుతాం, అవంతా ఎక్కడ చదువుతాం, భగవంతుడికి తెలియాలి ఇంకా ఎంత మంది ఋషులున్నారో ఎంత మంది మహానుభావులున్నారో?

## ఏ ఉద్దేశ్యంతో ఋషులు, గురువుల దగ్గరికి వెళ్ళాలి?

కాని "ఏది తెలుసుకుంటే అన్నీ తెలుసునో ఆ మాట మర్చిపోతాం మనం. వేదాలలో కూడ మట్టి గురించి తెలుస్తే, మట్టితో చేసిన అన్ని వస్తువుల లక్షణాలు మనకి తెలుస్తాయి అంటాం. బంగారం గురించి తెలుస్తే, బంగారంతో తయారు చేసినటువంటి అన్ని వస్తువుల గురించి మనకి తెలుస్తాయి అని చెప్తాం. అలాగే ఈ గురువుల దగ్గరికి మనం వెళ్ళినప్పుడు, భారతదేశంలో ఋషుల దగ్గిరికైనా వెళ్ళండి, గురువుల దగ్గిరికైనా వెళ్ళండి. మన అప్రోచ్, వాళ్ళ దగ్గరికి మనం వెళ్ళేటటువంటి ఉద్దేశ్యం ఎలా వుండాలి? నన్ను చాలా మంది అడుగుతూ ఉంటారు, మాష్టారు మీరు గాయత్రీ చేస్తున్నారు కదా, మీకేం లాభం వచ్చింది అని. అంటే నాకు



చాలా కన్‌ఫ్యూజ్ అయిపోతాన్నేను. నేను వెనక్కి తిరిగి చూసుకుంటే నాకేం లాభం వచ్చినట్టు ఏం కనిపించదు. నేను నష్టపోయాననే అనిపిస్తుంది నాకు. కాని ఆధ్యాత్మికత అంటే, ఇప్పుడు ప్రశ్న ఎలా ఉంటుంది అంటే, మీరు ఇవాళ చదవటం (పారాయణ) మొదలు పెట్టారు కదా, లాటరీ టికెట్ కొంటే కోటి వచ్చిందా? పుస్తకాల్లో వ్రాసినటువంటి విషయాలు ఇలా ఉంటాయి. నేను చాలా మంది గురువుల జీవిత చరిత్రలు చదువుతే గురువుల గురించి నాకేం కన్పించదక్కడ. నాకు అక్కడ ఏం కనపిస్తుంది అంటే, ఫలానా వాడు ఏదో చదివాడు, చదువుతూ ఉండగానే వాడి తలనొప్పి తగ్గిపోయింది. కడుపులో అల్సరు పోయింది. ఆపరేషన్ చేసుకో అక్కర్లేదు వాడు. హార్ట్ ట్రబుల్ నయమైపోయింది. ఉద్యోగంలో ప్రమోషనొచ్చింది. దొంగతనం చేశాడు, ఎదురుగుండా నుంచొన్నా పోలీసులు పట్టుకోలేదు. **ఆధ్యాత్మికత అంటే ఇంత నీచమైన స్థితికి దిగజారిపోయినటువంటి వాతావరణంలో నిజమైనటువంటి ఆధ్యాత్మికతను ధైర్యంగా మళ్ళా మనం చెప్పగలమా?**

## సాధన పరిపక్వమైపోతే చెట్టుకు వేళ్ళాడుతూ ఉండవ్.

ఏంటి నిజమైనటువంటి ఆధ్యాత్మికత అంటే నువ్వు ఉండవ్. ఇంక నీకు లాభాలు ఎలా లెక్కపెట్టుకుంటావ్ నువ్వు? ముందు అది అర్థం జేసుకోగలుగుతే మనం, ఆ స్థాయికి ఎదిగినటువంటి వ్యక్తుల సమూహాన్ని మనం తయారు చేసుకోగలుగుతే, నువ్వుండవు ఇంకక్కడ. వాడుంటాడు, తమాషా అది అసలు. అంచేత నాకు చాలా మంది గురువుల శిష్యులతో పరిచయం ఉంది. గురువులతో కూడ పరిచయముంది. మీకు తెలీదు మాష్టారు, గురువు గారే చేయిస్తున్నారు. నీకు అర్థమైతే అది గురువు గారే చేయిస్తున్నారని, నీకు **తెలీదసలు** గురువు గారే నీ ద్వారా యిస్తున్నారని, తెలిసిందంటే నువ్వున్నావ్ అక్కడ. నువ్వున్నావంటే గురువుండటానికి వీళ్ళేదు. చాలా పెద్ద గందరగోళం అది. చాలా చాలా పెద్ద గందరగోళం, Spiritualism, అందుకని నేనన్నాను. నువ్వు సాధన చేస్తున్నావు అని నీకు తెలుసున్నంత వరకు గురువు రాడు. నీ సాధన పరిపక్వమైపోయి **పండిపోతే**, చెట్టుకు నువ్వుండవ్. చెట్టు నుంచి క్రింద పడతాం. అంతేగా. **చెట్టుకు వేళ్ళాడుతూ నేను పండిపోయాను అనుకుంటే, ఇంకా** ఎక్కడో పచ్చి ఉంది. అందుకు చెప్పింది. అంటే సాధన వేస్ట్ అని కాదు ఇందాక నేను చెప్పింది. సాధన యొక్క పరిపక్వత మీలోకి వచ్చేస్తే, మీకు గురువుకి తేడా ఉండదు. ఏమీ తేడా ఉండదు. కాని ఎక్కడ తప్పు జరుగుతోందో మీరే గమనించుకోండి. కొన్ని ఉదాహరణలు మాత్రమే నేను చెప్తాన్నేను.

## గురువుకి ఒక శిష్యుడే ఎందుకు మిగులుతున్నాడు?

*రామకృష్ణ పరమహంస - వివేకానంద :* ఓ రామకృష్ణ పరమహంస వచ్చాడు. ఓ వివేకానంద వచ్చాడు. మరి ఆ రామకృష్ణ పరమహంస యొక్క మిగతా శిష్యులు వివేకానంద ఎందుకు కాలేకపోయారు? ప్రశ్న.

**బుద్ధుడు -అశోకుడు :** ఓ బుద్ధుడు వచ్చాడు. బుద్ధత్వం పొందిన స్థాయి గల శిష్యులు ఆయనకెవరూ రాలేదు. కాని కనీసం ఆయన వాక్కును ఆయన చెప్పినటువంటి ఆలోచనాసరళిని ఓ అశోకుడు ప్రచారం చేయగలిగాడు. చెప్పగలిగాడు, నా గురువు ఇది చెప్పాడు, నిస్సందేహంగా, నిర్మొహమాటంగా నా గురువు ఇది చెప్పాడు అని చెప్పగలిగాడు.

**చాణక్యుడు -చంద్రగుప్తుడు :** ఒక చాణక్యుడొచ్చాడు. కొంపలంటుకుపోతున్నాయి, విదేశీ ఆక్రమణ భారతదేశం మీద జరుగుతోంది. దానికి మీరందరూ కూడ నడుం కట్టండి అంటే ఒక చంద్రగుప్తుడు మిగిలాడు. చాణక్యుడు, చంద్రగుప్తుడు. అంటే చంద్రగుప్తుడు.తర్వాత చాణక్యుడుకి శిష్యులు ఎవరూ లేరనా? ఉండే ఉంటారు. కొన్ని వేల మందికి ఆయన పాఠాలు చెప్పుంటాడు. ఒక చంద్రగుప్తుడు కనిపిస్తాడు మనకి.

కృష్ణుడు - అర్జునుడు : కృష్ణుడి దగ్గరికి వెళ్తే, అంత పెద్ద కృష్ణుడికి కూడ ఒక అర్జునుడు దొరికాడు. మిగతా వాళ్ళ గురించి మనమేం చెప్పకోం.అంటే ఎక్కడ ఈ ఫాల్స్ అని. గురువులకి చేతకాదు చెప్పటం? లేకపోతే శిష్యులు గురువుల స్థాయికి అందుకోలేక పోతున్నారా? ఒకటి రెండు, ఒకటి రెండు (సరియైన శిష్యులు) అంతే.

**సమర్థగురు రామదాసు - శివాజీ :** ఒక సమర్థ గురు రామదాసు ఉంటే, ఒక శివాజీ కనిపిస్తాడు మనకి. ఆగిపోయింది బండి అక్కడ. బండి కంటిన్యూ అవటం లేదు. ఎందుకు కంటిన్యూ అవటం లేదు అన్నది కనక మిమ్మల్ని మీరు ప్రశ్నించుకుని జవాబు చెప్పుకోగలగుతే మీరు కూడా వివేకానందులు అవుతారు, మీరు కూడ చంద్రగుప్తులు అవుతారు, మీరు కూడ అందరూ అవుతారు.

**రాముడు - హనుమంతుడు :** ఎక్కడ, ఎందుకు అక్కడ ఆగింది? రాముడున్నాడు, రాముడుతో బాటు చాలా మంది మహానుభావులు పుట్టారు. వానరులందరూ దేవతలనే కదా చెప్తాం మనం. నలుడు, నీలుడు, జాంబవంతుడు - మరి వాళ్ళకెందుకు మనం గుడులు కట్టము అని. ఒక హనుమంతుడికి మాత్రమే కడతాం. కదా! రాముడి కంటే ఎక్కువ హనుమంతుడికే గుడులున్నాయేమో అని నాకు కొంచెం డౌట్ అప్పుడప్పుడు. అప్పుడప్పుడు, లెక్క పెట్టలేదు నేను.

ఏంటని, ఎక్కడ మనం లోపం చేస్తున్నాం ఆధ్యాత్మికతలో? కొంచెం ఆలోచించుకోండి మీరు. ఆధ్యాత్మిక జగత్తుకి ఒక అద్భుతమైనటువంటి సందేశం ఇచ్చారు శ్రీ రామశర్మ ఆచార్య ధైర్యంగా. ఆ సందేశం ఇంక ఎవడూ ఇవ్వలే, ఏ గురువూ. అందుకే ఆయన దగ్గరకొచ్చి ఆగాన్నేను, చాలా మంది గురువుల దగ్గరికి వెళ్ళినా. గర్వంగా చెప్పుకుంటాను ఆయనే నా గురువని.

కాని ప్రశ్నించుకోండి అది. రాముడికి, హనుమంతుడి గుడి కడతాం కదా, జాంబవంతుడి గుడి ఎందుకు కట్టం? జటాయువు గుడి ఎందుకు కట్టం? కట్టొచ్చు కదా? ఏంటి, ఎక్కడ అవగాహనా లోపం వచ్చింది? ఇది ప్రశ్నించుకోవాలి.

## ఎందుకు ఇలా జరుగుతోంది, ఎక్కడ మనం తప్పు చేస్తున్నాం

కృష్ణుడు అనగానే అర్జునుడే గుర్తొస్తాడు, లేకపోతే రాధ గుర్తొస్తుంది. ఈ రుక్మిణి, సత్యభామలు గుర్తురారు మనకి. మనం ఆలోచించుకోవాలి, ఎందుకు అలా అవుతోంది అని. ఏం రాధాకృష్ణులే ఎందుకనాలి, రుక్మిణీ కృష్ణులు అనొచ్చు కదా? తర్వాత తర్వాత ఇవంతా వచ్చాయి, రుక్మిణీ సమేత, సత్యభామ సమేత అని మనం అహంకారాలు పోషించుకోవటానికి, లేదా మార్పు లేకపోతే గుడికి చందా ఇవ్వరనో ఏదో ఉంటాయి చాలా చాలా గందరగోళాలు. కాని ఆ కృష్ణుడుతోపాటు ఒక రాధ పేరు వినిపిస్తూ ఉంటుంది. ఒక అర్జునుడి పేరు వినిపిస్తూ ఉంటుంది. అప్పుడప్పుడు దెబ్బతిన్నవాళ్ళున్నారు, ఉద్ధవుడి లాంటి వాళ్ళు మేము చాలా పండితులము అనుకొని. ఆ పేరు కూడ వినిపిస్తూ ఉంటుంది కృష్ణుడుతోపాటు. ఎందుకంటే ఉద్ధవుడు రాధ దగ్గరికి వెళ్ళాడు కనక. మరి ఈ గందరగోళం అంతా ఏమిటి? ఒక కృష్ణుణ్ణి, ద్వాపర యుగం నుంచి ఈనాటి వరకు మీరు లెక్క తీసుకుంటే ఒక మీరాభాయి పేరు వినిపిస్తుంది, ఒక సూరదాసు పేరు వినిపిస్తుంది. కదా! అప్పుడప్పుడు రసఖాన్ పేరు వినిపిస్తుంది, నార్త్ ఇండియాలో ఉంటే మీరు ఆయన పేరు కూడ వినిపిస్తుంది. చాలా తక్కువ మంది పేర్లు, అంటే మీరు అసలు రెండు చేతుల్ని కూడ ఉపయోగించుకోక్కర్లే మీరు. ఒక చేతి వేళ్ళతోనే ఈ గురువు యొక్క శిష్యులు కాని, గురువుల్ని అర్థం చేసుకుని, వాళ్ళ పనులు చేసినటువంటి వ్యక్తులు మనకి కనిపిస్తారు. ఎందుకు ఇలా జరుగుతోంది, ఎక్కడ మనం తప్పు చేస్తున్నాం? ఏమైంది, ఎక్కడ లోపమైంది?

## గురువులకు ఏదైనా శాపముందేమో!

తమాషా, నాకు ఎప్పుడూ గూడ అదే అన్పిస్తుంది. రాముడితో పాటు హనుమంతుడి పేరు వస్తుంది తప్ప సీతకు పెద్ద వాల్యూ ఉన్నట్టు ఏం కన్పించదు నాకు. సాధనాత్మకంగా. తర్వాత, తర్వాత తాంత్రిక సాధనలు అవీ వచ్చినప్పుడు సీతకు కూడా ప్రాముఖ్యత పెరిగింది. అది వేరే విషయం అది. ఏమిటి తప్పు చేస్తున్నాం మనం? ఎక్కడ తప్పు చేశాం? ఒక గురువు, మహా అవుతే ఆ గురువు యొక్క ఒక శిష్యుడు. మూడో, అదేదో శాపం ఉందేమో అసలు గురువులికి. మూడవ వాడు ఉండడు. ఉంటే తనే రెండూ చేసుకోవాలి, లేకపోతే ఒకతను సాధనలు అవీ చేసుకుంటే రెండవ అతను, ఆయన శిష్యుడొచ్చి ఆయనకి బాగా ప్రచారం చేస్తాం.



## పుస్తకాలు చదవం. గురువులు ఏం చెప్పారో ఎలా అర్థమవుతుంది?

మెహర్ బాబా, మెహర్ భక్తులు చాలా మంది కనిపిస్తూరు నాకు. కాని అక్కడా ఇదే ప్రశ్నించుకోమంటాను. మెహర్‌బాబా ఏం ఎప్పుడో మీకు అర్థమైందా? మెహర్‌బాబా ఏం చెప్పాడో నాకు అర్థమైంది అనేటప్పుడు, మెహర్‌బాబా వ్రాసిన పుస్తకాలే ముందు చాలా ఉన్నాయి. God Speaks అని ఒక అద్భుతమైనటువంటి పుస్తకం వ్రాశాడాయన. ఎవరూ చదవరది. Theosophical Societyలో బ్లావెట్స్కీ వ్రాసినటువంటి సీక్రెట్ డాక్ట్రిన్ ఎవరూ చదవరు. భారతదేశంలో భగవద్గీత ఎవరూ చదవరు. నాకు చాలా ఆనందమేస్తుంది, కోర్టు సీన్స్‌లో భగవద్గీత పుస్తకం కూడ ఉండదు, అది (ఏదో పుస్తకం లాంటిది) చేత్తో పట్టుకొస్తాడు, మళ్ళీ పుస్తకం పేరు కన్పిస్తే ఎక్కడ ప్రమాదమో అని. గీత మనము చదవము. మనం చేసే తప్పు అది. గురువులు ఏం చెప్పారో మనం పట్టించుకోం. మనకేం అర్థమౌతోందో పట్టించుకుంటాం.

## సంవత్సర సంవత్సరానికి ఆధ్యాత్మిక స్థాయిలో మన ప్రగతి ఎక్కడి ఉన్నది?

మీకే కనక గురువులు ఏం చెప్పారో అర్థమైపోతే అసలు మీకు గురువు అక్కర్లే. First Point అదెప్పుడూ గుర్తుంచుకోండి, మనకి గురువు ఏం చెప్పాడో అర్థమై పోయింది అనిపిస్తే, అసలు మనకి గురువు ఎందుకింక? నాకు టెన్త్ క్లాస్‌లో చెప్పిన పాఠం అర్థమై పోయింది, మరి మళ్ళా టెన్త్ క్లాస్ టీచర్ దగ్గరికి నేను వెళ్లను. వెళ్ళానంటే అర్థమేంటంటే ఫెయిలయ్యాననమాట. ఫెయిలయ్యానంటే అర్థమేంటన్నమాట ఆ టీచర్ చెప్పింది నాకు అర్థం కాలే. కొంచెం ఈ యాంగిల్‌లో ఆలోచించుకోండి, ఎంచేతంటే చాలా మంది ఇక్కడ సాధకులున్నారు, ఆవేదన ఉన్నటువంటి వాళ్లు ఉన్నారు. సాధన చేస్తున్నాము అనుకొంటు టైం వేస్ట్ చేస్తున్న వాళ్లు ఎక్కువ ఉన్నారు అని ఖచ్చితంగా, నిర్మోహమాటంగా నేను చెప్తాన్నేను. ఎందుకంత నిర్మోహమాటంగా చెప్పగలుగుతున్నా? క్రిందటి సంవత్సరానికి ఈ సంవత్సరానికి మీలో ఆధ్యాత్మికంగా మీకు మార్పు కనిపించకపోతే **You are a failure.** 7వ క్లాస్ ఈ సంవత్సరం చదువుతున్నాడు మా పిల్లవాడు అని మీరెవరికైనా చెప్పాక, Next Year మీ ఇంటికి ఎవడైనా వచ్చి ఏమబ్బా మీ వాడు ఏం చదువుతున్నాడు అంటే 7వ క్లాసే చదువుతున్నాడు అంటే అర్థమేంటి? ఫెయిలయినట్టేగా వాడు. వాడు ఖచ్చితంగా 8వ క్లాసులో ఉండుండాలి. ఇంకో సంవత్సరం అవుతే 9వ క్లాసులోకి రావాలి వాడు. మరి ఒక గురువు యొక్క శిష్యులము అని మనం చెప్పుకుంటూ ఒక సంవత్సరం తర్వాత ఒక సంవత్సరము ఆ ఆధ్యాత్మిక స్థాయిలో మన ప్రగతి ఎక్కడ ఉన్నది? అంటే ఎలా తెలుస్తుంది మాష్టారు అని ఇమ్మీడియేట్‌గా నాకు క్వశ్చనొస్తుంది. అంటే మనకేం అర్థమవలేదనేగా అర్థం. నేను ఇవాళ క్లాసులో ఏం నేర్చుకున్నానో నాకు తెలియకపోతే, ఆలోచించుకోండి. మామూలు విద్యలోనే మన పిల్లవాడు స్కూలుకి వెళతాడు, వస్తాడు. స్కూలుకి వెళ్ళినటువంటి విద్యార్థి మళ్ళా వెనక్కి తిరిగి వచ్చినప్పుడు ఏదో ఒక అక్షరమయినా క్రొత్తది నేర్చుకుంటాడు వాడు. రెండక్షరాలు అయినా క్రొత్తది నేర్చుకుంటాడు. మరి ఆధ్యాత్మిక జగత్తులో ఇన్ని సంవత్సరాల బట్టి మనం ఉంటూ అసలు మనం ఏం నేర్చుకున్నామో గూడ మనకు అర్థం కాకపోతే, కారణం ఏంటి అర్థం కాకపోవటానికి? అసలా గురువు దగ్గరికి ఎందుకెళ్తున్నామో మనం మర్చిపోయాం. First ప్రశ్న అది అసలు.

## ఆధ్యాత్మిక జగత్తులో ఎక్కడ మొదలెడుతున్నాం, ఎక్కడ ఎండ్ అవుతోంది?

గురువు దగ్గరికి మీరు వెళ్ళేటప్పుడు మన ఆధ్యాత్మిక జగత్తులో సమిధ్పాణియై వెళ్ళమంటాం. సమిధలు తీసుకుని వెళ్ళమంటాం. అంటే అర్థమేంటి సమిధలు తీసుకు వెళ్ళమంటే, గాయత్రీ హవనం ఒక వెయ్యి, సహస్రకుండీ యజ్ఞం పెడుతున్నాం గనక ఇక్కడ సమిధలు లేవు, మీరు కూడ మోసుకెళితే మంచిదనా? ఏం ఉద్దేశ్యంతో వాళ్ళు సమిధ్పాణియై వెళ్ళమన్నారు? అందులో ఎక్కడుంటాడు ఋషి, అడివిలో ఉంటాడు. పూర్వకాలపు ఋషులు అడివిలో ఉండేవారు. వాళ్ళకి సమిధలకు కొదవా? వాడు ఏం చెట్టు క్రింద

కూర్చున్నాడో ఆ చెట్టు క్రిందే దొరుకుతాయి వాడికి కావలసినన్ని సమిధలు. మరి వీడు మళ్ళా ఓ రెండు సమిధలు పట్టుకుని వెళ్ళటమెందుకు? అర్థం కాక మనకి? ఆ సమిధ్‌పాణియై, అంటే నేను ఆ సమిధ్‌పాణియై అంటే అర్థం నేను చెప్పదల్చుకోలేదు. మనం ఎక్కడ తప్పు చేస్తున్నామో చెప్తే మీరు ఆలోచించుకుంటున్నారు, ఆలోచించుకుంటారు అని నా ఉద్దేశ్యం. నవలే చదువుతున్నాం, భోజనానికి ముందు 30 పేజీలు అయింది. మళ్ళీ సాయంత్రం లోపల రెండు రూపాయలు రెంట్ కట్టాలి దానికి అద్దె, ఏది యండమూరి వీరేంద్రనాథ్ నవలో, యద్దనపూడి సులోచనారాణి నవలో. అంచేత ఏం చేస్తాం మనం ఉండండి ఇంకో 20 పేజీలు ఉంది. ఉండండి ఇంకో 10 పేజీలు ఉంది, చదివేశాక మాట్లాడదాం అంటాం కదా! అంటే అక్కడ మనకి తెలుస్తోంది ఇంకా మనం ఏం చేయాలో. ఎంత చేయాలో. మరి ఆధ్యాత్మిక జగత్తులో మనం ఎక్కడ మొదలెడుతున్నాం. ఎక్కడ End అవుతోంది. ఇది ప్రశ్నించుకోండి మీరు. ఇది పాయింట్ క్లియర్ చేసుకోండి.

## మీ జీవితాలలో కూడ సౌభాగ్య సూర్యోదయం

నా దగ్గరికొచ్చి అడిగేవాళ్ళందరికి నేను చెప్పేది ఇదే. అసలు మీరు ఎందుకు వచ్చారు ఆధ్యాత్మిక జగత్తు దగ్గరికి. ఓ ఎమ్మెల్యే దగ్గరికి వెళ్ళి పడిగాపులు కాచి అతనితో రికమండ్ చేయించుకోలేం కనక గురువు గారితో రికమండ్ చేయించుకోవటానికి వచ్చారా? తప్పేం లేదది. కాని అంతవరకేం అని ఒప్పుకోండి. అంతా చేయించుకుని వెళ్ళిపోండి. మేం భక్తులం అనే ముద్ర మాత్రం వేసుకోకండి. వద్దు, అన్యాయం అది గురువుకి మనం ద్రోహం చేసిన వాళ్ళం అవుతాం. నిజంగా మీకు భక్తి ఉంటే, మిమ్మల్ని మీరు కరిగించేసుకోగలరా? కరిగించేసుకుని మరి ఏమవ్వాలి, ఇంక మీరుండకూడదు. మీ బదులు మీ గురువుండాలి. అంచేత రోజు రోజుకు మీరు కరుగుతూ, మీ బదులు మీరు ఎవర్ని గురువుగా ఉపాసన చేస్తున్నారో, ఆ వ్యక్తిత్వం మీలో ప్రకటితమవుతే, మనం చెట్టు నాటామక్కడ. మనకి తెలుస్తూనే ఉంటుంది కదా అది బ్రతికిందా లేదో. అది ఎప్పుడో ఇస్తుంది 5 యేళ్ళకి ఎప్పుడో ఆ మామిడి చెట్టు. కాని మనం వచ్చి రేపట్నుంచి చూసి, రోజూ చూస్తూ ఉంటే ఆ పచ్చదనం కాని, ఆ ఆకుపచ్చతనం. ఆ కొత్త కొత్త అంకురాలు ఏర్పట్టం. అలాగ మిమ్మల్ని మీ జీవితంలో ఆ గురువు యొక్క ఆధ్యాత్మిక బీజాలు మనల్లో అంకురిస్తున్నాయా లేదా చూస్కోండి. ఎలా చూస్కోవాలి, ఏమని చూస్కోవాలి ఆ గురువు యొక్క జీవితమే మీకు దారి తెలుపుతుంది. గురువు యొక్క జీవితమే మీకు తెలుపుతుంది మీరు ఎలా జీవించాలో. ఆ గురువు ఎలా జీవించాడో మీరు కూడ అలాగే జీవించండి. చిరంజీవి ఫాన్స్ ఉన్నారనుకోండి, చిరంజీవి కట్ హెయిర్ స్టైయిల్, చిరంజీవి కట్ డైలాగ్స్ అవీ చేసినట్టే మిమ్మల్ని చూడగానే వాళ్ళకి తెలిసిపోవాలన్న మాట వీళ్ళు శ్రీరామశర్మ ఆచార్య శిష్యులని, ఆ టైపు. ఆ differentiation కొంచెం ఆ విధంగా కనక గురువుల్ని మీరు గుర్తించటం నేర్చుకుంటే ఈనాటి ఈ వసంత పంచమి (1.2.98) ఖచ్చితంగా మీ జీవితాలలో కూడా సౌభాగ్య సూర్యోదయాన్ని తెస్తుంది.

## కోరికలతో వచ్చి గురువుల శిష్యులం అయిపోయాం అనకండి

ప్రశ్నించుకోండి మిమ్మల్ని మీరు. ఏమిటి తేడా. రాముడు - హనుమంతుడు, శ్రీకృష్ణుడు - అర్జునుడు, మీరాబాయి - శ్రీకృష్ణుడు ఆ లెవెల్‌లో మన జీవితాలు ఉన్నాయా లేదా చూస్కోండి. అంతకంటే మీరు ఏ మాత్రం స్థాయి తగ్గినా భగవంతుడు మీ దగ్గరికి రాడు. గురువు మీ దగ్గరికి రాడు. గురువులు కన్సషన్స్ ఇవ్వరు. ఏ విధమైనటువంటి కన్సషన్సు గురువు దగ్గర్నుంచి మీరు ఆశించకండి. కాని గురువు దగ్గర్నుంచి మీకు ఏమైనా బాధలుంటే ఖచ్చితంగా మీరు తీర్చుకోండి. కాని ఆ తీర్చుకోవటం వల్ల మీరు ఆ గురువు యొక్క శిష్యులం అయిపోయాం, భక్తులం అయిపోయాం అని అనవసరంగా ఆ గురువుని ఖరాబ్ చేయకండి. మీకు బాధలుంటే అడగండి దానికేముంది , అంతే. డాక్టర్ దగ్గరికెళ్ళాం. మందు తీసుకున్నాం, అయిపోయింది. మళ్ళీ డాక్టర్ దగ్గరి కెళ్ళం. మళ్ళీ రండి అని డాక్టర్ అన్నాడనుకోండి మనకెంత వళ్ళు మండుతుందో. అంతే కదా తగ్గిపోయాక, వద్దు. మళ్ళీ ఆ గురువు జోలికి వెళ్ళద్దు మన పని అయిపోతే, కాని డాక్టరుగా మీరు కూడ మారాలి అనుకుంటే



మాత్రం మీకు ఆ పాఠాలు చెప్పేవాళ్ళు ప్రొఫెసర్సు. మెడికల్ కాలేజీలో అందరూ డాక్టర్స్ కదా! వాళ్ళలాగా మిమ్మల్ని మార్చటానికి వాళ్ళకి ఎలాగవుతే టైమ్ పట్టిందో మీకు కూడ టైమ్ పడుతుంది.

## సాధకులకు దారి చూపించే శ్రీరామశర్మ ఆచార్య ఆత్మకథ

అలా మారటానికి సాహసం చూపించగలిగేవాళ్ళు ఉంటే ఇంతకంటే మంచి రోజు లభించదు మీకు మొదలెట్టటానికి. మొదలెట్టేశాక దారి వాళ్ళే చూపిస్తారు. మళ్ళా మీరేం కంగారు పడక్కర్లె మరయితే దానికంతటికి ఏం చేయాలి అని. కాని నేను చదివిన అనేక పుస్తకాలలో ఒకే ఒక పుస్తకం నాకు దారి చూపించింది. అది శ్రీరామశర్మ ఆచార్య యొక్క ఆత్మకథ. రియల్ ఆత్మకథ. ఒక సాధకుడు, సాధకుడిగా ఎలా మారాలి చూపించిదది. అక్షరాలా. అక్షరాలా దాన్ని మీరు ఫాలో అయిపోతే, అంటే నాకు నచ్చిన పుస్తకం అది. కాని ప్రతీ పుస్తకము అంత గొప్ప పుస్తకమే. కాని నాకు అది నచ్చింది అంతే. అదీ వసంత పంచమి నాడు, అసలు ఆయన గురించి మాట్లాట్టానికి టైం దొరకదేమో అనుకున్నా. అవకాశం వచ్చింది. మీ ద్వారా ఆయనకి కృతజ్ఞతలు.

-స్వస్తి-

## సూర్యవిద్యా కేంద్రానికి నాంది ప్రస్తావన

(1-2-98న మధ్యాహ్నం 12 గంటలకు సంబూరులోని విశ్వమాత గార్డెన్ ఎస్టేట్స్‌లో సూర్యవిద్యా కేంద్ర ప్రారంభము మరియు శ్రీం మంత్రలేఖన దీక్ష సందర్భంగా)

ఓం.... ఓం.... ఓం...



గత 5000 సంవత్సరాల నుంచి ఒక విశిష్టమైనటువంటి భవిష్య వాణి ప్రజలందరిలో కూడ ప్రపంచమంతటా కూడ వ్యాపించి ఉంది. చాలా మంది దాన్ని వినుంటారు. గమనించరు. అదేంటి అంటే మళ్ళీ భారత దేశానికి జగద్గురుత్వం లభిస్తుంది అని. ఆ భారత దేశానికి తిరిగి జగద్గురు పీఠము లభిస్తుంది అని. అదేంటో మనకి స్పష్టమైన అవగాహన ఉంటే ఈనాటి కార్యక్రమము ముఖ్యంగా మూడు ముఖ్యమైనటువంటి సంఘటనలు జరగటానికి కావలసినటువంటి నాంది ప్రస్తావన కూడ ఈ రోజు 12 గంటలకి జరిగింది. చాలా కార్యక్రమాలు చాలా సైలెంట్‌గా జరిగిపోతూ ఉంటాయి. గురువుల యొక్క అనుగ్రహము. భవిష్యత్తులో జరగబోయేటటువంటి అద్భుతమైనటువంటి సంఘటనలలో ఈనాడు ఇక్కడ జరిగినటువంటి సంఘటన కూడ ఒకప్పుడు మీరు చాలా గర్వంగా చెప్పుకుంటారేమో! ఆ సంఘటన జరిగినప్పుడు మేం అక్కడే ఉన్నాము అని. అదేంటి అంటే ఒక సూర్య దేవాలయము. ఆ సూర్యుడికి సంబంధించినటువంటి యజ్ఞ విద్య, ఆ సూర్యుడు దేనికవుతే కారకుడో, ఆరోగ్యానికి కారకుడు కనక ఆ ఆరోగ్యాన్ని ఇవ్వగలిగేటటువంటి ఒక అనుసంధాన కేంద్రము, రీసెర్చిసెంటర్ ఇక్కడ స్టార్ట్ చేశాం మనం ఈ రోజు.

స్టార్ట్ చేయటానికి వెనకాలతల ఉన్నటువంటి కారణాలు మళ్ళీ మళ్ళీ మనం చెప్పుకో అక్కరలేదు కాని, భారత దేశములో ఎవరైనా మనకు గుర్తుకు వస్తే, గుర్తుకు వచ్చేది ఎవరూ అంటే ఋషులు. భారత దేశం గురించి మనం ఎప్పుడైనా మాట్లాడుకోవాల్సి వచ్చినా, భారత దేశము యొక్క గొప్పతనాన్ని మనం చెప్పుకోవాల్సి వచ్చినా, మనం భారతీయులము అని చెప్పుకోవాల్సి వచ్చినా ఆ గర్వానికి కారణం ఏంటి అంటే ఋషి సాంప్రదాయం. ఆ ఋషి సాంప్రదాయంలో ఒక విద్యను మనం పూర్తిగా మర్చిపోయాం. ఆ విద్యకి అనేక పేర్లున్నాయి. సూర్య విజ్ఞానం అని కొంత మంది అంటారు, కుండలినీ శక్తి అని కొంత మంది అంటారు. ఆధ్యాత్మిక విజ్ఞానము అని కొంత మంది అంటారు. మీరు పేర్లు ఏవైనాపెట్టండి దానికి. ఏ విధమైనటువంటి పేర్లు పెట్టినా కేవలం పేరు చెప్పుకుని బ్రతికితే లాభం లేదు. ఇప్పుడు మన పరిస్థితి అలాగయింది. కుండలినీ శక్తి అంటే ఏమిటి అంటే డైరెక్ట్‌గా మేము చెప్పగలము అని చెప్పగలిగే వ్యక్తిని ఈనాటి వరకు నేను కలుసుకోలేదు. కలుసుకున్న కొంత మంది వ్యక్తులు కుండలినీ గురించి వాళ్ళు చెప్పింది చూస్తే పుస్తకాల్లో చదివినది, శాస్త్రాల్లో చదివిన కుండలినీ శక్తికి వాళ్ళు చెప్పిన దానికి చాలా తేడాలు కనిపిస్తాయి మనకి.

ఒక వ్యక్తి గత 50 జన్మలుగా ఆధ్యాత్మికతలోని ఈ దోషాన్ని తీసివేయాలి. అనుభవము లేకుండా, సాధనలు లేకుండా అనుభూతి చెందకుండా ఎవరూ కూడ ఆధ్యాత్మిక విషయం గురించి చెప్పకుండా ఉండటానికి వీలుగా ఆయన ప్రయత్నం చేస్తూ వచ్చాడు ఒక వ్యక్తి. ఆ వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక జన్మదినాన్నే ఈ రోజు మనం జరుపుకున్నాం. ఆ వ్యక్తి మనందరికి కూడ

గురువు అని చెప్పుకోవటానికి గర్వించతగ్గ స్థితిలో రెండేళ్ళల్లో మనం ఎదగగలుగుతున్నాం. ఆయనే శ్రీరామశర్మ ఆచార్య.

ఇక్కడ మనమందరం సమావేశమై మూడు పన్లు చేయటానికి మాత్రమే సమావేశమయ్యాం. దాని గురించి వివరణ చెప్పేసి దాన్ని ఏ విధంగా మనం మన జీవితాల్లో ఉపయోగించుకోగలమో చెప్పటానికే ఈ వ్రతము కల్పించబడి ఉంది. చాంద్రాయణ వ్రతము మరియు నవరాత్రి ఉపాసన. ఈ చాంద్రాయణ వ్రతము, నవరాత్రి ఉపాసన మన ఉపనిషత్తుల్లో సౌభాగ్యలక్ష్మి విద్యగా చెప్పబడి ఉంది. విద్యను గురించి కూడ మనం మర్చిపోయాం మనం. దశ మహావిద్యలలో ఒక విద్య గాయత్రీ విద్య. ఇంకా తొమ్మిది విద్యలు మిగిలి ఉన్నాయి. ఈ 30 రోజులు సాధన మీరు సమానంగా చేసుకోగలుగుతే, 30 రోజులు తర్వాత ఆ మిగతా 9 విద్యలు కూడ నేను మీకు అందివ్వటానికి ప్రయత్నిస్తాను. అంచేత ఒక్క నిముషం మీరు నడుం నిటారుగా ఉంచుకోండి.

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

ఇది గాయత్రీ మంత్రం. ఈ గాయత్రీ మంత్రాన్ని 1875 నుంచి 1975 వరకు సర్వజనీనము చేయటానికి అనేక మంది వ్యక్తులు ప్రయత్నించినా ముందుకి మనకి కనిపించేది ఇద్దరే. ఒకళ్ళు దయానంద సరస్వతి. ఇంకోళ్ళు శ్రీరామశర్మ ఆచార్య. ఈ గాయత్రీ మంత్రము, మీరు చేసుకుంటూ చేసుకుంటూ చేసుకుంటూ ఉంటే సూక్ష్మ గాయత్రిగా మారుతుంది అని త్రిపుర తాపిని ఉపనిషత్తు చెప్తుంది మనకి. మరి అది సూక్ష్మ గాయత్రిగా మారితే ఏమవుతుంది, దాన్నే షోడశీ విద్య అని మనం చెప్పుకుంటాం.

శ్రీం క ఏ ఈ ల హ్రీం
హ స క హ ల హ్రీం
స క ల హ్రీం

క్రిందటి సంవత్సరం నవరాత్రుల్లో, భారత దేశంలో ఉన్నటువంటి గాయత్రీ సాధకులు కానివ్వండి, ప్రపంచంలో ఉన్నటువంటి గాయత్రీ సాధకులు కానివ్వండి, లేకపోతే మనందరికి గూడ గాయత్రీ మంత్ర శక్తిని ఇస్తున్నటువంటి ఋషులు సూక్ష్మ జగత్తులో చేసినటువంటి ప్రయత్నాల యొక్క శక్తి కానివ్వండి, షోడశి మంత్రము అంటే కూడ ఏదో చాలా మందికి తెలిసేది కాదు. ఇప్పుడు మనము షోడశి మంత్రాన్ని కూడ గాయత్రీ మంత్రంతో సమానం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం.

## శ్రీవిద్య అందరికీ అందాలంటే 16 కోట్ల 'శ్రీం' శబ్దము ఆవశ్యకత

ఈ శ్రీం అనేటటువంటి పదము ఎంత గొప్పది అంటే మనం ఎవరికి మర్యాద ఇవ్వదల్చుకున్నా గూడ మొట్టమొదట ఈ పదాన్నే వాడతాం మనం. శ్రీ అనే పదాన్ని వాడేటటువంటి దేశం భారతదేశం ఒకటే. ఎందుకు వాడతామో మనకి తెలీదు. అనేక అక్షరాలు ఉన్నాయి కదా, గౌరవ సూచకమైనటువంటి మంత్రాలు, అంతే కాకుండా అసలు భగవంతుడి నామమే ఓంకారమని చెప్పినప్పుడు, ఈ భారతదేశంలోనే ఓం అని మన పేరు ముందు పెట్టుకోవటానికి ఇష్టపడం మనం. శ్రీ అనే పేరు పెట్టుకుంటాం. ఆఖరికి జగద్గురువులకి గూడ, సన్యాసాశ్రమం తీసుకున్నటువంటి వాళ్ళకి కూడ ముందు మనం ఈ శ్రీ అనే పదమే పెడతాం మనం. ఎందుకు అంటే ఆ శ్రీవిద్య మనకి మాత్రమే తెలుసు. భారతీయులకి మాత్రమే తెలుసు. ఆ శ్రీవిద్య అందరికీ అందాలి అంటే 16 కోట్ల శ్రీం అనేటటువంటి శబ్దము వాతావరణంలోకి పంపించవలసి ఉంది.

ఈ ఒక్క పుస్తకములో మీరు చూస్తే గళ్ళుంటాయి. ఈ గళ్ళు ఒక వేపు (పేజీకి) 1500 గళ్ళున్నాయి, రెండవ వేపు 1500 గళ్ళున్నాయి. రోజుకి మీరు ఒక పేజీ వ్రాస్తే 3000 శ్రీం మంత్రాలు వ్రాసినవాళ్ళు అవుతారు. 40 పేజీలు ఉన్నాయి ఇందులో. 30 రోజులలో మీరు 1,25,000 'శ్రీం' బీజ మంత్రాలు వ్రాసిన వాళ్ళవుతారు. అలాంటి వాళ్లు 1500 మంది కనక కూర్చుని వ్రాస్తే ఒక నెల రోజులలో 18 కోట్ల శ్రీం బీజ మంత్రం పూర్తవుతుంది. మనకి అవసరం 16 కోట్లే, ఇంకో రెండు కోట్లు ఎక్కువవుతుంది ఒక నెలలో. ఈ పుస్తకాలన్నిటిని కూడ ఒక చంద్ర విద్యా స్థూపముగా, ఏ విధంగా అవుతే ఇక్కడ మనం సూర్య విద్యకు బీజాలు వేసుకున్నామో, కాకివాయి ఏ విధంగా అవుతే మనం అగ్నివిద్యకి already బీజాలు వేసి ఉన్నామో, ఇది పూర్తయిపోయే లోపల ఈ 16 కోట్లు పూర్తయిపోయే లోపల ఖచ్చితంగా ఆ మంత్రశక్తే ఎక్కడో అక్కడ ఈ చంద్రవిద్యకి కావలసినటువంటి బీజాలు గూడ వేసుకుంటుంది. ఆ స్థూపం ఎక్కడవుతే మనం కట్టబోతున్నామో అక్కడ మీరు వ్రాసినటువంటి ఈ పుస్తకాలన్నీ కూడ ఆ స్థూపం క్రింద ప్రతిష్టింపబడతాయి. ప్రపంచంలో చంద్ర విద్యను ఇంత వరకూ గూడ చంద్రవిద్య రూపంలో ఎవరూ అందివ్వలేదు. చంద్రవిద్య ఉంది ప్రపంచంలో. కాని ఈ ప్రయత్నానికి మీరందరూ దోహం చేస్తారు అని ఆశిస్తూ, ఈ మంత్ర లేఖన దీక్ష మీరు తీసుకుంటారు అని ఆశిస్తూ.

- స్వస్తి -



# సాధకులకు అతిముఖ్యమైనది నిద్రా స్థితి

(1995లో గుంటూరులోని థియోసాఫికల్ సొసైటీలో సీక్రెట్ డాక్ట్రిన్‌పై యిచ్చిన ఉపన్యాసాల నుండి)



ఓం.....ఓం.....ఓం.....

## ఎలా చెప్పాలో తెలియకపోతే చెప్పడం మొదలెట్టేయండి

ఆ క్వాంటమ్ మెకానిక్స్ యొక్క హిస్టరీ వ్రాద్దాము అనుకొన్నటువంటి వ్యక్తి, ఎక్కడ నుండి దాన్ని మొదలెట్టాలి అన్నది ఒక పెద్ద ప్రాబ్లమ్ అయింది అతనికి. రెండవ ప్రాబ్లమ్ ఏమయింది అంటే క్వాంటమ్ మెకానిక్స్ అంటే ఏమిటి అని ఐనిస్టీన్‌ని కొంతమంది ప్రెస్ రిపోర్టర్స్, ఐనిస్టీను, మేడం క్యూరి వాళ్ళందరూ ఒక మీటింగ్‌లో ఉన్నప్పుడు అడిగారట. ప్రపంచంలో మొత్తము పన్నెండుగురికి మాత్రమే దాని గురించి తెలుసు. మిగతా వాళ్ళెవరికి దాని గురించి తెలియదు. అసలది ఏంటో, ఎలా ఉంటుందో దాని యొక్క Purpose ఏంటో, అసలు ఏ ఉద్దేశ్యంతో ఆ విషయము కనిపెట్టబడిందో కొంచెం అర్థమయ్యేటట్టు చెప్పడం కష్టం అన్నారట. మీకే తెలియకపోతే మాకెక్కడ అర్థమవుతుంది అన్నారట ప్రెస్ రిపోర్టర్స్. అటువంటి పరిస్థితి ఈ సీక్రెట్ డాక్ట్రిన్ ఎక్కడ నుంచి మొదలెట్టాలి అంటే నాకు ఏర్పడింది నాకు. నేను ఏం Try చేశాను, మీరు చెప్పండి మనం ఎలా మొదలెడదామూ అని మిమ్మల్ని ప్రశ్నిస్తే, సంజీవరావు గారు పూర్తిగా దాన్ని Table term తీసి అది నా మీద పడేశారు. మళ్ళా ఇరుక్కున్నానన్నమాట. నా ప్రాబ్లమ్ ఎక్కడుందో అక్కడే ఉంది. కాని సాధారణంగా ఏదైనా ఒక విషయం గురించి ఎలా చెప్పాలో తెలియకపోతే చెప్పటం మొదలెట్టేయండి మీరు, దానంతట అదే ఒక క్రమంలో వస్తుంది అని పెద్దలు చెప్తూ ఉంటారు. అంచేత కాస్త సీక్రెట్ డాక్ట్రిను అలాంటి విషయాలు మనం మాట్లాడుకుంటూ ఉన్నప్పుడు చెప్పేవాళ్ళ యొక్క ఈ లోతును మీరు కాస్త గుర్తుంచుకోవాలి. విషయాన్ని ఎక్కడ నుంచి మొదలెట్టినా యాక్చువల్‌గా అది ప్రారంభం కాదది. అదెప్పుడూ మిడిల్‌లోనే ఉంటుంది. ఏ విధంగా అవుతే Circle యొక్క తుది, అంతము మనం చెప్పలేమో, సీక్రెట్ డాక్ట్రిన్ అటువంటి విషయాలు యొక్క తుది, అంతం గురించి మనం మాట్లాడలేం. అంచేత From where to begin, we don't know. And where to stop, we don't know. So we just begin from the begining.

ఏంటి from the begining, last class లో ప్రతీ Centuryలో కూడ last 10 years అందులో ముఖ్యంగా last 5 years చాలా ప్రముఖ పాత్ర వహిస్తాయి నెక్స్ట్ సెంచురీకి అని ఒక Statatistical data మనం అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేశాం.

## నిజమైన ఆధ్యాత్మికవేత్త చెబితే మాకు అర్థం కాలేదు అనే రిపోర్టు వస్తుంది

థియసాఫికల్ ప్రెసిడెంట్, థియసాఫికల్ సొసైటీ యొక్క ప్రారంభకుని యొక్క డైరీని కనక మనం చూస్తే 1883లో కల్నల్ ఆల్కాటు, బ్లావెట్స్కీ బాంబేలో లాడ్జిలో ఒకసారి కూర్చుని మాట్లాడుకుంటూ ఉన్నప్పుడు వాళ్ళిద్దరు మధ్య ఒక చర్చ జరిగిందట. Isis unvieled అని ఒక Book వ్రాసింది బ్లావెట్స్కీ సీక్రెట్ డాక్ట్రిన్ కంటే కొన్ని ఓ 20, 30 సంవత్సరాల ముందు. దాన్ని చదివిన మేధావులు, దాన్ని చదివిన వ్యక్తులు అందరూ గూడ పుస్తకం చాలా బావుంది. కాని మాకు అర్థంగాలేదు అన్నారట. వాళ్ళ రిపోర్టు అది. పుస్తకం చాలా బావుంది, కాని మాకేమీ అర్థం కాలేదు అన్నారట. Spiritual line లో నిజంగా ఒక సాధకుడు కాని, ఒక ఆధ్యాత్మికవేత్తకాని వ్రాస్తే, చెప్తే టెక్నికల్‌గా పరిస్థితి అలాగే ఉంటుంది. సావిత్రి గురించి కూడ అదే మాట్లాడుకుంటున్నాం మనం. మీరు ఇక్కడ క్లాస్ మొదలెట్టబోయే ముందు 'సావిత్రి' గురించి మాట్లాడుకుంటూ గూడ అదే Expression Express చేశాం, అర్థం కాదటండి సావిత్రి అని. అరవిందో వ్రాసినటువంటి సావిత్రి. కాని చాలా బావుంది అని ఎందుకంటారు చదివిన వాళ్ళు, అంతవరకూ ఎందుకు మా భగవద్గీతకే వస్తే అర్జునుడు, శ్రీకృష్ణుడు మధ్య శ్రీకృష్ణుడు కంటే గొప్పగా చెప్పగలిగినటువంటి వ్యక్తి భూమి మీద దొరకడు కదా! సాక్షాత్తు ఎవరి గురించి అవుతే సీక్రెట్ డాక్ట్రిన్ లాంటి పుస్తకాలు చెప్తున్నాయో ఆయనే స్వయంగా చెప్పదల్చుకున్నప్పుడు గూడ అర్జునుడు లాంటి శిష్యుడు వింటూ ఉన్నప్పుడు గూడ అంతా కన్‌ఫ్యూజనే. ఏదో మంచిది ఒక్కటి చెప్పు బాబూ అంటాడు, భగద్గీతలో. ఒక్కటి చెప్పు బాబూ అంటే ఒక్కటి చెప్పడు మళ్ళా. చాంతాడు బిగినవుతుంది. మళ్ళా ఓ 20, 30 శ్లోకాలు చెప్పుకున్నాక మళ్ళీ స్టాపు. నువు ఇదీ చెప్తున్నావు మంచిదని, అదీ మంచిదని చెప్తున్నావు. ఇంతకీ నన్నేం చెయ్యమంటావ్? చెప్తున్నాను విను, ఇదీ రైటే, అదీ రైటే అని మళ్ళా మొదలెడతాడు.

## జీవితాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాం

ఇది ఎందుకు చెప్తున్నాను అంటే మనం ఈ సీక్రెట్ డాక్ట్రిన్ క్లాసెస్ చదువుతూ ఉన్నప్పుడు అనేకసార్లు వెనక్కి ముందుకి, వెనక్కి ముందుకి, వెనక్కి ముందుకి రావల్సి ఉంటుంది. ఆ రావల్సి ఉండటం ప్రకృతి యొక్క నియమం అది. ఎంచేతంటే మనం మిగతా విషయాలులాగ ఒక విశిష్టమైనటువంటి పరిధిలో ఉన్నటువంటి విజ్ఞానాన్ని మాత్రమే మనం చర్చించుకోవటానికి ఇక్కడ కూర్చోలేదు. The life itself, జీవితాన్ని పూర్తిగా, సమగ్రంగా అర్థం చేసుకోవటానికి, ప్రయత్నం చేయటానికి కూర్చున్నాం. కాని జీవితాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవటం అంటే ఏమిటి? అంటే అనంతాన్ని పూర్తిగా అర్థం చేసుకోవటం అని వివేకానంద ఒకచోట definition ఇస్తాడు. అందరూ తలలూపుతారు Thousand Island Parkలో వివేకచూడామణి మీద Lectures ఇస్తూ After all what is life? It is just like understanding Infinity అంటాడు. కాని Infinity అంటే ఏమిటని? If you know it? If you can grasp it? దాన్ని మీ అవగాహనలోకి తెచ్చుకున్న మరుక్షణమే అది Infinity కాదది. Finite అయిపోయింది. కదా! అదీ ప్రాబ్లమ్ వస్తుంది ఇక్కడ. అదే ప్రాబ్లమ్‌ని మళ్ళా విశ్వరూప దర్శనంలో గూడ అర్జునుడు face చేస్తాడు. చివరికి అంతా అయిపోయి, confuse అయిపోయి ఇదంతా నాకు వద్దు బాబోయ్ అని దణ్ణం పెట్టేసి, మళ్ళా నీ మామూలు స్వరూపంలోనే చెప్పు తప్పు, నీ సీక్రెట్ స్వరూపము, ఈ గుప్త విద్య, ఈ విశ్వరూపము నాకు వద్దూ అంటాడు. కాని మనం అర్జునుడు కంటే 5,000 సంవత్సరాలు సీనియర్స్‌మి. అది మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. అంచేత అర్జునుడు కన్‌ఫ్యూజ్ అయ్యాడు అంటే మనం కన్‌ఫ్యూజ్ అవ్వాలి అని రూలులేదు. ఇది Back groundలో ఉంచుకోండి. ఈ సీక్రెట్ డాక్ట్రిను ఎన్నాళ్ళు జరుగుతుందో, ఎప్పుడు ఇది జరిగినా ఈ



confusion ప్రతీ రోజుఉంటుంది. కాని ఈ confusionలోంచి way out, బయటికి వెళ్ళాలి అంటే రెండు సూత్రాలు ఉన్నాయి. ఆ రెండు సూత్రాల్ని కనక మనం బాగా ఈరోజు హృదయాంగమనం చేసేసుకోగలుగుతే ఏ ఆధ్యాత్మికమైనటువంటి పుస్తకం అయినా మనకి కన్‌ఫ్యూజన్‌లోకి తీసుకురాదు.

## జడ పదార్థము - చేతనత్వము - జీవితము

మెత్తము ఆధ్యాత్మికత రెండు విషయాలను స్పష్టంగా Explain చేయటానికి ప్రయత్నం చేస్తుంది. ఒకటి, జడము రెండోది చేతనత్వము, life or consciousness. ఇక్కడ నేను చిన్న తప్పు word వాడాన్నేనసలు. జడము కరెక్టే. మనకందరకి అర్థమవుతోంది. Life or consciousness అని word వాడాం. అది టెక్నికల్‌గా తప్పు. Life is different from consciousness. Life అంటే జీవితము; జడత్వము, ఈ రెండూ ఎప్పుడేతే Interact అవుతాయో ఏర్పడేది consciousness. ఆ తేడా గుర్తుంచుకోవాలి మనం. అంటే మూడు పదాలు వాడాల్సి వస్తుంద ఇంక మనం. త్రయీ విద్య అని దీన్నే భగవద్గీతలో గూడా చెప్తూ ఉంటాడు. ఒకటి జడ పదార్థాల గురించి, రెండోది జడ పదార్థాలను ఉపయోగించుకుంటూ **Some thing is expressing itself.** ఏదో తనని తాను అభివ్యక్తి చేసుకోవటానికి ప్రయత్నం చేస్తోంది. **That something,** దాన్నే **life** అంటాం మనం. ఈ రెండూ ఎప్పుడైతే Interact అవుతాయో ఏర్పడేటటువంటి దాన్ని మైండ్ అంటాం, consciousness అంటాం మనం. చేతనత్వం అంటాం. ఇది గుర్తుంచుకుందాం మనం. First Trinity. అనేక ట్రినిటీలు, ఈ మనం ఈ ఆధ్యాత్మిక విద్య మొదలెడుతున్నప్పుడు వస్తాయి. ఇవాళ ఈ ట్రినిటీజ్ గురించి మనం ఎక్కువగా చదువుకుందాం మనం. అంచేత ఫస్ట్ ట్రినిటీ, Life - consciousness - matter.

జడ పదార్థము - చేతనత్వము - జీవితము.

## ఎందుకూ పనికిరాదు అనుకునే నిద్రాస్థితే అన్నిటికి మూలకారణం

ఇంకోరకమైనటువంటి ట్రినిటి మన జీవితంలో మనం చూస్తూ ఉంటాం

జాగ్రదావస్థ - స్వప్నావస్థ - సుషుప్తావస్థ

ఇది lifeకి సంబంధించినటువంటి states కాదు ఇవి.Consciousnessకి సంబంధించినటువంటి చేతనత్వాలు. చేతనత్వానికి సంబంధించినటువంటి పదాలు. ఈ ట్రినిటీని మళ్ళా గుర్తుంచుకోండి. జాగ్రదావస్థ - స్వప్నావస్థ- సుషుప్తావస్థ.

ఈ పదాలు వాడుతున్నప్పుడు ఆధ్యాత్మిక జగత్తులో మనం ఇంకొక విషయం గుర్తుంచుకోవాలి. సాధారణంగా మనం నిత్య జీవితంలో ఏంటి అంటే మనం అనుకునేది జాగ్రదావస్థ ఈజ్ ద మోస్ట్ యాక్టివ్ స్టేట్. చాలా సక్రియమైనటువంటి స్థితి జాగ్రదావస్థని. స్వప్నావస్థ, in, some Illuminations, మెలకువగా ఉన్నప్పుడు జరిగిన ఏవో చిల్లర మల్లర సంఘటనలు మన మనస్సు మీద రియాక్ట్ అయి, గుర్తుండి ఏదో మాలిన్యాలు బైపు అనుకుంటాం. ఎందుకూ పనికిరాని స్థితి నిద్రస్థితి. ఎందుకూ పనికిరాడు, నిద్రపోతున్నాడు వాడు, కుంభకర్ణుడు అంటా ఉంటాం గదా! 6 నెలలు పడుకునేవాడు అని. అదే అనుకుంటాం. కాని ఆధ్యాత్మిక. శాస్త్రజ్ఞులు ఈ sleep stateని కారణ జగత్తు అంటారు. The cause, ఈ సంపూర్ణ సృష్టికి గూడా, మనం మాట్లాడుకుంటూ ఉన్నటువంటి యే, any thing, cause దేని గురించి అయినా మీరు మాట్లాడండి. వాడన్నిటికి గూడ కారణము ఆ స్టేటు. దేన్నవుతే మనము నిద్రా అంటున్నామో, దేన్నవుతే మనము అజ్ఞానం అంటున్నామో, దేన్నవుతే మనం darkness అంటున్నామో, ఆ స్థితి అన్నిటికి మూల కారణం. The root cause. అక్కడ నుంచి ఇంకాస్త తగ్గిన స్థితి స్వాప్నిక స్థితి ఈ జాగ్రదస్థితి ఉందే, ప్చ్, అసలు ఎందుకూ పనికి రాదు, Spiriutal science ప్రకారం. It is a Science గుర్తుంచుకోండి. మనం ఈ సీక్రెట్ డాక్ట్రిన్ పూర్తయ్యే టైమ్‌కి పూర్తిగా దీంట్లో ఉన్నటువంటి రియాలిటీని with proves ప్రజెంట్ చేస్తుంది. With Scientific proves బ్లావెట్స్కీ.

## ట్రినిటీస్‌ని అవగాహన చేసుకుంటే ఏ ధర్మ గ్రంథమయినా అర్థమవుతుంది

కాని ఈ రివర్సల్ ఉందే, మనకి నిత్య జీవితంలో మనం చెందేటటువంటి అనుభూతి ఏంటంటే, మెలకువగా ఉన్నప్పుడు చాలాPerfectగా ఉన్నాం అని, అంతా అర్థమవుతోంది అని. Everything in order అని అనుకుంటాం. స్వాప్నిక జగత్తులో Evertything is in disorder. ఒక మనిషి అలా వస్తూ ఉంటాడు. సడన్‌గా వాడు సింహమై పోతాడు. సడన్‌గా కోతై పోతాడు. సడన్‌గా వాడే భగవంతుడై పోతాడు. అంతా గందరగోళంగా ఉందనిపిస్తుంది. సరే deep sleep state లో Nothing happens. ఈ ట్రినిటీస్ నేను చెప్తున్నది మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇందాకే చెప్పాను నేను, ఈ ట్రినిటీస్ they may be boring. కాని ఒకసారి దీన్ని మీరు అవగాహన చేసుకుంటే, అసలు సీక్రెట్ డాక్ట్రిన్ కాని, భగవద్గీత గాని, బైబిల్ కాని, ఖురాన్ కాని anything spiritual, ఇంకోళ్ళు ఎవరూ చెప్పక్కర్లేదు మీకు. మీకే అర్థమై పోవటం మొదలెడుతుంది. జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ.

## నిద్రాస్థితిపై రష్యాలో, అమెరికాలో జరిగిన ప్రయోగాలు

ఇందులో **Importance** నిద్రాస్థితికి ఇవ్వాలి మనం. సాధకులు నిద్రాస్థితికి చాలా ఇంపార్టెన్స్ ఇవ్వాలి. 1962-63 అనుకుంటా I am not very sure. రష్యాలో ఒక Experiment జరిగింది. జరగటమే కాకుండా కొన్ని పేపర్ అడ్వర్‌టైజ్‌మెంట్ కూడ చూసినట్టు గుర్తు. మీకు కూడ గుర్తుంటుందేమో! ఆ ఎడ్వర్‌టైజ్‌మెంట్ ఏంటంటే Learn while you sleep. మీరు నిద్రపోయి ఉండగా నేర్చుకోండి. కొన్ని కేసేట్సు కూడ వచ్చినట్టు గుర్తు నాకు. But some how ఇప్పుడది పెద్ద Fashionలో లేదు. It is not in fashion now. కాని 1980-82లో అమెరికాలో ఒక రీసెర్చి జరిగింది. ఏంటా రీసెర్చి, మీ పిల్లలు చదువులో బాగా చదవటం లేదా, మార్కులు బాగా రావటం లేదా, 150 డాలర్లు కట్టండి. మేము వాళ్ళను హాయిగా పడుకోబెడతాం. ఇదీ ఎడ్వర్‌టైజ్‌మెంట్. Real advertisement. ఇది వచ్చింది. Parents got confused. పిల్లలకి చదువు రావటం లేదు. మార్కులు రావటం లేదు. ఎందుకూ పనికిరాని స్థితిలో ఉన్నారు అంటే 150 డాలర్లు యిచ్చుకొని తీసుకెళ్ళి వాళ్ళను పడుకోబెట్టడం ఏంటీ అని? వెళ్ళారు కొంత మంది ఎంటర్‌ప్రెన్యూర్‌లో స్పిరిట్ ఉన్నటువంటి పేరెంట్స్. వెళ్తే అక్కడ ఏం చేస్తున్నారట, ఓ ఇరవై, ముప్పై సీట్లున్నాయి, ఏరోప్లేన్ సీట్సు. అంటే ఏరోప్లేన్‌లో ఉండేటటువంటి కుషన్ సీట్సు. కాళ్ళు అలా పెట్టుకుంటే పడుకోవటానికి వీలుగా ఉండేటటువంటి సీట్సు. ప్రతీ సీట్‌కి హెడ్ దగ్గరేమో ఇయర్ ఫోన్స్ ఉన్నాయట. ఆ ఇయర్ ఫోన్స్ ఎదురుగుండా ఉన్నటువంటి ఒక కలర్ టీ.వీ.కి కనెక్షన్ ఇవ్వబడి ఉందిట. ఏం జరిగిందట అక్కడ, వీడు ఏ సబ్జెక్ట్‌లో వీకో, ఆ సబ్జెక్ట్ యొక్క ఆడియో, వీడియో క్యాసెట్టు, Pre recorded Cassettes, టి.వీ.లో ఫిక్స్ చేసి వీడ్ని భోంచేసి రమ్మంటార్ట. వచ్చి నిద్రపోతాడు. నిద్రపోయింతర్వాత ఆ Cassette ఆన్ చేస్తారు. వాడికి హెడ్ ఫోన్Sound ఎలాగ prefix చేసి ఉంటుందంటే వాడి sleep disturb కాకుండా. Within 3 or 4 weeks all of them got into A or B grade extra. అంటే C gradeలో ఉన్నటువంటి అంటే 3rd grade students అంతా గూడ higher gradesకి వెళ్ళారుట. దాంతర్వాత ఆ Experiment ఏమయింది, I don't know అంతవరకే ఆ పుస్తకంలో యిచ్చాడది, జరుగుతోంది అని.

## చాలా మంది శాస్త్రజ్ఞులు నిద్రలోనే కొత్త విషయాలు కనిపెట్టారు

అంటే ఏంటి అర్థం అక్కడ మీరు నిద్రపోయి ఉన్నప్పుడు something is cooking. Something is happening. మనం గూడ చాలాసార్లు ఏదైనా ఒక ప్రాబ్లెమ్‌కి సొల్యూషన్ దొరక్కపోతే, Let us sleep on it. నిద్రపోదాం దాని మీద అని As a Chemistry Lecturer, చాలా మంది సైంటిస్ట్స్ యొక్క పెర్సనల్ బయోగ్రఫీస్‌తో నాకు టచ్‌ఉంది. బయోగ్రఫీస్‌తో, I am not in touch with them, but with their



lives. వీళ్ళందరూ గూడ నిద్రలోనే వాళ్ళు కనిపెట్టినటువంటి అమోఘమైనటువంటి రీసెర్చ్‌స్ కనిపెట్టారు. అందుకే మా స్టూడెంట్స్‌కి నేను ఎప్పుడూ చెప్తూ ఉంటాన్నేను, మీరు బాగా నిద్రపోతూ ఉంటే Then you are certainely a scientist.

## నేల్స్ బోర్ - పరమాణు నిర్మాణం

ఎంచేత? నేల్స్‌బోర్ ఎగ్జాంపుల్ తీసుకుందాం. రూథర్‌ఫోర్డ్ లాబరేటరీ, కేంబ్రిడ్జిలో They were working on the hypothesis of atomic medal. పరమాణు నిర్మాణం గురించి ఆలోచిస్తున్నారు. ఇప్పుడు మనం చాలా ఈజీగా చెప్పేస్తాం, న్యూక్లియస్ ఉంది, ప్రోటాన్స్ ఉన్నాయి అందులో. దాని చుట్టూరా ఎలక్ట్రాన్స్ తిరిగిపోతున్నాయి అని. కాని అది కనిపెట్టినప్పుడు It was not so simple. తర్జన భర్జనలు సాగుతున్నాయి. 22 Years old నేల్స్ బోర్, రూథర్‌పర్డ్ లాబరేటరీలో రీసెర్చి చేస్తున్నాడు. కాయితాలు మీద కాయితాలు నింపుతున్నాడు, Experiments మీద Experiment చేస్తున్నాడు. అన్నీ ఫెయిల్యూర్ అయిపోతున్నాయి. ఒక రోజు మధ్యాహ్నం 2 గంటలకి నిద్రకొచ్చేసిందిట. నిద్రలో he saw the model. లేచాడు, it is a history. తన memoidsలో వ్రాసుకున్నాడు నేల్స్‌బోర్, I saw it. నేను దర్శించాను దాన్ని అన్నాడు.

## హెక్క్యులర్ - బెంజిన్ ఇన్‌స్ట్రక్చర్

హెక్క్యులర్ పేరు విను ఉంటారు మీలో చాలామంది. బెంజిన్ ఇన్‌స్ట్రక్చర్ కనిపెట్టినవాడు. అతనూ అంతే నిద్రలో చూశాడు బెంజిన్ ఇన్‌స్ట్రక్చర్. ఎవర్ని చూశాట్ట, కోతుల్ని చూశాడు నిద్రలో. మనం అంటాం నిద్రలో కోతి కన్పిస్తే మంచిది కాదు అని. కాని హెక్క్యుర్ మంచిదయింది. He got a very good price for it. బెంజిన్ ఇన్‌స్ట్రక్చర్ అని ఈనాడు చెప్పుకుంటున్నాం అతని గురించి. ఏంటి చూశాడు అతను, ఉహూ 6 కోతులు, ఒక తోకను ఒక దాన్ని పట్టుకుని double bond, single bond formationలో ఉన్నాయట. అది పట్టుకున్నాడు.

## సూయింగ్ మెషిన్

ఇంతకంటే, అంటే సైంటిస్ట్‌లకేనా నిద్రలో వచ్చేది? కాదు. Sewing machine కనిపెట్టినతను. అతను Sewing machine కనిపెడదాం, కుట్టటం అనేది చాలా సింప్లిఫైడ్ ప్రోసెస్ చేద్దాం అని almost తన ఆస్తినంతని తగలెట్టేసుకున్నాడు. చివరికి ఏ స్థితికి వచ్చాడు అంటే ఒక రోజు, ఇంక Next day ఇంక ఇల్లు ఖాళీ చేసేయ్యాలి, ఆస్తంతా వేలం వేసేస్తారు, కోర్టు అమీనాయో, క్లర్కో ఎవడో వస్తాడు, ఇంక ఏం లాభం లేదు అన్న పరిస్థితిలో ఉన్నాడు. ఆ రోజు రాత్రి నిద్ర పోయాడు. అతను భార్యా, పిల్లలు వీళ్ళందరూ గూడ ఏంటంటే This is our last sleep in this house. ఇంక మన సొంత ఇంటి మీద ఆశ లేదు. ఇంక ఇల్లు అయిపోయింది మనది, పడుకుందాం అని కబుర్లు చెప్పుకుంటూ late at night they slept. కల చూశాడతను. ఏమని కల చూశాడతను? అతను సెంటర్లో ఉన్నాట్ట. రెడ్ ఇండియన్స్, అమెరికన్ అతను. రెడ్ ఇండియన్స్ అంటే కోయజాతి వాళ్ళు. ఈటెలతో అతన్ని పొడుస్తున్నారూ అని. ఇతను కెవ్వుమని కేకపెట్టి లేచాడు. భార్య ఏదో అడగబోయింది. 'ఆగు' అన్నాడు. అని ఆ కలని నెమరేసుకుంటే, ఏంటి అతనికి గుర్తొచ్చింది విచిత్రం, ఇతన్ని ఏ బళ్ళాలతో అయితే పొడుస్తున్నారో, బళ్ళాలు మీకు తెలుసు కదా. ఇలా ఈటె ఉంటుంది. ఆ చివరేమో ఒక Sphere head లాగా ఉంటుంది. ఆ స్పియర్ హెడ్‌లో ఒక కన్నం ఉందిట. బెజ్జం. దాని గురించి ఆలోచించి చిన్న బెజ్జం పెట్టాడు సూదిలో. తెలుసు కదా, సూయింగ్ మెషీన్, రివల్యూషన్ అయింది. మనమేం అంటాం, ఆస్థి అమ్ముకునే పరిస్థితి వచ్చింది కనక, భయపడ్డాడు కనక, పిరికివాడు అయిపోయాడు కనక భయంకరమైన నైట్ మేర్ వచ్చింది, వాణ్ణి చంపేస్తున్నారు అందరూ అని. కాని అందులోంచి అతను ఏం పట్టాడు, దేన్ని గురించి అవుతే అతన తన ఆస్థినంతటిని పోగొట్టుకుంటున్నాడో, దాన్ని కనిపెట్టగలిగాడు.

## సంయమనం అనే పదము యొక్క నిర్వచనం

యా నిశా సర్వ భూతేషు తస్యాం జాగ్రత్తిర్, సంయమి అనే పదం మనం జాగ్రత్తగా గుర్తించాలి సీక్రెట్ డాక్ట్రిన్‌లో. సంయమము లేని వాళ్ళకి సీక్రెట్ డాక్ట్రిన్నే కాదు అసలు ఏ సైన్సూ అర్థం కాదు. ఈ సంయమము అనే పదానికి simple గా ఒక definition యిచ్చుకోవచ్చు. ఒక నిర్వచనం యిచ్చుకోవచ్చు. ఏలక్ష్యం కోసం అవుతే తను అవస్థ పడుతున్నాడో, ఆ లక్ష్యము తప్ప మిగతాదేది వాడి మనస్సులో ఉండకూడదు. దాన్నే ఏకాగ్ర చిత్తము అనండి, కాన్‌సన్‌ట్రేషన్ అనండి, సమాధి అనండి మీ యిష్టం మీరు ఏదైనా పేరు పెట్టుకోండి. ఆ స్థితిలో మీరు ఉన్నారా?

## ఏ పని ఎప్పుడు చేస్తున్నారో దాన్ని ఏకాగ్రతతో చేయండి

కాని, కాని చాలా మందికి ముఖ్యంగా భారతీయుల్లో నేను చూసిన ఒక లోటు ఎత్తి చూపిస్తున్నాను నేను. కొంత మందికి నచ్చకపోయినా. ఎంటా లోటు అంటే, సంయమము ఉండాలి, ఏకాగ్ర చిత్తం ఉండాలి, నిరంతరము భగవంతుడి మీద ధ్యానం ఉండాలి అని ఆఫీసులోనో, ఎప్పుడో పని చేస్తూ ఉన్నప్పుడు ఏమో భగవంతుని స్మరిస్తూ ఉంటారు. భగవంతుడు దగ్గర కూర్చుని జపం చేసుకోవాల్సినప్పుడేమో ఆఫీసు విషయాలు తలుచుకుంటూ ఉంటారు. రివర్స్ చేస్తారు. చెయ్యక్కర్లే అది. మీరు ఏ పని ఎప్పుడు చేస్తున్నారో దాన్ని ఏకాగ్రతతో చెయ్యండి. దాని మీద మాత్రమే మీరు కాన్‌సన్‌ట్రేషన్ పెట్టండి. ఇలాంటి స్పీచులు జరుగుతున్నప్పుడు గూడ చాలా మంది చేసేటటువంటి తప్పు, ఒకప్పుడు నేను చేసినటువంటి తప్పుగూడ ఏంటి అంటే, ఇలా మాట్లాడుతోన్నప్పుడు, ఇది జరుగుతోన్నపుడు ఇది వరకు already మనం ఈ విషయం గురించి తెలిసున్న విషయాలు, లేకపోతే మనం దేన్ని కరెక్ట్ అనుకుంటున్నామో ఆ విషయాలు, దాంట్లో పోల్చటం మొదలెడతాం మనం. అది It is a habit. అసలా habit form అయిపోయింది మనకి. ఇది రైటా, తప్పా అని ఆ క్షణంలోనే నిర్ణయించుకోవటానికి try చేస్తాం తప్ప, Let us give a fair chance. ముందు జాగ్రత్తగా అతను చెప్పిందేంటో అంతా విందాం మనం. విన్న తర్వాత అసలేంటగి అన్నది analysis చేద్దాం అనేది సంయమి అనే పదం యొక్క అర్థం. First heart it. దాన్నే బుద్ధుడు ఏమని చెప్పాడు, సమ్యక్ శ్రవణము అన్నాడు. పేర్లు మారాయి అంతే. అందరూ చెప్పేది ఆ సంయమం గురించే.

## ఒకే విషయాన్ని నేనే తిరిగి తిరిగి చెప్పటం లేదు

అంచేత ఈ సీక్రెట్ డాక్ట్రిన్ క్లాసెస్‌లో నేను మీతో రెండో రిక్వెస్ట్ అది చేసేది. మొదటి రిక్వెస్టు నేను చేసింది ఏంటంటే, If I seem to be going in circles, I am not going in circle అన్నది గుర్తుంచుకోండి మీరు దయచేసి. అంటే ఒకే విషయాన్ని తిరిగి తిరిగి చెప్తున్నాడే, ఒకే విషయాన్ని నేను చెప్పటం లేదు. ఒకే విషయాన్ని అనేక దృష్టి కోణాలతో చెప్పటానికి Try చేస్తున్నప్పుడు Repetetion జరగొచ్చు. అలాగే ఇక్కడేం చెప్తున్నాను నేను, keep an open mind చాలా open mind ఉంచుకోవాలి.

## ముందే ఏర్పరచుకున్న అభిప్రాయాలను పక్కన పెట్టండి

బ్లావెట్స్కీ ఇది చెప్పడం ఏంటి, మాకు అంతా తెలుసు! మాకు అంతా తెలియడం అన్నది ఎంతలాగ భారతీయ నరనరాలలో పాతుకుపోయింది అంటే అర్జునుడు శ్రీకృష్ణుడికి చెప్తాడు అసలు తత్వం అంతా. మీరు వినండి కాస్త జాగ్రత్తగా భగవద్గీత ప్రథమోధ్యాయంలో, మహాభారత యుద్ధానికి తయారయి, రెడి అయిపోయి లెక్చరు కొడతాడు శ్రీకృష్ణుడికి. శ్రీకృష్ణుడికి he says, what is right and what is wrong. అంచేత నెత్తురు కూడు నాకెందుకయ్యా, వెళ్ళిపోదాం. కరెక్ట్‌గా చెప్తే ఈనాడు ఉన్నటువంటి ఆధ్యాత్మిక దృష్టి కోణంలో కూడ అర్జునుడు చెప్పింది కరెక్ట్. శ్రీకృష్ణుడు చెప్పింది రాంగ్. probably మనకు ఆ ఇన్‌గ్రెయింట్



ఫీలింగ్ ఉందే శ్రీకృష్ణుడు చెప్పేడుట అని, దానివల్ల మనం దాన్ని కరెక్ట్ అని accept చేస్తున్నాం తప్ప, శ్రీకృష్ణుడు అర్జునుడు పేర్లు తీసేసి, ఇలా యుద్ధం జరగాల్సిన పరిస్థితి వచ్చిందిట. అలాంటప్పుడు ఒక వ్యక్తి ఏమో యుద్ధం చెయ్యమన్నాట్ట. రెండో వ్యక్తి ఏంటి ఇదంతా మాయ, ఏంటి ఈ మోహాలు ఇవంతాను, రాజ్యం కోసమా ఇదంతాను, ఛట్. Renounce అని చెప్పేడంటే ఓటు ఎవరి కేస్తాం మనం స్పిరిట్యువలిజమ్‌లో, అర్జునుడి కేస్తాం., అన్‌ఫార్చునేట్‌గా మనకు తెలుసు శ్రీకృష్ణుడు భగవంతుడు అని. తెలుసు కాదు, We accept it. We have not realised it. అంచేత శ్రీకృష్ణుడు తప్పు చెప్పడు కనక, అర్జునుడే తప్పు అని నిర్ణయించుకుంటున్నాం ఆ Pre-conceived notions ఇక్కడ పనికిరావు. అది ఒక్కటి కొంచెం ప్రక్కన పెట్టండి. ఇది రెండోది.

## థామస్ ఆల్వా ఎడిసన్ - ఫిలమెంట్



చేతనత్వం గురించి మాట్లాడుకుంటున్నాం మనం. ట్రినిటీస్ గురించి మాట్లాడుకుంటున్నాం. అందులో జాగ్రదావస్థ, స్వప్నావస్థ, నిద్రావస్థ గురించి మాట్లాడుతూ నిద్రావస్థలో వచ్చినటువంటి స్వప్నాల వల్లే సైంటిస్టులు దేశానికి చాలా అందివ్వగలిగారు ప్రపంచానికి అనేది prove చేయటానికి ఈ Examples యిస్తున్నాను నేను. ఇంకొక Example యిస్తాన్నేను. అంటే ఆ సంయమత్వం సాధకుడు ఏ మూడ్‌లో ఉండాలో చెప్పటానికి. థామస్ ఆల్వా ఎడిసన్ పేరు మీరు అందరూ వినే ఉంటారు. అతను ఒక మార్కుతో, సహస్రార చక్ర సాధన, సహస్ర సంఖ్య మిస్ అయ్యాడు. 999 పేటెంట్స్ ఉన్నాయట అతని పేరు మీద. ఆ ఒక్కటిగూడ చేసేసి ఉంటే వెయ్యి పూర్తయిపోయేది. అతను bulbs తయారు చేయటానికి Electricity bulb మాన్యుఫాక్చర్ గురించి ఆలోచిస్తున్నాట్ట. రకరకాల experiments చేశాట్ట అతను. ఎన్ని రకాల experiments చేశాడో మనకు గుర్తు లేదు. రెండు, మూడేళ్ళు జరిగిందట. అసిస్టెంట్సూ, వాళ్ళూ వీళ్ళు ఏం పదార్థం దొరికితే ఆ పదార్థాన్ని తీసుకురావటం, ఆ electric bulb ఉంటుంది కదా! ఆ bulbలో ఇలాగ రెండు వైర్లు బయటకి వస్తూ ఉంటాయి, ఆ మధ్య ఫిలమెంట్‌గా, తీగలాగ ప్రతీ పదార్థాన్ని use చేశార్ట వాళ్ళు. అన్నీ ఫ్యూజ్ అయిపోయాట్ట. అసలు ఏదీ వెలిగేది కాదు, నిద్రపోయాడు. నిద్రపోలేదు, అలసిపోయి మాగన్ను పట్టిందిట. కునికి లేచాట్ట. లేస్తే, ఈ టేబుల్ ఉంటుంది కదా, ఆ టేబుల్ యొక్క అంచుకి కోటు బటను ఊడింది. కోటు బటను ఊడింది, ఆ తాడు ఉంటుంది కదా, cotton thread అది కాస్త బయటకి వచ్చింది. దాన్ని ఇలా పీకాడు. ఇది ఎందుకు ఉపయోగించుకోకూడదు అనుకున్నాట్ట. ఉపయోగించాడు, he got success. 12 గంటలు వెలిగిందిట ఆ bulb. Then off course it is history.

## జాగ్రదావస్థలోని ప్రయత్నాలే నిద్రాస్థితిలోని దర్శనానికి కారణం

అంటే ఇక్కడ అంతా నేను ఎందుకు చెప్తున్నాను అంటే మన అందరం చేసేటటువంటి ఆధ్యాత్మిక

జగత్తులో చేసే తప్పు ఏంటి అంటే, సాధన భౌతిక జగత్తులో మేలుకొని చేస్తున్నాం అది సాధన అనుకొంటాం మనం. అది కాదు. కాని రెండు, మూడేళ్ళ బట్టి ఆ బల్బ్ ఫిలమెంట్ కావలసినటువంటి జాగ్రదావస్థలో చేసినటువంటి experiments. చివరికి అతనికి నిద్రావస్థలో, స్వప్నములో దర్శించటానికి ఉపయోగపడింది. ఆ దర్శనం, అందుకే సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క హెడ్డింగ్ కనక మీరు చూస్తే, సీక్రెట్ డాక్ట్రిన్ అని వ్రాసుంటుంది. దాని క్రిందన ఏం వ్రాసి ఉంటుంది. Science, philosophy and religion. అందుకే ఇందాక నేను చెప్పానేను, Circuits లాగ అనుకొని వీడు, సీక్రెట్ డాక్ట్రిన్ హెడ్డింగ్‌లో మొదట సైన్సు చెప్పుండావిడ. It is the synthesis of Science, religion and Philosophy. సైన్సు గురించి చెప్తున్నాను నేను మీకు, ఆ synthesis ఎలా చేసిందో ఆవిడ.

## నిద్రలోకి వెళ్ళని సాధన, సాధన కానేకాదు

జాగ్రదావస్థ కంటే ఆధ్యాత్మిక జగత్తులో నిద్రావస్థకి చాలా ఎక్కువ ప్రామినెన్స్ ఉంది. దీనివల్ల బాగా నిద్రపోతున్న వాళ్ళు ఎవరైనా మీ పిల్లలు ఉంటే, వాళ్ళు, ఆధ్యాత్మిక జగత్తులో చాలాముందుకి వెళ్ళిపోతున్నారు, నిద్రపోనివ్వండి అని నేను చెప్పాను అనుకోకండి మీరు. అది వేరు, ఇది వేరు. ఈ నిద్ర వేరు, ఆ నిద్ర వేరు. అది. అంచేత వాళ్ళు నిద్రపోతున్నారు కనక, సీక్రెట్ డాక్ట్రిన్‌లో బ్లావెట్స్కీ అంతటి వాళ్ళు చెప్పారు. అది అథారటేటివ్‌గా చెప్పింది కనక, Very good. Let them sleep అని అనుకోకండి. ఈ sleepవేరు, ఆధ్యాత్మిక జగత్తులో ఏ slelep గురించి మనం చెప్తున్నామో ఆ slelep వేరు. అక్కడ చెప్పదల్చుకుంది ఏంటి అంటే, మీరు సాధన చేస్తే జాగ్రదావస్థలో మాత్రమే సాధన చేయకండి. **It should go into your sleep.** మీ నిద్రలో వెళ్ళిపోవాలి సాధన. నిద్రలోకి వెళ్ళని సాధన, సాధన కానే కాదు. చిన్న పిల్లలు కలవరిస్తూ ఉంటారు, కొంతమంది ఇళ్ళకు వెళ్తూ ఉంటాను నేను. మాష్టారు, పిల్లలు, ఏదో కలవరిస్తాడండి. టెండ్యూల్కర్ హిట్ సిక్సర్ అని అరుస్తూ ఉంటాడు మా అన్నయ్య కొడుకు. కరెక్ట్ సాధకుడు వాడు. ఆ ఏకాగ్రత, టి.వి. చూసినపుడు టెండ్యూల్కర్ సిక్స్ కొట్టాలి అనే ఆ కోరిక స్వప్నావస్థలో ఎలా రిప్రొడ్యూస్ చేసుకుంటున్నాడో, భగవంతుడి మీద ఆ తీవ్రతని, **intensity** మనం పొందగలిగితే ఎక్కడో అక్కర్లేదు ఇప్పుడే వస్తుందంటారు.

-స్వస్తి -

## జ్ఞానముతో కూడిన కర్మాచరణ చేయాలి

ప్రశ్న ఏంటంటే అడిగింది ఇక్కడ, కర్మకంటే జ్ఞానం గొప్పదన్నాడు. జ్ఞానమే గొప్పదయినప్పుడు ఎందుకు నన్ను ఈ యుద్ధం చేయమని నువు ప్రోత్సహిస్తున్నావు?

చిన్న కుర్రాడి చేతిలో కత్తి ఉంటుంది. బ్రెయిన్ సర్జన్ చేతిలో కత్తి ఉంటుంది. కర్మ ఒక్కడే. ఇద్దరూ ఒక విధంగా చెప్తే ఘోరమైన కర్మే. వీడూ కోస్తాడు. వాడూ కోస్తాడు. కాని జ్ఞానంతోపాటు కోసిన వాడు నెర్వస్ బ్రేక్ డౌన్ వచ్చి, నెర్వస్ పని చెయ్యని వాడ్ని మళ్ళా మాట్లాడించగలుగుతాడు జ్ఞానం లేకుండా కోస్తే చచ్చిపోతాడు మనిషి. అది ఒకటి.

రెండోది, జ్ఞానం ఉండి ఆపరేషన్ చెయ్యలేడనుకోండి, కర్మ చేయలేదు. ఏం లాభం? జ్ఞానం ఉంది, చాలా గొప్ప డాక్టరే. ఆపరేషను చేస్తే కాళ్ళూ, చేతులూ వస్తాయి. జ్ఞానం ఉంది. కాని కర్మలేదు. ఆచరణలో లేని జ్ఞానం గూడ వెస్టే. అంచేత జ్ఞానముతో కూడిన కర్మ చేయమని భగవద్గీత మనకి ప్రబోధించేది. అంచేత జ్ఞానం అవసరం లేకపోతే కోయలేడు. కరెక్ట్‌గా ఎక్కడ కొయ్యాలో తెలీకుండా, తప్పు కోసేస్తే ఎట్లా? కాని జ్ఞానం ఉంది, మేం హెల్ప్ చేయం. నువ్వు 20,000ల ఫీజు ఇస్తేనే నేను చేస్తాను అనేది జ్ఞానాన్ని ఉపయోగించుకోవటం కాదు కదా!



స్వర్ణయుగము
న్యూస్ లెటర్
ఫిబ్రవరి - 1998 - పాక్షికం

# ఆశ్రమంలో వార్తలు

## అద్భుతంగా జరిగిన 5008 కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాలయజ్ఞము - కాకివాయి


14-1-98 సాయంత్రం 6గంటల నుంచి శ్రీహంసరామ ఆశ్రమములో మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణగారి ఆధ్వర్యములో 5008 కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత మహాకాల యజ్ఞము చాలా అద్భుతంగా జరిగింది. కాకివాయి పరిసర గ్రామ ప్రజలు మరియు నెల్లూరు పట్టణ ప్రజల సహకారంతో దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా 5008 కుండీలతో జరిగిన ఈ మహాయజ్ఞమునకు ప్రత్యేక బస్‌లు తగినంతగా లేకపోవటంతో అనేకమంది యజ్ఞస్థలికి చేరుకోలేక ఆగిపోయారు. పండుగరోజు (సంక్రాంతి) అయినప్పటికి పెద్ద సంఖ్యలో భక్తులు యజ్ఞంలో పాల్గొవడం విశేషాన్ని సంతరించుకుంది.

## చురుగ్గా సాగుతున్న సప్తఋషుల కుటీరాల నిర్మాణం

జూలై 4, 1998న విచ్చేయబోతున్న సప్తఋషుల కొరకు శ్రీ హంస రామ ఆశ్రమంలో ప్రత్యేకంగా నిర్మిస్తున్న 7 కుటీరాల నిర్మాణ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది.

## సహజీవన కుటీరము

ఆశ్రమములో తూర్పువైపు 248'-0×24'-0 కొలతలతో సహజీవన కుటీర నిర్మాణము అతి త్వరలో ప్రారంభము కానున్నది. ఈ సహజీవన కుటీరము పూర్తిగా కార్యకర్తల యొక్క నెలకు ఒక రోజు జీతము రూపంలో వచ్చిన అంశదానముతో ఎవరి వద్దా చందాలు వసూలు చేయకుండా నిర్మింపబడుతుంది.




## నక్షత్ర కుటీరాలు

ఆశ్రమంలో పూర్తి మౌనాన్ని, ఆశ్రమ నియమాల్ని పాటిస్తూ తమ జీవితాలను ఋషుల కార్యక్రమాలకు మాత్రమే అంకితము చేసే కుటుంబాలు స్వయంగా తమ స్వంత ఖర్చుతో ఆశ్రమ పశ్చిమ భాగంలో వీటికి నిర్దేశించిన స్థలములో నిర్మించుకుని ఉండవచ్చు. ఒక్కొక్క నక్షత్ర కుటీరానికి సుమారు 1,40,000లు ఖర్చు అవుతుంది. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్‌ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ మొత్తము మూడు అంతస్తులు కలిగి వుంటాయి. నమూనా ప్లాను ప్రక్కన ఇవ్వబడినది.

## ఆధ్యాత్మిక పుస్తకాలయం - రీసెర్చి క్యూబికల్స్

ఆశ్రమానికి నైరుతి దిశలో రెండు అంతస్థులతో 32'-0×54'-0 ఒక Wing గాను 32'-0×54'-0 ఇంకొక Wing కలిగి L Shapeలో కట్టబోయే భవనంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆధ్యాత్మిక పుస్తకాలయం ఏర్పాటు చేయబడుతుంది. అందరు గురువుల యొక్క పుస్తకాలు ముఖ్యంగా 1. సి.వి.వి. బ్లావెట్స్కీ, 2. లాహిరీ మహాశయ - యోగానంద, 3. అరవిందో - శ్రీమాత, 4. శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీదేవిశర్మ, 5. శ్రీరామకృష్ణ పరమహంస - శారదామాత, 6. శ్రీషిర్డీసాయి - సత్యసాయిలకు సంబంధించిన మొత్తము సాహిత్యము ఇక్కడ లభిస్తాయి.

ఫస్ట్ ఫ్లోర్‌లో రీసెర్చి క్యూబికల్స్, మంత్రము-యంత్ర విజ్ఞానము మీద ప్రయోగాత్మకమైన అధ్యయనం చేసేవాళ్ళకి చదవటానికి వీలుగా నిర్మించబడతాయి.

## శ్రీ సుమేరు శ్రీయంత్రము - అఖండ లలితాసహస్రనామ పారాయణ

శ్రీమాతా అన్నపూర్ణాలయములో శ్రీసుమేరు శ్రీయంత్రము ప్రతిష్టించబడుచున్నది. ఇక్కడ అఖండ లలితా సహస్రనామ పారాయణ త్వరలో మొదలెట్టబడుతుంది.

## మహాకాలేశ్వర లింగము - అఖండ రుద్రాభిషేకము

శ్రీమాతా అన్నపూర్ణాలయములో ఫస్ట్ ఫ్లోర్‌లో శ్రీ మహాకాలేశ్వరుని లింగము ప్రతిష్టించబడుతుంది. అఖండ రుద్రాభిషేకము ఇక్కడ కొనసాగించబడుతుంది. (ప్రస్తుతము పేరిస్ నుండి 45 కి.మీ. దూరంలో ఉన్న ఒక ప్రదేశములో గత 25 సం॥లనుండి కంటిన్యూస్‌గా అఖండ రుద్రాభిషేకము జరుగుతోంది)

## సాధకుల సమావేశ మందిరము

శ్రీమాతా అన్నపూర్ణాలయములోని ఫస్ట్‌ఫ్లోర్‌లోనే సాధకుల సమావేశమందిరము నిర్మించబడుచున్నది.

## సూర్యవిద్యా కేంద్రము - నంబూరు

ది 1-2-98 ఆదివారం పూజ్య గురుదేవులు ఆధ్యాత్మిక జన్మదినం అయిన వసంతపంచమి రోజున గుంటూరు జిల్లా నంబూరు గ్రామంలోని విశ్వమాత గార్డెన్ ఎస్టేట్స్‌లో సూర్యవిద్యా కేంద్రానికి మధ్యాహ్నం 12 గంటలకు మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు బీజాలు వేశారు. కాకీవాయిలో అగ్నివిద్యకు ఏవిధంగా బీజాలు పడ్డాయో అలాగే ఇక్కడ సూర్యవిద్యకు బీజాలు వేయబడ్డాయని తెలియజేస్తూ త్వరలో ఏర్పడబోయే చంద్రవిద్యా కేంద్రానికి అవసరమైన 16 కోట్ల శ్రీం జపశక్తిని సమీకరించటానికి ఈ సందర్భంగా 'శ్రీం' మంత్రలేఖన దీక్షను మాష్టారు ప్రారంభించారు.

## యుగపరివర్తనకై సామూహిక కార్యక్రమాలు

### రేలంగి - పశ్చిమగోదావరి జిల్లా

28-1-98న రేలంగి గ్రామంలోన ధన ధాన్యలక్ష్మి ఆలయ ప్రాంగణంలో 108 కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞము శ్రీ ఏ.ఎస్.ఆర్. ఆంజనేయులు (వేంద్ర) గారి నిర్వహణలో శ్రీ మల్లినీడి సత్యనారాయణమూర్తిగారి పర్యవేక్షణలో గ్రామస్థుల సహాయ సహకారంతో ముఖ్యంగా శ్రీ హరనాథరాజుగారి కృషితో జరిగిన మహాయజ్ఞములో సుమారు 800 మంది భక్తులు పాల్గొన్నారు.

### నంబూరు - గుంటూరు జిల్లా

1-2-98న విశ్వమాత గార్డెన్ ఎస్టేట్స్‌లో సూర్యవిద్యా కేంద్ర బీజారోపణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటయిన 108 కుండీయ ద్వాదశ రాశి నవగ్రహ అష్టోత్తర శత నక్షత్రపాద మహాకాలయజ్ఞము, పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆధ్యాత్మిక జన్మదినోత్సవము, ఉపనయన సంస్కారము, జయరామ్ పద్మజా దంపతుల (గుంటూరు) కుమార్తె అనూ గాయత్రి అక్షరాభ్యాస సంస్కారము మొదలైనవి పూజ్యులు శ్రీ డి.వి.ఎన్.బి. విశ్వనాథ్ (గుంటూరు), శ్రీ ఏ.ఎస్.ఆర్. ఆంజనేయులు(వేంద్ర), కుమారి సుధారాణి (విజయవాడ) , శ్రీ ఎన్.ఎల్.ఎన్. మూర్తి (తెనాలి) నిర్వహించారు.

### తూర్పుగోదావరి జిల్లాలో

1-2-98 వసంత పంచమి రోజున అమలాపురంలోని గీతాశ్రమంలో 108 కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞము శ్రీ రామానందస్వామి, గారి ఆధ్వర్యములో జరిగింది.



11-2-98 ఉదయం అమలాపురం సమీపంలోని ఐ. పోలవరం గ్రామంలో 108 కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞము జరిగినది.

11-2-98 రాత్రి పౌర్ణమి సందర్భంగా 'మురమళ్ళ' గ్రామంలో 24 కుండీలతో ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాలయజ్ఞము జరిగినది.

పై మూడు కార్యక్రమములు చాలా బాగా ఆనందముగా జరిగినవని రంగాపురం, మహామాయ అనుగ్రహ పీఠ నిర్వాహకులు శ్రీ ఎన్.ఆర్.కె. రాజు, సుభద్రా దంపతులు తెలియజేస్తున్నారు.

## సేవా కార్యక్రమము

19-2-98న భీమవరంలోని భగవాన్ శ్రీ సత్యసాయి కళ్యాణ మందిరంలో జరిగిన ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా క్యాంపులో పరిసర ప్రాంతాలలోని సుమారు 500 మంది రోగులను పరీక్షించి 36 మందికి కంటి ఆపరేషను చేయటంతోపాటు వారికి ఉచిత ఆహార, అల్పాహార సౌకర్యాన్ని కలుగు జేశారు.

## వార్షిక నివేదిక

గత సంవత్సర కాలంలో స్వర్ణయుగము పత్రిక వివిధ అంశాల మొక్క వార్షిక నివేదికను పరిజనుల పరిశీలన, అధ్యయనము కొరకు సమర్పిస్తున్నాము.

**ఆర్థిక స్థితి :**

ఈ రంగములో స్వయం సమృద్ధిని సాధించటంలో స్వర్ణయుగము కొంచెం విఫలమయినప్పటికీ పరిజనుల నుండి లభిస్తున్న ఆదర, ప్రోత్సాహాలు ఈ మధ్యకాలంలో పెరగటం వలన ఈ సంవత్సరం పత్రిక ఈ నెగెటివ్ ట్రెండ్ నుండి పాజిటివ్ ట్రెండ్‌లోకి అతి త్వరలో వెళుతుందని భావిస్తున్నాము. కాని ఈ దిశా మార్పుకి మీ యొక్క సహాయ సహకారాలను సభ్యులను పెంచటం ద్వారా చేయవలసినది కోరుచున్నాము. ఆర్థిక స్థితిని ప్రక్కకు పెట్టినా "ఇంటింటికి గురుసత్తా సందేశము" అనే లక్ష్యాన్ని సాధించటానికి అయినా స్వర్ణయుగము సభ్యులను పెంచటము చాలా అవసరము.

| నెల | అంశదానము | ఖర్చు | బ్యాలన్సు | నికర బ్యాలన్సు |
|---|---|---|---|---|
| ఫిబ్రవరి 97 | 694-00 | 510-00 | 184-00 | 184-00 |
| మార్చి | 528-00 | 2139-00 | (-) 1611-00 | (-) 1427-00 |
| ఏప్రిల్ | 1440-00 | 787-00 | 653-00 | (-) 774-00 |
| మే | 560-00 | 1945-00 | (-) 1385-00 | (-) 2159-00 |
| జూన్ | 796-00 | 2176-00 | (-) 1380-00 | (-) 3539-00 |
| జూలై | 614-00 | 2075-00 | (-) 1461-00 | (-) 5000-00 |
| ఆగష్టు | 1768-00 | 5213-00 | (-) 3445-00 | (-) 8445-00 |
| సెప్టెంబరు | 2264-00 | 7983-00 | (-) 5719-00 | (-) 14164-00 |
| అక్టోబరు | 6224-00 | 6290-00 | (-) 66-00 | (-) 14230-00 |
| నవంబరు | 10097-00 | 12,584-00 | (-) 2487-00 | (-) 16,717-00 |
| డిశంబరు | 7710-00 | 14790-00 | (-) 7080-00 | (-) 23797-00 |
| జనవరి 98 | 9364-00 | 11686-00 | (-) 2322-00 | (-) 26119-00 |

## భారతదేశం తలుపుతట్టి నిద్ర లేపుతున్న పురోహితులు

"ఈ దేశం తలుపుతట్టి నిదుర లేపు పురుహితులము
వయం రాష్ట్రే జాగృయామ జాగృయామ పురోహితా అంటూ

ముందుకు సాగుతూ కనీసము 10 మంది స్వర్ణయుగము సభ్యులను జేర్పించి ఈ మహా జ్ఞాన యజ్ఞంలో తమ అత్యధిక భాగస్వామ్యాన్ని చాటి చెప్తున్న ఈ క్రింది పరిజనులకు స్వర్ణయుగం తన ప్రత్యేక నమస్సుమాంజలులు సమర్పించుకుంటోంది.

| పేరు | నివాసం | సంఖ్య |
|---|---|---|
| 1. శ్రీ పి. సునందనరావు, ప్రసూనాంబ దంపతులు | కాకివాయి | 42 |
| 2. శ్రీ వి. సుబ్బారావు | చీరాల | 26 |
| 3. శ్రీ జి. మణికుమార్ | కాకివాయి | 25 |
| 4. శ్రీమతి ఎం. సీతామహలక్ష్మి | ఒంగోలు | 23 |
| 5. శ్రీ పి. శాంతారావు | రేపల్లె | 21 |
| 6. కుమారి యు.వి. రమణ కుమారి | నంబూరు | 21 |
| 7. శ్రీ ఎం. సత్యనారాయణ మూర్తి | భీమవరం | 15 |
| 8. శ్రీ ఐ. అవతారం రాజు | హైదరాబాదు | 13 |
| 9. శ్రీమతి ఐ. విజయలక్ష్మి | హైదరాబాదు | 12 |
| 10. శ్రీ ఎల్.వి. రాజగోపాల్ | ఒంగోలు | 12 |
| 11. శ్రీ పి. రమేష్ | విజయవాడ | 11 |

### అత్యధిక సభ్యులను కలిగి ఉన్న మొదటి 10 ప్రాంతాలు, జిల్లాల వారీగా స్వర్ణయుగము

| క్రమ సంఖ్య | పట్టణము/గ్రామము | సంఖ్య | జిల్లా | సంఖ్య |
|---|---|---|---|---|
| 1. | భీమవరం | 48 | ప్రకాశం | 114 |
| 2. | ఒంగోలు | 42 | పశ్చిమ గోదావరి | 86 |
| 3. | హైదరాబాదు | 30 | గుంటూరు | 81 |
| 4. | రేపల్లె | 23 | హైదరాబాదు | 30 |
| 5. | మార్కాపురం | 23 | కృష్ణా జిల్లా | 25 |
| 6. | విజయవాడ | 20 | నెల్లూరు | 22 |
| 7. | గుంటూరు | 16 | తూర్పుగోదావరి | 16 |
| 8. | చీరాల | 13 | కర్నూలు | 5 |
| 9. | కాకివాయి | 9 | చిత్తూరు | 5 |
| 10. | నంబూరు | 8 | విశాఖపట్నం | 4 |

16 జిల్లాల్లోను, 7 రాష్ట్రాలలోను కలిపి మొత్తము 28-2-98 నాటికి స్వర్ణయుగము పత్రిక 401 మంది సభ్యులను కలిగి ఉంది.

పత్రిక ప్రారంభపు రోజులలో విశేష సహకారాన్ని అందించిన శ్రీ మల్లినీడి సత్యనారాయణ మూర్తి (భీమవరం), కుమారి యు.వి. రమణకుమారి (నంబూరు) గార్లకు, ఇప్పటివరకు పత్రిక సజావుగా నడవటానికి తోడ్పడిన సోదర యుగసైనికులకు స్వర్ణయుగము వినమ్రపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.



## 24,000 కుండీయ ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞము

1998, జూన్ 2, 3 మరియు 4 తారీఖులలో ప్రకాశం జిల్లా మేదరమిట్ల సమీపంలో ప్రపంచములో మొదటిసారిగా 24,000 కుండీలతో ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞము జరగనున్నది.

జూలై 4, 1998న సప్తఋషుల ఆగమనానికి ఒక నెల ముందుగా ఈ యజ్ఞము జరగటము వారి ఆగమనానికి తగిన వాతావరణము నిర్మించటములో ఒక భాగము కావచ్చును. అంతే కాకుండా పూజ్య గురుదేవులు 8 సంవత్సరాల క్రిందట అంటే 1990లో ఇదే రోజులలో సూర్య కళంకాలను నివారించటానికి, కొన్ని ప్రత్యేక సూర్య కిరణాలను నవయుగ వాతావరణాన్ని నిర్మించటానికి అనువుగా ఉపయోగించటానికి తమ భౌతిక శరీరాన్ని విడిచి సూక్ష్మ శరీరాన్ని ధరించిన విషయం పరిజనులు గుర్తించే ఉంటారు. కాబట్టి ఈ బృహత్తర కార్యక్రమము యొక్క ప్రాధాన్యతను మనము గుర్తించి, మన యొక్క సంపూర్ణశక్తి సామర్థ్యములతో ఈ యజ్ఞ కార్యక్రమములో భాగస్వామ్యము వహించవలసియున్నది.

ఇంత అతి విస్తృతము, బహువిధ ప్రయోజనకారి అయిన ఈ అద్భుత ఆధ్యాత్మిక ప్రయోగము ఏ విధానంలో, ఏ విధంగా జరగనున్నది?

### ప్రత్యేక కృతజ్ఞతలు

తడబడే అడుగులను సరిజేసి తమ భుజాలపై మోసుకుని గురుసత్తా మనల్ని ఎలా ముందుకు తీసుకు వెళుతుందో స్వర్ణయుగము పత్రిక విషయంలో మరోసారి నిరూపించబడింది. కవరు పేజీ రంగుల విషయంలో రాజీపడటం అతి విచిత్రంగా సరిదిద్దబడింది. ఈ సంఘటనలో ప్రముఖ పాత్ర వహించిన భావన ఆఫ్‌సెట్ ప్రింటర్స్ అధినేత శ్రీ రమేష్ (విజయవాడ) వారికి స్వర్ణయుగము తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేయటం మినహా ఏమి చేయగలదు?

### చందాదారులకు విజ్ఞప్తి

1. మీరు పంపే చందాతో పాటు మనియార్డరు ఫారమ్ మీద సమాచారము కొరకు ఉన్న ఖాళీ స్థలములో తప్పనిసరిగా మీ అడ్రసును వ్రాయవలసిందిగా కోరుచున్నాము.
2. వీలయినచో ఎవరి ద్వారా స్వర్ణయుగము పత్రిక మీకు పరిచయము అయిందో కూడ తెలియజేయవలసినదిగా కోరుచున్నాము.
3. చందాదారులు అందరికి మీ మీ చందాలకు యివ్వబడిన రిజిస్ట్రేషన్ నెంబర్లు పంపిస్తున్నాము. పత్రికతో జరుపు ఉత్తర, ప్రత్యుత్తరాలతో ఆ నెంబరు ఉదహరించవలసినదిగా కోరుచున్నాము.
4. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మీకు పత్రిక లేదా సమాచారము కొరియర్ సర్వీసు ద్వారా మీకు అందటానికి వీలుగా మీ అడ్రసును స్పష్టంగా వీలయితే ఫోను నెంబరుతో సహా వ్రాసి పంపించవలసినదిగా కోరుచున్నాము.

భారతీయ ఆధ్యాత్మికత గురించి కొన్ని విశేషమైనటువంటి విషయాలు మనము పూర్తిగా అవగాహన చేసుకోలేకపోవటం వలన లలితా సహస్రనామంలో కాని, విష్ణు సహస్రనామంలో కాని, శివ సహస్రనామంలో కాని అనేక లాభాలు చెప్పబడుతూ ఉన్నా వాటిని పొందలేకపోతున్నాము. ఒక్కొక్కసారి ఏమనిపిస్తూ ఉంటుంది అంటే ఆధ్యాత్మిక జీవితం జీవిస్తోన్న వాళ్ళ కంటే కూడా మామూలు వ్యక్తులు ఇంకా ఎక్కువ సుఖంగా ఉన్నారేమో అనిపిస్తుంది. దీనంతటికి కారణం ఏమిటి?

మానవ జీవితంలోకి వచ్చిన మరుక్షణము భగవంతుడి యొక్క శక్తికి మనం వారసులం అయినప్పటికి, ఆ శక్తిని పొందటానికి అవసరమైన సిలబస్‌ను మనం పూర్తిచేసుకోవాలి. ఆ సిలబస్‌నే భారతీయ ఆధ్యాత్మికత 14 భువనాలుగా చెప్తుంది. అవి ఆరు చక్రాలు, అయిదు కోశాలు, మూడు గ్రంథులు. ఇదీ మొత్తము ఆధ్యాత్మికత యొక్క సిలబసు.

మన శరీరంలో ఉన్నటువంటి 6 చక్రాలు, మనలో ఉన్నటువంటి 5 కోశాలు ఈ పదకొండింటిని ఉపయోగించుకొని జాగ్రదావస్థను, స్వప్నావస్థను, గాఢనిద్రను దాటి ఆ తురీయ స్థితికి మనం వెళ్ళగలగాలి. ఆరు చక్రాలకి, తత్వాలకి ఉన్న సంబంధము (రామాయణము); 5 కోశాలకి, తత్వాలకి ఉన్నటువంటి సంబంధము (మహాభారతము); జాగ్రదావస్థలో, స్వప్నావస్థలో, నిద్రావస్థలో (వేదాలు) ఎలా జీవించగలం మనం అనేది గనక ఆలోచించగలుగుతే మొత్తము భారతీయ సంస్కృతి మన చేతిలో ఉంటుంది.

కాని చెప్పటం చాలా తేలికే. ఈ యాంగిల్లో వెళ్ళాలంటే మీరు చాలా స్వాధ్యాయాలు చేయాలి, చాలా సత్సంగాలు చేయాలి. కాని ఏ సంత్సంగాలు చేసినా, ఏ స్వాధ్యాయాలు చేసినా దయచేసి ఇది మర్చిపోకండి, ఆరు చక్రాల జాగరణకైనా చేస్తూ ఉండుండాలి అది. లేకపోతే అయిదు కోశాల జాగరణకైనా చేస్తూ ఉండాలి. లేకపోతే జాగ్రదావస్థని దాటి స్వప్నావస్థలోకి వెళ్ళటానికి అయినా చేస్తూ ఉండాలి. లేకపోతే స్వప్నావస్థ దాటి నిద్రావస్థలోకైనా వెళ్ళటానికి అయినా చేస్తూ ఉండాలి.

కాని మనం చేసేటటువంటి సాధనలన్నీ ఎక్కడున్నాయి, జాగ్రదావస్థలోనే ఉన్నాయసలు. లోపలికి వెళ్ళటం లేదు. ఆ లోపలికి వెళ్ళి మనమందరము గూడ ఆ ఋషుల యొక్క అనుగ్రహాన్ని పొందగలము అని ఆశిస్తూ...

మీ

**డా॥ M. శ్రీరామకృష్ణ**

Printed & Published by Editor, P. Sita Ramudu, Swarnayugam,
Gayatri Building Constructions, Near Nataraj Theatre, Bhimavaram, W.G.Dist. Pin: 534 202

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

రూ. 6/-

సంపుటి - 2 మార్చి 1998 సంచిక - 2

" నా యొక్క వ్యక్తిగత సంబంధము అదృశ్య జగత్తులో ఉన్న ఒక విశాల సంస్థతో ఉన్నది. ఇది ఏ విధంగా ఎప్పుడు ఎలా ఏది చేస్తుందో అందరికీ తెలియజేయటంవల్ల రానున్న అతి గొప్ప మార్పులలో వారు ఏ విధమైనటువంటి కార్యక్రమములు చేపట్టవలసి ఉన్నదో తెలుసుకోగలుగుతారు".



" భగవంతుడు అనేక దైవీ ఘటకముల సముచ్ఛయము. అనేక కెరటాలు కలిసి సముద్రం అవుతుంది. అనాచారము ప్రబలి ఉన్న ఈ కాలంలో దైవీ శక్తుల ఒక పెద్ద సమూహం కార్యరంగంలోనికి దిగింది. ఆ సముదాయంలోని ఒక భాగమే నేను". - పండిత శ్రీరామశర్మ ఆచార్య

# ఋషి ప్రణాళిక అవతరణ కూటమి ప్రత్యేక సంచిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | శ్రీరామకృష్ణ సందేశము | 1 |
| 2. | ఋషి ప్రణాళిక అవతరణ | 3 |
| 3. | అస్ట్రాలజీ | 12 |
| 4. | EXTERNALISATION OF HEIRARCHY | 14 |
| 5. | FINANCE | 15 |
| 6. | ఆరోగ్యము | 16 |
| 7. | విద్య | 17 |
| 8. | యజ్ఞాలు | 18 |
| 9. | సాంస్కృతిక కార్యక్రమాలు | 19 |
| 10. | చిన్నతరహా పరిశ్రమలు | 20 |
| 11. | పర్యావరణము, మానవవనరులు | 21 |
| 12. | వేదాలు | 22 |
| 13. | విశ్వ ధర్మస్థాపన | 23 |
| 14. | ఋషి ప్రణాళిక అవతరణ కూటమి | 24 |


పై వ్యాసాలన్నీ మాష్టారు, డా॥ ఎం. శ్రీరామకృష్ణ గారు మార్చి 14, 15 తారీఖులలో యిచ్చిన ఉపన్యాసాల నుండి యథాతథంగాను అక్కడక్కడ వాటి ఆధారంగాను వ్రాయబడినవి.


### స్వర్ణయుగము చందా వివరములు

| | | | |
|---|---|---|---|
| 6 నెలలకు | - | 60-00 | (రూ. 30/-లు విలువజేసే 2 పుస్తకాలతో) |
| సంవత్సరము | - | 120-00 | (రూ. 60/-లు విలువజేసే 4 పుస్తకాలతో) |
| | | | (పోస్టు ఖర్చులతో కలిపి) |

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా ✆ 24650

పి. సీతారాముడు

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,

నటరాజ్ థియేటర్ వద్ద,

భీమవరం - 534 202 - ప॥గో॥ జిల్లా.


## శ్రీరామకృష్ణ సందేశము



33, కెనరా టవర్స్
విజయవాడ
25-2-98

నా యుగ సైనికులకు,

'భారతదేశము జగద్గురు పీఠము వహిస్తుందని' మనకందరకు తెలుసు. కానీ ప్రకృతిలో జరిగే ఖచ్చితమైన మార్పులు ఒక నిర్ణీత కాలపరిమితిలో జరిగి తీరుతాయి అన్నది ఒక శాశ్వత సనాతన సత్యమైనప్పటికీ, అపరిమిత స్వేచ్ఛ కలిగిన మానవజాతిలో ఎవరి ద్వారా ఆ సంఘటన జరుగుతుందన్నది చెప్పలేము. 'మహాభారత యుద్ధము జరుగుతుంది. దానిలో దైవ లక్షణాలు కలిగినటువంటి వర్గము గెలుస్తుంది' అన్నది ఒక సునిశ్చితమైనటువంటి తథ్యము. తారీఖులతో సహా కృష్ణజననానికి ముందే ఇది నిర్ణయింపబడి వున్నది. కానీ ఏ సమూహము ద్వారా అది జరుగుతుంది అన్న స్వేచ్ఛ మాత్రము ప్రతి వ్యక్తికి పరిపూర్ణ స్వేచ్ఛ వున్నది. చిన్నతనము నుంచీ కృష్ణునితో కలసిమెలసి తిరిగిన వ్యక్తులకి, మహాభారత యుద్ధము తప్పదని తెలిసిన అర్జునునికికూడా మోహవశమున 'నాకు విజయము వద్దు. రాజ్యాన్ని నేనేం చేసుకుంటాను. ఇంతకంటే అడుక్కుతింటం మేలు' అని ఆ యుద్ధము ఏదో తన స్వంత, స్వార్థ ప్రయోజనానికొరకు జరుగుతుందని భ్రమకులోనైతే విశ్వరూపాన్ని చూపిస్తూ 'భీష్మ, ద్రోణ, కర్ణ, జయద్రధులను నేను ముందే హతమార్చాను. చనిపోయిన వాళ్ళను చంపి పెద్ద వీరుడవు అనుపించుకో' అని మానవజాతి మీద జగద్గురు చేతనత్వము ఒక అద్భుతమైనటువంటి వ్యంగ్యాన్ని ప్రదర్శించింది. అంతేకాక ఒకవేళ అర్జునుడే యుద్ధరంగము నుండి తప్పుకొని వుంటే అతని స్థానములో అయిదుగురు వ్యక్తులను ప్రకృతిమాత తయారుగా వుంచిందని మహనీయులు చెప్తారు.

చరిత్ర మళ్ళీ పునరావృతము కాబోతోంది. ఈసారి మహాభారతము భౌతికమైన తలములోనే కాక సూక్ష్మ, కారణ తలములలో కూడా ఒకేసారి జరుగుచున్నది. మొదటి వరుసలో నుంచొని పోరాడే వీరులు 1985 నుండి వారికి తెలిసిన విధానములో పోరాటం కొనసాగిస్తూనే వున్నారు: అందువల్ల యిప్పుడు యుద్ధము మొదలైన 12 సంవత్సరాల తరువాత మీన, మేషాలు లెక్కపెట్టుకుంటూ వుత్తర ప్రజ్ఞలు చూపించే వ్యక్తులు సహజంగానే మహాకాలునికి పనికిరారు. కానీ మహాకాలుని సమరములో పాలుపంచుకొనదలిస్తే ఒక హనుమంతుడే కానక్కరలేదు. ఒక ఉడత కూడా సహాయం చేయగలదు. మహాకాలుడు ఆ సహాయాన్ని గుర్తించి ఆ మొత్తము జాతికే తన చేతి వ్రేలిముద్రలను బహుమతిగా యివ్వగలడు. అందువల్ల 12 సంవత్సరాల క్రితమే మొదలిడిన ఈ సమరములో మీరు ఏమి చెయ్యాలో నేను ఖచ్చితముగా మహాకాలుని ఆజ్ఞలను మీవరకూ చేరుస్తాను. దానిని మనము అక్షరాల తుచ తప్పకుండా ఆచరించవలసిందే. ఆ లక్ష్యసాధనకు మీరు శారీరకముగా, మానసికముగా, ఆర్థికముగా మీ ప్రభావక్షేత్రంలో నూటికి నూరుపాళ్ళు సహకరించి తీరాలి. ఈ స్థితి కొరకే మిమ్మల్నందరినీ మహాకాలుడు ఒకచోట చేర్చాడు. 'యధేశ్చసి తథాకురు' ఏం చేయదలచుకున్నారో మీ యిష్టం.

నా వద్దకు మీరు ఏం చేయదలచుకున్నారో చెప్పటానికి రండి. మీ వ్యక్తిగత కుటుంబ బాధలను 'స్మర్తుగామి' సిద్ధక్షేత్రములో నివారించుకోండి. అది మీ హక్కు అని మరవకండి. బాధల నుండి నివృత్తి అడగటము తప్పుకాదు. దానికి పరమగురువుల వాగ్దానము కూడా వున్నది..నా దగ్గరకు మాత్రము యోధులుగా మాత్రమే రండి. ఏం చేయదలచుకున్నారో? ఎలా చేయదలచుకున్నారో, ఏ విధమైనటువంటి మొఖమాటము లేకుండా నన్ను అడగండి.

ఈ మహాసమరములో మీరు ఏ నిర్ణయము తీసుకున్న, అది మీ దృష్టిలో ఎంత చిన్న విషయమైనా, ఎంత అనుకూల, అననుకూల సమయము, కాలమూ అయినా నాతో సంప్రదించకుండా ఆచరణలోకి పెట్టకండి. నాతో సంప్రదించడానికి మీరు వుత్తరాలు కానీ, టెలిఫోన్ కానీ, టెలిగ్రాం కానీ, వ్యక్తిగతంగా రావటంగాని, ఎవరు ఏం చెప్పినా, ఏ విధమైనటువంటి జంకూ లేకుండా డైరెక్టుగా నన్ను కలవండి. నేనేమనుకుంటాను అన్నది మీరు వూహించకండి. కలవొచ్చా, కలవకూడదా అని ఇతరులను అడగకండి. కానీ ఈ వీలు కేవలము ఖచ్చితముగా యుగసైనికులకు మాత్రమే అన్నది గుర్తుంచుకోండి. ఏ వూరిలో వున్నా నన్ను యుగసైనికులు ఏ విధమైన మొఖమాటము లేకుండా సంప్రదించవచ్చును. ఈ మహాయుద్ధములో నన్ను సంప్రదించకుండా ఏ యుగసైనికుడూ స్వంతముగా నిర్ణయాలు తీసుకోకూడదు. ఇది ఒక 'మిలటరీ ఆర్డర్' అని గుర్తుంచుకోండి.

ఉత్తరముల ద్వారాగాని, టెలిఫోన్ ద్వారా గాని, లేక వ్యక్తిగతంగా గాని మీ యొక్క యుగసైనిక సంసిద్ధతను మార్చి 15 లోపల లేదా ఈ పుస్తకం అందిన మరునాడే తెలపండి. ఉత్తరాన్ని 5, 6 సార్లు చదువుకొని అర్థం చేసుకోండి, మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను. స్వంతముగా ఏ నిర్ణయము నాకు తెలపకుండా అమలులో పెట్టకండి.

మహాకాలునితో కలసి చేయగలిగే ఈ మహాయుద్ధములో యుగసైనికులుగా మీరందరూ తరలివస్తారని ఆశిస్తూ...

మీ

శ్రీరామకృష్ణ

# స్వర్ణయుగము

## పరిజనులకు నమస్కారములు,

ప్రస్తుతము జరుగుతున్న ఆధ్యాత్మిక విప్లవాలలో భాగంగా, నూతన యుగాన్ని ఒక స్వర్ణయుగముగా మార్చటానికి గురుసత్తా ద్వారా వసంత పంచమి రోజున అందివ్వబడిన కార్యప్రణాళికను మాష్టారు మార్చి నెల 14, 15 తారీఖులలో అందజేశారు. వాటిలో చాలా భాగం ఈ సంచికలో అందజేయటానికి ప్రయత్నం జరిగింది.

ఈ డిశంబరు నెలాఖరులోగా ఈ ఋషి ప్రణాళిక బీజాలను ప్రపంచ వ్యాప్తంగా నాటవలసిన ఆవశ్యకతను అర్థము చేసుకుని, వివిధ అంశాలపై ఇప్పటికే కృషిచేస్తున్న పరిజనులకు సహాయపడుతూ, మనము కూడా స్వయముగా కొన్ని బాధ్యతలను స్వీకరించి ఒక మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటానికి ప్రయత్నం చేద్దాము.

ఈ ప్రణాళికకు సంబంధించిన పూర్తి వివరాలు స్థానిక కార్యకర్తల నుండి అడిగి తెలుసుకొనవలెను. ప్రస్తుతం ఈ సంచికలో ఒక్కొక్క అంశమునకు సంబంధించిన క్లుప్త వివరణ మాత్రమే అందివ్యబడినది. సమగ్రమైన వివరణలు వీటిపై వచ్చే ప్రత్యేక పుస్తకము ద్వారా అందజేయబడతాయి. ఈ కార్యక్రమాలలో పాలుపంచుకోవడంలో మీకు లభించిన అనుభవాలను పరిజనులందరికి అందించవలసినది.

మన వ్యక్తిగత, కుటుంబ అవసరాలకు వీలైనంత తక్కువ సమయాన్ని, మహాకాలుని కార్యక్రమాలకు సాధ్యమైనంత ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ ఋషి ప్రణాళిక అవతరణ కార్యక్రమాలలో భాగము పంచుకోవటమనే నూతన మహాకాల ఉపాసన చేసి ఆయన అనుగ్రహాన్ని పొందుదాం.

**జై మహాకాల్ - జైజై మహాకాల్**





# ప్రపంచమంతా ఒకే కుటుంబము, ఒకే ధర్మము, ఒకే భాష



(15-3-98న సుకృతావిల్లా, గుంటూరులో)

ఓం... ఓం... ఓం...

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః
అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః
ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మ యోనిర్నమోస్తుతే
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం!
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్!! ॥3 సార్లు॥

## ఈ కార్యప్రణాళిక పృథ్వీగ్రహానికే ఇది ఫైనల్

ఈ వసంత పంచమినాడు ఒక విశేషమైనటువంటి కార్య ప్రణాళిక, దాన్నేమంటామంటే The final onslaught, దాని తర్వాత మనం చేసేదీ లేదు, ఊహించేదీ లేదు. రెండేళ్ళ ఉంది, చెప్తున్నా కదా! ఆ ఫైనల్ ఆన్స్లాట్‌కి కావలసినటువంటి మెటీరియల్ అందజేయబడింది. అందజేసిన తర్వాత దాన్ని మథించుకోవటానికి నాకు ఓ నెల రోజులు టైమ్ పట్టింది. దాన్ని హాస్పిటలైజ్డ్ అంటాం మనం. కాని యాక్చువల్‌గా ఆ వన్ మంత్ కాలము దేనికి ఉపయోగించుకున్నాను అంటే, ఆ వసంత పంచమి (1-2-98) నాడు వచ్చింది అరగలే. గందరగోళం అయిపోయింది. దాన్ని adjust చేసుకున్న తర్వాత మీకు దాన్ని యథాతథంగా అందిస్తున్నాన్నేను. ఇంక ఇక్కడ మీరు దాన్ని పాటిస్తారా, లేదా? మీరు చేస్తారా; లేదా? ఏ కారణాల వలన మీరు చేయగలిగారు, ఏ కారణాల వలన మీరు చేయలేకపోయారు? మీ ఆర్థిక పరిస్థితి ఏంటి? మీ కుటుంబ పరిస్థితి ఏంటి? మీ వ్యక్తి గత పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఆలోచించుకునేటటువంటి స్కోపు లేదు. కాని కండిషను ఏంటి, ఇప్పుడు, ఇవాళ ఇస్తోన్న ఇది మొత్తం పృథ్వీ గ్రహానికే ఇది ఫైనల్. దీని తర్వాత పృథ్వీ గ్రహంలో ఇంక మార్పులేం రావు. దీన్నే పెంచుకుంటూ వస్తారు. బీజారోపణ కార్యక్రమం మాత్రం అయిపోతుంది.

## ఇప్పుడు భాగం పంచుకోలేకపోతే ఇంకో 24 కోట్ల సంవత్సరాల టైము ఉంది.

అంచేత ఈ బీజారోపణ కార్యక్రమంలో మనం పాల్గొనలేదే, కొన్ని కారణాలవల్ల చేయలేకపోతే ప్రమాదం ఏం లేదు. దాని తర్వాత కూడ నీళ్ళు పోయాలి, కలుపు మొక్కలు తీస్తూ ఉండాలి. ఎరువులు వేస్తూ ఉండాలి. అంచేత కాలం అయిపోతూ ఉంది అన్న దానికి స్టేటస్కో, దాని విధానం ఏంటీ అంటే, నాటటానికి. నాటింతర్వాత గూడ పంట కోసుకునే లోపల చాలా కార్యక్రమాలు ఉంటాయి.అంచేత ఆ కార్యక్రమాల గురించి కూడ మీరు ఆలోచించు కోవచ్చు. ఈ క్షణంలో కొన్ని కారణాలవల్ల కాని, కొన్ని పరిస్థితుల వల్ల కాని యాక్టివ్‌గా లేనంత మాత్రాన మీరేదో దూరం అయిపోయారు అనేటటువంటి బాధ మాత్రం అక్కర్లేదు. కాని భావం అర్థమవుతే, లక్ష్యము అర్థమవుతే ఆ ఋషుల యొక్క విశ్వ ప్రణాళికలో ఎటువెళ్ళాలి మనం, మన డైరెక్షన్ ఏమిటి అనేది చాలా స్పష్టమైన అవగాహన ఉంటే మీరు ఎప్పుడైనా participate చెయ్యొచ్చు. కొంచెం తక్కువ టైమే యిచ్చారు గురువులు. 24 కోట్ల సంవత్సరాలు యిచ్చారు. బీజారోపణ తర్వాత మీరు participate చేయటానికి కావలసినంత టైమ్ ఉంది. 24 Crores అంతే.

## ఈ రెండేళ్ళలో World wideగా ఈ బీజాలు నాటాలి

ఇవాళ మనం నాటుతోన్నటువంటి బీజాలు ఈ రెండేళ్ళల్లో మీరు ఎక్కడెక్కడ నాటతారు? World wideగా నాటాలి. నేను తర్వాత నాటతాను, నాకు వీల్లేదు అంటే, వర్షకాలం దాటిపోయాక, ఎంత మంచి బీజాలు ఉన్నా లాభం లేదు. అందువల్ల ఈ వర్షాకాలంలో, డబ్బులేదు, రైతు ఏం చేస్తాడు, నాటటం మానేస్తాడా? నాకు తెలుసున్నంత వరకు రైతు నాటటం మానెయ్యడు. వాడికున్నటువంటి స్థలంలో, వాడికున్నటువంటి areaలో వాడికున్నటువంటి కార్యక్షేత్రంలో ఏదో విధంగా సహకారం తీసుకుని, స్నేహితుల సహకారం తీసుకుని, డబ్బున్న వాళ్ళ దగ్గర డబ్బు తీసుకుని, కుటుంబంలో కష్టపడగలిగే వాళ్ళ దగ్గర కష్టం తీసుకుని, కుటుంబంలో ఎవరైనా ఉద్యోగాలు అవీ చేస్తూ ఉంటే కనీసం నాటే కాలం వరకు మీరు కాస్త ఆ పనులు ఆపుకుని ఇక్కడకొచ్చి నాటండి అని ఎలాగవుతే ఒక రైతు ఏ విధంగా అవుతే నాటే కార్యక్రమాన్ని చేపడతాడో, భూమిని దున్నుతాడో, ఈ కార్యక్రమాలు ఈ క్షణం నుంచి మీరు చేయవలసి వస్తుంది. ఎంచేతంటే ఒక ఎకరం, రెండెకరాలు అవుతే టైమ్ ఉంటుందేమో, రెండేళ్ళు చాలేమో! కాని మనకి ఒక చిన్న గ్రహాన్ని యిచ్చారు గురువులు నాటటానికి. గ్రహం చిన్నది అని ఎందుకు అంటున్నా అంటే, శనిగ్రహము, గురుగ్రహము ఇవన్నీ భూమి కంటే చాలా పెద్దవైనటుటువంటి గ్రహాలు. అవి మనకు యిచ్చి ఉంటే మనం ఏం అవస్థపడేవాళ్ళమో! ముందు అక్కడకు వెళ్ళలేము, ఎలాంటి పరిస్థితులో మనం చూడలేము ఆ గ్రహాన్ని. పృథ్వీ గ్రహము మాత్రమే మనం కార్యక్షేత్రము. అది గుర్తుంచుకోండి.

## ఋషి ప్రణాళిక అవతరణ కూటమి

అంచేత ఆ పృథ్వీ గ్రహంలో ఇవాళ మనం చేస్తోన్నటువంటి Full plan మీకు యివ్వబోతున్నాను యివాళ. ఫుల్. ఇంక మీరు తర్వాతేం ఆలోచించక్కర్లే. ఆలోచన ఏంటి అంటే దాన్ని ఎలాగ మీరు కార్యరూపంలో తెస్తారు అన్నది మీ పరిస్థితులు బట్టి, అక్కడ ఉన్నటువంటి వాతావరణాన్ని బట్టి, మూడు రకాలుగా ఈ కార్యక్రమాలు మీరు స్వీకరించుకోవచ్చు.

ఒకటి, పూర్తి వ్యక్తిగత స్థాయిలో, ఎవరి సహాయము మీరు అడగక్కర్లేదు. ఈ కార్యక్రమాలు మీరు చేస్తున్నారు అని ఎవరికి చెప్పక్కర్లేదు. ఏ విధమైనటువంటి సహాయము బయటివాళ్ళ నుంచి కాని, కుటుంబం వాళ్ళ నుంచి గూడ మీరు అడగకుండా ఈ కార్యక్రమాలు మొదలెట్టేసుకోవచ్చు. ఎంత చేయగలుగుతామో అంత చేస్తాం, పరిస్థితి బట్టి.

రెండు, కుటుంబాన్ని కూడ ఇన్‌వాల్వ్ చేసి. చేయగలుగుతే, ఆ విధంగా అయినా కార్యక్రమాలు చేసుకోవచ్చు.

మూడవది ఏంటీ అంటే ఇలాంటి ఆలోచనలు ఉన్నటువంటి వ్యక్తులు కలిసిపోతే, మీ కుటుంబంలో ఒకడున్నాడు, వేరో కుటుంబంలో ఇంకోడున్నాడు వీళ్ళందరూ కలిసిపోయి చెయ్యొచ్చు సామూహికంగా.

ఈ సామూహికంగా చేసేటటువంటి ప్రణాళికకి, ఈ కార్యక్రమాలకి మనము పెట్టుకున్నటువంటి పేరు ఏంటంటే "ఋషి ప్రణాళిక అవతరణ కూటమి". ఆ పేరులోనే మనకి పూర్తిగా అర్థమైపోతూ ఉంది. ఆ ప్రణాళికలు మీరు ఆలోచించక్కర్లే. ఎలా చేస్తే బావుంటుంది, ఏ ప్రణాళికలు చెయ్యాలి, ఇదంతా కూడ ఫుల్ స్టాప్, కామాలతో సహా ఋషులు ప్రణాళికా బద్ధము చేసి ఉన్నారు.



## ఈ కార్యక్రమాలకు అందరూ అర్హులే

5000 సంవత్సరాల క్రిందట. దానికి కృపాచార్యులు వారు ఆవేదన చెందుతాడు మహాభారత యుద్ధంలో. నేను నేర్పినటువంటి ధనుర్విద్య, ఎంచేతంటే మొట్టమొదట ధనుర్విద్య పాండవులకి, వాళ్ళకి నేర్పింది కృపాచార్యుల వారే. తర్వాత ద్రోణాచార్యుడు వాళ్ళూ వచ్చారు. మహాభారత యుద్ధం అయిపోయి చనిపోతున్న టైమ్‌లో ఆవేదన చెందుతాడు చాలా. నేను పోయి పోయి దుర్యోధనుడుకి సహాయం చేశాను నేను. అంటే నువ్వేం గాభరా పడక్కర్లేదు. ప్రతీది ఒక నియతమైనటువంటి కార్యకారణ సంబంధం ఉంటుంది. అంచేత ఈనాడు రాబోయేటటువంటి కాలంలో ఈ యుగావతరణకి సంబంధించినటువంటి కార్యక్రమాలలో నువ్వు చాలా ఉత్సాహంగా పాల్గొంటావ్. దానికి ద్రష్టగా కూడ ఉంటావ్, అన్నాడు. దానికి సాక్షి సంతకాలు ఎవరు పెట్టారు అంటే వేదవ్యాసుడు, పరశురాముడు. ఇది నిన్న గురువుగారి అఖండ జ్యోతిలో (పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యగారి వ్యాసాలతో మథుర నుండి వెలువడుతున్న హిందీ మాసపత్రిక) చదివాన్నేను. నిన్నటివరకూ నాకూ తెలీదు ఈ విషయాలు. అంచేత ఈ విషయం ఎందుకు చెప్తకొస్తున్నాను అంటే, ఇదివరకు మీరు ఎవరితో పనిచేసినా, కృపాచార్యుడు దుర్యోధనుడు, వాళ్ళతో కలిసి పని చేశాడు. పనిచేసినా గూడ అతనికి గ్యారంటీ ఏమని ఇచ్చారు. నువ్వు ఈ నూతన అవతార పురుషుడి యొక్క కార్యకలాపాలకి ద్రష్టగా గూడ ఉండగలవు, కార్యక్రమాలలో నువు భాగం కూడ పంచుకోగలవు. యాంటీగ్రూపు వాడికి గూడ ఆ ఛాన్స్ ఇస్తే, మనము ఖచ్చితంగా కొన్ని సంవత్సరాల బట్టి చాలా యాక్టివ్‌గా ఈ కార్యక్రమాలలో ఉన్నాం. అంచేత ఈ కార్యక్రమాలు మీరు స్వీకరించుకోవటానికి, చెయ్యటానికి మీకు పూర్తిగా అర్హత ఉంది. మనం ఏం చేసుకున్నాం, మన education standard ఏంటి, మా శారీరక standard ఏంటి, మా కుటుంబ పరిస్థితులు ఏంటి, ఇవేం మీరేం బెంగపెట్టుకో అక్కర్లేదు. మీ వరకు లేదా మీ ద్వారా ఈ ప్రణాళిక ఎవరికి అందింప జేయబడుతోందో, వాళ్ళందరూ అర్హులే. అసలు నిజం చెప్పాలి అంటే ఋషుల ఉద్దేశ్యం ప్రకారం మానవశరీరంలో ఉండి, తనంతట తను ఓ రెండు అడుగులు వేసి, రెండు ముక్కలు మాట్లాడగలిగే ఏ ఒక్క వ్యక్తి అయినా గూడ అర్హుడే. ఇందిరాగాంధీ, తన చిన్నతనంలో అలహాబాద్‌లో ఉంటున్నప్పుడు రామదండు అని పెట్టింది. రామదండని ఇప్పుడు చాలామంది చాలాచోట్ల పెట్టారు. ఆవిడ చేసిన చాలా కార్యకలాపాలవల్ల కాంగ్రెస్‌కి చాలా help జరిగిందక్కడ. అంచేత చిన్న పిల్లలం ఏం చేస్తాం అంటే, ఈ పనులు, మెసేజ్ ఒక చోట నుండి ఒక చోటకి తీసుకెళ్ళగలరు. ఉత్సాహంగా తీసుకెళ్ళగలరు, తొందరగా తీసుకెళ్ళగలరు. ప్లస్, వాళ్ళ మీద ఎవరికి అనుమానాలు వచ్చేవి గాదు. చిన్నపిల్లలు గదా ఆడుకుంటున్నారు అనుకునేవారు. ఎలాంటి కాలంలో వాళ్ళు చేశారు ఆ పని, పట్టుబడితే చంపేస్తారు, బ్రిటిషర్స్ . అలాంటి పరిస్థితి ఇక్కడేం లేదు.

## నన్ను సంప్రదించి ఈ కార్యక్రమాలు చెప్పిన విధంగా చేయండి

చెయ్యకపోతే మీ బద్ధకమే తప్ప, వాళ్ళేదో అడ్డు తగిలారు, వీళ్ళేదో అడ్డు తగిలారు అనేటటువంటిది వంక మాత్రమే అవుతుంది. అది మాత్రం ఆలోచించుకుని, ఎంచేతంటే ఈ బీజారోపణ కార్యక్రమంలో బీజాలు నాటేటటువంటి వ్యక్తులు చాలా తక్కువగా ఉంటారు. కలుపు వృక్షాలు నాటే వాళ్ళు చాలా ఎక్కువగా ఉన్నారు, సంశయాలు పుట్టించే వాళ్ళు చాలా ఎక్కువగా ఉన్నారు. ఏదో సాధన చేసుకుంటూ ఉంటారు, సాధన చేసుకుంటూ ఉంటే కాళ్ళు ఇలా పెట్టారట ఒకళ్ళు (సుఖాసనంలోలాగ), మాష్టారు చెప్పారు. కాళ్ళు ఇలా పెట్టకూడదు, కాళ్ళు ఇక్కడ (తల మీద) పెట్టుకోవాలి. సాధన చేసుకుంటున్నారు వాళ్ళు. ఈ కాలు ఇలా (తలమీద) పెట్టుకుని ఎంతసేపు చేస్తారు వాళ్ళు, అంచేత సాధన-మానేశారు వాళ్ళు. ఇలాంటి ఉచిత సలహాలు ఇస్తూ ఉంటాం. అందుకని చెప్తున్నాన్నేను ఒక చిన్న ఉదాహరణ. ఇలాగే చెప్పారని నేనేం అంటం లేదు. అంచేత దయచేసి మీకు స్పష్టంగా ఏం చెప్పాను అంటే, ఇంక ఈ రోజు నుంచి ఇంకోళ్ళు మీకు చెప్పినా మీరు వినకండి. నాకు ఉత్తరమయినా వ్రాసి నా దగ్గర్నుంచి జవాబు తీసుకోండి. లేకపోతే ఫోన్ చేసి, మాష్టారు ఇలా మీరు చెప్పారా, మేం ఇలా చేసుకుంటున్నాం అని నా దగ్గర్నుంచి కన్‌ఫర్మేషన్ తీసుకుని, voice confirmation or written confirmation ఈ రెండూ. దాని కోసం మీరు రాత్రి ఒంటి గంటకయినా ఫోన్ చెయ్యొచ్చు. ఫోన్‌లో దొరక్కపోతే కొన్ని specific timing ఉంటాయి ఫోన్ చెయ్యటానికి, ఆ టైమ్‌లో చేస్తే ఖచ్చితంగా దొరుకుతాను. ఇది ఎందుకు చెప్తున్నాను అంటే ఈ నాటే కార్యక్రమాలలో మీ యొక్క మనస్సు ఏం చెప్తుంది అంటే దాన్ని గందరగోళం చేస్తుంది. ఇలా చేస్తే బావుంటుందేమో, అలా చేస్తే బావుంటుందేమో అని. ఆ

గందరగోళాలని మనం సృష్టిస్తే, మంచి చేయబోయి హాని చేస్తాం. అందుకు. ఏదైనా ఒక కార్యక్రమం మీకు యివ్వబడితే తు.చ. తప్పకుండా దాన్ని అలాగే చెయ్యటానికి ట్రై చేయండి. ఏ కార్యక్రమం ముందు జేస్తారు. ఏ కార్యక్రమం వెనక చేస్తారు దాని గురించి ఇంపార్టెన్స్ ఏం లేదుగాని, కార్యక్రమాలు మాత్రం అందులో ఎలాగ చెప్పబడి ఉంటుందో, అలాగే చెయ్యటం నేర్చుకోండి.

## ప్రపంచమంతటికి ఒకే భాష, ఒకే ధర్మము, ఒకే ప్రభుత్వము

ఈ కార్యక్రమం ఏం చేస్తున్నాం మనం భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచమంతటికి కూడ ఒకే భాష, ఒకే ధర్మము, ఒకే గవర్నమెంట్, అంటే ఏంటి మనం కోరుకుంటున్నది? అవసరాన్ని బట్టి వీలును బట్టి హద్దులు ఏర్పరుచుకుంటాం తప్ప, ఇంకో దేశానికి వెళ్ళాలంటే వీసాలు అక్కర్లేదు. పెర్మిషన్స్ అక్కర్లేదు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో మనం ఎక్కడికైనా వెళ్ళిపోయి ఉద్యోగం చేసి స్థిరపడిపోవచ్చు అన్నట్టే, భారతదేశంలో మనం ఎక్కడికైనా వెళ్ళిపోయి ఉద్యోగంలో స్థిరపడిపోవచ్చు అని అనుకున్నట్టే, ఎవర్నీ పెర్మిషన్ అడగం మనం. చెప్తాం అంతే అక్కడున్నాం అని. అదే విధంగా ఈ రాబోయే రెండు సంవత్సరాల తర్వాత ప్రపంచంలో మీరు ఎక్కడికైనా వెళ్ళిపోయి ఉండవచ్చు. ప్రపంచంలో మీరు ఎలాంటి పనులైనా యాంటి పబ్లిక్ ఇంట్రస్ట్ కానివి, National Interest కాదక్కడ. యాంటి పబ్లిక్క్. **Nations** ఏం ఉండవ్. ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రాన్ని మనం ఎలా గుర్తుంచుకుంటున్నామో, తమిళనాడుని ఎలా గుర్తుంచుకుంటున్నామో అలాగే పరిపాలనా వీలుకి అవసరమైనటువంటి సరిహద్దులు మాత్రము ఏర్పడతాయి. అంతే తప్ప ఇది ఆ కంట్రీయా, ఇది ఈ కంట్రియా, వీడు ఈ జాతివాడు, వీడు ఏ మతం వాడు, దీని గురించి మనకేం ఉండదు. ఎంచేతంటే ఒకే మతం ఉంటుంది. అది చాలా జాగ్రత్తగా అర్థం జేసుకోండి. అంచేత, ఈ మూడు ఎందుకు చెప్తున్నాను అంటే మీరు చేసేటటువంటి కార్యక్రమాలు ఆ డైరెక్షన్‌లో వెళితో కరెక్ట్‌గా నాటారు. అది కాకుండా ఇది షిర్డీసాయియేనా, సత్యసాయియా అనే వేర్పాటు వచ్చింది అనుకోండి సాయి కల్ట్ నుండి, అద్భుతమైన బీజాలు అనుకోవటం, విసిరి పారేయటం వాటిని. వీలైతే కాల్చేయటం వాటిని, ఆ బీజాలు మళ్ళా మొలకెత్తకుండా. అర్థమైందా చెప్పింది? ఇక్కడ మన మానసిక స్థితి ఎంత అద్భుతంగా ఎదిగింది అంటే ఆ సాయి కల్ట్‌లోనే, ఆ సాయి జీవిత విధానంలోనే షిర్డీసాయి భక్తులు వేరు. సత్యసాయిబాబా భక్తులు వేరు. వేర్పాటు ధోరణి. ఆ వేర్పాటు ధోరణి పాలిటిక్స్‌లో గూడ కన్పిస్తోంది కదా! ఎంచేతంటే మన ఆలోచనా అలవాటు వేరవటం. మీరు ఎక్కడున్నా అదే పని జేస్తారు. ఆశ్రమాల్లో ఉన్నా అదే పని జేస్తారు. పాలిటిక్స్‌లోనూ ఉన్నా అదే పనిజేస్తారు. కుటుంబాలలో ఉన్నా గూడ అదే పని జేస్తాం. ఎలాగ వేరవ్వాలి? వేరవటం అన్నది దేనికి అవ్వాలి అంటే పరిపాలనా సౌలభ్యం కోసం. వేరుజేసుకోవచ్చు. అందరూ ఒకే పని చేయలేరు గనక. ఇది చాలా స్పష్టంగా అర్థం జేసుకోండి.

## Universal Religion - వైదిక ధర్మం

ధర్మము ఒక్కటే. **Universal religion.** మొదటి లక్షణం ముఖ్యం. ఎంచేతంటే ధర్మము స్పష్టంగా ఉంటే ఆ ధర్మం మీద ఆధారపడినటువంటి ఎడిఫిస్, టెంపుల్, మందిరం చాలా పటిష్టంగా ఉంటుంది. అంచేత మనం రాష్ట్రాల గురించి ఇప్పుడు మాట్లాడుకుంటున్నా, దేశాల గురించి మనం ఇప్పుడు మాట్లాడుకుంటున్నా ఏం చెప్తాం అవి ముస్లిం కంట్రీస్, ఇవి క్రిష్టియన్ కంట్రీస్, ఇది హిందూ కంట్రీ. ఎందుకు మనం ఆ మాట అనగానే మనకి అర్థమైపోతుంది అక్కడున్నటువంటి వ్యక్తులు ఎలా ప్రవర్తిస్తారో అన్నది? అంచేత మనం ఒక విశ్వధర్మానికి సంబంధించినటువంటి వ్యక్తులము. ఒకే మతానికి సంబంధించినటువంటి వ్యక్తులము. ఇలా అంటే ఒక చిన్న గందరగోళం ఎలా వస్తుంది అంటే అన్ని మతాలు కలిపేసి ఒక మతం చేయటం.ఈ మతంలో చెప్పినవే ఆ మతంలో చెప్పారు. ఆ మతంలో చెప్పినవే ఈ మతంలో చెప్పారు. Comparative study of religions. ధర్మాలను comparison చేస్తూ, ఒక దాంతో, ఒకటి పోల్చి చూస్తూ పుస్తకాలు వ్రాయటం, ఖురాన్‌లో కూడ ఇదే చెప్పబడి ఉంది కదా! క్రిస్టియానిటీలో కూడ ఇదే చెప్పబడి ఉంది కదా! హిందూ ధర్మంలో కూడ ఇదే చెప్పబడి ఉంది కదా! అసలు మనం ఆ ఆలోచనలకి స్వస్తి చెపుతాం. ఒకటే చెప్పాడో, రెండే చెప్పాడో మనకి అనవసరం. అసలు ప్రకృతిలో ఉన్నటువంటి శాశ్వతమైనటువంటి, సనాతనమైనటువంటి ధర్మం ఏమిటి? దాన్ని పట్టుకోండి. దానికి మనవాళ్ళు వేదాలు అని పేరు పెట్టారు. వైదిక ధర్మం అని అన్నాం. కాని వైదిక ధర్మం అంటే హిందూ ధర్మం కాదు.



## సూర్య, చంద్ర, అగ్నుల ధర్మాలను మాత్రమే మనం ఉపయోగించుకుంటాం

ప్రకృతిలో ఉన్నటువంటి మూడు శక్తుల యొక్క ధర్మాన్ని మనం ఉపయోగించుకుంటాం, సూర్యుడు యొక్క ధర్మాన్ని, చంద్రుడి యొక్క ధర్మాన్ని, అగ్ని యొక్క ధర్మాన్ని మాత్రమే మనం ఉపయోగించుకుంటాం. మాత్రమే మనం ఎందుకు ఉపయోగించుకుంటామంటే ఆ మూడు ధర్మాలు కనక మనకు అర్థమవుతే, ప్రకృతిలో ఉన్నటువంటి అన్ని శక్తుల ధర్మాలు మీకు అర్థమైపోతాయి. అన్ని రకాల ఇన్‌స్ట్రుమెంట్స్‌ని, అన్ని రకాల శరీరాలను మనం ఉపయోగించుకోగలుగుతాం. ఏ విధంగా అవుతే ఎలక్ట్రిసిటీ ఉంటే అన్ని ఇన్‌స్ట్రుమెంట్స్ పని చెయ్యటం మొదలెడతాయో, మళ్ళా ఒక ఇన్స్ట్రుమెంట్‌కి ఒక ఇన్‌స్ట్రుమెంట్‌కి విపరీతమైనటువంటి లక్షణాలు ఉండొచ్చు. హీటరు. వేడిజేస్తుంది. ఫ్రిజ్, చల్లబరుస్తుంది. విపరీతమైన లక్షణం కదా! కాని రెండు విపరీత లక్షణాలు మళ్ళా ఏ ధర్మం వల్ల పనిచేస్తున్నాయి, ఎలక్ట్రిసిటీ వల్ల. అది అర్థం జేసుకోండి. ఇన్ని రకాల మనుష్యులు, ఇన్ని రకాలైనటువంటి మనుష్యులు విపరీత ధర్మాలు కలిగి ఉండొచ్చు. ఒకడు శాంతంగా ఉండొచ్చు, ఒకడు కోపంగా ఉండొచ్చు. ఒకడు చెప్పింది చెయ్యొచ్చు. ఒక్కడ చెప్పింది ఎందుకు చెయ్యాలి అని అడిగి చెయ్యొచ్చు. ఒకడు చెప్పింది విని, అడిగి దానికి విపరీతంగా ఆచరణ చెయ్యొచ్చు. కాని ఇవి ఏమి చేసినా గూడ ఆ ఒకే ధర్మము, ఏంటీ అంటే సూర్యుడు యొక్క ధర్మము, చంద్రుడు యొక్క ధర్మము, అగ్ని యొక్క ధర్మము. సూర్యుని శక్తి మాత్రమే మనం తీసుకుని, దానితో మాత్రమే జీవించేటటువంటి విధానం సహజంగా కొంచెం ఎక్కువ విలువ పొందింది. హిందూ దాంట్లోగాని, ఈజిప్షియన్ కల్చర్స్‌లో, మహారాజులు ఉండే వారు కదా! ఈజిప్షియన్ కల్చర్‌లో రాజులు, పిరమిడ్స్ అవీ కట్టినటువంటి కాలంలో అక్కడ సూర్యుడు యొక్క శక్తికి ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చాం. జొరాస్ట్రియన్ రెలిజియన్ వచ్చింది, పార్సీ రెలిజియన్. అగ్ని పూజకులు వాళ్ళు. అగ్నిని చాలా ఎక్కువ ఉపయోగించుకున్నారు. ముస్లిం రెలిజియన్ ఉంది. వాళ్ళ జెండా చూస్తేనే తెలుస్తుంది కదా, వాళ్ళు దేనికి ప్రాముఖ్యత యిచ్చారో. దేనికి ప్రాముఖ్యత యిచ్చారు వాళ్ళు? చంద్రుడుకి ప్రాముఖ్యత యిచ్చారు. బానే ఉంది. Natural గదా! ఫిజిక్స్‌ని వేరుగా చదువుతాం క్లాసులో. కెమిస్ట్రీ వేరుగా చదువుతాం. మాథమేటిక్స్ వేరుగా చదువుతాం. కాని పరీక్ష, మూడూ వ్రాయాలి. మూడింట్లో వచ్చిన మార్కుల్ని బట్టే మీకు డివిజన్ వస్తుంది తప్ప, మాథమెటిక్స్‌లో సెంట్‌పర్సెంట్ వచ్చింది, ఫిజిక్స్‌లో ఆ ఒకటి తప్ప మిగతా మార్కులు వచ్చాయి అన్నామనుకోండి. ఏంటి ఒకటి తప్ప మిగతా మార్కులు, జీరోలు వచ్చాయనుకోండి. పాసవుతాడా వాడు? పాసవడు. అంచేత వస్తే మూడింట్లోనూ హండ్రడ్స్ రావాలి మీరు చాలా గొప్ప వ్యక్తులు అవుతే. ఇది గుర్తుంచుకోండి.

## ఈనాడు మనమంతా అగ్నిపూజకులం

సూర్యుడు యొక్క విద్య, అతి పురాతనంగా వస్తూనే ఉంది. మధ్యలో అగ్నిపూజ చాలా ప్రబలింది. అగ్నిపూజ ఈనాడు మనమందరం జేస్తున్నాం. ప్రపంచంలో ఉన్నటువంటి సైంటిస్టులు అందరూ గూడ అగ్నిపూజకులే. వాళ్ళు పేరు పెట్టుకోకపోవచ్చు గాని, వాళ్ళు ఖచ్చితంగా అగ్నిపూజకులే వాళ్ళు. ఎంచేతంటే ఈనాటి సివిలైజేషన్ అగ్ని లేకపోతే లేదు. ఇనుము తయారు చెయ్యాలంటే blast furnace కావాలి. కాపర్ తయారు చెయ్యాలంటే blast furnace కావాలి. మీరు భోజనం చెయ్యాలి అంటే అగ్ని కావాలి. పోనీ సిగెరెట్ కాల్చుకోవాలి మీరు. అగ్ని లేకుండా సిగరెట్ ఎలా కాల్చుకుంటారు. కంగారు పడకండి బాబూ! షిర్డీసాయి తన అద్భుతమైన శక్తిని ఉపయోగించుకుని మరీ చిలము తాగాడు. అంచేత మీరు తాగొద్దు, తాగ కూడదు అని నేను చెప్పటం లేదు. అగ్ని పూజకులు అంటే అర్థమేంటి ఇప్పుడు మీకు అర్థమైంది కదా! ఉపయోగించుకునేవాళ్ళు అని. ఒక బొమ్మ అక్కడ పెట్టేసుకుని, బయటకొచ్చాక ఆ శక్తిని మీరు ఉపయోగించుకోకపోతే, అది ఉపాసనా కాదు, పూజా కాదు. అందుకు చెప్తున్నాను నేను ఇది. మనం ఇప్పుడు ఏం పూజకులం అంటే అగ్నిని పూజిస్తున్నాం. అగ్ని ఎక్కడుంటుంది, పదార్థంలో దాగి ఉంటుంది. గుప్తమైనటువంటి అగ్ని అది. అగ్ని బైటకేం కన్పించదు. కాని match box పెట్టి ఇలా కొట్టామనుకోండి అగ్ని బయటకొస్తుంది. పట్టాలు మీద రైలు వెళుతూ ఉంటుంది, నిప్పురవ్వలు బయట కొస్తాయి. రోడ్డు మీద కారు చాలా ఫాస్ట్‌గా వెళుతూ ఉంటే మీరు ఆ నిప్పురవ్వల్ని చూడవచ్చు. అంచేత అగ్ని ఎక్కడ ఉంది? పదార్థంలో ఉంది. అంచేత పదార్థ పూజకులు, పదార్థం మాత్రమే ఉంది. మిగతావి మాకు అనవసరం అనేటటువంటి వాళ్ళు అగ్నిని ఉపాసన చేసేటటువంటి వ్యక్తులు. మన శరీరంలో కూడా 5 అగ్నులు ఉన్నాయి. ఈ 5 అగ్నులను ఎలా ఉపయోగించుకోవాలి, ఈ 5 అగ్నులవల్ల సంపూర్ణమైనటువంటి సమృద్ధి ఎలా పొందాలి అది కూడ ఉపనిషత్స్‌లో మనకి, కఠోపనిషత్‌లో మనకి దొరుకుతుంది. నచికేతవిద్య అని, పంచాగ్నివిద్య అని.

## సూర్య, చంద్ర, అగ్నివిద్యలను కలిపి ఉపయోగించుకోవటమే త్రికరణశుద్ధి

అంచేత అగ్నివిద్య ఉపాసకులమైనటువంటి మనము ఆ అగ్నిని నిరంతరము ప్రజ్వలింపజేసుకుంటూ ఉంటే, ధునిలాగ పెట్టుకుంటే చంద్రవిద్యలోకి వెళ్ళగలుగుతాము. ఆ చంద్రవిద్యను మనం ఇంకాస్త కంటిన్యూస్‌గా ఉపయోగించుకుంటే, సూర్యవిద్యలోకి వెళ్ళగలుగుతాం. ఆ సూర్యవిద్యలోకి మనం వెళ్ళినప్పుడు, ఈ మూడు విద్యలను కలిపి మనము ఉపయోగించుకోగలుగుతే, దాన్నే మనం ఏం చేప్తాం, త్రికరణశుద్ధి అని. త్రికరణశుద్ధిగా మనం జీవించగలుగుతే, అంటే ఏంటి త్రికరణశుద్ధిగా మనం జీవించగలుగుతే అంటే? పొద్దునే 3 గంటలకి లేచి చదువుకోవాలి అని ఒక స్టూడెంట్ అనుకుంటాడు. లేకపోతే మనం సాధనలు చేసి పారేద్దాం, గురువుగారు చెప్తున్నారు కదా! గంటలు గంటలు సాధన చెయ్యాలంటే రెండు గంటలకు లేచి కూర్చుందాం. సంకల్పం. అలారం పెట్టుకుంటాం. ఇంట్లోవాళ్ళు అందరితోగూడ చెప్పేస్తాం, మీరేం గాభరా పడకండి. మీ నిద్రను నేను చెడగొట్టను. అంచేత నేను లేచినా ఫర్వాలేదు, నేను చూసుకుంటాను కదా మీ నిద్ర చెడకుండా అని. సరే అలారం మోగుతుంది. ఏం చేస్తాడు వీడు? అలారం మీద చేయిపెట్టి, రెండు నిముషాలు తర్వాత లేద్దాంలే అనుకుంటాడు. 8 గంటలకి లేస్తాడు. ఏమయింది అక్కడ? సంకల్పం ఒకటి, ఆచరణ వేరయింది. కదా! లేచాడు. కాసేపు అటూ ఇటూ చూస్తాడు. కూర్చున్నాడు పాపం అంతా చేసుకుని కూర్చున్నాక ఏమయింది, కాస్త నొద్రొస్తోంది, ఒక్కసారి అలా కళ్ళు మూసుకుంటాను. ఒక్కసారి అలా కళ్ళు మూసుకుంటాడు. అంతా వేసుకున్నాడు. ఆసనాలు అవీ వేసుకున్నాడు. వెనకాతల తలగడా కూడా పెట్టుకున్నాడు కదా! ఆ తలగడా కాస్త అలా ముందుకి పెట్టుకుని తల వాలుస్తాడు. కొంచెం మనస్సు లొంగింది. కాని, తర్వాత వాడు ఏం అయిపోయాడు, మనస్సుకి లొంగిపోయాడు, చంద్రవిద్య. చెప్పిందే చేయగలిగాడు, అగ్నివిద్య .అంటే సూర్యవిద్య సంకల్పాన్ని తెలుపుతుంది. చంద్రవిద్య మీ ఆలోచనలను తెలుపుతుంది. మీ ఆలోచనలు ఎలా ఉపయోగించుకుంటారో తెలుపుతుంది. ఈ మతం, ఈ విధంగా ఆలోచించి జీవించగలిగేటటువంటి త్రికరణశుద్ధి కలిగినటువంటి వ్యక్తులు మనకి కావాలి.

## మంచైనా, చెడ్డైనా ఎక్కడ త్రికరణశుద్ధి ఉంటే అక్కడ సక్సెస్ ఉంటుంది

చాలా మంది ఆశ్చర్యం ఏం పోతారు అంటే, ఋషులు, మంచివాళ్ళు ఏది తప్పు అని చెప్తున్నారో వాళ్ళు చాలా సుఖంగా ఉన్నారే, వాళ్ళు చాలా ఆనందంగా ఉన్నారే (తప్పు చేసే వాళ్ళు), మనం ఎందుకు ఆనందంగా లేము అంటే వాళ్ళకి త్రికరణశుద్ధి ఉంది. వాళ్ళొక మాట జెప్తారు, స్మగ్లర్స్. ఫలానా టైమ్‌కి మీకు అందజేస్తాం అని. ఇంక ప్రశ్నే లేదు, వాళ్ళందరి ఆచరణా ఏం ఉంటుంది? ఆ వస్తువు అక్కడ అందజేసేంతవరకు, ఈ లోపల వచ్చేటటువంటి కష్టాలు ఇవన్నీ గూడ వాడే భరిస్తాడు. వాడు అంచేత నాకు కష్టంగా ఉంది, పోలీసులు వెంటబడుతున్నారు. పోలీసు కుక్కలు వెంటబడుతున్నాయి, నేను ఎలా నీకు అందిస్తాను? అంచేత అందించలేకపోయాను అన్న మాట వాడు అన్నాడు అనుకోండి, అలాంటిది సినిమాలో కూడ నేను చూడలేదు, ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోవటం. మనం మాత్రం మన గురువులకి జన్మజన్మల నుంచి ఇచ్చేటటువంటి మాట భలే అద్భుతంగా నిలబెట్టుకుంటాం. అంచేత ఏంటని? ఆ త్రికరణశుద్ధి లేకపోవటమే కారణం అంతే. సంకల్పం అయితే ఉంది, నిజమే చాలా గొప్పది. కాని కారణం ఏం చెప్తాము అంటే అమెరికావాడు ఇరాక్ మీద యుద్ధం జేశాడు కదా, అంచేత నేను ఇక్కడ ఈ పని చేయలేక పోయాను. నాకు, ఆ సంబంధం తెలీదన్నమాట. అక్కడెక్కడో యుద్ధమయితే ఎందుకు చేయలేకపోయావంటే, యుద్ధం యొక్క టీ.వీ. మేం చూడాలి కదా! లైవ్ టెలీకాస్ట్ యుద్ధాన్ని. మీరు ఏంటి ఇదంతా చెప్తారు? ఎందుకిది చెప్పాను అంటే త్రికరణశుద్ధి ఎక్కడ ఉంటే అక్కడ సక్సెస్ ఉంటుంది. స్మగ్లర్ కావచ్చు, గూండా కావచ్చు ఏదైనా కావచ్చు, అదీ మన మతం అది. ఆ త్రికరణశుద్ధిని చేయగలిగేటటువంటి మతాన్ని నేను పాటిస్తున్నాను అని చెప్పటమే ఆచమనం చేసుకోవటం. మూడు సార్లు ఆచమనం చేస్తాం, నీళ్ళు తీసుకుని. సరే, ఇదంతా ఎందుకు చెప్పాను? ఒకే ధర్మము. త్రికరణశుద్ధిగల ధర్మము. సూర్యుడి యొక్క శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి? చంద్రుడి యొక్క శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి? అగ్ని యొక్క శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి? అది ఒకే మతం.

## ప్రపంచమంతా ఒకే కుటుంబం లక్ష్యసాధనకు మహావీరుని ఆదర్శ ప్రవర్తన

ఇదంతా లేకుండా ఏంటి కావాలి వసుధైక కుటుంబకం. ఈ ప్రపంచమంతా గూడ ఒకే మానవజాతి యొక్క కుటుంబం. కుటుంబంలోనే యిప్పుడు మనస్పర్థలు. ఎంచేతంటే వేర్పాటు ధోరణులకి అలవాటు పడిపోయాం



మనం. అంచేత మనం ధైర్యం చేసి, వాళ్ళను మార్చటానికి ప్రయత్నం చేయకుండా, వాళ్ళకి అనుగుణ్యంగా మనం మారిపోతే, జైన్ ధర్మంలో మహావీరుడు గురించి ఒక కథ ఉంది. అది మనం గుర్తుంచుకుంటే కుటుంబంలో మన ఆచరణ ఎలా ఉండాలో అర్థమైపోతుంది మనకి. తీర్థంకరుడుగా మారుతాడు, చాలా గొప్ప వ్యక్తిగా. బుద్ధుడికి సమకాలీకుడు. బుద్ధుడు అంత గొప్పవాడు కూడ. వాళ్ళ వదిన మహావీరుడ్ని తన బిడ్డలాగే చూసుకునేది. చిన్నప్పట్నుంచి పెంచింది. ఇరవై, ఇరవై రెండేళ్ళు వచ్చాయి. "వదినా! నేను తపస్సు చేసుకోవటానికి వెళ్ళిపోతాను. నాకు ఇంట్లో ఉండాలని లేదు". "నువ్వు వెళ్ళిపోతే ఎలాగురా" అంది. అవుతే వెళ్ళనన్నాడు. మరి తర్వాత ఆ మాట ఎత్తలేదతను మహావీరుడు. ఒక సంవత్సరం అయింది. రెండు సంవత్సరాలు అయింది, మూడు సంవత్సరాలు అయింది. అసలు మహావీరుడు ఇంట్లో ఉన్నాడా, లేడా? అని ఆవిడకి అనుమానం రావటం మొదలెట్టింది. అంటే, ఒక పనిముట్టుని ఎలా ఉపయోగించుకుంటామో, అలా ఉపయోగించుకోవటానికి తగినట్టు మారిపోయాడు తప్ప, నువ్వు ఫలానా కూరలు తీసుకురా. ఏం మాట్లాడేవాడు కాదు. తీసుకొచ్చేవాడు. కూతుర్ని ఆడించు. ఆడించేవాడు. అన్న వచ్చి నేను ఏదో రాచకార్యం మీద బయటికి వెళ్తున్నాను గదా! ఈ financial aspects ఏదో నువ్వు చెయి. చెప్పింది చేసేవాడు. ఏ విధమైనటువంటి సణుగుడు, గొణుగుడు లేకుండా, అసలు ఎత్తి చూపించటమనే ప్రసక్తే లేదు. ఏం చెప్తే అది చేసేవాడతను. ఇష్టం ఉన్నా, లేకపోయినా. తినమంటే తినేవాడు. కాని అతను ఉన్నాడా అనే అనుమానమొచ్చే విధంగా ఉండేవాడు. ఈ ప్రవర్తన చూసి చివరికి అతని వదిన ఇంక నువ్వు తపస్సు చేసుకోవటానికి వెళ్ళిపో నాయినా అంటుంది. కుటుంబంలో ఇది గుర్తుంచుకోవాలి మనం.

## ప్రపంచంలోని అన్ని కుటుంబాల వాళ్ళు నావాళ్ళే అనే మానసికస్థితి తెచ్చుకోండి

ప్రపంచమంతా ఒకే కుటుంబము అనేటటువంటి భావన ఎలా వస్తుంది మనకి? ఇరాక్, అమెరికా దెబ్బలాడుకుంటూ ఉంటే మనం న్యూస్‌పేపర్‌లో చూసి ఊరుకుంటాం. టైమ్ వేస్ట్ చేసుకోవాలి అన్పించినప్పుడు, ఆఫీసులో పని చేయకూడదు అన్పించినప్పుడు అది చాలా డిస్కస్ చేస్తూ ఉంటాం. అప్పుడెవడో వచ్చాడనుకోండి, కష్టమరో ఎవడో. ఉండండి మేం చాలా డిస్కస్ చేసుకుంటున్నాం. ఎవడు రైటో అని డిస్కస్ చేసుకున్నాక మీ పని చేసి పెడతాం. దానికి ఉపయోగపడుతుంది. కాని ఖర్మం చాలక ఇరాన్‌లోనో ఎక్కడో మన కొడుకే డాక్టరుగా ఉన్నాడనుకోండి. అప్పుడు రియాక్షన్ ఎలా ఉంటుంది? యుద్ధం జరగాలని ఉంటుందా? ఎవడు రైటు, ఎవడు తప్పు అని ఉంటుందా? లేకపోతే అసలు యుద్ధం జరక్కుండా మనవాడు సుఖంగా వచ్చేస్తే బావుంటుందనిపిస్తుందా? ఆ మానసిక స్థితి. అర్థమైంది కదా! ప్రపంచంలో ఎక్కడ ఏ విధమైనటువంటి అడ్డదిడ్డమైనటువంటి పనులు జరుగుతూ ఉన్నా కూడా మనకే అలాంటి బాధ జరుగుతోందా అనేటటువంటి మానసికస్థితి డెవలప్ చేసుకోండి అని చెప్తున్నాను తప్ప, వాళ్ళు మన కుటుంబ సభ్యులు అని చెప్పి మనం వెళ్ళి నెత్తి మీద ఏం పడిపో అక్కర్లే. ఆ మానసిక స్థితి. ఎక్కడ ఏ విధమైనటువంటి గందరగోళం, లేకపోతే గురువులకి మన మీద ఎందుకు ఇంత గందరగోళం? వాళ్ళు హిమాలయాలలో కూర్చుని చాలా హాయిగా జీవించగలరు. మేం ఒకసారి చాలా పెద్ద ప్లాను వేశాం, ఋషుల్ని బుట్టలో వేసుకోవటానికి. ఏంటంటే వాళ్ళు ఆకులు, అలములు అదే కదా తింటారు. అంచేత ఒకసారి మనం ఆంధ్రప్రదేశ్, కాకినాయి తీసుకొచ్చి, మన ఇడ్లీలు, మన అట్లు కాస్త రుచి చూపిస్తే, ఇంక ఎక్కడికి వెళతార్లే వాళ్ళు, ఈ రుచికి ఇక్కడే ఉండిపోతార్లే అని ప్లాను వేశాం. కాని ఫండమెంటల్‌గా ఒకటి మర్చిపోయాం వాళ్ళు సంకల్ప సిద్ధులు అని. ఇడ్లీ అదీ కావాలనుకుంటే వాళ్ళకి అక్కడే వస్తాయి. ఇంతకంటే వేడిగా, బాగా ఘుమఘుమలాడుతూ, అంటే ఏ విధంగా మనం వాళ్ళని బుట్టలో వేయలేము. ఇది ఎందుకు చెప్తున్నానో చెప్పాను గదా, ఆ మానసిక స్థితి కావాలి అంతే. ప్రేమ, *love for all* ఎక్కడ ఏమి జరుగుతూ ఉన్నా, ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని కుటుంబాల వాళ్ళు, అందరు వ్యక్తులూ గూడ నావాళ్ళే. నేనే, ఋషులవుతే. నా వాళ్ళు అని కూడ అనరు వాళ్ళు. ఇదంతా గూడ నా యొక్క ఎక్స్‌ప్రెషనే. ఇది త్రికరణశుద్ధిగా, మళ్ళా మనం ఏ మతానికి చెందిన వాళ్ళమో మర్చిపోకండి. త్రికరణశుద్ధిగా ఆచరించటానికి మనం ప్రయత్నిస్తే, రెండవస్థితి ఎక్కడికొచ్చాం, విశ్వమంతా ఒకటే. వసుధైక కుటుంబకమ్.

## ఆహారం చాదస్తాలు మానుకోండి - ఏ మానసికస్థితిలో తింటున్నారనేది ముఖ్యం

మొదటిది ధర్మం గురించి మాట్లాడుకున్నాం. ఒకే ధర్మము. రెండోది ఏంటి ఒకే జీవిత విధానము, ఒకే కుటుంబము. కాని ఏం తింటారు అంటే మళ్ళా ఒకేలా తినక్కర్లేదు. అక్కడ వాళ్ళకి ఏది లభిస్తుందో అది తింటారు.

ఈ తిండి మీద unnecessary stress పెంచుకుని గందరగోళం పడకండి. ఇది తింటే మంచిదా, అది తినకపోతే మంచిదా? ఒక వ్యక్తి గుంటూరులో నా మీద చాలా జాలిపడిపోయాడు. వాడు ఎంత జాలిగా నన్ను చూశాడో, మూడేళ్ళు అయింది ఆ సంఘటన జరిగి. కాని ఇప్పటికి ఆయన కళ్ళు చూస్తే నాకెంత బాధ వేస్తుందో? అంత జాలిపడిపోయాడు ఆయన. నేను చేసిన తప్పు ఏంటీ అంటే ఆయన దుకాణానికి వెళ్ళాను, కొంచెం 5 వెల్లుల్లిపాయలు ఇమ్మన్నాను. మీరు వెల్లుల్లిపాయలు తింటారా అన్నాడు. అని ఎలా చూశాడో వాడు. అంతే ఇంక కొంపలంటుకుపోయాయి, ప్రమాదం అయిపోయింది. ఎంత బాధ అంటే వెల్లుల్లి తిన్న వాడు యోగి కాదు, వాడు సాధకుడూ కాదు, ఏదీ కాదు. మేం మానేసి 20 సంవత్సరాలు అయింది అన్నాడు. నేను అడుగుదామనుకున్నా, 20 సంవత్సరాలు నువ్వు వెల్లుల్లి మానేశావ్ కదా, ఏ భగవంతుడు నీకు దర్శనమిచ్చాడు అని. అడగలేదు, వాడి జాలికన్నులు చూసి, నామీద నాకే జాలివేసింది. ఎందుకు చెప్తున్నానూ అంటే ఈ ఆహారం చాదస్తాలు మానుకోండి. ఆహారం కాదు, ఏ మానసిక స్థితిలో మీరు తింటున్నారో అది చాలా ఇంపార్టెంట్ అని మనం చాలా సార్లు చెప్తాం కదా! గురువుల చరిత్రలు మిమ్మల్ని ఎందుకు చదవమంటున్నానూ అంటే గురువులు చేసిన మ్యాజిక్కు అర్థం చేసుకోమని కాదు. కుళ్ళిపోయిన కుక్క మాంసం కూడ గురువు చేస్తే తింటే మహాప్రసాదంగా మారుతుంది. ఎవరి జీవితంలో జరిగిందది? చాలా ఋషుల చరిత్రలో వస్తుందది. గురువుల్ని టెస్ట్ చేయటానికి మాంసం వండించి మూతపెట్టి అనేక మంది రాజులు, తీసుకొస్తారు ఆ గురువు దగ్గరికి. అది పువ్వులుగానో, స్వీట్స్‌గానో మారిపోతాయి. అంటే అర్థం ఏంటీ అని. అది స్వీట్స్‌గా మారిపోయింది అనా? మారిందో లేదో నాకు తెలీదు కాని, మీ మానసిక స్థితి అలావుండాలి. అంతా గూడ ఆ భగవంతుని ప్రసాదమే అని ఎప్పుడైతే మీరు అనుకుంటారో, ప్రతీది తినే యోగ్యమే. తినకూడదు, తినేది అది మీ మానసిక స్థితి బట్టి మన బుర్రలోకి ఎక్కుతోంది తప్ప, ఆ మానసిక స్థితి కొంచెం మార్చుకోండి.

## ఆహారనియమాల యొక్క కామన్‌సెన్స్ అర్థం చేసుకోండి

మరి ఇంక అక్కడ ఏం చేసుకోవాలి మీరు? కొన్ని పదార్థాలు కొందరికి పడవ్, శారీరకంగా ఎంత మంచిదైనా నాకు తెలిసి చాలామంది పేరెంట్స్, ముఖ్యంగా ఫారిన్‌లో, వాళ్ళ పిల్లలు పాలు తాగలేరు. పాలతో చేసిన ఏదైనా వస్తువు దగ్గరకొచ్చి వాడు వాసన చూస్తే ఎలర్జీ. వళ్ళంతా దద్దుర్లు ఎక్కుతాయి. వాడ్ని పాలు తాగమంటే సాత్విక ఆహారం అని? మజ్జిగ తాగు, SSYలో చెప్పారు. మజ్జిగ తాగితే చాలా మంచిదని అంటే చస్తాడు వాడు ఎలర్జీతో. అలాంటి foods మానెయ్యండి. మీరు చూసుకోండి మీకు ఏది ఎలర్జీయో మీకు ఏది పడదో, అంతే రూలు.ఈ రూలు ప్రతీ దానికి వర్తింప జేసుకోండి, ఇంక డ్రస్సుకి కాని, దానికి కాని, దీనికి కాని. అలా జాలిగా మాత్రం చూడకండి. నాకు బాధేస్తుంది. ఇప్పటికి ఆ కళ్ళు,. ఎదుటి వాళ్ళని చూడకండి. వాళ్ళ చేతకూడా చూపించజేసుకోకండి. Food has nothing to do with what you are. తైతరీయోపనిషత్తులో అనేక సంఘటనలు దీన్ని prove చేయటానికి వస్తాయి. అలా అని చెప్పి ఆహార నియమాలు పెట్టుకోవాలా, పెట్టుకోవద్దా? పెట్టుకోండి. దేనికి పెట్టుకోమంటున్నా ఆహార నియమాలు? రుచిని conquer చేసుకోవటానికి. రుచికి మీరు బానిస కాకూడదు. రుచిగా ఉందికదా అని చెప్పి ఒక నాలుగు ముద్దలు ఎక్కువ తినేసి, రుచిగా లేదు కదా అని చెప్పి ముట్టుకోకుండా, అది చెయ్యొద్దు అని చెప్తున్నారు తప్ప ఆహార నియమాలు పెట్టుకోవటానికి, అంచేత ఆహార నియమాల్లో దేన్ని మానెయ్యమంటారు అంటే, ఏ వస్తువు మీద మీకు ప్రాణమో, దాన్ని చూచేసరికల్లా దాన్ని తినకుండా మీరు ఉండలేరో, అలాంటి వాటిని వదిలేయమన్నారు కాశీలోనే ఎక్కడో. కానీ నాలాంటి వాడు ఏం జేస్తాడు, మొన్ననే నేను ఒక సంవత్సరం క్రిందట నిర్ణయించుకున్నా. కాశీకి వెళ్ళలేదు కాని మానసిక స్థితిలో కాశీకి వెళ్ళిపోయి, కాకరకాయ వదిలేశాన్నేను. ఎంచేతంటే నన్ను చావగొట్టేస్తున్నారు అందరూ నన్ను కాకరకాయిపెట్టి. అంచేత, ఆహార నియమాల యొక్క కామన్‌సెన్స్ మీరు అర్థం జేసుకుంటే పెద్ద కష్టం ఏం కాదు రాబోయే రోజుల్లో జీవించటం. కామన్‌సెన్సు పోయి, గందరగోళం పడుతున్నాం. అందుకే గురువుగారు ఎప్పుడూగూడ సమర్థుధారీ అనే వారు. కామన్‌సెన్స్ ఉంటే అంతా మామూలుగానే మనం నిర్ణయించేసుకోవచ్చు. ఎవర్నీ అడగక్కర్లేదు, ఏం తినాలి, ఏం తినకూడదు అని, ఏది తిన్నా అభ్యంతరం లే. అది కూడ గుర్తుంచుకోండి.

## రేపు కీ బోర్డులు మారి భాష ఒకటయ్యే రోజు రావచ్చుకదా!

ఈ వసుధైక కుటుంబకం అనేటటువంటి భావన వచ్చిన తర్వాత ఒకే భాష రావాలి. ఆ ఒకే భాష రావటానికి కొంచెం టైమ్ పడుతుందది. మనం ఇమ్మీడియట్‌గా దాని గురించి ఏ విధమైనటువంటి కన్‌స్ట్రక్టివ్ స్టెప్స్ మనం తీసుకోలేం కాని, ఈ కంప్యూటరు, ఈ కంప్యూటర్ టెర్మినాలజి ఇవంతా వచ్చేసరికల్లా ఏమవుతుందీ అంటే ఇంగ్లీషు అక్షరాలే పెడతాం



అక్కడ తెలుగు టైపవుతుంది. కంప్యూటర్‌లో మీరు చూసుంటారు. ఇదే కీ బోర్డు వాడతాం. కాని ఆ కీ బోర్డు తెలుగులో కూడా ప్రింటయిపోతూ ఉంటుంది. అంచేత key board ఒకటే, భాషలు వేరవుతాయి. రేపు key board లు మారి భాష ఒకటయిపోయే రోజు కూడ కంప్యూటర్‌లో రావొచ్చుగదా! అంచేత అది ఎప్పుడొస్తుందో, ఎలా వస్తుందో మనం ఆలోచించక్కర్లేదు కాని, భాషకే ఏదవుతే ప్రాణమో. భావము ఆ భావాన్ని మాత్రము universalగా మనం ప్రజలకి చెప్పటానికి ప్రయత్నం చేద్దాం.

## బాధ్యత ఉంటే అన్ని పనులు జరిగిపోతాయి

ఈ ప్రయత్నం చేస్తూ, ఈ ఋషి ప్రణాళికా అవతరణ కూటమిలో వ్యక్తులుగా మనం చెయవలసినటువంటి బాధ్యత ఏంటీ అంటే. పదం చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి బాధ్యత. తండ్రి కుటుంబానికి బాధ్యత వహిస్తాడు. కొడుకొచ్చి ఫీజు కట్టాలి, కూతురికి పెళ్ళి చెయ్యాలి, అమ్మ వచ్చి నాయనా నాకు ఆయాసంగా ఉంది, దగ్గుగా ఉంది, డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళు అంటుంది. ఇవన్నీ వాడు చేస్తాడు. డబ్బుందా, లేదా? అది వేరే విషయం. ఎక్కడ్నుంచో, ఏదో అవస్థపడి అవి జరిగిపోతూ ఉంటున్నాయి కదా! ఎందుకు జరిగిపోతున్నాయి ఇవంతా? బాధ్యత ఉంది కనక. బాధ్యత లేదు, అసలు మా వాళ్ళకి మాత్రం నేనెందుకు పెట్టాలి? ఎన్నాళ్ళు పెట్టాలి. బాధ్యత లేకపోతే వచ్చే ఆలోచనలు ఇలా ఉంటాయి.

## అవతార పురుషులవలె స్వయంగా బాధ్యత స్వీకరించి ప్రయత్నించండి

కాని బాధ్యతలు రెండు రకాలుగా వస్తాయి. ఇప్పుడు నాకు కెమిస్ట్రీ లెక్చరర్‌గా బాధ్యత ఉంది. కాని ఆ బాధ్యత స్వీకరించింది కాదు. నా మీద తోపబడింది. ఈ కెమిస్ట్రీ లెక్చరరే రేపు ఏదో బ్యాంకు పరీక్ష వ్రాసి, బ్యాంకులో ఆఫీసరుగా వెళ్తే అప్పుడు నాకు వేరే బాధ్యతలుంటాయి - డిగ్రీ ఇదే అయినా. ఇదేమీ కాదు, నేను ట్యుటోరియల్ కాలేజీ పెట్టుకున్నాను, టెన్త్ క్లాస్ వాళ్ళకి చెబ్దామని, అదే నా బాధ్యత. అంచేత ఒక రకమైనటువంటి బాధ్యతలు ఎక్కడ్నుంచి వస్తాయి అంటే సమాజమో, ప్రకృతో, అవసరాలో మన నెత్తి మీద పడేస్తాయి. ఆ బాధ్యత కూడ మనం సక్రమంగా నిర్వర్తించుకోగలగాలి. 90% కూడ ఎవడూ చేస్తున్నాడు అనుకోను. 50% మన ఆఫీషియల్ బాధ్యత నెరవేరుస్తే చాలా గొప్పవాళ్ళం అనుకుంటాం. అది 100% నెరవేరుస్తూ, కుటుంబంలో కాని, సమాజంలోకాని, వ్యక్తిగతంగా కాని మనకి ఏ విధమైనటువంటి బాధ్యతలు ఉన్నాయో, ఆ బాధ్యతలను నిర్వర్తిస్తూ, కృష్ణుడు అవతారపురుషుడు అని ఎందుకన్నాం? ప్రపంచంలో అధర్మం ప్రబలి పోయింది. ఈ అధర్మాన్ని నిర్మూలించాలి. మళ్ళీ ధర్మస్థాపన చెయ్యాలి అనే బాధ్యత తను తీసుకున్నాడు గనక. ఎవడూ ఇవ్వలేదతనికి. తనంతటతానే ఈ బాధ్యతలు తీసుకుని జీవితాంతం దాని కోసం పోరాడాడు. సక్సెస్ అయ్యాడో లేదో తెలుస్తూనే ఉన్నది కదా! అట్టర్ ఫ్లాఫ్. ఏమయింది మహాభారత యుద్ధం తర్వాత కలియుగం వచ్చింది. అంచేత కృష్ణుణ్ని నేను తిట్టటం లేదక్కడ. అయినప్పటికి కృష్ణుడ్ని అవతారము అని ఎందుకంటున్నాము, జగద్గురువు అని ఎందుకంటున్నాము అంటే ఎవ్వరూ బాధ్యత యివ్వకపోయినా, ఈ బాధ్యత నాది అనుకున్నాడు. దానికి కష్టపడ్డాడు. షిర్డీసాయికి ఎవడు చెప్పాడు బాధ్యత? నువ్వెళ్ళి ఫలానా వాళ్ళ రోగాలు నయం చేసి, వాళ్ళకి సేవచేసి, ఇది చేసి, ఆయనకున్నటువంటి శక్తితో ఆయన సుఖంగానే జీవించగలడు. అందులో డౌటేం లేదు కదా! శ్రీరామశర్మ ఆచార్య గురువుగారు కూడ చెప్పుకుంటే పోతుంది అని చెప్తాడు, రెండు మనసుల మధ్య మల్లయుద్ధం అని. ఆయనకి ఒకసారి బాబా అయిపోదాం అన్పించింది. హాయిగా జీవించవచ్చు కదా! ఈ చమత్కారాలు అవీ నేనూ చేసేసి. సరే, ఆ భావనకి ఆయన లొంగలేదు.

## లక్ష్యసాధనకు ఏయే మినిష్టర్లు కాదల్చుకున్నారో నిర్ణయించుకోండి

అందుచేత ఏమిటి ఇక్కడ మనం చేయదల్చుకున్నది? ప్రపంచంలో ఒకే ధర్మము, సరిహద్దులు లేనటువంటి సాంఘికమైనటువంటి కుటుంబ వ్యవస్థ, అంటే విశాల ప్రపంచమంతా గూడ ఒకే కుటుంబము. వీసాలు, జాగ్రాఫికల్ ఎల్లలు లేకుండా, ఇదంతా లేకుండా ఒకే భావము ఎక్స్‌ప్రెస్ చేయగలిగేటటువంటి స్థితి తీసుకు రావటానికి మనంతట మనమే మినిస్టర్స్‌మి అయిపోయి, ఎడ్యుకేషన్ మినిస్టరు, కల్చరల్ మినిస్టర్, హెల్త్ మినిస్టరు, ఇదంతా అయిపోయి మనం, ఆ బాధ్యత మనం స్వీకరించుకుంటూ, మరి మినిస్టరు ఒక్కడూ ఏం చేయలేదు కదా! వాడికి అసిస్టెంట్స్ కావాలి. ఇందులో వాళ్ళు ఒక్కొక్కళ్ళూ, ఒక్కొక్కళ్ళకు హెల్ప్ చేసుకుంటూ ఆలోచించుకోవటానికి కొన్ని మినిష్టర్లు, పోర్టిఫోలియోలు తయారు జేశాం. జాగ్రత్తగా మీరు విని ఇందులో మీరు ఏం కార్యక్రమాన్ని ఎలా చేస్తారు అన్నది మీరు నిర్ణయించుకోండి. ఉగాది (28-3-98) నుంచి తొమ్మిది రోజులు సాధనా శిబిరంలో దీనికి కావలసినటువంటి పూర్తి ప్రణాళిక అందజేయబడుతుంది.

Ministry of

# ASTROLOGY

# జ్యోతిషశాస్త్రము

## మానవుని బాధ్యతలను, చరమ లక్ష్యాన్ని తెలియజేసే అస్ట్రాలజి

ఎందుకు అస్ట్రాలజీ చాలా ప్రముఖమైనటుపాత్ర వహిస్తుంది అంటే, మనం భూమి మీద జీవిస్తున్నాం. చాలా అహంకారాలు ఉన్నాయి మనకి. కాని భూమి గ్రహాన్ని సూర్యమండలంతో పోల్చిచూస్తే భూమికి విలువలేదు. భూమి అసలు as a planet మనం చూసుకుంటే భారతదేశం ఎంతుంది? భారతదేశంలో గుంటూరు ఎంతుంది? గుంటూరులో వేణుగోపాలనగర్ ఎంతుంది? ఆ వేణుగోపాల్ నగర్‌లో ఈ ఇల్లు ఎంత?

అయినా కూడ భూమి నుండి అటు లక్షల కాంతిసంవత్సరాల దూరము, ఇటు లక్షల కాంతిసంవత్సరాల దూరంలో ఉన్న ఈ విశాల విశ్వంలో మానవుడు లాంటి చేతనత్వము కలిగినటువంటి చేతనత్వము మనకి కనిపించటం లేదు. Another man మనకి ఎక్కడా కనిపించటం లేదు. మానవాతీత స్థితిల్లో ఉన్నటువంటి వ్యక్తులు ఉన్నారంటాం. లేకపోతే క్రిమికీటకాదులు, జంతువులున్నాయంటాం తప్ప, మనిషిలాగ ఆలోచించుకోగలిగి అవసరమైతే రాక్షసుడుగాను, అవసరమైతే దేవతలుగాను మారిపోయేటటువంటి, అంటే డబుల్ రోల్ ప్లే చెయ్యగలడన్న మాట మనిషి, అలాంటి చేతనత్వము మనకెక్కడా కన్పించదు. ఆ చేతనత్వము ఎందుకు వచ్చింది? ఆ చేతనత్వము యొక్క బాధ్యతలు ఏమిటి అని చెప్పేదే జ్యోతిషశాస్త్రము. అంతే తప్ప కూతురికి పెళ్ళవుతుందా, అవదా? లేకపోతే ఫలానా మా డైరెక్టరు చచ్చిపోతే, వాడి స్థానంలో నేను డైరెక్టరు ఎప్పుడవుతాను? అనేటటువంటి ప్రశ్నలకు జవాబు చెప్పటానికి మాత్రం అస్ట్రాలజీ లేదు.

అంచేత ఈ అస్ట్రాలజీ యొక్క శక్తిధారలు, ఆ శక్తిధారలతో మానవుడు ఎలా నిర్మించబడ్డాడు? ఆ విధంగా నిర్మించబడ్డటువంటి మానవుడు యొక్క చరమ లక్ష్యము, వాడు ఎంతవరకు ఎదగగలడు అనేటటువంటిది ఆ ministryలో చెప్పాలి. అంటే ఈ మినిస్ట్రీలో పాలుపంచుకొనే వాళ్ళు ఇది గమనించుకొని, అస్ట్రాలజిని అధ్యయనం చేయాలి, ఇప్పుడు దాని మీద ఉన్నటువంటి పిచ్చి పిచ్చి భావాలు దూరం చెయ్యాలి. దూరం చేశాక అస్ట్రాలజీని ఈ దృష్టికోణంతో మనము ప్రజలకు అందించాలి. ఈ అందించటానికి మీకు టైము ఎంత ఉంది అంటే ఈ డిశంబరు (1998) లోపల. ఈ డిశంబరు లోపల ఇది అయిపోవాలి. దీనికి సంబంధించినటువంటి పుస్తకాలు కాని, టీచర్స్ కాని మనం తయారుజేసేస్తే, కనీసం ఓ 20, 30 మంది టీచర్స్‌ని తయారు చేస్తే, ఇంక వాళ్ళను ప్రపంచం మీదకు వదలాలి.

## 1911 నుంచి ఈ దిశలో జరుగుతున్న ప్రయత్నాలు

ఈ అస్ట్రలాజికల్ కాన్సెప్ట్స్‌పై ఇ.కె. గారు పాపం చాలా ట్రై చేశారు. చివరకి నాకు ఎలా తెలిసింది అంటే, మీరు ఈ రాశి వాళ్ళు కనక ఈ తప్పులు చెయ్యాల్సిందే, అంతకు మించి మీకు గతేంటి అనేటటువంటి అద్భుతమైనటువంటి సెల్ఫ్ సరండర్, ఆ శక్తిధారలకి లొంగిపోవటం అలవాటయింది తప్ప, దాన్ని ఇ.కె. గారు ఏ ఉద్దేశ్యంతో చెప్పారు? (అనేది పట్టించుకోం.) నువ్వు అలాగే మాట్లాడాలి, ఎంచేత నువ్వు జెమినీవి కనక. నువ్వు ఇతరుల్ని మోసం చెయ్యాలి, ఎంచేతంటే నువ్వు వృశ్చికరాశి వాడివి కనక. నువ్వు ఇటుక పెట్టి కొట్టినట్టు మాట్లాడాలి ఎంచేతంటే నువ్వు మేషరాశి వాడివి కనక. ఇది మనం నేర్చుకున్నటువంటి అస్ట్రాలజీ ఇ.కె. గారి దగ్గర. ఆయన ఎందుకు చెప్పారో? (అర్థం చేసుకోం). Spiritual Astrology వరకు వెళ్ళిపోయాడాయన. ఇదంతా అస్ట్రాలజీలో జాగ్రత్తగా ఆలోచించుకోండి.

జరిగినటువంటి తప్పులు ఎందుకు స్పష్టంగా చెప్తున్నాను అంటే, ఈ ప్రయత్నాలు మొదటిసారి జరగలేదు. 1911 నుంచి జరుగుతున్నాయి. Alies A. Beiley ద్వారా జ్వాలాకుల్ మహర్షి ట్రై చేశాడు. రకరకాలుగ ట్రై చేశారు. శ్రీరామశర్మ ఆచార్య మాత్రము యంత్రాలను కూడ పెట్టేశాడు. ఒక రోజు అర్ధరాత్రి 12 గంటలకి, నాకు కరెక్ట్‌గా డేట్



గుర్తుకు రావటంలేదు కాని, 1979 లేదా 80లో అనుకుంటా, పిలిచి అన్నీ పగలగొట్టేయ్యమన్నాడు. ఆ పగలగొట్టిన తర్వాత రష్యాలో జనం ఎక్కువగా లేని చోట విశాల ప్రాంతానికి వ్యాపించి ఒక పెద్ద భూకంపం వచ్చింది. అప్పటికీ 70,000 మంది వరకు చచ్చిపోయారు. కాని అది జన సమూహం ఉన్న చోట వచ్చి ఉంటే దేశానికి దేశమే ఎగిరిపోయి ఉండేది. అంటే అస్ట్రలాజికల్ నాలెడ్జి కరెక్ట్‌గా నేర్చుకుని ఉంటే అసలా భూకంపం రాకుండా ఆపెయ్యొచ్చు. శక్తిధారలే కదా!

శని స్తోత్రంలో రోహిణీ నక్షత్రంలో కనక శని ప్రవేశిస్తే భారతదేశంలో 12 సంవత్సరాలు కరువు కాటకాలు ఏర్పడతాయి అని జ్యోతిష శాస్త్రవేత్తలు చెప్తే ఈయన (దశరథుడు) రథం వేసుకుని వెళ్ళి పోయాడు అక్కడకి. రోహిణీ నక్షత్రానికి ఎదురుగుండా నిలబెట్టాడు రథాన్ని. శని వస్తున్నాడు. అందులో ప్రవేశించటానికి. తంతానన్నాడు. నేను రాజుగా ఉన్నంత వరకు నువ్వు రోహిణీ నక్షత్రంలోకి ప్రవేశించటానికి వీల్లేదు. మరయితే ఏం చెయ్యమంటారు స్వామి? శని గార్ని భయపెట్టగలిగేటటువంటి శని దశరథుడు. అంతేగా! అందరూ శనిని చూసి భయపడితే, ఆయన శనినే భయపెట్టాడు.

ఆ తర్వాత యిప్పటి వరకు శని రోహిణీ నక్షత్ర ప్రవేశం చేయలేదు. అయినా కరువు కాటకాలు మనం తెప్పించుకోగలిగాం. ఎంచేతంటే మనం ప్రవేశించేశాం. శనిగాళ్ళం కావలసినంత మంది ఉన్నాం గదా! మాయా బజార్ డైలాగ్ నాకు ఎప్పుడూ గుర్తొస్తూ ఉంటుంది. 'పది శని గ్రహాలకు పెట్టు శకుని మామ ఇక్కడుండగా శని ఏ గ్రహంలో ఉంటే మనకేం' అన్న పరిస్థితులు మనం తీసుకొస్తున్నాం మనం.

అంచేత ఆ అస్ట్రాలజీని కరెక్ట్ భావనతో అర్థం చేసుకుని ఈ రెండు సంవత్సరాలలో అందజేయటానికి ట్రై చేయండి. ఇది నేర్చుకోవటానికి మీరు బయటికెక్కడికి వెళ్ళక్కర్లేదు. క్లాసులు అటెండ్ అయిన వాళ్ళ నోట్సు తీసుకుని, నోట్సు వ్రాసుకుంటున్న వాళ్ళ as it isగా నోట్సు ఉంచుకుని దాన్ని మీరు చదువుకుని, మీ ప్రక్కన ఉన్న వాళ్ళకి చెప్పేస్తూ ఉంటే సరిపోతుంది.

కచ-దేవయాని కథలో, దేవయానము అంటే మంచి మార్గంలో వెళ్ళటం. ఆ మంచి మార్గంలో వెళ్ళటం అనేది ఈనాడు ఎవరి చేతిలో ఉంటోంది, స్వార్థపరుల చేతిలో ఉంటోంది. ఆ స్వార్థపరుల చేతిలోంచి బృహస్పతి యొక్క కొడుకు కచుడు దాన్ని వేరుగా బయటకి తీసుకొచ్చి ఆ మృతసంజీవినీ విద్యను ప్రపంచానికి అందిస్తాడు. ఈ యాంగిల్లో అస్ట్రాలజీ వెళ్ళాలి అందుకు చెప్తున్నాను ఈ స్టోరీలు. This was what the Indian heritage మనకి. ఆ భారతీయ సంస్కృతి అక్కడ గొప్పగా ఉండేది. జ్యోతిష శాస్త్రము అంటే వేదాలకి కన్ను అని.

## ఈ జ్ఞానాన్ని అందిస్తే తప్ప విశ్వమానవుణ్ణి తయారు చేయలేం

కాని వాటన్నిటి ముందు మనకి స్టాటిస్టికల్ డేటా కావాలి. ఇది లేకుండా మీరు అవంతా నేర్చుకుంటామంటే కుదరదు. (ఉదాహరణకి) ముందు Atom తెలియాలి, atomic structure తెలియాలి. దాంట్లో ఉండేటటువంటి variety of concepts తెలియాలి. అప్పుడు కదా atomic energy రిలీజ్ అయ్యేది. అంటే 1803లో మొట్టమొదటిసారి atom ఉంది తెలుసుకుంటే 1911లో గాని atomic energy రిలీజ్ కాలే. అంటే వంద సంవత్సరాల టైమ్ పట్టింది. ఏంటి, రాత్రింపగళ్ళు దాని గురించి చర్చించి, ఆలోచించే సమూహం పనిచేస్తే, సమూహం. ఒకరూ ఇద్దరూ కాదు. అలాగే ఈ అస్ట్రాలజీ మీద అలాంటి సమూహాన్ని మనం తయారుజేసుకోవాలి. ఈ విధంగా ఆలోచించుకొంటూ ముందు మన దగ్గర ఉన్న ట్రెడిషనల్ డేటా అంతా మీరు సెపరేట్ హెడింగ్స్‌లో అందించాలి. వాళ్ళు చదువుకుంటార్లే మనకేంటి అంటే, ఇంత తెలిసి మనం లైన్‌లో పెట్టలేకపోతే ఇంక వాళ్ళేం చేస్తారు పాపం. అంచేత అది మన బాధ్యతే. ఎంత జేస్తాం? పడిపోయేంత వరకూ చేస్తాం. ఇప్పుడు మాత్రం ఇంక నిద్రపోకండి. అస్ట్రాలజీలో ఈ కాన్సెప్ట్స్ నిరంతరం ఈ రెండేళ్ళల్లో మనం మనుషులకి అందజేయాలి. మనం ఒకటి గుర్తుంచుకుందాం, మనం ఎందుకు ఇది చేస్తున్నాము అంటే మనం ఏదో చేసుకుని,మన కోసం కాదు. This Astrological knowledge must be a part of the world humanity. వరల్డ్ సిటిజన్‌కి ఇది ఉండాలి. ఈ basis లేందే, he cann't become,a world citizen. I am a part of the entire galaxy అంటూ ఉంటే after all, world ఎంత? పృథ్వీయే కాదు, we are thinking about the galaxies. ఆ ఊపు తీసుకురావాలి.

Ministry of

# EXTERNALISATION OF HEIRARCHY

# సూక్ష్మజగత్తులో వ్యవహరిస్తున్న విశ్వపరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ

## భూమిని పరిపాలించే నలుగురు కుమారులు

Externalisation of Heirarchy అంటే ఈ భూమి ఎప్పుడూ గూడ అనేదిమంది మహాత్ములచేత పాలింపబడుతుంది. వాళ్ళల్లో ముఖ్యంగా నలుగురు కుమారులు అని మనం చెప్పుకుంటూ ఉంటాం. సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతులు. వీళ్ళని The eternal youth అని ఎందుకంటామంటే ఈ ప్రపంచమంతా కొన్ని కోట్ల కోట్ల కోట్ల సంవత్సరాలు తిరిగిపోయినా వాళ్ళ ఏజ్ సిక్స్‌టీన్‌లోనే ఉంటుంది. But still they are immortal. మన దృష్టిలో వాళ్ళు mortal కాని. వాళ్ళు రూల్ చేస్తారు ఈ earthని. అక్కడ్నుంచి ఆ టైమ్ డివిజన్ క్రిందికి దిగుతూ దిగుతూ దిగుతూ, జంబూద్వీపే, భరతఖండే, భరతవర్షే, మేరోః దక్షిణ దిగ్భాగే... ఈ కాలం యొక్క డివిజన్‌లో గత 5,000 సంవత్సరాల బట్టీ వాళ్ళ ఉనికిని మనం మర్చిపోయాం. We have become blind. కాని ఆ పరిపాలించేవాడు Blind అవడు కదా! He knows what to do and what not to do.

## జూలై 4, 1998 నుంచి ఋషుల్ని సజీవంగా చూడగలిగే పరిస్థితులు

ఏలాగు మనకు. ఒక గవర్నమెంట్ ఉంది, అది మనల్ని రూల్ చేస్తోంది అన్నట్టే, ఎక్కడో సుదూరంగా హిమాలయాల్లో సెంటర్ పెట్టుకుని, ఆ సెంటర్‌కి ఎక్కడో మళ్ళా ఓ సెంటర్ ఉండి, అంచేత హిమాలయాలకి అంత విలువ, ఇప్పటికి కూడ గురువులు, వాళ్ళందరికి గూడ వాళ్ళకొచ్చేటటువంటి ప్రేరణ కాని, వాళ్ళకొచ్చేటటువంటి దిశానిర్దేశక సూత్రాలు కాని ఇవంతా గూడ హిమాలయాల నుంచే వస్తున్నాయి. అంచేత హిమాలయాలో **ఉన్న** ఆ మనువు, ఈ విభిన్న మహాపురుషులు, నారదుడు (Ministry of Information & broadcasting అన్నమాట నారదుడు) మొదలైన ఆ ఋషుల యొక్క ఆదర్శాలు, ఆ ఋషుల్ని మళ్ళా మనం సజీవంగా చూడగలిగేటటువంటి పరిస్థితులు ఈ 98 జూలై 4 నుంచి వస్తాయి అని ఎప్పుడో (ఎప్పుడిదో) ప్రిడిక్షను అది. గత 16 యేళ్ళగా మాట్లాడుకుంటూనే ఉన్నాం. వచ్చేస్తోంది జూలై 4, 1998. దానికి మనం ఏం ప్రిపరేషన్ (చేయటం) లేదు. అంటే మనకి ఋషుల్ని చూడటానికి అంత ఆతృత? వాడెవడో **Externalisation of Heirarchy**, మనకెందుకు? అంచేత పట్టించుకోవటం లేదు.

## అసలు అధ్యక్షుడు, ఆయన యొక్క ఏడు కేంద్రాలు భూమి మీదకి దిగబోతున్నాయి

అందరం ఇలాగే ఉన్నాం. ఉంటే ఉన్నాంలే కాని, ఇప్పుడైనా కనీసం, ఈ రెండు మూడు నెలలు ముందయినా, ఒక మినిస్టరు వస్తున్నాడంటే చూశారా, గబగబ గబా వాళ్ళు రోడ్డుకి రెండు వైపులా DTT ఏదో పోస్తారు. అప్పటికప్పుడు క్లీన్ చేసి పారేస్తారు. కనీసం అదయినా చేద్దాం. అది చేయటానికి ఏ విధమైనటువంటి భావాలు, ఏ విధమైనటువంటి ఓరియంటేషను ఉండాలో, దీని గురించి కొంచెం ఫాస్ట్‌గా వర్క్ చేయాలి. అర్థమైంది కదా externalisation of heirarchy అంటే ఏంటో? ఆ ఋషులు, ఎవరైతే మన జీవితాలను శాసిస్తున్నారో నిజంగా, The real Governors. ఈ గవర్నరు, ఈ ప్రెసిడెంటు కాదు. అసలు అధ్యక్షుడు, ఆ అధ్యక్షుడు, ఆ అధ్యక్షుడు యొక్క ఏడు కేంద్రాలు భూమి మీదకి దిగబోతున్నాయి. అవి వ్యక్తీకరింపబడాలి అంటే, అవి మనకి అర్థం అవ్వాలి అంటే వాళ్ళతో మనం లింక్ పెట్టుకోవాలి. వాళ్ళతో మనం సంభాషణ చేయగలగాలి. ఆ సంభాషణ చేయగలగటానికి కావలసినటువంటి బ్యాక్ గ్రౌండ్ ఈ వింగ్‌లో చెప్పబడుతుంది.

ఏడుగురు ఋషులు భూమి మీదకి రావటానికి బాగా తపిస్తున్నారు పాపం. వాళ్ళు రావటానికి తగిన పరిస్థితులు, వాళ్ళు ఏం చెయ్యాలనుకుంటున్నారు, ఎవరు ఎక్కడ దిగాలనుకుంటున్నారు, ఆ దిగటానికి వాళ్ళు ఏ విధమైనటువంటి కార్యక్రమాలు వేసుకుని ఉన్నారో మనం ఆలోచించాలి.



Ministry of

# FINANCE

# ఆర్థిక శాస్త్రము

## సర్టిఫికెట్‌కి తగిన చదువు లేకపోవటమే నిరుద్యోగానికి కారణం

చాలా మంది మాకు చదువుకి తగిన ఉద్యోగం రాలేదని చెప్తూ ఉంటారు. ఎందుకు రాలేదు అంటే మీరు చదువుకున్న చదువుకి తగినంత చదువు మీలో లేదు. అది మనం మర్చిపోతాం. అమెరికాలో 20 యేళ్ళు పనిచేసి మా కాలేజీలోకే (టి.జె.పి.ఎస్. కాలేజీ, గుంటూరు) మైక్రోబయాలజీకి ప్రొఫెసర్‌గా వచ్చాడొకాయన. ఆయన చెప్పిందేంటంటే మాకు, అసలు సర్టిఫికెట్స్ అవీ ఏం చూడరండి అమెరికాలో. 'ఇది వచ్చా నీకు? అయితే ఈ పని ఇస్తున్నాను. నువ్వు చేయగలుగుతే చేయి. చేయిలేకపోతే వెళ్ళిపో. నీ సర్టిఫికెట్స్‌ని ఏం చేస్తాం?' ఇప్పుడు సర్టిఫికెట్స్ ఉన్నవాళ్ళు ఎంత మంది ఆ పనులు చేయగలుగుతున్నారు చూసుకోండి. మరి మీకు ఉద్యోగాలు రావటం లేదు, జాబులు రావటం లేదు అంటే ఏం వస్తాయి.

## శ్రమ, కాలము మధ్య ఉన్న సంబంధమే డబ్బు

Finance అంటే Hard work. శ్రమపడటం నేర్చుకోండి. రెండోది, నిజమైన జబ్బు ఏంటి అంటే మీరు పనిచేసే గంటల్ని డబ్బుగా మారుస్తున్నారు. నేను ఒక గంట పనిజేస్తే యింత యివ్వండి. రెండు గంటలు పనిజేస్తే యింత యివ్వండి. లేకపోతే 10 to 5 నేను మీ సంస్థలో పని జేస్తాను. 30 రోజులు పనిచేసింతర్వాత ఇంత యివ్వండి. **అంటే దేనికి** విలువ కడుతున్నాం మనం? కాలానికి విలువ కడుతున్నాం. అంచేత ఏంటి అన్నమాట, ఆ ఒక కాలంలో, టైమ్ పీరియడ్‌లో మీరు ఏం అందిస్తే, వాడు మీకు ఆ డబ్బు యిస్తున్నాడు అన్నది మనం చూసుకోవాలి. మనం ఇప్పుడు గ్యారంటీగా ఏం చేస్తున్నామంటే, ఎవడైనా ఖర్మం చాలక ఆఫీసులో పనిజేస్తే, వాణ్ణింక బ్రతకనివ్వం. కాకులయినా బయటినుంచి వచ్చిన కాకిని బ్రతకనిస్తాయేమో కాని, పని చేసే వాణ్ణిమాత్రం ఏ సంస్థలోను బ్రతకనివ్వం మనం. శ్రమ, కాలము ఈ రెండింటి మధ్యనున్నటువంటి రిలేషన్‌షిప్ డబ్బు. దీన్ని మనం ఎంత బాగా అర్థం చేసుకోగలుగుతే, అంత బాగా ధనం మన దగ్గరకొస్తుంది.

## కాలము, శ్రమల సద్వినియోగంతో ఏ వస్తువునైనా అనేక రెట్లు చేయగలం

ధనం అంటే రూపాయి డబ్బులు వస్తాయో, లేవో తెలీదు. ఋషులకి రూపాయి డబ్బులు తెలీదు కూడ వాళ్ళకి పాపం. కాని ఒక చేప యిచ్చామనుకోండి. దాన్ని అక్కడున్న వాళ్ళందరికి ఇవ్వగలడు. దాన్ని multiply చేయగలడు. క్రైస్తు, ఏడు చేపలు, మూడు రొట్టెముక్కలు ఉంటే అక్కడ మీటింగ్ కొచ్చిన వాళ్ళందరికి భోజనాన్ని multiply చేయగలిగాడు. ఈ multiplication of food ప్రతీ గురువు చేయగలడు.ఏ శక్తితో చేయగలుగుతున్నాడు? కాలాన్ని, శ్రమని కరెక్ట్‌గా సద్వినియోగం చేయగలిగేవాడు దీన్ని multiply చేయగలడు. మీరు కూడ multiply చేస్తున్నారు గురువుల్లాగే. కాని మీరు ఏం చేయగలుగుతున్నారు అంటే విత్తనాన్ని multiply చేయగలుగుతున్నారు. ఒక విత్తనాన్ని నాటుతున్నారు. పొలంలో అనేక విత్తనాలుగ మారుస్తున్నారు. మీరు మార్చగలుగుతారు ఇంకొక next step అది, ఉడికిన వస్తువుని కూడ మారగలగటం.

## ప్రకృతి సంపదే నిజమైనటువంటి ధనము

నిజమైనటువంటి ధనమేమిటి? ప్రకృతి యొక్క సంపదే నిజమైనటువంటి ధనము. ప్రకృతిలో పెట్రోలు లేదు పెట్రోలు బావులన్నీ ఎండిపోయాయి. నువ్వు ఎంత ధనమిస్తే పెట్రోలు వస్తుంది? రాదు కదా! అంచేత నిజమైనటువంటి ధనము, ప్రకృతిలో ఉన్నటువంటి వనరులు తప్ప మిగతా ధనము కాదు. పూర్వం డబ్బు బదులు ప్రకృతిలోని వస్తువులను శ్రమకి ప్రతి ఫలంగా యిచ్చేవారు. మీరు మీ ప్రాణశక్తిని ఖర్చుపెట్టి ఇంత చేశారు కనుక ఇది తీసుకోండి అని ప్రకృతిలో ఉన్నవాటినే ఇచ్చేవారు. అంటే ఈ ఘనీభూతమైన శక్తే ధనంగా మారుతుంది. ఈ ఘనీభూతమైన ప్రాణశక్తిని పట్టుకుంటే డబ్బు అక్కర్లేదు. ఏది కావాలంటే అది వస్తుంది.

# HEALTH

## ఆరోగ్యము

### రోగానికి మానసికంగా లొంగిపోవటాన్ని కరెక్ట్ చేయండి

ఆరోగ్యం గురించి ఫండమెంటల్‌గా మనం ప్రజలందరికి తెలియజెప్పాల్సింది ఏంటి అంటే రోగాలు రావటానికి క్రిమికీటకాదులు కారణం కాదు. ఇంత పెద్ద శరీరాన్ని (కలిగి ఉండి) ఇంత చిన్న బ్యాక్టీరియాకి లొంగిపోయామంటే అసలు మనకి సిగ్గుండాలి అసలు వాళ్ళు చెప్తే ఒప్పేసుకోవటానికి. కంటికి కూడ కన్పించని బాక్టీరియా ఉందిట, దాంతో టి.బి. వచ్చేసిందట! రైట్ అనేస్తున్నాం మనం. కదా! అంటే ఏంటి ఇంత పెద్ద శరీరం ఆ బ్యాక్టీరియాకి లొంగిపోయింది. ఎక్కడో తప్పింది లాజిక్‌లో. ఏంటి తప్పు నువ్వు లొంగిపోతున్నావ్ మానసికంగా ముందు రోగానికి. అది కరెక్ట్ చేయండి.

### రోగములో సంకల్పం యొక్క పాత్ర

రోగములో సంకల్పము యొక్క పాత్ర. హిస్టరీలో చాలా ఎవిడెన్సెస్ ఉన్నాయి, పక్షవాతంతో మంచం మీద ఉన్నటువంటి వాళ్ళు, కాళ్ళూ, చేతలు కదపలేనటువంటి వాళ్ళు, ఇంటికి నిప్పంటుకుంటే నడుచుకుంటూ బయటికి వచ్చారు. సడన్‌గా ఎలా నడిచేశాడు వాడు? అంచేత పక్షవాతం వచ్చినటువంటి వాళ్ళందరికి ఇంటికి నిప్పటించకండి మీరు. నిజంగా జరిగిన ఉదాహరణ, గీతా ప్రెస్, గోరక్‌పూర్ (కళ్యాణ్ - హిందీ మాసపత్రిక) మనం నమ్మినా, నమ్మకపోయినా కొన్ని నిజాలు ప్రచురణ చేస్తూ ఉంటుంది అందులో (వ్రాసిన సంఘటన ఏంటంటే) రేపు ఒకడు పడుకొని ఉంటాడు. రాత్రి 12 గంటలు ఆ ప్రాంతంలో, ఎలుకలు అవీ తిరుగుతూ ఉంటాయి కదా! ఏదో కుట్టినట్టు అన్పిస్తే, ఇలా అనుకున్నాడు, పడుకున్నాడు. మర్నాడు ఉదయం ఏడున్నరకో ఎప్పుడో నిద్ర లేచాడు. నిద్ర లేచి చూస్తే, వాడి కాళ్ళ క్రింద పాము చచ్చిపడి ఉంది. అప్పుడు వాడికి అన్పించింది, పాము కుట్టిందేమో నన్ను అని. రెండో నిముషంలో చచ్చాడు. ఠప్‌మని చచ్చాడు. నిజంగా జరిగిన సంఘటన ఇది. అంత వరకు ఎక్కినటువంటి విషం అప్పుడు ఎక్కింది.

### జ్వాలాకుల్ మహర్షి అందించిన ఈసోటెరిక్ హీలింగ్

అంచేత ఆ ఆరోగ్యంలో ఈ కాన్సెప్ట్, ఇంకా చాలా కాన్సెప్ట్ ఋషులు ఇచ్చి ఉన్నారు. ఆ ఋషులిచ్చినటువంటి కాన్సెప్ట్, ఈసోటెరిక్ హీలింగ్ అనే పేరుతో సుమారు రెండు వేల పేజీల పుస్తకం అది, ఆ మహర్షులు అందించి ఉన్నారు. ఈసోటెరిక్ హీలింగ్, జ్వాలాకుల్ మహర్షి వ్రాసినటువంటి పుస్తకం. దాంట్లోంచి మీరు చెప్పవచ్చు.

### సంపూర్ణ ఆరోగ్యానికి వివిధ విధి విధానాలు

శరీరాన్ని మర్చిపోయిన స్థితిలో ఆరోగ్యవంతమైన body ఉంటుంది. E.K. గారి మాటల్లోని 'తలపోటు వస్తే తప్ప తలుందని గుర్తుకు రాదు' అంటంలోని ఉద్దేశ్యం ఇదేనేమో! శరీరాన్ని ఈ విధంగా సమాధి స్థితిలోనికి (balanced condition) తీసుకెళ్ళటానికి ఉపయోగపడే ఆసనాలు, ఉపవాసాలు, ప్రాణాయామ పద్ధతులు, భౌతిక, సూక్ష్మ శరీర నిర్మాణం మొదలైనవి ఎడ్గర్ కేసీ, అరవిందో, శ్రీరామశర్మ ఆచార్య మొదలైనవారి రచనల నుండి పరిశీలించి సమాజానికి అందించాలి.

మనం తీసుకునే ఆహారంలో ఘన పదార్థాలలో శరీరానికి అక్కరలేనిది మలంగాను, సూక్ష్మం మాంసంగాను, కారణం మనస్సుగాను మారుతుంది. ద్రవ పదార్థాలలో అక్కరలేని భాగం యూరిన్ (మూత్రం)గాను, పనికి వచ్చేది రక్తంగాను మారుతుంది. క్రొవ్వు పదార్థాలలో ఒక భాగం ఎముకగాను, సూక్ష్మం మజ్జగాను, సూక్ష్మాంశ వాక్కుగాను మారుతుంది. మనకి ఇప్పుడు ఉన్న వాక్‌శక్తితోనే ఎన్ని గందరగోళాలు సృష్టించుకుంటున్నామో మనకి తెలుసు కాబట్టి క్రొవ్వు పదార్థాలు (ఆయిల్, నేయి) తగ్గించటం మంచిదేమో! ఆహారానికి సంబంధించిన పూర్తి వివరాలు తైత్తరీయోపనిషత్‌పై శంకరా చార్యుల వారు యిచ్చిన వివరణలో లభిస్తుంది.





# EDUCATION

## విద్య

### ప్రతి మానవుడు విశ్వమానవ కుటుంబ సభ్యుడనే విషయాన్ని బోధ చెయ్యండి

ఈ శిక్షా (education) ప్రణాళిక ఎలా ఉండాలీ అంటే, మీరు హిస్టరీ చదవండి, జాగ్రఫీ చదవండి, సైన్సు చదవండి, కంప్యూటర్ సైన్సు చదవకండి, లేకపోతే రేపు ఏదైనా క్రొత్త విద్యావిధానం వస్తే అది చదవండి. కానీ అది చదివినటువంటి స్టూడెంట్‌కి మీరు రెండు విషయాలు మాత్రం చాలా తీవ్రంగా వాడికి అర్థం అయ్యేటట్లు, వాటేటట్లు ట్రై చేయండి. ఒకటి ఏంటి అంటే, వాడు ఈ earth planetలో ఒక మెంబరు. వసుధైక కుటుంబకమ్. He is the member of the planet earth. ఇండియన్ సిటిజన్ కాదు వాడు, అమెరికన్ సిటిజన్ కాదు, రష్యా సిటిజన్ కాదు, పాకిస్తానీ సిటిజన్ కాదు వాడు. ఎవడు వాడు? ఈ సంపూర్ణ భూగోళంలో ఉన్నటువంటి మానవజాతిలో ఒకడు. ఆ భావన. నువ్వు దేనికి చెందుతావు అంటే గబుక్కున ఇండియన్ అని వ్రాసేస్తాం. వ్రాయండి అలా కాకుండా International అని వ్రాస్తే అసలు మనకు ఎవడూ ఉద్యోగాలు అవీ ఏం ఇవ్వడు అక్కడ. అప్లికేషన్ రిజెక్ట్ అయిపోతుంది. కానీ మీ మానసిక స్థితి ఎలా ఉండాలీ అంటే you should become International. మీరు ఏ దేశానికి సంబంధించినవారు కాదు. అన్ని దేశాలు మనవే. అది పిల్లలకు బోధ చెయ్యండి. You should understand that. ఒక భారతీయత అనేటటువంటి ముసుగు వెయ్యకండి. పిల్లల్లో ఆ ముసుగు లేదు. మనం వేస్తాం ఆ ముసుగు. ఈ దేశ కాల పరిస్థితుల్లో గురువులు మనని అడుగుతోన్నది అది. విశ్వమావన కుటుంబ సభ్యులుగ పిల్లలకి అర్థం అయ్యేటట్లు చెప్పండి.

### సమ్యక్ మానవీయ సంబంధ బాంధవ్యాలు

ఇది అర్థం అవ్వాలి అంటే ఇంకొక విషయం చెప్పాలి వాళ్ళకి, Right human relationships. కుటుంబంలో, సమాజంలో, వ్యక్తిగతంగా మానవీయ సంబంధ బాంధవ్యాలు, సమ్యక్ సంబంధ బాంధవ్యాలుగ ఉండాలి. ఇవి రెండే నేర్పాలి. ఎడ్యుకేషన్ యొక్క ఉద్ధేశ్యం ఇంతే. అది తప్ప మిగతావన్నీ మనం నేర్పుతున్నాం. దానివల్ల గందరగోళం అయిపోతోంది. నేను భారతీయుణ్ణి అని నేర్పిన్నా, ఇంకోలాగ ఉంది ఉండేది. కనీసం భారతదేశం కోసమైనా వాళ్ళు పాటుపడేవాళ్ళు. సమాజంలో మన బాధ్యత ఎంత? కుటుంబంలో మన బాధ్యత ఎంత? ఇప్పుడు మనం బాధ్యత చూట్టం లేదు. మనకి ఏం లాభం అని చూస్తున్నాం. దేవుణ్ని పూజజేస్తే నాకేం లాభం? నువ్వు గాయత్రీ చేస్తున్నావా? అయ్యో, ఏం లాభం వచ్చిందమ్మా నీకు? ఇది మన దృష్టి. అది సమ్యక్ దృష్టి కాదు. అంచేత ముందు ఈ దృష్టిని కరెక్ట్ చేసుకోండి. మీరు భగవంతుణ్ణి పూజ చేస్తే జరిగే ప్రమాదం ఏంటి అంటే, మీదంతా భగవంతుడిది అయిపోతుంది. భగవంతుడు నుంచి ఏదో మీరు పీక్కోలేరు. పీక్కుంటే మీరు భక్తులు కాదు. ఆ అవగాహన రైట్ రిలేషన్‌షిప్. గురుశిష్య సంబంధం కాని, భగవంతుడు - భక్తుడికి మధ్య ఉండేటటువంటి సంబంధం కాని, తల్లి పిల్లలకు మధ్య ఉండేటటువంటి సంబంధాలు కాని, స్నేహితుడు - స్నేహితుడికి మధ్య ఉండేటటువంటి సంబంధం, రకరకాల సంబంధాలు ఎన్నో రకాలు ఉండేటటువంటి సంబంధాలలో సమ్యక్ మానవీయతా సంబంధములు అర్థమయ్యేటట్లు చెప్పగలగాలి.

### కార్మిక్ లింక్స్ అర్థం చేసుకోవటానికి ఆస్ట్రాలజీ సహాయపడుతుంది

మరి ఇది ఎలా చెప్తాం? ఇందుకు మనకి ఆస్ట్రాలజీ హెల్ప్ చేస్తుంది. నీ సంబంధం ఏంటి ప్రపంచంతో నీ సంబంధం ఏంచి, తల్లి, తండ్రి వీరితో సంబంధం ఎందుకు ఫలానా వాళ్ళ కొడుకుగానే పుట్టావు, ఫలానా వాళ్ళకి చెల్లెలుగానే పుట్టావు? అది educate చెయ్యాలని మనం. The karmic links. అచేంత ఆస్ట్రాలజీ కరెక్ట్ పుటింగ్‌లోకి రానంతవరకు ఇవి మనకు సరిగా అర్థం కావు. అంచేత ఏంటి విశ్వమానవ కుటుంబంలో సభ్యుడిగా ఉండటం ఒకటి, రెండు Right human relationships, కార్మిక్ లింక్స్. ఈ Concepts మనం అర్థం చేసుకోవాలి.

Ministry of

# YAJNAS

# యజ్ఞాలు

## సామూహిక లాభమే యజ్ఞము ద్వారా సాధ్యము

అనాదిగ ఎప్పుడు కాలం నుంచి మనీషులను, అధ్యాత్మికవేత్తలను, గురువులను బాధపెడుతున్నది ఏంటీ అంటే, యజ్ఞాలు ఎందుకు చేస్తున్నాము మనము అంటే ఏదో లాభం వస్తుంది అని. ఒకతను తన పొలంలో వర్షం కురవాలి అని యజ్ఞం చేయటానికి అంతా రెడీ చేసుకున్నారు. అంతా రెడీ చేసుకున్నాక, అన్నాడట, నా పొలంలోనే వర్షం కురవాలి, మిగతావాళ్ళ పొలంలో కురవకూడదు అని. వాళ్ళకు సాధ్యంకాదు అది. కురిస్తే అందరికి కురుస్తుంది. నువ్వు చేసినా. నువు బాగుపడతావ్, నీతో పాటు అందరూ బాగుపడతారు. యజ్ఞాల యొక్క ఫండమెంటల్ ప్రిన్స్‌పుల్ అది. నీ ఒక్కడికి లాభం వచ్చేది, యజ్ఞం ద్వారా సాధించలేవు. దయచేసి అది గుర్తుంచుకోండి. అవుతే మాకెందుకు యజ్ఞాలు అన్నారు, అక్కడే మన సత్తా తెలిసిపోయింది కదా! మీకు లాభం ఉంటుంది తప్ప, మీకు మాత్రమే లాభం ఉండదు. కొంచెం ఆ తేడా అర్థం చేసుకోండి.

## యజ్ఞ విధానములో త్యాగము యొక్క అవగాహన

యజ్ఞ విధానములో త్యాగము అనేది ఏ కాన్సెప్ట్‌లో చెప్తామంటే, పై మెట్టుకు ఎక్కాలంటే క్రింద మెట్టు త్యాగం చెయ్యాలి. స్థూలజగత్తును త్యాగం చేస్తే కాని, సూక్ష్మ జగత్తుకు వెళ్ళలేవు. సూక్ష్మజగత్తును త్యాగం చేస్తేకాని, కారణ జగత్తుకు వెళ్ళలేవు. అంచేత యజ్ఞ విధానములో త్యాగము అనే కాన్సెప్ట్ It is not renounciation. (రామకృష్ణ పరమహంస తనను త్యాగమూర్తి అన్న పేర్లకు ఎవరు నిజమైన త్యాగమూర్తులో చెప్పిన ఉదాహరణ) యజ్ఞంలో ధర్మరాజు రాజసూయ యజ్ఞం చేస్తే, ఆ యజ్ఞం ఒకడు తన ఆహారాన్ని త్యాగం చేసినంత విలువ చేయలేదని మహాభారతంలోని బంగారు ముంగిస కథలో చెప్తాం. అంచేత The concept of Sacrife.

## మాగ్జిమమ్ యివ్వగలిగినంత యివ్వండి

మొన్న ఒక సంఘటనకి నేనే చాలా సిగ్గుపడ్డాను. AMC (సిద్ధ సమాధి యోగ)కి వెళ్ళినప్పుడు, అక్కడ రామాలయంలో 50 రూపాయలు వేద్దామని పర్సు తీస్తే వంద రూపాయలు వచ్చింది. ఆ రెండూ ఇవ్వకుండా పది రూపాయలు యిచ్చివచ్చాను. ఇన్ని కబుర్లు చెప్పి నేను చేసిన తప్పు అది. ఈ తప్పు చేస్తాం. ప్రతీవాడు అదే తప్పు చేస్తాడు. నేనే చేశాను కదా, ఇన్ని కబుర్లు చెప్పేసి. అబ్బో, జ్వాలాకూల్, ప్రపంచాన్ని మార్చేయాలి అని చెప్పి నేనేం చేశాను పర్సులోకి చేయి వెళ్ళేసరికి? (ఈ విషయంలో మాత్రం మన ఆచరణ మాష్టార్ని అనుకరిస్తూ ఉంటుంది కదూ! సర్వసమర్పణ అంటాం, ఏదైనా అంశదానం కొంచెం ఎక్కువ యివ్వాల్సి వచ్చేసరికి జేబుల్లోంచి చేతులు బయటకి రావు. పుస్తకం చాలా బాగుంది అనుకొంటాం, కొనాలంటే మళ్ళీ అదే పరిస్థితి.) ఆ తప్పు వద్దు. మీరు ఎంత యివ్వదల్చుకున్నారో అంత, మాగ్జిమమ్ యివ్వగలిగినంత యివ్వండి.

## వివిధ రకాల యజ్ఞ విధానాలు

అంచేత ఆ యజ్ఞీయ భావనని ప్రజలకి మనం అందజేయటానికి కొన్ని యజ్ఞాలు మనం నిర్ణయించుకున్నాం. అందులో మొదటి యజ్ఞం జపయజ్ఞం. దీనిలో గాయత్రీ మంత్రాన్ని, షోడశీ మంత్రాన్ని, చేస్తాం. ఇవి కరెక్ట్‌గా చేసుకుంటూ ఉంటే రామనవమి నాటికి అగ్నిమంత్రం కూడ రావచ్చు.

జపయజ్ఞంతోపాటు స్వాధ్యాయ యజ్ఞం. ఈ సాధ్యాయ యజ్ఞంలో, పరీక్షలకు వెళ్ళే స్టూడెంట్ ఎంతగా చదువుతాడో, అంతలా మనం గురువుల చరిత్రలు అధ్యయనం చెయ్యాలి.

గాయత్రీ యజ్ఞాలలో వాజపేయి యజ్ఞం (మొదటి నుండి గురువుగారు అందించినది), దీపయజ్ఞం, యుగయజ్ఞం, ద్వాదశరాశి నవగ్రహ అష్టోత్తరశత నక్షత్రపాద మహాకాల యజ్ఞాలు మనం చెయ్యాలి.

ఇవి కాకుండా అంతర్యాత్రకి పనికొచ్చేటటువంటి మూడు యజ్ఞాలు ఉన్నాయి. గోమేధము, నరమేధము సర్వమేధము. ఈ వరస క్రమంలో మనము ఈ ఉగాదినాడు స్టార్ట్ చేసి చేసుకుంటే, next ఉగాదికి అశ్వమేధ యజ్ఞం అంటే ఏంటో ప్రజలకి చెప్తాం మనం.



Ministry of

# CULTURAL ACTIVITIES

# సాంస్కృతిక కార్యక్రమాలు

## యూనివర్సల్ కల్చర్ దిశగా మానవజాతి ప్రయాణం

ఒక పర్టిక్యులర్ ఏరియాలో కొన్ని వందల సంవత్సరాలపాటు జీవిస్తే ఒక సాంప్రదాయం, ఒక culture ఏర్పడుతుంది. ఈ విధంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో వివిధ సాంప్రదాయాలు ఏర్పడ్డాయి.

కాని ఇప్పుడు ఈ కమ్యూనికేషన్ సిస్టమ్స్ డెవలప్ అవటంవల్ల దేశ, కాల బంధనాలు లేవు. T.V.ల ద్వారా (అడ్వర్‌టైజ్‌మెంట్స్) మార్కెట్టు చేస్తున్నాం. ఒక geographical areaకి బంధింపబడే వేషధారణ లేదు. మానవజాతి యావత్తు ఒక యూనివర్సల్ కల్చర్ వైపు వెళుతోంది. ఈ యూనివర్సల్ కల్చర్ వైపు వెళ్ళటంలో కొన్ని విషయాలను పరిశీలిద్దాం. మొదట సినిమాలు.

ఈ సినిమాలు ఉన్నాయే మాష్టారు! పరమ చెత్త సినిమాలు. చూడకూడదు అని తిడతారు. వాళ్ళు నన్ను తిడుతున్నారేమో అని భయపడతాను. ఎంచేతంటే నేనూ టి.వి. చూస్తాను. పిల్లలు పాడయిపోతున్నారు! మరి పాడయిపోకుండా ఉండటానికి నువ్వేమీ టి.వి. ప్రోగ్రామ్‌లు తయారుచెయ్యలేవా? ఒక కోటి రూపాయలు ఇచ్చేయండి మాష్టారు చేసేస్తాం. అంత ఆశలేని వాళ్ళు ఒక లక్ష రూపాయలు ఇచ్చేయండి చేసేస్తాం అంటారు. కాని నాకు తెలుసున్నంత వరకు ఒక మూడు వందల రూపాయలతో మూడు గంటల టి.వి. ప్రోగ్రామ్ వీడియో కేసెట్‌లో మీరు తయారుచెయ్యొచ్చు. దాన్ని సిటీ కేబుల్‌లో వేసి అందరికి చూపించవచ్చు. ఎందుకు సక్సెస్ అవదో చూద్దాం.

## సమాజానికి ఉపయోగపడే సాంస్కృతిక కార్యక్రమాలు మనం అందిద్దాం

ఇదే విధంగా పాటలు - ఆలోచనలు రేకెత్తించేవి, ప్రేరణ కలిగించేవి, ఉత్సాహాన్ని పెంపొందింపజేసేవి, హాయిని కలిగించేవి అయిన పాటలు వ్రాస్తూ బాణీలు కూర్చుకుని వాటిని పాడించవచ్చు. అంతే కాకుండా జన్మదిన సంస్కారము, వివాహ సంస్కారము మొదలైన సంస్కారాలకు సంబంధించిన పాటలు వ్రాసి, వాటిని సమాజానికి అందించవచ్చు.

అదే విధంగా డాన్స్, ఒక మంచి మ్యూజిక్‌కి అనుగుణంగా సామూహికంగా డాన్స్ చేసే అలవాటు మనం చేసుకోవాలి. డాన్స్ చెయ్యటానికి సిగ్గుపడితే యూనివర్సల్ కల్చర్‌కి మనం అనర్హులం అవుతాం. ఈ సామూహిక డాన్స్ వల్ల కలిగే అనేక ప్రయోజనాలలో ముఖ్యమైనవి, చాలా మానసిక రోగాలు వాటంతట అవే పోతాయి.

అనేకమంది సమాజ విరోధులు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు తమ పాటలతో, సినిమాలతో, టి.వి. ప్రోగ్రామ్‌లతో, వ్యాపార అడ్వర్‌టైజ్‌మెంట్‌లతో సమాజాన్ని పెడత్రోవ పట్టిస్తున్న ఈ తరుణంలో నూతన యుగ వాతావరణాన్ని నిర్మాణం చేయటానికి సహకరిస్తూ ఈ సాంస్కృతిక వ్యవహారాలలో పాల్గొనే వారికి మహాకాలుడు తన నటరాజ భంగిమతో స్వాగతం పలుకుతూ వారికి దిశా నిర్దేశం చేస్తాడు. ఈ విభాగంలో పాల్గొనే వారు తమ ప్రయత్నాలు యూనివర్సల్ కల్చర్ దిశలో సాగుతున్నాయో లేదో చూసుకుంటూ ముందుకు సాగాలి.

కల్చరల్ మినిస్ట్రీ యాంగిల్లో వర్కు చేయదల్చుకున్న వాళ్ళకి ఒక చిన్న ఛాలెంజ్. మార్చి 28 నుంచి 9 రోజులు జరిగే సాధనా శిబిరంలో కల్చరల్ యాక్టివిటీస్‌లో ఉన్న వాళ్ళు 15 పాటలు, ఒక గంట వీడియో - సినిమా అనండి, డ్రామా అనండి, ఎపిసోడ్ అనండి అంటే ఏంటి ఒక గంటలో పూర్తయిపోవాలి. దాన్ని 40 నిమిషాల్లో పూర్తయేటట్లు మీరు చేయగలుగుతే అందంగా మార్చగలుగుతే కావలసినంత మంది స్పాన్సర్ చేస్తారు. వాళ్ళ పేరు మీద వేసేస్తారు. వాళ్ళ అడ్వర్‌టైజ్‌మెంట్లు వాళ్ళు వేసుకుంటారు. రామనవమి అయిపోయిన 5, 6 రోజులకి అన్నీ అయిపోవాలి. 15 పాటలు, ఒక ఎపిసోడ్. ఆ Episode should be completed in itself. తరువాయి భాగము ఎప్పుడో చూపిస్తాము అంటే మనము మర్చిపోతాము. వాడూ మర్చిపోతాడు ఆ కథ ఏంటో. ఇది కల్చరల్ మినిస్ట్రీ వాళ్ళకి.

Ministry of

## SMALL SCALE INDUSTRIES

### చిన్నతరహా పరిశ్రమలు

## చిన్నతరహా పరిశ్రమల ద్వారా నవయుగ నిర్మాణంలో యువత

సమాజములో ఏ వర్గము యొక్క శ్రమపడే విధానము, ఆలోచనా విధానము, వ్యవహరించే తీరును బట్టి సమాజము యొక్క ప్రగతిని, సమాజస్థితిని అంచనా వేస్తారో అటువంటి యువతీ యువకుల వర్గంలో అధిక భాగం నిరుద్యోగం అంటూ నిస్త్రాణంగానో లేదా తల్లిదండ్రుల సంపాదన మీద ఆధారపడుతూ విలాసాలలోనో, ఫ్యాషన్లలోనే కాలం గడిపేస్తూ దిశారహిత జీవనం గడిపేస్తున్నారు. సమాజ ప్రగతికి వెన్నుముక అనదగిన ఈ వర్గాన్ని చిన్నతరహా పరిశ్రమల రంగంలో నిమగ్నమయ్యేటట్టు చెయ్యటం వలన సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఆర్థిక ఇబ్బందులను తొలగించుకోవటమే కాకుండా, లక్ష్యశుద్ధి కలిగిన జీవిత విధానంవల్ల కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ మహాకాలుని ఉపాసకులుగ వారు మారతారు.

## స్వావలంబన సాధించటానికి చిన్నతరహా పరిశ్రమలు

పూర్వం సమాజంలోని అధిక భాగం గ్రామాలు స్వయం సమృద్ధిని కలిగి ఉండి, వారి అవసరాలకు తగిన వస్తువులను గ్రామంలోనే తయారు చేసుకునేవి. ఎప్పుడోగాని, సమీప పట్టణానికి వెళ్ళవలసిన అవసరం వచ్చేది కాదు. వ్యవసాయదారులు, పాడి పరిశ్రమ, కమ్మరి, కుమ్మరి, చేనేత మొదలైన వివిధ వృత్తుల మధ్య సమన్వయం ఉండి అంతా హాయిగా ఉండేవారు. కాని ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయి. గ్రామాలు పట్టణాల మీద, పట్టణాలు నగరాల మీద, నగరాలు ఇతర దేశాల మీద తమకు అవసరమయ్యే వస్తువుల మీద ఆధారపడటం ఎక్కువయిపోతుంది. దీనికి కారణం పారిశ్రామికీకరణ కాదు, దాన్ని సవ్యంగా ఉపయోగించుకోక పోవటమే. పైన తెలియజేసిన సమస్యలు, వాటి అనుబంధ సమస్యల యొక్క నివారణను కుటీర పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా నివారించుకోవచ్చు.

## భవిష్యత్ ఆర్థిక వ్యవస్థలో చిన్నతరహా పరిశ్రమలు

ఈ సందర్భంగా పూజ్యగురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య తమ సూక్ష్మీకరణ సాధనా కాలంలో తెలియజేసిన భవిష్యత్ కుటీర పరిశ్రమల వ్యవస్థను ఈ దిగువ గమనిద్దాం.

ప్రజల నిత్యావసరానికి కావలసిన ప్రముఖ వస్తువులన్నీ కుటీర పరిశ్రములుగా తీర్చిదిద్దబడ్తాయి. వాటిని Co-operative basis, సహకార తంత్ర పద్ధతి కింద వుంచి పెద్ద పెద్ద ఉద్యోగ పతులు పోటీకి రాని పరిస్థితి కల్పించపడుతుంది. వస్త్ర పరిశ్రమ, నిత్యోపయోగ వస్తువులు, చిన్న చిన్న పరిశ్రమలు చిన్న చిన్న నగరాలకు తరలించబడతాయి. దానివల్ల నిరుద్యోగ సమస్య వుండదు. కుటీర పరిశ్రమలలో తయారు చేయలేని వస్తువుల్ని మాత్రమే పెద్ద ఫ్యాక్టరీస్‌లో తయారు చేయనిస్తారు.

ఈనాటి ధన కుబేరులు ఎక్కువ లాభాలను ఇచ్చే పరిశ్రమలు స్థాపించడమే మంచిదనుకుంటున్నారు. ఈ ప్రవృత్తి త్వరలో మార్చవలసియున్నది. పెద్ద పెద్ద పరిశ్రమలలో ఇరుక్కునియున్న వారికీ సమస్య వుంది. సమయముండగానే వారు మారితీరాలి. మొండితనానికి పోక ఇటువంటి మార్పులను మెల్లమెల్లగా తెచ్చుకుంటే వారికి మంచిది. లేకపోతే ఒకేసారి వేటుపడినప్పుడు తట్టుకోలేరు. శాసన వ్యవస్థ, బ్యాంకులు పెద్ద పరిశ్రమలకే వీలు కలుగ చేస్తున్నాయి. రాబోయే రోజులలో ఇది జరుగదు. Co-operative basis మీద చిన్న చిన్న నగరాలలో కుటీర పరిశ్రమల వ్యవస్థ నిర్మించబడ్తుంది. ధనాధ్యక్షులకు ఇవ్వబడుతున్న warning ఏమిటంటే లాభాలు limitలో మాత్రమే పొంది వ్యాపారము చేసుకొనండి. సంపాదనలో లాభాంశము యొక్క limit వుండాలి. దానిలో శ్రామికులకు కూడా వంతు ఇవ్వాలి. అప్పుడు కాలము మారినప్పుడు వారికి బాధ వుండదు. రాబోయే రోజులలో అర్థతంత్రము ఇలాగే నడుస్తుంది. ఇటువైపే తిరుగుతుంది. ఈ సంభావనను భవిష్యద్వాణిగా **note** చేసుకుని, పెద్ద పరిశ్రమలలో సంబంధమున్న వాళ్ళు తమ వవ్యస్థను ఇప్పట్నుంచే మార్చుకోవటము మొదలు పెట్టండి.



Ministry of

## ENVIRONMENTS

### పర్యావరణము

ప్రస్తుతం సమాజంలో డబ్బుకి విలువయిస్తూ, ధనసంపాదన మీదే దృష్టి పెడుతున్నాం కాని, అసలైన సంపదయిన ప్రకృతి సంపదను విస్మరిస్తున్నాం. ప్రకృతిలో మనం సవ్యంగా ఉపయోగించుకోవటానికి గల విధానాలు మన శాస్త్రాలలో లభిస్తున్నాయి. ఆధ్యాత్మిక ప్రగతికి దోహదపడే వివిధ రకాల పుష్పాలు గురించి మనకు వివరణ లభిస్తుంది. ఎలాంటి ఆకు, ఎలాంటి ఆయుర్వృద్ధిని కలిగిస్తుంది, ఆధ్యాత్మిక ప్రగతికి ఉపయోగపడే చెట్లు మొదలైన వాటి వివరణలు గమనించుకుని, ప్రతి ఇంటా, ప్రతి గ్రామంలోను ఈ మొక్కలు, చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పర్యావరణ సమతుల్యాన్ని సాధించవలసి ఉంది.

వాతావరణ కాలుష్యానికి గల కారణాలు, మన స్వార్థపరత్వము, మన ఇళ్ళల్లో కాలుష్యానికి దోహదపడే అవకాశాలను గుర్తించి వాటి నివారణకు ప్రయత్నం చెయ్యాలి. ఈ నివారణ కార్యక్రమాల్లో ముఖ్యంగా ఉపయోగపడేవి చెట్లు నాటటం, యజ్ఞ విధానం, కృత్రిమ క్రిమి సంహారక మందులు, ఎరువులు బదులు సేంద్రియ ఎరువులు, క్రిమి సంహారక పదార్థాలను బహుళ ప్రచారంలోనికి తీసుకు రావటం, ప్రకృతిని కొల్లగొట్టకుండా సవ్యంగా ఉపయోగించుకునే విధానాలు సమాజానికి అందిస్తూ పర్యవరణ సమతుల్యానికి ప్రయత్నం చేయవలసి ఉంది.

Ministry of

## HUMAN RESOURCES

### మానవ వనరులు

Human resources అంటే Man powerని you do it in man hours. 8 hours కనక ఉంటే one day man hours. మనం కనక 8 లక్షల మంది దగ్గర రోజుకి ఒక గంట చొప్పున ఉపయోగించుకున్నామనుకోండి. అంటే If we convince 8 Lakh people to do a certain work for one hour, అంటే మనకి ఎంత మంది మనుష్యుల work వచ్చింది? ఒక లక్ష మంది మనుష్యుల work వచ్చింది మనకి. Human resources is stopping wastage of time. మనం ప్రొద్దున్న లేచాం, ఇన్ని సంవత్సరాలు మనం బ్రతికాం కదా! The hours we have spent to what purpose, being so called interest in spiritualism, so called interest in so many masters, so called interest ఇన్ని books ఉన్నాయి. నేను 16 years నుండి మొత్తుకుంటున్నాను. ఈ books చదవండి అని. ఇవాళ కూర్చోబెట్టి చదివించగలిగాను. అంటే ఏంటి తేడా ఇన్ని సంవత్సరాల బట్టి చేయలేంది ఈ 2, 3 hours లో చేయగలిగాం. Human resources! concept అర్థమైంది కదా! అది ప్రతి పరివార్ వాళ్ళు, ప్రతీ యింట్లోను ఆ వేడి పుట్టించేటట్టు మీరు తయారు చేయండి. They should feel that the time is being wasted. Time is money, money is time అని చాలా సార్లు చెప్తూ ఉంటాం. కాని ఒక రూపాయో, 10 రూపాయలో మనం ఖర్చు పెట్టటానికి చాలా బాధపడతాం కాని, టైము అద్భుతంగా ఖర్చు పెడతాం,. అంచేత టైమ్ వేస్ట్ కాకుండా ఉండేటటువంటి పద్ధతులు, ఇంక కర్రలు పట్టుకోండి మీరు. పారిపోతారు, మనకి హాయి. ఉంటారనుకో, ఏం చేస్తాం? తప్పదు. చితగ్గొట్టి వాళ్ళను లైన్‌లో పెడదాం. Human resources, అర్థమైంది కదా.

# VEDAS

# వేదాలు

## వేదాలను పాపులరైజ్ చేయటంలో భాగంగా 1875 నుంచి గాయత్రీ మంత్ర ప్రచారం

వేదాలను పాపులరైజ్ చెయ్యటం అనేది చాలా ప్రముఖమైన పని. మొట్టమొదట వేదాలను ప్రపంచానికి అందించాలి అని చెప్పాక 1875 నుంచి ఈ వేదాలు పాపులరైజ్ చెయ్యటానికి ట్రై చేశారు ఋషులు. అందులో గాయత్రీ మంత్రాన్ని తీసుకున్నారు. ఆ గాయత్రీ మంత్రాన్ని పాపులరైజ్ చేశారు. ఆ గాయత్రీ మంత్రాన్ని పాపులరైజ్ చేసింతర్వాత అసలు వేదాలు ఉన్నాయి కదా, నాలుగు వేదాలు. ఈ నాలుగు వేదాలు దేనికి ఉపయోగపడతాయి. అందులో ఏం చెప్పబడి ఉంది, అందులో ఉన్నటువంటి విశేషాలు ఏంటి? అనేది ఈ రెండు సంవత్సరాలలో మనుష్యులకి అందజేయాలి. వేద విజ్ఞానాన్ని, వేద విధానాన్ని కూడ.

## వేదజ్ఞానం అర్థం అవటానికి కావలసిన లక్షణాలు

ఈ వేద జ్ఞానం అర్థం కావాలంటే ఆరు లక్షణాలు మనకి కావాలని చెప్పుకున్నాం. అవి (1) వసుధైక కుటుంబ భావన, (2) ఆనో భద్రా క్రతవోయంతు విశ్వతః (3) సూక్ష్మీకరణ పంచీకరణ, (4) సమయదానము, (5) అంశదానము, (6) ఆత్మవత్ సర్వభూతేషు. వీటిని ఆచరించే విధానాలను అర్థం చేసుకోవాలి.

ఆధునిక విజ్ఞానానికి గల యాంత్రిక లోపం, అవగాహనా లోపము ఈ రెండూ లేని వేద మంత్రాలను భాష ద్వారా కాకుండా, అంతఃకరణం ద్వారా, ధ్వని ద్వారా ఆ మంత్ర భాషల్ని ఎలాగు పట్టుకుంటాము అనేది ఈ విభాగంలో అందజేయబడుతుంది.

## వివిధ అంశాలపై వేద ప్రతిపాదనలు సమాజానికి అందించాలి

సనాతన, శాశ్వత, నిత్య నూతనమైన ఈ వేదవిజ్ఞానాన్ని ప్రజలకు అందించి అవి విశ్వకళ్యాణానికి, దుఃఖనివృత్తికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేయబడటంతోపాటు, స్త్రీలకు గల వేదాధికారాన్ని అర్థము చేసుకునేటట్లు తెలియజేయాలి.

ప్రకృతిలో వేదాలను దర్శించే విధానము, వేదాల యొక్క, షడంగాలు, విద్య, ఆరోగ్యం, ఆర్థిక, సమాజిక, వైజ్ఞానిక అంశాలపై వేదప్రతిపాదనలు, వసుధైక కుటుంబ భావనను కలిగించటంలో వేదముల పాత్ర విశ్వమానవుని నిర్మాణంలో వేదముల యొక్క ప్రధానమైన భూమికను ఈ విభాగంలో ఈ రెండు సంవత్సరాల కాలంలోను సమాజానికి అందించవలసి యున్నది.

ఉపనిషత్ కథలను మామూలు కథల్లాగా చదవకుండా వాటి యొక్క అంతరార్థాలను తరచి చూస్తే అందులో మనకు లభించే అపారమైన, అమూల్యమైన జ్ఞాన భాండాగారాన్ని గుర్తించగలగటానికి గల విధానాలు, నిజ జీవితంలో ఈ వేద విజ్ఞానాన్ని ఉపయోగించుకునే విధానాలు ఈ విభాగంలో అందించబడతాయి.

అన్నీ మన వేదాలలోనే ఉన్నాయి అని కబుర్లు చెప్పకుండా, ఈ వేదజ్ఞానాన్ని అందుకోవటానికి సమాజం తహ తహలాడే వేడిని ఈ విభాగంలో వర్కు చేసేవారు తీసుకురావాలి. ఇప్పటికే ఈ విషయంలో తగినంత సాహిత్యం అందుబాటులో ఉండటమే కాకుండా, నవీన శాస్త్ర విజ్ఞానం వేదాల్లో ఎక్కడెక్కడ చెప్పబడి ఉందో కూడ అనేక వివరణలు ఈనాడు మనకు లభిస్తున్నాయి. వాటిని క్రోడీకరించి సమాజానికి అందించటం ద్వారా, వేదాలపై ఆసక్తిని పెంచి, నిర్ధారిత లక్ష్యాన్ని సాధించవచ్చు.





# RELIGION

# విశ్వ ధర్మస్థాపన

## సూర్య, చంద్ర, అగ్నులయొక్క ధర్మాన్ని అర్థం చేసుకునే విశ్వధర్మాన్ని ప్రపంచానికి అందించాలి

ధర్మము గురించి కూడ మనము ఏ విధమైనటువంటి ధర్మాన్ని ప్రతిపాదిస్తున్నామో మీరు అర్థము చేసుకోండి. మనకి అనేక మతాలున్నాయి. ఈ మతాలకి అతీతమైనటువంటి ఒక రెలిజియన్. ఇప్పుడున్నవంటి ఒక అపాలజీ, ఆ స్థాయికి ఎదగలేం కనక ఋషులు, మునులు ఏం చెప్పారంటే అన్ని మతాలు ఒకటే అని. ఖురాన్‌లోను అదే చెప్పబడి ఉంది. బైబిల్‌లోను అదే చెప్పపడి ఉంది. మన పురాణాలలోను అదే చెప్పబడి ఉంది అని చెప్తున్నారు. కాని అంతకంటే ముందుకు వెళ్ళిపోయి, ఈ సూర్యుడు, చంద్రుడు, అగ్ని ధర్మాలను, ధర్మము అంటే సహజలక్షణం. సూర్యుడు యొక్క ధర్మాన్ని, చంద్రుడు యొక్క ధర్మాన్ని, అగ్ని యొక్క ధర్మాన్ని అర్థం చేసుకునేటటువంటి ఒక విశిష్టమైనటువంటి ధర్మాన్ని ప్రపంచానికి అందివ్వవలసి ఉన్నది. ఇక్కడ దేముడూ లేడు, గురువూ లేడు. ఎవడూ లేడు.

## ఈ విశ్వధర్మాన్ని స్థాపించటానికి మానవునిలోని స్వార్థాన్ని తీసివేయాలి

ఎలక్ట్రిసిటీ ఉంది. ఉపయోగించుకుంటున్నాం. ఎలా ఉపయోగించుకుంటున్నాం అంటే ఎలక్ట్రిసిటీ యొక్క ధర్మాలని తెలుసుకుని. ఒక చిన్న disconnection ఉంది. నేను 70 వేల కిలోమీటర్ల నుంచి వైరుతో కనెక్షన్ తెచ్చుకున్నాను మాష్టారు, అక్ష్టాల్ ఒక చిన్న, ఒక మిల్లీమీటర్లలో వెయ్యో వంతు కనెక్షన్ పోతే కరెంట్ రాదా? రాదు. నువ్వు రాదా అని బెదిరిస్తే, అదేం బెదరదు. దాన్ని బ్రతిమాలుకుని దాన్ని స్తోత్రాలు చేసి, పక్కింట్లో వెలుగుతున్నావు, అక్కడ వెలుగుతున్నావు, నువ్వు దయామయుడివి, నీవు దయాసాగరుడివి, నువు కరుణా సముద్రుడివి. అవునా, కాదా అని మళ్ళీ వాడ్నే అడుగుతాం. నవ్వు ఉన్నావా లేదా అని అడుగుతాం. ఇలాంటి మూర్ఖత్వాలు మానేసి, సర్వజనీనమైనటువంటి ప్రకృతిలో ఉన్నటువంటి ఈ మూడు రకాల ధర్మాలను - సూర్యుడు యొక్క ధర్మాన్ని, చంద్రుడు యొక్క ధర్మాన్ని. అగ్ని యొక్క ధర్మాన్ని ఉపయోగించుకునేటటువంటి ఒక యూనివర్సల్ రెలిజియన్ తయారు చెయ్యవలసియున్నది. ఆ రెలిజియన్ ఇది వరకు కూడ ఉండేది. కాని ఆ రెలిజియన్స్ కాలగర్భంలో కలిసిపోయాయి. ఎంచేతంటే ఈ రెలిజియన్స్ స్వార్థపరులైన మానవుల చేతిలో పనికిరావు. స్వార్థరహితులైన మానవుల చేతిలోనే ఈ యూనివర్సల్ రెలిజియన్ పనిజేస్తుంది. దానికి ఏ విధమైనుటవంటి steps తీసుకోవాలి, ఆ ధర్మము యొక్క పునాదిరాళ్ళు ఎలా పడతాయి అనేది ఈ కార్యక్రమంలో భాగం పంచుకునేవారు చేసుకుంటారు.

## అన్ని మతాలు విశ్వధర్మం స్థాయికి ఎదగాలి

మరయితే ఏం చేయాలి? మన రెలిజియన్ విలువలు అవీ పోగొట్టుకోవాలా? పోగొట్టుకోనక్కర్లేదు. ఆ విలువల్ని పెంచుకోవాలి. Hinduism can jump into Viswakutumbam. మిగతా రెలిజియన్స్ కూడ ఆ లెవెల్‌కి jump అవగలగాలి. అంచేతే నాకు తెలిసినంత వరకు ఇండియా ఎక్కడికి ఆక్రమణలు చేయటానికి వెళ్ళినట్టు దాఖలాలు లేవు. ఉన్నాయా? బుద్ధుడు వెళ్లాడు కాని, it is a spiritual conquering. మిమ్మల్ని కన్విన్స్ చేసి, మీరు ఈ విధంగా జీవించండి అని చెప్పి ఇతర దేశాలకి వెళ్ళాడు కాని, నేను చక్రవర్తిని అయిపోవాలి అని వెళ్ళలేదు. ఎందుకంటే we always think the entire earth is ours. దేశకాల పరిస్థితుల్లో ఇక్కడ పుట్టాం అని భావన మనకుంది. ఈ Religion wingలో మనం ఈ విధంగా ప్రయత్నం చేయాలి. హిందూయిజం, ఇస్లామిజం, క్రిస్టియానిటి మొదలైన అన్ని మతాలు ఈ విశ్వ ధర్మానికి ఎదగటానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలి.

అనేక మంది భవిష్యత్ ద్రష్టలు గత ఆరు శతాబ్దాల నుంచి ఈ రానున్న రెండు సంవత్సరాలలో అనేక అద్భుతాలు జరుగనున్నాయి అని తెలుపుతున్నారు. ప్రకృతి ఎంత అనుకూలించినా, వాతావరణము ఎంత సహాయకారిగా ఉన్నా, మానవ ప్రయత్నము లేకపోతే కాలపురుషుడు తాను సాధించదలచిన మార్పులను సాధించటానికి అనేక కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అలా కాకుండా సమస్త మానవాళి ప్రేమతో, ఆనందంతో రాబోయే నూతన మార్పులను పరిపూర్ణ ఆదరణతో స్వీకరిస్తే మహాకాలునికి, అతని అనుచరులకు మార్గం సుగమం అవుతుంది.

21వ శతాబ్దం - ఉజ్జ్వల భవిష్యత్తు అని చాటిచెప్పిన పూజ్య గురుదేవుల భవిష్యత్ కథనము మూడు లక్ష్యాలన సాధించటంవల్ల సాధ్యమవుతుంది.

1. వసుధైక కుటుంబకం : ఏవిధమైన భౌగోళిక ఎల్లలు లేకుండా పృథ్వి అంతా ఒకే రాష్ట్రంగా జీవించగలగటం.
2. ఒకే ధర్మము : లక్ష్య శుద్ధి కలిగిన మానవులందరికి ఒకే గమ్యం తెలపగలగటం.
3. ఒకే భాష

పై మూడు లక్ష్యాలు సాధించటానికి ప్రపంచములోని శిష్య పరంపర అంతా కూడా 12 సమూహాలుగా ఏర్పడి ఆచరించటానికి ఏర్పరుచుకున్న కొన్ని మార్గదర్శక సూత్రాలే ఈ **ఋషి ప్రణాళిక అవతరణ కూటమి.**

## NEW GROUP OF WORLD SERVERS

## జరగబోతున్నది అర్థం చేసుకోమని బ్రెయిన్‌వాష్ చెయ్యాలి

మొట్టమొదటి ప్రపంచానికి సేవ చేయగలిగేటటువంటి ఒక సమూహం ఏర్పడాలి. ఇది ఎవడూ తయారు చెయ్యడు. ఇప్పుడు రోటరీ క్లబ్బు, లయన్స్ క్లబ్, వీళ్ళకి ఎవడు చెప్తున్నాడు, Eye Camp నిర్వహించు, అ నిర్వహించు అని. గవర్నమెంట్ చెప్తోందా? వాళ్ళకి ఆర్డరిస్తోందా? కాదు కదా! మరి వాళ్ళు ఎందుకు చేస్తున్నారు చెయ్యాలని ఉంది. సేవ చెయ్యాలని ఉంది. అలాగ ఈ విషయ పరిజ్ఞానం మనం ఈ రెండు మూడు నెలల్లోనే ప్రపంచాని చాటి చెప్పగలగాలి. చాటి చెప్పగలగటానికి కావలసినటువంటి టెక్నాలజీ ఉంది ఇప్పుడు. టీ.వీ.లు ఉన్నాయి కంప్యూటర్స్ ఉన్నాయి. కమ్యూనికేషన్ సిస్టమ్స్ డెవలప్ అయిఉన్నాయి. వీటన్నిటిని మనం ఉపయోగించుకుని, wo **footing**లో ఇది జరగబోతోంది కనక, మీరు ఇది అర్థం జేసుకోండి అని బ్రెయిన్‌వాష్ చెయ్యాలి మనుషులకి. చెప్పాలి ఇప్పుడు (రాజకీయ) పార్టీల వాళ్ళందరూ వచ్చి మాకు ఓటెయ్యండి అంటే మాకు ఓటెయ్యండి అని చెప్పుకోవటంలే అలాగే మనం కూడ అడుగుదాం, ఋషులెవరో ఉన్నారట. వాళ్ళకి ఓటెయ్యండి అని. అది New group worl servers.

## వివిధ ఆధ్యాత్మిక సంస్థల్లో ఈ ప్రపంచ సేవకులు దొరుకుతారు

దేవ పరివారం అని, గాయత్రీ పరివారం అని, సాయి పరివారం అని వీళ్ళందరూ గూడ చెప్పేది అదే. Golde age of Sai అంటారు వాళ్ళు. సహజీవనం అనేమో E.K. గారన్నారు. సహవాసం అని మెహర్‌బాబా అన్నా సంజీవనివిద్య అని గురువుగారు హరిద్వార్‌లో చెప్పారు. అంచేత ఆ conceptలో ఈNew group of wor servers రెడీ అవ్వాలి. వీళ్ళు ఎక్కడ దొరుకుతారు మీకు? పబ్లిక్‌లో దొరకరు మీకు. ఈ సంస్థలు ఉన్నాయే, ( సంస్థలు లాంటివి) వాటిల్లో దొరుకుతారు మీకు. ఎంచేతంటే వీళ్ళకో అవగాహన ఉంది. పబ్లిక్ చదువుకుని ( విషయాలు), వాళ్ళు అర్థం చేసుకోగలుగుతే ఒ.కె. కాని దీనికి వెనకాతల ఉన్నటువంటి బ్యాక్‌గ్రౌండ్ అర్థం చేసుకుని ఒక దేవుడున్నాడు, ఒక వ్యవస్థ ఉన్నది, ఒక గురువు ఉన్నాడు. ఆ గురువు యొక్క అనుగ్రహం వల్ల మన అనేకమయినటువంటి బాధల్ని దాటి, సవ్యమైన మార్గంలో వెళ్ళగలము అనేటటువంటి world serversని మన తయారు చెయ్యాలి. ఈ భావనతో ఉన్నవాళ్ళు. మనకేం లాభమొస్తుంది అనే వాళ్ళు పనికిరారు.మిలటరీ వాళ్ళకే లాభమొస్తుంది? అలాగే మనకేం సుఖాలు వస్తున్నాయి, ఏం లాభాలు వస్తున్నది అన్నది కాదు, ఈ విషయ పరిజ్ఞానా మేం పది మందికి చెప్తాము అనేటటువంటి Group of world serversని ముందు తయారు చెయ్యాలి.





## ఆహ్వానం

మహాకాలుడు మానవజాతికి అందించిన ఈ అపురూపమైన సదవకాశంలో ఈ క్రింది మూడు కేటగిరీలలో ఏదో ఒక కేటగిరీలో కాని లేదా మూడు కేటగిరీలలోగాని పాల్గొనవచ్చును. మీ యొక్క భాగస్వామ్య వివరాలను మాష్టారుకు ఏప్రిల్ 15లోగా తెలియ జేయండి. అడ్రసు: డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ, ప్లాట్ నెం : 50, ఎన్.జి.జి.ఓ. కాలనీ, వేణుగోపాల్ నగర్, గుంటూరు-6.

## మొదటి విభాగము - పూర్తిగ సాధకులు (1000 మంది)

**1వ కేటగిరి :** సాధనలు చేసుకునేవారు హాయిగా సాధనలు చేసుకోండి. సాధన కూడ చాలా ఇంపార్టెంట్. బిల్డింగ్స్ కట్టేసి సాధకులు లేకపోతే ఏం లాభం? సాధకులు క్రమం తప్పకుండా ఎంత తీవ్రస్థాయిలో సాధన చేస్తారో, సాధన మాత్రమే చేయండి. మిమ్మల్ని మీరు టిక్కు పెట్టుకోండి. ఇంక అక్కడ ఒళ్ళుదాచుకోకండి. నేను ఎప్పుడూ రిపీటెడ్‌గా చెప్తాను కదా, ఇప్పుడు ఇంటర్మీడియట్‌లో జాయిన్ అయిన వాళ్ళు 20 పర్సంటే ఎందుకు పాసవుతున్నారు? ఎంచేతంటే మిగతా 80 మంది చదవటం లేదు కనక. రెసిడెన్షియల్ కాలేజీలో మరి సెంటుపర్సెంట్ రిజల్ట్స్ ఎందుకొస్తున్నాయి? కర్ర పట్టుకుని చదివిస్తున్నారు కనక. నేను చెప్పింది అర్థం చేసుకోండి. సాధకులు, ఏ సాధకులు ప్రపంచం అనేటటువంటి ఆశ్రమంలో ఉన్న సాధకులు. ఈ ప్రపంచాన్ని ఎవడు నిర్మించాడు? భగవంతుడే నిర్మించాడు. నువ్వేం నిర్మించలేదు. నువ్వు ఇల్లు కట్టుకోలే. ఆ అవగాహన రావాలి. మీరంతట మీరే ఇల్లు కట్టుకోగలుగుతే, చాలా మంది ఉన్నారు, డబ్బు ఉండి, ఇల్లు కట్టుకోవాలనుకుని కట్టుకోలేని వాళ్ళు. ఈ పృథ్వీమండలంలో ఉన్న ఇల్లు కూడా ఆశ్రమంలో ఒక భాగమే. ప్రతి ఇల్లు కూడ ఒక ఆశ్రమం అవ్వాలి. సాధకులు అలా తయారవ్వండి. ఇటువంటి వాళ్ళు 1000 మంది పేర్లు నాకు పంపించండి.

## రెండవ విభాగము - సాధకులు మరియు అంశదానము పాటించేవారు (ఎన్ని లక్షలు అయినా)

**2వ కేటగిరి :** సెకండ్ వెరైటి ఉంది. రెండు సంవత్సరాలకి ఒకసారి రూపాయి ఇస్తాం. కరెక్ట్‌గా లెక్కజూసుకోండి. రెండు సంవత్సరాలకి ఒక రూపాయి యివ్వండి. రూపాయిన్నర యిస్తే ఒప్పుకోం. రెండు సంవత్సరాలకు ముందు రూపాయి యిస్తే ఒప్పుకోం. మీరు ఏ కేటగిరీలో ఎలా చేసుకుంటారో క్లియర్ చేసుకోండి. ఎవరు ఏది చెయ్యాలో అది చెయ్యండి. డబ్బు ఇస్తేనే మీరు పనికివచ్చేవాళ్ళు అనేటటువంటి ఆ పరమ విచిత్రమైన మౌఢ్యం నుంచి బయటకురండి. ఈ కేటగిరీలో మీరు ఎంత సాధన చేయగలరో అంత, వింత అంశదానం యివ్వగలరో అంత, అంటే రెండు పనులూ చేస్తారు. ఇది ఎవరో అడిగితే. చేయటం కాకుండా మీరు నిర్ణయించుకున్న సాధన, యివ్వదల్చుకున్న అంశదానము ప్రతి రోజు సిన్సియర్‌గా చేయాలి. అంశదానము పావలా కావచ్చు, 100 రూపాయలు కావచ్చు. ఈ కేటగిరీలో New form attitude గల (ఈ విధంగా ఉంటే బాగుంటుందనే వాళ్ళు) ఎన్ని లక్షల మందిని అయినా జేర్పించవచ్చు. వాళ్ళ పేర్లు నాకు పంపించండి.

## మూడవ విభాగము - నెలకు 1000 రూపాయలు అంశదానం యిచ్చేవారు (1000 మంది)

**3వ కేటగిరి :** సాధన చేయలేము కాని నెలకు వెయ్యి రూపాయలు ఇస్తాము అనే వారు ఈ కేటగిరీలోకి వస్తారు. వీరు ఖచ్చితంగా నెలకు వెయ్యి రూపాయలు యివ్వాలి. ఒక రూపాయి కూడ తక్కువ కాకూడదు. ఈ 1000 రూపాయలు స్వయంగా కాని, లేదా తమ బంధుమిత్రులతో కలిసి అయినా యివ్వవచ్చు. లేదా ప్రతి నెలా ఒక వెయ్యి మంది దగ్గర ఒక్కొక్క రూపాయి తీసుకుని యివ్వవచ్చు. కాని ఖచ్చితంగా ప్రతి నెలా యివ్వాలి. ఇటువంటి వాళ్ళు 1000 మంది కావాలి.

నిజమైన ఆధ్యాత్మికతలో పెట్టుబడి నష్టపోవుట అనేది జరగదు. పెట్టింది వెయ్యి రెట్లు అయి తిరిగి లభిస్తుంది. ఆత్మ వైభవ సంపాదనయే జీవిత సార్థకత. నేను నా ప్రియ జనులందరికి ఈ సలహానిచ్చి ప్రోత్సహిస్తాను. ఇప్పుడు కూడా నా అనుభవాలను ఉదాహరణగా ఇచ్చి, నాతో తిన్నగా సంపర్కం లేకపోయినా వారు నాకుగాని, నా సలహాకు గాని ఏ విధమైన ప్రాముఖ్యతా నివ్వలేకపోయినా తమ జీవన విధానానికి ఆత్మిక ప్రగతి సాధన కూడా తప్పనిసరిగా కలుపుకోనండి. దీనవల్ల వారు ఏమీ నష్టపోరు. ఇంకా చాలా లాభంలో ఉంటారు.

❀ ❀ ❀

. . . కాని సూక్ష్మ శరీరము మూడు వేల నూట ఇరవది ఐదు రెట్లు పెరిగి, సామర్థ్యము పెంచుకుని అత్యద్భుతంగా మారుతుంది.

❀ ❀ ❀

ఇకముందు దేశ. జాతి, లింగ, ధర్మ, బాషా బంధములు లేకుండా ఎక్కడ ఎప్పడు ఎటువంటి అవసరం ఏర్పడుతుందో నా సామర్థ్యమును సమయానుకూలంగా ఉపయోగిస్తాను.

❀ ❀ ❀

**2000 A.D** వరకు అమాయకులు మాత్రమే నేను చనిపోయారనుకుంటారు. నా యొక్క ఈ దృశ్యమాన స్థూల శరీరంతో దర్శన, పరామర్శ కార్యక్రమాలు జరగకపోయినా. నేను నా నిర్ధారిత కార్యక్షేత్రములోని బాధ్యతలను పూర్తి చేయటానికి ఇంకా అనేక రెట్ల తత్పరతతో పనిచేస్తాను అని విజ్ఞులు (తెలిసిన వారు) గుర్తుంచుకోండి.

❀ ❀ ❀

అణు యుద్ధం ఆగిపోవటమే కాక వర్గాలు, రాజనీతిజ్ఞులు తమ తమ సామర్థ్యానుసారం ఆక్రమించుకున్న దేశ విభజన రేఖలన్నీ చెదిరిపోతాయి. ఈనాడు ప్రపంచ పటంలో ఏ దేశం ఎక్కడ కనిపిస్తున్నదో అవేమీ అచ్చట కనపడవు. ఒక విశ్వ రాష్ట్రము నిర్ధారించబడి దానికి కావలసిన శాసన, పారిశ్రామిక రవాణా సౌకర్యాలకు అవసరమయ్యే విభజన జరుగుతుంది.

❀ ❀ ❀

సమాజంలో ఈనాడు ఉన్న అనేక దుష్ప్రవృత్తులకు కారణము స్వతంత్ర ధనోపార్జన, దానిని ఇష్టం వచ్చినట్లు ఖర్చు పెట్టగలిగే వీలు. దుష్ప్రవృత్తులను తగ్గించటానికి పోలీసు, సైన్యము, న్యాయ స్థానాలు సరిపోవు. ఈనాడు గల ధన సంబంధమైన స్వేచ్ఛమీద అంకుశం ఏర్పడాలి. రాబోయే అర్థతంత్ర స్వరూపం ఇలాగే ఉంటుంది.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య


Printed & Published by Editor **P. Sita Ramudu**, **SWARNAYUGAMU**, Gayatri Building Constructions, Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 ఏప్రిల్ 1998 సంచిక - 3



రామ్ మంత్రశక్తితో భవిష్యత్ విధాత అయిన

హనుమంతుడు



## విషయసూచిక


1. శ్రీరామకృష్ణ సందేశము 1
2. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి 4
3. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి నందలి వివిధ విభాగాలు 6
(ఆస్ట్రాలజి, ఎక్స్‌టర్నలైజేషన్ ఆఫ్ హైరార్కీ, ఫైనాన్స్, ధర్మము, విద్య, యజ్ఞాలు, మానవ వనరులు, పర్యావరణం)
4. మంత్ర విజ్ఞానము - రామ్ మంత్ర సాధన 18


పై వ్యాసాలన్నీ మాష్టారు, డా॥ ఎం. శ్రీరామకృష్ణగారు మార్చి 29 వ తారీఖున యిచ్చిన ఉపన్యాసాల నుండి వ్రాయబడినవి.


**స్వర్ణయుగము చందా వివరములు**

| | | | |
|---|---|---|---|
| 6 నెలలకు | - | 60–00 | (రూ. 30 /- లు విలువజేసే 2 పుస్తకాలతో) |
| సంవత్సరము | - | 120–00 | (రూ. 60 /- లు విలువజేసే 4 పుస్తకాలతో) |

(పోస్టు ఖర్చులతో కలిపి)


ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా

☏ 24650

**పి. సీతారాముడు**

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
**భీమవరం - 534 202.** ప॥గో॥జిల్లా.


# శ్రీరామకృష్ణ సందేశము



సుకృతావిల్లా, 50,
వేణుగోపాల్ నగర్, గుంటూరు.
27-4-98.
10-45 A.M.

ఆత్మీయ యుగసైనికులారా,

గడచిన ఏప్రియల్ నెల మనకు ఒక అద్భుతమైన ఉత్సాహాన్నీ, కార్యప్రణాళికను అందించింది. తెలుగు సంవత్సరాది "ఉగాది"రోజున ఋషి ప్రణాళిక అవతరణ కూటమి కార్యక్రమము భూమిమీద ఋషుల అవతరణకు నాంది పలికింది. సప్తఋషుల ప్రణాళికయైన ఒకే విశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష అనే సమన్వయ బీజాలు ఈ రామ నవరాత్రులలో ప్రతి ఒక్కరూ తెలుసుకొనగలిగారు. 12 విభాగములు నిర్దిష్ట కార్యక్రమాలను పూర్తిచేయుటకు ఏర్పడ్డాయి. అవి

1. Ministry of Astrology (జ్యోతిషశాస్త్రము)
2. Ministry of Heirarchy (సూక్ష్మజగత్తులో వ్యవహరిస్తున్న విశ్వ పరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ)
3. Ministry of Finance (ఆర్థిక శాస్త్రము)
4. Ministry of Health (ఆరోగ్యము)
5. Ministry of Education (విద్య)
6. Ministryof Yagnas (యజ్ఞాలు)
7. Ministry of Cultural Activities (సాంస్కృతిక కార్యక్రమాలు)
8. Ministry of Small Scale Industries (చిన్న తరహా పరిశ్రమలు)
9. Ministry of Environments (పర్యావరణము)
10. Ministry of Human Resources (మానవ వనరులు)
11. Ministry of Vedas (వేదాలు)
12. Ministry of Religion (విశ్వ ధర్మ స్థాపన)

స్వంత బాధ్యత మీద ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమములలో పాల్గొనవచ్చును. ఎవ్వరూ మిమ్మల్ని బొట్టూ, కాటుక పెట్టి ఈ బాధ్యతలను స్వీకరించమని బ్రతిమిలాడరు. కాళ్ళమీద పడరు. ఏ క్రాంతికారినీ ఆ బాధ్యతలు స్వీకరించమని ఎవరూ అడగలేదు. స్వంత బాధ్యతతో వాటిని స్వీకరించి ప్రాణాలను సైతం సమర్పించారు.

ఋషి ప్రణాళికా అవతరణ కూటమి ద్వారా ఉద్భవించిన శక్తితో అనేక కుటీర పరిశ్రమలు స్థాపించబడటమే ...క రేపల్లె వద్ద కొత్తపాలెంలో 24-4-98వ తారీఖున 'శ్రీకలానిధి ట్రస్టు' అవిర్భవించి సుమారు విభిన్న ప్రదేశములలో ...న్న 26 యకరములలో రసేశ్వరాలయము, రాసేశ్వరీదేవి ఆలయము, చంద్రవిద్యాపరముగా శ్రీవిద్య యొక్క ...జారోపణ, సమీప భవిష్యత్తులో సముద్రపు ఒడ్డున, కృష్ణానది ఒడ్డున సంజీవినీ విద్యకు బీజారోపణ చేయడానికి ...ణాళికలు సిద్ధమైనవి.

వేటపాలెం వద్ద 25-4-98 వ తారీఖున 'జ్ఞానసాగర ట్రస్టు' ఏర్పడి, 3 అడుగుల ఎత్తుగల 'దత్త' విగ్రహాన్ని 5 రోజులలో ప్రతిష్టించి ఒక అద్భుతాన్ని సృష్టించడమే కాక 16 యకరముల స్థలములో 'జగద్గురు స్వరూపమైన దత్తుని 16 అవతారముల ద్వారా సకల ప్రపంచానికి, సృష్టి కోటికీ కూడా వున్న ఒకే గురుసత్తా యొక్క ప్రాచీన కార్యక్రమాలను విశదీకరిస్తూ నూతన విశ్వధర్మస్థాపనకు మతాలన్నిటినీ ఏకీకరణ చేయుటకు కావలసిన అనుసంధాన కార్యక్రమము రూపుదిద్దుకుంది.

26-4-98వ తారీఖున 'ధృవనక్షత్ర సమాఖ్య' తరఫున మేదరమెట్ల వద్ద సుమారు యకరములో అంతర్జాతీయ కార్యాలయానికి 'సమర్పణ' అనే పేరుతో భవన నిర్మాణానికి పునాది వేయబడినది. మేదరమెట్లకు సుమారు 5 కి.మీ. దూరంలో వున్న ఎర్రబాలెంనందు సుమారు 18 ఎకరముల స్థలములో సూర్యకిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రము VIBGYOR Acadamy (సప్తరస్మి పీఠం) అను పేరుతో అంకురార్పణ జరిగింది. అదే రోజున సింగరకొండవద్ద 'శ్రీ జగన్మాతృకా పీఠం"సుమారు 4 యకరముల స్థలములో ఏర్పడింది. 6-5-98 ఉదయానికి అక్కడ 'త్రిముఖీ గాయత్రీ స్థాపన', 3 కుటీరాలు తగు వసతిలో ఏర్పడి 108 యజ్ఞకుండీలతో ఒక కార్యక్రమం జరిపించడానికి 'కార్యాచరణ సభ్యులు' నిర్ణయించారు. ఇంతేకాక 41 రోజులలో అనగా జూన్ 6వ తేదీనాటికి 24 జగజ్జనని యొక్క గాయత్రీ మంత్రాక్షర పీఠములు కూడా స్థాపించబడి 5 రోజుల సాధనా శిబిరముతోపాటు 'మహోత్సవ' కార్యక్రమాలూ జరిపించబడతాయి.

ఋషి ప్రణాళికా కూటమిలో ఆవిర్భవించిన శక్తిధారలు నెల తిరగక ముందే చూపించిన పరిణామాలు భూమిమీద సప్తఋషుల అవతరణ జరిగినదనటానికి నిదర్శనము. యుగసైనికులయిన మీరు ఈ నవరాత్రికి ఈ క్షేత్రాలన్నీ సక్రియమైన కార్యక్రమములు నిర్ధారించుకొని దేవీ నవరాత్రి శక్తిధారలను కూడా ఆయా స్థలములలో దింపుకొని ఒక అంతరరాష్ట్రీయ ( International) చైతన్యధారకి ఆనకట్ట నిర్మిద్దాం. యుగసైనికులైన మీకు యిప్పటికే మీ శక్తి అర్థం అవుతుంది. (కలలు కనేవారిని మినహాయించి) మీ శక్తిని సక్రియముగా చూపిస్తారని ఆశిస్తూ...

మీ

**శ్రీరామకృష్ణ**

# స్వర్ణయుగము

**పరిజనులకు నమస్కారములు,**

స్వర్ణయుగావతరణకు సమర్పించబడిన తొలి పుష్పం సూర్యకిరణ విజ్ఞానాన్ని అందించే గాయత్రీ మంత్రము పరిజనులకు అందివ్వటం జరిగింది. ఈ సంచికలో 29-3-98 నుండి 5-4-98 వరకు (రామ నవరాత్రులలో) సుకృతావిల్లాలో జరిగిన ఋషి ప్రణాళిక అవతరణ కూటమి సాధనా శిబిరంలో మాష్టారు ఇచ్చిన ప్రారంభ ఉపన్యాసములను అందిస్తున్నాము. నూతన యుగాన్ని నిర్మించటానికి పన్నెండు విభాగాలలో జరగవలసిన ప్రయత్నాల గురించి వాటి యొక్క దిశాగమ్యాల గురించి మాష్టారు ఇచ్చిన మిగతా ఉపన్యాసములను ప్రత్యేక పుస్తకముల ద్వారా అందించటానికి ప్రయత్నం చేస్తున్నాం.

కేవలము ఒక నెలరోజుల వ్యవధిలో వివిధ చోట్ల బృహత్తర కార్యప్రణాళికలతో ఏర్పడిన ట్రస్టులు, ఆశ్రమాలు ప్రస్తుతము జరుగుతున్న ఆధ్యాత్మిక విప్లవాల యొక్క తీవ్రగతికి నిదర్శనంగా గుర్తించి వాటిలో మనము క్రియాన్వితులం అవటమే కాకుండా భావసారూప్యంగల బంధు మిత్రుల యొక్క భాగస్వామ్యానికి ప్రయత్నం చేస్తూ, ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని ప్రపంచానికి అందించటానికి జరుగుతున్న కార్యక్రమాల వేగంతో సమానంగా పరిగెట్టటానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను అనుగ్రహించవలసినదిగా గురుసత్తాను ప్రార్థిద్దాం.

**జై మహాకాల్ - జైజై మహాకాల్**



# శ్రీరామకృష్ణ సందేశము

సుకృతవిల్లా,
గుంటూరు, 10-4-98
11.30 A. M.

***ఆచరణ యోగ్యమైన ఆధ్యాత్మిక పథంలో***
***నాతోపాటు నడిచే ప్రియమైన సాహసవంతులకు,***

ఈ మార్గంలో ప్రాథమిక దశలో లేరని భావిస్తూ ఆధ్యాత్మిక పథంలో, ఆదర్శవంతమైన, అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించటానికి అవరోధం గావించే భౌతికమైన, మానసికమైన, ఆధ్యాత్మికమైన, ప్రమాదకరమైన ఇబ్బందులను సాహసోపేతముగా దాటుకుంటూ ముందుకు వెళ్ళగల్గుతున్నారని ఆశిస్తున్నాను. ఈ పంక్తులు జన్మజన్మాంతరాల వరకు సాధనా పథముగల్గిన మన ఆధ్యాత్మికతలో గురి తప్పకుండా లక్ష్యము, దానిక్కావల్సిన సాధనములు, దానిక్కావల్సిన పృష్ఠభూమిని మీరు తెల్సుకొనగల్గటానికి ఉపయోగపడతాయి. సత్యమనే కొండలో ఏర్పడిన దారుల గుండా పయనించటానికి కొన్ని మార్గ దర్శక సూత్రాలను మనం నిరంతరం గుర్తుంచుకోవాలి.

మొదటిది, ఒక శాశ్వతమైన నియమం ఉంది. దాని ప్రకారము" బ్రహ్మసత్యము. ప్రపంచమంతా ఆత్మమయమే. ఈ భూమి, ఈ జీవితము, ఈ మనుషులు - ఆత్మకు బాహ్యమైందేదీ లేదు. మన ముందు బ్రహ్మ, మన వెనుక బ్రహ్మ, మన ప్రక్కల దక్షిణాన, ఉత్తరాన కూడా బ్రహ్మమే! మన పైన, క్రిందా కూడా ఉన్నది బ్రహ్మమే. సర్వత్రా వ్యాపించియున్నది అంతా ఆ బ్రహ్మ పదార్థమే!' బ్రహ్మ పదార్థమొక్కటే ఈ సువిశాల విశ్వమంతా నిండి యున్నది." **(మాండుక్యోపనిషత్తు** *II* : 12)

కానీ ఆచరణలోకి వచ్చేసరికి 'విశ్వమంతా మాయ' అనే నినాదం వినపడటం మొదలెట్టింది. బ్రహ్మసత్యం - జగన్మిథ్య' అని నిరాలంబోపనిషత్తు ఘోషిస్తున్నది.

సత్యాన్వేషకులమైన మనము ఎప్పుడు **విశ్వమంతా సత్యమనేది** - బ్రహ్మ తప్ప **మిగతాదంతా అసత్యంగా మారిందో** గమనించుకొని ఈనాడు తెరమరుగున పడిన ఆత్మయొక్క పదార్థము మీ నియంత్రణ శక్తిని తిరిగి పునరుద్ధరించవల్సియున్నది. ఈనాడు ఆధ్యాత్మిక క్షేత్రంలో సర్వత్రా వ్యాపించి యున్న సిద్ధాంతాలు, నమ్మకాలు మనోవైజ్ఞానిక రహస్యసూత్రాలనుంచి ఆత్మశక్తిని తిరిగి గుర్తించవల్సియున్నది. ఆధ్యాత్మిక పథంలో నడిచే వ్యక్తులు మనస్సు యొక్క శక్తిని గుర్తిస్తూ, మనస్సుకు ఆవల వుండి దానిని కూడా నియంత్రణ చేసే ఆ చేతనత్వము తెల్సుకోవాలి.

ఆలోచన్లు మనకు ప్రకృతి అందించిన అద్భుతమైన వరము. **కాని ఆలోచనా రహిత స్థితి** అంతకంటే గొప్ప స్థితి అని గుర్తించాలి. ఆ నిశ్శబ్ద మనస్సు స్థాయి పనిముట్టుగా ఉపయోగించుకుని చేతనత్వములోని విభిన్న స్థాయిలను అందుకొనుటయే అన్ని యోగములకు నిర్ధారిత లక్ష్యము.

చేతనత్వము యొక్క అనేక స్థాయిలు ఇచ్ఛానుసారము పొందే మహాత్ములు లక్ష్యశుద్ధిగల్గిన సాధకులకు ఎల్లప్పుడు మార్గదర్శనం చేయటానికి లభిస్తూనే ఉంటారు. చరిత్ర దీనికి సాక్ష్యము. మహాత్ములు, భవిష్యవక్తలు, జ్యోతిష్య శాస్త్రవేత్తలు, మునులు అంతేకాక మన ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేయగల్గే మనీషులు 1998 నుండి 2000 సం॥ కాలము ఆధ్యాత్మిక, రహస్యమయ, తెరవెనుకనుండి నడిపిస్తున్నటువంటి ఋషులకూటమి ఈనాడు భూమి మీదకు అవతరణకు సిద్ధముగా ఉన్నదని తెల్పుతున్నారు. సత్యాన్వేషకులమైన మనము మన వ్యక్తిగత ప్రగతిని చూసుకొనకుండా ఈ రానున్న 2 సం॥లో ఋషులద్వారా ఈ జగన్నాటక రంగంలో నడిపించబడుతున్న రీతిలో సక్రియ పాత్రధారులం కావల్సియున్నది.

భౌతికమైన జగత్తులో మీరు ఏవిధమైన భౌతిక, సామాజిక, ఆధ్యాత్మిక సంఘటనలతో సంబంధం ఉన్నా రాబోయే నూతన, స్వర్ణయుగ ఉషోదయంలో ఏ విధమైన సంకీర్ణమైన మనోవృత్తులు అడ్డుగోడలు లేకుండా పాలు పంచుకొనటానికి ఆహ్వానిస్తున్నాను. ఈ నవయుగము యొక్క ప్రధానలక్ష్యములలో

1. **ఏవిధమైన భౌగోళికమైన ఎల్లలు లేని ప్రపంచము**
2. **సూర్య, చంద్ర, అగ్ని విద్యాత్మకమైన ఆధ్యాత్మికత**
3. **మనోభావాలను పరస్పరం అవగాహన చేసుకోవటానికి ఉపయోగపడే ఒకే భాష.**

దీని కొరకు ఏర్పరచుకున్న 12 కూటముల గురించి స్వర్ణయుగములో ఇదివరకే అందించబడింది. ఇంత పెద్ద ప్రణాళికకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? గురువుల జీవితాలే మనకు మార్గదర్శకం చేస్తున్నాయి. ఏ విధంగా వారు ఆత్మాహుతి చేసుకుని మానవాళికి మార్గదర్శనం చేస్తూ వచ్చారో అదే మార్గంలో బాధ్యతలను స్వీకరించి ఒకేవిశ్వము, ఒకే ధర్మము, ఒకే భాష అనే లక్ష్య త్రిపుటిని సాధించే ఆధ్యాత్మిక వీరులుగా మీరు మారుతారని ఆశిస్తూ

మీ **శ్రీరామకృష్ణ**

# ఋషి ప్రణాళిక అవతరణ కూటమి

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మ యోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యమ్
భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥3సార్లు।

## 2000వ సంవత్సరము నాటికి జరిగే నూతన సృష్టికి బీజారోపణ

యోగవిద్య అనేది సూర్యుడు దగ్గరనుంచి నేర్చుకోవాలి అని జగద్గురువు యొక్క వాక్యము. 'ఇమం వివస్వతే యోగం ప్రోక్తవాన్ అహమవ్యయమ్'. అంచేత సూర్యుడు దగ్గరనుండి మనం పొందగలిగేటటువంటి ఆ యోగము ఎన్ని రకాలుగా ఉంటుంది? 5000 సంవత్సరాలనుంచి ఏదో పిచ్చిగంతులు వేస్తూ వచ్చాం మనం. యోగవిద్యకి ఒక స్పష్టమైన అవగాహన లేదు. ఏం చేయాలో తెలియని, మనకి అవగాహన శూన్యమైనటువంటి స్థితిలో ఈ 2000 సం॥ నాటికి ఒక అద్భుతమైనటువంటి నూతన సృష్టిని మనం చూడబోతున్నాము అని అనేక మంది భవిష్యత్తు వక్తలు చెప్పిన దానికి బీజారోపణ పడాలి. ఆ బీజారోపణ కార్యక్రమం మనం ఈ తొమ్మిది రోజుల్లో (రామ నవరాత్రులు) చేయబోతున్నాం. ఒక నూతన సృష్టికి బీజారోపణ చేయటానికి తగిన అర్హత, తగిన బ్యాక్‌గ్రౌండ్, తగిన మానసిక స్థితి మనందరికి ఉంది. అర్హతా ఉంది. దానికి తగిన మానసిక స్థితి ఉంది. లేనిదేమిటి అంటే ఆచరణ లేదు. నిరంతరము భగవన్నామం జపం చేస్తే అద్భుతమైనటువంటి శక్తులు వస్తాయని, మౌనంగా ఉంటే అద్భుతమైనటువంటి శక్తులు వస్తాయని అందరికి తెలుసు. కాని అది చేతకావటం లేదు. కాని ఈ రోజు నుంచి మాత్రము కేవలము అటువంటి వ్యక్తులము మాత్రమే ఈ కార్యక్రమాలు కలిసి చేసుకుందాం. మానసికమైన స్థితితో పాటు, మానసికమైన అవగాహనతోపాటు, ఆచరణతో కూడినటువంటి వ్యక్తుల సమూహము మాత్రమే ఆ ఋషుల ప్రణాళికను క్రిందకు దింపగలదు. ఆచరణ లేకపోతే ఎవరూ ఏమీ చేయలేరు.

## సాధకులకు దారి చూపించే భగవద్గీత, ఆదిత్య హృదయం

కాని ఆచరణ గురించీ మనం ఎన్ని రకాలుగా చెప్పుకుంటున్నా, ఏ విధంగా చెప్పుకుంటున్నా కూడా అనేక సంస్కారాలు అడ్డు తగులుతూ ఉంటాయి. ఆ సంస్కారాలు అడ్డు తగలకుండా ఉండటానికి మన దగ్గర ఉన్నటువంటి అద్భుతమైన పుస్తకం ఏమిటి అంటే భగవద్గీత. సాధకుడు కన్‌ఫ్యూజ్ అయిపోయినటువంటి స్థితిలో, ఏమి చేయాలో తెలియనటువంటి స్థితిలో ఏ విధమైనటువంటి మార్గాన్ని అతను అనుసరించాలి అని తెలియజేసేటటువంటిది భగవద్గీత. కాని భగవద్గీతకి కూడా మూలమైనటువంటి ఒక సోర్స్ ఏదైనా ఉందా అంటే, ఏ పుస్తకాన్ని ఆధారంగా చేసుకుని, ఏ సంఘటనని ఆధారంగా చేసుకుని భగవద్గీత మలచబడింది అని చెప్తే అది ఆదిత్య హృదయం అవుతుంది. రెండు సన్నివేశాలు ఒకటే. ఆ యుగాలలో దైవీ రాహిత్యము కలిగిన శక్తులు, దైవత్వము కలిగినటువంటిశక్తుల మధ్య, ఆ యుగానికి, రాబోయే యుగానికి వారధిగా ఉండేటటువంటి వ్యక్తుల మధ్య సంఘర్షణ జరిగినప్పటి సన్నివేశాలే.

## శృణుగుహ్యం సనాతనమ్ - ఆదిత్య హృదయం

త్రేతాయుగంలో కూడా సమానంగా అదే సన్నివేశం వస్తుంది. రాముడొక్కడే ఉంటాడు. ఎదురుగుండా బంగారు



రథంమీద దానికి కావలసినటువంటి శస్త్ర, అస్త్రాలతో కూడి రావణాసురుడు కనిపిస్తూ ఉంటాడు. రాముడు దగ్గర ఏమీ ఉండదు. విచారంగా కూర్చుని ఉంటే 'రామ రామ మహాబాహో శృణుగుహ్యం సనాతనమ్.' కృష్ణుడు "చాలాకాలం క్రితం, పురాతన కాలంలో ఈ యోగాన్ని నేను సూర్యునికి చెప్పాను" అంటాడు. ఆదిత్య హృదయంలో కూడా (అగస్త్యుడు) 'రామరామ మహాబాహో శృణుగుహ్యం సనాతనమ్' సనాతనమైనటువంటి అ యోగవిద్యను నీవు నేర్చుకో. యేన సర్వా నరీన్ వత్స సమరే విజయిష్యసే. ఎందుకీ ఆదిత్య హృదయం చదువుకుంటూ ఉండటం అంటే యేన సర్వా నరీన్ వత్స, పుత్ర వాత్సల్యం కలిగినటువంటి గురువు చెబుతున్నాడు. వత్సా! పుత్రుడా, యుద్ధంలో ఏ విధమైనటువంటి శత్రువులు ఉన్నాకూడ నీవు గెలవగలవు అని చెప్పి 24 శ్లోకాలలో ఆదిత్య హృదయాన్ని చెపుతాడు. ఆదిత్య హృదయం అంటే అర్థం ఏమిటి? ద సోల్ ఆఫ్ ద సన్. సూర్యుడు యొక్క ఆత్మ. మరి మనం కూడ మిగతావాళ్ళలాగ ఆదిత్య హృదయాన్ని పారాయణం చేసేసి, చాలా అద్భుతమైనటువంటి సాధనలు చేసేశాం అనుకుంటే ఏం లాభం? అంచేత ఆదిత్య హృదయంలో సూర్యుడు యొక్క ఆత్మఅంటే ఏమిటి? సవితాశక్తిని ఏమంటాం మనం? సూర్యుడు యొక్క ఆత్మ అనే అంటాం. తత్సవితుర్వరేణ్యం అన్నా కూడా సూర్యుడు యొక్క ఆత్మే. ఆ గాయత్రీ మంత్రం ద్వారా కూడ మనం ఆ సూర్యుడు యొక్క ఆత్మనే దర్శిస్తాం.

## నూతన యుగాన్ని తీసుకురావటానికి మనతో మనమే యుద్ధం చేసుకోవాలి

అంతే కాకుండా ఇక్కడ జరిగేటటువంటి ఆ యుద్ధం ఏంటో అర్థం చేసుకోండి. మనం ఏమైనా నూతన యుగాన్ని తీసుకొని రావటానికి యుద్ధం చేస్తున్నామా, చేయటం లేదా అంటే ఆ యుద్ధం మీతో మీరు చేసుకోవాలి. మీ జీవితాలు, మీ పర్సనల్ లైఫ్‌లోనే యుద్ధం చేసుకోవాలి. రామాయణ, మహాభారతాలలో జరిగింది కూడ అంతే. ఇక్కడా అదే జరుగుతోంది. మనమందరం కూడా ఎవరి జీవితాలు వాళ్ళం జీవిస్తున్నాం. ఇక్కడ కూడా మారాల్సింది, చేయవలసింది మీరే. అంతే తప్ప ఎక్కడో యుద్ధం చేస్తున్నాం అని కాదు. ఆ యుద్ధం మీతో జరగాలి. కాని అన్‌ఫార్చునేట్‌గా ఏమవుతోంది అంటే అసలు మనం ఏం చేస్తున్నామో గూడా తెలియకుండా సాధనలు చేస్తూ పోతున్నాం. మాష్టారూ, మేము సాధనలు చేయలేకపోతున్నాం అని నాకు చాలా ఫోన్‌కాల్స్ వస్తూ ఉంటాయి. చాలా మంచిది. అసలు సాధన చేస్తున్న వాళ్ళకి తెలుసా వాళ్ళు సాధన ఎందుకు చేస్తున్నారో అని నాకు చాలా డౌటు వస్తుంది.

## లక్ష్యం తెలియని కార్యక్రమం ఎంత గొప్పదైనా వేస్టే

నేను మీకు అనేకసార్లు చెప్తూ ఉంటాను, లక్ష్యం తెలియకుండా ఏదైనా ఒక కార్యక్రమం చేస్తే, ఎంత గొప్ప కార్యక్రమమైనా అది ఎందుకూ పనికిరాని కార్యక్రమం అవుతుంది. ఎప్పుడూ ఒక కథ చెపుతుంటాను కదా! ఇద్దరు భార్యాభర్తలు వాళ్ళ నౌకరిని వైజాగ్ పంపించాలని మాట్లాడు కుంటున్నారు. నౌకరు విన్నాడు. వైజాగ్ వెళ్ళిపోయాడు. నాలుగు రోజుల తర్వాత తిరిగి వచ్చాడు. ఈ లోపులో వీళ్ళు, చాలా మంచి నౌకరే, సడన్‌గా చెప్పకుండా పారిపోయాడు, చెప్పిన మాట వింటూ ఉండేవాడు అని వీళ్ళు వెతుక్కుంటున్నారు. వాడు నాలుగురోజులు తరవాత తిరిగొచ్చాడు. ఎక్కడకి వెళ్ళిపోయావురా అన్నారు. మీరే కదండి అప్పుడు వైజాగ్ పంపిద్దామని మాట్లాడుకుంటున్నారు, మీరు చెప్పే ముందే వెళ్ళిపోయాను అన్నాడు. చాలా ఫాస్ట్ అన్నమాట. గురువుని మించిన శిష్యుడు. గురువు వాక్కు అలా దింపేస్తాడు అన్నమాట. ఇంతకీవాడు ఎందుకు వెళ్ళాడో వాడికీ తెలీదు, తరువాత అసలు వాడ్ని ఎందుకు వైజాగ్ పంపించాలనుకున్నారో వీళ్ళూ మర్చిపోయారు. కారణం ఏమిటంటే నాల్గురోజుల క్రిందట వాడ్ని ఏ కారణంతో వైజాగ్ పంపిద్దామనుకున్నారో ఆ సిటుయేషన్ ఆ రోజులేదు. ఈ నాల్గురోజులలో ఆ కారణం ఎగిరిపోయింది, అవసరమూ ఎగిరిపోయింది. మన సాధనలు కూడ అచ్చూ అలాగే ఉంటున్నాయి.

## జీవిత లక్ష్యాన్ని నిర్దేశిస్తున్న 'ఋషి ప్రణాళిక అవతరణ కూటమి'

ఈ వేళ నుంచి అయినా ఆ తప్పును మీరు సవరించుకోలేకపోతే ఏ బోర్డు అవుతే అక్కడ పెట్టామో, ఆ బోర్డు (ఋషి ప్రణాళిక అవతరణ కూటమి) కోసం మాత్రం మీరు పని చేయలేరు. మిగతాదంతా మీరు ఏం చేస్తున్నారో అది మిగతా సాధకులకు తెలియాలి, మిగతా గురువులకి తెలియాలి. మనం మాత్రం ఉద్దేశ్యహీనంగా, లక్ష్యరహితంగా జీవితాలు జీవిస్తున్నాం, ఆ లక్ష్యరహితంగా, ఉద్దేశ్యహీనంగా జీవితాలు జీవించకుండా రామాయణము కాని, మహాభారతము కాని

ఏమి ఆశిస్తున్నాయి, ఋషులు ఏం కోరుకుంటున్నారు అని చెప్పేదే మీ చేతులలో ఉన్న పుస్తకము, ఋషి ప్రణాళిక అవతరణ కూటమి' అందులో పన్నెండు సమూహాలు ఉన్నాయి. ఆల్ మోస్ట్ ఒక్కొక్క పేజీలో ఒక్కొక్క సమూహం ఉంది. ముందు ఆ టైటిల్స్ చూడండి. ద మినిస్టరీ ఆఫ్ ఆస్ట్రాలజీ. పన్నెండు సమూహాలు ఎందుకు ఏర్పడి ఉన్నాయి అంటే ఉన్నవి 12 సమూహాలే కనక. సూర్యుడు ద్వాదశరాశులలోనే తిరుగుతాడు. పదమూడవ రాశి లేదు. మొన్న ఎప్పుడో సైన్స్ మేగజైన్‌లోనో, న్యూస్‌పేపర్లోనో పదమూడవ రాశి గుర్తింపబడినదని చూశాను. గుర్తింపబడినా ఈ పన్నెండులో భాగమయ్యే ఉంటుంది. ఈ 12ని కావాలంటే 24 భాగాలుగా చేసుకోవచ్చు. దాన్ని 249 భాగాలుగా చేసినటువంటి జ్యోతిషశాస్త్రం, కృష్ణమూర్తి పద్ధతి అనే పేరుతో ఇప్పుడు లభిస్తోంది. కాని ఉన్నవి ఆ పన్నెండే. దాన్నే మనం భాగాలుగా చేసుకుంటాం. ఈ పన్నెండే ఎందుకు వస్తాయి అంటే సూర్యుడు పన్నెండు రాశులలో తిరుగుతాడు కనక.

# ASTROLOGY

# జ్యోతిషశాస్త్రము

## జ్యోతిషశాస్త్రము ద్వారా వేదవిద్యకు పునాది

సూర్యుడు స్వయంగా తనంతట తాను ప్రకాశిస్తే ఏవిధమైనటువంటి లక్షణాన్ని కలిగి ఉంటాడు, సెల్ఫ్ ఇల్యూమ్‌నేషన్, వేదాలు మనం ఏలా అర్థం చేసుకోవాలి, అ వేద విజ్ఞానం వెనకాతల ఉన్నటువంటి బ్యాక్‌గ్రౌండ్ ఎలా వస్తున్నది అన్నది ఈ జ్యోతిషశాస్త్రము ద్వారా మనకు అర్థమవుతుంది. ఈ జ్యోతిషశాస్త్రము ఆ దృష్టికోణముతో చదువుకుంటూ జ్యోతిషశాస్త్రాన్ని కనక మనము పూర్తిగా మథించగల్గితే వేదవిద్యకి అసలైన సిసలైన ఫౌండేషన్ వేసిన వాళ్ళం అవుతాం.

## ఋషులు జ్యోతిషశాస్త్రాన్ని భౌతిక లాభాల కొరకు అందివ్వలేదు

కాని నేను ఫలానా రాశికి చెందినవాడిని కనుక నాలో ఈ లోపాలు ఉంటాయి, ఫలానా రాశి లక్షణాలే కదా నాలో ఉన్నాయి, అంచేత సహజమే కదా అలా అనుకోవటానికి మాత్రము, అలా జీవించటానికి మాత్రము జ్యోతిషశాస్త్రము చదవకండి. నాకు ప్రమోషన్ ఎప్పుడు వస్తుంది? మా అమ్మాయికి పెళ్ళి ఎప్పుడు అవుతుంది? దాని కోసం జ్యోతిషశాస్త్రము చదకండి. దాని కోసం జ్యోతిషశాస్త్రాన్ని ఋషులు మీకు అందించారు అనుకుంటే ఋషుల మీద నేను జాలి పడతాను. ఇప్పటికే నాకు ఋషుల మీద చాలా జాలి. పాపం వాళ్ళు ఎందుకు అనవసరంగా ఎందుకు ఇంత అవస్థ పడుతున్నారు అని ఇప్పటికే జాలి పడాల్సి వస్తోంది. ఏ విధమైనటువంటి భౌతికమైన, అదిభౌతికమైన ఆధ్యాత్మికమైన కోరికలు లేనటువంట్ వాడు ఋషి.

## మన అంచనాల్లో ఋషుల వ్యక్తిత్వాలు- సదాశివ బ్రహ్మేంద్రస్వామి

ఋషి అనే సరికల్లా మన మనస్సుల్లో ఏ ఆలోచనలు మెదులుతాయి? సదాశివ బ్రహ్మేంద్రస్వామి అని ఈ కాలంలోనే మన ఆంధ్రప్రదేశ్‌లోనే పుట్టినటువంటి ఒక మహాయోగి. ఆయన ఒకసారి ఒక పొలం గట్టుమీద చేయి తలక్రింద పెట్టుకొని పడుకున్నాడు. అవదూత టైప్. గెడ్డాలు, మీసాలు అవి పెరిగి ఉన్నాయి. ఆయన ఎవడో ఎవడికి తెలుస్తుంది. పొలంలో ఉన్నటువంటి సామాను అవి దొంగిలించటానికి వచ్చాడేమో అని చెప్పి చుట్టు ప్రక్కల కాపలా ఉన్నటువంటి నౌకర్లు కర్రలు పెట్టి కొట్ట బోయారు. ఈయన పడుకొని ఉన్నాడు. ఈయన ఏమీ చేయకుండానే ఆ ఎత్తిన కర్రల చేతుల్తో అలానే ఉండిపోయారు. ఆ స్థలంలోనే వాళ్ళు ఫ్రిజ్ అయిపోయారు. ఈయనకు తెలియదు. పడుకొని ఉన్నాడు. కళ్ళు కూడా తెరచి చూడలేదు. సరే ఇంక కాసేపు అయిపోయాక ఆ పొలం తాలూకు అధిపతులు వాళ్ళు వచ్చి చూస్తే వాళ్ళ తాలూకు నౌకర్లు, కర్రలు పట్టుకొని చేతులు పైకెత్తి ఫ్రిజ్ అయిపోయారు. వాళ్ళు వచ్చి ఆయన కాళ్ళమీద పడితే మీరు ఎందుకు అవస్థపడుతున్నారు, ఏమీ జరగలేదే అంటాడు. కాపలా వాళ్ళు లేచి వెళ్ళిపోతారు. షిర్డి సాయి చరిత్రలో కూడా ఇలాంటి సన్నివేశమే వస్తుంది కదా! ఎవరో అతన్ని గబుక్కున కొట్టబోతే అతని చేయి అలాగే ఉండిపోతుంది. అది చూసి



ప్రక్క పొలం తాలూకు ఓనర్ ఈ పొలం తాలూకు ఓనర్‌తో ఈయన యోగి అవుతే అవ్వచ్చు గాక. ఈయనకు తలగడ ఎందుకు అన్నాడు. ఈయన తలకింద చేయి పెట్టుకొని పడుకొన్నాడు కదా! ఎందుకు ఇది చెప్తున్నాను అంటే మన భారతదేశంలో యోగుల గురించి మనకున్న అవగాహన అది. అసలు చేయి తలగడలా పెట్టుకుంటే కూడా ఆయనకి తలగడ ఎందుకు అంటాం. భగవంతుని కూడా అలాగే అంటాం. ఆయన దగ్గరే మనం డబ్బులు అవి అడుగుతాం. కాని ఆయన మాత్రం సుఖంగా ఉండకూడదు. ఆయన మాత్రం చిరిగిపోయిన బట్టలే వేసుకోవాలి. షిర్డిసాయే కరెక్టు. సత్యసాయి కరెక్టు కాదు. దానికి వన్ ఆఫ్ ద రిజన్స్ ఏమిటి నాకు చెప్పేది ఏమిటీ అంటే సత్యసాయి బట్టలు ఎందుకు వేసుకుంటాడు, కారులో ఎందుకు తిరుగుతాడు? కాని ఆయన మాత్రం వీళ్ళకు కార్లు ఇవ్వాలి. బ్లెస్సింగ్స్. మన మానసిక దుష్టత్వం చూడండి. గురువు సుఖంగా ఉండకూడదు. భగవంతుడు సుఖంగా ఉండకూడదు. మళ్ళా భగవంతుడు విగ్రహాలు సుఖంగా ఉండాలి. భగవంతుడ్ని మాత్రం నీళ్ళలో ముంచేస్తాం. పాపం ఆయన ఎన్నిసార్లు ఊపిరి అడక చస్తాడో,ఏమో? రోజూ విగ్రహాన్ని తీసుకెళ్ళి పాలల్లో, పెరుగుల్లో ముంచేస్తాం. విగ్రహంలో దేవుడున్నాడు అనుకుంటాం. ఈ లోపులో ఏ టెలిఫోనో, టీ.వీ.లో స్పెషల్ ప్రోగ్రామో వస్తే, నీళ్ళలోనో, నూనెలోనో ఎందులోనే ముంచేసి ఉంటాం కదా! అలాగే వదిలేసి వెళ్ళిపోతాం. నిజంగా విగ్రహంలో దేవుడుంటే, ఉండేవాడు కూడా ఎక్కడికో పారిపోయి ఉంటాడు. వాడి ఆత్మ లీనం అయిపోయి ఉంటుంది. మన సాధన, ఉపాసన అది. ఆ పల్లెటూరి ఆసామి, ఈయన పెద్ద యోగిటరా, ఈయనకి తలగడా కావాలిట, చేయి పెట్టుకుని పడుకున్నాడు అన్నాడు. ఆయనకి వినిపించింది. మరి ఏమనుకున్నాడో ఏమో చూపిద్దాం మన మహిమ అనుకున్నాడు. చూపిద్దాం అని గాలిలో తేలి అక్కడ పడుకున్నాడు. అంతే రెండవవాడు ఎందుకిట అంత అహంకారం, నీకు తలగడా ఎందుకని వాడు అన్నాడే అనుకో. నీ శక్తిని చూపించాలా?' అన్నాడు. అప్పుడు ఆయన క్రిందకి దిగివచ్చి నాలో సూక్ష్మంగా అహంకారం వుంది, నాకు తెలియలేదు అని చెప్పి ఆ వ్యక్తిని పూజిస్తాడు.

## లక్ష్యం లేని అనుకరణ వలన ఉపయోగం ఏమిటి?

వాడెవడో ఏదో అంటే మనం కూడా అలాగే పోటాను పోటీల్లో పని చేస్తుంటాం. వాళ్ళేం చేస్తున్నారో, వీళ్ళేం చేస్తున్నారో మనం కూడ అదే చేయాలి. మన కార్యక్రమాల్లో కాని, మనం చేసేటటువంటి పనుల్లోకాని లక్ష్యం ఏం లేదు. క్రిస్టియన్స్ ఎలాగ వాళ్ళ ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారో మనం కూడ అలాగే చేయాలి. అలా చేసి మన మతం యొక్క గొప్పదనం చాటి చెప్పుకోవాలి అంటే అది ఎలా అవుతుంది? యూ ఆర్ ఫాలోయింగ్ దెమ్. వాళ్ళు అలా చేస్తున్నారు కదా మాస్టారు, మనం అలాగే చేద్దాం. మనం ఎప్పుడూ ప్రచారం చేసుకోలేదు. ఎప్పుడూ కూడ. ఎందుకిది చెప్తున్నాను అంటే వాళ్ళలాగే చేయాలి అని ఇన్నాళ్ళు మీరు ఆ తప్పు చేస్తూ వచ్చారు. మనం కూడ భగవద్గీతని ఫ్రీగా డిస్ట్రిబ్యూట్ చేసేద్దాం. చేస్తాం, ఇప్పుడు భగవద్గీత ఉన్న ఇంట్లో ఏ అధ్యాయంలో ఏ శ్లోకం ఉందో అడిగితే చెప్పగలిగే వాళ్ళు ఎంత మంది ఉన్నారు? ఎందుకు ఆ భగవద్గీతలు ఫ్రీగా డిస్ట్రిబ్యూట్ చేయటం? టి.టి.డి. వాళ్ళు ఎంత గొప్ప పని చేశారో, భగవద్గీత ఫ్రీగా ఇస్తున్నారు. ఎవరో ఫ్రీగా ఇవ్వకుండా రూపాయికి ఇస్తున్నారు అని కోపం. ఈ డబ్బంతా టి.టి.డి. వాళ్ళు ఏం చేసుకుంటారు? ఆ డబ్బంతా వీడికి ఇచ్చేసి ఉంటే ఆనందించే వాడేమో? అప్పుడు టి.టి.డి కరెక్ట్.

## అవ్యభిచారిణీ భక్తి, వ్యభిచారిణీ భక్తి

ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చాను అంటే మన భారతీయ యోగ సాంప్రదాయంలో ఏ విధమైనటువంటి కోరికలు లేకుండా, ఏ విధమైనటువంటి బంధాలు లేకుండా ఉండేటటువంటి వ్యక్తి జ్యోతిషశాస్త్రము వ్రాసి ఉంటే, వాడు ఇలాంటి వాటి కోసం వ్రాసి ఉంటాడా అన్నది మనం ఒకసారి ఆలోచించుకుని, అలాంటి వాటి కోసం మనం జ్యోతిషశాస్త్రం ఉపయోగించుకోకూడదు. దాన్నే ఏమంటాం అంటే అవ్యభిచారిణీభక్తి, వ్యభిచారిణి భక్తి అని రెండు రకాలుగా చెబుతాడు. వ్యభిచారము అవుతుంది ఇది. ఎందుకు వ్యభిచారము అవుతుంది? ఏ పని అయితే కూడదో ఆ పని చేయటం వ్యభిచరించుట అవుతుంది. దానికి సింపుల్ డెఫినిషన్ అంతే. మనం మొత్తం యోగశాస్త్రాన్ని, మొత్తం భారతీయ సాంప్రదాయాన్ని ఒక పెద్ద వ్యభిచారానికి ఉపయోగిస్తున్నాం. ఎందుకు అంటే దేనికి ఉపయోగించుకోకూడదో దానికి మాత్రమే భగవంతుణ్ణి ఉపయోగించుకుంటున్నాం. సాధనలు దేనికి ఉపయోగించుకోవాలి? ఆత్మసాక్షాత్కారానికి. కాని మనం సాధన ఎందుకు చేస్తున్నాం అంటే ఒకడు ఆరోగ్యం కోసం చేస్తాడు, ఒకడు పిల్లల కోసం చేస్తాడు, ఒకడు

ప్రమోషన్ కోసం చేస్తాడు. ఇలా రకరకాలుగా ఋషుల దృష్టిలో అతి హేయమైనటువంటి, మన దృష్టిలో అవి చాలా ముఖ్యమే, కాదనటంలేదు. కాని వాళ్ల దృష్టిలో దీని మీద మీకు ఆసక్తి ఉండకూడదు. ఏ విధమైనటువంటి, భౌతికమైనటువంటివి కాని, కామమయ జగత్తుకి సంబంధించినటువంటివి కాని, కామము అంటే కోరికలు అనే కాదు. ఎనీ లింక్. మీరు దేనితోనైనా సంబంధం పెట్టుకున్నారు అంటే ఏదో కోరికతోనే పెట్టుకుంటారు. ఆఖరికి తీవ్రమైనటువంటి శత్రుత్వం కూడ భగవంతుడితో లింకే. మన రామాయణ, మహాభారత కథలలో జయవిజయుల కథ అంతే కదా! మీకు తీవ్రమైన అసహ్యం ఉన్నా కూడ అది లింక్‌గా మారిపోతుంది. అంటే ఏవిధమైనటువంటి కోరిక ఉన్నా కూడ అది లింక్‌గా మారిపోతుంది. అది ఉండకూడదు. ఇదంతా కాకుండా ఈ లింకు అదీ లేకుండా కేవలము ఒక మానసికస్థాయిలో అవగాహన చేసుకోవటానికి మీరు ప్రయత్నం చేసినా, అది కూడా తప్పే. ఆ మానసికస్థాయిని దాటి మీరు జ్యోతిషశాస్త్రాన్ని చదవాలి.

## జ్యోతిషశాస్త్ర అధ్యయనం ద్వారా ఆత్మతత్వ అవగాహన

ఈ జ్యోతిషశాస్త్రం యొక్క వివరణ మీకు లలితాసహస్రనామంలో చాలా స్పష్టంగా వస్తుంది. ఋషులు మనకి జ్యోతిషశాస్త్రము అందజేయటానికి చేసినటువంటి సంపూర్ణ ప్రయత్నం దేనికొరకు అంటే మీ శరీరంలో వున్నటువంటి జ్యోతిని, మీ శరీరంలో ఉన్నటువంటి ఆ జ్యోతి యొక్క నియమాలు ఎలా వున్నాయి, మీ శరీరంలో ఉన్నటువంటి ఆ భగవత్తత్వము ఎలా పనిచేస్తుందో తెలుసుకోవటానికి జ్యోతిషశాస్త్రము మీరు అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తే ఋషులు చేసినటువంటి మ్యాజికలు శాస్త్రపరంగా మీరు కూడ చేయగలుగుతారు. సైన్సు చదివినవాడు, కెమిస్ట్రీ చదివినవాడు రసాయనశాస్త్ర నియమాలు తెలుసుకుని రసాయనికమైనటువంటి మార్పులు ఎలా తీసుకురాగలుగుతున్నాడో జ్యోతిషశాస్త్రాన్ని కనక మీరు అధ్యయనం చేసుకుంటే మీలో ఉన్నటువంటి ఆత్మతత్వాన్ని స్పష్టంగా మీరు అర్థం చేసుకోగలుగుతారు. అదీ మీరు జ్యోతిషశాస్త్రంలో చదవవలసినది.

## మన లోపల, మన వెలుపల ఉన్న ఏడు గ్రహాల సంబంధ బాంధవ్యాలతో సంపూర్ణ సౌరమండల అవగాహన

జ్యోతిషశాస్త్రంలో పృథ్వీమాత, తత్సంబంధమైన వివరాలలో మనం మొట్టమొదట అర్థంచేసుకోవాల్సింది ఏమిటంటే ఈ పృథ్వీమాత, మదర్ ఎర్త్‌ని. వెంకటేశ్వరస్వామికి భూదేవి, శ్రీదేవి ఇద్దరు భార్యలు. అలాగే విష్ణువుకి కూడ భూదేవి, శ్రీదేవి. భూదేవి అంటే ఏమిటి మన శరీరంలో మూలాధారంలో ఉన్నటువంటి భూతత్వము. శ్రీదేవి అంటే ఏమిటి, మన శరీరంలో ఉన్నటువంటి శ్రీతత్వం. ఈ రెండింటికి మధ్య ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలు. జ్యోతిషశాస్త్రంలో మూలాధార చక్రంతో స్టార్ట్ అయి మన శరీరంలో ఏ యే చక్రంలో ఏ గ్రహాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో కూడ మనం చెప్పుకున్నాం.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సూర్యుడు | - | అనాహతం | శుక్రుడు | - | విశుద్ధి |
| చంద్రుడు | - | స్వాధిష్ఠానం | శని | -. | మూలాధారం |
| కుజుడు | - | సహస్రారం | రాహువు | - | మూలాధారానికి 3 అంగుళాలు క్రిందన |
| బుధుడు | - | మణిపూరకం | కేతువు | - | సహస్రారానికి 3 అంగుళాలు పైన |
| గురువు | - | ఆజ్ఞ | | | |

( బ్రహ్మ మురారి స్త్రిపురాంతకారి భానుశ్శశి భూమి సుతో బుధశ్చ
గురుశ్చ శుక్ర శని రాహుకేతవః సర్వేగ్రహా శాంతి కరాభవంతు.

ఈ శ్లోకంతో పైన తెలియజేసిన చక్రస్థానాల వద్ద ఆయా గ్రహాలను ధ్యానంచేస్తూ వాటితో సంబంధాన్ని పెట్టుకునే నవగ్రహాల ద్వారా కుండలినీ జాగరణ విధానాన్ని మాష్టారు 7-3-97 నుండి 9-3-97 వరకు ఏలూరులో జరిగిన పిండాండ - బ్రహ్మాండ సమన్వయ విశిష్ట సాధనా శిబిరములో అందించారు.)

ఆ గ్రహాలకు, చక్రాలకు మధ్యన ఉన్నటువంటి సంబంధము అర్థం చేసుకుని, ఆ గ్రహాలు మన శరీరంలో



ఎక్కడెక్కడ ఉన్నాయో ఆకాశంలో వాటిని అక్కడక్కడ మనం పట్టుకోవచ్చు.

మన శరీరం ద్వారా వాటిని ఎలా పట్టుకోవచ్చు? మన దగ్గర మూడవ ఛానెల్లో ఈటీవీ వస్తూ ఉంటే, మీదగ్గర ఉన్నటువంటి టీ.వీ.లో, ఇంకో ఊర్లో, ఇంకో ఛానల్లో కూడ మీరు ఈటీవీని పట్టుకోవచ్చు. కాని ఎప్పుడు మీరు పట్టుకోగలరు. ఈటీవీ మహానుభావుడు ప్రసారణ చేస్తూ ఉంటే, సంప్రేషణ జరుగుతూ ఉంటే. అందుకే ఋషి ప్రణాళిక అవతరణ కూటమి టైటిల్ పేజిలో క్రిందన సంప్రేషకులు అని వ్రాసుంది. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి క్రిందన సంప్రేషకులు, ట్రాన్స్‌మిటర్స్ మాత్రమే. అక్కడ కనక ఆ గ్రహాలు లేకపోతే, గ్రహము అంటే రిసీవింగ్ స్టేషన్. డైరెక్ట్ భాష అది. గ్రహము అంటే ఒక గోళము కాదు. గ్రహము అంటే గ్రహించేది. మనకు (టీ.వీ.) ట్రాన్స్‌మిషన్స్ అవీ ఎక్కడనుంచి వస్తున్నాయి? ఇదీ గ్రహమే పట్టుకుంటోంది, ఉపగ్రహం పట్టుకుంటోంది. ఇప్పుడు వచ్చేటటువంటి సంప్రేషణలను మీరు తయారు చేసినటువంటి గ్రహం పట్టుకుంటోంది. కాని మనం ఏం పట్టుకోవాలి? Zodiac. ఈ సంపూర్ణ సృష్టిలో ఉండేటటువంటి అనేక అద్భుతమైనటువంటి, రహస్యమైనటువంటి కిరణాలను ఈ 7 గ్రహాలు పట్టుకుంటాయి. మన శరీరంలో ఉన్నటువంటి ఏడు గ్రహాలు బాహ్యజగత్తులో ఉన్నటువంటి ఏడుగ్రహాలు, ఆ ఏడుగ్రహాలకి. ఈ ఏడు గ్రహాలకి మధ్యన ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలను గనుక మనం అర్థం చేసుకోగలుగుతే, కేవలము మన భౌతిక శరీరం యొక్క నిర్మాణమే కాకుండా, మన సోలార్ సిస్టం "ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహ మవ్యయమ్", ఈ సూర్యుడు చుట్టూ తిరుగుతోన్నటువంటి గ్రహమండలము ఈ పరిణామక్రమంలో ఎక్కడికి వెళుతోందో తెలుసుకోవటమే కాకుండా, గమనంలో ఉన్నటువంటి, కాలపరిమాణంలో ఉన్నటువంటి ఈ సంపూర్ణ జగత్తు ఎక్కడకి వెళ్తుందో అర్థం చేసుకోగలుగుతాము.

## ఒక జీవితకాలంలో జ్యోతిషశాస్త్రాన్ని మీరు పూర్తిగ చదవలేరు

స్థూలశరీరం మాత్రమే మనం తీసుకుంటే, లోపల ఉన్నటువంటి ఆత్మ గురించి గాని, లోపల ఉన్నటువంటి అద్భుతమైన రహస్యాల గురించి గాని మనం మాట్లాడుకోకుండా కేవలం ఈ స్థూలశరీరం గురించి మాట్లాడుకుంటేనే కోట్లు ఖర్చుపెట్టి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కట్టాల్సి వస్తోంది. అంతేగా! అంటే ఈ స్థూలశరీరంలో ఉన్నటువంటి మ్యాజిక్ అర్థం చేసుకోవటానికి ఒకవ్యక్తికి ఒక లైఫ్‌టైమ్ చాలదు. మహా అయితే వాడు కంటి డాక్టరు అవ్వగలుగుతాడు. ఎమ్.డి. డి.ఎమ్. ఎక్స్ వై జెడ్ కంటిలో అవుతాడు. వాడి దగ్గరకి వెళ్ళి నా ఎముకకి దెబ్బ తగిలింది కట్టుకట్టు అంటే వాడు కట్టలేడు. ఎలా కట్టాలో. ఏం చేయాలో వాడికి తెలుసు కాని ఎక్స్‌పెర్టైజ్ లేదు పాపం. వాడు కట్టుకట్టాడంటే మన పుత్తూరు వైద్యశాలలో కట్టినవాడికంటే ఘోరంగా కట్టేస్తాడు. ఎంచేత, మీరు చేసిన తప్పు ఏమిటంటే ఎముక విరిగితే కంటి డాక్టరు దగ్గరకి వెళ్ళారు. ఆ కంటి డాక్టరు కూడ రష్యాలో ఎలాంటి పరిస్థితిలో ఉన్నాడు అంటే వీడు ఎడమ కంటి డాక్టరు, వీడు కుడికంటి డాక్టరు. అంచేత నువు ఏ కంటి డాక్టరు దగ్గరకి వెళ్తున్నావో తెలియకుండా అక్కడకి వెళ్లిపోయావనుకో, నీ కుడికంటిలో నెప్పివుంది, నీవు వెళ్ళిన డాక్టరు స్పెషలైజేషను ఎడమ కన్ను. నాకు తెలియదు అంటాడు. వాడు తూర్పు దిక్కుగా తిరిగి దణ్ణం పెట్టేస్తాడు. నేను ఎందుకు ఇది చెప్పాను అంటే జోడియాక్ (రాశిచక్రము) లో ఈ విభిన్న భాగాలను, జ్యోతిషశాస్త్రాన్ని ఒక జీవితకాలంలో మీరు చదవలేరు. అందులో ఏ భాగాన్ని మీరు చదవదలుచుకున్నారో నిర్ణయించుకోండి. స్థూలజగత్తులోనే ఇంత డెప్త్‌గా వెళ్ళాలంటే 17 యేళ్ళు, 16 యేళ్లు చదవాలి. చదివాక కూడ డౌట్‌ఫుల్లే. నా కేస్‌లోనే డాక్టరు దగ్గరకి వెళితే, మీకు ఏమైందో తెలియదు సార్ అన్నాడు. ఎమ్.డి. డి.ఎమ్., ఎక్స్ వై జెడ్ ఆయన. ఆయన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హార్ట్ స్పెషలిస్ట్. మీ జబ్బు ఏమిటో మాకు అంతుబట్టడంలేదు అన్నాడు. ఇపుడున్న అనేక రోగాలు అంతుబట్టకపోవటానికి కారణం ఏంటంటే, అవి భౌతిక జగత్తుకి సంబంధించిన రోగాలు కావు. ఇంక వీడు ఏం చేయగలడు, వీడి ఫీల్డ్ కాదది. వీడి యంత్రాలకి, దానికి అందేవి కావు ఆ రోగాలు.

## జ్యోతిర్విద్యతో 120 శ్వాసల్లో, 120 సంవత్సరాల వింశోత్తరి దశలోని మార్పులు

వింశోత్తరిదశ అని ఒక దశ ఉంది. జ్యోతిషశాస్త్రాన్ని సమగ్రంగా అధ్యయనం చేసుకున్న, అవగాహన చేసుకున్న వ్యక్తి 120 సంవత్సరాలకంటే తక్కువ బ్రతకడు. శ్రీకృష్ణుడు అంతే. ఏ కోరికలు లేనటువంటి మహానుభావుడు గాంధీగారు కూడ ఆయనకి ఎందుకు 120 సంవత్సరాలు బ్రతకాలని వుందో వ్రాశాడు. జ్యోతిషశాస్త్రంలో వింశోత్తరిదశ అనేది 120

సంవత్సరాల సైకిల్. మనకి ఎలా అయితే 7 రోజులు అయిపోయిన తరువాత మళ్లా వారం వారం అవే గ్రహాలు తిరుగుతూ ఉంటాయో, మన జీవితాలను కూడ శాసించేటటువంటి కాలోస్మి లోక క్షయకృథ్ ప్రవృద్ధో, మన జీవితాలను శాసించేటటువంటి కాలం, నూట ఇరవై సంవత్సరాల కాలంలో అలా తిరుగుతూ ఉంటుంది. అది ఎందుకు తిరుగుతోంది? ఆ 120 సంవత్సరాల కాలము, ఒక్కొక్క శ్వాస, ఒక్కొక్క సంవత్సరంగా కనక మీరు చేసుకుంటే 120 సంవత్సరాల కాలం, 120 శ్వాసల్లో ఎగిరి పోతుంది. మీరు మీ పరిణామక్రమాన్ని అంత స్పీడ్‌గా చేసెయ్యవచ్చు. అంటే 120 సంవత్సరాలలో సంపూర్ణ ఆయురారోగ్యంతో వింశోత్తరిదశ ప్రకారం మీ జీవితంలో రావలసినటువంటి మార్పులని మీరు 120 శ్వాసల్లో తీసుకొచ్చేయవచ్చు. మనం రోజుకి ఎన్ని శ్వాసలు తీసుకుంటామో ఐడియా ఉందా? 24 గంటలలో 21,600 శ్వాసలు తీసుకుంటాం. అంటే ఎన్ని 120 సంవత్సరాల సైకిల్స్ ఎగిరిపోతాయో మీరు ఆలోచించుకోండి. అంత ఫాస్ట్‌గా జీవించినటువంటి వ్యక్తులు కూడా ఒక పన్నెండు సంవత్సరాలో, 14 సంవత్సరాలో సాధనలో ఉంటే తప్ప ఆ ఆత్మజ్ఞానం రాదు. మనం చేస్తున్నటువంటి అద్భుతమైనటువంటి సాధనలు ఎంటో, మనకి ఎంత ఆత్మజ్ఞానం వస్తుందో మీరు మనసులో ఉంచుకోండి. ఈ విద్య తెలుసున్నటువంటి, జ్యోతిర్విద్య తెలుసున్నటువంటి గురువు దగ్గరకి సాధకుడు వెళ్లి ఏం నేర్చుకోవాలి వాడు? 120 శ్వాసలు పీల్చుకుంటాడు వాడు, 120 సంవత్సరాల వింశోత్తరిదశలో వాడి జాతకం ప్రకారం రావలసినటువంటి అనుభూతులన్నీ వాడికి వచ్చేయాలి.

## రామాయణంలో ఒక్కొక్క శ్వాసతో ఒక్కొక్క సంవత్సరం యొక్క అనుభూతిని పొందే విధానం

ఒక గురువుగారు పాపం కడుపునొప్పితో బాధపడుతూ ఉంటే ఆయన్ని భక్తులు విందుకు రమ్మని పిలుస్తారు. నాకు ఆ భక్తుల గురించి, ఆ శిష్యుల గురించి ఎంత గర్వమో నాకు. మేం విందుకు పిలుస్తున్నాము, నువు రా, భోజనంచేయి, నీకు నొప్పి లేదు అని గురువుకి నేర్పుతున్నారు. అది గురువుమీద ప్రేమో తెలియదు, ఏమనుకోవాలో తెలియదు. ఎందుకంటే గురువుకి భోజనం పెడితే నీ పాపాలన్నీ పోతాయి అని ఎవడో చెప్పుంటాడు. గురువు విలవిలలాడిపోతున్నాడు, బాధతో దొర్లుతున్నాడు, వీళ్ళు విందు భోజనాలకి పిలిచారు. సరే ఏం చేస్తాడు గురువు? అప్పుడు ఆయన దగ్గర ఉన్నటువంటి చేతికర్ర మీదకి ఆ కడుపునొప్పి ట్రాన్స్‌ఫర్ చేస్తే, ఆ చేతికర్ర బాధతో ఎగరటం మొదలుపెట్టింది. గురువు యొక్క కడుపునొప్పికి అది ఎంత ఎత్తెత్తి పడుతోందో శిష్యులు చూస్తున్నారు. అయినా మీరు భోజనం చేయాల్సిందే. సర్లేండి నేను భోజనం చేసేంతవరకు ఈ కడుపునొప్పిని ఈ కర్రమీదకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాను అని చెప్పి, ట్రాన్స్‌ఫర్ చేసి భోజనం అయిపోగానే మళ్ళా ఆ నొప్పిని తన మీదకి తెచ్చుకుంటాడు.

ఇది అంతా ఎందుకు చెప్తున్నాను అంటే, ఈ వింశోత్తరీదశ సిస్టమ్‌లో, మీకు రాబోయేటటువంటి బాధలుకాని, అసలు ముందు 120 ఏళ్ళు మనం బ్రతకటంలేదు. ఒకవేళ మనం బ్రతకగలిగితే కూడా, ఆ వచ్చేటటువంటి బాధలను మీరు ఆ విధముగా ట్రాన్స్‌ఫర్ చేసుకోగలుగుతారు. శ్వాసద్వారా ఆ కాలాన్ని మీరు కుదించేయగలుతారు. ఇప్పుడు మనం భౌతికజగత్తులో చాలా కుదించగలుగుతున్నాం. ఒకప్పుడు రైళ్లు వాటిల్లో కాశీకి వెళ్ళాలి అంటే 3,4 రోజులు పట్టేది. ఇప్పుడు కాశీకి 24 గంటల్లో వెళ్లిపోవచ్చు. అదే ప్లెయిన్ అయితే మీరు గంటన్నరలో వెళ్ళిపోవచ్చు. ఇంకా ప్లెయిన్‌యొక్క స్పీడు పెంచారు అనుకోండి, ఏమో, అరగంటలో వెళ్లిపోతారేమో! అందుచేత కాలాన్ని తగ్గించుకోవచ్చు. ఆ విద్య, కాలాన్ని మీరు ఎలా కుదించుకోగలగుతారు, ఒక్కొక్క శ్వాసతో ఒక్కొక్క సంవత్సరం యొక్క అనుభూతి మీరు ఎలా పొందగలరు అని చెప్పేదే రామాయణం.

అంచేత రామాయణాన్ని మీరు కరెక్టుగా అర్థంచేసుకుని, ఈ రామ నవరాత్రులలో ఆ విధమైనటువంటి సాధనలు నేర్చుకోండి. మేము రామాయణాన్ని చదివేశాం కదా, రామాయణాన్ని పారాయణం చేస్తూనే ఉన్నాం కదా అంటున్నవాళ్లని చేసుకోనివ్వండి. కాని మనం రామాయణాన్ని సాధనాపరంగా చదవగలమా? ఒక్క సంవత్సరకాలంలో రామాయణ, మహాభారత భాగవతాలను మన జీవితంలో అనుభూతులుగా, ఎలా మార్చించుకోవాలి అనేది నేర్చుకోవడానికి బీజము వింశోత్తరీదశలో పడుతుంది. అంచేత జ్యోతిష్యశాస్త్రములో వింశోత్తరీదశని అలా అర్థంచేసుకోవడానికి ట్రైజేయండి. ఇప్పుడు మనం మాట్లాడుకున్నటువంటి ఆధ్యాత్మిక జ్యోతిర్విద్య, స్పిరిట్యువల్ అస్ట్రాలజీ ఎలాగ మనము ఉపయోగించుకోవాలో నేర్చుకుని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో ఏవిధంగా పాలుపంచుకోవచ్చు అనేది అవగాహన చేసుకోండి.



# EXTERNALISATION OF HEIRARCHY

# సూక్ష్మజగత్తులో వ్యవహరిస్తున్న విశ్వ పరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ

## జూలై 4, 1998న భూమిపై సప్తఋషుల అవతరణ

సప్తఋషులు భూమిమీద అవతరించే రోజు జూలై 4, 1998 ఇంకా చాలా రోజులు ఉంది లెండి. మనం ఏం తొందర పడక్కరలేదు. జూలై 4, 1998 అని గత 16 ఏళ్లు, 18 ఏళ్ళుగా మనం మాట్లాడుకుంటూనే ఉంటున్నాం. ఆ రోజు వచ్చేస్తోంది. ఆ ఋషులకి మనం ఎంత దగ్గరగా వెళ్ళగలిగామో మనకు తెలియదుకాని వాళ్ళ అవతరణ వచ్చేస్తోంది కనుక ఈ రెండు నెలల్లో అయినా ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేపట్టాలి. ఒక ప్రణాళికా బద్ధమైనటువంటి కార్యక్రమం చేపట్టాలి అనే భావన వచ్చింది అంటేనే మనం చాలా ముందుకి వచ్చాము. దాన్ని మర్చిపోకుండా ఈ రెండు, మూడు నెలల్లో మనం ఏ విధంగా ముందుకి వెళ్ళగలమో తెలుసుకోండి. జూలై 4వ తారీఖు అంటే పెద్ద దూరమేమిలేదు. ఈ రోజునుంచి ఈ కిరణాలవిద్య,. ఈ సూర్యకిరణాలు ఎలాగ మన జీవితంలోకి ప్రవేశిస్తున్నాయి, ప్రతీ రోజు రాత్రి మనల్ని ఎలా నిద్రపుచ్చుతున్నాయి, ఆ సూర్యకిరణాలే ఎలాగ మనల్ని మేలుకొల్పుతున్నాయి అనేది అర్థంచేసుకోండి. రెండు,మూడు సంవత్సరాల క్రిందట నాదగ్గరకి ఒక కేసు వచ్చింది. నాకు బాగా దగ్గరగా తెలిసున్నవాళ్ళ యొక్క భార్య నిద్రపోదు ఆవిడ. డాక్టర్ల దగ్గరకు వెళ్లారు. వాళ్ళు రకరకాల మందులు ఇచ్చారు, ఎలక్ట్రికల్ షాక్స్ ఇచ్చారు. అన్నీ ఇచ్చారు కాని, ఆవిడకి నిద్ర పట్టేదికాదు. చివరకు నాదగ్గరకు తీసుకు వస్తే నేను వేసిన మొదటి ప్రశ్న ఏమిటి అంటే "ఎందుకమ్మా నీకు నిద్రపట్టటంలేదు. ఏమిటి నీ బాధ చెప్పు" అని. "నాకు ఒకటే బాధ మాష్టారు, పడుకుంటాను. మెలకువరాకపోతే? అది ఆవిడ బాధ. యాక్చువల్‌గా జరిగిన సంఘటన అది. మెలకువ రాకపోతే? ఇప్పుడు మీకే ఎవడో చెప్పాడు అనుకోండి, పడుకుంటే జాగ్రత్త! రెండవరోజు నీకు మెలుకువ రాదు అంటే నాకు తెలిసినంతవరకు మనలో ఎవరం పడుకోం. సాధ్యమైనంతవరకు నిద్రపోకుండా ఉండటానికే ట్రై చేస్తాం. కాని మనకి, ఆవిడకీ తేడా ఏమిటి అంటే మెలకువ ఎలా వస్తుందో ఆవిడకి తెలియదు, మనకీ తెలియదు. కాని మనకి నమ్మకం ఎవడో ఒకడు ఉన్నాడులే, ఆ సూర్యలుంగారు. ఆయన ఒక విశిష్టమైన కిరణాలను ఉపయోగించి నిద్రలేపేస్తాడు, ఫర్వాలేదు అని.

మా తాతగారు ఎప్పుడూ ఒక ఉదాహరణ చెప్తూ ఉండేవారు. ఒక ఆవిడ కడుపుతో ఉందట. డెలివరీ డేట్స్ చాలా దగ్గరకి వచ్చాయట. రాత్రి పడుకునే ముందు వాళ్ళ అమ్మని అడిగిందట, అమ్మా నొప్పులొస్తే నన్ను లేపేయ్, లేకపోతే చాలా కష్టం అని. నొప్పులొస్తే వాళ్ల అమ్మ లేపాలా? ఈ సూర్యకిరణాలలో కూడా మనను మేల్కొల్పేటటువంటి కిరణాలు ఏమిటి? ఈ మెలకువ రెండురకాలు. ఈ భౌతికజగత్తులో మేల్కొలిపేటటువంటి శక్తినే, సూర్యకరణాలనే మీరు ఉపయోగించుకొనగలిగితే ఆధ్యాత్మికజగత్తులో కూడా అవి మిమ్మల్ని లేపుతాయి. అందుకే ఈ ఉదాహరణ చెప్పేది.

## ఖనిజ, వృక్ష, జంతు, మానవజగత్తుల్లోకి ప్రవేశింపచేస్తున్న నాలుగు కిరణాలు

పరిణామక్రమంలో భౌతికజగత్తులో మేలుకొలుపు సహజంగానే జరుగుతుంది. కాని ఆధ్యాత్మికజగత్తులో జరిగేటటువంటి మేలుకొలుపు, ఆ మేలుకొలుపు తెలపటానికి నాలుగు రహస్యమైనటువంటి సూత్రాలు భగవద్గీతలో చెప్తాడు. "చాతుర్వర్ణ్యం మయాసృష్టాం గుణకర్మ విభాగశః ఖనిజజగత్తులో మేలుకొల్పటానికి ఒక కిరణం పనిచేస్తూ ఉంటుంది. ఖనిజ జగత్తులోంచి వృక్షజగత్తులోకి మేలుకొల్పటానికి ఒక కిరణం పనిచేస్తూఉంటుంది. వృక్షజగత్తులోంచి-జంతువులజగత్తు, యానిమల్ జగత్తులోకి మార్పు చెందించటానికి ఇంకొక కిరణం పనిచేస్తూ ఉంటుంది. జంతువుల జగత్తులోంచి సహజ మానవీయస్థితిలోకి జరిగేటటువంటి మార్పుకు ఇంకొక కిరణం పనిచేస్తూ ఉంటుంది.

మనమందరం మనుష్యులంకాదు, జంతువులమే. దయగా ఉండి ప్రేమగా ఉండేటటువంటి వ్యక్తిని చూస్తే వాడిని మహాత్ముడు అంటాం. మనం ఎంత నీచస్థితికి దిగజారిపోయాము అంటే దయ అనేది మహాత్ముడి లక్షణం అని అనుకుంటున్నాం. మానవీయలక్షణం అది. ప్రేమగా ఉండటం అనేది మహాత్ములకు కాదు, మనిషికి ఉండాలి. అంటే

అతిసహజమైన మానవీయ లక్షణాలను మనం ఏమనుకుంటున్నాము అంటే మహాత్ముల లక్షణాలు అనుకుంటున్నాం. ఎంచేతంటే మనం జంతువుల స్థాయిలో ఉంటున్నాం కనక. శరీరం అయితే మనిషి శరీరం వచ్చిందికాని, మానవస్వభావం రాలేదు. అందుకే వేదాలలో కాని, మహాపురుషులుకాని "జంతూనాం నరజన్మ దుర్లభం" అన్నారు. అక్కడ మాత్రం విదేశీయులు మనం ఒక్కటే. "మాన్ ఈజ్ ఏ సోషల్ యానిమల్" అన్నారు. సామాజికంగా అంటే ఒక పది మంది కలిసి జీవించటానికి తగిన ఏర్పాట్లు చేసుకోగలిగేటటువంటి జంతువు అన్నారు. జంతువుస్థాయి నుంచి మనం ఎక్కువ ఎదగలేకపోతున్నాం. ఎంచేత? జంతువుకి ఉండేటటువంటి ప్రధానలక్షణం ఏంటి అంటే తనది అయినటువంటి వస్తువుని ఇంకొకళ్ళకి ఇవ్వలేదు అది. యుద్ధాలు చేస్తాయి, దెబ్బలాడతాయి. మనం అంతే కదా! స్వార్థంకోసం, ఈ భూమి నాది, ఈ దేశం నాది, లేకపోతే ఈ కుర్చీనాది అని దెబ్బలాడుకుంటూ ఉంటాం. లోక్‌సభలో వాళ్ళు కొట్టుకోవడం చూస్తూ ఉంటే భలే ఉంటుంది. నాకు భయం ఏమిటి అంటే రేపు వాళ్ళు కుర్చీల్లోంచి కదలకుండా యుద్ధం చేస్తారేమో అని. ఎంచేత అంటే కుర్చీలోంచి వెళ్ళిపోతే ఇంకొకడు కూర్చుంటాడేమో ఆకుర్చీలో. మరి మనం జంతువుల స్థాయినుంచి మానవీయస్థాయికి ఎదగడానికి కావలసిన శక్తి ఎక్కడనుండి వస్తోంది? సూర్యకిరణాలు. నాలుగు కిరణాల ప్రభావం మనమీద పనిచేస్తోంది. ఖనిజజగత్తులోకి ప్రవేశించిన కిరణం, వృక్షజగత్తులోకి ప్రవేశింపచేసే కిరణం, జంతువుల జగత్తులోకి ప్రవేశింపచేసే కిరణం, జంతువుల జగత్తునుంచి మానవీయస్థితికి ఎదిగించేటటువంటి కిరణం.

## వాక్కును మధ్యమా, పశ్యంతి, పరాజగత్తుల్లోకి తీసుకువెళ్తున్న మూడు కిరణాలు

ఇవి కాకుండా మనం ఉపయోగించుకునే ఇంకా మూడు కిరణాలు ఉన్నాయి. అప్పుడప్పుడు మనం మాట్లాడుకునేటటువంటి ఈ మాటలున్నాయే, వాక్‌శక్తి. దానికి మళ్ళా మూడు కిరణాలు పనిచేస్తూ ఉంటాయి.ఈ మూడు కిరణాలు ఏం చేస్తాయి అంటే వైఖరీజగత్తులో ఉన్నటువంటి వాక్‌ను మధ్యమాజగత్తులోకి, మధ్యమాజగత్తులో ఉన్నటువంటి వాక్‌ని, పరాజగత్తులోకి మారుస్తూ ఉంటాయి. ఇవి ఆ ఏడు కిరణాలు. "మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌టర్నలైజేషన్ ఆఫ్ హైరార్కీలో ఈ ఏడు కిరణాలగురించి వివరణ.తెలుసుకుని ఆ ఏడు కిరణాలు మీ జీవితంలోఎలా పనిచేస్తున్నాయి అనేది అర్థంచేసుకుని ఈ జ్ఞానాన్ని మీ చుట్టుప్రక్కల ఉన్నవాళ్ళకి ఇవ్వండి.

**FINANCE**

# ఆర్థిక విభాగము

## నాటుకోకుండా డబ్బు ఎలా వస్తుంది

డబ్బు ప్రస్తుతం మోస్ట్ ఇంపార్టెంట్ అయిపోయింది. మాస్టారు మీరు చాలా బాగా కబుర్లు చెబుతున్నారు, ఇదంతా బాగానే ఉంది. ఇదంతా మాకెందుకు? డబ్బు ఎలా వస్తుందో చెప్పండి మాస్టారు! డబ్బు రాదు. డబ్బుని మీరు క్రియేట్ చేసుకోవాలి. తనంతటతాను ఏదీ మొలకెత్తదు. ఒక విత్తనం మీరు నాటితే అదే డబ్బుగా మారుతుంది. డబ్బు అంటే అంతే కదా! విత్తనాలు ఎలా నాటుకోవాలో, జీవితం ఎలా జీవించాలో చెప్పకుండా విద్యావిధానం జరుగుతోంది గనుక డబ్బు సంపాదించలేకపోతున్నాం, ఉద్యోగాలు రావటంలేదు. అదే ఉద్యోగంలో పదివేలు సంపాదిస్తున్నవాళ్ళు ఉన్నారు, అదే ఉద్యోగంలో ఆరువందల రూపాయలు సంపాదిస్తున్న వాళ్ళు ఉన్నారు. ముఖ్యంగా టీచర్స్ ఉదాహరణ. ఎమ్మెస్సీ చదివి పి.హెచ్.డి చేయనటువంటి లెక్చరర్స్ చాలా మంది ఉన్నారు. వాళ్ళకి వచ్చే జీతంలో పదోవంతు జీతం కూడా రాని పి.హెచ్.డి చేసినటువటి వ్యక్తులు నాకు తెలుసు. కారణం ఏమిటి అంటే ఆ విద్య, నాటుకోవడం అనేది ఎలాగో చెప్పలేదు. డబ్బు ఎలాగ తయారుచేసుకోవాలో మనం చెప్పటంలేదు. కాని మనకి డబ్బుకావాలి. ఉత్తినే ఎలా వస్తుంది? పొలం దున్నకుండా పొలంలో ఉన్నటువంటి కలుపు మొక్కలను తీయకుండా, ఎరువులు వేయకుండా వాతావరణం నుంచి వచ్చేడటువంటి, భౌతికజగత్తు నుంచి వచ్చేటటువంటి విపత్తులకు ప్రొటెక్షన్ లేకుండా ధనం రావాలి, పంట రావాలి అంటే ఎలా పంట వస్తుంది? రాదు. పెళ్ళిళ్ళు అందుకే జరగటంలేదు.



## డబ్బే సర్వస్వం అయితే డబ్బున్న వాళ్ళంతా బాబాల దగ్గరకి ఎందుకు వెళ్తున్నట్టు?

కుటుంబవ్యవస్థ అనేటటువంటి అద్భుతమైనటువంటి ఒక వ్యవస్థని మనం సర్వనాశనం చేసుకున్నాం. కుటుంబంలో కంటే లాడ్జిలో ఉండటమే బెటరా? అసలు ఇంటికి రావాలని ఎవరికి అనిపించటంలేదు. ఇంటికొస్తే తలనొప్పిలేనాయే. ఇంట్లో ఎవరైనా మాట్లాడుకుంటూ ఉంటే, భార్యాభర్తలు మాట్లాడుకున్నా, తల్లిదండ్రులు మాట్లాడుకున్నా, ఇంట్లో ఎవరు మాట్లాడుకున్నా, దేనిచుట్టూ తిరుగుతోంది అంటే డబ్బు. డబ్బుంటే అన్ని సుఖాలు వస్తాయి అని. కాని డబ్బున్న వాళ్ళందరూ ఎందుకు బాబాల దగ్గరకి చేరతారో నాకు ఇంతవరకు అర్థంకాలేదు. డబ్బు యొక్క పరాకాష్ట చెందినటువంటి అమెరికాలో ఇప్పుడు హరేరామ, హరేకృష్ణ మూమెంట్స్ అవీ వస్తున్నాయి అంటే అర్థం ఏమిటి? ఫైనాన్స్, ఆ డబ్బుని ఎలా వినియోగించుకోవాలో, ఆ డబ్బుని ఎలా సృష్టించుకోవాలో, ఆ డబ్బుని ఎలా ఉపయోగించుకోవాలో, ఆ డబ్బుకి కావలసినటువంటి ఫ్యూచర్ ప్లాన్స్ అవీ కూడా ఈ ఆర్థికవనరుల విభాగములో మీరు చర్చించుకోండి.

**RELIGION**

# ధర్మ విభాగము

## స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః

స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః భగవద్గీతలో చాలా స్పష్టంగా చెప్తాడు. నీది అయినటువంటి ధర్మం ఎంత పాపభూయిష్టంగా నీకు కనిపించినా అదే చేయి. పరధర్మో భయావహః ఇతరుల యొక్క ధర్మాన్ని నువ్వు ఆచరణచేస్తే అది చాలా తప్పు. కాని మన ఆధ్యాత్మిక జగత్తులో చాలా తమాషా ఏంటి అంటే, ఒక గురువు ఒక శిష్యుడికి ఏదో సాధనా విధానం చెప్తే ఆ సాధనా విధానం అందరూ చేయటం మొదలు పెట్టేస్తారు. ఆ శిష్యుడికి ఎందుకు చెప్పాడో? వైజాగ్‌కి నౌఖరు వెళ్ళినట్టే. ఒకడు డాక్టరు దగ్గరకి వెళ్ళాడు. వాడికి డాక్టరు పారాసిటమాల్ ఇచ్చాడు. అంచేత అందరూ పారాసిటమాల్ వాడేయండి. మీ రోగం ఏమిటో, మీ బాధ ఏమిటో, మీరు ఏ సాధన చేసుకోవాలో తెలుసుకోవలసిన అవసరం లేదు అనేటటువంటి మూర్ఖత్వంలో ఉంది ఈనాటి ఆధ్యాత్మిక సాధన.

## ధర్మానికి మతానికి మధ్య ఉన్నటువంటి తేడా (అనుభూతి - నమ్మకము)

అసలు ధర్మం అంటే ఏమిటి? ధర్మానికి మతానికి ఉన్నటువంటి తేడా ఏమిటి? ఇప్పుడు మీకు ధర్మం అంటే ఏమిటో తెలియదు. మతం ఉంది అంతే. హిందూ మతం అంటే ఏమిటి? మీరు హిందువుగా ఆలోచిస్తున్నారు అంతే. ముస్లిం మతం అంటే ఏమిటి? ముస్లింగా ఆలోచిస్తున్నారు. మీకు నమ్మకం అంతే. అది అక్కడ ఉందా లేదా? తెలియదు. ఉదాహరణకి పునర్జన్మ. మనకందరికీ నమ్మకమే కదా! ఇది వరకు అనేక జన్మలు ఎత్తాం. మళ్ళా రాబోయే అనేక జన్మలున్నాయని నమ్మకమే. కాని మీ క్రిందటి జన్మ ఏమిటో మీకు తెలుసా? తెలియదు. అంచేత ధర్మం ఎలా అవుతుంది? మీ మతం అది. మీరు అనుకుంటున్నారు. ముస్లిం ఏమనుకుంటాడు, క్రిష్టియన్ ఏమనుకుంటాడు, నేను పుట్టను అనుకుంటాడు. చివరికి ఇద్దరూ ఒకటే. వాడు పుట్టను అనుకొని వాడి జీవితంలో ఏ విధమైనటువంటి మార్పులు లేవు. మళ్ళీ మళ్ళీ పుడతాం అనుకునేటటువంటి మనం కూడా వాళ్ళలాగే జీవిస్తున్నాం. నీకు కరెక్టుగా తెలిసి ఉంటే నీ ధర్మం, మనం మళ్లీ పునర్జన్మ ఎత్తుతాం, ఇదివరకు అనేక జన్మలు ఎత్తాం, మళ్ళీ రాబోయే జన్మలో రకరకాలైనటువంటి మార్పులు వస్తాయి, దానికి కావలసినటువంటి నియమాలు ఉన్నాయి అని మనకు తెలిసి ఉంటే మన జీవితాలు ఇలా ఎందుకుంటాయి? మనం హిందువులం కాదు. అనవసరంగా హిందువులు అని చెప్పకోకండి. పాఖండ నాశిని ధ్వజా అని చెప్పి గాయత్రీ మంత్రాన్ని అందరికీ అందజేయాలనే మొట్టమొదట ప్రయత్నం చేసినవాడు దయానంద సరస్వతి. 1875లో ఆర్యసమాజం మొదలు పెట్టాడు. మనందరం పాఖండులమే. ఎందుకంటే మీకు లేని నమ్మకాన్ని ఉందని చెప్తున్నారు మీరు.

## సుఖ దుఃఖాల మందులతో డా॥ భగవంతుడిగారి వైద్యం

భగవంతుడు సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వకరుణామూర్తి అని తెలిసాక నాకీ కష్టాన్ని తీసేయండి అని మీరెందుకు

అతన్ని అడుగుతారు. నేను మొన్న డాక్టరు దగ్గరకి వెళ్ళి ట్యూబ్ పెట్టించుకొన్నాను. తీసేయండి అంటే, తీసేస్తే ఇంజక్షన్ ఎలా ఇస్తాడు? వాడికి పదివేల రూపాయలు ఇచ్చి మరి గుప్పించుకుంటాం. ఇంకా లక్షా ఇరవై ఐదువేలు ఇచ్చుకుని ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకుంటాం. హాయిగా కోయించుకుంటాం. హాయిగా ఆ హృదయాన్నే కోయించుకుంటాం మనం. ఎందుకు? ఎందుకాకష్టం భరిస్తున్నాం. బ్రతుకుతామేమో అన్న ఆశ. అంతే కదా! ఆ సర్వజ్ఞుడైనటువంటి, ఆ సర్వ వ్యాపకుడు అయినటువంటి ఆ భగవంతుడు అలాగే చేస్తున్నాడేమో? మీ జీవితాలలో తీసుకు వచ్చేటటువంటి కష్టాలు కాని, సుఖాలుకాని ఎప్పుడు ఏంచేయాలో మీకంటే బాగా ఆయనకు తెలుసు. బాధగా ఉంటే చెప్పు బాధగా ఉంది, నొప్పి తగ్గటానికి మాత్ర ఏదైన ఉందా అని అడుగు. కానీ డాక్టర్ని ఆపరేషన్ చేయికాని, బాధ ఉండకూడదు. ఆపరేషన్ చేయికాని ఇది ఉండకూడదు, అది ఉండకూడదు అని అడిగితే ఆ డాక్టరు ఆపరేషన్ చెయ్యడు. అంచేత ఆ పాఖండం.

## భగవంతుడిని నౌకరుగా చూసే మూర్ఖత్వాన్ని వదులుకోండి

భగవంతుడున్నాడు ఎందుకు అంటే మీకు పెద్ద నౌకరుగా ఉండాలని మీ కోరిక. దయచేసి ఆ మూర్ఖత్వాన్ని ఇవాళనుంచి వదిలేసుకోండి. భగవంతుడు మీకు నౌకరు కాదు. నువు ఉన్నావా? ఉంటే ఈ పని చేయి అంటే భగవంతుడు ప్రూవ్ చేసుకోవాలన్నమాట. ఇప్పుడు, చీఫ్ మినిష్టరువు నీవేనా? నీవు చీఫ్ మినిష్టరవే అయితే నాకు ఈ ఉద్యోగం ఇప్పించు. నీవు ఇప్పించలేదు అంటే నిన్ను చీఫ్ మినిష్టర్‌గా గుర్తించను అన్నావనుకో ఏం చేస్తాడు చీఫ్ మినిష్టరు? గుర్తించకు అంటాడు. అంతేనా, అంతకంటే ఏమైనా చేయగలడా? ఏం చేయడు. నీ కోసం ఏం చేయడు. కాని అతనికి ఉపయోగపడే లెవెల్లో ఓటు బ్యాంక్‌గా నీవు మారావు అనుకో అప్పుడు అతనే నీ దగ్గరకు వస్తాడు. బాబూ కాస్త చూసుకో, కాస్త నన్ను కనిపెట్టి ఉండు అని. ఈ భౌతిక జగత్తులో ఉన్నటువంటి సింపుల్ కామన్‌సెన్స్ మనము ఆధ్యాత్మిక జగత్తులో ఉపయోగించుకోవటం లేదు. అంచేత హిందూ ధర్మం ఫాలో అయ్యేటటువంటి వ్యక్తులు ఏ విధమైనటువంటి ఆచరణ చేసుకోవాలో, ఏ విధమైనటువంటి అవగాహనతో ఉండాలో ముఖ్యంగా సూర్యవిద్య ,చంద్రవిద్య, అగ్నివిద్య గురించి ఈ 9 రోజులు డిస్కస్ చేసుకోండి.

## EDUCATION

## విద్యా విభాగము

### విద్యద్వారా ఈ ప్రపంచమంతా ఒకే కుటుంబం, సమ్యక్ మానవీయ సంబంధ బాంధవ్యాలు

ఎడ్యుకేషన్ ఎలా ఉండాలి, దానికి తగిన బాధ్యత మనం ఎలా స్వీకరించగలం అనేది ఈ విభాగంలో మనం నేర్చుకుంటాం. విద్య నేర్చుకోవడానికి రెండే కారణాలు, అవి మీరు నేర్చుకోగలిగితే ఈ ఋషి ప్రణాళిక అవతరణ కూటమిలో సదస్యులుగా ఉంటారు. అది నేర్చుకోలేకపోతే మళ్ళా పాఖండమే. మిమ్మల్ని మీరు ఎక్కడ మోసం చేసుకుంటున్నారో జాగ్రత్తగా గమనించుకోండి. ఆ మోసం మాత్రం ఇంక చేసుకోకండి. విద్య ఎందుకు చదువుకోవాలి? రెండింటికోసం. వసుధైక కుటుంబకమ్ "ఈ ప్రపంచమంతా కూడా ఒకే కుటుంబము," రెండు "సమ్యక్ మానవీయ సంబంధ బాంధవ్యాలు". ఆ విధంగా మనం పిల్లలకి చదువు చెప్పగలుగుతున్నామా? ఏం చెప్తాం, ప్రక్కవాడికి 85.6 మార్కులు వచ్చాయి, నీకు 80.2 మార్కులే వచ్చాయి. నీవు వెధవవు, నీవు ఎందుకూ పనికిరావు. నీవు చవట దద్దమ్మవి అని తిడుతూ ఉంటాం. తండ్రికి 80 శాతం వచ్చి ఉండవు. అసలు వాడి జీవితంలో 80 శాతం మార్కులు ఎప్పుడూ చూసి ఉండడు. కొడుకుని, పిల్లల్ని మాత్రం తిడతాడు. ఎందుకంటే ప్రక్కవాడికి వచ్చేశాయి అని. ప్రక్కవాడికి రాకపోతే ఫరవాలేదు, సంతోషం. మీరు చూసుకోండి మన మానసికస్థితి ఎంత దౌర్భాగ్యస్థితిలో ఉంటుంది అంటే మనకి రాక పోయినా ఫరవాలేదు కాని ప్రక్కవాడికి మాత్రం రాకూడదు. పురాణాల్లో కథలు చెప్తాం కదా. నాకు ఒక కన్ను తీసేయి. ఎందుకు? ప్రక్కవాడికి రెండు కళ్లూ పోతాయి కనుక. నేను సుఖపడి ఎదుటివాడు కూడా సుఖంగా ఉండాలి అనే కోరిక లేదు. ఎదుటి వాడు సుఖంగా ఉన్నాడు అనే దుగ్ధ తప్ప లేకపోతే మనకు ఉన్నటువంటి అనేక కోరికలకి ప్రాణం ఉండదు. ఎదుటింట్లో వాడికి ఉన్నాయి కనక ఆ కోరికలు మనకు వస్తాయి తప్ప రెండు పూటలా తినగలం. కట్టుకోవటానికి బట్టలున్నాయి. ఉండటానికి నీడ వుంది. ఇంకా కోరికల లిస్టు పెంచుకుని, ప్రక్కవాళ్ళతో పోల్చుకుని, నీవలా



పోల్చుకుంటూ వెళితే ఎక్కడికి వెళ్తాం మనం? ఆ పోలికలకు అంతేది? అందుచేత 'వసుధైక కుటుంబకమ్" ప్రపంచమంతా కూడా ఒకే కుటుంబము, మన మందరమూ కూడా ఒకే కుటుంబసభ్యులము. ఆ కుటుంబ సభ్యత్వానికి కావలసినటువంటి విద్య ఎలా ఉండాలి? ఆ విద్యకి ఒకే ఒక లక్షణం చెప్పుకుంటాం. రైట్ హ్యూమన్ రిలేషన్‌షిప్, సమ్యక్ మానవీయ సంబంధ బాంధవ్యాలు. ఈ సంబంధ బాంధవ్యాలు కరెక్టుగా లేవు. ఆ మానవీయ సంబంధ బాంధవ్యాలను కర్మసిద్ధాంతంతో జోడించి మనం ఎలా జీవించాలో నేర్చుకుంటు ఆలోచనల యొక్క శక్తి, ఆలోచనలను ధ్యానంతో కలిపి జోడించి ఎలా ఉపయోగించుకోగలమో నేర్చుకుని ఆరోగ్య విభాగానికి వెళదాం.

## HEALTH

## వైద్య విభాగము

### భవిష్యత్ వైద్య విధానము

ఈనాడు ఉన్నటువంటి అనేక రకాలైనటువంటి రోగాలకి ముఖ్యమైనటువంటి కారణము అన్నమయకోశం దెబ్బతినటం. అన్నమయకోశము అంటే మన స్థూలశరీరం మీద ఒక కవచంలా ఆవరించుకుని ఉంటుంది. రాబోయే రెండు సంవత్సరాలలో అన్నమయకోశము యొక్క ఉనికి, దాన్ని ఎలా ట్రీట్ చేయాలి అనేది డాక్టర్లు అందరూ కూడా గమనించుకుని, వాళ్లు ట్రీట్‌మెంట్ స్థూలశరీరానికి కాకుండా అన్నమయకోశానికి చేస్తారు అని ఒక భవిష్యత్‌వాణి ఉంది. దానికి కావలసినటువంటి పునాది ఈ తొమ్మిది రోజులలో పడాలి. మనము స్థూలశరీరం మాత్రమే కాదు. అనేక కోశాలు ఉన్నప్పటికి కూడా మనం చాలా సులభంగా మొట్టమెదట ముట్టుకోగలిగినటువంటి కోశము ఈ అన్నమయకోశము కనుక ఈ అన్నమయకోవము యొక్క లక్షణాలు, ఈ అన్నమయకోశము నుంచి ప్రాణమయకోశము, మనోమయకోశంలోకి ఎలా వెళ్తారు అనేది ఈ విభాగంలో చదువుకుంటాం.

## YAGNAS

## యజ్ఞ విభాగము

### జపయజ్ఞము, యజ్ఞవిధానముద్వారా ఆహార సమస్య నివారణ

యజ్ఞానాం జపయజ్ఞోస్మి. యజ్ఞాలలో సార్వభౌతికమౌనటువంటి, యజ్ఞాలలో సార్వభౌమత్వము వహించగలిగేటటువంటిది, యజ్ఞాలకు చక్రవర్తి అయ్యేటటువంటిది అయిన యజ్ఞము జపయజ్ఞము అని శ్రీకృష్ణుడు చెప్తూ ఉంటే ఒకటవ క్లాసు పిల్లలు, ఎల్.కే.జీ. యు.కే.జి. పిల్లలు చేయాల్సినటువంటి యజ్ఞవిద్యను మనం పట్టుకుని ఇంకా వ్రేళ్ళాడుతున్నాం. ఆ యజ్ఞవిద్యని మరియు జపయజ్ఞము కూడా యజ్ఞం ఎలా అవుతుందో తెలియజేయటానికి కావలసినటువంటి కార్యక్రమాలు ఈ యజ్ఞవిద్యలో మీకు నేర్పబడతాయి. ముఖ్యంగా గాయత్రీమంత్రంతో చేసేటటువంటి వాజపేయయజ్ఞాలు, దీపయజ్ఞాలు, యుగయజ్ఞాలు, మహాకాలయజ్ఞాలు మనం చేస్తున్నాం. దాని తరువాత నరమేధము, సర్వమేధము, అశ్వమేధముగా మారేటటువంటి యజ్ఞం ఎలా ఉంటుందో దాని గురించి కూడా మనం అవగాహన చేసుకోవాలి.

దీని తరువాత మాల్ న్యూట్రిషన్, ఆహార సమస్య. ఇప్పుడు పిల్లలకి ఆహార సమస్య పెద్ద సమస్య అయి కూర్చుంది. మాష్టారూ మా పిల్లవాడు తినటం లేదు. వాడు ఏం తినాలి, కారం తినాలి. ఆవకాయ తింటంలేదు కదా అందుకు. వీళ్ళు పెట్టే ఆ పిచ్చి పిచ్చి తిళ్ళు వాడు తింటంలేదు. వాడు పాలు త్రాగుతాడా? పాలు త్రాగుతాడు. పాలు మాత్రం ఇవ్వమండి, మేము ఆవకాయ పెట్టాలకుంటున్నాం కదా! పాలెందుకు ఇస్తాం. చాలా మంది తల్లులు వచ్చి నన్ను అడిగేది ఇదే. నాకు చాలా జాలి వేస్తుంది. తల్లి మీద జాలి పడాలో, పిల్లవాడి మీద జాలి పడాలో? నేను పాలే త్రాగుతాను, పళ్ళే తింటాను, నేను ఆరోగ్యంగా ఉంటాను మొర్రో అని పాపం వాడు అంటాడు. నీవు ఆరోగ్యంగా ఉంటావా? ఆయ్‌ఁ. తిండి తినటం లేదు. ఏం తిండి తినాలో? ఎలాంటి తిండి తినాలో? ఆ మాల్ న్యూట్రిషన్ యజ్ఞం ద్వారా ఎలా సవరించవచ్చో అనేది

ఈ తొమ్మిది రోజులలో నేర్చుకుని స్లమ్ ఏరియాలో ఆహార సమస్య ఉన్నటువంటి, ఆహారం సమానంగా పొందటంలేనటువంటి పిల్లలు, వాళ్లు ఎక్కడెక్కడ, స్లం ఏరియాలో అంటే తెలిసింది కదా! అక్కడికి వెళ్ళి మీరు ఈ యజ్ఞ ప్రక్రియ ద్వారా వాళ్ళకి తగిన ఆహారాన్ని అందజేయగలిగితే యజ్ఞం ఎంత గొప్పదో మనం తెలియజేసిన వాళ్ళం అవుతాం. యజ్ఞం యొక్క గొప్పతనాన్ని చెప్పటానికి ఒక కథ చెపుతూ ఉంటాం. ఒక తండ్రి తన కొడుకులకి నాలుగు అణాలు ఇచ్చాడట. ఒకడు బఠానీలు కొనుక్కొని తినేశాడు. ఒకడు గింజలు కొని నాటాడట. గింజలు కొని తెచ్చి నాటిన వాడిని మాత్రం తండ్రి మెచ్చుకున్నాడట. ఇంకొకడు నాలుగు అణాలతో హవన సామాగ్రి తీసుకొని వచ్చి యజ్ఞంలో వేశాడట. మనం ఏం చెప్తాం, ఆ యజ్ఞం వలన ఆ ఆహారమంతా విశ్వానికి వెళ్లిపోయింది అని కబుర్లు చెప్తాం. సంవత్సరాలు సంవత్సరాలు కబుర్లతో మీరు ఎంతవరకు అలా నటిస్తూ కూర్చుంటారు? ఆ ఆహారాన్ని పంపించండి విశ్వానికి. మీ అంతట మీరు ఈ ఆహార సమస్యను ఎదుర్కొని, యజ్ఞవిద్యద్వారా ఆహార సమస్యని ఎలా నివారించవచ్చో ప్రపంచానికి తెలియజేయండి. యజ్ఞాద్భవతి పర్జన్యః పర్జన్యాదన్న సంభవాః యజ్ఞం వలన పర్జన్యం వస్తుంది. పర్జన్యం వలన అన్నం వస్తుంది అని చెప్పటమే కాకుండా మీరు అది చేసి చూపించండి.

## SMALL SCALE INDUSTRIES

## చిన్న తరహా పరిశ్రమలు

పూర్వకాలంలో ప్రతి ఋషియొక్క ఆశ్రమమూ ఒక కుటీర పరిశ్రమే. ఆ కుటీర పరిశ్రమలలో వాళ్ళు ఏం చేశారు, ఏ విధమైనటువంటి కార్యక్రమాలు చేపట్టారు అన్నది ఆలోచించుకుంటూ ఈ దేశ కాల పరిస్థితులకు అనుగుణ్యంగా ఉన్నటువంటి కుటీర పరిశ్రమలు ఇమ్మీడియట్‌గా ఏర్పాటు చేద్దాం. మన కుటుంబాలలోనే కుటీరపరిశ్రమను మనం ఏదైనా ఏర్పాటు చేసుకోగలమా, తయారు చేసుకోగలమా అనేది ఆలోచిద్దాం. ఉద్యోగాలు దొరకటం కష్టంగాఉన్న ఈ కాలంలో ఉద్యోగాల వేట కోసం మీరు ఖర్చు పెట్టే డబ్బుని మదుపుగా పెడితే అప్లికేషన్‌కి, ఉద్యోగాలకి, టి.ఏ, డి.ఏ.లకి వెళ్ళిరావటానికి, మళ్ళా వాడికి లంచాలు ఇవ్వటానికి అయ్యే డబ్బుని మీరు బిజినెస్‌లో గనక పెట్టగలిగితే స్పిరిట్యుయల్ బిజినెస్ యొక్క నియమాలు తెలుసుని దానికి తగిన వాతావరణం నిర్మాణం చేసుకోగలిగితే చాలా మంచిది అని ప్రజలకు సలహా ఇవ్వండి. పిల్లవాడ్ని చదివించటానికి అయ్యే ఖర్చు, ఉద్యోగ ప్రయత్నాలలో అయ్యే ఖర్చు, ఉద్యోగాల్లో లంచం ఇవ్వటానికి అయ్యే ఖర్చు ఇదంతా కలుపుకుని ఆ డబ్బే, మదుపుగా పెట్టుకుంటే, అసలు ఆ డబ్బును వాడి పేరుతో బ్యాంక్‌లో వేస్తే దానిమీద వచ్చేటటువంటి వడ్డీతో వాడు తినగలడేమో అని నాకు చిన్న అనుమానం. ఆ విధంగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ గురించి ఆలోచించండి.

## HUMAN RESOURCES & ENVIRONMENTS

## మానవవనరులు మరియు పర్యావరణ విభాగములు

### కాలమే ధనము

వ్యక్తి యొక్క శక్తి మనం ఎప్పుడూ అనుభవంలోనికి తెచ్చుకోవటం లేదు. మ్యాన్ పవర్, మ్యాన్ అవర్స్. ఎనిమిది గంటలు టైము పనిచేస్తే ఒక రోజు పనిచేసినట్లు. 8 X 30 అంటే 240 గంటలు పనిచేస్తే ఒక నెల జీతం మీకు వస్తుంది. మనం రోజుకు ఎన్నిగంటలు వేస్టు చేస్తున్నామో చూసుకోండి. ఎన్ని నెలలు జీతము పోగొట్టుకొంటున్నామో దాన్ని బట్టి మీరు లెక్క వేసుకోండి. కాలాన్ని సద్వినియోగం చేసుకుంటే టైం ఈజ్ మని. కాలాన్ని మీరు ఎలా ఉపయోగించుకోగలరు అనేది మానవ వనరుల విభాగంలో డిస్కస్ చేసుకోండి.

### యజ్ఞీయ జీవనవిధానము ద్వారా పర్యావరణ సమస్య నివారణ

పర్యావరణ విభాగము. అనేక రకాలైన పర్యావరణ విభాగాలున్నాయి. మానవ శరీరంలో ఉన్న ఐదు కోశాలు కూడా



పర్యావరణాలే. మన శరీరంలో అయిదుకోశాలు ఎలా ఉన్నాయో అలాగే పృథ్వి మీద కూడా ఐదుకోశాలు ఉన్నాయి. వాటిని మనం అద్భుతంగా నాశనం చేసి పారేశాం. దాన్ని మనం ఎలాగ సవరించగలమో తొందరగా నిర్ణయాలు తీసుకోకపోతే, తొందరగా అంటే నెక్స్ట్ ఇయర్ చూద్దాంలెండి మాష్టారు అని కాదు. ఈ తొమ్మిది రోజులలో నిర్ణయాలు తీసుకొని యజ్ఞవిద్య, జపయజ్ఞాలు లాంటి అద్భుతమైన ఆయుధాలు మన చేతిలో ఉన్నాయి అని చెబుతూ పర్యావరణ విభాగానికి ఇంకొకళ్ళ సహాయం మీకు ఎందుకు? మనమే జాగ్రత్తగా ఆలోచించగలిగితే ఇక్కడ కూర్చున్న వాళ్ళే బయటవాళ్ళు కూడా అక్కరలేదు. ఇక్కడ కూర్చున్నవాళ్ళే ఆ పర్యావరణానికి, పర్యావరణంలో వచ్చిన దోషాలు నివారించటానికి మీరు కరెక్టుగా అవగాహన చేసుకుని లయబద్ధతతో సంఘటీకరణంతో, దేవపూజనంతో, యజ్ఞము అంటే ఇవేగా! దానము, సంఘటీకరణము, దేవపూజనముతో జీవించగలిగే ఆ వాతావరణాన్ని నిర్మిస్తే ఆ వాతావరణం సంపూర్ణ ప్రపంచానికి రక్షణాకవచంగా పని చేస్తుంది. దాని గురించి మీరు ఏమి చేయగలరు అనేది పర్యావరణ విభాగంలో మీరు పెట్టుకోండి.

### మీరు చేయగలిగే పెద్ద సహాయము

వేదాలు, ఇవంతా కలిపితే వచ్చేది వేదం అవుతుంది. ఈ విధంగా జీవించగలుగుతే, ఈ విధంగా జీవించి ఇతరులను జీవింపచేసేటటువంటి కళను గనుక మనం అభ్యసిస్తే ఆ వేదం ఎలా భూమి మీద అవతరిస్తుందో దానికి మనం ఏ విధమైనటువంటి సన్నాహాలు చేయగలగుతామో చేసుకుందాం. అదీ మన ఉద్దేశ్యం. ఇదీ మొత్తము తొమ్మిది రోజులలో చేయవలసినటువంటి మన కార్యక్రమము. అంచేత ఈ కార్యక్రమానికి మీరు ఏ విధమైనటువంటి తీవ్రత చూపిస్తారో అన్నది చాలా ముఖ్యం. ఇంక ఆ తీవ్రత సాధించటానికి నా ప్రయత్నాలు నేను తీవ్రంగా చేయదల్చుకున్నాను. నా ప్రయత్నంలో మీరేమైనా సహకరించగలిగితే చాలా మంచిది. చాలా ఆనందం. కాని మా అమ్మ నాకు ఒకటి చెబుతూ ఉండేది. బాబూ నువు వంటింటిలోకి రాకుండా ఉండటమే పెద్ద సహాయం అంటూ ఉండేది. నాక్కూడా ఒకవేళ మీరు సహాయపడలేకపోతే అడ్డు తగలకుండా ఉండటము మీరు నాకు చేయగలిగేటటువంటి పెద్ద సహాయము. దాన్ని మనస్సులో గుర్తుపెట్టుకోండి. - స్వస్తి -


**మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సందేశాలను ప్రపంచానికి అందిస్తున్న ఈ క్రింది మాస పత్రికలకు చందాదారులుగా చేరి, మీ బంధుమిత్రులను కూడా చందాదారులుగా చేర్పించి స్వర్ణయుగ ఆగమన ప్రయత్నాలకు భాగస్వాములు కండి.**

**Cosmic Vision**

(English Monthly)



Subcribe now to Cosmic Vision. Understand the Divine plan. Become a Co-worker along with Mastersand Angles. Understand the laws of nature.

**Annual Subscription: Rs.120/-**

By Cheque / D.D. to
**Mr. Srikara Murthy,**
Sapta Rishi Publishing House,
Geetha Nivas, Behind : Hindu College,
**GUNTUR**. Ph : 225822

**యుగసంధి ప్రబోధం**

(తెలుగు మాసపత్రిక)



ఈ యుగసంధి సమయంలో అమలు జరుగవలసిన దైవీ ప్రణాళికలు, జరుగుతున్న కార్యక్రమాలు అర్థము చేసుకొనుటకు, వీటిలో భాగస్వామ్యము వహించుటకు యుగసంధి ప్రబోధం పత్రికకు చందాదారులుగా చేరండి.
సంవత్సర చందా : రు.36/-

మనియార్డరు ద్వారా :
**I. విజయభాస్కర రెడ్డి,**
ఎడిటర్, యుగసంధి ప్రబోధం,
**అడ్డరోడ్**, సంతమాగులూరు P.O.& M.
ప్రకాశం జిల్లా 523 302

## కొంచెం ప్రమాదంతో కూడుకున్న సాధనా పద్ధతి

24 గంటలూ సాధన ప్రవృత్తిలో ఉంటాం. అది గుర్తుంచుకోండి. ఈ సాధన ప్రవృత్తిలో మీరు నేర్చుకోవలసినది ఏమిటీ అంటే మనం మంత్రజపం చేస్తున్నాం. మంత్రజపం మీరు చేస్తున్నారు. మీరు ఎంత మంత్రజపం చేసినా ఫలితాలు రావు. మంత్రజపం చేయటానికి ఒక విశిష్టమైనటువంటి సాధనా పద్ధతి ఉంది. ఆ సాధనా పద్ధతి కొంచెం ప్రమాదంతో కూడి ఉన్నటువంటి పద్ధతి. ఎందుకు అంటే ఆ హై ఎనర్జీ ఓల్టేజ్ తో పని చేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండకపోతే వచ్చేటటువంటి అనర్థాలే జరుగుతాయి. కాని మీరు జాగ్రత్తగా చేసుకుంటారు అన్న కండిషన్‌తో ఈ టెక్నిక్‌ను మీరు నేర్చుకోండి. ఈ టెక్నిక్ మీరు నిజంగా ఆచరణలో పెట్టే హక్కు ఎప్పుడుంటుంది అంటే కనీసం కొన్ని లక్షణాలు మీరు ఈ క్షణం నుంచి అలవాటు చేసుకోవాలి.

## మొదటి నియమం - వాక్కుతో ఇతరుల్ని బాధపెట్టకండి

మొట్టమొదట చేసుకోవాల్సిన అలవాటు ఏమిటీ అంటే వాక్కుతో ఇతరులను బాధపెట్టేటటువంట లక్షణం పోవాలి. అది ఉన్నవాళ్ళు కనుక ఇప్పుడు నేను చెప్పబోయే ధ్యాన పద్ధతి చేస్తే రిటన్ అయి వస్తుంది. భీష్ముడు అంపశయ్యమీద పడుకోవటం అంటే అంతే. ఆ పరిస్థితుల్ని కలుగజేస్తుంది. సైలెన్సర్ తీసేసి మీరు మోటార్ సైకిల్ నడిపారు అనుకోండి, అటు రోడ్డు మీద వాళ్ళకూ చికాకు, ఆ చప్పుడుతో ముందు మీకు కూడా చికాకే. అందుచేత సాధ్యమైనంత వరకు మౌనము అంటున్నాను నేను. కాని బయట మీ స్నేహితులు గాని ఎవరైనా కాని మాట్లాడుతూవుంటే నేను మౌనంగా ఉన్నాను కాబట్టి నీవు మాట్లాడకు అన్నావనుకో అది ఇంకా ఘోరం. వాళ్ళను బాధపెట్టిన వాళ్ళు అయ్యారు మీరు. ఒకసారి యస్ అనో నో అనో ఏదో ఒకటి చెప్పి అతనికి అర్థమయ్యేటట్లు చెప్పి మీరు మౌనం పాటించండి. కాని నేను మౌనంగా ఉన్నాను అని చెప్పి భీష్మించేసుకుని, అవసరమైనప్పుడు ఒక మాటతో అయిపోయేదానికి మీరు రకరకాల సంజ్ఞలు అవి చేసి ఈ.టీ.వీ.లో చూస్తూ ఉంటారు కదా! మనసులో మాటేదో. డైరెక్ట్‌గా చెప్పేస్తే సరిపోతుంది. చెప్పదలుచుకున్నది చాలా క్లుప్తంగా చెప్పండి. అది ఫస్ట్ పాయింట్.

## రెండవ నియమం - ఎదుటివారిలో లోపాన్ని చూడకండి

రెండవది ఏమిటీ అంటే 'నింద' ఎట్టి పరిస్థితులలోనూ రానివ్వకండి. మనస్సులో కూడా రానివ్వకండి. ఎదుటివాళ్ళను అంచనా వేయకండి. వాళ్ళు సాధనలు చేయటం లేదు, వీళ్ళు అది చేయటం లేదు, వాళ్ళేం చేస్తున్నారు మొదలైనవి మనస్సులోకి రానివ్వకండి. ఇప్పుడు నేను చెప్పబోయే ధ్యానం మీరు చేయదల్చుకుంటే అసలు క్రిటిసిజమ్ ఈవెన్ ఇన్ డ్రీమ్స్, జ్వాలాకూల్ మహర్షి వ్రాస్తాడు. అసలు ఇతరులలోని తప్పులు మీరు చూడవద్దు. అసలు గురువుగారు అయితే చాలా స్పష్టంగా ఏం చెప్తారూ అంటే ఇతరులలోని తప్పు మీకు ఎందుకు కనిపిస్తోంది అంటే ఆ తప్పు మీరు చేస్తున్నారు కనుక. లేకపోతే అసలు ఆ తప్పు మీకు కనిపించదు.

చాలాసార్లు ఒక ఉదాహరణ చెప్తూ ఉంటారు గురువుగారు. ఒక దొంగాడు వచ్చి ఇక్కడ కూర్చున్నాడు. ఒక పోలీస్‌వాడు అలా వెళ్తూఉంటాడు. మీకూ, నాకూ ఏమీ అవదు. వాడికి మాత్రం బి.పి. రైజ్ అవుతుంది. వాడికోసం వస్తున్నాడేమో, వాడ్ని పట్టుకుంటాడేమో అని ఆ దొంగ అనుకుంటూ ఉంటాడు. అంటే పోలీస్‌లో ఉన్నటువంటి ఆ పోలీస్ ప్రవృత్తి వాడికి ఎందుకు కనిపించింది? వాడేదో చేశాడు దానిని ఎగినెస్ట్‌గా. అలాగే ఎదుటివాడిలో మీకు ఏ లోపము కనిపించినా ఖచ్చితంగా ఆ లోపం మీలో ఉందనే అర్థం. అందులో మీరేమి అపోహపడకండి. నాలో ఏ లోపం లేదు అంటే ఖచ్చితంగా అన్ని లోపాలూ ఉన్నాయనే అర్థం. ఇది జ్వాలాకూల్ మహర్షి ఇచ్చేటటువంటి ఈక్వేషన్స్.

అ. అంచేత ఎట్టి పరిస్థితులలోనూ గూడా ఎదుటివాళ్ళలో లోపం కనిపిస్తే మీలో ఆ లోపం గమనించుకోండి. లోపం సరిదిద్దుకోండి తప్ప ఎదుటివాళ్ళ లోపాన్ని మీరు సరిదిద్దలేరు. ఇన్ని న్యాయస్థానాలు ఉన్నాయి, ఇంత పోలీస్ ఫోర్స్ వుంది, ఇంత మంది అవిభావుకులున్నారు, ఇంతమందిమి ఉన్నాం. అందరమూ ఎవరో ఒకళ్ళకు పేరెంట్స్‌మే కదా! ఇంతమంది ఋషులు పుట్టారు. ఎవర్ని మార్చగలిగారు? ఇంకొకరిని మార్చేయగలమని మీకు ఎందుకు ఆ తాపత్రయం.



## ఎదుటివారిని కాదు - మనం మారుదాం

మరి ఇదంతా ఏమిటి మాష్టారు? కూటమి, కలెక్షన్. ఒకే భావన కలవాళ్ళు మీలో ఉన్నటువంటివి, నాలో ఉన్నటువంటివి మనం మాట్లాడుకుని చర్చించుకుంటే తొందరగా ముందుకు వెళ్ళగలుగుతాము. ఇప్పుడు ఇన్ని విషయాలు మాట్లాడుకుంటున్నాం కదా!ఇవి మనంతట మనం చదువుకోవాలి అంటే కొన్ని సంవత్సరాలు పడుతుంది. ముందు ఆ బుక్స్ దొరకవు. అంచేత ఇక్కడ చెప్పబడుతున్న విషయాలను మీరు చాలా సీరియస్‌గా అండర్‌లైన్ చేసుకుని, అర్థం చేసుకోండి. ఇదంతా ఏ ఉద్దేశ్యంతో చెబుతున్నానో అర్థమయింది కదా! ఇతరులను మార్చటం కోసం మనం ఇక్కడ లేము. భూమి మీద స్వర్గం తీసుకురావటానికి మనం ఇక్కడ కూర్చోలేదు. మనం మారటానికి కూర్చున్నాం. మనలో ఆ మార్పు వస్తే పృథ్విలో ఆటోమేటిక్‌గా ఆ మార్పు వస్తుంది. మనలో ఆ చల్లదనం ఉంటే మనల్ని ముట్టుకున్న వాళ్ళందరికి చల్లదనం ఉంటుంది. అంతే కదా! మనలో వేడి ఉంటే. మనల్ని ముట్టుకున్న వాళ్ళందరికి ఆ వేడి వస్తుంది.అంతే తప్ప వాళ్ళకి మీరు ఎంత దగ్గరవాళ్ళయినా సరే. ఎంత ఆత్మబంధువులయినా సరే డోన్ట్ కోచ్. చెప్పండి ఇలా చేస్తున్నాం. ఇలా చేస్తే బాగుంటుందేమో అని చెప్పండి. అది వేరే విషయం. చెప్పడం వేరు. ఇప్పుడు సేల్స్ రిప్రెజెంటేటివ్స్ వాళ్ళు వస్తారు. మీరు కొనండి అంటారు. ఇదంటారు. అదంటారు. ఛ ఛ టైం లేదు పో పో అన్నా వినండి, చూడండి సార్ అంటారు. కొనకపోయినా వాళ్ళేం అనరు అని మనకూ తెలుసు. డిమాన్‌స్ట్రేట్ చేస్తాం చూడండి అంటారు. ఆ సేల్స్ యాస్పెక్ట్‌లో మీరు చెప్పవచ్చుగాని, అంటే అమ్మటం అవీ అందరికి చెప్పమని కాదు నేను చెప్పేది. ఆ భావన పంచుకోండి. కానీ ఎదుటివాడు మీరు చెప్పినట్టే వినాలి అనేటటువంటి ఖచ్చితమైనటువంటి డిక్టేటర్‌షిప్ మాత్రం వద్దు. క్రిటిసిజమ్ వద్దు. తప్పులు ఎన్న వద్దు. వాక్కును దురుపయోగం చేసుకోకండి.

## వాక్కుగా మారకముందు ఉన్న స్థితిలోనుంచి మంత్రోచ్చారణ

ఇప్పుడు ఆ మంత్రోచ్చారణ కాని, ఆదిత్య స్తోత్రం కాని, రామరక్షా స్తోత్రం కాని ఎలా చదవాలో అర్థం చేసుకోండి. మనం ఏదైనా మంత్రం ఉచ్చరిస్తే వాక్కురూపంలో బయటకు వస్తోంది కదా! ఇది వాక్కురూపంలో రాక ముందు మనలో ఎక్కడో ఆవిర్భవిస్తుంది. అది ఒక బుడగలాగ ఆవిర్భవిస్తుంది. ఇప్పుడు నీరు మరుగుతున్నప్పుడు క్రిందన ఒక చిన్న బుడగ తయారవుతుంది. పైకి వచ్చాక బుడగ బరస్ట్ అవుతుంది. ఆ బరస్ట్ అయింది వాక్కు అనుకుంటే ఆ క్రింద నున్నది బుడగ. ఆ బుడగ కంటె ముందున్న స్థితిలో మీరు ఉండి ఆ వాక్కును ఉచ్చరించగలరా? ఒక్కసారి కళ్ళుమూసుకోండి, ఎలా చేస్తామో చూద్దాం. 'రాం,' ఉగాది. ఆ రాముడి యొక్క శక్తిని, 'రాం' అంటే మేము రామభక్తులం కాదు అంటారేమో! ఆ రాముడు గురించి మనం అనటంలేదు. రామ అనేటటువంటి శక్తిని గూర్చి మాట్లాడుతున్నాం. అగ్ని బీజము గురించి మాట్లాడుతున్నాము, ఆ అగ్ని బీజం, 'రాం' అనేటటువంటి శబ్దము మీరు ఉచ్చారణ చేయండి. నోటితో కాదు. మీరు ఉచ్చారణ చేయకండి. ఈ శరీరము మీది. ఈ మనస్సు మీది. మీరు కాదు, మీరైన అసలయిన స్థితి ఇంకొకటి ఉంది. అక్కడ నుంచి ఉచ్చారణ చేయటానికి ట్రై చేయండి. పైకి అనకండి. ఇంక ఆ సముద్ర అంతరాలలోంచి ఆ నీటి బుడగ పైకి ఆ లోపల నుంచి ఎలా వస్తుందో అలాగ 'రాం' 'రాం' 'రాం.' నోటితో అనకండి, నాలుక కదపకండి. ఇకనుంచి స్తోత్రాలు చదివినా అలాగే చదువుతాం. ఆ మానసిక స్థితిలో చదువుతాం. ఎందుకు ఆ మానసిక స్థితి గురించి చెబుతున్నాను? మెల్లిగా కళ్ళు తెరవండి.

## అనాహతనాదాన్ని పట్టుకోండి

కొంచెం అర్థం అయింది కదా ఎలా ఉచ్చారణ చేయాలో. మీరు చేయరు ఉచ్చారణ. వింటారు. ఎలా వింటారు? బయటనుంచి ఎవరైనా మాట్లాడితే మన చెవులమీద ఆ శబ్దము యొక్క స్ట్రైకింగ్ ఆహతము అంటాం, ఆ దెబ్బని. ఇలా ఇలా మన చెవులు యొక్క డ్రమ్స్ మీద స్ట్రైకింగ్ వస్తుంది. ఇప్పుడు మీరు ఉచ్చారణ చేస్తున్నటువంటిది నో స్ట్రైకింగ్. మీ ఇయర్ మీద ఏ స్ట్రైకింగ్ పడటం లేదు. మీ లోపల నుంచి వస్తోంది. అందుకని దాని పేరు ఏం చెప్తాము అంటే అనాహతము, అనాహతనాదము అని చెప్తాము. ఈ అనాహత నాధాన్ని కనుక మీరు పట్టుకోగలిగితే ఆ అనాహత నాదమే అంతా చేసుకుంటూ పోతుంది. ఇది డైరెక్ట్‌గా అందచేద్దామని సి.వి.వి. మొత్తము ప్లాన్. అంచేత మీరు ఏమీ అనకండి. సి.వి.వి. అని కూర్చోండి! అంతా అనాహత నాదమే చేసుకుంటూ పోతుంది. చేసుకుంటూ పోతుంది, మీరు చేసుకోనిస్తే దాన్ని. అనాహత నాదము ఎప్పుడూ ఉంటుంది. కంటిన్యూయస్‌గా ఉంటుంది. దానికి స్టాపేజ్ అంటూ ఏమీ ఉండదు. అందుచేత ఆ యాంగిల్‌లో ఏ మంత్రాన్ని అయినా చేసుకోవచ్చు మీరు.

## మానవ శరీరంలో 'రామ్' అవతరణ సాధ్యమే

కాని ఇప్పుడు రాం అనే మంత్రాన్ని ఎందుకు చెప్పామంటే వాల్మీకికి ఒక డౌట్ వచ్చింది. అద్భుతమైనటువంటి దైవీ లక్షణాలు కలిగినటువంటి వ్యక్తి మానవ జీవితము, మానవ శరీరము ధరించగలడా? అతని ఉద్దేశ్యము ధరించలేడు అని. తమాషా ఏమిటీ అంటే అప్పుడే అదే డౌట్ నారదుడికి కూడా వచ్చింది. అనాహత నాదము అందరిలోనూ ఒకేసారి స్పందిస్తుంది అన్న దానికి రామాయణము చదివితే అర్థమవడానికి ఇది ఒక ఉదాహరణ. ఎందుకు మనము ఉగాది నుంచి ఈ తొమ్మిది రోజులు రామనవమిగా జరుపుకుంటాము అంటే ఈ క్రొత్త సంవత్సరములో కూడా మనము అనాహతనాదానికి, మనలో ఉన్నటువంటి ఆ పరమాత్మకి, మనలో ఉన్నటువంటి ఆ దైవీతత్వానికి లొంగిపోతున్నాను అనే సాధన ఈ తొమ్మిది రోజులలో చేస్తాము. ఇది ఇంక ఈ సంవత్సరము అంతా ఉంటుంది. నారదుడు బ్రహ్మ దగ్గరకు వెళ్ళి అడుగుతాడు. బ్రహ్మ రాముడు గురించి చెప్తాడు. నారదుడు క్రిందికి దిగి వస్తాడు. అంటే ఏమిటి? మనలో ఉన్నటువంటి ఆ బ్రహ్మలోకము సహస్రారము దగ్గరనుంచి వచ్చిన ఆ దైవీచేతన రాముడు లాంటి వ్యక్తి జీవించేఉన్నాడు మానవ శరీరంలో రాముని యొక్క అవతరణ సంభవమే అని చెప్తాడు.

## ఒక్క చిన్న సంఘటనలో మొత్తం రామాయణము

సంభవమే అని చెప్పాక ఒక సంఘటన జరుగుతుంది. రామాయణంలో ఒకే ఒక శ్లోకము మీరు గుర్తుంచుకోవాలి. మిగతా రామాయణం అంతా మనకి అనవసరం. నారదుడు గంగానదికి వెళతాడు. గంగానది వద్దనున్న తమసానది, రామాయణంలో ఉన్న మాటలవి. గంగానది ఒడ్డున ఉన్నటువంటి తమసానది క్షేత్రంలో భారద్వాజుడు అనేటటువంటి తన శిష్యునితో వెళతాడు. వెళ్ళి, ఇక్కడ బురదలేనటువంటి నీరు ఉంది. పవిత్రమైన హృదయాలు ఎలా నిర్మలంగా ఉంటాయో అలాంటి నిర్మలమైన నీరు ఉందని ఆ నీళ్ళలో మునుగుతాడు. మునిగి బట్టలు వేసుకుంటాడు. భారద్వాజుడు బట్టలిస్తాడు. జాగ్రత్తగా గమనించుకోండి. ఉగాదినాడు ఎందుకు బట్టలు వేసుకుంటామో జాగ్రత్తగా గమనించుకోండి. వాటికి ఆ రామాయణంలోనే అద్భుతమైన రహస్యాలున్నాయి. క్రొత్తబట్టలు వేసుకుని బయటకు వస్తాడు. రెండడుగులు వేస్తాడు. క్రౌంచ పక్షులు రెండు ఉన్నాయి. ప్రక్కనే ఒక బోయవాడు ఉంటాడు. బాణము వేసి మగపక్షిని కొట్టేస్తాడు. అది క్రింద పడుతుంది . ఆ ఒక చిన్న సంఘటన జరిగింది. అదే మొత్తము రామాయణము అంతా కూడా. ఆ క్షణంలో రామాయణం యొక్క భూత, భవిష్య వర్తమానాలు ఒక చిన్న సంఘటనలో పట్టుకున్నాడు. మళ్ళా ఏం లేదు. అదే సంఘటన, అదే శ్లోకం. మానిషాద ప్రతిష్ఠాంత్వం అగమః శాశ్వతీ సమాహాఃయత్ క్రౌంచ మిథునా దేహం అవధీ కామమోహితం. ఇది శ్లోకం. ఈ శ్లోకం అర్థం ఏమిటి అంటే ఓ నిషాదుడా! బోయవాడా! నీవు కామ మోహితులైనటువంటి పక్షుల్లో ఒక పక్షిని చంపేశావు కనుక నీ యొక్క కీర్తి శాశ్వతముగా ఉండదు. అది అర్థం. ఆ యొక్క చిన్న సంఘటన వాల్మీకి లాంటి మహర్షి చేతనత్వములో ఒక మహారామాయణంగా రూపుదిద్దుకొంది. ఎంత గొప్ప రామాయణంగా రూపు దాల్చింది అంటే యుగము మారిపోయినా ఇప్పటికీ కూడా ఆ విషయాన్ని మనం గుర్తు చేసుకుంటున్నాం. చిన్న సంఘటన. ఇలాగే మీరు ఇప్పుడు నేను చెప్పేటటువంటి ధ్యానాన్ని కనుక చేసుకుంటే, ఆ ఒక్క సంఘటనే, ఏ సంఘటన? శ్లోకం చెప్తోంది, బోయివాడా! నీవు కామ మోహితులైనటువంటి పక్షిని చంపావు కనుక నీ కీర్తి శాశ్వతముగా ఉండదు అని. దాన్ని రివర్స్‌లో కూడా చెప్తాం. ఈ రివర్స్‌లో కామ మోహితుడవై రాముని యొక్క భార్యను తీసుకుని వెళ్ళిపోయావు కనుక నీ కీర్తి శాశ్వతముగా ఉండదు అని రావణాసురునికి కూడా చెప్పినట్టు అయింది. అంతేకదా! అంచేత అది మీ దృష్టిని బట్టి ఉంటుంది. ఒక పిట్టను చంపాడా లేకపోతే రామాయణం జరిగిందా? ఒక చిన్న సంఘటనలోనే రామాయణం చూడగలిగేటటువంటి దృష్టి ఈ 'రాం' అనేటటువంటి శబ్దము మీకు ఇస్తుంది. ఆ శబ్దములో ఉంది, బీజంలో ఉంది. మహా వటవృక్షం ఎందులో ఉంది? ఒక చిన్న విత్తనంలో ఉంటుంది. అందుచేత వాక్ బీజాలను మనసులో నాటుకుంటు మనస్సులో నిరంతరమూ ఈ రామ నామమే చేసుకుంటూ శ్రీకృష్ణ చూద్దాం.

## అనేక రూపాలలో అహంకారము

మనము అనేక రకాలైన కొలతలు కొలుస్తూ ఉంటాం. ఎండ పడుతోంది, బాగా లేదు, పందిరి కింద ఉన్నాం. అంటే ఇక్కడ మనం ఏం చేస్తున్నాం?కొలుస్తున్నాం. దాన్ని మాత్రలు అంటాం. దేనితో అయితే కొలుస్తామో దాన్ని తన్మాత్ర అంటాం. ఇప్పుడు ఇది ఎందుకు చెప్పుకొచ్చాము అంటే శ్రీకృష్ణ చూసాం కనుక. అందులో మన సాధనకి చెప్పినవి చాలా చెప్తున్నాడు. సాధకునికి మొట్టమొదట అడ్డువచ్చేది ఏమిటీ అంటే అహంకారము. జాగ్రత్తగా అబ్జర్వ్ చేసుకోండి. అనేక



రూపాలలో అహంకారము వస్తూ ఉంటుంది. నా స్నేహితులు కొంతమంది ఉన్నారు. వాళ్ళకి అహంకారం వస్తుందేమో అని చెప్పి అసలు పన్లే చేయరు. ఎందుకు మాష్టారు మీరు పని చేయటంలేదు అని నేను వాళ్ళని అడిగితే, వాళ్ళు ఏం చెప్తారు అంటే మాష్టారు మేం చేస్తాం. పని చేస్తే మరి మాకు అహంకారం వస్తుంది కదా! అంటే అసలు పని చేయకుండానే అహంకారము వచ్చింది కదా! వస్తుంది అని అసలు పనే మానేశావ్. అలా మూర్ఖత్వం చేస్తూ ఉంటాం. **అహంకార రాహిత్యం అంటే ఏమిటి అంటే ప్రకృతిలో ఏ క్షణములో ఏది మనకు లభిస్తుందో దాన్ని స్వీకరించటమే** . ఇవాళ ప్రొద్దుట మీకు సదాశివ బ్రహ్మేంద్రస్వామి గురించి చెప్పాను కదా! ఏం చేశాడు, ఒక ఆసామి, మామూలు భూ ఆసామి ఏమయ్యా నీవు గొప్పతనం ప్రదర్శించుకోవాలా అన్నాడు.నేను తప్పు చేశాను అని అయనకి అర్థం అయింది. చేయి తలగడలా పెట్టుకుంటావా? ఒక యోగి ఏం చేశాడు అంటే చేయి తలక్రింద పెట్టుకుని పొలంలో పడుకున్నాడు. ఇద్దరు భూస్వాములు అక్కడికి వచ్చారు. వచ్చి భలే యోగిలేరా, ఈయనకి తలగడా కావలసి వచ్చిందా అని అన్నాడు. అంతే ఆ స్వామికి కొంచెం ఇరిటేషన్, ఉక్రోషం వచ్చి సత్యభామకు వచ్చినట్టే, ఆకాశంలో పడుకుంటాడు, ఇంత గొప్పకూడానా? ఆ గొప్పతనం చూపించుకోవాలా అని రెండవవాడు అంటాడు. ఆయన గబుక్కున ఆకాశం నుంచి క్రిందికి దిగి ఆయన కాళ్ళపై పడి నాకు నువ్వే గురువ్వి, నా అహంకారాన్ని నువ్వు కంట్రోల్ చేశావు అంటాడు. శంకరాచార్యుల వారి లైఫ్‌లో కూడా అదే వస్తుంది. ఒక ఛాండాలుడు నీవు ఎవరిని వెళ్ళిపోమంటున్నావు అని అడుగుతాడు. అతన్ని శివస్వరూపంగా భావించి శంకరాచార్యులవారు పూజిస్తారు. శివుడు ఆ స్వరూపంలో టెస్ట్ చేయడానికి ఏం రాలేదు. ఆ క్షణంలో శంకరాచార్యులువారు కూడా మరచిపోయారు. **ఆ సంస్కారాలు అంత తొందరగాపోవు**. ఎంత గొప్పయోగి **అయినా ఆ సంస్కారాలు అంత తొందరగా పోవు**. అది మీరు నేర్చుకోండి. **అహంకార రాహిత్యము లేకపోతే మీకు ప్రకృతి ఏ పాఠము** చెప్పలేదు. అర్థమయింది కదా! అహంకార రాహిత్యము, అహంకార రాహిత్యాన్ని కనుక చాలా జాగ్రత్తగా మీరు పెట్టుకోలేకపోతే ఆధ్యాత్మిక జగత్తులో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేరు. అహంకారము చాలా రూపాలుగా ఉంటుంది. మాష్టారు దగ్గరికి వెళ్ళాను, నన్ను పలకరించలేదు. లేకపోతే నన్నే పలకరించారు. అసలు నేను లేకపోతే మాష్టారుగారికి పనులు జరగవు. రకరకాలుగా ఉంటాయి. అసలు ఇవేమీ వద్దు. జరిగితే, చేయగలిగితే చేద్దాం.

## భౌతిక శరీరంతో పూర్వ జన్మల వాసనలు గుర్తించగలం

మనము **అహంకారాన్ని ఎలా కొలవగలుగుతామూ అంటే ఆకాశతత్వం ద్వారా కొలవగలుగుతాం**. జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఈ పదాన్ని. ఇప్పుడు నేను చెప్పేవాటిని జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అదే ధ్యానం అంటే. ఆకాశతత్వాన్ని కొలవటానికి వాక్కు తప్ప ఇంకో దారి లేదు. ఎంచేతంటే ఆకాశానికి శబ్దం తన్మాత్ర. ఈ పృథ్వీతత్వం వచ్చింది. పృథ్వీతత్వం అంటే ఏమిటి? ఈ భౌతికశరీరం. ఈ భౌతికశరీరం దేని వలన వస్తుంది మనకి? పూర్వజన్మ వాసనవలన వస్తుంది. అంచేత ఈ భౌతికశరీరాన్ని వాసనల పరంగా కనుక చూసుకోగలిగితే మీరు పూర్వజన్మలో ఏం చేశారో మీకే అర్థం అయిపోతుంది. ఈ వేళ్ళు పొడుగు దగ్గరనుంచి, వేళ్ళ మడతల దగ్గరనుంచి, మీరు పెట్టుకున్న ఉంగరాల రంగుల దగ్గరనుంచి, ఆ ఉంగరాలలో ఉన్నటువంటి పదార్థం దగ్గరనుంచి, మీ వేళ్ళ గీతలు, ఇవన్నీ కూడా పూర్వజన్మ వాసనలబట్టే ఏర్పడ్డాయి. ఇది భౌతికశరీరం కనుక పూర్వజన్మ వాసనలు ఎలా ఉన్నాయో మీ శరీరాన్ని బట్టి మీరు తెలుసుకోవచ్చు. అది పృథ్వీ తన్మాత్ర. దాన్ని సాముద్రికశాస్త్రంగా ఈ మధ్య ఏదో బాడీ లాంగ్వేజ్ అని క్రొత్తగా వస్తోంది. మనకు పూర్వము సాముద్రికశాస్త్రము బాగా ప్రచారంలో ఉండేది. వాల్మీకి రామాయణాన్ని చదివితే రాముడి యొక్క, సీత యొక్క శరీరాన్ని పట్టుకుని ఎంత సాముద్రికశాస్త్రం డెవలప్ చేశారో మనకు తెలుస్తుంది. అనేక చోట్ల సాముద్రిక శాస్త్రం వస్తుంది. అంగసాముద్రికం. అంచేత ఈ అంగసాముద్రికం కానీ, ఈ హస్తరేఖలు కానీ ఇవంతా మనకి ఏం చెప్తున్నాయి? పృథ్వీతత్వం గురించి చెప్తున్నాయి. మన వాసనలు ఎలా ఉంటాయో చెప్తున్నాయి. అక్కడ ఆస్ట్రాలజీ ఉపయోగపడుతుంది. ఇది మీకు ఎందుకు చెప్తున్నానూ అంటే ఇవన్నీ వేరు వేరు మినిస్ట్రీలు ఏం కాదు. ఇవంతా కూడా ఒకే రాశిచక్రము యొక్క పన్నెండు భాగాలు. అంచేత మీరు ఏదీ మిస్ అవ్వడానికి వీల్లేదు.

## యాజ్ ఎబౌ సో బిలో (As above so below)

మరి మాష్టారూ ఇదంతా మాకు ఎలా వస్తుంది అని చాలామంది నన్ను అడిగారు. నిరాశ చెందకండి. గాభరా పడకండి. ఇదంతా మీకు అందించటానికే ఈ ప్రయత్నాలంతా. కానీ సబ్జెక్ట్ ఎప్పుడూ కష్టంగానే ఉంటుంది. కథల్లాగా చెపితే బాగానే ఉంటుంది కానీ డెప్త్ లోకి వెళ్ళలేరు. ఎన్నాళ్ళని మీరు చిన్నపిల్లల్లాగే ఉంటారు? ఇవి నేర్చుకోవడానికి

ఇదివరకు మీకు ఎంత తెలుసు అన్నది ఇంపార్టెంట్ కాదు. ఏ.బి.సి.డి.ల దగ్గర నుంచి ఇక్కడ మీకు నేర్పించడానికి ప్రయత్నం చేస్తున్నాం. కానీ మీ వంతు సహకారం చాలా కావాలి. ఇప్పుడు నేను చెప్పాను అనుకోండి, వాసనలు అవీ మీకు అర్థంకావాలి. ఈ వాసనలను మీరు ఎలా గుర్తిస్తాము అని కంగారు పడకండి. రకరకాలుగా గుర్తించవచ్చు. సింపుల్ కామన్సెన్స్ ఏంటి అంటే ఇక్కడ ఏది ఉన్నదో అక్కడ పైన అదే ఉన్నది. పైన ఏం ఉందో క్రిందన అదే ఉన్నది. యాజ్ ఎబౌ సో బిలో (As above so below) అనేటటువంటి ఒక చిన్న సిద్ధాంతాన్ని గుర్తుంచుకోండి. బాహ్యజగత్తులో, మీ జీవితాలలో ఏం జరుగుతోందో అదే అందరి జీవితాల్లోనూ జరుగుతోంది. యోగులచరిత్ర చదివినా ఏమీ తేడాలు ఉండవు. పేర్లు మారతాయి అంతే. అందరూ సాధనలను చేసినవాళ్ళే. వాళ్ళందరికీ అహంకారము వచ్చే ఉంటుంది. ఎప్పుడో ఒకప్పుడు గురువు వాళ్ళని మొట్టిఉంటాడు. వాళ్ళందరూ చచ్చిపోయిన వాళ్ళను బ్రతికించారు. రకరకాల చమత్కారాలు చేశారు. వాళ్ళు చనిపోయేరోజు ముందే చెప్పారు. సమాధి అయిపోయారు. సమాధి అయిపోయిన తరువాత కూడా వారి పేర్లు మీరు తలచుకొంటే ఏమవుతుంది? ఆ వాక్శక్తి వల్ల పని జరుగుతోంది.

## వాక్కు ద్వారా ఆకాశతత్వాన్ని కొలవండి

ఆ వాక్శక్తి మీద మీరు కాన్సెన్ట్రేట్ చేయండి. ఇప్పుడు నేను చెప్తోన్న ఈ 15 నిమిషాల్లో నేను మీకు చెప్పేది అది. అది అవగాహన అవటానికి ఆ 'ఓం' అనే అక్షరం కానీ 'రాం' అనే అక్షరం కానీ మీరు ఉచ్చారణ చేస్తున్నప్పుడు ఆ శబ్దాన్ని వినండి. ఆ వాక్శక్తిని అర్థం చేసుకోండి. ఏ విధంగా అయితే వాసనలు కొలవ గలుగుతున్నామో, ఏవిధంగా అయితే రుచిని కొలవగలుగుతున్నామో, ఏవిధంగా అయితే రంగులను కొలవగలుగుతున్నామో, ఏ విధంగా అయితే స్పర్శను, వేడిని, చలువను కొలవగలుగుతున్నామో, వాక్శక్తి ద్వారా ఆకాశాన్ని మీరు కొలవగలుగుతే మీరు దేవతలు అయిపోతారు. ఎంచేతంటే జంతువుల వరకు వాసనలు, రుచి మొదలైనవన్నీ ఉన్నాయి. ఇప్పుడు నేను చెప్పినవన్నీ జంతువులూ చేయగలవు. వాసన చూడగలవు. ఒక్కొక్కసారి మనకంటే గూడా బాగా వాసన చూస్తాయి. మనకంటె ఎక్కువ రుచి పట్టుకోగలవు అవి. కొన్ని జంతువులు. అన్ని జంతువులూ కాదు. పాములూ అవి మనకంటె బాగా చూడగలవు. మనకంటె బాగా ఏడురంగుల్ని చూస్తాయి అవి. పాముల్ని మెడలో వేసుకోవడం, పాములు గురించి చెప్పడం ఎందుకు అంటె దృష్టి సమ్యక్‌గా ఉండాలి అని. పాముల్ని చూసి భయపడమని కాదు. పాములో ఉన్నటువంటి ఆ లక్షణం పట్టుకోవాలి. అలాగే పాములకు ఇంకొక విశేషం కూడా చెప్తాం, పాము చెవులు . పాము చెవులు అంటే అర్థం ఏమిటి? వాక్ ఇంద్రియం. అందుకని పాముని మెడలో వేసుకునేది. పాముని మెడలో వేసుకుంటే ఏం అవదు. ఇది దేన్ని సింబలైజ్ చేస్తుందో మీరు దాన్ని అర్థం చేసుకోండి.

## మనలో వాక్కు తప్ప మిగతావన్నీ ధర్మాన్ని పాటిస్తున్నాయి

ఇప్పుడు నేను చెప్పానే 'రాం', 'రాం', రాం' అనే మంత్రానికి సమస్సమ విభక్తాంగో, ప్రతి అంగము కూడా ఎంత ఉండాలో, ఎలా ఉండాలో అంతే ఉంటుంది. దాని తర్వాత రాముడికి ఇంకొక పేరు గూడా ఉంది. రామో విగ్రహవాన్ ధర్మః మూర్తి స్వరూపుము అయినటువంటి ధర్మము. మనలో ఒక్క మనస్సు తప్ప మిగతావి అన్నీ కూడా తమ ధర్మాన్ని కరక్ట్‌గా పాటిస్తున్నాయి. కడుపు నేను ఇవాళ్టినుంచి ఊపిరి పీల్చుకుంటాను అని అనదు. అలా అంటే చాలా ప్రమాదాలు వస్తాయి కదా! లంగ్స్ ఇవాళనుంచీ నేను అరుగుదల చేస్తాను అనదు. ఇక్కడ అన్నీ వాటి ధర్మాలను అవి పాటిస్తున్నాయి. రామో విగ్రహవాన్ ధర్మః ఏది ధర్మాన్ని పాటించటంలేదు అంటే వాక్కు. వాక్కు ఒకటే ధర్మాన్ని పాటించటం లేదు. అది అర్థం చేసుకోండి. వాల్మీకి రామాయణం మీరు జాగ్రత్తగా చదివితే అసలు రాముడు ఎక్కడా నోరువిప్పి మాట్లాడినట్టు ఎక్కువ occations లో ఉండవు. మొత్తం రామాయణంలో రెండో మూడో మాటలు మాట్లాడతాడు అంతే. అంటే మాట్లాడవద్దు అని నేను చెప్పటం లేదు. నేను ఏం చెప్తున్నాను అంటే ఆ మాటలు దూరాన్ని కొలవటానికి, ఆకాశతత్వాన్ని కొలవటానికి ఉపయోగపడాలి. మనం ఏ విధంగా అయితే మిగతా నాలుగు తత్వాలను కొలవగలుగుతున్నామో, పృథ్వీతత్వంలో ఏం కొలుస్తున్నాం? వాసనలు కొలుస్తున్నాం. తెలుస్తోంది కదా ఇది మంచి వాసన చెడు వాసన అనేది ఎక్కువ ఘాటైన వాసనగా ఉంది అని తెలుస్తోంది కదా! రుచి తెలుస్తోంది కదా! దృష్టి తెలుస్తోంది కదా! తన్మాత్రలు తెలుస్తున్నాయి కదా! స్పర్శ తెలుస్తోంది కదా! వాక్కును మీరు పట్టుకో గలుగుతున్నారా? మిగతా అన్నిటి లాగానే ఖచ్చితంగా ఈ వాక్కును మీరు పట్టుకోవటం ఎలా వస్తుంది అంటే ఇందాక నేను చెప్పినట్టు చేస్తే. అంచేత ఈ 'రాం' 'రాం' అంటున్నప్పుడు మీ శరీరంలో ఆ వాక్కు కొలతలు కొలుస్తోంది అనే భావన చేసుకోండి. చూస్కోండి ఏమవుతుందో అందుకే నేను చెప్పాను.



## 'రామ్' అంటే కష్టాలు రావడానికి కారణం

కానీ ఇక్కడ ఒక డేంజర్ ఉంది. ముందే చెప్పాను నేను. మీ శరీరంలో ఎక్కడయినా ఏదయినా గందరగోళం ఉంటే, ఆలోచనలలో గందరగోళం ఉంటే కొన్నివేల రెట్లు అవి పెరుగుతాయి. అందుకనే 'రాం' అనేసరికల్లా కష్టాలు వస్తాయి అని అంటారు. రాం అంటే రాం వల్ల కష్టాలేం రావటంలేదు. కష్టాలన్నీ నువ్వు ఇక్కడ దాచుకున్నావాయో. లోపల అంతా దుర్వాసన ఉంది. పైన సెంటు పూసుకున్నావు. షర్టు మీద సువాసన ఉంది బాగా. సర్టు తీసి ప్రక్కన పెట్టావు. లోపల దుర్వాసనలన్నీ బైటకి వస్తాయి. మనము చెయగలిగేది ఏమి లేదు. కానీ మీరు చాలా చెయగలిగేది ఏమిటి అంటే చెడు అంతా ఈ క్షణం నుంచి మీరు ఆపేసుకుంటే మరి ఇంక రాదు. ఏ క్షణంలో అయినా ఆపేసుకోవచ్చు. నేను ముళ్ళమీద నడుస్తున్నాను. ముళ్ళు గుచ్చుకోకుండా ఉండాలి అంటే ఆ క్షణంలో నేను ఏం చేయవచ్చు? ముళ్ళ ప్రక్కనుంచి వచ్చేయవచ్చు. నేను ముళ్ళమీదే నడుస్తాను కాని ముళ్ళుగుచ్చుకోకూడదు అనేది మన ఆగ్రహం. సత్యాగ్రహం అన్న మాట. నేను ఇదే చేస్తాను, ఈ విధంగానే జీవిస్తాను, కానీ నా జీవితంలో కష్టాలు రాకూడదు అంటే కుదర్దు కదా! నేను చెప్పిన ఈ విషయాలు గుర్తుంచుకోండి. నరకాసురుడు ఏం చేశాడు, అదితి యొక్క వాక్శక్తిని, కుండలాలు తీసుకెళ్ళిపోయాడు. దేవతల యొక్క వాక్శక్తిని. అందుకే దేవతల యొక్క వాక్కు మనకు వినిపించటం లేదు. మనశరీరంలో కూడా ఇంద్రాది దేవతలు, ఇంద్రియాది దేవతలు అని మొత్తము 33 రకాలుగా ఉన్నాయి. ఆ దేవతల యొక్క వాక్కు మనకు వినిపించటంలేదు. ఎందుచేతంటే మనం వింటే కదా! మొన్న యాంజియోగ్రామ్ ఏదో తీస్తే హార్ట్‌సౌండ్స్ వినిపించాడు వాడు. ఎకోగ్రామ్ లో నా హార్ట్‌బీట్స్ అచ్చు ఒక జలపాతం నుంచి నీరు పడుతూ ఉంటే ఎలా ఉంటుందో అలాగే చప్పుడు వినిపిస్తోంది. అందుకే కాబోలు ఋషులు జలపాతం దగ్గర కూర్చుని ధ్యానం చేసేవారు. వాళ్లు అది కొలిచేవారేమో అక్కడ. ఎందుకు అక్కడ కూర్చునేవారో మనకు తెలియదు కదా! ఇప్పుడు మనం అంత గందరగోళం పడక్కరలేదు. మన హార్ట్ ఎకోగ్రామ్ తీసేసుకుని అదే సౌండ్ వింటే ఇంకా మంచి రిజల్ట్సు వస్తాయి. ఇదంతా ఏంటి అంటే మీరు తర్వాత చెయ్యవలసినటువంటి సాధనలలో మార్పులు.

## మొదట్లో కొంచెం ఇబ్బంది పడినా సాధించండి

కాని ఇప్పుడు ఏం చెయ్యాలో అర్థమైంది గదా! వాక్శక్తిని దురుపయోగం చేయకండి. ఎట్టి పరిస్థితుల్లో ఎక్కడా కూడా అహంకారం ప్రదర్శించకండి. సాధనలలో, గురువుల దగ్గర. మళ్ళా మీ నిత్యజీవితంలో అహంకారం ప్రదర్శించకపోతే పనిమనిషి మన మాట వినదు. అహంకారం ప్రదర్శించవద్దు అన్నది ఇక్కడ, సాధనలలో. అయ్యా! రిక్షాగారూ, రిక్షా లాగుతున్నారా మీరు, మీరు ఎండలో పాపం అన్నారనుకోండి, వాణ్ణి కూర్చోపెట్టి మీరు రిక్షా లాగాల్సి వస్తుంది. అంచేత అలాంటి పిచ్చి పిచ్చి పనులు చేయకండి. నేను చెప్పిన రూల్స్ ఎప్పుడు అంటే క్లాసలో. పాఠం జాగ్రత్తగా వినమని చెప్పింది క్లాసలో. రోడ్డుమీద వింటానూ అంటే యాక్సిడెంట్ అవుతుంది. ఇక్కడ ఈ భావాలు మీరు అర్థం చేసుకుంటున్నప్పుడు ఈ 12 రకాలైనటువంటి విషయాలను పూర్తిగా అవగాహన చేసుకోండి. మీరు ఖచ్చితంగా కొంచెం గందరగోళం పడతారు. కానీ పడినా పడకపోయినా మొదట్లో మీరు కనుక గందరగోళం పడి సాధిస్తే, మీరు ఏ వయస్సులో ఉన్నారు, మీకు ఇదివరకు ఎంత బ్యాక్‌గ్రౌండ్ ఉంది అదంతా అనవసరం. ఈ క్షణం నుంచీ ఏ,బి,సి,డి,ల దగ్గరనుండి మీకు చెప్పబడుతుంది ఇక్కడ. కానీ ముందు ఏ సబ్జెక్ట్ అయినా ఎప్పుడూ కష్టంగానే ఉంటుంది. పోతన భాగవతం అదీ ఇప్పటికీ నాకు అర్థం కాదు, తెలుగు రాదు కనక. కానీ తెలుగు నేర్చుకోటానికి కాస్త నేను ఓపిక చేసుకునుంటే ఇప్పుడు ఆనందించే వాణ్ణేమో! అలాగే ఇక్కడ నేర్పబడుతోన్నటువంటి ఏ,బి,సి,డిలు అనేక మినిస్ట్రీలలో నేర్పుతున్నటువంటి ఏ,బి,సి,డిలు, ఆ 12 మీకు ఈపాటికి తెలిసే ఉంటాయి కదా! జాగ్రత్తగా అర్థం చేసుకోండి.అవగాహన చేసుకోండి.

## 'రామ్' శబ్దాన్ని ఉచ్చారణ చేయకండి, వినండి

ముఖ్యంగా నామాన్ని చేస్తోన్నప్పుడు ఆ లోపలి నుంచి ఆ నామాన్ని రానివ్వండి. మీరు ఆ నామాన్ని ఉచ్చారణ చెయ్యకండి. ఆ నామము మిమ్మల్ని కరెక్ట్ చెయ్యాలి. మీరు 'రాం" అంటే ఎట్లా? ఆ భావం అర్థం చేసుకోండి. అందుకే కొలవడం అంటే. కొలవడం అంటే ఏమిటి? అది మిమ్మల్ని కొలుస్తోంది. ఆ 'రాం' అనేటటువంటి శబ్దము ఏం చెయ్యాలి అంటే మీలో ఉన్నటువంటి పృథ్వీతత్వ సంబంధమైనటువంటి సంస్కారాలను, జలతత్వ సంబంధమైనటువంటి సంస్కారాలను, అగ్నితత్వ సంబంధమైనటువంటి సంస్కారాలను, వాయుతత్వ సంబంధమైనటువంటి సంస్కారాలను సూపర్ ఇంపోజ్ చేసేయ్యాలి. ఆ లోపలనుంచి వస్తోన్నటువంటి ఆ శబ్దాన్ని వినండి అంతే. 'రాం' అనే శబ్దం

ఎక్కడినుంచో వస్తోంది. మీరు ఉచ్చారణ చెయ్యకండి. అది లోపలినుంచి వస్తోంది. దాన్ని వినండి. అనాహతనాదం అంటే అదే. ఏం చెయ్యాలో అర్థమైందిగా! ఒక్క రెండు నిమిషాలు అలా కూర్చోండి. చెప్పింది మళ్ళా అర్థం చేసుకోండి. కళ్ళు మూసేసుకోండి. ఆ రాం అనేటటువంటి ,ఆకాశంలో నిరంతరము వినిపిస్తోన్నటువంటి ఆ శబ్దము వినటానికి ట్రై చేయండి. ఆ వింటానికి ట్రై చేయటం వలన అది మీ శరీరంలో ఉన్నటువంటి అనేక రుగ్మతలను, అనేక బాధలను అన్నిటినీ సూపర్‌సీడ్ చేసేస్తుంది. కరెంటువేవ్ వచ్చి మిగతా అన్నిటిని సూపర్ సీడ్ చేసేసినట్టు ఈ 'రాం' అనేటటువంటి శబ్దము మన బాధలు అన్నింటిని సూపర్ సీడ్ చేసేస్తుంది. ఈ రాం అనేటటువంటి శబ్దము ప్రకృతిలో ఉంది. మన వినటం లేదు. ఆ కుండలాలు నరకాసురుడు అపహరించుకు పోయాడు. అంచేత ఆ శబ్దాన్ని మనం వినం. అది మళ్ళా శ్రీకృష్ణుడు తీసుకొచ్చేస్తే 'సత్యముతో పాటు' మీరు వినగలరు.

## హనుమంతునిలా శరీరంలోని కణ కణాన్ని రామ శబ్దమయం చేయండి

ఆ సౌండ్‌ను వినండి మీరు. మళ్ళా మీరు ఆ ద్యులోకానికి, ఆకాశతత్వ లోకాల్లోకి వెళ్ళిపోతారు మీరు. ఈ భావన ఎప్పుడూ ఉంచుకోండి. రోడ్డుమీద నడుస్తోన్నప్పుడు చేసుకోనక్కర్లేదు. మీరు సాధనకు కూర్చున్నప్పుడు ఈ రెండు నిమిషాలో, మూడు నిమిషాలో అన్నీ మర్చిపోండి. 'రాం', 'రాం', 'రాం', అనేటటువంటి ఆ సౌండ్ వస్తోంది కదా! మీరు ఉచ్చారణ చేయకండి. ట్రై టు హియర్ ఇట్. అది వినిపిస్తుంది మీకు. మెల్లిగా మీకు అది వినిపిస్తుంది. ఎక్కడి నుంచి వచ్చినా గాభరాపడకండి. బయటనుంచి వస్తోందా, లోపలినుంచి వస్తోందా, ఏమవుతుంది, ఇవేమీ మీరు ఆలోచించక్కర్లేదు. అలా సూపర్ ఇంపోజ్ అయిపోతే ఈ క్షణంలోనే మీ రోగాలన్నీ పోతాయి. ఈ క్షణంలోనే మీ ఆర్తిలన్నీ పోతాయి. ఎంచేతంటే ఆకాశతత్వానికి మించినటువంటి శక్తి ఇంక దేనికీ లేదు. ఆకాశంలోనే అన్నీ ఎదుగుతాయి. మీ శరీరాన్ని ఆ రామ శబ్దమయం చేసేస్తే, హనుమంతుడు ఎలాగైతే రోమరోమంలోనూ, ప్రతి కణంలోనూ ఆ సౌండ్ వేరియేషన్స్ సూపర్‌సీడ్ అయిపోయాయి కనక రాముడికంటె హనుమంతుడు గొప్పవాడు అయిపోయాడు. ఆ స్థాయికి మీరు ఎదగండి.

## 3600 A.D. వరకు హిమాలయాలనుంచి రామ తరంగాలు

మీరు 'రాం' అనకండి. మీరేమీ చేయరు. దాన్ని రానివ్వండి. అది ప్రకృతిలో ఉంది. ఈ 9 రోజులూ కూడా కొన్ని లక్షల మంది సాధకులు హిమాలయాల నుంచి, రాబోయే 2000వ సంవత్సరం వరకూ కూడా, 3600 ఏ.డి. వరకూ కూడా ఈ రామ తరంగాలు స్టార్ట్ అయ్యాయి. అంచేత అది మీరు వినటమే. మీ మనస్సు అంతా సైలన్స్ చేసుకుని ఈ రెండు నిమిషాలు శాంతంగా ఆ రామనామాన్ని మీ శరీరాన్ని సమస్సమ విభక్తాగః రామో విగ్రహవాన్ ధర్మః ధ్యుతిమాన్, నీతిమాన్ రాముని యొక్క లక్షణాలన్నీ కూడా సహజంగా వాక్‌శక్తి ద్వారా మీలో ప్రవేశిస్తాయి. ప్రవేశిస్తాయి.మీరేం అనుకోవక్కర్లే . మీరు దానికి ట్యూన్ అయిపోతే చాలు. ఛానల్ స్విచ్ నొక్కాక బొమ్మలు అవే వస్తాయి. ఆ వాక్కు, ఆ ఆకాశతత్వంలోంచి మన శరీరాలలోకి ఆ రామశక్తి తరంగాలు ప్రవేశిస్తాయి అనుకొని ఆ రామ శబ్దాన్ని వినండి.

-స్వస్తి-

### 100కోట్ల రామ మంత్రజపము - 10కోట్ల లిఖిత రామనామము

6-5-98న అద్దంకి పట్టణానికి సమీపంలోని పవిత్ర పుణ్యస్థలి సిరిగిరికొండ యందలి శ్రీ జగన్మాతృకా పీఠం నందు త్రిముఖీ గాయత్రీ మాతను మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు స్థాపించారు. ఈ సందర్భముగా జరిగిన 108 కుండీయ గాయత్రీ హవనము నందు మాష్టారు 'రామ్' మంత్రదీక్షను ఇస్తూ వచ్చే రామనవమి నాటికి 100 కోట్ల రామ మంత్రజపము, 10 కోట్ల లిఖిత రామనామము సమీకరించబడాలి అని తెలియజేశారు. ఈ రామ మంత్రజపము, లిఖిత రామ నామ కార్యక్రమములో పాల్గొనే వారు రోజుకు కనీసము 5 నిముషాల నుండి 8 గంటల వరకు రామ మంత్రజపం మరియు నిర్ణీత సంఖ్యలో రామనామము వ్రాస్తూ వివరాలను యుగసంధి ప్రబోధం పత్రికకు అందజేయవలసినదిగా తెలియజేశారు.



## జాగృతమైన కుండలిని యొక్క చమత్కారము

కొంత కొంత విలక్షణ ప్రతిభ కొందరిలో బాల్యంలోనే కానవస్తుంది. ఇది జాగృతమైన కుండలిని యొక్క చమత్కారము. శంకరాచార్య స్వామి మూడు సంవత్సరాల వయస్సులోనే మాతృ భాష అయిన మళయాళాన్ని నేర్చుకున్నాడు. తల్లిదండ్రులనుండి విని పురాణాదులనన్నిటిని వంటబట్టించుకున్నాడు. అయిదు సంవత్సరాల వయస్సులో ఆయనకు యజ్ఞోపవీత సంస్కారం జరిగింది. విద్యాధ్యయనానికి పంపబడ్డాడు. ఏడు సంవత్సరముల వయస్సు వచ్చేసరికి వేద వేదాంగ పారంగతుడైనాడు. 8 సంవత్సరముల వయస్సులో సన్యాసం స్వీకరించాడు. కొన్ని దినాలలోనే సిద్ధయోగి అయినాడు. 16 సంవత్సరముల వయస్సు వరకు ప్రముఖ భాష్యములు వ్రాసి పూర్తి చేశాడు.

భారతీయ సంస్కృతి యొక్క పురాతన ఇతిహాసాలు ఈ యథార్థానికి సాక్షులు. ఆత్మిక ప్రగతి క్షేత్రంలో ఋషిగణం జీవిత ఆరంభంనుండే అగ్రగాములుగా ఉండేవారు. ఇటువంటి లెక్కించలేనన్ని సంఘటనలు మనం చదవవచ్చు. ఇదంతా జాగృత అవిజ్ఞాత సంపద మొక్క మెరుపు మాత్రమే.

ఇందులో కొన్ని అతిశయోక్తులు ఉండవచ్చు. కానీ ఈ మధ్య కూడా అటువంటి సంఘటనలు జరిగాయి. గ్రాహంబెల్ 20 సంవత్సరాల వయస్సుకే టెలిఫోన్‌ను తయారు చేయగా విల్సన్ రైట్ 32 సంవత్సరముల వయస్సుకు విమానం తయారు చేశాడు. యాలీవీట్‌లీ 20 సంవత్సరాల వయస్సులో పత్తి నుండి గింజలను వేరుచేసే యంత్రాన్ని (GIN ) కనిపెట్టగా 32 సవంత్సరముల వయస్సులో బ్లేస్‌ఫాస్కల్ కాలిక్యులేటర్ తయారు చేశాడు. జేమ్స్ క్రిస్టన్ 12 సంవత్సరాలకే అరబ్, గ్రీకు, యహుదీ, స్లైమీష్‌తో సహా ప్రపంచంలోని అనేక భాషలను చదివాడు. ఇవన్నీ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులోకి ఎక్కాయి.

ప్రసిద్ధ కవి గెటే(GOETHE) 24 సంత్సరాల వయస్సు నాటికే Thoughts in the disteto of Jesus Christ inlo Hell వ్రాసాడు. విక్టర్ హ్యూగో 24 సంవత్సరాల వయస్సు వచ్చే సరికి 3000 కవితలు వ్రాశాడు. సంత్ జ్ఞానేశ్వర్ 25 ఏళ్ళకే జ్ఞానేశ్వరీ భగవద్గీతా భాష్యం వ్రాశాడు. సికిందర్ 20 ఏళ్ళకు విశ్వ విజయయాత్రకు బయలుదేరాడు. అగ్బర్ చక్రవర్తి 18 ఏళ్ళకే రాజ్య పాలన ప్రారంభించాడు. అశోక చక్రవర్తి 20 ఏళ్ళకు, శివాజీ 29 ఏళ్ళ వయస్సుకు సింహాసనమెక్కారు.

కుండలినీ విజ్ఞానము యొక్క అనుసంధానము, వివేచనము వస్తుతః నిద్రాణమైన శక్తిని జాగృతం చేసే విజ్ఞానం మాత్రమే. దానిని ఏదో ఒక యోగ సాధనల ద్వారా చేయగలిగితే శారీరక బలిష్టత, మానసిక ప్రతిభ అసాధారణ రూపంలో పెరుగుతాయి. శౌర్యము, పరాక్రమము, సాహసము వంటి గుణములు స్ఫూర్తి, తత్పరత, తన్మయత, ప్రతిభ అసామాన్యంగా తయారు అవుతాయి. వాని ద్వారా జరిగే కార్యకలాపాలు బహుముఖ సాఫల్యతను తీసుకు వస్తాయి.

--పండిత శ్రీరామశర్మ ఆచార్య


### సందేశ తరంగాలు
(మాష్టారి ఆడియో కేసెట్లు)

స్వర్ణయుగములో వస్తున్న ఆర్టికల్స్ తాలూకు కేసెట్లు మరియు వివిధ అంశాలపై మాష్టారు ఇచ్చిన ఆడియో కేసెట్లు ప్రక్కనున్న చిరునామా నుండి లభించును.

కేసెట్ వెల రు. 35/- (పోస్టేజి అదనం)

చిరునామా :

కె. సావిత్రి,
లక్ష్మీ మోటారు స్టోర్స్,
పాత బస్టాండ్ వద్ద,
గుంటూరు.
ఫోన్ : నెం. 235347 (నివాసం)

2000 సంవత్సరము నాటికి ఒక అద్భుతమైనటువంటి నూతన సృష్టిని మనం చూడబోతున్నాము అని అనేకమంది భవిష్యత్తు వక్తలు చెప్పేసదానికి బీజారోపణ పడాలి. ఆ బీజారోపణ కార్యక్రమం మనం ఈ తొమ్మిది రోజుల్లో (రామ నవరాత్రులు) చెయబోతున్నాం. నూతనసృష్టికి బీజారోపణ చేయటానికి తగిన అర్హత, మానసికస్థితి, మనందరికి ఉంది. లేనిదేమిటి అంటే ఆచరణ లేదు. మానసిక అవగాహనతో పాటు ఆచరణతో కూడినటువంటి వ్యక్తుల సమూహము మాత్రమే ఋషి ప్రణాళికను క్రిందకు దింపగలదు.

❀ ❀ ❀

నూతన యుగాన్ని తీసుకురావటానికి ఎవరితో యుద్ధం చేయాలి? ఆ యుద్ధం మీతో మీరు చేసుకోవాలి. మీ జీవితాలు. మీ పెర్సనల్ లైఫ్‌తోనే యుద్ధం చేసుకోవాలి. రామాయణ, మహాభారతాలలో కూడ అదే జరిగింది.

❀ ❀ ❀

ఏ పని అయితే కూడదో ఆ పని చేయటాన్ని వ్యభిచరించుట అంటాం. దానికి సింపుల్ డెఫినిషన్ అదే. మనం మొత్తం యోగశాస్త్రాన్ని, మొత్తం భారతీయ సాంప్రదాయాన్ని ఒక పెద్ద వ్యభిచారానికి ఉపయోగిస్తున్నాం. ఎందుకు అంటే దేనికి ఉపయోగించుకోకూడదో దానికి మాత్రమే భగవంతుణ్ణి ఉపయోగించుకుంటున్నాం. సాధనలను దేనికి ఉపయోగించుకోవాలి? ఆత్మసాక్షాత్కారానికి. మనం సాధన ఎందుకు చేస్తున్నాం అంటే ఒకడు ఆరోగ్యం కోసం చేస్తాడు. ఒకడు పిల్లలకోసం చేస్తాడు. ఒకడు ప్రమోషన్ కోసం చేస్తాడు.

❀ ❀ ❀

ఒక శ్వాసతో ఒక సంవత్సరకాలపు జీవితానుభూతిని పొందగలిగేంత ఫాస్ట్‌గా జీవించగలిగే వ్యక్తులకు కూడ ఒక పన్నెండు సంవత్సరాలో, పద్నాలుగు సంవత్సరాలో సాధనలో ఉంటే తప్ప ఆత్మజ్ఞానం రాదు. మనం చేస్తున్నటువంటి అద్భుతమైనటువంటి సాధనలు ఏంటో, మనకి ఎంత ఆత్మజ్ఞానం వస్తుందో మీరు మనసులో ఉంచుకోండి.

❀ ❀ ❀

సప్తఋషులు భూమి మీద అవతరించే రోజు, జూలై 4, 1998 ఇంకా చాలా రోజులుంది లెండి. మనం ఏం తొందర పడక్కర్లేదు. జూలై 4. 1998 అని గత 16 యేళ్లు, 18 యేళ్ళుగా మాట్లాడుకొంటూనే ఉంటున్నాం. ఆ రోజు వచ్చేస్తోంది. ఆ ఋషులకి మనము ఎంత దగ్గరగా వెళ్ళగలిగామో తెలియదుగాని, వాళ్ల అవతరణ వచ్చేస్తోంది కనుక ఈ రెండు నెలల్లో అయినా ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేపట్టాలి.

❀ ❀ ❀

ఇతరులను మార్చటం కోసం మనం ఇక్కడ లేము. భూమి మీద స్వర్గము తీసుకురావటానికి మనం ఇక్కడ కూర్చోలేదు. పృథ్విని ఏదో మనము చేసేస్తున్నాము. దాని కోసం కూర్చోలేదు. మనం మారటానికి కూర్చున్నాం. మనలో ఆ మార్పులు వస్తే పృథ్విలో ఆటోమాటిక్‌గా ఆ మార్పు వస్తుంది.

Printed & Published by Editor P. Sita Ramudu, SWARNA YUGAMU, Gayatri Building Constructions, Dr. Sudheera Hospital Complex, Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. Pin - 534 202

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 మే 1998 సంచిక - 4



మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

నిర్దిష్టమైన లక్ష్యాలతో, నేర్పరితనంతో పనులను చేస్తూ, టైమ్ టేబుల్ ప్రకారము వేగంగా జీవిస్తూ, కాలాన్ని నూటికి నూరు శాతము ఉపయోగించుకున్నాక మాత్రమే సాధకుడు ఆధ్యాత్మిక జగత్తులోనికి అడుగు పెట్టగలడు. నిజమైన మహాకాలుని ఉపాసన అయిన...

కాలాన్ని సద్వినియోగం చేసుకునే విధి విధానాలు పేజీ : 1





భౌతిక జగత్తులోని నిత్యజీవితానికి వచ్చే విలువ మనము ఆధ్యాత్మిక జగత్తులోని సాధనామయ జీవితానికి ఇవ్వలేకపోవటానికి కారణం ఆ సాధనలకు తగిన ఫలితాలను పొందలేకపోవటమే. ఆ ఫలితాలను పొందలేకపోవటానికి గల కారణాలను వివరించే ...

ఆధ్యాత్మిక జగత్తులో అపోహలు, పొరపాట్లు పేజీ : 14

అనేకమంది మహాత్ములు గత 5000 సంవత్సరాలుగా ఈ 2000వ సంవత్సరము నాటికి ఎల్లలు లేని ప్రపంచాన్ని, ఒక స్వర్ణయుగాన్ని మనం చూడబోతున్నాము అని తెలియజేస్తున్నారు. వసుధైక కుటుంబాన్ని స్థాపించటానికి ఋషులు చేస్తున్న ప్రయత్నాలలో పాలుపంచుకోవటానికి మనం ఏం చేయాలో తెలియజేసే...

జీవితాన్ని చరితార్థం చేసుకోండి పేజీ : 17





భగవానుడు తన సృష్టిలో విలక్షణంగా రూపొందించిన దేవ దుర్లభమైన మానవ శరీరము ఏడు రత్నకోశములతో విరాజిల్లుతోందని వివరిస్తున్న పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య.

ఏడు రత్నకోశముల రాశి ఈ దైవశరీరం పేజీ : 23

# కాలాన్ని సద్వినియోగం చేసుకునే విధి విధానాలు
## మహాకాలుని ఉపాసన

(12.4.98న సుకృతవిల్లాలో ఇచ్చిన ఉపన్యాసము)

*ఓం.... ఓం.... ఓం.....*

*గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః*
*గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః*

*అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్*
*తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః*

*ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని*
*గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే*

*ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం*
*భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్*

## కాలము అందరికీ సమానము కాదు

కాలాన్ని ఉపయోగించుకోవటం ఎలా అనేదానికంటే ముందు అసలు కాలము అంటే ఏమిటో తెలుస్తే, దాని యొక్క ధర్మాలు, దాని యొక్క లక్షణాలు, అది ఎలా ఉద్భవిస్తుందో, ఎలా సమసిపోతుందో తెలుస్తే ఆ లక్షణాలు తెలుసుకోవటం వలన చాలా సులభంగా దాన్ని మనం ఉపయోగించుకోగలుగుతాం. ఈనాడు మానవీయ చేతనత్వములో ఒక భావన ఏమని పాతుకుపోయింది అంటే కాలము అందరికీ సమానముగా ఇవ్వబడినదని. Each man has exactly 24 hours. Neither more nor less (ఎక్కువ తక్కువలు లేకుండా ప్రతి మానవుడు 24 గంటలు సమయాన్ని కలిగి ఉన్నాడు). నువ్వు ఎంత కోరుకున్నా, ఎంత అవస్థ పడినా ఎంత ధనాన్ని ఖర్చు పెట్టుకున్నా కాలాన్ని కొనలేవు అని. కానీ ఆధ్యాత్మిక జగత్తులో అది అంత కరెక్ట్ అయినటువంటి దృష్టికోణము కాదు. ఆధ్యాత్మిక జగత్తులోని ఆ దృష్టి కోణం ఏంటో తర్వాత ఆలోచిద్దాం.

## చేతనత్వము స్థాయి మారితే కాలము స్థాయి మారుతుంది

భౌతిక జగత్తులో మనకున్నటువంటి చేతనత్వములో కాలం అంటే ఏమిటో చూసుకుంటే ఈ మొత్తం హ్యుమానిటీ మూడు స్థాయిల్లో జీవిస్తూ ఉంటుంది. జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తావస్థ. ఇందులో కాలము మనకు జాగ్రదావస్థలోనే ఉన్నది అనేది కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి మీరు. టైమ్ సెన్స్ అంటామే, కాలం అంటామే అది నిద్రపోతే లేదు. డ్రీమ్‌లో (కలలో) కూడ కాలం ఉంది కాని, దాని స్కేలు వేరు. ఎన్నో మార్పులు జరిగిపోతూ ఉంటాయి. ఆ మార్పులు చాలా జరిగిపోతూ ఉంటాయి. ఆ మార్పులు చాలా సహజంగా జరిగిపోతూ ఉంటాయి. స్వప్నంలో అంతకాలం అయిపోయిందా అని మనకి అన్పించేది సహజంగానే జరిగిపోతుంది. కానీ నిద్ర లేచి చూస్తే ఏ 5 నిముషాలో, రెండు నిముషాలో అయింటుంది. అంచేత స్వప్నావస్థలో కాలం ఉంది కాని, దాని స్కేలు వేరు. భౌతిక జగత్తులో ఉన్నటువంటి స్కేలు మాత్రము మనుష్యులు అందరికి ఒకటే. ఇది మనం చాలా కేర్‌ఫుల్‌గా జాగ్రత్తగా గమనించుకుంటే, కాలంలో మార్పు ఎందుకు జరుగుతోంది? మనుష్యులు ప్రక్కప్రక్కనే పడుకుని ఉంటారు. ఇద్దరూ 5 నిమిషాలపాటే పడుకున్నారు అనుకుందాం. జాగ్రదావస్థలో ఉన్నటువంటి కాలం అందరికీ ఒకటే అయినా స్వప్నావస్థలో ఒకడు ఓ 20 సంవత్సరాలపాటు పొడుగ్గా ఉండేటటువంటి కలను చూడవచ్చు. ఒకడు యుగయుగాలు మారిపోయిన కలని గూడ చూడవచ్చు. ఆ ఐదు నిముషాల్లోనే ఇంకొకడు గూడా ఉన్నాడనుకుంటే ఐదు నిముషాల్లోను వాడికి అసలు కలే రాకపోవచ్చు. గాఢ నిద్రలో హాయిగా నిద్రపోతూ ఉండి ఉండవచ్చు. అంటే దీనిబట్టి టైమ్ దేని మీద ఆధారపడి ఉందని అర్థమవుతోంది మీకు? Consciousness (చేతనత్వము). మీ చేతనత్వ స్థాయి మారితే కాలము యొక్క స్థాయి మారిపోతుంది.

## వేగంగా జీవిస్తూ పరిణామక్రమాన్ని మార్చవచ్చు

కాలాన్ని మార్చుకోవచ్చు అనేటటువంటి అవగాహన కేవలము మనిషికే సంభవము. మిగతా వాళ్ళెవరికి సంభవము కాదు. వాళ్ళు కాలాన్ని మార్చుకోలేరు. జంతువులు, చెట్లు, ఖనిజాలు, సృష్టి ఆది నుంచి కనక మనం మొదలెడితే కొన్ని కోట్ల కోట్ల కోట్ల సంవత్సరాలలో ఈ పరిణామక్రమానికి మనం వచ్చాం. కాని కోట్ల కోట్ల, సంవత్సరాల ఈ పరిణామ క్రమంలో ఒక చెట్టు కాని, ఒక ఖనిజము కాని, ఒక జంతువు కాని నా పరిణామ క్రమాన్ని మార్చేసుకుని తొందరగా ముందుకు వెళతాను అనే మాట వాడలేదు. క్విక్. క్విక్ అనే పదంలో టైమ్ యొక్క అంతరార్థం దాక్కొని ఉంది. తొందరగా, ఇతరుల కంటే నేను ముందుండాలి అనేది కూడా తొందరగా, అనే పదానికే వచ్చింది. అన్‌ఫార్చునేట్‌గా అది ఎందుకు వాడుతున్నామో తెలీక గందరగోళం అయింది. అంచేత ఆ తొందరగా అనేదే టైమ్ సెన్స్. అంచేత మనం చాలా కాజువల్‌గా, నీరసంగా జీవించాం అనుకోండి. ఏమవుతుంది? టైమ్‌సెన్స్ లేదని అర్థం. అది మొదటి స్టెప్.

## వేగంగా జీవించటమే కాలాన్ని ఉపయోగించుకోవటం

యూనివర్సిటీ ఫస్ట్ రావాలి, రన్నింగ్ రేస్‌లో ముందు రావాలి, గేమ్స్‌లో ముందుండాలి, ఈ ముందుండటం అంటేనే అర్థం టైమ్ సెన్స్. టైమ్ సెన్స్‌కి ఇంకొక రూపకల్పన అది, Another way అది. ఒకే టైమ్‌లో ఇద్దరూ చదువుతున్నారు. వీడికి వాడికంటే ఎక్కువ మార్కులు వస్తున్నాయి, ముందున్నాడు. అంటే ఏం చేశాడు? వాడి కాలాన్ని వీడికంటే బాగా ఉపయోగించుకోగలిగాడు. ఈ బాగా ఉపయోగించుకోవటం అనేది ఇప్పుడు అర్థమైంది కదా! అంచేత కాలాన్ని ఎప్పుడు బాగా ఉపయోగించుకోగలుగుతాం, The faster you live (వేగంగా జీవించినప్పుడు). అంచేత సైన్స్ అభివృద్ధి చెందింది అని మనం అంత గొప్పగా చెప్పుకుంటున్నటువంటి అభివృద్ధి అంతా దేని మీద ఆధారపడి ఉంది? How fast you can do things (ఎంత వేగంగా మీరు పనులు చేయగలుగుతారు అనే దాని మీద). ఇది వరకు కాశీకి వెళ్ళాలి అంటే 6 నెలలు ఎంతో పట్టేదిట. కాశీకి వెళ్ళి తిరిగి వస్తే సమారాధనలు చేసేవాళ్ళు. ఎందుకంటే బ్రతికి తిరిగి వచ్చాడని. అంతకంటే ఏం లేదు అక్కడ. అంత కష్టం. ఇప్పుడు కాశీకి వెళ్ళి వస్తే ఎవడూ వాడికి విలువ ఇవ్వటం లేదు. ఎంచేత? ఎవడైనా వెళ్ళి వచ్చేయవచ్చు. నో డేంజర్. టైమ్ బాగా తగ్గింది. ఇప్పుడు కాలం ఇంకా తగ్గింది. ఎంత వరకు తగ్గిపోయింది? మీరు అమెరికాకి వెళ్ళిపోయి వచ్చేసినా కూడా అదేం పెద్ద క్రెడిటబుల్‌గా మనం ఆలోచించటం లేదు.

## తక్కువ టైమ్‌లో కరెక్ట్‌గా చేయటమే యోగము

కాలము = Speed of work (పని యొక్క వేగము). కమ్యూనికేషన్స్ Instantaneousగా జరిగిపోతున్నాయి. నేను **M.Sc.** చేస్తున్నప్పుడు ఎలక్ట్రో కెమిస్ట్రీ రీసెర్చ్ జరుగుతోన్నప్పుడు కొన్ని ఈక్వేషన్స్ కాలిక్యులేట్ చేయటానికి కాన్పూర్‌లో ఉన్న **IBM** 400 కంప్యూటరో ఏదో ఉండేది. అక్కడికి కాశీ నుంచి వెళ్ళి 5, 6 నెలలు ఉండేవాళ్ళం. రోజుకి 15 నిముషాలో, 20 నిముషాలో కంప్యూటర్ ఇచ్చే వాళ్ళు. అప్పుడు మేము 5 నెలలు పట్టే ఆ పర్టిక్యులర్ ఈక్వేషన్స్ కేలిక్యులేషన్స్ 4 నెలల్లో అయిపోయాయి అబ్బో అనుకున్నాం. ఇప్పుడు అదే కేలిక్యులేషన్స్ ఇప్పుడున్న కంప్యూటర్ డిజైనింగ్‌తో చూస్తే నా ఉద్దేశ్యంలో ఒక్క రోజులో అయిపోతాయేమో! అంటే ఏం చేస్తున్నాం అక్కడ? We are utilising our ability to do things or increasing our ability to do things in a faster rate. (మనం పని చేసేటటువంటి సామర్థ్యాన్ని ఉపయోగించుకోవటం గాని లేదా పెంచుకోవటం గాని ఎక్కువ వేగంగా చేస్తున్నాం.) మనం చేసే పనులను ఎంత తొందరగా ఎంత కరక్ట్‌గా చేయగలం? యోగః కర్మ సుకౌశలం. Expertise in actions is yoga. (పనులు చేయటంలోని నేర్పరితనమే యోగము.)

## ఎడ్ల బండి కాలం నాటి పూజా విధానాల వేగం పెంచాలి

అందువల్ల ఎంత ఫాస్ట్‌గా మనం జీవించగలం అనేది ఆలోచించుకోండి. ఇది మన యోగసాధన లక్ష్యం అయినప్పుడు మనం ఈనాడు చేస్తోన్నటువంటి పూజలు మనని ఫాస్ట్‌గా చేస్తున్నాయా, తగ్గిస్తున్నాయా? ఆలోచించుకోండి. అందువల్ల ఖచ్చితంగా ఆ పూజలు ఈ దేశ కాల పరిస్థితులకి చెందినవి కావు. అవి మనకు ఎందుకూ ఉపయోగపడవు. Because they are not making you to live a faster life (అవి వేగవంతమైన జీవితాన్ని జీవించేటట్లు



మిమ్మల్ని చేయటం లేదు కనుక). అంచేత ఆ పూజలు ఇవీ తప్పా అంటే ఆ పూజలు ఎప్పుడు కనిపెట్టబడ్డాయో ఆలోచించుకోండి. అంటే పూజా విధానం తప్పు అని నేను అనటం లేదు. పూజా విధానం కరెక్టే. ఆ విధానంలో తప్పు లేదు. ఆ విధానాన్ని మీరు స్పీడప్ చెయ్యాలి. అప్పుడు చేస్తున్నట్టు నేను గంటలు గంటలు అభిషేకం చేస్తాను, కుదరదు. అప్పుడు చేస్తోన్నట్టు నేను గంటలు గంటలు సమాధిలో కూర్చుంటాను, కుదరదు.

## ఎక్స్‌పర్ట్ చేసిన పనికి మామూలు వాళ్ళ పనికి తేడా

కాలము అంటే ఏదైనా ఒక పనిని చాలా తొందరగా సవ్యముగా చేయగలగటం. తొందరగా చేస్తున్నామని అందులో 20 mistakes ఉన్నాయనుకో ఏం లాభం? కాలాన్ని ఉపయోగించుకోవటం ఎలా అంటే ముందు అసలు ఏం చెయ్యాలో మీకు అర్థమవుతోందా? ఎక్స్‌పర్ట్ చేసిన పనికి, మామూలు వ్యక్తి చేసిన పనికి ఉన్న తేడాలో కూడ కాలమే ఇంపార్టెంట్. వంట బాగా వచ్చిన వాళ్ళు వంట చేస్తారు, వంట పుస్తకం ప్రక్కన పెట్టుకుని మనం వంట చేస్తాం. ఎంత తేడా వస్తుంది? అదే తేడా సాధనలో కూడా చేస్తున్నాం. జీవితంలో కూడ చేస్తున్నాం. జీవితంలో ఎక్స్‌పర్టయిజ్ అవటానికి ఏం చేస్తున్నాం మనం? జీవితంలో మీరు ఎక్స్‌పర్ట్ కావాలి అంటే. మీ జీవితంలో మీరు ఒక ఉచ్ఛస్థితికి చేరుకోవాలి అంటే మీ పనుల్ని మిగతావాళ్ళకంటే తొందరగా పూర్తి చెయ్యాలి. పూర్తి చేసి అలసిపోయాం అనుకోండి ఏం లాభం? పూర్తిచేసి అలవకుండా ఉండాలి.

## వేగంగా జీవించినంత మాత్రాన ఆధ్యాత్మికత కాదు

పనులు తొందరగా పూర్తి చేసుకుంటూ అలవకుండా జీవితాంతం చేసుకుంటూ ఉండటం కూడ It is just a human way of living things (ఇది ప్రాణుల్లో మానవ జీవన విధానము మాత్రమే). మీరు ఫాస్ట్‌గా జీవించినంత మాత్రాన ఈ స్పిరిట్యువల్ లెక్చర్ వినాల్సినటువంటి అవసరం ఏం లేదు. Americans, they are living like that (అమెరికన్లు ఆ విధంగా జీవిస్తున్నారు). చాలా ఫాస్ట్‌గా జీవిస్తారు వాళ్ళు. అనుకుంటాంగాని వాళ్ళ వేగాన్ని మనం అసలు తట్టుకోలేం. మా ఫ్రెండ్స్, వాళ్ళ ఫాదర్స్ అమెరికాకు వెళ్ళాక నాకు చెప్తున్నటువంటి విషయం ఏంటంటే we just become machines there (అక్కడ మనం యంత్రాల్లా అయిపోతాం అంతే). మా ఫ్రెండ్ వాళ్ళ కొడుకు అమెరికాలో డాక్టరుగా పని చేస్తూ ఉంటే వెళ్ళాడు. వెళ్ళాక store, గ్రాసరీ షాపుకి వెళ్ళి ఏదో కొనుక్కురావాల్సి వచ్చింది. సరే కొడుకుతోపాటు తండ్రి కూడా వెళ్ళాడు. తండ్రి షాపులోంచి బయటకు రాబోతూ ఉంటే గుండు వేసి కొట్టేస్తారు జాగ్రత్త అన్నాడు. ఇక్కడ కొత్త మొహం బయటకు రావడానికి వీల్లేదు. ఆ షరీఫ్ ఎవడో ఉంటాడు, ఫరవా లేదు బాబూ ఫలానా తాలుకు అని నేను చెప్పాలి. లేకపోతే కొత్త మొహం ఎవడైనా కనిపించాడో గుండు వేసి కొట్టేస్తారు ఇక్కడ అన్నారు. Most civilized country in the world (ప్రపంచంలో అత్యంత నాగరికమైన దేశం)!

## లక్ష్యం లేకుండా వేగంగా జీవించటం ఎందుకు?

మొన్ననే టీవీలో చూశాను. మరి పేపర్లో వచ్చిందో లేదో తెలీదు, ఎంచేతంటే నేను జనరల్‌గా పేపరు ఎక్కువగా చూడను. ఒక హైస్కూల్లో అదేదో మీటింగ్ జరుగుతూ ఉంటే పిస్టల్ తీసుకెళ్ళాడు, వెనకాతల నుండి కాల్చేశాడు. ఎన్నో రౌండ్స్. అయిదుగురో, ఆరుగురో పిల్లలు చచ్చిపోయారు. ఎందుకు కాల్చావు? కాల్చాలనిపించిందిట. A most natural answer (ఒక అత్యంత సహజమైన సమాధానం). అవును, నాకనిపించింది. తమాషా ఏంటంటే వాడ్ని కొట్టాలని ఎదుటి వాడికి అన్పించకూడదు. అది మాత్రం వాడికి నచ్చదు. మరి నాకనిపించింది అలాగ అన్నప్పుడు, ఎదుటి వాడు వాడ్ని చితక్కొట్టేసినా ఊరుకోవాలి వాడు. లేదా నీకు దమ్ముంది అనుకో నువ్వు చితక్కొట్టు సరిపోతుంది. ఎంత ఆటవికమైనటువంటి స్టేజ్‌కి వెళ్ళిపోతున్నామో మనం. అది గ్రోత్ అనుకుంటున్నాం. లైఫ్ ఫాస్ట్‌గా ఉంది, ఓ.కె. కాని ఆ ఫాస్ట్ లైఫ్‌లో, Purpose less life (అర్థరహితమైన జీవితం) అయిపోయింది కనుకే ఆ accumulation of money (డబ్బుని ప్రోగుజేసుకోవటం). What for? Accumulation of luxorious articles. (ఎందు కోసం? విలాసవంతమైన వస్తువులను ప్రోగుజేసుకోవటం కోసం) What for? అదెందుకు? ప్రక్కింటి వాళ్ళకి ఉంది కనక. వాడికి లేకపోతే మనకి అక్కర్లేదు. నాకు గుర్తున్నంత వరకు 84 వరకు నాకు ఎప్పుడు టీవీ కావాలని అన్పించలేదు. 84లో కావాలని అన్పించింది. ఎంచేతంటే ప్రక్కింటి వాడికి ఉంది. కరెక్ట్‌గా అందుకే టీవీ తీసుకున్నాను. అంత కంటే ఇంకో కారణం నేనేమీ చెప్పలేను. అంటే ఏంటి మన ఆలోచనా విధానంలో, ఆ ప్రక్కింటి వాడిలో ఉన్నది,

ప్రక్క వాడికి ఉన్నది అన్నదాని కోసం ఎప్పుడయితే నువ్వు పరుగులు తియ్యటం మొదలు పెడతావో ఆ పరుగు లక్ష్యరహితం అయిపోతుంది. అందువల్లే అంత పెద్ద డెవలప్‌మెంట్ అయిపోయి space ఏజ్‌లో అడుగు పెట్టినటువంటి అమెరికన్స్‌కి కూడ యోగా కావాల్సి వచ్చింది.

## జాగ్రదావస్థలో కాలాన్ని నూరు శాతము ఉపయోగించుకున్నాక తర్వాత స్థితికి వెళతాం

కాని యోగాకి టైమ్ సంబంధం ఏమిటి? దేని కోసం ఇది చెప్తున్నాను అంటే జాగ్రదావస్థలో కాలాన్ని 100% ఉపయోగించుకోవటం మొదలెట్టాక ఈ విధంగా కాలాన్ని ఉపయోగించుకోవటం వల్ల మనకి ఏమీ లాభంలేదు అన్నది అర్థమవుతుంది. ఫస్ట్ పాయింట్ అది. జాగ్రదావస్థలో మీరు ఏమి చేసినా we are not reaching any where. (మీరు ఎక్కడకు చేరుకోవటం లేదు.) మీరు ఏమైనా చేసుకోండి, ఎంత గొప్పవాడయినా అయిపోండి. In a wakefull consciousness, జాగ్రదావస్థలో కనక మీరేమైనా సాధిస్తే, కాని ఏమైనా సాధించినా ఎక్కడకీ చేరుకోము అని ఆ మాట ఎప్పుడనాలి? జాగ్రదావస్థలో మీరు సాధించేశాక. జాగ్రదావస్థలో వశిష్టుడు దగ్గర ఒక విశ్వామిత్రుడు శిష్యరికం చేయగలడు, ఒక కర్ణుడు చేయగలడు, ఒక అర్జునుడు చేయగలడు. ఈ depth of characters ( ఈ వ్యక్తిత్వ లోతులు), ఈ depth of working hard (ఈ గట్టి పరిశ్రమశీలత). సాధన, తపస్సు. ఈ విధంగా. తపస్సు చేసి, సాధనలు చేస్తూ కూడ జీవితంలో నేను కావలసిన లక్ష్యాన్ని పొందలేక పోయాను అన్నప్పుడు we come to the second stage (మనం రెండవ స్టేజ్‌కి వస్తాం). ఫస్ట్ స్టేజ్ మీరు పూర్తి చేయకుండా సెకండ్ స్టేజ్‌కి రాలేరు. ఇదంతా దేని కోసం మనం మాట్లాడుకుంటున్నామో అర్థమైంది కదా!

## నిత్య దైనందిన కార్యక్రమాల్లో వేగంగా రావాలి

కాలాన్ని మీరు సదుపయోగం చేసుకోవాలి అంటే, కాలాన్ని మీరు కరెక్ట్‌గా ఉపయోగించుకోవాలి అంటే There are certain cyclic processes in our life (జీవితంలో కొన్ని నిర్దిష్టమైన తిరిగి తిరిగి వచ్చే పనులు ఉంటాయి). వాటిని చాలా స్పీడ్‌గా మీరు చేసుకోవటం నేర్చుకోవాలి. స్నానం చేయటం, పళ్ళు తోముకోవటం, డ్రస్సు వేసుకోవటం, ఇవన్నీ ఉన్నాయే రెగ్యులర్‌గా చేసే రొటీన్ వర్క్. భోజనాలు చేయటం, Any thing which is cyclic in nature (ఏదైనా సరే ప్రకృతి సిద్ధంగా తిరిగి తిరిగి వచ్చేవి), నిద్రపోవటం. ఫాస్ట్‌గా ఎలా నిద్రపోవాలి అన్నది మనం తరువాత ఆలోచిద్దాం. It is possible (ఇది సాధ్యమే). నెపోలియన్, శివాజీ గుఱ్ఱం స్వారీ చేస్తూ దాని మీదే కూర్చుని 4 నిముషాలు నిద్రపోయేవారట. అయిపోయేది, సరిపోయేది వాళ్ళకి. ఫాస్ట్‌గా జీవించమని చెప్తూ మీరు ఇందాక నన్ను నిద్ర లేపితే నాకు కోపం వచ్చేసింది. వాళ్ళు గొప్పవాళ్ళు అవటానికి మనం గొప్పవాళ్ళం కాకపోవటానికి తేడా అది. ఇంకొక తప్పు ఎక్కడ చేస్తున్నామో అర్థమయింది కదా! సైక్లిక్ ప్రొసెసెస్‌లో ఎక్సపర్టయిజ్ రావాలి మీకు, రిపిటేటివ్ ప్రొసెసెస్‌లో (తిరిగి తిరిగి వచ్చే విధానాల్లో).

## ఫాస్ట్‌గా జీవిస్తే మన మెదడు కూడ కంప్యూటర్‌లాగ పని చేస్తుంది

కంప్యూటర్ అంత ఫాస్ట్‌గా ఎందుకు చేయగలుగుతోంది అంటే అందులో మ్యాజిక్ ఏం లేదు, యోగా ఏం లేదు. మన మైండ్‌లో జరిగేటటువంటి రిపిటేటివ్ ప్రొసెసెస్‌ని, కంప్యూటర్ లాంగ్వేజ్ మీరు వ్రాస్తున్నప్పుడు జరిగేది అంతే కదా! ఓ Input ఇచ్చి అవుట్‌పుట్ అడిగినప్పుడు, నీ మనసులో జరిగేటటువంటి ఆ వేరియస్ స్టెప్స్ నీకు తెలుసు. నువ్వు అది దానికి ఇన్‌పుట్‌గా ఈ స్టెప్ తర్వాత ఈ స్టెప్, ఈ స్టెప్ తర్వాత ఈ స్టెప్, ఈ స్టెప్ తర్వాత ఈ స్టెప్ వస్తుంది అని ఇచ్చావు. కంప్యూటర్ ఏం చేయగలుగుతోంది? యోగా! దాన్నే యోగా అనుకుని గాభరా పడతాం మనం. కానీ అక్కడ జరిగింది ఏం లేదు, what you have did (నువ్వు చేసినదే). మనం కూడ అంత ఫాస్ట్‌గా ఆలోచించగలుగుతే, ఎందుకు ఆలోచించలేక పోతున్నాం అంటే మన జీవితం అంత ఫాస్ట్‌గా లేదు. మన జీవితం అంత ఫాస్ట్‌గా ఉంటే మన బ్రెయిన్స్ కూడ కంప్యూటర్‌లాగే పని చేస్తాయి. If you can move faster (మీరు కనక వేగంగా ఉండగలిగితే). అసలు కంప్యూటర్‌ని నువ్వు డిస్కవరీ చేయగలిగావు. You cann't discover a machine, which you cann't imagine (నువ్వు ఊహించలేని యంత్రాన్ని నువ్వు కనిపెట్టలేవు). నువ్వు ఊహించని యంత్రము ప్రపంచంలోకి రాదు కదా! పాజిబిలిటి అంటే ఉండచ్చు అది. కానీ దాని గురించి నువ్వు కష్టపడకపోతే, దాని గురించి నువ్వు ఆలోచించకపోతే ఆ యంత్రము కాని, ఆ మెషీన్ కాని బయటకు రాదు. అంచేత First step to



understand and utilise time is to live a fast life. (కాలాన్ని అర్థము చేసుకోవటంలో మరియు ఉపయోగించుకోవటంలో మొదటి స్టెప్ ఏమిటంటే వేగవంతమైన జీవితాన్ని జీవించటం).

## ఫాస్ట్‌గా పనులు చేయటం యొక్క పరాకాష్ట సంకల్పసిద్ధి

చాలా ఫాస్ట్‌గా, దానికి బెస్ట్ ఏమిటీ అంటే తక్షణమే Do any thing we want to do then and there. (కోరుకొన్న ఏ పనైనా అప్పుడే, అక్కడే చేయి). ఎప్పుడో చేస్తాం. ఊహూఁ అసలు అది మర్చిపోండి ఆ The type of thinking (ఆలోచనా విధానం). భగవంతుడికి మనం చెప్పుకునేటటువంటి అనేక పేర్లలో ఒక పేరు ఏంటంటే సంకల్ప సిద్ధుడు. ఋషుల్ని మనం సంకల్ప సిద్ధులు అంటాం. వాళ్ళేం అనుకుంటే అది జరిగిపోతుంది. సంకల్పసిద్ధి అంటే ఏమిటి? అనుకోవటానికి, జరగటానికి మధ్య గేప్ లేదు. వాడు అనుకుంటాడు, అది వస్తుంది. అది మీరు ఇక్కడ ఎందుకు చేయలేరు? ఆ స్థితి (సంకల్పసిద్ధి) మాత్రం కావాలి, మీ యాక్షన్స్ మాత్రం అలా ఉండవు అంటే ఎలా ఉంటుంది అంటే బ్లాక్ అండ్ వైట్ టీవీ ఉంచుకుని కలర్ బొమ్మలు కావాలి అనే కోరికలా ఉంటుంది. కోరిక కోరుకోవచ్చు. తప్పేం లేదు. తమాషా ఏంటంటే మీరు చూస్తోన్నటువంటి బొమ్మ బ్లాక్ అండ్ వైట్‌గా ఉన్నా ప్రసారం అవుతున్నది మాత్రం కలర్ బొమ్మే. దాన్ని రిసీవ్ చేసుకునేటటువంటి అపరేటస్ మీ దగ్గర లేదు.

## కాలమే ధనంగా మారుతుంది

మీ బ్లాక్ అండ్ వైట్ అపరేటస్, కలర్ అపరేటస్‌గా మారాలి అంటే ఉత్తినే మారుతుందా అది? రెండు వే రూపాయల శ్రమ బదులు 10 వేల రూపాయలో. 12 వేల రూపాయల శ్రమో మీరు పెడితే అపరేటస్ కలర్ రిసీవింగ్‌ మారుతుంది. అంటే ఏం చేశామక్కడ, రెండు వేల రూపాయలు సంపాదించటానికి పట్టే కాలము, 12 వేల రూపాయ సంపాదించటానికి పట్టే కాలము మీరు చూసుకుంటే మళ్ళా టైమే. ఇక్కడ కొలబద్ధ ఏంటంటే, మీరు 20 వే రూపాయలు సంపాదించారు. మరి మీరు 12 వేల రూపాయలు సంపాదించాలి అంటే ఎంత టైమ్ పడుతుంది ఖచ్చితంగా దానికి ఆరు రెట్లు టైమ్ పడుతుంది కదా! మీ జీతం ఎర్నింగ్స్ బట్టి చెప్తున్నాను నేను. మల్టీ మిలియనీ గురించి చెప్పటం లేదు. వాడికి కోట్లు సంపాదించటానికి రెండు నిముషాలు పట్టొచ్చు. ఆ స్పీడ్ అర్థమైంది కదా! అంచే మళ్ళా మనం ఎక్కడికి జేరుకుంటున్నాం, టైమ్‌ని ధనంగా మార్చవచ్చు. ధనవంతుడు నిద్రపోతూ క్లర్క్ అనో, మానేజ అనో, అదనో, ఇదనో తన డబ్బుతో ఇంకొకళ్ళ కాలాన్ని కొంటాడు. రిజల్ట్స్ ఎవడి కెళ్తున్నాయి? ఆ కొనుక్కునే వాడి వెళ్తున్నాయి. అంచేత నువ్వు ఇంకొకళ్ళ డబ్బు మీద జీవించాలి అని అనుకున్నావనుకో 'నువ్వు ఏ స్థాయిలో ఉన్నా అక్కడ దెబ్బతింటున్నాం మనం. మన ప్రయత్నాలలో ఎక్కడ మనం దెబ్బతింటున్నామో చాలా జాగ్రత్త ఆలోచించుకుంటే మీకు ఇంకొక విషయం బోధ పడుతుంది. ఇదంతా నాచురల్ సీక్రెట్స్. ఇందులో స్పిరిట్యువలి ఏం లేదు. మనం జాగ్రత్తగా గమనించుకుని ఆలోచించటం లేదు అంతే.

## తక్షణమే చేయాల్సినవి మంచి పనులు, చెడ్డవి కాదు

మొట్టమొదటి ఫార్ములా గుర్తుంది కదా! ఏం చేయదల్చుకున్నా తక్షణమే చేయండి with due logica approach (అవసరమైన తార్కిక విధానంలో ). వాడ్ని ఎవడ్నో కొట్టేయాలన్పించింది మాష్టారు! ఇందాక ఆ ఫాస్ట్‌లై అమెరికా వాడు పిస్టల్ తీసుకెళ్ళి కొట్టేశాడు. ఏం చేశావ్ అంటే కొట్టేశాను అన్నాడు. మీకు గుర్తుందో, లేదో రెం సంవత్సరాలో, మూడు సంవత్సరాల క్రిందటో అమెరికన్ సబ్‌వేలోనో ఎక్కడో ఒకడు స్టెన్‌గన్ పెట్టి 40 మంది కొట్టేశాడు. ఎందుకు కొట్టేశావ్ అంటే వాడిచ్చిన జవాబూ అదే. నా కలా అన్పించింది ఏం చేయమంటావు? భలే లాజిక అన్సర్ అన్పిస్తుంది. అనిపెంచటం ఏమిటి? కదా! ఫస్ట్ అది గుర్తుంచుకోండి. అలాంటి ఆలోచనలు ఏవైనా వ చేయకండి. అందుకు చెప్పింది. ఇది.

## మంచి ఆలోచనలు తక్షణమే చెయ్యండి

మంచి ఆలోచనలు. చదువుకోవాలని ఉంది మాష్టారు, చదువుకోలేకపోతున్నాం. ఆలోచించండి, అది నిజమా చదువుకోవాలని ఉంటే ఎందుకు చదువుకోలేవు? మనని మనం మోసం చేసుకుంటాం. అలాంటివి చేసుకోకండి. చేయాలి, కూర్చోవాలి, కూర్చోండి. కూర్చుంటే ఒళ్ళు నొప్పులు వస్తున్నాయి. నిజమే! కూర్చోకుండా నువ్వు చేసేది ఏంటిట

అని. వ్రాసుకుంటున్నావ్. ఓ.కె. ఒళ్ళు నొప్పులు వస్తున్నాయని వ్రాసుకోవటం మానేశావ్. మరి ఏం చేస్తున్నావు నువ్వు? You are doing something (నువ్వు ఇంకో పనేదో చేస్తున్నావు). కదా! మరి అక్కడ నొప్పులు రావటం లేదా?

ధ్యానం చేయటానికి మేం పది నిముషాలకంటే ఎక్కువ కూర్చోలేకపోతున్నాం మాష్టారు! సినిమా హాల్లో గంటలు గంటలు ఎలా కూర్చుంటున్నావయ్యా? అప్పుడే అయిపోయిందా అన్పిస్తాయి కొన్ని సినిమాలు. అక్కడ కూర్చోగలగటానికి కారణం ఏమిటి? కూర్చోవాలి అన్పించటమే. ఇంట్రస్ట్ లేదు. ఏం లేదు. ఒక మొట్టికాయ కొట్టడమే దాన్ని. కూర్చోపెడితే అదే కూర్చుంటుంది. ప్రాక్టీస్ లేక అంతే. ప్రాక్టీస్ చేసుకుంటే వచ్చేస్తుంది. మనం పెద్ద పెద్ద మాటలు వాడేసుకుని we allow us to delude ourselves (మనంతట మనమే మనల్ని బలహీనపర్చుకోవటానికి అవకాశమిస్తున్నాం). నాకు చేద్దాం అనే ఉంది, కాని చేయలేకపోయాను! చదవాలనే ఉంది, కాని చదవలేకపోయాను! కాని యోగా ఏం చెప్తుందంటే అంటే సంకల్పసిద్ధి. నేను 3 గంటలు కూర్చుని చదువుకుంటాను అంటే ముందు కూర్చుని చదవండి. మీ బుర్రకి ఎంత ఎక్కింది అన్నది you need not worry about it. (మీరు గాభరాపడనవసరం లేదు.) ముందు కూర్చోండి అక్కడ. ఇవాళ పది గంటలు కూర్చుంటాను, కూర్చోండి పది గంటలు. కదలొద్దు అక్కడ నుంచి.

## టైమ్ టేబుల్ లేకుండా ఏ లక్ష్యాన్నీ సాధించలేరు

అనుకున్న పనులు తక్షణమే చెయ్యాలి, ఫాస్ట్‌గా జీవించాలి అంటే ఫస్ట్ స్టెప్ మీరు ఎక్కడికి వెళ్ళాలి అంటే you should have a time table (మీరు టైమ్ టేబుల్ కలిగి ఉండాలి). టైమ్ టేబుల్ లేకుండా మీరు ఏ లక్ష్యాన్ని సాధించలేరు. అది చాలా క్లియర్ కట్‌గా అర్థంచేసుకోండి. In any field of life, any field of life. (జీవితంలోని ఏ క్షేత్రంలో అయినా సరే) ఈనాడున్న దేశకాల పరిస్థితుల్లో, ఈనాడున్నటువంటి ఎడ్యుకేషన్ పేటర్న్‌లోనే ఈ 5 యేళ్ళల్లో ఈ సిలబస్ పూర్తి చేసేయ్యాలి అంటే వాళ్ళు చేసేయగలుగుతున్నారు. ఎప్పుడు ఎవడు స్ట్రైక్ చేస్తాడో తెలీదు, ఎప్పుడు ఎందుకు బంద్ అయిపోతుందో తెలీదు. ఎప్పుడు ఏమవుతుందో తెలీదు, ఇవాళ పాఠం ఉంటుందో ఉండదో తెలీదు. అటెండరు రాకపోతే ప్రాక్టికల్స్ జరగవు. అటెండరు, నేనూ ఉంటే ఇంకోడు ఎవడో ఉండడు. ఈ మూడూ ఉంటే ఓ స్టూడెంట్‌కి కడుపు నొప్పి ఏదో వస్తుంది, అంచేత ఇవాళ బంద్ అంటాడు. ఇంత గందరగోళంలో కూడ మీ సిలబస్ ఎందుకు పూర్తవుతోంది అంటే, ఒక రోజు మీరు కంప్లీట్‌గా ఆఫ్ తీసుకున్నా, సెలవుల్లో ఎండా కాలం సెలవుల్లో మీరు కంప్లీట్‌గా ఆఫ్ తీసుకున్నా, టు బి ఎగ్జాట్, ఎగ్జాట్‌గా కాలేజ్ 6 నెలలు ఎంతో వర్కు చేస్తుంది. ఏంటి, 100% వర్క్ చేస్తే అయినా రోజుకి మీరు ఎంత చదువుతారు? ఒక టాపిక్ ఒక గంట. ఇంగ్లీష్ ఓ పీరియడ్. మళ్ళా సిలబస్‌లో ఉన్నవి అన్నీ చదవం. ఒక్కొక్కసారి కొన్ని సబ్జెక్టులు కాలేజీల్లో వారానికి రెండు సార్లే చెప్పబడతాయి. అయినా సిలబస్ ఎందుకు పూర్తయిపోతోంది? Because you have a time table (మీరు టైం టేబుల్ కలిగి ఉన్నారు కనుక). అది అర్థం చేసుకోండి. అంచేత టైమ్ టేబుల్ లేకుండా మీరేదైనా ఒక లక్ష్యాన్ని పొందగలుగుతాం అనుకుంటే మీరు పొందలేరు. Don't dream about all those thing (అటువంటి విషయాలు గురించి కలలు కనకండి). టైమ్ టేబుల్ వేసుకోకుండా ఎవడికో మంచి ఫలితాలు వచ్చాయి! అబద్ధాలు అవి. నమ్మకండి.

## ఫాస్ట్ లైఫ్‌కి ఉదాహరణగా అబ్రహం లింకన్ జీవితం

అబ్రహం లింకన్ ఆ రోడ్డులో వెళ్తూ ఉంటే ఆయన్ని చూసి గడియారాల టైమింగ్ సెట్ చేసుకునేవారట. ఆ కాలంలో 1870లో ట్రాఫిక్ జామ్స్ లేవు కదా మాష్టారు! ఏదో లాజిక్ చెప్పుకుంటాం మనం. నాకు చదువుకోవాలని ఉన్నా చదువుకోలేదని ఇందాక చెప్పినట్టే. కాని అబ్రహం లింకను అలా వెళ్ళాడు అంటే, ఆ స్క్వేర్ నుంచి ఇంకో స్క్వేర్ దాటాడు అంటే కరక్ట్‌గా అంత టైమే అయ్యేదిట. కానీ అతను గురించే ఇంకొకటి కూడా ఉంది.

ఒకసారి అబ్రహం లింకన్ ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడే అతని సెనేటర్ ఎవడో వైట్ హవుస్‌కి వెళ్ళాడట. అప్పుడు అబ్రహం లింకను జోళ్ళు పాలిష్ చేసుకుంటూ ఉంటే అతను అదేంటి మీరు జోళ్ళు పాలిష్ చేస్తున్నారా అన్నాట్ట. మీ జోళ్ళు పాలిష్ ఎవరు చేస్తారు అని అడిగాడట అబ్రహం లింకను. మన పని మనం చేసుకుంటే, ఇంకోళ్ళు మీద మనం ఆధారపడకుండా ఉంటే జీవితం ఫాస్ట్‌గా అవుతుంది. ఇంకొకళ్ళ మీద నువ్వు ఆధారపడ్డావో లైఫ్ ఫాస్ట్‌గా అవదు. అందుకు అబ్రహం లింకను ఎగ్జాంపుల్ చెప్పింది.



## ఎవరి మీదా ఆధారపడకుండా ఉంటేనే ఫాస్ట్ లైఫ్ సాధ్యం

Fast life with a time table. (టైమ్ టేబుల్‌తో కూడిన ఫాస్ట్ జీవితం). దాని తర్వాత నీ బాధ్యత ఏంటి? నువ్వు చేసుకోగలిగే నీ పనులు నువ్వు చేసుకోవాలి. మీరు చాలా జాగ్రత్తగా ఆలోచిస్తే స్పిరిట్యువలిజమ్‌లో, ఉపాసనా పద్ధతుల్లో, నవరాత్రి సాధనా కాలంలో గురువులు మనకి చెప్పేటటువంటి, ఇచ్చేటటువంటి నియమాలన్నీ దీనికి చెందుతాయి. ఇతరుల మీద ఆధారపడకు, నీ బట్టలు నువ్వే ఉతుక్కో, నీ కంచం నువ్వే కడుక్కో. ఇవంతా ఏం చెప్తున్నాయి? నీ మీద నువ్వు ఆధారపడటం. Not depending on others so that your life may be fast. (ఇతరుల మీద ఆధారపడకుండా ఉండటం వలన మీ జీవితము వేగవంతము అవుతుంది). ఇంకోడి మీద ఆధారపడాలి అంటే ఇంక అంతే అది.

ఓ రాజుగారు బ్రహ్మాండమైన డిన్నర్ ఇచ్చాడు. అద్భుతంగా ఉంది డిన్నరు. రాజుగారి డిన్నరు ఎలా ఉంటుందో ఆ లెవల్లో ఇచ్చుకున్నాడు ఆయన. సరే డిన్నరు అయిపోయింది. రిలాక్స్ అవటానికి యాంటి రూమ్‌లోకి వస్తే తమలపాకులు, వక్క అంతా ఉన్నాయి కాని సున్నం లేదు. సున్నం ఏది అన్నాడు రాజుగారు. రాజుగారు ప్రక్కనున్న వాడు సున్నం ఏది అన్నాడు. అలా అందరూ సున్నం ఏది అని అడిగారు తప్ప ఎవడూ సున్నం తేవడానికి వెళ్ళలేదు. మన జీవితాల్లో కూడ ఆ సున్నం ఏది అనే ప్రశ్న వేసుకుంటున్నామేమో చూసుకోండి. చదువుకోవాలి? టేబుల్ ఏది, టేబుల్ లేదు మాష్టారు! టెక్స్ట్ బుక్ లేదు మాష్టారు, పెన్ను లేదు మాష్టారు! ఆ క్షణంలో పెన్ను ఎవడో తీసుకు రావాలన్న మాట. అమ్మో, నాన్నో ఎవడో తీసుకు రావాలి. లేదు, లేదు, లేదు, లేదు కనక నేను చదువుకో లేదు. లేకపోతే ఏం చేసి ఉండేవాడో? వద్దు. ఉన్న దాంట్లో, ఎక్కడ ఉన్నావో, మీ దగ్గర ఏం ఉన్నాయో ఆ వనరులతో స్టార్ట్ చెయ్యండి.

## ఎంత ఫాస్ట్‌గా జీవించినా కొంత టైమ్ గేప్ వస్తుంది

మీ దగ్గర ఉన్న వనరులతో పని స్టార్ట్ చేసిన తర్వాత మీరు మీ ప్రాక్టికల్ ఫిజికల్ లైఫ్‌లో సంకల్పసిద్ధి అనేటటువంటి సూత్రాన్ని మీరు ఎంత ఫాస్ట్‌గా పాటించినా టైమ్ గేప్ వస్తుంది. మీరు ఓ **M.B.A.** చదువుకోవాలనుకున్నారు. మీరు ఎంత స్పీడ్‌గా చేసినా రెండేళ్ళు పడుతుంది. కానీ ఆ రెండేళ్ళలో మీరు సబ్జెక్ట్ అవగాహన చేసుకోదల్చుకుంటే, పూర్తి **M.B.A.** చదివినా **M.B.A.**లో వాళ్ళు ఏం కోర్సు అవుతే మీకు పెట్టారో ఆ కోర్సు మీది అవటం లేదు. ఈ రెండేళ్ళల్లో దాన్ని అర్థం చేసుకోండి.

## ఫాస్ట్ జీవితానికి ఉపయోగపడే విద్య

మీరు మేము చాలా ఫాస్ట్‌గా చదివేశాం, డిగ్రీలు వచ్చాయి అంటున్నారు. Are you able to utilise your knowlege (మీ జ్ఞానాన్ని మీరు ఉపయోగించుకోగలుతున్నారా)? మనం ఒక జ్ఞానాన్ని తెచ్చుకున్నాం, ఎకానమిక్స్ చదివాం. ఎకానమిక్స్ లెక్చరర్స్ షేర్ మార్కెట్‌లో కావలసినంత పోగొట్టుకున్నారు. మరి వాళ్ళు ఎకానమిక్స్ లెక్చరర్స్ అయితే పోగొట్టు కోకూడదు కదా! They are supposed to know when to stop and how to go ahead. (వాళ్ళు ఎప్పుడు ఆపాలో మరియు ఏ విధంగా ముందుకు వెళ్ళాలో తెలుసుకోవటానికి ఉద్దేశింపబడ్డారు). అంటే అక్కడ నాలెడ్జిని ఉపయోగించుకోలేదు. దేన్ని ఉపయోగించుకున్నారు? జూదం. మరి అది ఎడ్యుకేషన్ ఎలా అవుతుంది? చాలా జాగ్రత్తగా నేను చెప్తోన్నటువంటి ఉదాహరణ అర్థం చేసుకోండి. టైమ్ గురించి చెప్పు, ఫాస్ట్‌గా జీవించటం గురించి చెప్పు కాలాన్ని టైమ్ టేబుల్ ప్రకారం యుటిలైజేషన్ చేసుకుంటూ కూడ మీరు నేర్చుకున్నది మీకు ఉపయోగపడాలి అంటే ఆ సబ్జెక్ట్ మీది అవ్వాలి తప్ప బట్టీ కొట్టిన సబ్జెక్ట్ అవ్వకూడదు.

ఆర్గనైజేషన్ అంటాం, మానేజియల్ ప్రాపర్టీస్ అంటాం, లీడర్‌షిప్ క్వాలిటీస్ అంటాం. రకరకాల క్వాలిటీస్. వాళ్ళల్లో, ఆ చదువులో లీడర్ షిప్ క్వాలిటీస్ మనకి ఎక్కడ కన్పిస్తున్నాయి? అందువల్ల ఏమవుతోంది, విసుగెత్తిపోయి ఈ చదువువల్ల నాకు లాభం ఏంటి అని క్వొచ్చన్ వేసుకుంటాడు వాడు. ఎంచేతంటే అక్కడ చదువుతున్నది ఏదీ వాడిలో కనిపించదు వాడికి. కనిపించని చదువుల education సిస్టమ్‌ని మనం డెవలప్ చేసుకున్నాం. ఇది బావుంది మాష్టారు! మీరు చెప్పారు, అంచేత మా తప్పు కాదు గదా! గవర్నమెంట్ తప్పు, అది ఇతరుల తప్పు. నిన్ను ఎవడు నేర్చుకోవద్దు అన్నాడు? గవర్నమెంట్ నిన్ను పరీక్షించి నీలో ఆ క్వాలిటీస్ డెవలప్ అయ్యాయా లేదా అని టెస్ట్ చెయ్యలేకపోతోంది. కాని నువ్వు ఆ క్వాలిటీస్ డెవలప్ చేసుకోవచ్చు కదా!

## మన జీవితాల నుండి ఏం నేర్చుకుంటున్నాం?

ఒక టేప్ రికార్డరు ఏదో ఉందక్కడ. మొన్నటి వరకు ఒక వి.సీ.ఆర్. ఉండేది. అది కొని ఒక సంవత్సరం అయింది. అది మళ్ళా బాగు చేయించటానికి ఇస్తూ వచ్చాను కాని, I just don't know how to operate it. ఒక సంవత్సరం కాలంలో ఒక క్వాలిటీ ఇన్‌స్ట్రుమెంట్‌ని దగ్గర ఉంచుకుని, అసలు మేము దాన్ని కొన్నదెందుకు? శ్రీకృష్ణ సీరియల్ రికార్డ్ చెయ్యటానికి. అంటే మీకు చెప్తూ నేను ఏం చేశానో చెప్తే మీరు ఆనందిస్తారు అని ఇది చెప్తున్నాను. శ్రీకృష్ణ సీరియల్ రికార్డు చేయటానికి కొన్నాం. It must be recorded. అది రికార్డ్ చెయ్యటానికి most sophisticated Instrument ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అని భూతద్దంతో వెతికాం. B.P.L. కంపెనీ వాళ్ళు మా కోసమే అన్నట్టు అప్పటికి ఒక నెల ముందు ఒక కొత్త ప్రొడక్ట్ మార్కెట్ చేశారు. మీరు ఊర్లో ఉన్నా లేకపోయినా టైమ్ ప్రకారం మీరు దాన్ని సెట్ చేసేస్తే ఆటోమాటిక్‌గా అది ఆన్ అయిపోయి మనకి కావలసిన ప్రోగ్రామ్ రికార్డు అయిపోతుంది. We don't record anything. (మేము దేన్నీ రికార్డ్ చేయటం లేదు). కొని ఎన్నాళ్ళయింది? ఒక సంవత్సరం. ఆ ఆపరేటస్‌కి పట్టిన గతి ఏంటి? We don't know what happened (ఏమయిందో మాకు తెలీదు.) రిపేర్ చేయటానికి వాడు మినిమమ్ రెండు వేలు అవుతుంది అన్నాడు. ఈ ఉదాహరణ ఎందుకిచ్చాను? ఎంత ఫాస్ట్‌గానో జీవించగల మానవ శరీరంలోకి మీరు వచ్చి, you have taken a human body which can work at very fast rate. clog అయిపోయింది. ఏం జీవిస్తున్నాం? పుట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు మీరు కొంచెం మన జీవితాలను చెక్ చేసి చూసుకోండి. What is that we have learnt (ఏం నేర్చుకున్నాం మనం)? మేం వీ.సీ.ఆర్. కొన్నట్టే. పదమూడు వేలో, పద్నాలుగు వేలో పెట్టి వి.సి.ఆర్. కొన్నాం. అప్పుడప్పుడు తుడుస్తూ ఉండే వాళ్ళం. నొక్కితే ఏదో లైట్ వచ్చేది. కేబుల్ టీవీకి కనెక్షను లోపల్నుంచి ఇచ్చాం, మేం చేసిన చాలా మంచి పని అది. అంచేత కేబుల్ టీవీ చూస్కునే వాళ్ళం. కాని దాన్ని ఏ పని కోసం అయితే కొన్నామో ఆ పనికి ఉపయోగించుకోలేదు. చివరికి అది పాడయింది.

## భూమ్మీద ఉన్న అత్యంత అధునాతన పనిముట్టు మానవ శరీరము

మరి This human body, most sophisticated insturment on earth (ఈ మానవ శరీరము, భూమ్మీద గల అత్యంత అధునాతన పరికరము). ఏ సైంటిస్ట్ కూడ దానంత గొప్ప పరికరాన్ని తయారు చేయలేదు. ఎంచేతంటే 60 వేల మైల్స్ పొడవు గల ట్యూబ్స్‌లోంచి ఇంత చిన్న పంప్ పెట్టాడు, హర్ట్. పుట్టిన దగ్గర నుంచి చనిపోయేంత వరకు పని చేస్తోంది. Miracles of human bodyలో (మానవ శరీర అద్భుతాలలో) ఒక చిన్న ఉదాహరణ అది. 60,000 మైల్స్ ఆఫ్ ట్యూబ్స్. అందులో కొన్ని Capillaries ఉన్నాయి. అంటే సన్నని నాళాలు. మన హెయిర్‌లో టెన్ థవుజండ్ పార్ట్ (వెంట్రుకలో పది వేల వంతు) అంత సన్నగా ఉంటాయి. అంత సాఫిస్టికేటెడ్ మిషన్‌కి (శరీరానికి) మీరు పట్టిస్తోన్న దుర్గతి ఏంటో చూడండి. అసలు మూలపడేశాం. మేం మా డిపార్ట్‌మెంట్‌కి కంప్యూటర్ తెచ్చుకున్నాం. యాజ్ యూజువల్ డిపార్ట్‌మెంట్‌లో కంప్యూటర్ ఉంటుంది గాని, మాకు దాన్నిcare take చేసే మనుష్యులు, అటెండర్స్ వాళ్ళని ఇవ్వరు. నరసరావుపేట కాలేజీ నుంచి అనుకుంట, కొండయ్యగారని జువాలజీ లెక్చరర్ ఒకాయన వచ్చి అదేంటండి ఇలా మట్టికొట్టుకుపోయింది, పాడైపోతుంది అని ఎంత బాధపడిపోయాడో. కానీ మన శరీరాలను మనం ఏం చేస్తున్నాం? మీరు జస్ట్ ఆ వేల్యూ ఆఫ్ హ్యూమన్ బోడి ఊహించుకోగలుగుతే ఎంత costly Instrument ఇది.

## తమ అవసరాల్లో భాగంగా క్రొత్త విషయాలు కనిపెట్టిన శాస్త్రవేత్తలు

మరి అంత విలువైన మానవశరీరాన్ని మీరు ఉపయోగించుకోలేకపోతే who is fault at fault (తప్పుకి కారకులు ఎవరు)? మనమే. దానికి ముందు ఫస్ట్ స్టెప్, సాధన చెయ్యదల్చుకున్నారా, స్టార్ట్ ఇమ్మీడియట్లీ. మరి మీరు స్టార్ట్ ఇమ్మీడియట్లీ అంటే మీ స్పీడుతో ప్రక్కవాళ్ళు ఎవరూ రారుగా? మరి ఏం చెయ్యాలి? సైంటిస్టులు ముందుకు వెళ్ళిపోగలగటానికి కారణం అదే. లేని ఆపరేటస్‌ని వాళ్ళు Invent చేసుకుని వర్క్ చేసుకుంటారు. వాళ్ళ కోసం ఆపరేటస్ రెడీగా ఉంటే ఈ రీసెర్చ్ చేయరు వాళ్ళు. ఈ బోసు, మార్కోని వీళ్ళు కూడ వాళ్ళ టైమప్పుడు వైర్‌లెస్ ఏం లేదు. వాళ్ళకు అది అవసరం వచ్చింది, They invented the principle (ఆ సూత్రాన్ని కనిపెట్టారు). ఎంచేత



Invent చేయగలిగారు? They worked fast (వాళ్ళు వేగంగా పని చేశారు). వాళ్ళ స్పీడుకి, వాళ్ళు నడుస్తోన్నటువంటి ఆ బ్రెయిన్ యొక్క వేగానికి ఆ ఇన్‌స్ట్రుమెంట్ లేకపోతే పని జరగదు వాళ్ళకి. That is how all those inventions came (అ క్రొత్త పరిశోధనలన్నీ ఆ విధంగా వచ్చాయి).

## అత్యంత వేగంగా ఉండే ఋషుల జీవన విధానము

మరిప్పుడు కంప్యూటర్ వచ్చింది. కంప్యూటర్‌ని నేను ఎందుకు స్ట్రెస్ చేస్తున్నాను అంటే నిత్య జీవితంలో మీరు టైమ్ టేబుల్ వేసుకుని మీరు చేస్తోన్నటువంటి పనులు అన్నీ ఎంత ఫాస్ట్‌గా చేసినా There is something else which is missing there (ఏదో ఒకటి మిస్ అవుతూనే ఉంటుంది). ఈ ఫాస్ట్‌గా చేస్తోన్నటువంటి వర్క్‌కి లక్ష్యం ఏంటి? What is the goal? ఈ గోల్ (లక్ష్యము) వచ్చేసరికల్లా మన ఇండియన్ కాన్సెప్ట్, ఇందాక బులక్కాట్ డివోషన్ (ఎడ్ల బండి కాలపు ఉపాసన) అని చెప్పాను నేను. మీకొక అనుమానం వచ్చుంటుంది, మాష్టారు అఫీషియల్‌గా, స్టాండర్డ్‌గా బులక్కాట్ సాధనలు అని కొటేషన్ ఇచ్చి చెప్పారు, హమ్మయ్య! ఇదంతా మానెయ్యొచ్చు అని. కాని వచ్చిన గొడవ ఏంటంటే ఋషులు ఇప్పటి సైంటిస్టుల కంటే ఫాస్ట్. ఎంచేత? మనం వాళ్ళకి మూడు క్వాలిఫికేషన్స్ చెప్తాం, సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత. అంటే వాళ్ళు జీవితము ఎంత ఫాస్ట్‌గా ఉంటుందో మీరు చూసుకోండి.How fast they work. ఇక్కడ మామూలుగ మనుష్యులతో మాట్లాడుతూ They utilised much of their energies to the first two world wars. The fought it (మొదటి రెండు ప్రపంచ యుద్ధాలకూ వాళ్ళ శక్తిలో అధిక భాగాన్ని ఉపయోగించారు. ఆ యుద్ధం వాళ్ళు చేశారు). వాళ్ళు యుద్ధం చేస్తే మరి అక్కడ యుద్ధము చేస్తోన్న వాళ్ళు ఏం చేశారు అని? చాలా ఇంట్రస్టింగ్ యాస్‌పెక్ట్ మీకు టైమ్‌లో ఆలోచించటానికి చెప్పి వదిలేస్తాను. ఎంచేతంటే అదంతా మనం ఇక్కడ మాట్లాడుకోవాల్సిన విషయాలు ఏం కావాలి మాట్లాడినా It will be beyond our concepts (మన అవగాహనకి అందేవి కావు). వాళ్ళు ఎలా చేశారో మనకు తెలీదు.

## మన లక్ష్యం సర్వజ్ఞత్వం, సర్వవ్యాపకత్వం, సర్వసమర్థత

ఋషులు ఎంత స్పీడ్‌గా జీవిస్తున్నారో చూడండి. సర్వజ్ఞత్వము అంటే అర్థం ఏమిటి? భూమి మీద ఎక్కడ ఏం జరుగుతోంది అనేది మాత్రమే కాదు, ప్రపంచంలో ఈ సర్వత్రా అయినటువంటి సృష్టిలో ఎప్పుడు. ఎక్కడ ఏం జరుగుతోందో వాడికి తక్షణమే తెలియాలి.

సర్వవ్యాపకత్వం. అంటే వాళ్ళు అన్ని చోట్లా ఇప్పుడే ఉండాలి. ఇక్కడ మనతో మాట్లాడుతూ ఉండాలి అమెరికాలోనూ ఉండాలి, చంద్రమండలంలోనూ ఉండాలి, బుధగ్రహంలోనూ ఉండాలి. అంతేనా? ఈ సోలార్ సిస్టమ్‌ని దాటేసి ఇంకా ఏవైనా సోలార్ సిస్టమ్స్ ఉంటే అక్కడ కూడా ఉండాలి. విష్ణు సహస్రనామం అది చెప్తుంది మనకి. విష్ణువు అంటే సర్వవ్యాపకుడు. That state of consciousness, Instant consiousness (ఆ చేతనత్వము యొక్క స్థితి, తక్షణ చేతనత్వము).

మళ్ళా అంతేనా? If required, అందులో ఉన్నటువంటి ఏ ఇన్సిడెంట్ అయినా మళ్ళా నువ్వు మార్చివేయగలగాలి సర్వసమర్థత.

ఈ మూడు రకాల స్టేట్స్ ఆఫ్ కాన్షియస్‌నెస్ లేదా ఈ మూడు రకాల స్టేట్స్ ఆఫ్ ఎబిలిటీస్ మీలో రావటానికి కావలసినటువంటి ప్రయత్నము యోగా. అంటే ఆ యోగా ఎంత ఫాస్ట్‌గా మీలో రియాక్షన్స్ తీసుకురావాలో ఆలోచించుకోండి. మీ లక్ష్యం అర్థమవుతోంది కదా! సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వసమర్థత.

## కాస్మిక్ విజన్ - విశ్వరూపము

కానీ ఇది కనిపెట్టిన వాళ్ళందరికీ కూడ ఒక తమాషా అయినటువంటి విజన్ వస్తుంది. దాన్నే మనం కాస్మిక్ విజన్ అంటాం. విశ్వరూపం అంటాం. ఏం చూపించాడు కృష్ణుడు అర్జునుడికి? ఇది వరకు జరిగిపోయిన సంఘటనలు, రేపు జరగబోయే సంఘటనలు, ఇప్పుడు జరుగుతోన్న సంఘటన. అర్జునుడు ఒక్కడు గురించే కాదు, ప్రపంచంలో ఎక్కడ ఏం జరుగుతోందో అన్నింటికీ పాస్ట్, ప్రజంట్, ఫ్యూచర్. ఎక్కడ చూస్తున్నాడు? ఆ క్షణంలో చూస్తున్నాడు. అర్జునుడు

ఆ విశ్వరూపం చూసినప్పుడు ఆ క్షణంలో చూస్తున్నాడు అంటే ఇప్పుడు మనం మ్యాగజైన్ తయారు చేద్దాం అనుకుని రాత్రి, పగలు అవస్థపడి పోతున్నాం. కానీ తమాషా ఏంటంటే కాస్మిక్ విజన్ ఉన్నవాడికి మీరు తయారు చేసిన మ్యాగజైన్ కవర్ డిజైన్‌తో సహా ఏ రూపంలో ఉంటుందో కూడ వాడికి ఇప్పుడే కనిపిస్తుంది. ఇక్కడ మనం ఇన్ని మేజిక్‌లు చేసి, అవస్థపడితే వీటి టోటల్ రిజల్ట్ అప్పుడు కదా, వాడికి అప్పుడే ఎలా తెలిసిపోతుంది అని మనం అనుకుంటాం. మీకు బూస్ట్ ఇవ్వటానికి ఒక చిన్న ఉదాహరణ ఇచ్చి ప్రొబబ్లీ ఐ విల్ స్టాప్. మీకు అది ఎంత అర్థం అవుతుందో చూస్తాను.

## సర్వజ్ఞత్వానికి ఉదాహరణగా ఎడ్గర్‌కేసీ ఉదంతం

ఎడ్గర్‌కేసీ అని ఇలాంటి Consciousnessలో Time & spaceని మానసికంగా అధిగమించగలిగాడు. ఒక పెక్యులియర్ కేస్, క్రానిక్ కేస్ వచ్చింది, వాడు బ్రతకడు అని. బ్రతకడు వాడు అని చెప్తే 1940లోనో ఎప్పుడో ఇక్కడ ఎడ్గర్‌కేసీ చూసి ఫలానా, ఫలానా ఊర్లో, ఫలానా అటక మీద, మారుమూల ప్రాంతంలో ఒక చిన్న డబ్బా ఉంటుంది. డబ్బా మీద లేబుల్ ఉంటుంది. ఆ లేబుల్ మీద ఈ అక్షరాలు ఉంటాయి. అక్కడుంది ఆ మందు చూస్కోండి అన్నాడు. ఆ షాప్‌కి వీళ్ళు వెళ్ళారు. అలాంటి మందు ఏదీ లేదు అన్నారు. లేదయ్యా, మా వాడు కళ్ళు మూసుకుని చెప్పాడు, ఫలానా అటక మీద ఉందిట. వెళ్ళారు వాళ్ళు. అది అటక మీద ఉంటే తీశారు. వాళ్ళ ముత్తాతో ఎవరో ఆ కాంపౌండ్ తయారుచేసి అక్కడ పడేశాడు. They just don't know it is existing there. But this fellow could find out not only it is existing there, (అది అక్కడ ఉంది అని వాళ్ళకు తెలీదు. కాని ఈ వ్యక్తి (ఎడ్గర్‌కేసీ) అది అక్కడ ఉంది అని కనుక్కోవటమే కాదు) ఇంకా ఏం తెలుసుకున్నాడు, ఈ రోగానికి అది పని చేస్తుంది అని. అతను ఎంత చదువుకున్నాడో తెలుసా? 5వ క్లాస్. And he is a photographer by profession (వృత్తిరీత్యా అతను ఫొటోగ్రాఫర్). సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము సంభవమే. మీరు దాన్ని కనక లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తే This apparatusకి (మానవ శరీరానికి) విలువ ఉంది. అందుకు ఈ ఉదాహరణ చెప్పింది. This physical human form, physical body is specially tuned to get those results (ఈ భౌతిక మానవ ఆకృతి, భౌతిక శరీరము ఆ ఫలితాలను పొందటానికి ప్రత్యేకముగా అనుగుణ్యముగా చేయబడినది). సర్వజ్ఞత్వము మీలో ఉండాలి, సర్వవ్యాపకత్వము మీలో ఉండాలి, సర్వసమర్థత మీలో ఉండాలి. దానికి ఓరియంట్ అయి చేసినటువంటి పనులు చేస్తేనే మీరు కాలాన్ని సద్వినియోగం చేసుకున్నట్టు. ఆ యాంగిల్‌లోకి మీరు వెళ్ళకపోతే మీరు కాలాన్ని సదుపయోగం చేసినట్టు అవదు.

## కాలాన్ని ఉపయోగించుకోవటంలో చర్యకు ప్రతిచర్య సూత్రము

కాలాన్ని సదుపయోగం చేసుకోవాలి అంటే ఎప్పుడూ, ఫండమెంటల్‌గా ఒక రూలు మనం గుర్తుంచుకోవాలి. For every action there is an equal and opposite reaction (ప్రతీ చర్యకు సమానము మరియు వ్యతిరేకము అయిన ప్రతిచర్య ఉంటుంది). ఈ ప్రిన్స్‌పుల్‌ని మీరు అన్ని ప్లేన్స్‌లోనూ ఉపయోగించుకోండి. వాక్‌ని మీరు ఉపయోగించుకుంటున్నారు అనుకోండి. నేను అంతేనండి, అలాగే మాట్లాడతాను మాష్టారు! మాట్లాడు. దాని రియాక్షన్స్ దానికి వస్తాయి. మనం ఏం చేస్తాం? కాదండి, నేను మారలేను! మారకు, నువ్వు అలాగే ఉంటావు. ప్రశ్న ఏమిటంటే You are suposed to change. (మీరు మారటానికి ఉద్దేశింపబడ్డారు.) నేను మారను అంటే ఎవడూ ఏం చేయలేడు. మారాలి అనుకునేవాడు ఏ డైరెక్షన్‌లో మారాలో గుర్తుంచుకోండి. మీరు ఏ సాధన అయినా చేసుకోండి, It doesn't matter. ఆ సాధనలో, మీ నిత్య జీవితంలో టైమ్ వేస్ట్ కాకుండా ఉందా అనేది చూస్కుంటూ ఉండండి. మీరు ఈ ఫిజికల్ లైఫ్‌ని ఎంత ఫాస్ట్‌గా లీడ్ చేస్తే అంత తొందరగా అక్కడ రిజల్ట్స్ వస్తాయి. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి ఇది. ఇది ఇన్‌పుట్. నువ్వు ఇన్ పుట్ ఇవ్వకుండా, దానికి క్వశ్చన్స్ ఇవ్వకుండా ఎంత పెద్ద కంప్యూటర్ మన దగ్గర ఉంటే లాభం ఏముంది.

## నిరంతర జాగరూకత పొందటానికి గూడ ఫాస్ట్ లైఫ్

మన Natureకి (ప్రకృతికి) మనకి మధ్య ఒక ఎన్విరాన్‌మెంట్ (పర్యావరణము) ఉంది. కాని నేచర్‌కి మనకి మధ్య డైలాగ్ కటాఫ్ అయిపోయింది. Nature is always right (ప్రకృతి ఎల్లప్పుడూ రైటే) అని చెప్పే ఫార్ములాలో ఆ డైలాగ్‌ని మళ్ళా ఓపెన్ చేయమని ఆ డైలాగ్ బాక్స్‌ని, try to understand what I am saying (నేను ఏం



చెప్తున్నానో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించండి.) దత్తాత్రేయ అవతారం కాన్సెప్ట్ అంతా కూడా ప్రతీ క్షణము ప్రకృతి మీకు ఏదో ఒకటి చెప్తూనే ఉంటుంది. ఒక్క క్షణం కొంటు పోయినా even that gives you something to understand (అది కూడ మీకు ఏదో విషయాన్ని అర్థం చేసుకొనే హింట్ ఇస్తుంది). ఆ క్షణంలోనే పట్టుకోలేము. ఆ state of awareness develop (జాగరూకస్థితిని అభివృద్ధి) చేసుకోండి. అవేర్‌నెస్ డెవలప్ చేసుకోవటానికి కూడ మీరు ఏం చెయ్యాల్సి వస్తుంది అంటే you should live fast (వేగంగా జీవించి తీరాలి). కాని నాతోనే మాట్లాడుతూ, నాతోనే ఉంటూ మాష్టారుతో ఉన్నాం అనుకునే భ్రమలో జీవిస్తూ మీ లైఫ్‌లో స్పీడ్ లేకపోతే you can't reach (మీరు చేరుకోలేరు). స్పీడ్ అంటే ఫిజికల్ స్పీడ్ గురించి నేను మాట్లాడటం లేదు, మెంటల్ స్పీడ్. మెంటల్ స్పీడ్ ఎంత స్పీడ్‌గా ఉందో ఫిజికల్ రిజల్ట్స్‌లో తెలుస్తుంది. ఈ పాయింట్ మనం చాలా జాగ్రత్తగా అర్థం చేసుకుంటే కాలాన్ని ఉపయోగించుకోవటం ఎలా అన్నది మొత్తం అర్థమైపోతుంది.

## ఒక్క క్షణం తీరిగ్గా కూర్చున్నా మీకు లక్ష్యశుద్ధి లేదని అర్థం

తత్క్షణమే అనుకున్నది సాధించగల్గితే కాలాన్ని మీరు ఉపయోగించుకోవటంలోకి మొదటి స్టెప్ వేస్తారు. ఎప్పుడూ అది చెయ్యగల్గితే లాస్ట్ స్టెప్ వేస్తారు. ఈ మధ్యనున్నటువంటి కాలం మీరు ఎంత తగ్గించుకోవచ్చు? ఈ క్షణం నుంచీ తగ్గించుకోవచ్చు. ఈ మెంటాలిటీ మీరు ఈ క్షణం నుంచీ డెవలప్ చేసేసుకున్నారు అనుకోండి, అయిపోయారు, మీరు ఈ స్థితికి లేచిపోయారు. కాని ఒక్క టైము (ఒక్క క్షణం) గూడ మధ్యన గేప్ వచ్చింది అనుకోండి, ఆ గేప్ ఎలా ఉపయోగించుకోవాలో మీకు తెలీలేదు అంటే లక్ష్యశుద్ధి లేదు అని అర్థం. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. 18 యేళ్ళ బట్టి నాతో ఉంటూ నన్ను ఏం చేయమంటారు మాష్టారు అని చాలామంది అడుగుతారు. మీరు చెప్పిందంతా బానే ఉంది మాష్టారు! అయితే ఇప్పుడు నన్ను ఏం చేయమంటారు? 18 యేళ్ళ బట్టీ నాతో ఉంటూ అడిగే ప్రశ్న అది! ఇప్పుడు చెప్పినదంతా 18 యేళ్ళ బట్టీ చెప్తూనే ఉన్నాను. ఇదే విషయాలు చెప్తున్నాను నేను. అయినా అదే ప్రశ్న, అయితే ఏం చెయ్యమంటారు మాష్టారు? మీరు ఏ స్టేట్‌లో ఉన్నారో, మీరు ఏం సాధించగలరో, ఏం అవుతుందో మీరే ఊహించుకోండి. మీ జీవితాలు అలాగే ఉంటాయి. ఎవడు ఏం చేస్తాడు, ఏ మాష్టారు ఏం చేస్తాడు? ఎవ్వడూ ఏం చేయలేడు.

## కాలాన్ని ఉపయోగించుకోవడం అలవాటు అవటానికి కొంత టైమ్ పడుతుంది

మీరు కనక కాలాన్ని మీ చేతిలోకి తీసుకుని యుటిలైజేషన్ అంటే యుటిలైజేషన్ మళ్ళా. మళ్ళా మాష్టారు ఒకడు వెనకాతల వచ్చి అయిందా లేదా, ఇది మీరు ఎందుకు చేయలేదు అని అడగటం కాదు. కాని అలాంటి టీచర్ మీ దగ్గర ఉండటం అనేది మీ అదృష్టం. ఎంచేతంటే మీ బదులు వాడు ఆలోచిస్తాడు. కానీ వాడు మాత్రం ఎన్నాళ్ళని ఆలోచిస్తాడు? మీకు ఆ హేబిట్ inculcate (హత్తుకు పోవటానికి) అవటానికి ఓ 5,6 యేళ్ళు సహజంగా పడుతుంది. అందుకే నా దగ్గర కొచ్చిన వాళ్ళకి కొత్తలో మీరు నేను చెప్పింది చేయలేకపోతున్నాం అని రెండు మూడేళ్ళు గాభరాపడకండి అని చెప్తాను. కాని రెండు మూడేళ్ళ తరువాత కూడ మీరు చేయలేకపోయారు అంటే ఇంక డౌట్‌ఫుల్ కేసే అది. ప్రయత్నించటానికి, దాన్ని సాధించటానికి మూడు, నాలుగేళ్ళు పడుతుంది. మర్చిపోతూ ఉంటాం, బద్ధకంగా ఉంటుంది, ఆ ప్రిన్స్‌పుల్ ఉండదు. వెనకాతల చెప్పేవాళ్ళు, తోసేవాళ్ళూ ఉండరు. అంచేత రెండు మూడేళ్ళు ఓ.కే. కాని రెండు మూడేళ్ళు నాతో ఉండి మీరు ఈ స్పీడ్ అందుకోలేకపోయారు అంటే ఇంక అది డౌట్‌ఫుల్ కేసే అది. కాని మానవ జీవితంలో ఏదీ డౌట్‌ఫుల్ కాదు. ఎవరు, ఎప్పుడు, ఏ క్షణంలో మారిపోతారో ఏం చెప్పలేం. అంచేత It is not despair which is required. నిరాశ కాదు, ఇన్నాళ్ళు మనం చేయలేకపోయాం. ఇప్పుడు నుంచి అయినా మనం కాలాన్ని ఉపయోగించుకుందాం. ఇప్పుడు సీతారాంగారే (విజయవాడ) ఉన్నారు. ఒక నెలరోజులు నేను టైమిచ్చాను. వారంలోనే చేసేస్తాడేమో! చేసేశాడనుకోండి నాస్ట్రడామస్సే ఆయన. డౌటేమి లేదు, He is reincornated నాస్ట్రడామస్ అవుతాడు ఆయన.

## ప్రయత్నాలకు అవసరమైన వస్తువులు అవే వస్తాయి

నాకు మెటీరియల్ లేదు కదా మాష్టారు! మీకు ఇప్పుడే చెప్పాను, మీరు కనక ట్రై చేసుకుంటే మెటీరియల్ మీ దగ్గర కొస్తుంది. My life shows, proves it (దాన్ని నా జీవితము చూపిస్తోంది, నిరూపిస్తోంది). శ్రీచక్రం మీద వర్క్

చేస్తోన్నప్పుడు వాళ్ళ మీదకు పుస్తకాలు ఫ్లో అయ్యాయి. వర్కు ఆపేశారు, పుస్తకాలు ఆగిపోయాయి. అంచేత ఆ వర్కు ఆగితే రావు. మనస్సులో లక్ష్యశుద్ధి లేకపోవటం అంటే ఏ పని చేస్తున్నారో అది చెయ్యకుండా మధ్యలో ఇంకొకటి చేస్తారు. వ్రాస్తూ, వ్రాస్తూ ఫెయిర్ కాపీయింగ్‌కి వెళ్ళిపోతారు. ఇంకొకటి ఏదో చేస్తారు. చెప్పింది చేయరు. ఎలా వస్తుంది? రాదది. అంటే చేసిన తప్పులు చెప్తున్నానంతే. తప్పు మీరే కాదు మా వి.సి.ఆర్.లో నేనూ అదే తప్పు చేశాను కదా! అంచేత నేనేం మీకంటే గొప్ప వాడ్నేం కాదు. వి.సి.ఆర్.లో అద్భుతంగా చేశాను. చివరకు వి.సి.ఆర్. ఎగిరిపోయింది. అక్కడ లేదక్కడ. కారణం ఏంటి దాన్ని ఉపయోగించుకోలేదు. మరి వి.సి.ఆర్. ఉన్నవాళ్ళందరూ దాన్ని ఉపయోగించుకుంటున్నారా మాస్టారు? The reverse is not true ఉపయోగించుకుంటూ ఉంటే వాళ్ళు ఆ లెవల్లో ఉన్నారని కాదు. గడ్డం పెంచేశాడు, కాషాయ బట్టలు కట్టేశాడు, అందంగా జుట్టు మెరుస్తోంది, జటా ఝూటాలు కట్టేశాడు అంటే వాడు ఋషి అయ్యాడా? అవి లేకపోయినా వాడు ఋషి అయ్యిండొచ్చు కదా! లాజిక్ అర్థమవుతోంది కదా! అంచేత వి.సి.ఆర్. ఉండటం వల్ల వాడేదో గొప్పవాడు అయిపోడు. కంప్యూటర్ ఉండటం వల్ల వాడేం గొప్పవాడు అయిపోడు. దాన్ని ఉపయోగించుకోగలుగుతే మాత్రం వాడు ఖచ్చితంగా గొప్పవాడు అయిపోతాడు.

## అలసిపోయి పడిపోతే తప్ప నిద్రపోకండి

అన్నిటి కంటే పెద్ద కంప్యూటరు, అన్నిటి కంటే పెద్దది, మీరు ఉపయోగించుకోవలసినది ఈ భౌతిక శరీరం. దాన్ని రగడాయించి పారేయండి. చివరకి అది ఎలా పడిపోవాలి అంటే రాత్రికి unconsious (అచేతనత్వము) అయిపడిపోవాలి. మీ అంతట మీరు నిద్రపోకూడదు. And all Scientists live like that. That is why they gods, the present day gods. (మరియు సైంటిస్టులు అందరూ అలాగే జీవిస్తారు అందుచేతనే, వాళ్ళు దేవుళ్ళు, ఈనాటి దేవుళ్ళు.) సైంటిస్ట్ చెప్పాడు అంటే వాడు ఎంత పరమచెత్త చెప్పినా ఒప్పేసుకుంటాం మనం. ఎంచేత, వాళ్ళ జీవితం అది. వాడు అలిసిపోతేగాని పడుకోడు. ఒకవేళ పడుకున్నా వాడి బుర్రలో అదే తిరుగుతూ ఉంటుంది. కాలాన్ని కనక మీరు ఈ యాంగిల్లో ఉపయోగించుకోగలుగుతే, అర్థమైంది కదా ఏమిటో? Clear cut goal, part by part goal, having a time table and to start work immediately (లక్ష్యాన్ని స్పష్టంగా ఉంచుకోవటం, ఒక్కొక్క.భాగంగా లక్ష్య పూర్తి, టైమ్ టేబుల్ కలిగి ఉండటం మరియు పనిని తక్షణమే మొదలు పెట్టడం). ఎప్పుడో కాదు, ఎప్పుడో చేస్తాం అంటేనే గీత రాంగ్ అయింది. అయిపోయింది. అసలు అక్కడే పక్కకి జరిగింది. Instant. తక్షణమే చెయ్యండి.

## కొన్ని పనులు తక్షణమే వీలు కావు

కాని కొన్ని పనులు ఇన్‌స్టెంట్‌లో చేసేవు లేవు మనకి. ఇప్పుడు ఫలానా తారీఖున మనం అనుకుంటోన్నటువంటి వ్యక్తులు వస్తారు అనుకోండి. you will have to wait it (వాళ్ళు వచ్చేవరకు ఆగాల్సి ఉంటుంది). కాని వాళ్ళు వచ్చే లోపల మీరు చాలా పనులు చేసుకోగలరు. నేను చెప్తోన్న ఎగ్జాంపుల్స్ అర్థమవుతున్నాయి కదా! ఇంప్లిమెంటేషన్‌కి వీలుంటుందని డైరెక్ట్‌గానే చెప్తున్నాను మీకు. అలాగే మీ సాధనలో కూడ సాధనని భాగాలుగా చేసుకోండి. స్పిరిట్యువల్ యాంగిల్‌లో చెప్తున్నాను, మీ సాధన యొక్క పీరియడ్‌ని పెంచుకోండి మీరు. పెంచుకుంటే ఏమవుతుందో అర్థం అవటం లేదనుకోండి, కంగారేం లేదు. ఏమవుతుందో, ఎలా అవుతుందో మెల్లి మెల్లిగా అర్థమవుతాయి.

## ఒక వార్నింగ్

కాని ఒక వార్నింగ్ ఏంటీ అంటే మాస్టారు స్పీడుగా జీవించమని చెప్పారు అని మీరు ఓవర్‌రైడ్ అయిపోయి నెర్వస్ బ్రేక్ డవున్ తెచ్చుకున్నారు అనుకోండి. ఓ అయిదారు నెలలు ఎగిరిపోతాయి. ఇక్కడ మీరు ఒక గంట ఎక్కువ పని చేస్తారు, అక్కడ ఓ అయిదారు నెలలు ఎగిరిపోతాయి. ఒక్కొక్కసారి ఆ నెర్వస్ బ్రేక్ డౌన్ తర్వాత ఆ మొదట ఉన్న లెవెల్ రాదు. అంచేత ఈ వార్నింగ్ గుర్తుంచుకుంటూ...

*స్వస్తి ప్రజాభ్యః పరిపాలయన్తాం*
*న్యాయేన మార్గేణ మహీం మహీశాః*
*గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం*
*లోకాస్సమస్తా సుఖినో భవంతు*

*కాలే వర్షతు పర్జన్యః పృథ్వీ సస్యశాలినీ*
*దేశోయం క్షోభరహితో బ్రాహ్మణాస్సంతు నిర్భయాః*
*సర్వేభవంతు సుఖినః సర్వే సంతు నిరామయాః*
*సర్వేభద్రాణి పశ్యంతు మాకశ్చిత్ దుఃఖ మాప్నుయాత్*



## కాలానికి అగ్నికి గల సంబంధం

టైమ్‌లో రెండు ప్లేన్స్ ఆఫ్ కాన్షస్‌నెస్‌లో టైమ్ గురించి నేను టచ్ చేసి వదిలేశాను. కాని మీరు మర్చిపోతారేమోనని గుర్తు చేస్తున్నాను. Sleep and dreaming states of consciousnessలో (నిద్ర మరియు కలలు కనే చేతనత్వ స్థాయిల్లో) టైమ్‌ని ఉపయోగించుకోవటం ఎలా? ఆ టైమ్‌ని మీరు ఉపయోగించుకోగలరు. డ్రీమింగ్ స్టేట్‌లో కూడ టైమ్‌ని ఉపయోగించుకోవచ్చు. లింకన్, కెనడీ, లాల్‌బహదూర్ శాస్త్రి వీళ్ళందరికీ కూడ ఫ్యూచర్‌లో వాళ్ళు చంపివేయబడుతున్నారు అని వాళ్ళకు డ్రీమ్ స్టేట్‌లోనే తెలుసు. And many of the prophets utilised that dreamed state to predict (చాలా మంది ప్రవక్తలు భవిష్యత్ చెప్పటానికి ఆ కలల స్థితినే ఉపయోగించుకున్నారు). ఇప్పుడు నాస్ట్రడామస్ వాళ్ళూ కూడ అగ్నిలో చూసే ప్రిడిక్షన్స్ ఇచ్చేవారు. ఆ అగ్నిలో చూట్టం ఏమిటి? షిర్డీ సాయిబాబా దగ్గర ధుని ఎందుకు ఉండేది? మనం గూడ ఏదన్నా ఒక పెద్ద పని మొదలెట్టేప్పుడు ఒక పెద్ద కాంప్లెక్స్ కాని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కాని ప్రారంభించేటప్పుడు దీపం వెలిగిస్తాం. Some how the fire has a link with time. Some how. (ఏదోలా అగ్ని కాలములో సంబంధాన్ని కలిగి ఉంది. ఏదో విధంగా.) దాన్ని పట్టుకుంటే మీరు డ్రీమ్ స్టేట్‌లోకి వెళ్ళగలుగుతారు. ఆ డ్రీమ్ స్టేట్ నుంచి ఇంకాస్త మీరు లోపలికి వెళ్ళగలుగుతే మెనీ థింగ్స్ హేపెన్ (అనేక అద్భుతాలు జరుగుతాయి).

## బ్లాక్ అండ్ వైట్ టీవీని కలర్ టీవీగా మార్చండి

కాని ఆ మెనీ థింగ్స్ ఎలా జరుగుతాయి, దాని గురించి నేను ఎందుకు చెప్పలేదు అంటే ముందు ఇక్కడ స్పీడు వస్తే కదా, అక్కడ స్పీడు గురించి నేను మాట్లాడేది. మీ దగ్గరున్నదేమో బ్లాక్ అండ్ వైట్ టీవీ అయె. కలర్ టీవీలో ఏమవుతుంది మాస్టారు అంటే అదిగో చూశావా, కలర్‌లో అది ఎర్రగా కన్పిస్తుంది, అది నల్లగా కన్పిస్తుంది అంటే బ్లాక్ అండ్ వైట్ టీవీలో ఏం కనిపిస్తుంది? కనిపించదు. కాని ఇది చెప్పటం వల్ల మీరు కలర్ టీవీలుగా మారిపోతారేమో అని ఆశిస్తూ

- స్వస్తి.

ప్రకృతిలోని సమస్త గ్రహ నక్షత్రాల యొక్క గమనాన్ని మనము పంచాగము ద్వారా తెలుసుకోగలుగుతున్నామంటే అవి ఎంతగా కాల నియమాల్ని పాటిస్తున్నాయో అర్థం చేసుకోవచ్చును. ప్రకృతికి సాధకుడు ఎంతగా దగ్గరయితే అంతగా అతను ఆధ్యాత్మిక జగత్తులో ముందుకు వెళ్ళగలడు. గ్రహ నక్షత్రాలవలె సాధకుడు కూడ టైమ్ టేబుల్ ప్రకారము జీవించగలిగినప్పడే అతడు ప్రకృతికి దగ్గరవుతాడు. ప్రతి గురువు యొక్క జీవితము, ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహాత్ముల జీవితాలు సాధకుడికి మార్గదర్శనం చేస్తూ ఉంటాయి.

*నీవు చేసే ప్రతి పని ఎంత చిన్నది అయినా దానిని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే ప్రతీ పనిలోనూ విజయము సాధిస్తావు. అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా విజయము సాధించుటకు రాజమార్గము.*

**- పండిత శ్రీరామశర్మ ఆచార్య**

# ఆధ్యాత్మిక జగత్తులో అపోహలు, పొరపాట్లు

(ఆధ్యాత్మిక జగత్తులో ధ్యానము అనే పదాన్ని మనం తరచుగా వింటూ ఉంటాం. ఈ ధ్యానమనేది ఏ విధంగా చేయాలి, ఏ ధ్యాన విధానాన్ని అనుసరించాలి, వేర్వేరు ధ్యాన విధానాలు అభ్యసించవచ్చా అని ఆధ్యాత్మిక జగత్తులో అడుగు పెట్టిన ప్రతి సాధకుడికి సందేహాలు వస్తూనే ఉంటాయి. ధ్యానము గురించిన సరియైన అవగాహన లేకపోవటం వలన మరియు మనకున్న కొద్దిపాటి పరిజ్ఞానము అపోహలతో కూడికొని ఉండటం వలన పొందవలసిన ఫలితాలను పొందలేక ధ్యాన ప్రక్రియ వైపే మనస్సును త్రిప్పటానికి కష్టపడాల్సి వస్తోంది. మనకు కావలసిన వాటిని భౌతికంగా పొందటానికి ఉద్యోగాలకో, వ్యాపారాలకో, ఇంటి పనులకో కేటాయిస్తున్న సమయంలో కనీసము 100వ వంతు కూడ ఆధ్యాత్మిక సాధనలకు కేటాయించక లేక పోతున్నాం. వెయ్యి రూపాయల లాభం ఉంటుంది అంటే ప్రొద్దునే 4 గంటలకే లేచి ఆ పనిని ప్రారంభిస్తాం. కాని అద్భుతమైన లాభాలు కలుగుతాయి అని మనకు తెలిసినా కూడ ఆధ్యాత్మిక సాధనల వైపు మనస్సును పెట్టలేకపోతున్నాం అంటే కారణం ఆ సాధనలకు చెప్పబడిన ఫలితాలను మనం పొందలేకపోవటమే కదా! మాష్టారు కథల రూపంలో చెప్పిన ఈ క్రింది విషయాలు మనకు గల అపోహలను తొలగించుకోవటానికి ఉపయోగపడతాయి).

## ఏదో ఒక రాటకి కట్టేసుకుని ముందుకు వెళ్ళలేకపోతున్నాం

ఆధ్యాత్మిక జగత్తులో మనకు ఏ విధమైనటువంటి అవాంతరాలు ఎదురవుతాయో చిన్న చిన్న కథల ద్వారా తెలుసుకుందాం మనం. ఇవి నిత్య జీవితంలో ప్రతీ రోజు మనకు అనుభూతిలోకి వస్తే మీరు ఏ పుస్తకం చదివినా, ఏ సాధన చేసినా ఈ కథలు మనకు ఉపయోగపడతాయి.

**మొదటి కథ :** నేను ఈ కథ దేనికి చెబుతున్నానో జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మనం చదువుతున్న విషయాల్ని అవగాహన చేసుకోవటానికి ఏ విధమైనటువంటి అడ్డంకులు వస్తాయో చెప్తున్నాను నేను. Obstactes, అడ్డంకులు గురించి మాట్లాడుతున్నాను నేను. ఒక చాలా పెద్ద నదిలో లేకపోతే సముద్రం అనుకొందాం. ఒక సముద్రంలో ఓ నాలుగయిదు కిలో మీటర్ల దూరంలో రెండు ద్వీపాలున్నాయి. ఈ రెండు ద్వీపాల మధ్య ప్రతీ పూర్ణిమకి ఒలింపిక్ గేమ్స్ జరుగుతూ ఉంటాయి. మంత్లీ ఒలింపిక్స్ అన్న మాట. ఒక పూర్ణిమ నాడు ఈ ఊర్లో జరిగితే, ఇంకో పూర్ణిమ నాడు ఆ ఊర్లో జరుగుతాయి. యువకులు ముందే తయారయిపోతూ ఉంటారు.

అలాగే ఒక పూర్ణిమ నాటి పోటీలకు యువకులు తయారయ్యారు. ఇప్పుడయితే ఒలింపిక్స్ గేమ్స్‌లో పాల్గొనేవాళ్ళు ఎవరైనా ఇంజక్షన్స్, స్టెరాయిడ్ ఇంజక్షన్స్ ఏమైనా తీసుకొన్నారేమోనని సాధారణంగా టెస్ట్ చేస్తున్నారు. ఆ పల్లెటూళ్ళలో, ముఖ్యంగా ఆ ద్వీపాలలో ఆ పద్ధతి ఏమీ లేదు. కాబట్టి యువకులు బాగా మందు దట్టించేశారు. దట్టించేసి బయలుదేరారు. ఇంక పడవ వేసుకుని అటు వైపు వెళ్ళాలి. సరే పడవ మీద అందరూ కలిసి గెలుపు మాదే, గెలుపు మాదే, గెలుపు మాదె అంటూ కూర్చుని తెడ్లు వేసేస్తున్నారు. అందరూ మత్తులో ఉండి తెడ్లు బాగా వేస్తున్నారు. మెల్లిగా సూర్యోదయం అయింది. తెడ్లు వేసేస్తున్నారు, అరుపులు అరిచేస్తున్నారు కాని, వాళ్ళు పడవని ఏ రాటకి అయితే కట్టేశారో, ఆ కట్టు విప్పలేదు. ఆధ్యాత్మిక జగత్తులో కూడ మనం చేసేటటువంటి ప్రమాదం కూడ ఇదే. ఏదో ఒక రాటకు కట్టుబడిపోయి ఉంటాం. ఆ రాటకి కట్టుబడిపోయి కనుక మీరు ఎంత అద్భుతమైన పుస్తకాన్ని మీరు చదివినా కళ్ళజోడుతోనే చూస్తారు కనుక ఆ రంగే కనిపిస్తుంది. అలా కట్టుబడి ఉండకండి. స్వేచ్ఛగా ఉండండి. కంప్లీట్ ఫ్రీ. ఒకరు ఒక విషయాన్ని ఒక యాంగిల్‌లో చేప్తే, ఇంకో రోజు ఇంకో యాంగిల్లో చెప్పవచ్చు.

## సాధనలలో అనుకరణ

**రెండవ కథ :** ఇది నాకు చాలా ఇష్టమైన కథ. ఈ కథ చెప్పకుండా అసలు నేను ఎప్పుడూ ఉండను. ఎవరినైనా ఎప్పుడైనా మీకు రామకృష్ణ తెలుసా అని మీరు అడిగితే వాళ్ళు తెలుసును అన్నారనుకోండి, మీకీ కథ తెలుసా అని అడగండి. ఈ కథ తెలియలేదు అంటే వాళ్ళకి రామకృష్ణ తెలియదు అని అర్థం. అంత ఇష్టం ఈ కథ నాకు.

నసీరుద్దీన్ కథ ఇది. అంచేత నా స్నేహితులందరికి ఈ కథ ఏమిటో తెలిసిపోయి ఉంటుంది. కాని తెలిసిపోయినా



నా స్నేహితులలో కాని, నాలో కాని ఆచరణలోకి రావటం లేదు. అంచేత ఆ కథ మరలా చెప్తున్నాను. శ్రీనగర్‌కి కొంచెం దూరంలో చిన్న పల్లెటూర్లో ఒక చిన్న పొలం ఉంది. ఆ పొలానికి మన ముల్లా నసీరుద్దీన్‌గారు అధిపతిగారన్నమాట. ఏదో పంట వేశారక్కడ. పంట పక్వానికి రావడంతో కాపలా కాస్తున్నాడు. సాయంత్రం అయిపోగానే పొలం వెళ్ళి రాత్రంతా కాపలా ఉండి ప్రొద్దునే వచ్చేస్తాడు. పగలు ఇంటి దగ్గర పనుల్ని, చిన్న పిల్లల్ని చూసుకుంటూ ఉంటాడు. ఇదీ రోజూ జరిగేటటువంటి ఆయన కర్మకాండ. శనివారం నాడు మాత్రం శ్రీనగర్ వెళ్ళటానికి అతని భార్య పర్మిషను ఇచ్చింది.

సరే ఒక శనివారంనాడు ఆయన శ్రీనగర్ వచ్చాడు. శ్రీనగర్ వస్తే అక్కడ ఒక డాక్టర్స్ కాన్ఫరెన్సు జరుగుతోంది. ఆ కాన్ఫరెన్సులో డాక్టర్సు అందరూ చావు గురించి మాట్లాడుకుంటున్నారు. మన నసీరుద్దీన్‌గార్కి పనీ పాట ఏం లేదు కదా! మామూలుగా, కాజువల్‌గా అక్కడికెళ్ళి వాళ్ళ మాటలు వింటున్నాడు. మైకులోంచి మాటలు విన్పిస్తున్నాయి. ఏమని వినిపిస్తున్నాయి, "చనిపోయిన వాడి శరీరంలో కదలిక ఉండదు. శరీరం మంచువలె గట్టిపడిపోతుంది. శరీరం బిగుసుకుపోతుంది". ఇంకా చెప్తూ ఉంటే గడియారం చూసుకున్నాడు. భార్య గుర్తొచ్చింది, పొలం గుర్తొచ్చింది. బాబోయ్ అని ఒక్క గెంతు గెంతి ఇంటికి వెళ్ళాడు. ఇంటికి వెళ్ళేసరికి బాగా ఆలస్యం చేశావు, నీకు భోజనం లేదు, పొలం వెళ్ళిపో అంది. కట్టుకునే బట్టలు కూడ ఏమీ ఇవ్వలేదు ఆవిడ.

ఏం చేస్తాడు పాపం? ఆ చలిలోనే అలాగే పొలానికి వెళ్ళిపోయాడు. ఆ పొలంలో ఉన్నటువంటి మంచె ఎక్కి పడుకున్నాడు. చలి, విపరీతమైన చలి. ఆ విపరీతమైన చలి వచ్చినప్పుడు ఎప్పుడో ఒంటి గంటకి నిద్రపట్టింది, నిద్ర పోయాడు. రెండున్నర, మూడు ప్రాంతానికి ఆ శ్రీనగర్ చలికి బిగుసుకు పోయాడు. కళ్ళ మీద కూడ మంచుపడి ఐస్‌లా ఫార్మ్ అయి కళ్ళు మూసుకొని పోయాయి. ఇంతలో మెలకువ వచ్చింది. చేతులు కదపాలి అనుకున్నాడు. కదపలేక పోయాడు. బిగుసుకు పోయాయి. కళ్ళు తెరవాలి అనుకుంటున్నాడు, తెరవలేక పోతున్నాడు. అప్పుడు అనుకున్నాడట, ఓహో దీన్నా డాక్టర్లు చావు అంటారు అని. ఈ లోపులో ప్రతీ ఊళ్ళో పెందలాడే లేచే వాళ్ళు ఉంటారు కదా! అక్కడ కూడ ప్రార్థన చేసుకోవటానికో, దేనికో మూడు, మూడున్నర ప్రాంతంలో లేచిన వాళ్ళు పొలం వస్తే ఈయన కన్పించాడు. ఇతనెవరో చనిపోయినట్టు ఉన్నాడే అనుకున్నారు. హమ్మయ్య అనుకున్నాడు. కన్ఫర్మేషను వచ్చింది. వెళ్తున్న వాళ్ళెవరో చూసి చనిపోయాను అంటున్నారు, కన్ఫర్మేషను వచ్చింది సరే బావుంది అనుకున్నాడు. ఈ లోపులో ఈగలు వాలితే తోలుకుందా అనుకుంటున్నాడు కాని చేయి బిగుసుకుపోయి ఉండటం వల్ల తోలుకోలేక పోతున్నాడు. అయ్యో! ఈగలు ముసురుతున్నాయిరా, తోలుకోలేకపోతున్నాడు. గ్యారంటీగా చచ్చిపోయాడు ఊళ్ళోకి తీసుకుపోదాం అనుకున్నారు. అక్కడ ఉన్న కర్రలు పట్టుకున్నారు, దాని మీద పడుకోబెట్టారు. పడుకోబెట్టేసి ఊళ్ళోకి తీసుకుని వెళ్ళారు. ఊళ్ళోకి వెళ్ళాక నాలుగు రోడ్లు కూడలి వచ్చింది. అయ్యో! ఈయనెవరో తెలియదు, ఈయన ఇల్లు ఎక్కడో తెలియదు. ఏం చేద్దాం, ఈ మూల పడేద్దాం. ఈ ఊళ్ళోవాడే అయిఉంటాడు కదా! తెలిసిన వాళ్ళెవరైనా చూస్తే చెప్తారులే అనుకుంటున్నారట. ఈ లోపులో వీళ్ళు తాళ్ళు పెట్టి కట్టడం వాటిల్లో ఇతనికి ఒళ్ళు స్వాధీనంలోకి వచ్చి నాలుగు రోడ్ల కూడలి రాక ముందు నుంచే మాట్లాడదామని అనుకుంటున్నాడు. కాని డాక్టర్సు చనిపోయిన వాడు మాట్లాడకూడదు అని చెప్పారు కాబట్టి మాట్లాడటం లేదు. నాలుగు రోడ్ల కూడలి వచ్చేసరికి మూల విసిరేస్తారేమోనని భయం వేసి, ఎక్స్క్యూజ్ మి, నేను, చనిపోయాను,నేను మాట్లాడకూడదు. కాని నా ఇల్లు ఎక్కడో మీకు తెలియదు కనుక ఆ నాల్గవదే నా ఇల్లు' అని మళ్ళీ పడుకున్నాడు. వాళ్ళ పరిస్థితి ఊహించుకోండి. బాబోయ్ దెయ్యం అని ఇతన్ని అలా విసిరేసి వాళ్ళు పారిపోయారు.

ధ్యానస్థితి గురించి మనం సాధన చేస్తున్నప్పుడు అదే పరిస్థితి వస్తుంది. ధ్యానస్థితికి వెళ్ళకుండా ధ్యానస్థితిలో ఉన్నటువంటి ప్రవర్తన అంతా చేస్తూ ఉంటాం మనం, అది చేయకండి అంటున్నాను. సాధనలో ఈ ఒక్క జాగ్రత్త మనం తీసుకుంటే చాలు. జపం చేస్తున్నాం, ధ్యానం చేస్తున్నాం, దోమ కుడుతుంది. ఏం చేస్తాం? దోమ కుడుతోందని మీకు తెలుస్తోంది కదా! ధ్యానం చేస్తున్నాం కనక కదలకూడదని బిగుసుకు పోవటం ఎందుకు? ధ్యానం చేసుకుంటున్నాం, నాలుగున్నర అయింది. పాలవాడు తలుపుకొడతాడు. మీరు మెలకువగా ఉన్నారు, మీకు పాలవాడు వస్తున్నాడని తెలుసు. నేను ధ్యానంలో కూర్చున్నాను కనుక నా భార్యో, పిల్లలో ఎవరో లేచి తలుపు తీయాలి తప్ప, నేను తీయను అంటే అది ధ్యానం కాదు. మీరు నిజంగానే ధ్యానస్థితిలోకి వెళ్ళిపొండి. వాల్మీకి వెళ్ళాడు, ధ్యానస్థితిలోకి వెళ్ళిపోయాడు. శరీరాన్ని వల్మీకాలు తినేసినా ఏమీ మాట్లాడలేదే! లక్ష్యం మరచిపోకండి. ఆధ్యాత్మిక జీవితంలో మనం ఎక్కడ

దెబ్బతిన్నాం. అంటే మనం ధ్యానం చేస్తూ ధ్యానం చేయటం లేదు. జపం చేస్తూ జపం చేయటం లేదు. యోగ సాధన చేస్తూ, ఆ సాధన అంటే ఏమిటో ఇమిటేషను చేస్తున్నాము తప్ప, ఆర్టిఫిషియాలిటి (కృత్రిమత్వము) ఉంది తప్ప ఒరిజినాలిటి లేదు. మనం గుర్తుంచుకోవాల్సిన రెండవ పాయింట్ అది.

మొదటిపాయింట్ ఏమిటంటే we are not loosing our notions. (మనం ఏర్పరచుకున్న అభిప్రాయాలు వదులు కోవటం లేదు.) పడవని ఎక్కడో కట్టేసుకున్నాం. ఇది కరక్ట్ అనుకున్నాం, ఆ పడవని అక్కడే ఉంచుకున్నాం. ఇంక వేసుకోండి తెడ్లు మీ ఇష్టం. రామ నామంతో తెడ్లు వేస్తారో, క్రైస్ట్ అని తెడ్లు వేస్తారో, ముల్లా అని తెడ్లు వేస్తారో, అల్లా అంటారో, S.S.Y. అంటారో, రజనీష్ అంటారో మీ ఇష్టం. మీరు మాత్రం ఎక్కడ ఉన్న వాళ్ళు అక్కడే ఉంటారు. ఎందుకని? మరి ఆ తాడు విప్పలేదు కదా! ముందు అక్కడ ఆ తాడు విప్పండి. ఆ తాడు విప్పిన తరువాత ఆ సాధన యొక్క రిజల్ట్సు మీ శరీరంలోకి రానివ్వండి. వాటంతట అవే వస్తాయి. రిజల్ట్సు రాకుండా రిజల్ట్సు వచ్చినట్టు ప్రవర్తిస్తూ ఉంటామే, ఆ "కట్టు", ఆ కట్టు అడ్డు తగులుతూ ఉంటుంది. ఆ బోల్టు, ఆ బోల్టుని తగలనివ్వకండి. ముందు అది చాలా ఇంపార్టెంటు.

మూడోది ఉంది. ఇది కూడ మన సాధకులందరూ చేసేటటువంటి తప్పే. ఈ కథ చాలా మంది వినేఉంటారు కాని, ఇందులోని అంతరార్థాన్ని చూసుకోం మనం. "పునర్ మూషికో భవ" అని కథ పేరు. తిరిగి ఎలుక అయి పోయింది. ఈ కథని రకరకాలుగా చెబుతూ ఉంటాం. ఎన్ని రకాలుగా చెప్పినా అంతరార్థం ఏమిటంటే ఎన్ని గుళ్ళకు వెళ్ళినా, ఎక్కడకు వెళ్ళినా మనలో ఏ మార్పులు లేకుండా ఎలా ఉన్నవాళ్ళం అలాగే ఉంటున్నాం. (ఒక ఋషి జాలితో ఒక ఎలుకను యువతిగా మార్చి ఆశ్రయం ఇస్తే ఆ యువతి తనకు అందరికంటే గొప్పవాడైన వరుడు కావాలనుకొని సూర్యుడు కంటే మేఘాన్ని, మేఘం కంటే వాయుదేవుణ్ని, వాయుదేవుడు కంటే పర్వతాన్ని, పర్వతం కంటే ఎలుకను గొప్పగా భావించి తిరిగి ఎలుకగా మారిపోయి తనకు నచ్చిన ఆ ఎలుకను వివాహం చేసుకుంటుంది.)

**మూడవ కథ :** పాండవులు తీర్థ యాత్రలకు బయలుదేరారంట. శ్రీకృష్ణుడు వచ్చాడు. మేము తీర్థయాత్రలకు బయలుదేరాం, నీ ఆశీర్వాదం కావాలి అన్నారు. ఓ, దానికేం. ఆశీర్వాదం కావాలి కదా, ఇచ్చేస్తాను అన్నాడు. ఇచ్చేశాక ఏం చేశాడంట, ఒక చెంబు ఇచ్చాడంట. చెంబు ఇచ్చి మీరెన్ని తీర్థాలలోకి వెళుతున్నారో, ఎన్ని చోట్లకి వెళుతున్నారో అన్ని చోట్లా మీరెన్నిసార్లు మునుగుతున్నారో అన్నిసార్లు ఈ చెంబును కూడ ముంచండి అన్నాడంట. భీముడున్నాడే, భీముడికెప్పుడూ అన్నీ క్వచ్చన్సే, అన్నీ అనుమానాలే. మేం ఎన్నిసార్లు మునుగుతామో అన్నిసార్లు ముంచమంటున్నావు, నేను పదిసార్లు మునగొచ్చు, అర్జునుడు మూడుసార్లు మునుగుతాడు, యుధిష్టురుడు ఒకసారి మునుగుతాడు. అన్నీ కలిపి ముంచాలా, ఏదో ఒకసారే ముంచాలా, ఇందులో సగం, అందులో సగంసార్లు ముంచాలా అంటూ రకరకాల ప్రశ్నలు వేశాడు. ఏం అక్కర్లేదు ప్రతీ చోటా ఒకసారి ముంచండి చాలు అన్నాడు. తర్వాత వాళ్ళు తీర్థ యాత్రలకు వెళ్ళి ఒక సంవత్సరంపాటు తిరిగారు. తిరిగొచ్చాక వాళ్ళు కృష్ణుడితో ఏదో చెప్పబోయారట. ఏదేది ఆ చెంబు ఏది అన్నాడట. ఇచ్చాక "ఆహా! చెంబుది ఏం అదృష్టం? ఎంత పుణ్యం సంపాదించుకుందో కదా!" (మన తీర్థయాత్రలు, మన సాధనలు కూడ ఇలాగే ఉంటున్నాయి.)


సందేశ తరంగాలు
(మాష్టారి ఆడియో కేసెట్లు)

స్వర్ణయుగములో వస్తున్న ఆర్టికల్స్ తాలూకు కేసెట్లు మరియు వివిధ అంశాలపై మాష్టారు ఇచ్చిన ఆడియో కేసెట్లు ప్రక్కనున్న చిరునామా నుండి లభించును.

కేసెట్ వెల రు. **35/-** (పోస్టేజీ అదనం)

చిరునామా :

కె. సావిత్రి,
లక్ష్మీ మోటారు స్టోర్స్,
పాత బస్టాండ్ వద్ద,
గుంటూరు.
ఫోన్ : నెం. 235347 (నివాసం)




# ఎల్లలులేని ప్రపంచాన్ని స్థాపించటంలో భాగస్వామ్యము వహించి జీవితాన్ని చరితార్థం చేసుకోండి

(3-5-98న గుంటూరులో ఇచ్చిన ఉపన్యాసం)

## భక్తుడు అంటేనే పనికిరానివాడు అనే పరిస్థితిని మార్చండి

భక్తులు అంటేనే ఎవరికీ ఉపయోగపడకుండా జీవించేవాడు అనేటటువంటి ఒక అర్థం భారతదేశంలో బాగా వ్యాప్తి చెంది ఉంది. అందుకే ఎవరైనా వాళ్ళవాడు భక్తుడు అవుతున్నాడంటే భయం. ఇంట్లో వాళ్ళకి కాని, బయట వాళ్ళకి కాని ఎవరికైనా వాడు పూజలు చేస్తున్నాడంటే చాలా భయం వేస్తుంది. ఎందుకు భయం వేస్తుంది అంటే వాడు వాడికి పనికి రాకుండా పోవటమే కాకుండా కుటుంబ సభ్యులకి పనికిరాకుండా పోవటమే కాకుండా సమాజానికి బరువౌతాడు.

1965-66 సర్వే ప్రకారం భారతదేశంలో 60 లక్షల మంది కాషాయాంబరధారులు ఉన్నారు. ఒక్క వివేకానంద ప్రపంచాన్ని ఊపగలిగాడు. ఇప్పటికీ. మరి అరవై లక్షల మంది కాషాయాంబరధారులు 1960కే ఉన్నారు. ఆధ్యాత్మికత అంటే ఎవడికైనా భయం వేస్తోంది. అడుక్కు తినేవాడు, వాడికి పనికి రాకుండా, కుటుంబానికి పనికి రాకుండా, జీవించేటటువంటి ఒక చిత్ర విచిత్రమైనటువంటి పరాన్నభుక్కు, Parasite ఆధ్యాత్మిక దారిలో ఉన్నటువంటి వాడు అనేటటువంటి పరిస్థితిని మనం మార్చగలగాలి. మొదటి పాయింట్ అది గుర్తుంచుకోండి.

మనం చేసేటటువంటి ప్రయత్నంలో మొట్టమొదటి మనం ప్రపంచానికి అందించవలసినటువంటి సందేశం ఏంటంటే భగవంతుని యొక్క భక్తుడు ఏది చేసినా అది సంపూర్ణ విశ్వానికి మంగళకరమైనటువంటి పని అవుతుంది. అందరికి ఆహ్లాదము కలుగజేసేటటువంటి పని అవుతుంది. అంతే తప్ప ఇంకోళ్ళని బాధ పెట్టేటటువంటి పని కాదు. ఇది మీరు చాటి చెప్పగలగాలి. అంటే ఏమిటి? మేం చేస్తున్నాం అని చెప్తే ఏం లాభం? ప్రక్కవాడు గుర్తించగలగాలి. అలా గుర్తించటానికి తగినటువంటి జీవిత విధానానికి కావలసిన నియమాలు ఆధ్యాత్మిక మార్గంలో చాలా ఉన్నాయి.

## కార్యక్రమాల విస్తరణ గుర్తించి తొందరపడండి

ఈనాడు మనం చేస్తోన్నటువంటి కార్యక్రమం, ప్రత్యేకంగా అనేక సంస్థలు మనం పెట్టుకుని కార్యక్రమాలు చేస్తున్నాం. ఋషి ప్రణాళిక అవతరణ కూటమి సాధనా శిబిరము తర్వాత కనీసము అయిదారు ట్రస్టులు క్రొత్త క్రొత్తవి మనం పెట్టుకోవలసి వచ్చింది. దేవమాత గౌతమీ ట్రస్ట్ అనేది మనకు సరిపోలేదు. మన కార్యక్రమ విస్తరణ ఎంత ఎక్కువైందీ తెలుస్తే, మీరు ఎంత వెనకాతల పడుతున్నారో అర్థమైతే కొంచెం తొందరపడతారు. 1980 నుంచి నేను తొందరపెడుతున్నాను. కాని ఇప్పుడు ఇక మిమ్మల్ని తొందర పెట్టడానికి కూడ నేను మీకు లభ్యం కాను. ఇవాళ నేను చెప్పింది విని మీరు ఏదైనా చేయగలిగితే ఓ.కె. చేయలేకపోతే మీ అంతట మీరు అవస్థ పడాల్సిందే. మీకు మరలా వార్నింగ్ ఇచ్చి మీరు వెనకాతల పడిపోతున్నారు, మీరు ఏదో అనుకుని, చాలా గొప్పవాళ్ళం అనుకుని గంగలో దిగుతున్నారు అని చెప్పటానికి కూడ నాకు టైం ఉండదు. ఏవేం చేయబోతున్నాం, ఏవేం చేపట్టబోతున్నాం, ఏవేం చేస్తున్నాం అనే దానికి ముఖ్యంగా మూడు గుర్తుంచుకోండి.

## ఒకే ప్రపంచాన్ని స్థాపించే ప్రయత్నాలలో సహకరించి చరితార్థులు కండి

మన యొక్క సాధన, మన యొక్క ప్రయత్నాలన్నీ కూడ ఒకే ప్రపంచము స్థాపించటానికి జరుగుచున్నవి. రవి అస్తమించనటువంటి సామ్రాజ్యాన్ని ఎదుర్కోవటానికి ఒక గోచీ పెట్టుకున్న వ్యక్తి నించున్నాడు. గాంధీజీ. సాధించాడు కదా! ఎలా సాధిస్తాడో అనుకున్నారు. ఎలా సాధిస్తాడు? టైం వచ్చింది, సాధించాడు. అంచేత మీరు సాధిస్తారా, సాధించరా? నాకు తెలీదు. నేను సాధించగలుగుతానా, సాధించనా? అదీ తెలీదు నాకు. కాని అది జరుగుతుందది. ఆ జరిగే దాంట్లో మీ ప్రయత్నం కూడా ఉంటే ఒక భగత్‌సింగ్ గురించి చెప్పుకుంటున్నట్టో, ఒక వివేకానందని చెప్పుకుంటున్నట్టో, ఒక శ్రీరామశర్మ ఆచార్యను గూర్చి చెప్పుకుంటున్నట్టో, ఒక దయానంద సరస్వతిని గూర్చి చెప్పుకున్నట్టో మీ గురించి కూడ

చెప్పుకోబడుతుంది. లేదు, అనేక మంది పుట్టారు, అనేక మంది చచ్చారు. అందులో మనం కూడ ఒకళ్ళం. దానికేముంది, అనేక క్రిమికీటకాలు పుడుతున్నాయి, చస్తున్నాయి. మనం పుడతాం, మనం చస్తాం. ఆ ఆవేదన అర్థం చేసుకోండి. మీకసలు చీమ కుట్టినట్టు కూడా ఉండటం లేదు. అదీ నా బాధ. ఒకే ప్రపంచము, ఎల్లలు లేని ప్రపంచము ఖచ్చితంగా ఈ రెండేళ్ళల్లో, మూడేళ్ళల్లో వస్తుంది. దానికి మీరేదైనా సహకరించగలిగితే గొప్ప. పూర్వకాలంలో కూడా ఎందుకు! మన భగత్‌సింగ్ వాళ్ళని బ్రిటీష్ పోలీసుల యొక్క ఉచ్చు నుంచి దాటించటానికి అనేక మంది గృహిణులు. చేయకూడని పనులు కూడా చేసి వాళ్ళని దాటించారు. భగత్‌సింగ్ వాళ్ళూ ఇరుక్కుంటే దాటించారని వాళ్ళ గురించి ఇప్పుడు చెప్పుకుంటున్నాం కదా! మిగతా వాళ్ళ గురించి ఏం చెప్పుకుంటున్నాం?

## సహకరించలేకపోతే పనిచేసేవాళ్ళకి అడ్డుతగలకండి

ఇంత మంది మహాత్ములు 5000 సంవత్సరాలనుండి కూడ ఈ 2000 సంవత్సరము లోపల ఈ సంఘటనలు జరగబోతున్నాయి అని చెప్పినా కూడ మీరు చేయటం లేదంటే మనం అసలు భారతీయులం కాదు. మనకి అసలు ధర్మం మీద నమ్మకం లేదు. ఇది ఒప్పేసుకుందాం. ఒప్పేసుకుని పనిచేస్తున్న వాళ్ళకి దయచేసి అడ్డు తగలకండి. ఈ సంస్థలో ఉండకండి. ఎంచేతంటే పని చేయని వాళ్ళు ఉంటే వచ్చే గొడవేంటి అంటే ఇది కలియుగం.Mass. పని చేయని వాళ్ళు ఎక్కువయితే, 51 మంది law (చట్టం) పాస్ కాకూడదని ఓటు వేస్తే మిగతా 49 మంది పని గోవిందా. వాళ్ళు చెయ్యాలనుకున్నా చేయలేరు వాళ్ళు. ఇక్కడ పని చేయని వాళ్ళ ముఠా ఎక్కువవుతోంది. నా అంతట నేను మీరు పనికిరారు దయచేసి వెళ్ళిపొండి అని గ్యారంటీగా ఈ రెండు మూడు నెలల్లో అంటాను. అలా అనిపించుకోకుండా మీరు బయటకు వెళ్ళిపోతే ఓ.కే. లేకపోతే నేను గ్యారంటీగా అంటాను. ఎంచేతంటే మీరు పని చేసేవాళ్ళకి అడ్డు తగులుతారు కనక. అంచేత. మీ మీద నాకు కోపం ఏం లేదు. మీరు హాయిగా, సుఖంగా ఉంటాను అంటే మిమ్మల్ని బాధపెట్టటానికి నేనెవర్ని? చాలా అన్యాయం అసలు. ఇంత ఎండా కాలంలో ఇలా రమ్మంటే ఏమైనా అర్థం ఉందా? మీరు చల్లగా ఏ మ్యాట్నీ షోకో వెళ్ళి పడుకుని ఉండేవాళ్ళు కదా!

## ఎల్లలు లేని ప్రపంచం కోసం శ్వాస యొక్క ధర్మం స్థాపించబడాలి

ఎల్లలు లేనటువంటి ఒక విశ్వాన్ని స్థాపించాలి. ఇది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. ఎల్లలు లేని విశ్వాన్ని స్థాపించటమంటే ఏమిటి? ఇప్పుడు మీరు ఢిల్లీకెళ్ళాలనుకుంటే మీరు రైల్వే స్టేషనుకు వెళతారు, టికెట్ కొనుక్కుంటారు, వెళ్ళిపోతారు. ఒక వీసా, ఒక పాస్‌పోర్ట్ మీకు అక్కర్లేదు. అలాగే ప్రపంచంలో మనం ఎక్కడికైనా వెళ్ళిపోగలగాలి. అది రావాలి. వస్తుంది. కాని అది రావాలి, వస్తుంది అనటానికి పెద్దగా అడ్డు తగిలేదేమిటంటే, ధర్మము అంటే ఏమిటో మనకు తెలియటం లేదు. ఒకే విశ్వము రావాలి అంటే ముందు ఒకే ధర్మస్థాపన జరగాలి. వీళ్ళు ముస్లిమ్స్, వీళ్ళు క్రిష్టియన్స్,వీళ్ళు హిందువులు, వీళ్ళు జైనులు, వీళ్ళు కృష్ణ భక్తులు, వీళ్ళు రామ భక్తులు ముందు అది ఆపండి ఇంక. మనం గాయత్రీ భక్తులం కూడా కాదు మనం. ఏం భక్తులం? జీవించి ఉండేటటువంటి వ్యక్తుల యొక్క భక్తులం. శవము-శివము. తేడా ఎక్కడ చెప్తున్నారు? ఇంట్లో శవం ఉంటే వాడు ఎంత ప్రీతిపాత్రుడైనా సరే ఎంత గొప్పవాడైనా సరే ఏం చేస్తాం, తొందర తొందరగా తీసుకెళ్ళిపొండి అంటాం. శవానికి శివానికి తేడా ఎక్కడ వస్తోంది? ఊపిరాడుతుంటే వాడు కోమాలో ఉన్నా కూడ ఇంట్లో ఉంచుకుంటాం మనం. అమెరికాలో 15 యేళ్ళ బట్టి కోమాలో ఉన్న వాళ్ళు ఇంకా జీవించి ఉన్నారని అంటాం. కోమాలో ఉన్నా ఎందుకు జీవించి ఉన్నారు? వాళ్ళల్లో శ్వాస ఆడుతోంది కనక. మనం ఆ శ్వాస యొక్క భక్తులం. ఆ గాయత్రీమాత యొక్క భక్తులం. ఆ శ్వాసనుపయోగించుకొని ప్రపంచమంతటా శ్వాస పీల్చుకుంటున్నటువంటి విజ్ఞానాన్ని, ఆ గాయత్రిని (శ్వాసని) తెలుపుతున్నటువంటి విజ్ఞానాన్ని తెలుసుకున్నటువంటి ధర్మాన్ని మాత్రమే మనం పాటించబోతున్నాం. మన ధర్మమేమిటో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. శ్వాస. శ్వాస ఉంటే మనిషిని ఇంట్లో ఉంచుతాం. శ్వాస పోయిన వ్యక్తి ఎంత గొప్పవాడయినా, మనకి అతని మీద ఎంత ప్రేమ ఉన్నా మనం ఇంట్లో ఉంచటం లేదు. గెంటేస్తాం. ఉంచం కదా! అదీ మన ధర్మం.

## శ్వాస పీల్చే ప్రతి వ్యక్తీ భగవత్స్వరూపుడే

శ్వాస. శ్వాస మనం మాత్రమే పీలుస్తున్నామా? శిల్పుల్ని అడిగితే రాళ్ళు కూడ పీలుస్తున్నాయి అంటారు. చెట్లు



పీలుస్తున్నాయి అనటానికి మనకి డౌటే లేదు. పక్షులు పీలుస్తున్నాయి. ఆకాశం, ఆకాశంలో కూడ పల్సేషన్స్ ఉంటాయి. కోట్ల కోట్ల సంవత్సరాలకి ఒకసారి అలా తగ్గుతుంది, ఒకసారి అలా పెరుగుతుంది. దాన్నే మనం ప్రళయం అని పిలుస్తూ ఉంటాం. అంచేత ఈ ధర్మాన్ని, శ్వాస యొక్క ధర్మాన్ని అర్థం చేసుకుని, ఆ విధంగా జీవించేటటువంటి వ్యక్తులను మనం ఫాస్ట్‌గా తయారుజెయ్యాలి. ఆ విధంగా తయారుజేసి, ఆ శ్వాస యొక్క ధర్మాన్ని అర్థమయ్యేటట్టు చేసి, ఆ శ్వాసయొక్క ధర్మాన్ని ప్రపంచానికి అందించాలి. ఇంక మనము ముస్లింలము కాము, క్రిస్టియన్స్ కాము. క్రైస్ట్ ఒక్కడే మన గురువు కాదు, ప్రాఫెట్ మహ్మద్ ఒకడే మనకు వక్త కాదు, ఋషులు ఒక్కళ్ళే మనకు వక్త కాదు. శ్వాస పీలుస్తున్నటువంటి ప్రతీ వ్యక్తీగూడా భగవత్స్వరూపుడే. రాయి ఉంది. ఆ రాయిలోంచి కృష్ణ విగ్రహం రావాలి అంటే రాయికి మనం ఏమైనా కలుపుతున్నామా, తీసేస్తున్నామా? ఒక బండ రాయి ఉంది. అందులోంచి ఒక దత్తాత్రేయుడి విగ్రహమో, కృష్ణ విగ్రహమో మనం తీసుకోవాలి. తీసుకోవాలి అంటే ఆ రాయికి మనమేం కలపం. ఆ రాయిలో ఉన్నవి తీసేస్తాం. ముందు అది నేర్చుకోండి. ఆధ్యాత్మికత అంటే నాకు నాలుగు బిల్డింగులు ఉన్నాయా, నాకు నాలుగు లక్షల రూపాయలున్నాయా, నాకు నాలుగు కోట్ల రూపాయలున్నాయా? నేను సాయి అనేసరికల్లా నాకు రెండు బిజినెస్ ఆర్డర్స్ వచ్చాయి! నాన్సెన్స్! అది అసలు ధర్మమే కాదది. అలాంటి ధర్మాన్ని పాలించేటటువంటి వ్యక్తులుగా మీరు మారకండి. మీరు ఆ పుస్తకాన్ని తగలెట్టండి. ఈ మహిమల గురించి, దాన్ని గురించి చెప్తారే ఆ పుస్తకాల్ని మీరు తగలెట్టండి. నేను ఒకసారి సాయి అన్నాను తలనొప్పి తగ్గిపోయింది! హాస్పిటల్స్ అన్నీ మూసెయ్యాలప్పుడు. సాయి అనుకుంటే చాలుగ, మరి ఎందుకు హాస్పిటల్స్? ఆ సత్యసాయి ఎందుకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టించాలి. సాయి అనుకుంటే రోగ నివారణ అయిపోతుందని ఆయనకి తెలియదా? ఆయన ఏమన్నా పిచ్చివాడా? ఆ మాత్రం కామన్‌సెన్స్ కూడా లేని దద్దమ్మలు ధర్మంలో చేరటం వల్ల ఈ గతి పడుతోంది. ఈ రెండేళ్ళల్లోను జాగ్రత్తగా ఈ భావన అర్థం చేసుకోండి. ఒకే ధర్మము. శ్వాస ఎప్పుడూ ఆగదు. శ్వాస ఆగితే జీవితమే ఆగిపోతుంది.

## లక్ష్యమేమో ఎల్లలు లేని ప్రపంచము - మన గడప దగ్గరే ఎల్లలాయె!

మీ కార్యక్రమాలకి ఒక టైమ్ పెట్టుకుని ఈ టైమ్‌కి మాత్రమే చెస్తాను, ఇది పడుకునే టైము అని మీరు పెట్టుకోకండి. లక్ష్యమేమిటి? ఎల్లలు లేనటువంటి ఒక విశ్వాన్ని తయారు చేయాలి మీరు. కాని మీ ఇంట్లోనే ఎల్లలు. వీళ్ళు మన ఇంటికి వచ్చారనుకోండి భరించలేం, వాళ్ళెవరో వచ్చారనుకోండి భరించలేం. నచ్చరు మనకి. ఫలానా టైముకే రావాలి. ఎల్లలు లేని కుటుంబాన్ని, ఎల్లలు లేనటువంటి విశ్వాన్ని స్థాపించేటటువంటి వాళ్ళు ఎలా ఉండాలి? ఎల్లలు లేకుండా ఉండాలి. కబుర్లు మాత్రమే ఎల్లలు లేని ప్రపంచం. ఎల్లలు లేని ప్రపంచాన్ని స్థాపిస్తాం అంటాం. మన గడప దగ్గరే ఎల్లలు. అది ఎలా చేస్తామో చూసుకోండి. నేను చెప్తోన్నది అర్థమయినా, అర్థమవక పోయినా కంగారు మాత్రం పడకండి.

## సృష్టి పరంపరలో మొదటిసారిగా 14 భువనాలతోను సంబంధం పెట్టకోగలిగే పరిస్థితులు

ప్రపంచంలో ఇంత వరకు ఎప్పుడూ కూడ ఇటువంటి మహాభారతము రాలేదు. ప్రపంచం అంతా కూడ, సృష్టి అంతా కూడ ఒకే కుటుంబంగా మారగలిగేటటువంటి వైజ్ఞానికమైనటువంటి స్థాయి రాలేదు. సృష్టి పరంపరలో మొదటిసారి ఇప్పుడే వచ్చింది. అంచేత ఇది క్రొత్తది. కంప్లీట్‌గా క్రొత్తది. దాని నియమాలు మీరు నిర్ణయించుకోవలసిందే. ఆ నియమాలు ఆచరింపజేయటానికి 14 భువనాలతో శ్రీ జగన్మాతృకా పీఠం (అద్దంకి సమీపంలోనున్న సింగరకొండ వద్ద) ఆవిర్భవించింది. 14 భువనాలలోను కూడ ఉండేటటువంటి, శ్వాస పీల్చుకుంటున్నటు వంటి రకరకాల మనుష్యులతో, మనుష్యులతో అంటున్నాను జాగ్రత్తగా అర్థం చేసుకోండి. యక్ష, కిన్నెర, గంధర్వ, కింపురుష, దానవులు, నాగలోకము-ఈ లోకములన్నింటితోను మీరు సంబంధాలు పెట్టుకోవాలి.

## ఎండలో ప్రక్క ఇంటికే వెళ్ళలేరు, ఇంక బుధగ్రహానికి ఏం తీసుకెళతాను!

మీకు దమ్ముంటే ఈసారి జూన్‌లోనే బుధగ్రహానికి తీసుకొని వెళతానని చెప్పాను నేను. బుధగ్రహానికి ఏమిటి, అసలు మీరు ఎండలో ప్రక్క ఇంటికే వెళ్ళలేకుండా ఉన్నారు. ఇంక బుధగ్రహానికి ఏం తీసుకెళతాను మిమ్మల్ని. తీసుకెళ్ళ లేను. అందుకే కేంప్ కేన్సిల్ అన్నాను. కోపం వల్ల కాదు. మీ యొక్క లేజీనెస్ (బద్ధకం), ప్యూర్ లేజీనెస్. నేనేం చేసేది? పుస్తకాల్లో వ్రాస్తున్నాను, పుస్తకాల్లో చెప్తున్నాను ఏం చేస్తున్నారు మీరు? మరి నన్నేం చేయమంటారు? బాగుంది

మాష్టారు? మేం వస్తాం, మమ్మల్ని బుధగ్రహానికి తీసికెళ్ళిపొండి అంటే ఏం తీసుకెళ్ళేది? ఆస్ట్రనాట్స్‌ని తీసుకెళ్ళాలంటే ఎంత ట్రైనింగ్ కావలసివస్తోంది? ఏది, ఆ ట్రైనింగ్ నేను ఎక్కడ నుంచి ఇచ్చేది. పుస్తకాల్లో ఉంది. నేను వ్రాసిన ప్రతి పుస్తకంలోను, స్వర్ణయుగంలో వస్తోంది, యుగసంధి ప్రబోధంలో వస్తోంది, కాస్మిక్ విజన్‌లో వస్తోంది. ఎందుకు మాష్టారు అది చదవటం, మాకంతా వచ్చు! మీకంతా వస్తే, అయితే పదండి నేనిప్పుడే మిమ్మల్ని బుధగ్రహానికి తీసుకెళతాను. నేను ఏం చెప్తున్నానో అర్థమయిందా?

## ప్రపంచాన్ని మార్చటానికి గురువులు మానవజాతి మీద ఆధారపడిలేరు

జగన్మాతృకా పీఠము. The world Mother Trust. ఇది ఒక గాయత్రీమాతకి సంబంధించినటువంటి ట్రస్ట్ కాదు. ఒక లలితాదేవికి సంబంధించినటువంటి ట్రస్ట్ కాదు. 14 భువనాలలోను జీవించేటటువంటి ప్రతీ జాతి- యక్ష గంధర్వ, కిన్నెర, రాక్షసులు అందరూ. అమృతాన్ని సాధించాల్సి వచ్చిందంటే దేవతల ఒక్కళ్ళతోనే అవదు. రాక్షసులు కూడ సహాయపడ్డారు. పడాలి. మీరు కూడ ఎంత మంది సహాయం తీసుకోవాలో! మీరే కలిసి మెలిసి ఉండలేకపోతున్నారు, ఇంక మీరు ఇంకొకళ్ళ సహాయం ఏం తీసుకుంటారు? నేను ఏమని చెప్పేది? అంత పెద్ద దృష్టి కోణం ఉన్నటువంటి వ్యక్తుల జీవిత విధానం ఇలా ఉంటే మనం ఎలా ముందుకు వెళతాం అని? అదే నా ఆవేదన. అంతే తప్ప మిమ్మల్ని తిట్టే హక్కు నాకు లేదు. ఏం హక్కు ఉంది. నా శరీరమే నా మాట వినటం లేదు. ఇంక మిమ్మల్ని నేనేం తిడతాను? కాని మీ యొక్క లక్ష్యం గుర్తు చేస్తున్నాను నేను. అది ఈ రెండేళ్ళల్లోను జరుగుతుంది. మీరు చేసినా చెయ్యకపోయినా జరుగుతుంది. ఎంచేతంటే ఈ 14 భువనాలలో ముఖ్యంగా మానవేతర భువనాలలో వాటికి చెప్పింది చెయ్యటమే అలవాటు. వాటికి ఇంటెలిజెన్సెస్ అని పేరు పెడదాం మనం. ప్రజ్ఞ అని, ప్రజ్ఞా పుత్రులని గురువుగారు పెట్టారు. మన మీద ఏదో పెద్ద గాబరా పడిపోయి, ఆధారపడిపోయి అయనేం ప్రపంచాన్ని మారుస్తాను అనుకోవటం లేదు. ఇవాళ గురువు అన్నవాడినే రేపు వీడేం గురువు అంటారు. నన్ను ఎవరైతే శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులకి పరిచయం చేశాడో అతను తరువాత మాతాజీని "మోటీ" అనేవాడు. నేనూ మోటీ అనే అంటాను. లావుగా ఉన్నవాళ్ళను సన్నగా ఉన్నారని ఎలాగంటాం. మాతాజీ అందంగా ఏం లేదు. ఆవిడ రంభ ఏం కాదు. ఎవడంటాడు? కాని ఆవిడలోనున్నటివంటి ఆ శక్తి? ఫినిష్! వీడికేదో ఒకసారి పాదదర్శనం ఇవ్వలేదనో, వీడిని చూసి ఒకసారి ఏదో నవ్వలేదనో, ఏంటి రామకృష్ణా! ఇంక మోటీ కే పాస్ నహీ జానా అన్నాడు. ఠీక్‌హై, నహీ జాయేంగే అన్నాను. అయిపోయింది, ఆ మాతాజీ కాస్తా మోటీ అయిపోయింది. ఇదీ మన ప్రేమ, భక్తి. అంటే మీ ఉద్దేశ్యం ఇలాంటి వాళ్ళను నమ్ముకుని వాళ్ళు ప్రపంచాన్ని మార్చేస్తా మనుకుంటారా? మానవుల మీద ఆధారపడి చచ్చినా ఎవడూ ఏ పనీ చేపట్టడు. వాళ్ళు మిగతా వాళ్ళ మీద ఆధారపడుతున్నారు. అందుకు చెప్తున్నాను. కాని మనకు ఒక ఛాన్స్ అది. ఒక అవకాశం. ఒక మంచి పని చేశామనేటటువంటి తృప్తి. అంతకంటే ఇంకేం లేదు.

## మీరు ఏది ముఖ్యమనుకుంటున్నారో మీ ఆచరణే చెప్తోంది

అంచేత ఈ జగన్మాతృకా పీఠములో 6వ తారీఖున జరిగే కార్యక్రమాన్ని చూడండి అక్కడ. దానికి సహకరించండి. అక్కడికి ఎలా వస్తాం మాష్టారు? వస్తుందో రాదో తెలీని, ఎందుకూ పనికిరాని ఉద్యోగ పరీక్షకో, ఎంట్రన్స్ టెస్ట్‌కో ఏ అంబాలా కేంట్ కో పోయి ఒక చెట్టు క్రింద కూర్చుని అక్కడ నైట్ అండ్ డే మీ ఖర్చు మీరు పెట్టుకుని ఎంట్రన్స్ టెస్ట్ వ్రాస్తారు. ఇంతా చేస్తే అది రాదు. దానికి మాత్రం మీకు అవకాశం చాలా ఉంటుంది. ఇక్కడ ప్రపంచాన్నంతటినీ మార్చివేసేటటువంటి ఒక శక్తి కేంద్రాన్ని పెడుతున్నామంటే మీరు రాలేరు. మీకు అర్హత ఉందో లేదో దీన్ని బట్టి తెలుస్తోంది. నేనేం చెప్పలేను. నేనేం మిమ్మల్ని క్రిటిసైజ్ చెయ్యలేను. మీకు ఏది ముఖ్యం? బి.ఎస్.సి. పరీక్ష వ్రాస్తున్న వాడు, మా చెల్లెలు పెళ్ళండి అన్నాడు. పెళ్ళికి అటెండ్‌కా, ఆ సంవత్సరం డిగ్రీ రాదు. పెళ్ళి ముఖ్యమా, డిగ్రీ ముఖ్యమా? నీ ఇష్టం. మీ కుటుంబ బాధ్యతలు ముఖ్యమా, కుటుంబంలో చేస్తున్నటువంటి పనులు ముఖ్యమా? ఇది ముఖ్యమా? మీరు నిర్ణయించుకోండి. నేను చెప్పలేను. కాని మీరు చేసే పనులు మీరు ఏది ముఖ్యమనుకుంటున్నారో మీకే చెప్తాయి. మీరేం నోటితో చెప్పక్కర్లేదు. మీరు ఏది ముఖ్యమనుకుంటున్నారో ఆచరణ చెప్తుంది. మిమ్మల్ని మీరు మోసగించుకుని, ఇతరులను మోసగించటానికి ఈ క్షణం నుంచి ప్రయత్నించకండి. మీకు మీ కుటుంబ బాధ్యతలు, మీ సుఖము అదే ముఖ్యమనుకుంటే హాయిగా జీవించండి. మా అమ్మకి నేను సహాయం చేయటానికి వంటింట్లోకి వెళ్ళేవాడిని ఇప్పటికీ నాకది వేదవాక్కే అది. నా మొదటి గురువు మా అమ్మే. "నాన్నా! దయచేసి నువ్వు వంటింట్లోకి రాకపోవటమే పెద్ద సహాయం" అంది. అలాగే



మనము ఈ ఆధ్యాత్మిక సంస్థలలో ఉండకపోవటమే పెద్ద సహాయమేమోనని అన్పిస్తుంది నాకు. చేసేవాళ్ళని చెయ్యనివ్వం సరికదా, చెడగొడుతూ ఉంటాం. ఎందుకిది చెప్తున్నానంటే మీరు చేయదలుచుకుంటే come out and do it (బయట కొచ్చి చెయ్యండి). ఇప్పుడింక మీతో మాట్లాడటానికి ఈసారి నాకు ఇంత టైము కూడ ఉండదు. అందుకే అన్ని ప్రోగ్రామ్స్ కాన్సిల్ చేశాను. ఎందుకు కాన్సిల్ చేశానంటే ఈ ప్రోగ్రామ్స్ ఉంటే వర్కు చేసేవాళ్ళకి వర్క్ చేయటానికి టైముండదు పాపం.

## అన్ని మతాల వారి నిత్యజీవితం ఒకేలా ఉండటమే ఒకే ధర్మస్థాపన పరిస్థితులకు సూచన

జగన్మాతృకా పీఠము. జగన్మాతృకా అంటే ఏమిటో అర్థమయింది కదా! ఏమిటి జగన్మాతృకా పీఠము అంటే? ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని రకాల జీవాలు, గుర్తుంచుకోండి అన్ని రకాల జీవాలు ఉమ్మడిగా ఈ ధర్మాన్ని ప్రచారంలోకి తీసుకు రాబోతున్నాయి. ఆ ధర్మం వస్తుంది? ఇప్పుడు పేరుకు ధర్మాలు ఉన్నాయి తప్ప, ఆచరణలో ఆ ధర్మాలు లేవు. అందరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు, అందరూ వాళ్ళ వాళ్ళ పనులు చేసుకుంటున్నారు. వారు ఏ ధర్మానుయాయులైనా వారి నిత్యజీవితాలు చూస్తే వాళ్ళ ఇళ్ళల్లో అయినా, ఎక్కడయినా ఒకలాగే ఉంటాయి. అంతే కదా! వాడు జైన్ అయితేనేం, వాడు ముస్లిం అయితేనేం, వాడు హిందూ అయితేనేం వాడు ఏ మతమయినా పెట్టుకోవచ్చు. వీలయితే ఆ మతం పేరిట ప్రక్కవాడ్ని పొడిచెయ్యొచ్చు. కాని వాడి యావరేజ్ లైఫ్ చూసుకుంటే అందరి లైఫ్‌లాగే వాడూ జీవిస్తున్నాడు. ఒకే ధర్మానికి కావలసినటువంటి బీజాలు పడిపోయి ఉన్నాయి. ఏ ధర్మానికి సంబంధించినటువంటి ఆచరణను పరిపూర్ణ నిష్టతో ఏ వ్యక్తీ పాటించటం లేదు.

## ఒక్క స్టూడెంటూ లేని యూనివర్సిటీ

శ్వాసకు సంబంధించినటువంటి, గాయత్రీ విజ్ఞానానికి సంబంధించినటువంటి, ప్రపంచంలో ఉన్నటువంటి సూర్యుడు చుట్టూ తిరిగేటటువంటి తొమ్మిది గ్రహాలయొక్క విజ్ఞానము - ఆ ధర్మము మనకి రాబోతోంది. ఆ ధర్మానికి నాంది ప్రస్తావన కాకువాయిలో గ్రహ ప్రదక్షిణలు, స్థల ప్రదక్షిణల రూపంలో ఇచ్చేశాం. దిక్కులు అందరికీ ఒకటే. తూర్పు దిక్కు తెలుగు వాడికైనా ఒకటే, మహారాష్ట్రియన్‌కైనా ఒకటే, క్రిస్టియన్ కైనా ఒకటే. ఏ ధర్మంతోను సంబంధం లేనటువంటి ప్యూర్ నాస్తికుడికైనా తూర్పు తూర్పే, దక్షిణం దక్షిణమే, ఉత్తరం ఉత్తరమే. మారదు కదా! దాన్ని బేసిస్ చేసుకున్నాం మనం. వారాలలో ఉన్నటువంటి గ్రహాల యొక్క ప్రభావాన్ని బేసిస్‌గా చేసుకుని ఒక యూనివర్శిటీలాగ ఆ విజ్ఞానాన్ని అందించటానికి మనం ప్రయత్నిస్తే నాకు స్టూడెంట్స్ కనిపించలేదు. మేం స్టూడెంట్స్‌ని చేర్చాం మాష్టారు! సకల సమర్థ సద్గురు విశ్వవిద్యాలయాన్ని స్థాపించి 3 యేళ్ళు అయిందనుకుంటాను, ఇంత వరకు ఒక్క స్టూడెంటు కూడా సిలబస్ ఏమిటి, కోర్సు ఏమిటి, మాకు పరీక్షలు పెడతామన్నారు, పరీక్షలు ఏవి అని అడగలేదు. మనకీ ఉన్నటువంటి ఆర్తి ఇది. మరి ఆర్తిని నేను పుట్టించాలా? మీకు నేను ఎక్కడ పుట్టించేది? మీరు నా వెంటపడి తరుముతే అతి కష్టం మీద ఏమైనా చేయగలను కాని, మీ వెంటపడి నేనెక్కడ తరిమేది.

వివిధ పీఠాల్ని మనం ఈ మూడు నాలుగు రోజుల్లోనే ఏర్పాటు చేశాం. బాగానే ఉంది కాని, అక్కడికి ఎవడైనా చదువుకోవటానికి వస్తే కదా! 1980లో నేను ఉద్యోగంలో జాయిన్ అయినప్పుడు మా కాలేజీలో స్పెషల్ తెలుగు ఉంది. 4 సంవత్సరాల వరకు ఒకడే స్టూడెంట్. లెక్చరర్‌కి ఉద్యోగం పోతుందేమోనని చెప్పి ఆ ఒకే స్టూడెంట్‌తో పని చేయించాం. చివరికి ఇంక ఇప్పుడు అది కుదరలేదు, స్పెషల్ తెలుగు ఎత్తేశాం. ఈ ట్రస్టులన్నీ ఉంటాయా, ఉండవా? నాకు తెలియాల్సిన పని లేదు.

## పని చేయదల్చుకున్న వారికి స్వాగతం!

నాకు అంతకంటే మీకు చెప్పకూడని ముఖ్యమైన పనులు కొన్ని చేయాల్సినవి ఉన్నాయి. కాని ఇవి ఇంత తొందరగా ఎందుకు పెట్టాను అంటే మీకు ఇంట్రస్ట్ ఉండి, మీరు దీంట్లో సహాయపడగలిగితే ఇంక అక్కడికి వెళ్ళి సహాయపడండి. నాకు ఇంట్రస్టు ఉంది, కాని నేను ఏం చేయగలను? నాకు తెలీదు. అవకాశం మాత్రం పూర్తిగా ఇస్తున్నాను. ఇంతకంటే ఓపెన్ ఇన్విటేషన్ ఎక్కడ, ఏ సంస్థలోను కూడ మీకు లభించదు. మీరు ఎవరు, ఏం

చేస్తున్నారు, మీ అర్హతల గురించి నేను అడగటం లేదు.

అగ్ని విద్య గురించి తెలుసుకోవాలనుంటే **'కాకువాయి'** వెళ్ళిపోండి.

సూర్య విద్య గురించి తెలుసుకోవాలనుంటే **'నంబూరు'** వెళ్ళిపోండి.

ఏడు రంగుల విజ్ఞానం గురించి తెలుసుకోవాలని ఉంటే మేదరమెట్ల దగ్గర ఉన్న **'ఎర్రబాలెం'**కి వెళ్ళిపోండి.

చంద్రుడి యొక్క విజ్ఞానం తెలుసుకోవాలని ఉందా, రేపల్లె దగ్గర ఉన్న **'కొత్తపాలెం'** వెళ్ళిపోండి.

గురు సాంప్రదాయం, గురువులు గురించి తెలుసుకోవాలని ఉందా, **'వేటపాలెం'** వెళ్ళిపోండి.

శ్వాస, గాయత్రి గురించి తెలుసుకోవాలని ఉందా, **'సింగరకొండ'** వెళ్ళిపోండి.

భగవద్గీత గురించి తెలుసుకోవాలనుంటే **'చిన్నగొల్లపాలెం'** వెళ్ళిపోండి.

ఇళ్ళ దగ్గర మాత్రం కూర్చోకండి. ఇళ్ళల్లోనే సాధనలు చేసేసుకుంటాం; చదివేసుకుంటాం అని అనవసరంగా పెద్ద గందరగోళం పడకండి. మీ ఇష్టం, మీరు ఎన్ని పీఠాలలో యాక్టివ్‌గా పని చేస్తారో. కాని నా అంతట నేను పని చెప్పను. నా పనులు నేను చేసుకుంటూ వెళ్ళిపోతాను. శ్రీ కలానిధి ట్రస్ట్‌లో మేం ఇలా చేశాం మాస్టారు, నెక్ట్స్ ఏం చెయ్యమంటారు అంటే చెబుతాను. జ్ఞానసాగర ట్రస్ట్‌లో ఇది చేశాం, నెక్ట్స్ ఏం చెయ్యమంటారు అంటే చెబుతాను. నా అంతట నేను చెప్పను. ఇది మాత్రం ఫైనల్. ఎవరు ఏ పని చేయదల్చుకుంటే అది చెయ్యండి. పని చేస్తున్నవాళ్ళు అర్ధరాత్రి 12 గంటలకి నా దగ్గరకి వచ్చినా నాకభ్యంతరం లేదు. అర్థమయింది కదా!

- స్వస్తి.


మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సందేశాలను ప్రపంచానికి అందిస్తున్న ఈ క్రింది మాస పత్రికలకు చందాదారులుగా చేరి, మీ బంధుమిత్రులను కూడా చందాదారులుగా చేర్పించి స్వర్ణయుగ ఆగమన ప్రయత్నాలకు భాగస్వాములు కండి.

**Cosmic Vision**

(English Monthly)



Subcribe now to Cosmic Vision. Understand the Divine plan. Become a Co-worker along with Mastersand Angles. Understand the laws of nature.

**Annual Subscription: Rs.120/-**

By Cheque / D.D. to
**Mr. Srikara Murthy,**
Sapta Rishi Publishing House,
Geetha Nivas, Behind : Hindu College,
**GUNTUR** . Ph : 225822

**యుగసంధి ప్రబోధం**

(తెలుగు మాసపత్రిక)



ఈ యుగసంధి సమయంలో అమలు జరుగవలసిన దైవీ ప్రణాళికలు, జరుగుతున్న కార్యక్రమాలు అర్థము చేసుకొనుటకు, వీటిలో భాగస్వామ్యము వహించుటకు యుగసంధి ప్రబోధం పత్రికకు చందాదారులుగా చేరండి.

**సంవత్సర చందా : రు.36/-**
**జీవిత చందా : రు. 450/-**

మనియార్డరు ద్వారా :
**I. విజయభాస్కర రెడ్డి,**
ఎడిటర్, యుగసంధి ప్రబోధం,
**అడ్డరోడ్**, సంతమాగులూరు P.O.& M.
ప్రకాశం జిల్లా 523 302




# ఏడు రత్న కోశముల రాశి ఈ దైవ శరీరము

కుండలిని గురించి చర్చించేటప్పుడు చాలాసార్లు షట్చక్రాలను గురించిన ప్రసంగం వస్తుంది. సహస్రార చక్రం, సహస్రదళ కమలం వీనిలో ముఖ్యమైనది. అన్నిటికన్న పైన ఉన్నది పెద్దది. సూత్ర సంచాలనం (Direction) చేస్తుంది. అందువల్ల అసామాన్యమైనది. వెన్నెముకలో నున్న ఐదు చక్రాలు, భ్రూమధ్యంలో గల ఆజ్ఞాచక్రంతో సహస్రార రూపంలో మస్తిష్కంలో గల మొత్తం ఏడు చక్రాలు విడివిడిగా ఉండి శక్తి చెల్లాచెదురుగా ఉంటుంది.

సప్తలోకాలు వర్ణింపబడ్డాయి. ఇవి భూః భువః స్వః మహః జనః, తపః సత్యం అని పిలవబడుతున్నాయి. ఇస్లాం ధర్మములో గూడా ఖుదా ఆకాశంలో ఏడవ పొరపై ఉన్నట్లు చెప్పబడింది. పృథ్వి ఒక్కటే అయినా దానిమీద గూడా ఇసుక, రాళ్ళు, వృక్షములు, వనస్పతులు ఖనిజములు, ప్రాణులు, జలచరములు అనే ఏడు రకాలు ఉన్నాయి.

ఏడు లోకాలు పైన ఆకాశంలోకి చూస్తే, గ్రహ నక్షత్రాలలో ఎక్కడా ఏమీ కనిపించవు. క్రిందకు చూసినా కూడా అంతే. అవి మనుష్య శక్తిలో మాత్రమే కనిపిస్తాయి. పైన క్రింద ఎక్కడ చూసినా విశ్వము యొక్క శక్తి అంతా పిండంలోనే ఉన్నది. అందువల్ల ఎక్కడో వెదకటం కంటే, తనలోనే అన్వేషిస్తే పరిచయం కలుగుతుంది.

ఆయుర్వేదం ప్రకారం శరీరంలో సప్తధాతువులున్నాయి. రసము, రక్తము, త్వచ, మాంసము, అస్థి, మేధో, శుక్రములు అవి. అవి ప్రత్యేకంగా కనిపించినా, ఒకదానితో ఒకటి సంబంధం కలిగి వున్నాయి. ఈ ఏడూ కలసి సమగ్ర శరీరం తయారవుతుంది. వ్యక్తి శక్తిని గురించి యోచిస్తే అందు ఏడు విస్తృతులున్నాయి. అవి పొడవు, వెడల్పు ఎత్తులతో కూడి హాలోగ్రఫీ యొక్క మూడు విస్తృతులు గాక నాల్గవది Time sense (Special orientation) ఐదవది Anti matter, పరోక్ష జగత్తు యొక్క పదార్థం ఉన్నది. ఈ పరోక్ష పదార్థం అనే ఐదోది వ్యక్తిగతంగా ఛాయా శరీరం-అతీంద్రియ సామర్థ్యం మొదలైన రూపాలతో కనిపిస్తుంది. ఆరవది విచారణ, ఏడవది సంవేదన. రసోవైసః, బంధనముక్తిగా గ్రహించవచ్చు. మొదటి నాలుగూ జడములు, చివరి మూడు చేతనములు.

శ్రీరామచంద్రుడు వాలిని చంపేముందు, సుగ్రీవునికి ఒకే బాణంతో ఏడు తాటిచెట్లను పడగొట్టి చూపించాడు. తన పరాక్రమం యొక్క ప్రమాణం చూపాడు. ఆ ఏడు తాడిచెట్లు వస్తుతః సూక్ష్మ శరీరంలోని ఏడు చక్రాలు. వీటి వేధనము సరిగా జరగకపోవటంవల్ల అభిమన్యుడు పద్మవ్యూహం నుండి బయటపడలేకపోయాడు. ఈ రీతిగా కుండలిని బహుమూల్య సంపద. ఇది చక్రాల రూపంలో ఉన్న బోనులో బంధింపబడి ఉన్నది.

ఏడు చక్రాలు ఈవిధంగా ఉంటాయి. (1) మూలాధారము, (2) స్వాధిష్ఠానము, (3) మణిపూరము, (4) అనాహతము, (5) విశుద్ధము, (6) అజ్ఞా, (7) సహస్రారము. బ్రహ్మరంధ్రంలో ఊర్ధ్వగమనంలో చివరి మజిలీ సహస్రార చక్రం లేదా సహస్రదళ కమలం, సహస్రఫణ సర్పంగా చెప్పబడింది. ఏడు ఎండోక్రయిన్ గ్రంథుల్లోనూ, మాస్టర్ గ్లాండ్‌గా పిట్యూటరీ మన్నించబడింది. ఆరు చక్రాలు, ఆరు ఋతువుల వలె ఒక క్రమంలో ఉండి, ప్రత్యేకంగా ఉంటాయి. ఆరు మజిలీలు రాళ్ళుగా ఉండి, ఏడవ మజిలీగా రాయిగాక దేవాలయముగా నిర్మింపబడుతుంది. (సప్త ప్రాకారాలలో ఏడవది మధ్యది దేవాలయం)

ఈ ఏడు చక్రాలనే ఒక తరహాకు చెందిన యోగులు సప్తశరీరాలుగా మన్నిస్తారు. (1) స్థూలశరీరం (physical body) (2) సూక్ష్మ శరీరం (Etheral body) (3) కారణ శరీరం (Astral body) (4) మానస శరీరము (Mental body) (5) ఆత్మిక శరీరం (Spiritual body) (6) దేవ శరీరం (Cosmic body) (7) బ్రహ్మ శరీరం (Divine body). ప్రత్యక్షంగా కళ్ళతో స్థూలశరీరాన్ని చూడవచ్చు. సూక్ష్మ చక్షువులతో గ్రహిస్తే మరో లోపలి శరీరంలో ఆలోచనలు జన్మిస్తుంటాయి. రాగద్వేషాలు, మానావమానములు, తన-పరాలు, సంతోషం-దుఃఖం, కలయిక - విడిపోవడం, చేదు - తీపి మొదలైన అనుభూతులు కలుగుతాయి. ఇది ఈథరిక్ శరీరం. దీన్నే థియోసఫిస్టులు ఈథరిక్ డబుల్ అని పిలుస్తారు. ప్రాణమయకోశంతో సమానంగా భావిస్తారు. కాని అది ఇంత కంటే విస్తృతపరిధిలో ఉంటుంది. ఇది Bioplex రూపంలో చూడబడింది. Man visible - Invisible లో దీన్ని గురించి Lead Beater వివరిస్తారు. దీన్నే అయడియోస్ఫియర్ అని గూడా అంటారు.

మూడవ శరీరం ఆలోచన, తర్కం, బుద్ధి, ప్రజ్ఞలకు సంబంధించింది. దీని వికాసం వల్ల వ్యవహారం, సభ్యత, మాన్యత, అభిరుచి, సంస్కృతి కలుగుతాయి. మానవ శరీరములో కళాత్మక రసానుభూతి కలుగుతుంది. కోమల భావ సంవేదనలు మేలుకుంటాయి. నాల్గవ శరీరం మానస శరీరం. ఇందులో మహత్వకాంక్షలు ఉంటాయి. సాహసం,

పరాక్రమం పరిపక్వమవుతాయి. దీని ఆధారంగా వ్యక్తి, తాను మహాత్ముడు గానీ పతితుడుగానీ కాగలడు.

ఆరవ శరీరం, ఆత్మిక శరీరం. ఇది అతీంద్రియ శక్తుల భాండారం, అచేతన మనస్సు ఇందులోదే. ఆరవది శేషశరీరం. దీనితో ఋషులు, తపస్వులు, యోగులు, సంయములు తయారవుతారు. భూసురులని పిలవబడే మహామానవులకు ఇది కర్మభూమి. ఏడవ శరీరంలో స్వ-పర భేదం నశిస్తుంది. ఆత్మవత్సర్వభూతాని, వసుధైక కుటుంబిక భావనలు జాగృతమవుతాయి. ఆత్మస్వరూపం తెలిసి బ్రహ్మానుభూతి కలుగుతుంది. స్వర్గ - ముక్తుల క్షేత్రం ఇదే.

శివ పురాణంలో మహా పరాక్రమవంతుడైన స్కందుని (కార్తికేయుని) జన్మ చరిత్ర వర్ణన ఉన్నది. అసురులను నిర్జించటం, దేవశక్తుల స్థయిర్యం కోసం శివునికి కుమారుడు కలగవలసిన ఆవశ్యకత కలిగింది. దేవతల ప్రార్థనను స్వీకరించి శివుడు తన రేతస్సును అగ్ని రూపంలో విసర్జించాడు. పార్వతి దాన్ని ధరించలేకపోతే , వైశ్వానరుడు నారీ రూపంలో ధరించాడు. అగ్ని రూప రేతస్సుకు తన గర్భంలో స్థానం కల్పించాడు. స్కందుడు జన్మించగానే అంతటి తేజస్సును ఎవరు భరించి, పెంచి, పోషించగలరనే ప్రశ్న వచ్చింది. పార్వతికి అనుభవం లేదు. ఆ పనిని ఆరు కృత్తికలు స్వీకరించాయి. పెంచి, పెద్ద చేశారు. ఆరుగురు కృత్తికలు పాలు త్రాగడం కోసం ఆరుముఖాలు వచ్చాయి. అందువల్ల కార్తికేయునికి షడాననుడని పేరు. సమర్థుడు కాగానే దుర్దాంతదస్యులను పరాజితులను చేసి దేవశాసనాన్ని స్థాపించాడు.

ఈ స్కంద అవతరణయే, కుండలిని మహాశక్తికి సంబంధించి షట్చక్రముల వర్ణన. రేతస్సు శివుని కుండలిని. దానిని అంతరాళంలో వైశ్వానర శక్తి మాత్రమే గ్రహించగలిగింది. షట్చక్రములు షట్కృత్తికల రూపంలో స్తన్యానిచ్చాయి. ప్రచండ ఆత్మిక క్షేత్రంలో మహా పరాక్రమవంతమై జాగృతమైన కుండలినీ శక్తి గల సిద్ధ సాధకుడు దేవ ప్రయోజనములను పూర్తి చేస్తాడు.

వెన్నెముకలో సూక్ష్మభాగంలో ఉన్న ఈ ఆరు చక్రాలను విద్యుత్తును ధరించి, పంపే ట్రాన్స్‌ఫార్మర్‌లతో పోల్చవచ్చు. వీటి పని రహస్యమయ ఊర్జను సూక్ష్మ జగత్తుతో ఆకర్షించి, స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల విభిన్న ఆవశ్యకతలను పూర్తి చేస్తాయి. ఈ దివ్యశక్తుల సమన్వయ పుంజాన్నే logos అని ఇంగ్లీషులో అంటారు.

తంత్ర విధానాన్ననుసరించి విశ్వంలో ప్రముఖ శక్తులను ఏడు రకాలుగా విభజించారు. అవి పరాశక్తి, జ్ఞానశక్తి, ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, కుండలినీ శక్తి, మాతృకాశక్తి, గుహ్యాశక్తి. వీటన్నిటి కలయిక 'Grand Unification of Forces అని పిలవబడి భౌతిక అనుసందానం నడుస్తుంది.

ఆధ్యాత్మిక క్షేత్రంలో వర్ణింపబడ్డ సప్తలోకాలు, సప్తసముద్రాలు, సప్తద్వీపాలు, సప్త కులపర్వతాలు దీని వర్ణనయే. దీంతో భూగోళానికి సంబంధం లేదు. ఇది ఆధ్యాత్మిక క్షేత్రానికి సంబంధించిన శక్తి ప్రవాహాల వర్ణన, ఇది ఏడు రత్నభాండారముల ఖైదు. వీటి అనుభవం ప్రత్యక్షంగా, పరోక్షంగా మనుష్యునికి కలుగుతుంది.

*ఈ పృథ్వి ఆధ్యాత్మిక ధృవకేంద్రము హిమాలయాలు. ఒక విధంగా హిమాలయాలను పరమాత్మ యొక్క విశేష శక్తి సంపన్నమైన సైనిక శిబిరము అనవచ్చును. సూక్ష్మశరీరధారులు, అంశావతారులు, దేవాత్మలు, సిద్ధ పురుషులు ఈ క్షేత్రంలోనే నివసిస్తూ ఉంటారు. జీసస్ క్రైస్తు కూడా కొంతకాలము ఇచ్చటకు వచ్చియున్నారు. ఇది ఉన్నతమయిన ఆధ్యాత్మిక స్థాయికి చేరుకున్న ఆత్మలకు శిక్షణ ఇచ్చే స్థానము. వారికి అవసరమయిన అస్త్రశస్త్రాలు కూడ ఇచ్చటనే లభ్యమవుతాయి. తమ సాధనతో సిద్ధులు ఆర్జించుకొనలేని సత్పాత్రులకు వీరు అనంత శక్తి భాండాగారము నుండి అభీష్ట లక్ష్య సాధన కొరకు, లోక కళ్యాణం కొరకు అవసరమైన అస్త్రశస్త్రాలను ప్రసాదిస్తారు. వీటి ఆశ్చర్య జనకమయిన ఫలితాలను చూచి దర్శకులు నివ్వెర పోతారు. ఇదే హిమాలయాల వాస్తవిక స్వరూపము. నిజంగా ఆధ్యాత్మిక ధృవ కేంద్రము.*

**- పండిత శ్రీరామశర్మ ఆచార్య**




**నెలనెలా స్వర్ణయుగంతో ప్రతినెలా ఒక ప్రత్యేక వ్యాసం మరియు ప్రింటింగ్ ఖరీదుకె అందించే ప్రత్యేక పుస్తకాలు**

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, భవ్యసమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణ గారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద.

త్రిముఖీ గాయత్రీ ధ్యాన విధానము

జూన్ 97

నేటి సామాజిక సమస్యలు - నివారణ

జులై 97


విశ్వ కుండలినీ మంథన


ఆగస్టు 97

సూర్య కిరణ విజ్ఞానాన్ని అందించే గాయత్రీ మంత్రము


విశ్వ పరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ


ప్రత్యేక పుస్తకాలు

ప్రకృతి ఎల్లప్పుడు కరెక్టే (Nature is always Right)

సెప్టెంబరు

పృథ్విపై స్వర్గావతరణ జరిపిస్తున్న మహాపురుషులు

అక్టోబరు

నా లక్ష్యము నా సందేశము

నవంబరు

యజ్ఞ విద్య మేధా యజ్ఞములు

డిసెంబరు

శ్రీకృష్ణ నిర్యాణానంతర రహస్య సంఘటనలు

జనవరి

సంపూర్ణ సమర్పణే నిజమైన కుండలినీ జాగరణ

ఫిబ్రవరి

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి

మార్చి

మంత్ర విజ్ఞానము రామ్ మంత్ర సాధన

ఏప్రిల్

**పాత సంచికలు :**

సెప్టెంబరు 97 నుండి జనవరి 98 వరకు రూ. 50
మొదటి వచ్చిన ఆర్డర్స్‌కి 1997 జూన్, జులై, ఆగస్టు సంచికలు కానుకగా పంపించబడును.

**స్వర్ణయుగము**

**చందా వివరములు :**

6 నెలలకు - రూ. 60 (2 ప్రత్యేక పుస్తకాలతో)
సంవత్సరానికి - రూ.120 (4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా
**పి. సీతారాముడు**
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్, నటరాజ్ థియేటర్ వద్ద,
**భీమవరం - 534 202.** ప॥గో॥జిల్లా.

☎ 24650

# నవయుగ నిర్మాణానికి జాగృతమవుతున్న సిద్ధక్షేత్రాలు

ప్రపంచమంతా ఒకే కుటుంబము. ఒకే భాష, ఒకే ధర్మముతో ఉండే నూతన యుగాన్ని తీసుకురావటంలో భాగంగా మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణగారి ద్వారా ఇప్పటికి బీజాలు వేయబడి జాగృతమవుతున్న సిద్ధక్షేత్రాల వివరాలు.

## శ్రీ హంస రామ ఆశ్రమము - స్మర్తుగామి సిద్ధక్షేత్రము - కాకివాయి

(నిర్వహణ : దేవమాత గౌతమి ట్రస్ట్)

నెల్లూరుకు 65 కి.మీ. దూరంలో కాకివాయి వద్ద 1996 గురు పౌర్ణమినాడు ఈ కేంద్రము స్థాపించబడినది

*ఉద్దేశ్యము :* అగ్నివిద్యను ప్రపంచానికి అందించటం

## సూర్య విద్యా కేంద్రము - నంబూరు

(నిర్వహణ : విశ్వమాత ట్రస్ట్)

గుంటూరుకు సమీపంలోని నంబూరు వద్ద 1998 వసంత పంచమి నాడు ఈ సూర్య విద్యా కేంద్రము స్థాపించబడినది.

*ఉద్దేశ్యము :* సూర్య విద్యను ప్రపంచానికి అందించటం

## చంద్ర విద్యా కేంద్రము - కొత్తపాలెం

(నిర్వహణ : శ్రీ కలానిధి ట్రస్ట్)

రేపల్లెకు సమీపంలోని కొత్తపాలెం వద్ద 24-4-98న చంద్ర విద్యాపరముగ శ్రీ విద్యకు బీజారోపణ జరిగినది.

*ఉద్దేశ్యము :* చంద్రవిద్యను ప్రపంచానికి అందించటం

## గురు సాంప్రదాయ కేంద్రము - వేటపాలెం

(నిర్వహణ: జ్ఞాన సాగర ట్రస్ట్)

చీరాలకు సమీపంలోని వేటపాలెం వద్ద 25-4-98న ఈ దత్త సాంప్రదాయ కేంద్రము స్థాపించబడినది.

*ఉద్దేశ్యము :* గురు సాంప్రదాయము ద్వారా నూతన విశ్వధర్మ స్థాపనకు మతాలన్నిటి ఏకీకరణ చేయుటకు అనుసంధాన కార్యక్రమములు నిర్వహించుట.

## అంతర్జాతీయ సమన్వయ కేంద్రము - మేదరమెట్ల

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద 26-4-98న అంతర్జాతీయ కార్యాలయానికి 'సమర్పణ' అనే పేరుతో పునాది వేయబడినది.

*ఉద్దేశ్యము :* అంతర్జాతీయంగా వచ్చేటటువంటి వ్యక్తులకు వసతి మరియు సమాచార సౌకర్యాలను అందించటం.

## సూర్య కిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రము - ఎర్రబాలెం

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

మేదరమెట్లకు సుమారు 5 కి.మీ. దూరంలో ఉన్న ఎర్రబాలెం వద్ద 26-4-98న సూర్య కిరణ విజ్ఞాన అనుసంధాన కేంద్రమునకు **VIBGYOR Academy** (సప్తరశ్మి పీఠం) అను పేరుతో అంకురార్పణ జరిగింది.

*ఉద్దేశ్యము :* సప్తర్షి మండలం నుంచి వచ్చే విశుద్ధ జ్ఞానాన్ని ప్రపంచానికి అందివ్వటం.

## శ్రీ జగన్మాతృకా పీఠము - సింగరకొండ

(నిర్వహణ : ధృవ నక్షత్ర సమాఖ్య)

అద్దంకికి సమీపంలోని సింగరకొండ వద్ద 26-4-98న పద్నాలుగు భువనాల అనుసంధాన కేంద్రము ఏర్పడినది.

*ఉద్దేశ్యము:* శ్వాసద్వారా మన శరీరంతో పద్నాలుగు భువనాలతోను సంబంధాన్ని ఏర్పరచుకునే విధానాన్ని అందించటం

## శ్రీ జగద్గురు పాదుకా క్షేత్రము - చిన్నగొల్లపాలెం

భీమవరానికి 22 కి.మీ. దూరంలో ఉన్న చిన్నగొల్లపాలెం వద్ద 21-5-98న ఈ క్షేత్రమునకు బీజారోపణ జరిగినది.

*ఉద్దేశ్యము :* జగద్గురువు పాదుకుల అనుగ్రహంతో సాధనల ద్వారా సిద్ధిని పొందే విధానాన్ని అందించటం.


Printed & Published by Editor **P. Sita Ramudu, SWARNAYUGAMU**, Gayatri Building Constructions, Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, **BHIMAVARAM**, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2  జూన్ 1998  సంచిక - 5



"నీవు చేసే ప్రతి పని ఎంత చిన్నది అయినా దానిని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే ప్రతీ పనిలోనూ విజయము సాధిస్తావు. అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా విజయము సాధించుటకు రాజమార్గము" అని సబర్మతీ ఆశ్రమములో గాంధీ గారు చూపించిన మార్గదర్శనము తమ అన్ని విజయాలకు మూల కారణమని వివరిస్తున్న పూజ్య గురుదేవులు పండిత శ్రీరామ శర్మ ఆచార్య

**సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు** పేజీ : 3





నిత్య జీవితములోని మన కోర్కెలను నెరవేర్చుకోవటంలో చతుర్విధ పురుషార్థాల యొక్క పాత్రను గుర్తించి వాటి యొక్క విస్తృతార్థాన్ని అవగాహన చేసుకోవటం ద్వారా మన చిన్ని చేతనత్వాన్ని అవ్యక్త చేతనత్వంగా మార్చే యోగ ప్రక్రియగా మారుతున్న

**ధర్మార్థ కామ మోక్షాలు** పేజీ : 5

స్వర్ణయుగాన్ని మన కనులతో కాంచాలని ఎంత కోరిక ఉన్నా, అందుకు అవసరమైన కార్యక్రమాల్లో భాగస్వామ్యము వహించాలని ఎంత తపన ఉన్నా మనలో "ప్రేమ" అనే ఒక్క లక్షణం లేకపోతే మనం చేపట్టే ఏ పని అయినా అసురీ ప్రభావానికి లోనై ఉంటుందని ఆవేదన వెలుబుచ్చుతున్న మాష్టారు యిస్తున్న ప్రేమ తత్వ అవగాహన, ఆ ప్రేమను సాధించే ధ్యాన విధానం

**ప్రేమ ధ్యానం** పేజీ : 9





మరలా 24 కోట్ల సంవత్సరాల తర్వాత మాత్రమే ప్రకృతిలో ఇప్పుడున్న యుగసంధి కాలము వస్తుందని అనేక మంది మహాత్ములు చెప్పున్నారు. అటువంటి అరుదైన ఈ యుగసంధి కాలము ఇంకా 18 నెలలు మాత్రమే ఉండటం వలన అత్యంత తపనతో ఈ యుగసంధికాలాన్ని గుర్తించే విధానం, ఈ సంధి కాలాన్ని ఉపయోగించుకుని మానవజాతి తను ఎదగగలిగే ఉన్నత స్థాయిల గురించి వివరిస్తున్న మాష్టారు.

**యుగసంధి కాలము** పేజీ : 15

# శ్రీరామకృష్ణ సందేశము

50, వేణుగోపాల నగర్,
గుంటూరు - 522004,
Dt. 3-7-98, 4-27P.M.

- - - - - - - - - - - - - - ?

ఋషిప్రణాళికా అవతరణ కూటమి అనంతరము మనము ఏర్పరచుకున్నటువంటి తపోక్షేత్రాల శక్తికేంద్ర బిందువులు ఋషి అవతరణ కూటమిలో దిగిన అద్భుత శక్తిధారల మహిమను తెలియ జేస్తున్నాయి.

కాకివాయిలో భగవాన్ శ్రీశ్రీశ్రీ వెంకయ్య స్వామి తనకు శక్తి నందించిన 101 మంది గురువుల విశేష అనుగ్రహాన్ని. భైరవకోన, పెంచలకోన, కోటితీర్థంలో స్థాపిస్తే వాటి నుండి దిశను పొందిన శ్రీ హంస రామ ఆశ్రమము ద్వారా జులై 4వ తారీఖు నుంచీ మనకి మన కార్యక్రమాల మీద విశేష అభిమానము కలిగిన వ్యక్తులకు, సప్తఋషులైన

*భరద్వాజస విశ్వామిత్రాయ కశ్యప జమదగ్నిః*

*వశిష్ఠ అత్రి గౌతమ ఋషయె*

భరద్వాజ, విశ్వామిత్ర, కశ్యప, జమదగ్ని, వశిష్ఠ, అత్రి మరియు గౌతమ ఋషుల అనుగ్రహాన్ని, ఆ జ్ఞానాన్ని, ప్రజ్ఞను విశిష్ట దిశా నిర్దేశక సూత్రాలను, పొందగలము. దీని కొరకు ఏర్పరచిన సప్తఋషుల వ్రతాన్ని జులై 1వ తారీఖున గ్రహించటం జరిగింది. కాని ఈ ఋషి పరంపరా దీక్షను మనమందరము కూడా ఒక అసిధారా వ్రతమును తీసికొనవలసి వుంది. ఎందువల్ల నంటే ఇంతవరకు మీకిచ్చిన దీక్షలలో నేను వ్యక్తిగతంగా మీరు ఆ నియమాలను పాటించారో లేదో పట్టించుకొనలేదు. ఎందువల్ల నంటే మనమధ్య గురుశిష్య సంబంధములేదు. కేవలము అనంతవిశ్వంలో ప్రవహిస్తున్న ప్రచండ శక్తిధారలను ఒకానొక దిశకు మళ్ళించి భౌతికంగా మీకు అర్థమయ్యే భాషలో ఆ వ్యక్తుల గురించి మీకు గత 18 సం॥గా వివరిస్తూ వచ్చాను. భగీరథుడు భూమిపైకి గంగను దింపాడు. కొంత మంది ఋషులు ఆ గంగానది ఒడ్డున తమ సాధనల యొక్క సత్ఫలితాలను పొందగలిగారు. అలాగే ఈనాటి వరకు పరమపూజ్య గురుసత్తా, నా ద్వారా అందించిన అద్భుత విజ్ఞానాన్ని ఎంత మంది స్వీకరించారో, ఎంతమంది అర్థం చేసుకున్నారో, ఎంత మంది అర్థం చేసుకున్నా ఆచరించలేకపోతున్నారో. ఆచరించక పోయినా మేము ఆ సాంప్రదాయానికి చెందిన వారమే అని ఎంత మంది అనవసరంగా ముద్ర వేసుకొని ఇంకా స్పష్టముగా రూపుదాల్చని ఆ సప్తఋషుల ప్రణాళికను, జ్ఞాన విజ్ఞానాన్ని ఆదిలోనే సర్వ నాశనం చేస్తున్నారో నాకు తెలియదు. తెలియాల్సిన అవసరం కూడా లేదు. గురుసత్తా ఆదేశం మేరకు ఇదివరకు మీకు అందజేసిన దీక్షలు ఒకవైపు, జులై 4వ తారీఖు నుంచి భూమి యొక్క వాతావరణంలోకి పరిపూర్ణముగా దిగివచ్చిన సప్తఋషుల ప్రఖర ప్రజ్ఞ యొక్క తీవ్ర స్పందన ఒక వైపు, సూర్యుని యొక్క ప్రఖర తీవ్రతగా ఆ సప్తఋషుల యొక్క అనుగ్రహ వేడిమి మనకందరికీ అప్పుడే రుచి తెలిసింది కదా!

ఇది వరకు లాగే ఈ దీక్షను కూడ మీకందరికి అందచేద్దామని మొదట అనిపించినా, మన నికట పరివారము వారిలో ఆ స్థాయి వ్యక్తులు లేకపోయినా అక్షర రూపములో ఆ దీక్ష వివరాలను పొందుపరుస్తానంటే ఒక్క ఋషి ఒప్పుకోలేదు. దానికి ప్రత్యమ్నాయంగా గురు-శిష్య సంబంధానికి మూలభూతమైనటువంటి, దీక్ష తీసుకున్న తరువాత జన్మ జన్మాంతరాలకు నిలబడేటటువంటి విచిత్ర గురుశిష్య సంబంధాన్ని మీకు నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి శిబిరముగా అందించాను. దీనిని సక్రమముగా తెలుసుకొని ఆచరణలోకి పెడితే ఆ ఋషులు మీ ప్రజ్ఞలో కూడ అవతరిస్తారు. అనిత్యమైన భౌతిక బంధాలకు, ప్రాముఖ్యత నివ్వకూడని విషయాలకు ప్రాముఖ్యత నిస్తూ, వివేకము-మృత్యువు, తమ రెండు భుజాలుగా కలగిన ఋషుల వద్దకు మీరు వెళ్ళలేరు. నేను నిరంతరము చెప్పేది ఒకటే. మీ ఆచరణ మీ నమ్మకాన్ని తెలుపుతుంది. లహరి మహాశయలాంటి వ్యక్తే గురు అనుగ్రహాన్ని దుర్వినియోగము చేసుకొని 'నీవు ఎప్పుడు పిలుస్తే అప్పుడు కనిపిస్తాను' అనే అనుగ్రహాన్ని పోగొట్టుకొని "నీకు నేను అవసరమయినప్పుడు మాత్రమే కనిపిస్తాను" అన్న నియంత్రిత అనుగ్రహంగా మారింది. ఆ వాక్కులు మళ్ళీ తిరిగి చదువుకోండి. రహస్యమంతా ఆ వాక్కులోనే ఉంది. " మీకు నిజంగా ఆయన అవసరము ఉందా?" ఈ ప్రశ్నను నెమరేసుకొని నిరంతరము ఆ గురువుల సాన్నిధ్యము కొరకు పరితపించగలిగితే సూర్యకిరణముల ద్వారా ప్రత్యక్షమవుతున్న ఆ సప్తఋషుల గురుసత్తా అనుగ్రహ కిరణాలు మీకు ఎందుకు కనిపించవు?

రానున్న అవకాశాన్ని వదులుకోకుండ మీ పిచ్చి, పిచ్చి కోరికలను బాధ్యతలుగా ఊహించుకుంటూ ఆ ఋషుల అనుగ్రహాన్ని పోగొట్టుకొనరు అని ఆశిస్తున్నాను. అంతే గాక గురు-శిష్య సంబంధములో దీపకుడి వలె స్వయంగా ఆ దేవతలే దిగివచ్చి వరం కోరుకోమన్నా గురువు ఏ వరం కోరుకోమంటే ఆ వరం కోరుకుంటాను అనే సమర్థతను తెచ్చుకోండి. భౌతిక జగత్తులోని ప్రతి కష్ట, నిష్ఠూరాన్ని గురుసత్తా అనుగ్రహమే అని నోటితో మాత్రమే చెప్పకుండా ఆనందభాష్పములతో ఆ బాధను భరిస్తూ నిరంతరమూ ఆ గురుసత్తా వైపు మీ దృష్టి పెట్టుకొనే ప్రయత్నము చేస్తూ అతి త్వరలో మీ జీవితములోని ప్రతి క్షణము గురుసత్తా అనుభూతితో నిండాలని ఆశిస్తూ-

మీ శ్రీరామకృష్ణ

కెనరా టవర్స్,
విజయవాడ,
1-6-1998.

**ఆత్మీయ యుగసైనికులారా,**

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి తర్వాత వచ్చినటువంటి మార్పులను గమనించి అర్థంచేసుకోగలిగితే నూతన యుగావతరణ యొక్క ఉషోదయము స్పష్టముగా కనిపిస్తోంది. ఈ ఉషోదయపు వేళలో ఒక్క నిమిషము ఆగి మన లక్ష్యము గురించి చాలా స్పష్టమైన అవగాహనను ఏర్పర్చుకొనకపోతే కల చూస్తూ కలలోనే నిద్ర మేల్కొన్న వ్యక్తివలె మనమందరము ఘోరమైన నిద్రాస్థితిలో ఉంటూ మెలుకువగా ఉన్నాము అనే అపోహకి గురి అవుతాము.

ఉషోదయం యొక్క మొట్టమొదటి లక్ష్యము ప్రేమ. అది లేకపోతే మనము ఏమి చేసినా ఖచ్చితముగా అది ఆసురీ శక్తి యొక్క ప్రభావానికి లోనై ఉంటుంది. 'God is Love' నినాదాలు వినటానికి బాగానే ఉంటాయి. కాని ఆచరణలోకి వచ్చేసరికి అందరము ఈ విషయములో అనుత్తీర్ణులమే. అందువల్ల ఒక వారము రోజులపాటు మీరు చేస్తున్న కార్యక్రమాలన్నిటిని ఆపి ప్రేమ మీద ధ్యానము చేయండి. నారద భక్తి సూత్రాలు అధ్యయనం చేసి నోట్స్ తయారు చేసుకోండి. అప్పటికీ మీలో ప్రేమతత్వము రాకపోతే 24 గంటలు ప్రపంచమంతటిని ప్రేమిస్తున్నట్లు నటించండి. ఈ నటన కూడా చేతకాకపోతే నా జోలికి రావద్దు. ఇప్పటికే అన్నిరకాలుగా విసుగెత్తిపోయిన నేను ప్రేమ రాహిత్యాన్ని భరించలేను.

ఉషోదయము యొక్క రెండవ లక్షణము అందరితోను కలిసి మెలిసి సేవా కార్యక్రమాలలో శరీరము అలసి-సొలసి పడిపోయేటంతవరకు పని చేయుట. దీనికి ఉదాహరణలు హనుమంతుడు, అర్జునుడు, ఉడుత- జటాయువు. ఆ స్థాయిలో పని చేయలేకపోతే మీరు నాతో కలిసి ఇక ముందుకు రాకండి. 'మేము రామకృష్ణ చెప్పినట్టు చేస్తాము'అని ప్రగల్భాలు పలికే ఉత్తర కుమారులకు ఒక నమస్కారము. దయచేసి నన్ను వదిలి వేయండి. ఆ స్థాయిలో పని చేయలేకపోతే నేనే స్పష్టముగా మీకు చెప్పవలసి ఉంటుంది.

ఉషోదయపు మూడవ లక్షణము బాధ్యత. అన్ని రంగాలలో పరిపూర్ణముగా నెరవేర్చుట. ఇతరులచేత అవి నెరవేర్చేటట్టు చూచుట.

పై విషయాల గురించి 18 సంవత్సరాలుగా చెప్పి చెప్పి విసుగెత్తింది. అందువల్ల ఇన్ని ట్రస్టులను ఏర్పర్చి నిర్మాణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన తరువాత నేనింక ఏ విషయాన్నీ మీకు చెప్పదల్చుకోలేదు. మీరు కార్యక్రమాలు ఏర్పర్చుకొని నాకు తగిన పనిని అప్పజెప్తే, అది నా లౌకిక బాధ్యతలకు అడ్డుతగలకపోతే మీ ఆజ్ఞలను తప్పనిసరిగా శిరసావహిస్తాను. ప్రణాళికలువేసి వాటికి స్పష్టమైన రూపకల్పన చేసే బాధ్యత మీది. నన్ను ఒక పనిముట్టుగా మాత్రమే వాడుకోండి. ఈ రోజు నుంచి నా అంతట నేను ఏ ప్రణాళికా ఇవ్వదల్చుకోలేదు. కాని మీరు ఎంత పెద్ద ప్రణాళిక వేసినా నాకు అభ్యంతరం లేదు. నాకు చేతనైనంత మీరు నిర్దేశించిన పనిని మాత్రమే మీ కార్యక్రమములలోనే ఒక సేవకుడిగా పనిచేస్తాను. ఈ మార్పుని గమనించుకొని మీరందరు 'ఎవరి మగ్గానికి వారే సేనాధిపతులుగా' స్వయముగా బాధ్యతలను స్వీకరించి ఉషోదయము వెలుగుని చూడగలుగుతున్నారని నిరూపించుకుంటారు అని ఆశిస్తున్నాను. ఒకవేళ మీరు ప్రణాళికలు వేయలేమూ అనుకొంటే ఇంక మీకు ఎంత చెప్పినా అది వంటబట్టదు.

మీ నిర్దేశాలకూ, మీరు మాకు అప్పచెప్పబోయే పనుల కొరకూ నిరీక్షిస్తూ..............

మీ శ్రీరామకృష్ణ



# సాఫల్యము కొరకు రహస్య సూత్రాలు

అవి స్వాతంత్ర్యసంగ్రామపు తొలి రోజులు. అప్పటికింకా గురుదేవుల దర్శన భాగ్యము కలుగలేదు. గ్రామములో ఒక కాంగ్రెస్ కార్యకర్తగా ఉంటూ ఉండేవాడిని. గ్రామములోని వారందరూ గాంధీజీని అలౌకిక శక్తులు గలవానిగా పూజిస్తూ ఉండేవారు. ఆంగ్లేయులు గాంధీజీని జైలులో పెట్టినప్పుడు ఆయన తన శక్తితో జైలు నుండి బైటకు వచ్చేవారు అని అందరూ చెప్పుకొనే వారు. మేమందరము ఆయనను భారతదేశమునకు స్వాతంత్ర్యము ఇప్పించుటకు అవతరించిన దేవదూతగా భావించేవారము.

గాంధీగారివద్ద యోగాభ్యాసము నేర్చుకునే కోరిక నాకు కలిగినది. సబర్మతీ ఆశ్రమానికి ఉత్తరము వ్రాసి కొన్ని నెలలు ఉండే అనుమతిని పొందాను. వెంటనే అచ్చటకు చేరుకున్నాను. రెండవ రోజు నుండే నాకు పని అప్పగించారు. అది పాయిఖానాలను (Latrins) కడుగుట, ఆశ్రమపు ముంగిలిని శుభ్రముగా నుంచుట. ఆశ్రమ వాసులకు మొదట ఉయబడే నియమము చెత్తా చెదారము తీసివేసి తను ఉన్న స్థలాన్ని స్వచ్ఛంగా ఉంచుకొనుట. లెట్రిన్స్‌ను నేను చాల జాగ్రత్తగా కడిగాను. కానీ నిరీక్షకునకు పని నచ్చలేదు. తప్పులను చూపించి నాచేత మరల మరల కడిగించారు. శరీరాన్ని ఎంత శుభ్రముగా ఉంచుకుంటామో అంత శుభ్రముగా పాకీ దొడ్డిని కూడా ఉంచాలి అన్నారు. అప్పటినుండి నిరీక్షకుని తృప్తి మేరకు నేను పని చేశాను. దీనితో పాటు ప్రత్తి వడుకుట కూడా నా దినచర్యలో ఒక భాగముగా ఉండేది.

ఒక రోజు కట్టెలు కొట్టే పని ఇయ్యబడినది. చేశాను. నిరీక్షకుడు వచ్చి కట్టెలు బాగానే కొట్టావు కానీ అక్కడ పడి ఉండే చిన్న చిన్న చితుకులు ఎవరికైనా గుచ్చుకోవచ్చును. వాటిని జాగ్రత్తగా ఏరి వంట ఇంట్లోకి తీసుకొని వెళ్ళు. ఇంధనమునకు పనికి వస్తాయి అన్నారు. అలానే చేశాను. ఇదే పనిని చాలా రోజులు నాచేత చేయించారు.

ఒక రోజు వేపచెట్టు నుంచి పళ్ళు తోముకొనుటకు వేపపుల్ల తుంచి దంతధావనము చేసుకుంటువుంటే ఆరోజు పరీక్షకురాలైన మీరాబహన్ చూచి 'అనవసరముగా అంత పెద్ద పుల్లను ఎందుకు విరిచావు, ఒకవేళ విరిస్తే ఒక ముక్క ఇతరులకు ఇవ్వవచ్చును కదా!'' అన్నది. అంతేకాక ''ఉమ్మిని ఎక్కడ పడితే అక్కడకాక, కాలువలోనే ఉమ్మాలి'' అన్నది. "పుల్లనుండి తుంచిన ఆకులను చెత్తకుండీలో వేయడం, దంతధావనము అనంతరము పుల్ల కూడా జాగ్రత్తగా కసువు డబ్బాలో వేయడం మరువకూడదు, నీళ్ళను ఎక్కువ ఖర్చు పెట్టకూడదు'' అని అన్నది. పై సూచన లన్నింటినీ నేను తు.చ. తప్పకుండా పాటించాను.

ప్రతి రోజు డైరీ వ్రాసేవాడిని, అది గాంధీగారు చూసేవారు. ఈ విధంగా మూడు నెలలు గడిచినాయి. ఇచ్చటకు యోగము ద్వారా చమత్కారములు నేర్చుకొనుటకు వచ్చాను. వేరొక గాంధీ అవాలనివస్తే దానికి అవసరమయ్యే సాధన నేర్చుకునే వీలు దొరకలేదు. తిరిగి వెళ్ళి పోయే రోజు దగ్గరపడుతున్న కొద్దీ నా ఆతురత పెరిగినది. ఒక రోజు ధైర్యము చేసి గాంధీజీ సెక్రటరీ అయిన మహదేవ్‌భాయి దేశాయ్ ఆఫీసుకు వెళ్ళి నేను ఆశ్రమమునకు వచ్చిన కారణాన్ని వివరించాను. ఆయన విని నవ్వి ఇలా అన్నారు. "నేను యోగ సిద్ధుడిని కాను. గాంధీగారు కావచ్చును, నీవు రేపు ఉదయం ఆయన ప్రాతః భ్రమణమునకు వెళ్ళే సమయంలో ఆయనతో కలిసి వెళ్ళి యోగి అయ్యే మార్గాన్ని తెలుసుకో!' అని అన్నారు. నేను సరే అన్నాను.

గాంధీగారితో ప్రాతభ్రమణానికి వెళ్ళే వారి సందేహాలు తీరేవి, గాంధీగారి షికారు పూర్తి అయ్యేది. ప్రొద్దున 5 గంటలకు నేను ఆయన తలుపు వద్ద నిలుచున్నాను. గాంధీగారు ఇవతలకు రాగానే ఆయనను అనుసరించాను. మహాదేవభాయి గాంధీగారికి నాగురించి చెప్పారు. "నీవు గాంధీ అయ్యే యోగవిద్య నేర్చుకొనుటకు వచ్చావా?" అని అడిగారు. నేను నా మూడు నెలల కార్యక్రమ వివరణను ఆయనకు వివరించి చెప్పాను. "ఇదే గాంధీ అగుటకు కావలసిన యోగసాధన" అని అన్నారు ఆయన.

నాకు అర్థము కాలేదు. అందువల్ల ఆయన ఒక సంఘటన తెలిపినారు. అది అత్యంత ప్రతిభా సంపన్నుడు, శాస్త్రవేత్త అయిన "థామస్ డేవి" జీవితములో జరిగింది. చిన్నతనములో ఆయన చాలా బీదతనములో ఉన్నారు. ఆయనకు శాస్త్రవేత్త అవ్వాలనే కోరిక ప్రబలంగా ఉండేది. కానీ విశ్వవిద్యాలయంలో చేరి చదువుకొనటానికి తగిన ఆర్థిక స్తోమత లేదు. అప్పుడు డేవీ తన తల్లితో తనని ఒక శాస్త్రజ్ఞునివద్దకు తీసుకొని వెళ్ళి వదిలేస్తే వారి ఇంటిపని చేసిపెట్టి

వారి వద్ద శాస్త్రాభ్యాసము చేస్తాను, అన్నాడు. అతని తల్లి అనేకుల వద్దకు తీసుకొని వెళ్ళినది. అందరూ మాకొద్దు అంట మాకొద్దు అని అన్నారు. ఒక శాస్త్రజ్ఞుడు 'మీ అబ్బాయిని రేపు తీసుకొనిరా పనికివస్తే నేను తప్పనిసరిగా శాస్త్రజ్ఞుడిగా చేస్తాను అన్నాడు''. దేవీని తీసుకొని రెండవ రోజు ఆయన వద్దకు వెళ్ళినది. ఆ శాస్త్రజ్ఞుడు దేవీకి చీపురుకట్ట నిచ్చి శుభ్రపరచు అని అన్నాడు. దేవీ యెంత శుభ్రముగా తుడిచాడంటే ఎక్కడా, ఏమూలా, ఏవస్తువుమీద ఒక్క ధూళికణం కూడా లేదు. ఇల్లు అంతా అద్దమువలె తళతళలాడుతోంది. శాస్త్రజ్ఞుడు దేవీ తుడిచే విధానము, పనిలో శ్రద్ధ తన్మయత్వము, వస్తువులను ఒక వ్యవస్థలో ఉంచే గుణము ఉన్నదని అర్థము చేసుకున్నాడు. అందువల్ల ఇతనికి నేర్పిన విద్య పూర్తిగా నేర్చుకొనుగలడని నిర్ధారించుకున్నాడు. దేవీ ఇంటిపని చేస్తూ అతని వద్ద చదువుకున్నాడు. చివరకు ప్రఖ్యాత శాస్త్రవేత్తగా పేరొందినాడు.

గాంధీగారు పై సంఘటనను తెలుపుతూ ఇలా అన్నారు. 'ఇచ్చట నీచే చేయంచబడిన ప్రతీ పని నీలో ఇష్టతను, బాధ్యతను పెంపొందించును. నాలో ఉన్న యోగశక్తి ఇదే! అదే, నిన్ను ఇక్కడకు తీసుకొనివచ్చినది. నా కార్య సాఫల్యము యొక్క రహస్యము ఇదే! నీవు చేసే ప్రతి పని ఎంత చిన్నది అయినా దానిని పూర్తి బాధ్యత, అభిరుచితో చేస్తే ప్రతి పనిలోనూ విజయము సాధిస్తావు. అది ధార్మిక క్షేత్రమైనా, రాజనీతి క్షేత్రమైనా, కుటుంబ సమస్యలైనా విజయము సాధించుటకు రాజమార్గము''.


నిజమైన యోగసాధనకు విజయసాధనకు మార్గము ఈ విధంగా నాకు లభ్యమైనది. మనిషి ఎల్లప్పుడు ఆదర్శమును. లక్ష్యముగా పెట్టుకొని నిష్ఠతో పని చేసుకుంటూ పోవాలి. ప్రతి పనినీ బాధ్యతతో ఇష్టంతో చెయ్యాలి. మూడు నెలలు సబర్మతీ ఆశ్రమంలో ఉండి ప్రతీ చిన్న పనిని బాధ్యతతో, క్రమము తప్పకుండా చక్కగా ఇష్టం కలిగిచేయుట నేర్చుకున్నాను. నిరీక్షకులు తప్పులు సరిదిద్దేవారు.

నేను చమత్కారములు చూపించే యోగినవ్వాలనే బాల్యచాపల్యమును వదిలేశాను. మూడు నెలల సమయము అయిన తరువాత అందరి వద్ద వీడ్కోలు తీసుకొని ఇంటికి తిరిగి వచ్చాను. గాంధీజీ చెప్పిన విషయములను నా హృదయములో పదిలంగా ఉంచుకున్నాను. ఇదే నా అన్ని విజయములకు మూలకారణము.


మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సందేశాలను ప్రపంచానికి అందిస్తున్న ఈ క్రింది మాస పత్రికలకు చందాదారులుగా చేరి, మీ బంధుమిత్రులను కూడా చందాదారులుగా చేర్పించి స్వర్ణయుగ ఆగమన ప్రయత్నాలకు భాగస్వాములు కండి.

**Cosmic Vision**

(English Monthly)



Subcribe now to Cosmic Vision. Understand the Divine plan. Become a Co-worker along with Mastersand Angles. Understand the laws of nature.

**Annual Subscription: Rs.120/-**

By Cheque / D.D. to
**Mr. Srikara Murthy,**
Smarthugami Publications (Pvt) Ltd.,
Geetha Nivas, Behind : Hindu College,
**GUNTUR**. Ph : 225822

**యుగసంధి ప్రబోధం**

(తెలుగు మాసపత్రిక)



ఈ యుగసంధి సమయంలో అమలు జరుగవలసిన దైవీ ప్రణాళికలు, జరుగుతున్న కార్యక్రమాలు అర్థము చేసుకొనుటకు, వీటిలో భాగస్వామ్యము వహించుటకు యుగసంధి ప్రబోధం పత్రికకు చందాదారులుగా చేరండి.

**సంవత్సర చందా : రు.36/-**
**జీవితచందా : 450/-**

మనియార్డరు ద్వారా :
**I. విజయభాస్కర రెడ్డి,**
ఎడిటర్. యుగసంధి ప్రబోధం,
అడ్డరోడ్, సంతమాగులూరు P.O.& M.
ప్రకాశం జిల్లా 523 302




## చేతనత్వాన్ని మార్చే యోగప్రక్రియగా

(చతుర్విధ పురుషార్థాలు)

# ధర్మార్థ కామ మోక్షాలు

### అవ్యక్త చేతనత్వస్థితిని అందించే యోగప్రక్రియ

మనలో ఉన్నటువంటి చిన్న చేతనత్వము 'అవ్యక్త చేతనత్వము'' అని వ్యవహరించే చేతనత్వాన్ని పొందాలంటే మనము కొంత క్రియ జరపాలి. 'వ్యవహరించే' అనే పదాన్ని కావాలనే 'అవ్యక్త చేతనత్వానికి'' వాడాన్నేను. అవ్యక్తము అనే పదానికి మనం ఇచ్చుకునే అర్థం యిక్కడ సరిపోదు. ప్రస్తుతానికి అవ్యక్తము అనే అనుకుందాం. మన చిన్న చేతనత్వము ఆ అవ్యక్త చేతనత్వస్థితిని పొందటానికి మనం యోగప్రక్రియ జరుపుకోవాలి. ఆ యోగప్రక్రియే ఈ చతుర్విధ పురుషార్థాలు. ధర్మ, అర్థ, కామ, మోక్షాలు.

### ధర్మము - శాశ్వత, సనాతన, నిత్యనూతన లక్షణం

ఈ నాలుగింటిలో మనకు మొట్టమొదట ధర్మం గురించి తెలియాలి. మనుష్యులమైన మనం యోగసాధన మొదలెడుతున్నాం. మరి మన ధర్మాలేమిటి? మనకున్నటువంటి ధర్మం ఏమిటీ అంటే హిందూ, ముస్లిం, క్రిస్టియన్, సిక్ అంటూ రకరకాలుగా చెప్తాం. రెలిజియన్. మతం గురించి మాట్లాడతాం. కాని నిజానికి ధారణ చేసేది ధర్మం. ఉప్పు ఉప్పగా ఉంటుంది. అది దాని యొక్క ధర్మము. పంచదార తియ్యగా ఉంటుంది. అది దానియొక్క ధర్మము. మనం అపోలో ఎక్కేసి చంద్రమండలంలోకి వెళ్ళిపోయాం అనుకుందాం. అక్కడకి ఉప్పు, పంచదార రెండూ తీసుకెళ్ళాం అనుకుందాం. అక్కడ కూడ వాటి ధర్మాలు వాటి ధర్మాలుగానే ఉంటాయి. ధర్మాలు మారిపోవు. అంటే, **ధర్మం అంటే ఏమిటి? శాశ్వతంగా ఉండేది, సనాతనంగా ఉండేది, నిత్యనూతనంగా ఉండేది.** అయిదువేల సంవత్సరాల క్రిందట మీరు ఉప్పు రుచి చూసినా. అయిదు వేల సంవత్సరాల తర్వాత మీరు ఉప్పు రుచి చూసినా ఆ రుచి ఎప్పుడు ఒకేలా ఉంటుంది. ఎప్పుడూ కూడా దానికి అదే ధర్మం ఉంటుంది. ధర్మం మారితే పదార్థం మారుతుంది. ఆ విషయం మారుతుంది. ఆ అవగాహన మారుతుంది. ఇది ధర్మము. దేనికి ఈ ధర్మాన్ని ఉపయోగిస్తున్నామో గుర్తుంచుకోండి.

### మానవుల శాశ్వత లక్షణాలు - సత్య, ధర్మ, శాంతి, ప్రేమలు.

యోగసాధన మొదలుపెట్టే మనము శాశ్వతంగా సనాతనంగా మనలో ఉన్నటువంటి ఆ మానవీయ లక్షణాలను మనం పట్టుకోగలిగినప్పుడు మాత్రమే వాటిని మనం ఉపయోగించుకోగలం. మనలో శాశ్వతంగా ఉన్నటువంటి ఆ లక్షణాలు ఏమిటి? అరిషడ్వర్గము (కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు) అని మనం చెప్పుకుంటూ ఉంటామే అవి మనలో శాశ్వతంగా ఉండేటటువంటి లక్షణాలు కావు. మీకు కోపం వస్తే, ఎంతసేపు మీరు కోపంగా వుండగలరు? అది అసహజమైన స్థితి. మీ సహజ ధర్మం ఏంటీ అంటే శాంతంగా ఉండటమే. గుప్పెడు మూసుకుని ఉంచాలంటే కష్టంకాని. గుప్పెడు తెరచి ఉంచుకోవాలంటే మీరు ప్రయత్నం ఏం చేయాలి? మీరు ప్రయత్నము చేయక్కర్లేదు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమ - **ఈ నాలుగు లక్షణాలు మన ఫండమెంటల్ లక్షణాలు** అని చెప్తున్నారు. మీరు మరీ చాలా అనాయ్యంగా చెప్పేస్తున్నారు. ఆ లక్షణాలు ఎక్కడ కనిపిస్తున్నాయి మాష్టారు? ఉప్పు తన ఉప్పదనం కోల్పోదు, పంచదార తన తీపిదనం కోల్పోదు అని చెప్తూ ధర్మమంటే మనిషికేమని చెప్తున్నాం, నాలుగు ఫండమెంటల్ ధర్మాలు ఉన్నాయని చెప్తున్నాం. సత్యాన్ని ఇష్టపడతాడు, శాంతిని ఇష్టపడతాడు, ప్రేమను ఇష్టపడతాడు అని చెప్తున్నారు మీరు, ఎక్కడున్నాయి? అసలు మనిషిలో అవే కదా లేవు. అవంతా లేకుండా ఈ ధర్మం ఎక్కడుంది అనేటటువంటి క్వచ్చన్ వేస్తాం మనం. ఆ ప్రశ్న ఎలా సాల్వ్ చెయ్యాలో తర్వాత ఆలోచిద్దాం.

### అర్థము

ధర్మం తెలిశాక అర్థం తెలియాలి. అర్థము అనేదానికి రెండు రకాల మీనింగ్స్ మనం ఇచ్చుకోవచ్చు. అర్థము

అంటే శక్తి, డబ్బు. అదోరకమయినటువంటి శక్తి, ఏదైనా పని చేయ్యాలి అంటే అర్థబలం ఉండాలి అంటాం. ఇప్పుడు మనం యోగసాధన చెయ్యాలి. ఆ యోగసాధన చేయటానికి కావలసినటువంటి శక్తి మనం సమకుర్చుకోకుండా యోగసాధనలోకి అడుగుపెట్టడమే మనం చేస్తున్నటువంటి చాలా పెద్ద తప్పు అని యోగశాస్త్రాలు చెప్తున్నాయి. మనం అర్థం చేసుకోవట్లేదు. ఏ పని చేస్తున్నామో, ఎందుకు చేస్తున్నామో, ఎలా చేస్తున్నామో అనేది తెలుసుకోకుండా ఏక్షణాన అయితే మనం దాన్ని మొదలెడతామో ఆ పని అర్థరహితం అయిపోతుంది. ఉదాహరణకి ఒక నాలుగైదు అక్షరాలు ఉన్నాయనుకొందాం. ఆ నాలుగైదు అక్షరాల అర్థము, సౌండ్ పొటెన్సీ మీకు తెలియకుండా మీరు వాటిని కంబైన్ చేసేయదల్చుకుంటే ఏమవుతుంది? బై ఛాన్స్ యాక్సిడెంటల్‌గా అర్థమొస్తే రావచ్చు లేకపోతే సాధారణంగా ఏం జరుగుతుంది? అనర్థం జరుగుతుంది. అలాగే యోగశాస్త్రంలో ఉండేటటువంటి అనేక సంకేతాలకి మనకు కావలసినటువంటి అర్థము తెలియక అదే సంకేతాలను వాళ్ళు ఉపయోగించుకున్నట్లే మనము కూడా ఉపయోగించుకుంటున్నాము అనే భ్రమలో ఉండటం వలన అసలు ఫలితాలు రావు. ఫలితాలు రాకపోతే రెండు రిజల్ట్స్ చెప్తాం మనం. ఒకటి నా పూర్వజన్మ కర్మ అలా ఉంది ఏం చేస్తాం. ఇంకా టైము రాలేదు అంటాం. రెండోది ఏంటి. ఫలితాలు రాలేదు కదా అని అసలు ఆ సిస్టమే తప్పు అంటాం. అంచేత **ధర్మముతో పాటు ఏ మానవ శరీరాన్ని ఉపయోగించుకుని ఆ అవ్యక్త చేతనత్వస్థితికి వెళ్ళాలనుకుంటున్నామో, ఆ మానవశరీరము యొక్క అర్థము మనం తెలుసుకోవాలి. అర్థము అంటే ఈ మానవశరీరము మనకు ఎందుకు ఏర్పడింది అనేది తెలుసుకోవాలి.**

## అమూల్యమైన మానవ శరీరాన్ని దేనికి ఉపయోగిస్తున్నాం?

ఒక అయిదు ఆరేళ్ళ క్రిందట యు.జి.సి. నుంచి మా కాలేజీకి ఒక లెటర్ వచ్చింది. సైన్సు స్టూడెంట్స్‌లో వైజ్ఞానికత మీద రుచి కలగజేయటానికి కావలసినటువంటి ప్రయత్నాలు చేయటానికి యు.జి..సి. అనుగ్రహించి 50 వేల రూపాయలు ఇస్తుందని ఆ లెటర్ సారాంశం. సరే తీసుకుంటాం సార్ అన్నాం. తీసుకున్నాం. వాళ్ళు డబ్బు పంపించగానే ఏదో రెండు మూడు ఆపరేటస్, 28 వేల రూపాయల ఆపరేటస్ ఒకటి, 20 వేల రూపాయల ఆపరేటస్ ఒకటి కొన్నాం. మూడు నాలుగు నెలలు అయిపోయింది. యు.జి.సి. నుంచి 'ఏమయ్యా! నువ్వు 48 వేల రూపాయలు పెట్టి సామాన్లు కొన్నావు కదా, వాటిని ఏం చేస్తున్నావు' అని ఒక లెటర్ వచ్చింది. ప్రిన్సిపాల్ గారు "ఏమయ్యా! 50 వేల రూపాయలు నీవు తీసుకున్నావు, సామాన్లు కొన్నాను అన్నావు, నీవు సామాన్లు కొన్నట్టు రశీదులున్నాయి. కాని వాటిని ఏం చేశావు" అని నాదగ్గరికి పంపించారు. అంటే చిన్న 50 వేల రూపాయల సామాన్లు, చిన్న అంటే 50 వేల రూపాయల మొత్తం పెద్దదే అనుకోండి. కాని మానవశరీరంతో పోల్చి చూస్తే 50 వేల రూపాయలకు పెద్ద విలువ ఏం లేదు. 50 వేల రూపాయల సామాన్లు కొంటే మీరు ఎలా ఖర్చు పెట్టారు, ఏ అర్థానికి ఖర్చుపెట్టారు అని ఇన్ని రకాల క్వశ్చన్స్ అండ్ ఆన్సర్స్ ఇచ్చుకోవాలి. కాని ఈ మానవశరీరము మనం పొంది దేనికి ఖర్చు పెడుతున్నామో అసలు మనకు తెలీదు. ఈ మానవశరీరం మనకెందుకు లభించిందో తెలీదు.

## కెమికల్‌గా మానవశరీరం విలువ 90 పైసలే

మానవ శరీరం యొక్క గొప్పతనాన్ని కనక చూస్తే రెండు రకాలైన విరుద్ధ అర్థాలు వస్తాయి. పంకజము, పద్మము అనే అర్థాల గురించి చెప్పుకుంటూ ఉంటాం కదా! అలాగే ఇక్కడ కూడ ఈ మానవశరీరంలో కూడ చాలా గందరగోళాలు వస్తాయి. ఒక గందరగోళం ఏంటి అంటే కెమికల్‌గా, ఒక రసాయనిక పదార్థాల కలయికతో ఏర్పడినటువంటి మానవుడు మాత్రమే అని కనక మనం చూస్తే, సైంటిస్టులు యిచ్చిన అంచనా ఏమిటంటే మానవశరీరం యొక్క విలువ 90 నయాపైసలు మాత్రమే. ఇంత గాబరా పడిపోతున్నాం కదా మనం, మన శరీరం యొక్క విలువ అది. రసాయనికంగా శరీరంలో ఉన్నటువంటి కాన్‌స్టిట్యూయన్ట్స్ యొక్క విలువను మనం జాగ్రత్తగా అర్థం చేసుకుని ఇంత ఐరన్ ఉంది, ఇంత జింక్ ఉంది, ఇంత కోబాల్ట్ ఉంది. ఇంత ఏదో ఉంది అని కెమికల్ మూలపదార్థాలను కనక మనం విశ్లేషణ చేసుకుంటే దానియొక్క మొత్తం విలువ 90 పైసలు కంటే ఎక్కువ ఇవ్వరట. కరెక్టే అది.

## మూత్ర పిండాల విలువ

కాని మనిషిగా మనం తీసుకున్నాం అనుకోండి. శరీరంలో కిడ్నీస్ ఉన్నాయి. మన ఒంట్లో ఎన్ని రకాల



మాలిన్యాలు ఉన్నా వాటిని ఫిల్టర్ చేసేస్తుంది. కిడ్నీ ఫెయిల్ అయినప్పుడు డయాలసిస్ మెషీన్ ఉంది. ఒక గంట ఆ మెషీన్‌ని ఆపరేట్ చేయటానికి 50 వేల రూపాయలు ఖర్చవుతుంది దానిని ఆపరేట్ చేయటానికి. డయాలసిస్ మెషీన్ అంటే కిడ్నీ చేసే పని అది చేసేస్తుంది. అంతే. ఒక గంట సేపు అది పని చేస్తే 50 వేల రూపాయలు ఖర్చుపెట్టాలి. ఆ డయాలసిస్ మెషీన్‌ని మీరు తయారు చేసుకోవాలి అనుకోండి, కొన్ని లక్షలు కావాలి. 70, 80 లక్షలు ఖర్చుపెడితే కాని **ఒక డయాలసిస్ మెషీన్ అంటే ఒక కిడ్నీ రాదు.** అప్పటికీ కూడ ఆ డయాలసిస్ మెషీన్ ఓ రెండు గంటలో, మూడు గంటలో పనిచేసింది అనుకోండి. పాపం అది అలిసిపోతుంది. ఈ కిడ్నీ అలవటం లేదు. దాన్ని మనం ఎందుకు అలవగొట్టలేమని ఏదో ఎక్స్‌ట్రా ప్రెజర్స్ దాని నెత్తిమీద తెస్తే తప్ప పాపం అది మనం బ్రతికున్నన్నాళ్ళు పని చేస్తూనే ఉంటుంది. నో కంప్లైంట్.

## హృదయం (హార్ట్)

హార్ట్. మామూలుగ మునిసిపాలిటీ వాళ్ళు పంపులు ఉపయోగించి కొన్ని మైళ్ళ దూరం పైపు లైనుని వేస్తే ఎక్కువ దూరం నీరు వెళ్ళదు. ఎక్కడో అక్కడ బ్రేక్‌లు వస్తాయి. మళ్ళీ దాన్ని తవ్వుతూ ఉంటారు, రోడ్ బ్లాక్ అంటారు. ఇంకో చోట కారుతోంది అంటారు. మళ్ళీ తవ్వటం. ఇలా సీరియల్. కాని మన **హార్ట్ ఒక సారి ఇలా కొట్టుకొని ఇలా వెళ్ళేలోపల 55 వేల మైళ్ళ దూరం మన శరీరంలో బ్లడ్ ఫ్లో అవుతుంది.** ఆ పదాలు జాగ్రత్తగా గమనించండి. ఏ డాక్టర్ని అయినా అడగండి. అలా ఎన్ని సంవత్సరాలపాటు జరుగుతోంది? జీవించి ఉన్నన్నాళ్ళు. ఒక్క క్షణమైనా హార్ట్‌కి రెస్ట్ ఇస్తున్నామా? ఇవ్వలేము. హార్ట్‌కి రెస్ట్ ఇస్తే? ఆ హార్ట్ విలువ ఏమని చెప్తారు మీరు? మనం దానికి ఏమి విలువ ఇవ్వగలం? ఇదంతా ఏంటి. భౌతికజగత్తులో హృదయం అనే పదానికి. ఇంకా అసలు హృదయం వెనకాతల చాలా ఉన్నాయి. ఇదే కాకుండా మనం బ్రెయిన్ దగ్గరకు వెళ్దాం. అదొక అద్భుతం.

## స్టమక్ (జీర్ణాశయము)

ఇది కాకుండా స్టమక్ చూడండి. రష్యాలో ఓ పది సంవత్సరాల క్రితం అనుకుంటాను, గడ్డిని పాలగా మార్చటానికి ఒక బయోకెమికల్ ఎంజైమ్స్ ప్రాసెస్‌లో తయారుచేశారు వాళ్ళు. అంటే ఒక 20, 40 కి.మీ. దూరంలో రకరకాల యంత్రాలు పెట్టి దానికి బయోకెమికల్ ఎంజైమ్ రియాక్షన్ ప్రాసెస్ చేస్తే అందులో ఇక్కడ గడ్డి వేస్తే అక్కడెక్కడో ఇంకో బిల్డింగ్‌లో ఎక్కడో పాలు తయారు అవుతాయి. కాని గడ్డి బదులు ఇంకొకటి వేశాము అనుకోండి పాలు తయారుకావు. దానికి మళ్ళా ఇంకొక బిల్డింగ్ కట్టుకోవాలి మీరు. కెమికల్‌గా పాలన్నా, గడ్డన్నా ఒకటే. కాని పాపం ఉన్నది ఇంత చిన్న స్టమక్. మీరు ఏదైనా తినేయండి మీ ఇష్టం. అది దేన్నయినా రక్తంగా మారుస్తుంది. ఇదొక అద్భుతం.

ఈ మిరకిల్ యొక్క అర్థం ఏమిటి అని? 50 వేల రూపాయలు పెట్టి ఆపరేటస్ కొంటేనే వాటిని మనం ఎలా ఉపయోగిస్తున్నాం అనే వివరణ యిచ్చుకోవాల్సి వస్తోంది. ఇంత అద్భుతమైన మానవశరీరాన్ని మనం పొంది, కళ్ళే చూడండి. **మీరు ఏ పార్ట్‌కి ఆ పార్టే చూడండి. ఆ మాజిక్‌కి అంతే లేదు. ప్రపంచంలో ఒక అద్భుతం అది. ఈ మిరకిల్‌ని మీరు ఎలా ఉపయోగించుకుంటారు, దీని అర్థం ఏమిటి అని?**

*దీని (మానవ శరీరము) ధర్మాలు మనకు తెలుసు.*

*కన్ను రంగులను గుర్తించగలదు.*

*చర్మము వేడిని, చల్లదనాన్ని గుర్తించగలదు.*

**ధర్మాలు మనకు తెలుసు. వుయ్ నో ఇట్. కాని అర్థం తెలియదు. ఇంత అద్భుతమైన మానవశరీరాన్ని మనమే** నిర్మించుకొన్నాం అన్నది గుర్తుంచుకోండి. గురువులు రోగాలు తగ్గించేస్తూ ఉండటం, కేన్సర్ పేషెంట్స్ వస్తే వాళ్ళ కేన్సర్ తగ్గిపోతూ ఉండటం ఇలా రకరకాల మాజిక్‌లన్నీ కూడ ఈ రెండూ (ధర్మము, అర్థము) తెలియటం వల్లనే. ఒకసారి మనం ఆ ప్రిన్స్‌పుల్ తెలుసుకొని ఒకసారి దాన్ని ఉపయోగించటం కనక మనం తెలుసుకుంటే ఎన్ని మాజిక్‌లు అయినా చెయ్యెచ్చు. పెన్ ఉంది. తెల్లకాగితం ఉంది. మీకు పాటలు వ్రాయడం అంటూ వస్తే ఎంత అద్భుతమైన పాట అయినా వ్రాయొచ్చు. కాని పాటలు వ్రాయాలి అనే మీన్స్ మీకు లేదనుకోండి. కేవలం అక్షరజ్ఞానమే ఉందనుకోండి, మీనింగ్ లెస్ (అర్థరహితం).

ఈనాడు మానవ జీవితం మొత్తం మీనింగ్‌లెస్ అయిపోయింది, అర్థరహితం అయిపోయింది. అర్థరహితం అనే పదమే వాడతాం మనం. ఈ అర్థరహితమైపోయిన మానవజీవితంలో మనం అర్థం ఎక్కడ కోరుకుంటున్నాం మళ్ళీ? మానవజీవితంలో అర్థం కోరుకోవటం లేదు. బయట వ్యవహారాలలో అర్థం కోరుకుంటున్నాం. అదీ మనం చేస్తున్నటువంటి తప్పు. ఒక వ్యక్తి ఏదైనా ఒక మెషీన్‌కి ఆర్డర్ ఇచ్చాడు అనుకోండి, వాడు ఎందుకని ఆర్డర్ యిచ్చుకుంటాడు, అవసరముంటే ఆర్డర్ యిస్తాడు. లేకపోతే ఆర్డర్ యివ్వడు కదా! ఇంత విలువైనటువంటి ఖజానా, కోశములు వీటిని పంచకోశములు అని ఆధ్యాత్మిక జగత్తులో చెప్తూ ఉంటారు. అయిదు శరీరాలు, అయిదు పొరలు. ఇవి ఏ అర్థంతో మనం ఉపయోగించుకుంటున్నాం. ఏం అర్థంతో మనం కల్పించుకున్నాం, దేని గురించి ఎందుకు అవస్థపడుతున్నాం అనేటటువంటి కాన్సెప్ట్ మనకి తెలియాలి. రెండవ పురుషార్థం అది.

## కామము

మొట్టమొదట మన ధర్మాలు తెలియాలి. మనకు ధర్మాలు తెలిసిన తర్వాత ఈ మానవశరీరంలో ఉన్నటువంటి ఈ పంచకోశాలయొక్క అర్థాలు తెలియాలి. అర్థం తెలిసినా కామము, డిజైర్ తెలియాలి. మళ్ళా ఇక్కడ మనం ఆ కామానికి ఒక విపరీతార్థం ఇచ్చుకుని గంగలో దిగిపోయాం మనం. కామం అంటే సింపుల్‌గా ఒక డిజైర్ అంతే. ఒక కోరిక. ఆ కోరికకి మీరు రకరకాల అర్థాలు యిచ్చేసుకోకండి. అది సింపుల్‌గా ఒక కోరిక అంతే. అంచేత ధర్మము, అర్థము తెలిసినప్పుడు మాత్రమే మీరు కామాన్ని ఉపయోగించుకోగలరు. లేకపోతే మీ కోరిక నెరవేరదు. అందుకే మన ఏ కోరికా నెరవేరట్లేదు. ఎంతో ప్రబలమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉంటాం. 'ఇంకేముంది, మాష్టారు సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తున్నారు, ఇంక మీరు చూసుకోండి మేం సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఎక్స్‌పర్ట్స్ అయిపోతాం'' అంటాం. రకరకాలుగా, ఏ విషయం గురించి అయినా మనం వెళ్ళినపుడు ఊపు-వచ్చేస్తూ ఉంటుంది. ఊపు వచ్చేసిన తరవాత ఈ డిజైర్ అయితే ఉంది కాని, 'ఎందుకయ్యా నీకు ఈ కోరిక?'' అది లేదు. అంచేత సాధకుడు దీనికి మాగ్జిమమ్ స్ట్రెస్ యివ్వాలి.

## మోక్షము

కోరిక ఏంటో తెలుసు, అది ఎందుకు కోరుకున్నాడో ఆ అర్థం తెలుసు, ఏ ధర్మాలను ఉపయోగించుకుని ఆ కోరిక తీర్చుకోవచ్చో తెలిసినప్పుడు ఏమవుతుంది? ఆ కోరికనుండి వాడు ముక్తుడు అయిపోతాడు.

## నిత్య జీవితంలో ధర్మార్థ కామ మోక్షాలు

కమ్మగా అన్నం తినాలి. ఎలా వండు కోవాలో తెలుసు. ఉప్పు, కారం మొదలైన వాటి ధర్మాలు తెలుసు. ఏం తింటే ఏం అనర్థం వస్తుందో తెలుసు. ఏది తినచ్చో, ఏది తినకూడదో తెలుసు. ఏది ఆ రోజు తినాలో తెలుసు. వండుకుంటాడు. వండుకున్నాక ఏమవుతుంది, మోక్షం వస్తుంది. అంటే తినేసి పైకి వెళ్ళిపోడు. **తినాలి అనేటటువంటి కోరిక నుంచి ముక్తి పొందుతాడు.** ఇవి చతుర్విధ పురుషార్థాలు. ఈ చతుర్విధ పురుషార్థాలకి మనం ఎప్పుడైనా దూరం అయ్యామా? ఎక్కడా దూరం అవలేదు. ప్రతిక్షణము ఏ పని చేసినా ఆ నాలుగే చేస్తాం మనం.


**సందేశ తరంగాలు**
(మాష్టారి ఆడియో కేసెట్లు)

స్వర్ణయుగములో వస్తున్న ఆర్టికల్స్ తాలూకు కేసెట్లు మరియు వివిధ అంశాలపై మాష్టారు ఇచ్చిన ఆడియో కేసెట్లు ప్రక్కనున్న చిరునామా నుండి లభించును.

కేసెట్ వెల రు. 40/- (పోస్టేజీ అదనం)

చిరునామా :
కె. సావిత్రి,
లక్ష్మీ మోటారు స్టోర్స్,
పాత బస్టాండ్ వద్ద,
గుంటూరు. 522 003
ఫోన్ : నెం. 220499




# ప్రేమ ధ్యానము

(13-5-98న విజయవాడలో యిచ్చిన ఉపన్యాసము)

## ప్రేమతో కూడిన వాక్‌శక్తి ద్వారా ఆనందమయ పరిస్థితుల నిర్మాణం

మనం చాలా జాగ్రత్తగా గమనించుకుంటే మానవ జీవితంలో సైన్సు ద్వారా కాని, ఇంకా దేని ద్వారా అయినా సరే రకరకాల మార్పులు మన జీవితాల్లో చూస్తున్నాం. ఈ డెవలప్‌మెంట్ అంతా ఒకే ఒక శక్తి వాక్‌శక్తి వల్ల వచ్చింది. మనిషికి మిగతా జంతువులకి, మిగతా జంతువులు అని కూడ అనొద్దు, మిగతా ప్రాణులకి గల ఫండమెంటల్ డిఫరెన్స్ భేదం ఏమిటీ అంటే వాక్‌శక్తి. మనం మన భావాలను కమ్యూనికేట్ చేయగలం. ఈ కమ్యూనికేట్ చేయడం వల్ల మనం మనము కష్టపడి ఒక అనుభూతిని పొందకుండా ఆ అనుభూతిని ఇతరుల యొక్క వాక్కు ద్వారా మనం పొందవచ్చు. ఇది కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. అది కనక మనకి అర్థమైపోతే మానవ జీవితంలో మనం పొందలేనటువంటి, కావాలి అనుకున్నటువంటి ఆ ఆనందమయ పరిస్థితులు వాక్‌శక్తి ద్వారా మనం నిర్మించుకొనగలము. కానీ ఆ వాక్‌శక్తి ద్వారా ఆనందమయ పరిస్థితులు నిర్మించుకోగలగటానికి ముందు ఒక విశేషమైనటువంటి మానసిక స్థితి మన దగ్గర ఉండేనే ఆ వాక్‌శక్తి ఉపయోగపడుతుంది. దానినే రకరకాల పేర్లతో పిలిచారు. భగవంతుడు అన్నారు, ప్రకృతి అన్నారు, కాలపురుషుడు అన్నారు. ఏదైనా మీరు అనండి, మనం అర్థం చేసుకోగలగటానికి ఉపయోగించేటటువంటి అనుభూతి పరమైనటువంటి ఆ మాట ఏమిటీ అంటే ప్రేమ. ఆ ప్రేమ లోపిస్తే మొత్తం పోతుంది. ఆ వాక్‌శక్తిని మనం ఉపయోగించుకోలేము. అంచేత మనం ఆ ప్రేమతత్వం గురించి కొంచెం ఆలోచిద్దాం. దాన్నే మనం ప్రేమ గురించి ధ్యానము అంటాం.

## వాస్తవిక స్వరూపాన్ని కోల్పోయిన ప్రేమతత్వము

ఈ ధ్యానము అనే పదం కూడ ఈనాడు తన వాస్తవిక స్వరూపాన్ని కోల్పోయింది. ప్రేమించడం అంటే ఈనాడు మనకు తెలిసిన అర్థం ఏమిటీ అంటే మనం చెప్పినట్టు ఎదుటవాడు వింటే వాడి మీద మనకు ప్రేమ ఉంటుంది. మనం చెప్పినట్టు ఎదుటివాడు వినాలి, మనం చెప్పినట్టు పరిస్థితులు ఉండాలి. 24 గంటలు. 365 రోజులు. మనం జీవిస్తోన్నంత కాలం మనకు ఏ విధమైనటువంటి అడ్డంకులు రాకూడదు. పరిస్థితులు అన్నీ సానుకూలపడాలి. సానుకూలపడితే ఓ.కే. సానుకూలపడకపోతే? కాని ప్రేమతత్వం అంటేనే అర్థం ఏమిటీ అంటే మీకు ఏ పరిస్థితులు సానుకూలపడవు. పిల్లవాడ్ని ప్రేమిస్తున్నారు వాడికి కొంచెం తలనొప్పి వచ్చింది. ఇంక మీరు పడుకోలేరు, రాత్రల్లా మెలకువగా ఉంటారు. మీకు సుఖమే ఉండదు. అదే ప్రేమ అంటే పిల్లవాడు పరీక్షలకి వెళ్ళాలి, ఎంసెట్ పరీక్ష వ్రాయలి. వాడితో పాటు మీరు రాత్రల్లా కూర్చుంటారు. మీరేం సుఖంగా పడుకోరు. పడుకుని నాకు ప్రేమ ఉంది మాష్టారు అంటే ఏముంది? నమ్మమంటారా నన్ను? అంచేత ప్రేమతత్వానికి, బాధకి చాలా దగ్గర సంబంధం ఉంది.

## ప్రేమతత్వాన్ని అందించే విశేష ధ్యాన పద్ధతి

ఆ ప్రేమకి బాధకి గల దగ్గర సంబంధాన్ని అర్థం చేసుకోవటానికి ముందు ఆ ప్రేమతత్వాన్ని మనం ప్రకృతి నుంచి తీసుకుని ప్రకృతికి పంచిపెడదాం. ఇది మనం క్రొత్తగా మొదలెట్టినటువంటి ఒక విశేష ధ్యాన పద్ధతి. ఈ ధ్యాన పద్ధతిని మనం క్రొత్తగా అన్నాం. ప్రపంచంలో క్రొత్తగా ఏం లేదు. ప్రకృతిలో క్రొత్తది ఏమీ ఉండదు. అంతా డిస్కవరీయే. రిసెర్చ్‌లే. మళ్ళీ వెతకటాలే. అంచేత ఆ ప్రేమతత్వం యొక్క బేసిస్ అర్థం చేసుకోవటానికి ధ్యానం అనేటటువంటి పదాన్ని మీరు కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కళ్ళు మూసుకుని ఏమీ ఆలోచించకుండా కూర్చునేటటువంటి స్థితిని మన యోగ పరిభాషలో ధ్యానం అనం. ఒకే విషయం గురించి నిరంతరంగా అన్ని కోణాలలో తీవ్రంగా ఆలోచించటాన్ని ధ్యానం అంటాం. జాగ్రత్తగా ఆలోచించండి. ధ్యానం అనేది ఉత్తినే చేతులు, కాళ్ళు ముడిచేసుకుని, కళ్ళు మూసేకుని మీరు కూర్చుంటే దాన్ని ధ్యానం అనరు.

మాష్టారు, నేను ఇన్ని సంవత్సరాలబట్టి ధ్యానం చేస్తున్నప్పటికి నా మనస్సు నిలవటం లేదు అంటూ ఉంటారు. ఎలా నిలుస్తుంది? మనస్సు యొక్క సహజమైనటువంటి ప్రక్రియ ఏంటీ అంటే ఆలోచించటం. ఆలోచించకపోతే మనస్సు లేదు అని అర్థం. కాని మీరు ఏం చేయాలి, మీ ఆలోచనలను ఒక క్రమపద్ధతిలో పెట్టుకోండి. దీనికి ఉదాహరణగా మనం ఏం ఇస్తాము అంటే సూర్యకిరణాలు భూమి మీద పడుతూ ఉన్నప్పటికి ఏం అవదు. కానీ మధ్యలో ఒక మాగ్నిఫైయింగ్ లెన్స్ ఏదైనా వస్తువు మీద పెడితే ఆ సూర్యకిరణాలన్నీ ఒక బిందువు మీద ఏకత్రితమై దాన్ని కాల్చేస్తాయి. మంట వస్తుంది మనకి. మీరు ఏ విషయం గురించి ఆలోచిస్తున్నారో, ఆ సబ్జక్ట్ మీద అన్ని కోణాలతో మీరు ఆలోచించాలి. ఏ విషయం మీదయితే

మనం ధ్యానం చేస్తున్నామో ఆ విషయం మీద అన్ని కోణాలతో ఆలోచించడం మొదలెడితే ఒకానొక క్షణంలో ప్రకృతి నుంచి ప్రతిస్పందన వస్తుంది. దాన్నే మనం ఇంట్యూషన్ అంటాం. మీ ఆలోచనలలో తీవ్రత లేకుండా, ఆ విషయం మీద మీరు నిరంతరం ఆలోచించకుండా, ఆలోచించటానికి కావలసిన విశేష విధానాలను మీరు ప్రాక్టికల్‌గా మీ జీవితంలో పాటించకుండా ధ్యానం యొక్క ఫలితాలు రావాలి అంటే రావు. ఇది జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

## నియమాలను పాటిస్తూ ఫలితం వచ్చేంత వరకు ధ్యానం కొనసాగించాలి

కేన్సర్‌కి మందు కావాలి! కేన్సర్‌కి మందు కావాలి అంటే ఏం చేస్తున్నాం? చేతులు ముడుచుకుని కేన్సర్‌కి మందు కావాలి అని కూర్చోవటం లేదు. దాని గురించి ఆలోచిస్తాం. కేన్సర్ ఈ కారణాల వల్ల వస్తోంది అని ఆలోచిస్తాం. మనకి ప్రేమ ఎందుకు లేదో ముందు అది తెలియాలి. కేన్సర్ ఏ కారణాల వల్ల వస్తోంది అని ఆలోచించిన తర్వాత ఈ కారణాల వల్ల వస్తోందేమోనని నిర్ణయించుకున్నాక మనం ఏం చేస్తాం? కొన్ని ప్రయోగాలు చేసి ఆ కారణాలను మనం శరీరంలో నివారించటానికి ప్రయత్నం చేస్తాం. ఎక్స్‌పరిమెంట్స్ చేస్తాం. ఇలాగ ఎన్ని సంవత్సరాలు చేస్తాం? ఫలితం వచ్చేంత వరకు. ఎన్ని రోజులు ధ్యానం చెయ్యాలి మాస్టారు? ఫలితం వచ్చేంత వరకు. కేన్సర్‌కి మందు కనిపెట్టాలని కొట్ల కోట్ల డాలర్సు ఖర్చు పెడుతున్నారు, కోట్ల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. చాలా తెలివైన వాళ్ళు ఖర్చు పెడుతున్నారు. కానీ వాళ్ళని మనం కేన్సర్ ఎందుకు వస్తుందో మీకు తెలుసా అని డైరెక్ట్‌గా ప్రశ్నిస్తే ఏం చెప్తారు? తెలియదు. కేన్సర్‌కి ఏవేం కలుపుతే మందు వస్తుందో తెలుసా? తెలియదు. మీరు ఎన్నాళ్ళలో మందు కనిపెడతారు? తెలియదు. మనకి మందు ఏమిటో తెలియదు. అయినా కూడ మనం ఖచ్చితంగా ఎప్పుడో అప్పుడు కేన్సర్‌కి మందు కనిపెట్టగలము. ఉత్తినే కూర్చుంటే కనిపెట్టలేం. అనేక మంది వ్యక్తులు సామూహికంగా ఒక నిశ్చితమైనటువంటి ఉద్దేశ్యంతో కార్యకారణ సంబంధాలు తెలుసుకుని ఈ మందు వేశాం, ఇలాంటి ఫలితాలు వచ్చాయి. ఈ మందును అందులో కలిపాం, ఇలాంటి ఫలితాలు వచ్చాయి అని ప్రయోగాలు చేయాలి. అంతేకాకుండా నిత్యజీవితంలో దాని యొక్క ప్రభావాన్ని గమనించుకుంటూ, నిత్య జీవితంలో రావలసినటువంటి మార్పులు గమనించుకుంటూ మళ్ళీ ఏం చెయ్యాలి? ఆ మందుకి యాంటీడోట్ కాకుండా మళ్ళీ మీ జీవిత విధానంలో ఒక క్రమశిక్షణ మీరు తీసుకురావలసి ఉంటుంది. మీ ఇష్టం వచ్చినట్టు తింటానికి వీల్లేదు. మీ ఇష్టం వచ్చినట్టు జీవించటానికి వీల్లేదు. ఇవంతా చేశాక కూడ మందు పనిచెయ్యలేదు అంటే మళ్ళీ క్రొత్త విధానాలు మనం చూసుకోవాలి.

## లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రేమధ్యానం కొనసాగించండి

మన జీవిత విధానాలలో కూడ ధ్యానము అనేది ఉపయోగపడాలి అంటే పైన చెప్పిన విధంగా విశుద్ధమైనటువంటి వైజ్ఞానిక దృష్టికోణంతో నా జీవితంలో ఇవాళ నేను ఇలా చేశాను, ఇలా జీవించాను, ఇలాంటి మార్పులు వచ్చాయి, ఇలా జీవించబోతున్నాను, ఇలాంటి మార్పులు వస్తాయేమో ప్రయత్నించి చూద్దాం. అనుకున్నట్టు మార్పు రాలేదు, మళ్ళీ ధ్యానంలో కూర్చోండి. ఎందుకు మీకు కావలసినటువంటి మార్పు రాలేదో ఆలోచించండి. ఆ విధంగా కనక మీరు స్టెప్ బై స్టెప్ మీ జీవితాలను మార్చుకుంటేనే ఋషులు చెప్పినటువంటి ఆ ధ్యాన పద్ధతి వల్ల ఏమైనా లాభం ఉంటుంది తప్ప మెకానికల్ అప్రోచ్ (యాంత్రికంగా చేయటం) వల్ల ఉపయోగమేమీ ఉండదు. నాకు ఎక్కడ చాలా ఆశ్చర్యం వేస్తుందీ అంటే ఒక్క ఆధ్యాత్మికతలోనే మెకానికల్ అప్రోచ్ ఉంది. ఏ సంస్థకి నేను వెళ్ళి చూసినా ఆ సంస్థాగతమైనటువంటి నియమాలకు వాళ్ళు బానిసలయిపోతున్నారు తప్ప అసలు దేనికోసం మనం ఇదంతా చేస్తున్నాం అన్నది మర్చిపోయాం. దేనికోసం ఇదంతా చేస్తున్నాం? మీరు రాముణ్ణి పూజిస్తున్నారు, క్రైస్ట్‌ని పూజిస్తున్నారు, మహమ్మద్‌ని పూజిస్తున్నారు. ఎన్ని మతాలు ఉన్నాయో! ఈ ప్రక్రియలన్నీ ఎలా చెయ్యాలి, ఎందుకు చెయ్యాలి, దేనికోసం చెయ్యాలి అంటే జవాబు లేదు. ఏదైనా చెప్తే ఏమంటారు అంటే ముక్తి కోసం చేస్తున్నాం అంటారు. ఇలాగ తిరిగి మళ్ళీ ఈ జన్మ-మరణంతో ఉన్న తుచ్ఛమైనటువంటి, పనికిరానటువంటి ఈ జీవితంలో మేము జీవించకూడదు. నువ్వు సృష్టించావా ఈ ప్రపంచాన్ని? నువ్వు ఎవడివి ఈ ప్రపంచంలో జీవించను అంటానికి? మనం సృష్టించింది కాదిది. ఒక విశేషమైనటువంటి ప్రాకృతికమైనటువంటి శక్తి అనండి, భగవంతుడు అనండి, ఒక అతీతమైనటువంటి శక్తి తన ఏ ఉద్దేశ్యాన్ని పూర్తి చేసుకోవటానికో ఈ ప్రపంచాన్ని సృష్టించింది. దాని మీద కూడ మనం అథారిటీగా ఏమీ చెప్పలేం. రేపు ఏం జరగబోతోందో మనకు తెలియదు. నెక్స్ట్ మినిట్ ఏం జరుగుతుందో తెలియదు. చాలా గొప్పగా మనం జన్మజన్మల రాహిత్యాల గురించి మాట్లాడుకుంటాం. దయచేసి మన చుట్టూరా ఉన్నటువంటి సంస్థల్లోని వ్యక్తులు ఈ ముక్తి, జన్మ రాహిత్యాల జోలికి వెళ్ళకండి.

## మానవజీవిత లక్ష్యాన్ని తెలుసుకోవటానికి ప్రేమధ్యానం

ఏ లక్ష్యము వేపు మానవజీవితము, ఏ లక్ష్యముతో మానవత్వము వెళ్ళాలో అనే దానిగురించి ఏదైనా ఒక అవగాహన ఏర్పరచుకోగలగటానికి, అర్థం చేసుకోవటానికి కూడ ఈ ప్రేమ అనేటటువంటి దానిమీద మనం ధ్యానం చేయబోతున్నాం.



ఇదంతా ధ్యానమే. ఇప్పుడు నేను చెప్తోన్నదంతా గూడ ప్రేమ అనే పదం మీద మనం చేస్తున్న ధ్యానమే. కళ్ళు మూసుకు కూర్చున్నాక మీ ఆలోచనలు ఇలా ఉండాలి. ఉత్తినే కళ్ళుమూసుకు కూర్చుంటే కుదరదు. కళ్ళు మూసుకు కూర్చుంటే ఏమవుతుంది? కాసేపటికి నిద్రవస్తుంది. లేకపోతే కళ్ళు మూసుకునే ముందు ఎలాంటి స్థితిలో మీరున్నారో అంతకంటే తక్కువ స్థితిలో లేస్తారు. యాక్టివ్ ఇంటిలిజెన్స్, కాన్సన్‌ట్రేషన్ (సక్రియమైన బుద్ధి, ఏకాగ్రత) ఒకే ఒక విషయం మీద తీవ్రమైనటువంటి ఆలోచనా విధానాన్నే మనం ధ్యానం అంటాం. దాన్నే ప్రేమ అంటాం.

## ప్రేమ ఉంటేనే ఆసక్తి ఉంటుంది

ప్రేమ ఉన్నటువంటి వ్యక్తులందరూ ఒకచోట జేరతారు. నేను రైల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు పేకాట ఆడేవాళ్ళను చూస్తూ ఉంటే నాకు ఎంత ఆనందమేస్తుందో! ఏ విధమైనటువంటి అడ్డంకులు ఉన్నా. ప్రక్కవాళ్ళను జరగమంటారు, సూట్‌కేస్ ఏదో పెట్టేసుకుంటారు, ఎంత ఇరుకులో కూర్చుని అయినా పేకాడేస్తారు. గంటలు గంటలు వాళ్ళకు క్షణాల్లా గడిచిపోతాయి. ఇది వరకు నేను కాశీకి వెళ్ళాల్సి వచ్చినప్పుడు మూడున్నరోజులు పట్టేది. నాతో పాటు వాళ్ళూ విజయవాడలో ఎక్కినా వాళ్ళకి రైలు ప్రయాణం అసలు ఎంత ఆనందంగా ఉండేదో! నాకు అదే ప్రయాణం విసుగనిపిస్తే వాళ్ళకు అరే అప్పుడే అయిపోయిందా, ఆట ఇంకా పూర్తికాలేదే అన్పించేది. ధ్యానము। ప్రేమ ఎక్కడవుతే ఉన్నదో, ఆసక్తి ఎక్కడవుతే ఉన్నదో దాని మీద మీకు బోర్ అనేటటువంటి పదం రాదు. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. నాకు ధ్యానం చెయ్యాలని ఉంది మాస్టారూ, కానీ కుదరటం లేదు అంటూ ఉంటారు. సినిమా హాల్లో మూడు గంటలు కూర్చోవటం లేదూ! టీ.వీ. ముందు ఎన్ని గంటలు కూర్చుంటున్నారో మీరు కాస్త లెక్కవేసుకోండి. సినిమా హాల్లో మీరు ఎలా కూర్చుంటున్నారో లెక్కవేసుకోండి. అక్కడ గంటలు గంటలు కూర్చోగలిగిన వాళ్ళు ధ్యానస్థితిలో ఎందుకు కూర్చోలేకపోతున్నారు అంటే ధ్యానస్థితిలో మీ మనస్సును మీరు ఉపయోగించుకోవటం లేదు. మీ ఆసక్తిని మీరు పెంచుకోవటం లేదు.

## లక్ష్యము లేదు కాబట్టే కలసి పని చెయ్యలేకపోతున్నారు

ఐరన్, కాపరు మొదలైనవన్నీ కూడ ప్రకృతిలో ఒకేచోట దొరుకుతాయి. ఎందుకు ఒకేచోట దొరుకుతాయి అంటే లైక్ ఎట్రాక్ట్స్ లైక్ ( ఒకే విధమైనవి ఆకర్షింపబడతాయి). ఇందాక పేకాటరాయుళ్ళ గురించి చెప్పాను కదా! అలాగే మిగతా అలవాట్లు ఉన్నవాళ్ళు గూడ వాళ్ళ వాళ్ళకి ఏ అలవాట్లు ఉన్నాయో, ఆ అలవాట్లు ఉన్నటువంటి వ్యక్తులతో చాలా హాయిగా సత్సంబంధాలను పెట్టుకోగలుగుతారు. కానీ ఆధ్యాత్మిక జగత్తులో మాత్రము ఆ సత్సంబంధాలను మనం నెలకొల్పుకోలేకపోతున్నాం. మనమందరమూ ఆధ్యాత్మికవేత్తలమే. మనందరికీ భగవంతుడంటే 'ప్రేమ' ఉందిట. కానీ అధ్యాత్మిక జగత్తులో కలసి మెలసి పని చేసేటటువంటి సామర్థ్యాన్ని పెంపొందించుకోలేకపోతున్నాం. ఎందుకు పెంపొందించుకోలేకపోతున్నామో నేను మళ్ళీ మళ్ళీ చెప్తున్నాను నేను, లక్ష్యము లేదు. లక్ష్యము లేదు కనక మీరు కలవలేకపోతున్నారు. లక్ష్యము ఉంటే మీరు గ్యారంటీగా కలవగలుగుతారు.

## సాధనా ఫలితం ఎప్పుడోకాదు, తక్షణమే రావాలి

మీ పిల్లవాడు ఎంసెట్ పరీక్షకు చదువుకుంటున్నప్పుడు వాణ్ణి రాత్రి, పగలు చదవమంటారు. వేలకు వేలు ఖర్చుపెట్టినా మీకు ఏ బాధా వెయ్యదు. ఖర్చుపెట్టకపోతే ఎలా మాస్టారు అంటారు. రోజుకి ఓ 14 గంటలో, 15 గంటలో మా పిల్లవాడో, పిల్లో చదువుకోపోతే ఎట్లా మాస్టారు అంటారు. కానీ ఆధ్యాత్మిక జగత్తులో ఒక మాలచేస్తే చాలా మాస్టారు, 24 సార్లు గాయత్రి చెయ్యమంటారా, పోనీ 3 సార్లు చేస్తాం అంటారు. గాయత్రీమంత్రం మీద మా అనుగ్రహాన్ని ఆ విధంగా ప్రకటిస్తాం! మీరు చెయ్యకపోతే అసలు గాయత్రీమంత్రానికి దిక్కులేదేమో పాపం. అది కూడ ఎప్పుడు చేస్తామంటారు, ఆఫీసుకి వెళుతూ చేసుకోవచ్చా మాస్టారు? చేసుకోవచ్చు. కాని అసలు ప్రకృతి యొక్క రహస్యాలన్నిటినీ గూడ తెలియచేసేటటువంటి శక్తి ఆ గాయత్రీమంత్రానికి ఉంది. భగవంతుడు వరకు చేర్చేడటువంటి మార్గము ఆ బీజాక్షరాలలో ఉంది అని చెప్పినప్పుడు, మనం ఆ మంత్రోచ్చారణ 5 యేళ్ళ బట్టో, 10 యేళ్ళ బట్టో, 20 యేళ్ళ బట్టో, మూడు రోజులు బట్టో చేస్తూ ఉంటే మనలో ఏం మార్పులు వచ్చాయి? ఏం మారాం మనం? అప్పుడే ఎలా తెలుస్తుంది మాస్టారు, టైం పడుతుంది! ఎందుకు టైం పడుతుంది? టైమ్ పడుతుందని ఎవరు చెప్పారు? అన్నం తింటే అప్పుడే కడుపు నిండుతుంది. మళ్ళా ఆకలయితే అది వేరే విషయం. మళ్ళీ అన్నం తింటాం. లైటు వెలిగిస్తే చీకటిపోతుంది అంటే ఎన్ని గంటలకు పోతుంది? ఎంత టైమ్ పడుతుంది? మీకు తెలీదు మాస్టారు, 25 వేల సంవత్సరాలనుంచి ఆ గుహలో దీపాలు ఎవరూ వెలిగించలేదు. మీరేమో చిన్న కొవ్వొత్తి పట్టుకుని వెళ్తున్నారు. 25 వేల సంవత్సరాల బట్టీ ఉన్నటువంటి చీకటి ఒక రోజులో పోతుందా? గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః. అంధకారాన్ని పోగొట్టేటటువంటి ఆ శక్తి ఎంత సేపట్లో

మీ అంధకారాన్ని పోగొడుతుంది? తక్షణమే పోగొట్టాలి. ఎందుకు పోగొట్టబడటం లేదు? ఇందాక మైక్ పెట్టాం. వాయిస్ రాలేదు. ఏం చేశాం? మైక్ పెట్టినవాళ్ళు టైమ్ పడుతుంది అన్నారా? మీకు తెలీదు మూష్టారు, శబ్దానికి ఉండే వేగం దానికి ఉంది. ఇప్పుడేగా మీరు మాట్లాడారు. మీరు ఆగండి. ఆ శబ్దతరంగాలు వెళ్ళాలి, వాటిని మళ్ళా ఆ యాంప్లిఫైర్ కేచ్ చెయ్యాలి, మళ్ళా మీకు సౌండ్ రావాలి అంటే కొంచెం టైం పడుతుంది అన్నారా? ఇమ్మీడియట్లీగా లేచాం, ఎక్కడ ఏ లోపం ఉందో దాన్ని సరిచేసుకున్నాం.

## సంకల్పంమీద ప్రేమ ఉంటేనే ధ్యానం ఫలితాన్నిస్తుంది

మరి మీరు ధ్యానం చేస్తోన్నప్పుడు, ఆధ్యాత్మిక విధానంలో మీ జీవితాన్ని మార్చుకుంటున్నప్పుడు దేన్ని సపరించుకోవటానికి చేస్తున్నారు? ఏం కావాలనుకుంటున్నారు మీరు? ఉద్యోగాలు కావాలి, పిల్లలకి పెళ్ళి కావాలి, మీకేవో బాధలు వచ్చాయి, బాధలు పోవాలి. ఒకసారి గాయత్రి చేస్తే, ఒకసారి యజ్ఞం చేసేస్తే మీరు అనుకున్నవి అన్నీ జరిగిపోతూఉంటే ఈ స్కూల్సు, ఈ కాలేజస్సు అన్నీ మూసెయ్యాలి. ఇంకెందుకు అన్నీ? అనవసరం. దీంతోనే చెయ్యొచ్చు కదా! ఇది ఆ పనులన్నీ జరగటానికి కావలసినటువంటి ఉత్ప్రేరకంగా, కేటలిస్ట్‌గా పని చేస్తుంది. కాని ఒకటి గుర్తుంచుకోండి, సైన్సులో మనం ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది అనేటటువంటి మాట వాడినప్పుడు చర్య జరగాలి. ముందు మీలో ఇంట్రస్ట్ ఉండాలి. ఇలాంటి మార్పు నీలో రావాలి. కానీ నీలో ఆ మార్పు రావటానికి కావలసినటువంటి శక్తి నీకు సరిపోవటం లేదు, సంకల్ప బలము సరిపోవటంలేదు! ఆ సంకల్ప బలాన్ని మీరు ఈ మంత్రము ద్వారా కానీ, ఈ ధ్యానపద్ధతుల ద్వారా కానీ పొందవచ్చును. ఎప్పుడు? మీరు ఏ సంకల్పము చేసుకున్నారో ఆ సంకల్పము మీద మీకు ప్రేమ ఉంటే. ప్రేమ మీద మీ ఆలోచనా సరళి ఇలా ఉండాలి. ముందు దాని మీద మీకు ఇష్టం ఉండాలి. దాని మీద ఇష్టం లేకపోతే మీరు చేయరు.

మొదటిసారి ఎంసెట్ వ్రాస్తారు. రాలేదు. ఏం చేస్తారు? రెండవసారి ప్రయత్నిస్తారు, మూడవసారి ప్రయత్నిస్తారు. ఓపిక పోతుంది, మానేస్తారు. ఓపికపోదు, మళ్ళీ ప్రయత్నం చేస్తారు. ఎందుకు చేస్తున్నారు? డాక్టర్ అవ్వాలనో, ఇంజనీర్ అవ్వాలనో అనేటటువంటి లక్ష్యము మీద ప్రేమ ఉంది కాబట్టి.

## ప్రేమతత్వ సాధన

మరి మనకి ఆధ్యాత్మిక జగత్తులో దేనిమీద ప్రేమ ఉన్నది, ఏ విధమైనటువంటి ప్రేమ ఉన్నది అన్నది తెలుసుకోవటానికి ఒకసారి 'కళ్ళు మూసుకుని మీకు ప్రియాతి ప్రియమైనటువంటి వ్యక్తిని కానీ, పరిస్థితి గురించి కాని ఆలోచించండి. మీ మనస్సులో వచ్చేటటువంటి ఆ భావతరంగాలను కళ్ళు మూసుకుని గుర్తించండి. ఏదైనా సరే. కొందరికి సాయి అంటే ప్రేమ వస్తుంది, కొందరికి కృష్ణుడంటే ప్రేమ. ఆ అనుభూతి మాత్రం మీరు పొందలేకపోతే ఇప్పుడు చెప్పేటటువంటి నెక్స్ట్ ఫీలింగ్ మీకు రాదు. అంచేత మీరు ఎవర్ని ప్రేమిస్తే వాళ్ళను. ఎవరైనా కావచ్చు వాళ్ళు. ఒక వ్యక్తి కావచ్చు, ఒక సంస్థ కావచ్చు, ఆధ్యాత్మికతకు సంబంధంలేని వస్తువు కావచ్చు. ప్రేమ ముఖ్యం. మీకు దానిమీద, ఆ వస్తువుమీద, ఆ వ్యక్తిమీద చాలా ఆసక్తి ఉండాలి. చిన్నప్పుడు జరిగినటువంటి ఏదైనా ఒక భయంకరమైనటువంటి సంఘటన గుర్తుచేసుకుంటే మళ్ళీ హృదయంలో ఆందోళన, బాధ అదీ ఎలా కలుగుతాయో ఈ ప్రేమ గురించి మీరు ఆలోచిస్తున్నప్పుడు ఆ ప్రేమ యొక్క స్పందన అనుభూతి చెందండి. అది చాలా ముఖ్యం. మీరు ధ్యానం ఏం చేయటం లేదు. మీరు ఒక ప్రయోగం చేసుకుంటున్నారు.

## ఆ పులకింతను అనుభూతి చెందండి

మిగతా ఏ ఆలోచనలు రానివ్వకండి: మీరు ఏ వ్యక్తిని ఎన్నుకున్నారో, ఏ స్వరూపాన్ని ఎన్నుకున్నారో ఆ ప్రేమ, ఆ పులకింత, ఆ గగుర్పాటు . అది లేకుండా ఆధ్యాత్మిక జగత్తులో మీకు ప్రవేశము లేదు. ఏ భక్తుడు యొక్క చరిత్ర మీరు చదివినా ఆ నామము వింటే వాడు పులకించి పోతాడు. గంటలు, గంటలు ఆ స్థితిలోకి వెళ్ళిపోతాడు. ఎంచేత వెళ్ళిపోతాడు అంటే ఆ నామం మీద ఉన్నటువంటి ప్రేమ. ఆ ప్రేమ, ఆ పులకింత, ఆ ఆనందమయస్థితిలో అనుభూతి చెందుతూ ఒక్క రెండు నిముషాలు మౌనంగా ఉందాం. ఆ పులకింత తెచ్చుకోవాలి. ఆ పులకింత లేకపోవడమే మన వీక్ పాయింట్. ఆధ్యాత్మిక జగత్తులోకి మనకి ప్రవేశం లేకపోవటానికి కారణం ఈ పులకింత లేకపోవటమే. ఆదర్శం మీద, లక్ష్యము మీద ఈ ప్రేమ లేకపోవడమే. ఇది ఉంటే అన్నీ వస్తాయి. చాలా జాగ్రత్తగా నేను చెప్తోన్నటువంటి సూచనలను పాటించండి. ఆ నామము కానీ, ఆ రూపము కానీ ఏదవుతే మీరు ఎన్నుకున్నారో దాన్ని చూడకండి. ఆ పులకింతను అనుభూతి చెందండి. ఆ ప్రేమ, ఆ ఆనందం రీలివ్ ఇట్. తిరిగి మళ్ళా ఆ ప్రేమను మీరు అనుభవించండి.

## ప్రేమ ఉంటే కష్టాలు లెక్కచేయం

ఆ ప్రేమను అనుభవించటానికే స్తోత్రాలన్నీ కూడ. మనం ప్రేమించేవాళ్ళు మనకి ఎంతో అందంగా కనిపిస్తారు. ఇంక



ప్రపంచంలో అంతా వాళ్ళే అనిపిస్తుంది. అదే భావనతో ఋషులు చేసినటువంటి ఈ స్తోత్రాలన్నీ కూడ మిమ్మల్ని ఆ భావన పెంపొందించుకోవటానికి ఉపయోగించుకోమని చెప్తే. ఆ స్తోత్రాలన్నీ భావరహితంగా ఆ నామాల వెనకాతల ఉన్నటువంటి భావాలు తెలీకుండా మనం పారాయణ చేస్తే ఏం లాభం? కూర్చోవటానికి విసుగ్గా ఉంది, బాధగా ఉంది అంటేనే మీకు ప్రేమ యొక్క స్పందన రాలేదు అని అర్థం. ప్రేమ అంటేనే మీకు చెప్పానే ఎంత బాధగా ఉన్నా సహించి దానికోసం పోరాడటం. చిరంజీవి ఫాన్స్‌ని చూస్తే భలే ముచ్చటేస్తుంది నాకు. ఫస్ట్ షో! మండుటెండలో, బేనర్స్ కూడా కట్టి, ఆ ఎండాకాలంలో ఆ కొట్లాటలో బట్టలన్నీ చింపేసుకుంటున్నారు ఎందుకు అంటే టిక్కెట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. వెళ్ళి చూసి వస్తారు. ఎండలో బట్టలు చిరిగిపోయినా, ఏమయినా కూడ, ఎండాకాలంలో ఆ మ్యాట్నీ షోలో జనరేటర్ మీద చూపిస్తున్నాం కనక పేను వెయ్యము అన్నాకూడా ఆ కరెంటు రాహిత్యస్థితిలో వాళ్ళకి ఆ శక్తి ఎక్కడనుంచి వచ్చింది? వాళ్ళకి చిరంజీవి మీద ప్రేమ ఉంది కాబట్టి. వాళ్ళకి ఒక సినిమా యాక్టరు మీద ఉన్నటువంటి ప్రేమ మీరు భగవంతుడు మీద తెచ్చుకోలేక పోతున్నారు. ఈ ప్రేమ తెచ్చుకోండి.

## అణువణువునా వ్యాపించిన ఆ సత్తాకి స్పందించండి

సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు, సర్వశక్తివంతమైనటువంటి ఆ అనంతశక్తి ఎక్కడుంటుంది? ప్రతీ చోటా ఉంటుంది. ఈ చోటా ఉంటుంది, అణువణువులో ఉంటుంది, మీలో ఉంటుంది. మీ లోపల ఉంటుంది. మరి దాని ఉనికిని అనుభూతి చెందటానికి ట్రై చేయండి. ఆ పులకింత, ఆ ప్రేమతత్వాన్ని మనసులో ఉంచుకుంటూ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, అణువు అణువునా వ్యాపించి ఉన్నటువంటి, సర్వసమర్థుడైనటువంటి మన బాధలను క్షణంలో తీసివేయగలిగేటటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి మనలోనే ఉన్నప్పటికి, మన చుట్టూ ఉన్నప్పటికి దానిలోనే మనం జీవిస్తూ కూడ దానికి స్పందించలేకపోతున్నాం. మనకి ఆ అనుభూతి రావటం లేదు. ఎలా వస్తుంది మరి? సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ శక్తిని నేను అనుభూతి చెందలేకపోతున్నానే అనే ఆర్తిని స్పందింపచేసుకోండి. శ్రీరామకృష్ణ పరమహంస కాళికాదేవిని ఉపాసన చేస్తున్నప్పుడు "ఒక రోజు గడిచిపోయింది తల్లీ! నీ దర్శనం నాకు కాలేదు" అనేవాడు. ఇక్కడో, గుడికి వెళ్ళిపోతాం కాని, మనస్సు భగవంతుడి మీద ఉండదు. ఇప్పుడే మీ మనస్సు నేను చెప్పే మాటల మీద లేదు. ఇంక గుడి దగ్గర ఏం ఉంటుంది? అది లేకుండా ఓ కొబ్బరికాయ కొట్టేసి, నాకు అర్హత ఉన్నా లేకపోయినా నువ్వు ఆ పని చేసిపెట్టేయ్! మీకు అర్హత ఉన్నా లేకపోయినా మీకు భగవంతుడు ఆ పని చేసిపెట్టేస్తే పరిస్థితి ఎంత *గందరగోళంగా* ఉంటుందో చూసుకోండి. అలాగ కుదరదు. మీరు చాలా శ్రమ పడాలి.

## ఆ సర్వసత్తాలో కరిగిపోండి

ఆధ్యాత్మిక జీవితంలో మీరు పైకి రావాలి అంటే. సర్వవ్యాపకత్వం మీకు అర్థం అవ్వాలి అంటే, సర్వసమర్థత మీకు అర్థం అవ్వాలి అంటే, సర్వజ్ఞత్వం మీకు అర్థం అవ్వాలి అంటే అందులో దూరిపోండి. రామకృష్ణ పరమహంస చెప్తూ ఉండేవాడు, ఉప్పుతో చేసినటువంటి బొమ్మని సముద్రంలోకి తీసుకెళ్ళి ముంచుతే ఏమవుతుంది? సముద్రమే ఉంటుంది. మీరు ఉండ కూడదు. ఆ సర్వశక్తిమంతంలో సర్వవ్యాపకత్వంలో కరిగిపోండి చూద్దాం! ఆ అద్భుతమైనటువంటి శక్తి ఏదయితే ఈ ప్రపంచాన్ని నడిపిస్తోందో అందులో కరిగిపోండి చూద్దాం! నేను చెప్తోన్నప్పుడే మీకు కరగాలని లేదు. ఇంక ఇంటిదగ్గరకి వెళ్ళి ఏం చేస్తారు మీరు? ఇక్కడే కరిగిపోవచ్చేమో మీరు, ఇక్కడే ఆ అనుభూతి రావచ్చేమో! ఈ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, సర్వ సమర్థమైనటువంటి, సర్వశక్తివంతమైనటువంటి ఆ శక్తి మన శరీరం యొక్క అణువు, అణువులోనూ నిబిడీకృతం అవుతోంది. ప్రతీ అణువు ఆ శక్తికి స్పందిస్తోంది. మనం దానికి లొంగిపోతున్నాం.

## మిమ్మల్ని మీ సమస్యల్ని ఆ సర్వసత్తాకి సమర్పించండి

ప్రతీ అణువులోనూ స్పందిస్తోన్న ఆ సర్వసత్తాకి లొంగిపోండి. " నువ్వు నన్ను ఎలా మార్చదల్చుకుంటే అలా మార్చు. సర్వజ్ఞుడవయినటువంటి నిన్ను అల్పజ్ఞుడనైనటువంటి నాకు, నువ్వు ఈ పనిని ఇలా చేసిపెట్టు అని అడిగే హక్కులేదు. కాని ఏం హక్కు ఉంది? "నాకు సుఖంగా లేదు, ఈ పరిస్థితులు నాకు అనుకూలంగా లేవు. విసుగ్గా ఉంది. నా కుటుంబ సభ్యులతో నేను కలసి మెలసి జీవించలేకపోతున్నాను. నా కొలీగ్స్‌తో, నా ఆఫీసర్స్‌లో నేను కలసి మెలసి జీవించలేకపోతున్నాను.' 'జీవించగలం. ప్రకృతి అంతా గూడా యూనివెర్స్. ఒకే ఒకపాట. యూని అంటే ఒకటి, వెర్స్ అంటే పాట. భగవద్గీత, ఆ భగవంతుడు యొక్క గానము. గానములో అపశృతికి తావు లేదు. మన శరీరంలో ఉన్నటువంటి అణువులలో ఏవిధమైనటువంటి అపశృతి లేదు. ఎంచేత? ప్రకృతిలో ఉన్నటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి మన శరీరంలో ఉన్నటువంటి అణువులను, కోశములను నడిపిస్తోంది కనక. దీన్ని మీరు కరెక్ట్‌గా అనుభూతి చెందగలుగుతే మీకు రోగమే రాదు. మీకు బాధలే ఉండవు. శారీరకమైనటువంటి బాధలేం ఉండవు. ఖచ్చితంగా ఉండవు, అది నా అనుభూతి. నాకు అనేక రకాలైనటువంటి బాధలు శారీరకంగా వచ్చినా,

కార్యక్రమాలలో ఏ విధంగా, ఏవిధమైనటువంటి మార్పు లేకుండా చేసుకోగలుగుతున్నాను అంటే కారణం అదొక్కటే. మరి మీరెందుకు చేసుకోలేరు? సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి, సర్వజ్ఞత్వము కలిగినటువంటి, సర్వసమర్థమైనటువంటి ఆ శక్తి చేతిలో మీ శరీరాలు వదిలేస్తే మీ శరీరంలో ఉన్నటువంట బాధల్ని అది ఖచ్చితముగా నయము చేయగలదు. మీరు దాన్ని వదిలితేగా! వదిలేయండి ఈ క్షణంలో. హాయిగా ఆ అద్భుతమైనటువంటి శక్తిలో తేలియాడండి.

## మీ కుటుంబ సభ్యులపైకి ఆ ప్రేమను ప్రసరింపజేయండి

మెల్లిగా మీ కుటుంబ సభ్యులందరి మీద కూడా ఆ సర్వశక్తివంతమైనటువంటి శక్తి ప్రసరిస్తోంది. లయబద్ధత, ఛందస్సు. ఋషులు చెప్పినటువంటి వేదాలలోని ఛందస్సు పుస్తకాలలో లేదు. అది అర్థం చేసుకోండి. సైన్సు పుస్తకాలలో లేదు, ప్రకృతిలో ఉంది. కాని ప్రకృతిలో ఉన్నటువంటి నియమాలు మీకు అర్థం అవ్వటానికి మీరు పుస్తకాల్లో వ్రాసుకున్నారు. కానీ పుస్తకాలు మాత్రమే చదివి, నిత్య జీవితంలో ఆ సైన్సు నియమాలను మీరు ఉపయోగించుకోకపోతే లాభం లేదు. "లైట్' మీద పెద్ద పుస్తకం ఉందండి మా యింట్లో అంటే ఏం లాభం? అలాగే ప్రకృతిలో ఉన్నటువంటి, మనకి చాలా దగ్గరగా ఉండేడటువంటి సర్వవ్యాపి కనక దాంట్లో మన కుటుంబ సభ్యులందర్నీ పెట్టండి. ఆ పులకింతలో అందర్నీ తీసుకెళ్ళి పడేయ్యండి అందులో. మీరు పెట్టేదేంలేదు, వాళ్ళున్నారు. ఆ సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఆ శక్తిలో, ఆ ప్రకృతిలో అందరమూ జీవిస్తున్నాం. మన మందరమే కాదు, ఈ గ్రహాలు, నక్షత్రాలు, అణువణువు అన్నీ గూడ ఆ కాస్మిక్ ఎనర్జీ, సర్వవ్యాపకమైనటువంటి ఆ శక్తిలోనే ఉన్నాయి. దాన్ని మనం గుర్తిస్తున్నాం. గుర్తించండి. ఆ అద్భుతమైనటువంటి ప్రేమ యొక్క శక్తి, భగవంతుడి యొక్క శక్తి, సర్వవ్యాపకమైనటువంటి శక్తి మన కుటుంబ సభ్యులందరి మీదా ప్రసరిస్తోంది! లయబద్ధత, ఛందోబద్ధత ఆటోమాటిక్‌గా వస్తుంది. విశేషమైనటువంటి ఒక వ్యక్తి మీద కానీ, కుటుంబ సభ్యులమీద కాని కొన్ని దురలవాట్లు ఉన్నాయి వాళ్ళకి. వాళ్ళని ఆ అలవాట్లలోంచి బయట పడెయ్యాలి మీరు. లెక్చర్లిస్తే వాళ్ళు బయటపడరు. సిగరెట్ త్రాగడము ఆరోగ్యానికి హానికరము అని సిగరెట్ పేకెట్ మీద ఉంటుంది. కాని త్రాగుతాం మనం. కారణం ఏమిటి? ఎక్స్‌ప్లెయిన్ చేస్తే, ధ్యానపరంగా, ఇంటెలెక్ట్యువల్‌గా ఒక విషయాన్ని అర్థం చేసుకుంటే మీలో మార్పు రాదు. భావనాపరంగా మార్పు రావాలి. అదే ఒక మొక్కు మొక్కుకున్నారనుకోండి, ఈ అయ్యప్ప స్వామి భక్తులు వాళ్ళూ వాళ్ళకి ఎన్ని దురలవాట్లు ఉన్నా ఆ 40 రోజులు ఖచ్చితంగా దాని జోలికి వెళ్ళరు. ఎంచేతంటే భావన ఎక్కువ తీవ్రంగా ఉంది కనక. మీ కుటుంబ సభ్యులలో ఎవరిలో మీరు మార్పు రావాలనుకుంటున్నారో వాళ్ళని ఆ భావ తీవ్రతలో పెట్టుకోండి. మీరు చెప్పినట్టు వాళ్ళు మారిపోవాలి, వాళ్ళు మీకు బానిసలు అయిపోవాలి అంటే మాత్రం కుదర్దు. అలాంటి భ్రమ మాత్రం పెట్టుకోకండి. ఎవరూ ఎవరికీ బానిసలవ్వరు. ఎవరి వ్యక్తిత్వం వాళ్ళది, ఎవరి జీవిత విధానం వాళ్ళది. కానీ ఏమవుతుంది? స్పర్థలు తగ్గుతాయి. ఆ శక్తిని ఆ వ్యక్తుల మీద ప్రసరింపజేస్తూ కలసి మెలసి జీవించడం నేర్చుకుంటాం మనం.

## మీ కొలీగ్స్, స్నేహితులపైన ఈ ప్రేమను ప్రసరింపజేయండి

ఇదే విధానంలో మీ కొలీగ్స్, మీ ఫ్రండ్స్ వాళ్ళందరి మీదా కూడ ఈ అద్భుతమైనటువంటి ప్రేమమయశక్తి ప్రసరిస్తోంది! ప్రసరింపజేయండి, ఈ ఒక్క చిన్న ఆలోచనా విధానము పాటించండి. మీ మనస్సుని (ధ్యానంలో) ఖాళీగా ఉంచకండి. ఆ శక్తిని అనుభూతి చెందండి. అది "అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్" ఆ శక్తిని ఉపయోగించుకుంటూ చాతకాని దద్దమ్మల్లా ఎందుకు కూర్చోవాలి మనం? కరెంటు ఉండి ఉపయోగించుకోలేకపోతే ఏమంటాం మనం? ఆ అఖండ మండలాకారం, అణువణువునా ఉన్నటువంట ఆ శక్తిని ఉపయోగించుకుని కలసి మెలసి మనం జీవించగలగాలి. సీనియర్స్, జూనియర్స్, కొలీగ్స్ రకరకాలైనటువంటి ప్రాబ్లమ్స్ ఉంటాయి మనకి. ఆ ప్రాబ్లమ్ మీద ఈ శక్తిధారలు ప్రసరింపజేసి, ఒక భగవంతుడి యొక్క గీత, ఒక యూనివర్స్, ఒక ఛందోబద్ధమైనటువంట జీవితాన్ని జీవించగలుగుతున్నాము అని భావిస్తూ కొంత మందితో మనకు అసలు పడదు. కుటుంబ సభ్యులు కాని, బయటి వాళ్ళు కాని. ఇప్పుడు వాళ్ళని మనసులో ఉంచుకుని ఈ ప్రేమశక్తిని ఎంతసేపు మీరు ప్రసరించగలుగుతారో ప్రసరింపజేసి ధ్యానం ముగించుకోండి.

## ప్రేమధ్యానంతో కార్యక్రమాలు మొదలుపెట్టండి

ఈ ప్రేమధ్యానం ప్రొద్దున్నా, సాయంత్రం చేసుకోండి. మనము మన కార్యక్రమాలు మొదలుపెట్టేముందు ఈ విధానాన్ని మనం అలవాటు చేసుకుందాం. అంచేత ఒక్కసారి అలా కళ్ళు మూసుకుని ఒక్క నిముషం పాటు మీరే ప్రేమ అయిపోండి. అద్భుతమైనటువంటి ఆ శక్తిధారలు మీ నుంచి ప్రపంచం అంతటా వ్యాపిస్తున్నాయి అనే భావన చేసుకొంటూ మీరు ఎంతసేపు అలా హాయిగా ఉండగలరో అంతసేపు ఉండండి.

- స్వస్తి -



# మరలా 24 కోట్ల సంవత్సరాల తర్వాత వచ్చే అరుదైన

# యుగసంధి కాలము

(13-5-98 న విజయవాడలో ఇచ్చిన ఉపన్యాసము)

## ప్రేమ ధ్యానము

ఒక నిముషం పాటు కళ్ళు మూసుకుని మీరే ప్రేమ అయిపోండి. అద్భుతమైనటువంటి ఆ ప్రేమ శక్తిధారలు మీ నుంచి ప్రపంచం అంతటా వ్యాపిస్తున్నాయి అనే భావన చేసుకుంటూ ఒక నిముషం కూర్చున్నాక అసలు మనం ఇక్కడ ఎందుకు కలుసుకున్నామో దాని గురించి చర్చిద్దాం. కానీ ఈ ప్రేమమయ వాతావరణం లేకుండా నేను తరవాత చెప్పబోయేది మీకు అర్థం కాదు. అందువల్ల ఈ ప్రేమ, ఆ ఫీలింగ్, ఆ ఎమోషన్ మనసులో తెచ్చుకుని మూడుసార్లు అందరం కలసి ఓంకారం చేద్దాం.

ఓం....... ఓం........ ఓం.......

ప్రేమకు ప్రతీక అయినటువంటి ఆ గురువును స్మరిస్తూ ఆ శక్తికి సమర్పణ చేసుకుందాం.

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవేనమః
అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః

## ప్రకృతిలో జరుగుతోన్న ముఖ్యమైన మార్పులు

ఈనాడు మనం ఇక్కడ కలుసుకోవటానికి ముఖ్యమైనటువంటి కారణం ఏమిటంటే ప్రకృతిలో జరుగుతున్నటువంటి, ప్రకృతిలో జరగబోయేటటువంటి కొన్ని ముఖ్యమైనటువంటి మార్పులు. ఈ ముఖ్యమైనటువంటి విషయాలు మీ వరకు చేరవేస్తే మనమందరము కూడా కలసి ఆ రాబోయేటటువంటి కొన్ని పరిస్థితుల్ని ఎదుర్కోవటానికి కావలసినటువంటి పరిస్థితులు మనం క్రియేట్ చేసుకోగలం. ముఖ్యంగా ఇక్కడ మనం అర్థం చేసుకోవలసింది, మనుష్యులు అర్థం చేసుకోవలసింది ఏంటంటే వాడి గురించి తప్ప, ఇంక వాడు దేని గురించి ఆలోచించడు. నా కుటుంబం బాగుంటే ఓ.కె. ఇవాళ నాకు నిద్రపడితే ఓ.కె. సెల్ఫ్ సెంటర్డ్! స్వార్థం అనను నేను. స్వకేంద్రీకృతం అయిపోయాం మనం. ఈ స్వకేంద్రీకృతం అయిపోవటం వల్ల వచ్చేడటువంటి ప్రమాదం ఏంటీ అంటే ప్రకృతిలో జరిగేడటువంటి అత్యద్భుతమైనటువంటి మార్పుల్ని మనం గమనించటం లేదు.

## ఒకే విధమైన కార్యక్రమాలు సాగే సంధ్యాకాలము

మన చుట్టూరా ఏం జరుగుతోందో ఎందుకు గమనించాలి, దేని కొరకు గమనించాలి అని చెప్తోన్నప్పుడు సాధారణంగా ఏం జరుగుతుందీ అంటే సూర్యోదయం అవుతుంది, మనం నిద్రలేస్తాం. మన పన్లు మనం చేసుకుంటూ వెళ్ళిపోతాం. ఒక రోజుకి, ఒకరోజుకి రొటీన్ వర్క్‌లో ఏమీ మార్పు ఉండదు. మనం లేచి సంతకం క్రింద పెట్టే డేట్స్‌లో తేడా ఉండొచ్చేమో కాని, మిగతా మన జీవిత విధానాలలో ఏ విధమైనటువంటి తేడాలు ఉండవు. కానీ ప్రకృతిలో సంధికాలాలు అని వస్తూ ఉంటాయి. సాయం సంధ్య, ప్రొద్దున్న సంధ్య అని. ఆ సంధ్యాకాలంలో మొత్తము మానవజాతి ఒకే రకమైనటువంటి కార్యక్రమాలు చేపడుతుంది. కొంచెం జాగ్రత్తగా, నేను చెప్పేది మీకు అర్థం అయితే ఈ సమావేశానికి ఉద్దేశ్యం కూడ అదే. రాత్రి అవుతోంది. సుమారు 10 గంటలు ఆ కాలం సంధ్యాసమయం అనుకుందాం. ఏం చేస్తాం? మొత్తం మానవజాతి, వాడు ప్రెసిడెంట్ కావచ్చు, లేబరర్ కావచ్చు, ఏదైనా కావచ్చు. వాళ్ళందరూ దేనికి ఉపక్రమిస్తారు? నిద్రకు ఉపక్రమిస్తారు? ఆ టైమ్ పీరియడ్. డే టైము (పగలు) అంతా వాళ్ళు ఎలా గడుపుతారు అంటే విబిన్న మైనటువంటి కార్యక్రమాలతో, విభిన్న మనస్తత్వాలతో, విభిన్నమైనటువంటి ఆచరణతో జీవిస్తూ ఉంటారు. కానీ ఆ సంధ్యాకాలం, నిద్రపోయేడటువంటి టైము, జాగ్రదావస్థ నుంచి నిద్రావస్థలోకి వెళ్ళేడటువంటి ఆ సంధ్యాకాలము ఎప్పుడైనా కావచ్చు. కొంత మందికి అది రాత్రి ఒంటిగంట కావచ్చు, కొంత మందికి ఏడున్నరే కావచ్చు. దాని గురించి మనం మాట్లాడుకోకుండా ప్రపంచంలో నిద్రపోదాము

అనేటటువంటి ఒక సంకల్పానికి వచ్చిన వ్యక్తులు అందరికీ కూడ అదొక జంక్షన్, అదొక యోగము, అదొక సంధి. ఆ సంధి కాలంలో మనం ఏం చేస్తూ ఉంటాం? ఒకే రకమైనటువంటి కార్యక్రమం చేస్తూ ఉంటాం.

## ఉదయ-సాయం సంధ్యల విశిష్టత

అలాగే ఇంకొక సంధికాలం ఉంది, నిద్ర లేవటం. నిద్రలేచాక మీరు వేరు వేరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. కానీ నిద్రలేవటము అనేడటువంటి ప్రక్రియ ఉందే అది ప్రకృతిలో ఉన్నటువంటి ఎంత అద్భుతమైనటువంటి ప్రక్రియో మీరు గమనించుకుంటే, మీరు రోజూ చేస్తున్నారు అది. రాత్రి పడుకుంటున్నారు, మొత్తం మర్చిపోతున్నారు మీరు. ఎంత ఆవేదన ఉన్నా, ఎన్ని బాధలున్నా, శరీరం ఎలా ఉన్నా, రేపటి ప్రోగ్రామ్స్ ఎలా ఉన్నా, ఏదైనా అన్నీ మర్చిపోతారు. కొంతసేపు పడుకుంటారు. మళ్ళీ సంధికాలం వస్తుంది. నిద్రలోంచి మళ్ళీ మీరు మెలకువలోకి వస్తారు. వచ్చిన మరుక్షణం ఏది ఎక్కడ మీరు ఎలా వదిలేశారో అవన్నీ మళ్ళీ మీకు చుట్టుకుంటాయి. ఏ విధమైనటువంటి మార్పులు రావు. కాని ఋషులు ఏం చెప్తున్నారు అంటే, మహానుభావులు ఏం చెప్తున్నారు అంటే సంధికాలంలో కనక మీరు విశేషమైనటువంటి ప్రయత్నం చేస్తే నిద్రపోయినవాడు వేరొక స్థితిలో నిద్రలేస్తాడు. ఈ భావాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

## 1980 నుండి 2000 వరకు మానవజాతికే సంధికాలము

ఈ మొత్తము మానవజాతి గత 18 యేళ్ళ బట్టీ ఒక విశేషమైనటువంటి సంధికాలంలో అడుగుపెట్టినది. ఆ సంధికాలాన్ని మీరు ఉపయోగించుకోకుండా ఎలా ఉన్నవాళ్ళం అలాగే జీవిస్తే ప్రమాదం ఏం జరగదు, ఏం అయిపోదు. చాలా మంది నన్ను అడుగుతూ ఉంటారు "మాష్టారూ! కొంప మునిగి పోతుందిట. ప్రపంచం నాశనమైపోతుందిట, ఇదై పోతుంది. అదై పోతుంది" అని. నిజమే. నిద్రపోతున్న **వాడికి ప్రతీరోజు రాత్రి ప్రపంచం నాశనమైపోతుంది. అవటం లేదా? మీకు ప్రతీ రోజు రాత్రి ప్రపంచం నాశనమవుతోంది, లీనమైపోతోంది. ఎందులో లీనమైపోతోందో మీకు తెలీదు. మీ బంధువులు, మీరు, స్వయంగా మీ యొక్క ఉనికి లీనమైపోతోంది.** ఎప్పుడో నాశనమైపోవటం ఎందుకు, ప్రతీ రోజూ రాత్రి నాశనమైపోతోంది. కానీ మనకి ఏంటీ ధైర్యం అంటే మళ్ళీ మనం నిద్రలేస్తే ఆ బాధలన్నీ మనకి ఉంటాయి. పరీక్షకి చదువుకోవాలి, అప్పుడు భలే నిద్రవస్తుంది. టి.వీ. సినిమా చూస్తూ ఉంటాం, అస్సలు నిద్రరాదు. "ఉండు మమ్మీ! ఇంకాసేపు చూస్తాను" అప్పుడు మాత్రం నిద్రరాదు. మామూలుగా అయితే మాత్రం తొమ్మిదిన్నరకి నిద్ర వచ్చేస్తుంది.

సంధికాలంలో మీరు కావాలంటే నిద్రలోకి దూరిపోవచ్చు. అక్కర్లేదు అనుకుంటే మెలకువగా ఉండొచ్చు. మెలకువగా ఉండి ఏం చెయ్యాలి? "ఇవాళ పక్కింటి వాళ్ళింట్లో ఏం కూర చేశారు, వాళ్ళు ఏ రంగు బట్టలేసుకున్నారు, వాడు ఎంత వెధవో, అసలు మీకు తెలీదు గాని మాష్టారు! వాడు ఎంత వెధవంటే" ఇలాంటి కబుర్లు మాట్లాడుకుంటూ కూర్చుంటే మీలో ఏం మార్పూ రాదు. అలా కాకుండా మెలకువగా ఉన్నటువంటి ఆ కాలంలో, ఏ కాలంలో? సంధి కాలంలో, నిద్రపోకుండా, నిద్రను ఆపుకుని మీరు మెలకువగా ఉన్నటువంటి స్థితిని కంటిన్యూ చేస్తూ మీరు మంచి క్వశ్చన్స్, ఇంపార్టెంట్ క్వశ్చన్స్ చదువుకుని నెక్స్ట్ డే పరీక్షకు వెళితే ఏమైతుంది? మిగతా వాళ్ళు వ్రాయలేనటువంటి క్వశ్చన్స్‌కి మీరు ఆన్సర్స్ వ్రాయగలుగుతారు. మామూలుగా ఉండేటటువంటి మీ జీవితం సడన్‌గా మారిపోయి మీరు రేంకర్ అయిపోతారు. ఓ డాక్టరో, ఓ ఇంజినీరో ఏదో అయిపోతారు మీరు. ఎందువల్ల అయ్యారు? ఈ సంధికాలాన్ని ఉపయోగించుకున్నారు కనక.

## సంధికాలంలో తక్కువ ప్రయత్నం - ఎక్కువ లాభం

ఈ సంధికాలాన్ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. శివరాత్రి ఉపవాసం ఉంటారు, ఒకే టికెట్టు మీద మూడు సినిమాలు చూస్తారు. చూడండి, నాకేం అభ్యంతరం లేదు. కానీ మీకు ఆ శివరాత్రి గురించి మన శాస్త్రాలలో ఏ విధమైనటువంటి ఫలితాలు చెప్పబడి ఉన్నాయో ఆ ఫలితాలు లభిస్తాయి అని నిజంగా అనుకుంటున్నారా మీరు? లాజికల్‌గా ఆలోచించండి. మన యొక్క ఇన్నోసెన్స్, అమాయకత్వం చూసి ఒక్కొక్క సారి నాకు భలే నవ్వొస్తూ ఉంటుంది. రూపాయి పావలా - గోదానం. సర్వాభావే అక్షతాన్ సమర్పయామి. భగవంతుడికి మనం అలా సమర్పిస్తూ ఉంటాం. అవన్నీ తీసుకురావడం ఎందుకు మాష్టారు, సర్వాభావే అక్షతాన్ సమర్పయామి. **మీ సకల కోరికలు ఈ అక్షంతలతో తీరిపోగాక అని భగవంతుడు తిరిగి అక్షంతలు ఇస్తే ఏమవుతుందో? ఓ ఇంజినీర్ అవ్వాలనుకుంటే, ఓ డాక్టర్ అవ్వాలనుకుంటే మీకు ఎంత పెట్టుబడి, ఎంత శ్రమ అవసరమౌతోంది? మరి ఆధ్యాత్మిక జగత్తులో, ఏ విద్య తెలుసుకుంటే ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని రహస్యాలు మీకు బోధపడిపోతాయో ఆ రహస్యాలు తెలుసుకోవటానికి మీరు చేస్తొన్నటువంటి ప్రయత్నాలు ఏంటి? కాని ఈ సంధికాలంలో తక్కువ ప్రయత్నము, ఎక్కువ లాభము చాలా తమాషాగా జరుగుతుంది.**



## భగవద్గీత యిచ్చిన ఒక ఫార్ములా పై ప్రయోగం

మీలో దమ్మున్నటువంటి వాళ్ళు ఎవరైనా ఉంటే ఒక చిన్న ఎక్స్‌పరిమెంట్ చేసి చూడండి. దానికి చాలా సాహసం కావాలి. భగవద్గీతలో ఆ జగద్గురువు మనకు అందించినటువంటి ఫార్ములా. మీరు చేసి చూడండి దాన్ని.

***"రాత్రినిద్రపోతున్నప్పుడు కనక మీరు సవ్యంగా ఏదైనా ఒక ప్రోబ్లమ్ గురించి కాని, విషయం గురించి కానీ ఆలోచిస్తే ఖచ్చితంగా ఆ ప్రోబ్లమ్ నివారణ అవుతుంది"***

నేను ప్రేమ గురించి చెప్పానే అలా ఆలోచించాలి మీరు. భగవంతుడా ఈ ప్రోబ్లమ్ సాల్వ్ అయిపోవాలి అంటే కుదర్దు. కేన్సర్ గురించి రీసెర్చ్ చేస్తొన్నటువంటి సైంటిస్ట్ కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి, కేన్సర్‌కి మందు కావాలి అంటూ జపం చేస్తూ కూర్చుంటే రాదు. కేన్సర్‌కి మందు కావాలి అనుకుంటూ దానికి కావలసినటువంటి స్టడీ చేస్తాడు. అలాగే మీకు ఏదైనా ఒక ప్రోబ్లమ్ ఉంటే, రాత్రి కనక దాని గురించి ఆలోచిస్తూ, ఆలోచిస్తూ. ఆలోచించడం అంటే అర్థం ఏంటి? నాకీ బాధుంది, నాకీ బాధ ఉంది, నాకీ బాధ ఉంది, నాకీ బాధ ఉంది... అది ఆలోచన కాదు. దాన్ని వర్రీ అంటాం, వ్యధ అంటాం. అంటే బాధలో, వ్యధలో, వర్రీలో మీ ఆలోచన ఫలితాలు ఇచ్చేడటువంటి డైరెక్షన్‌లో ఉండదు. అలా ఆలోచించకుండా, కన్‌స్ట్రక్టివ్ వేలో (నిర్మాణాత్మక దిశలో) ఈ బాధలు తీర్చు కోవటానికి ఏమి చెయ్యాలి అని ఆలోచించండి మీరు. ఆలోచించి పడుకోండి. ఒక రెండు మూడు నెలలు అది చేయ గలుగుతే ఖచ్చితంగా ఆ ఫలితాలు మనకి వస్తాయి. నిద్రపోతోన్నప్పుడు జన్మ యొక్క అంతము అయినప్పుడు "అంతః కాలేచ..." లాస్ట్ మినిట్స్ ఆఫ్ కాన్సస్‌నెస్‌లో (చేతనత్వము యొక్క చివరి క్షణాలలో) మీరు దేని గురించి అయితే ఆలోచిస్తూ ఉంటారో దానికే మీరు వెళతారు. ఆ పరిస్థితులే మీ నిత్య జీవితంలో వస్తాయి. జాగ్రత్తగా అర్థం చేసుకోండి. సంధి అంటే అది.

## సంధికాలాన్ని ఉపయోగించుకుంటున్న శాస్త్రవేత్తలు

మరి నిద్రపోయే ముందు ఉండే ఆ సంధికాలంలో ఎలాటి పరిస్థితుల గురించి ఆలోచించుకోవాలి? ప్రక్కవాడికి ప్రమోషన్ రాకూడదు. నాకే ప్రమోషన్ రావాలి, ప్రక్క అబ్బాయికంటే నాకే ఎక్కువ మార్కులు రావాలి అంటే జరగదు. ఎంచేతంటే అది ప్రకృతికి విరుద్ధం కనక. ఇందాక అందుకే ప్రేమ మీద ధ్యానం గురించి నేను మీకు అంత వివరంగా చెప్పాన్నేను. ప్రకృతి యొక్క ధర్మాన్ని మీరు అధిగమించలేరు. ప్రకృతి యొక్క ధర్మాన్ని అర్థంచేసుకుంటూ, మీకున్నటువంటి ప్రాబ్లమ్‌ని ప్రకృతి యొక్క శక్తి ఎలాగ దాన్ని సవరించగలదో దాని చేతిలోకి రాత్రి మీరు కనక పెట్టేయగలుగుతే, దాన్నే స్లీప్ ఓవర్ ఇట్ (సమస్యపై నిద్రపోవటం) అని సైకాలజిస్ట్లు చెప్తూ ఉంటారు.

సైన్సు మొత్తము గూడా నిద్రలోనే లభించింది. ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌గా నేను అథారిటీగా చెప్తున్నాను, సైన్సులో జరిగినటువంటి ప్రతి డిస్కవరీ కూడ నిద్ర స్థితిలోనే వచ్చింది. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ, రీసెర్చ్ చేస్తూ, రాత్రింపగళ్ళు ప్రయోగశాలలో వాళ్ళు కాలాన్ని గడుపుతూ అలసిపోయి, సొలసిపోయి ఆ సమస్యకు నివారణ దొరకక పడుకుంటే వాళ్ళ స్వప్నములో ఆ సమస్య యొక్క నివారణ దొరికింది. అందరి సైంటిస్ట్ల యొక్క జీవిత చరిత్రలు మీరు చదవండి. నేను చదివాను. ఒక సైంటిస్ట్‌గా నేను గ్యారంటీగా చెప్తున్నాను. ప్రతీ సైంటిస్ట్‌కి వాడికి వచ్చినటువంటి ఆ సత్ఫలితము స్వప్నములోనే వచ్చింది. ఎంచేత, ప్రకృతిలో దీనికి జవాబు లేదు.

ఎడిసన్‌కి ఫిలమెంట్ ఏం పెట్టాలో తెలీదు. వాడు ప్రయోగాలు చేస్తూ కుర్చున్నాడు. కొన్ని వందల ప్రయోగాలు చేశాడు. ఒకసారి ప్రయోగం చేస్తూ నిద్రపోయాడు. నిద్రపోయింతర్వాత కళ్ళు తెరవగానే అతని కోటు బొత్తాం ఉంటుంది కదా! ఆ బొత్తాం మీద నుంచి ఒక దారపు పోగు గాలికి ఎగురుతూ కనిపించింది. ఇది నేను ఎప్పుడూ పెట్టలేదే అని పెట్టాడు. ఫస్ట్ టైమ్ ఎలక్ట్రిక్ బల్బ్ దానితో తయారయింది. ఒక దారపు పోగుని అక్కడ ఫిలమెంట్‌గా పెట్టొచ్చు అని మామూలుగా మనకి ఆలోచన రాదు. అలాగే అనేక ఆలోచనలు మీరు ఆలోచించుకోండి. ప్రతీ సైంటిఫిక్ డిస్కవరీ వెనకాతల గూడా శ్రమతో కూడినటువంటి ఆలోచనావిధానము ఉన్నది. కానీ ఆ ఆలోచన ఎప్పుడు చెయ్యాలి? డే టైమ్‌లో కాదు. డే టైమ్‌లో వాడు ప్రయోగాలు చేస్తూ ఉంటాడు, అలసిపోతాడు. అలసిపోయాక సంధికాలంలో దానిగురించి ఆలోచిస్తాడు. అప్పుడు ప్రయోగాలు చెయ్యడు. దాని గురించి వాడు ఏ విధమైనటువంటి భౌతికమైనటువంటి ప్రయోగాలు చెయ్యడు. ఏం చేస్తాడు? ఆ సంధికాలంలో దాని గురించి ఆలోచిస్తూ ఉంటాడు. ఆ--లోచన. లోచన అంటే కళ్ళు. విజన్. దాని యొక్క ఆలోచన.

## ఈ 18 నెలల యుగసంధి కాలాన్ని ఉపయోగించుకోండి

ఇంత ధ్వంసకరమైనటువంటి, నాశనం వేపు తీసుకువెళ్ళేటటువంటి డిస్ట్రక్టరీ పరిస్థితులు ఉన్నప్పుడు, ఎటువంటి పరిస్థితులు ఉన్నాయో ఆ పరిస్థితుల గురించి ఆర్తితో ఆలోచించి మనం ఏం చేయగలగాలి? మన చేతిలో ఏం ఉంది?

మీ చేతిలో ఉంది, ఏ చేతిలో ఆ చేతనత్వం యొక్క చేతిలో ఉంది. దాని గురించి ఈ యుగసంధి కాలములో ఆలోచించండి. మానవజాతికి ఈ యుగసంధి కాలము ఇంకొక్క రెండేళ్ళే ఉంది అని చెప్తున్నారు. మనకి ఇండివిడ్యువల్‌గా ఎలాగవుతే ప్రతీరోజూ రాత్రి, పగలు అవుతుందో, దేహో రాత్రో విదో జనాః దేవ సంవత్సరాలు, మానవ సంవత్సరాలు అలా రకరకాలుగా చెప్పుకుంటూ ఉంటాడు. ఆ లెక్కలు వాళ్ళు ఎలా కట్టారు, ఏ విధంగా చేశారు అనేదానికి ఇప్పుడు మన దగ్గర టైమూ లేదు, దాని గురించి ఇప్పుడు మనం వర్రీ గూడ కావక్కరలేదు.

సైంటిఫిక్ రీసెర్చ్‌లో ఈ మందు మలేరియాకు పనిచేస్తుంది అని వాళ్ళు ఓ 50 యేళ్ళు రీసెర్చి చేసి ఇచ్చాక, అసలు మీరు మందు పేరు గూడా చదవరు. డాక్టర్ చెప్పాడు, వేసేసుకుంటారు. అలాగే ఈ మొత్తము మానవజాతి ఒక యుగసంధి కాలములో ఉంది. సమానముగా ఉపయోగించుకోగలుగుతే ఈ యుగసంధి కాలాన్ని మనము ఒక మంచి కాలం వేపుకు మార్చగలము. మీరు ఉపయోగించుకోలేదు, మీరేమీ కంగారుపడకండి. ప్రపంచం ఇలాగే ఉంటుంది, మీరూ ఇలాగే ఉంటారు. తేడా అంతే. పరీక్షలు ముందు కుర్రాడు చదువుకోకపోతే కొంపలేం అంటుకుపోవు. మార్చి - సెప్టెంబర్, మార్చి - సెప్టెంబర్ ఉండనే ఉందిగ! ఏమీ అవదు. కానీ పరీక్ష రోజుల్లో చదువుకోకపోతే ఆ కుర్రాణ్ణి మనం మూర్ఖుడు అని ఎలా అంటామో ఈ యుగసంధి కాలాన్ని ఉపయోగించుకోలేకపోతే మనని అలాగే అంటారు.

## ఇది యుగసంధి కాలం అని ఎలా గుర్తిస్తాం?

సోకాల్డ్ ఇంటెలెక్చువల్స్ మానవజాతి మొత్తము ఒక చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ వేపుకు వెళుతోంది అంటే మనం దాన్ని ఉపయోగించుకోలేకపోతే? చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ ఉందో లేదో మనకి ఎలా తెలుస్తుంది? యుగం మారుతోందో లేదో మనకి ఎలా తెలుస్తుంది? మనకు నిద్ర వస్తోందని ఎలా తెలుస్తోంది? నిద్ర వస్తోంది కనక. మనకి నిద్ర వస్తోందని ఎలా తెలుస్తుంది అని ప్రశ్నించం కదా! కాని యుగసంధిలో ఉన్నామా అని మనం ఎందుకు ప్రశ్నించం అంటే నేను ఇందాక చెప్పానే మనం స్వకేంద్రితమయిపోయాం. మనము కేవలము మన గురించి మాత్రమే ఆలోచిస్తున్నాం తప్ప ఇతరుల గురించి మనం ఆలోచించడం లేదు. కొంచెం కళ్ళు తెరచి బయటచూస్తే కమ్యూనికేషన్స్‌లో ఎంత విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయో చూడండి.

### సర్వజ్ఞత్వము

కమ్యూనికేషన్స్! ప్రపంచం అంతటా గూడ ఏ క్షణంలో ఏం జరుగుతోందో ఎందుకు తెలుస్తోంది? ప్రకృతి ఎందుకు మనకి క్షణక్షణము ప్రపంచంలో ఉన్నటువంటి, చుట్టూరా ఉన్నటువంట వార్తలు అందిస్తోంది? వై? ఎందుకు మీకు ఈ వార్తలు? అమెరికాలో ఏమైందో మీకు తెలియకపోతే ఏంటిట? రష్యాలో ఏమైందో మీకు తెలీకపోతే ఏంటిట? సద్దాం హుస్సేన్ ఏదో చేయబోతున్నాడు, మీకు తెలీకపోతే ఏంటిట? ఎందుకు ఈ న్యూస్ పేపర్లు? యుగసంధి కనక. ప్రపంచంలో ఉన్నటువంటి మానవజాతి మొత్తానికి చేంజ్ ఆఫ్ కాన్షస్‌నెస్ వచ్చేటటువంటి టైమ్‌లో ఎప్పుడు, ఏ క్షణంలో ఏం జరుగుతోందో తెలుస్తే, మనం కనక సవ్యంగా ఆలోచించడం నేర్చుకోగలుగుతే ఈ ప్రపంచాన్ని మార్చేయవచ్చు. ఆలోచించడం నేర్చుకోగలుగుతే! ప్రకృతి ఫీడ్‌బేక్ ఇస్తోంది.

### సర్వవ్యాపకత్వము

మీ యింట్లో టెస్ట్ మేచ్ జరుగుతోంది ఈనాడు. అక్కడ కూర్చున్న వాళ్ళ కంటే గూడ మీరు చాలా బాగా చూడవచ్చు. షార్జా వెళ్ళి, స్టేడియంలోకి వెళ్ళి అక్కడ చుట్టూరా కూర్చొని చూస్తున్నవాళ్ళందరికంటే గూడ మీరు టీ.వీ. లో చాలా బాగా చూడవచ్చు. రీప్లేలో గూడ చూడవచ్చు. ముందుకి వెనక్కి గూడ వెళ్ళవచ్చు మీరు, నిర్ణయాలు తీసుకోవచ్చు. మరి అనంతమైనటువంటి జ్ఞానము ప్రకృతి మీకు ఎందుకు అందిస్తోంది? ఎక్కడో ఉన్నారు మీరు. పేజర్సు వచ్చాయి. కమ్యూనికేషన్స్ వచ్చాయి. దేన్ని కమ్యూనికేట్ చేసుకుంటున్నారు మీరు? ఏ విషయాన్ని కమ్యూనికేట్ చేసుకోవటానికి ఆ ఇన్‌స్ట్రుమెంట్స్ అవిష్కరింపబడ్డాయి? మనం కనక కొంచెం "స్వ" కేంద్రితమైనటువంటి ఆలోచనలు ప్రక్కనపెట్టి ఆలోచిస్తే ఆ సర్వవ్యాపకత్వం వచ్చేసింది. సర్వజ్ఞత్వం వచ్చేసింది. కానీ మనకున్నటువంటి వ్యక్తిగతమైనటువంటి బాధలనే ఆలోచిస్తున్నాం తప్ప, ఆ బాహ్య ప్రపంచంలో వచ్చేడటువంటి మార్పుల్ని మనం గమనించుకోవటం లేదు. ఈ రోజు నుంచి మనం దాని మీద ఆలోచిద్దాం.

## చిరస్థాయిగా నిలిచిన మహానుభావులు పాటించిన ధర్మము

రెండవది, మన జీవితాలను ఒక సక్రమమైనటువంటి పద్ధతిలో నడిపించేడటువంటి విధానాన్ని మనం ధర్మము



అంటాం. హిందూ ధర్మము, ముస్లిం ధర్మము, క్రిస్టియన్ ధర్మము అని రకరకాల ధర్మాల గురించి మనం మాట్లాడుకుంటాం. కానీ ఈ రకరకాలైనటువంటి ధర్మాలు మనల్ని ఎటువైపు తీసుకెళ్తున్నాయి? చదువు రానటువంటి, నేను ఎప్పుడూ గూడ కాయితాన్ని, పెన్నునీ ముట్టుకోలేదు అని ధైర్యంగా డిక్లేర్ చేశాడు ఒక కబీర్‌దాసు. నిరక్షర కుక్షి అంటామే! అతణ్ణి గురించి ఈనాడు మనం మాట్లాడుకుంటున్నాం. కబీర్‌దాస్ కాలంలోనే కొంతమంది కోటీశ్వరులు ఉండి ఉండవచ్చు. కబీర్ దాస్ కాలంలోనే కాశీ నరేస్ మొ॥ కొంత మంది రాజాధిరాజులు ఉన్నారు. వీళ్ళ పేర్లు గూడ మనకు తెలీవు. కానీ కబీర్ దాస్ పేరు మనకు ఎందువల్ల గుర్తుంటోంది? ఆయన ఏ ధర్మాన్ని పాటించాడు?

క్రైస్ట్. ఆ వ్యక్తి శరీరం విడిచి సుమారు 2000 సంవత్సరాలు అవుతోంది. ప్రపంచం అంతటా గూడ ఆ వ్యక్తి గురించి ఇప్పటికీ చెప్పుకుంటున్నారు. అతనేం చెప్పాడు, అది రైటా, తప్పా అనేదాని గురించి నేను మాట్లాడటం లేదు. కానీ క్రైస్ట్ తర్వాత అనేక మంది శక్తిమంతులు, అనేక మంది రాజులు, అనేక మంది డబ్బున్నవాళ్ళు, అనేక మంది కోటీశ్వరులు వచ్చినా వాళ్ళ పేర్లేం గుర్తులేవు మనకి. గుర్తున్నా ఆ వ్యక్తికి ఇచ్చేటటువంటి ఆదరం మనం ఇవ్వటం లేదు. ఏం చేశాడు ఆ క్రైస్ట్? ఏం చదువు కున్నాడు? ఒక వడ్రంగి వాడి కొడుకు. అంతేగా?

వివేకానంద, అద్భుతమైనటువంటి మేధావి. చాలా అద్భుతమైనటువంటి మేధావి. ఆయన లిటరేచర్ (సాహిత్యం) చదివిన వాళ్ళకు తెలుసు అయనెంత మేధావో. ఆ వ్యక్తి ఒక చదువురాని వ్యక్తికి దాసోహం అన్నాడు, రామకృష్ణ పరమహంసకి. రామకృష్ణ పరమహంస ఏమీ చదువుకోలేదు. మాట్లాడ్డంగూడా అతనికి పెద్దగా రాదు. అతనితో వాదించటానికి ఒక ప్రకాండ పండితుడు వస్తే ఈయన కూర్చుని హ్రీం అని అర్చాడట అంతే, ఆ ప్రకాండ పండితుడు లొంగిపోయాడు. ఆ రామకృష్ణ పరమహంస ఏ ధర్మాన్ని పాటించాడు? మరి మీరు ఆ ధర్మాన్ని పాటించలేరా?

## చావు మీద అధిపత్యం కలిగిన 300 మంది ఆంధ్ర యోగి పుంగవులు

ఒక వ్యక్తి గురించి కాదు కదా మనం మాట్లాడుకుంటున్నాం. మన ఆంధ్రప్రదేశ్‌లోనే 300 మందికి పైగా చావు మీద అధిపత్యం కలిగినటువంటి యోగి పుంగవులు ఉన్నారు. సుమారు 12వ శతాబ్దం నుంచి కనక మనం లెక్క చూసుకుంటే మనకు తెలుసున్న వాళ్ళు, పుస్తకాల్లో వచ్చినటువంటి పేర్ల ప్రకారమే సుమారు 300 మంది ఉన్నారు. అలా కాకుండా ఇంకెంత మంది యోగి పుంగవులు ఉన్నారో? కొంతమందికి ఆ పేరు వస్తుంది, కొంతమందికి రాదు.

షిర్డీ సాయి మాత్రమే చచ్చిపోయిన వాళ్ళను బ్రతికించలేదు. రామకృష్ణ పరమహంస మాత్రమే శరీరం మీద అద్భుతమైనటువంటి కంట్రోల్‌ని ప్రదర్శించలేదు. అనేక మంది యోగులు అవి చేశారు. గుంటూర్‌లో మస్తాన్ దర్గా అని ఉంది. దానివేపు చూస్తే ఎంతో బాధ పడతాను నేను. ఇక్కడే ఉండి మాట్లాడుతూ ఉండేవాడు, కడప దగ్గర ఇంకొక యోగి ఉంటే ఆ యోగి దగ్గరకు వెళ్ళి భోంచేసి వచ్చేవాడు. ఆయన మన కాలం వాడే. ఎప్పటి కాలం గురించో నేనేం మాట్లాట్టం లేదు. మన కాలం వాడే, అంటే ఓ 50 సంవత్సరాల క్రిందటి వాడు. కడపలో పిరోజా ఏదో పేరు నాకు గుర్తురావటం లేదు. అయన నల్లమస్తాన్ భోజనానికి వస్తాడని అక్కడున్న వాళ్ళకి చెప్పి, పీట వేసి వడ్డించేవాడు. నల్లమస్తాన్ అక్కడికి వెళ్ళి భోంచేస్తూ అక్కడ కబుర్లు చెప్తూ ఉండేవాడు, ఇక్కడ (గుంటూరులో) మళ్ళీ మనుష్యులతో మాట్లాడుతూ ఉండేవాడు. మనం చేయలేమా అవి? మనకు సాధ్యం కాదా? ఏం బేక్‌గ్రౌండ్ ఉంది వీళ్ళందరికి? చదువు, సంస్కారము, పాండిత్యము ఆధ్యాత్మిక జగత్తులో అక్కర్లేదు. ఉంటే మంచిదే. ఉంటే మనకి మనం పుంజుకోవటానికి పనికొస్తుంది. నిరాశ చెందకుండా, ఇదిగో ఈ కారణాల వల్ల మనము ఆ స్థితికి వెళ్ళలేకపోయాము అనుకొని పుంజుకోవటానికి పనికొస్తుంది అంతే.

## ఆధ్యాత్మిక లక్ష్యం వైపు ఉపాసనా పద్ధతులు తీసుకెళుతున్నాయా?

ధర్మం గురించి మనం మాట్లాడుకుంటున్నప్పుడు, ఏ ధర్మాన్ని (హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మొ॥) పాటించిన వ్యక్తుల్లో అయినా ఆ ఉచ్ఛస్థితికి జేరుకున్న వాళ్ళు మనకి కనిపిస్తారు. ముస్లిం మతంలో కనిపిస్తారు, క్రిస్టియన్ మతంలో కనినిస్తారు, ఫార్సీ మతంలో కనిపిస్తారు, హిందూ మతంలో కనిపిస్తారు. ప్రతీ మతంలోను ఆ స్థితికి జేరుకున్న వాళ్ళందరిలోనూ గూడా మనకి మూడు లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి.

### సర్వజ్ఞత్వము

అక్కడ అది జరుగుతోంది, ఇక్కడ ఇది జరుగుతోంది, ఇలా జరుగుతోంది, మీరు ఇలా చేసుకోండి అని చెప్తూ ఉంటారు.

### సర్వవ్యాపకత్వము

ఇక్కడా ఉంటారు, ఇంకోచోట కూడా ఉంటారు.

## సర్వసమర్థత

అవసరం అయితే చచ్చిపోయిన వాళ్ళను కూడా బ్రతికించారు. ఒకళ్ళూ, ఇద్దరూ కాదు. ఇదంతా ఒక మతంలోనే కాదు ఉన్నది, ఇదంతా ఒక ధర్మంలోనే కాదు ఉన్నది, ప్రతీ ధర్మంలోనూ కూడ మనకు ఈ విధమైనటువంటి వ్యక్తులు కనిపిస్తారు. వీళ్ళ జీవితాలను కనక మనం జాగ్రత్తగా అర్థం చేసుకుంటే మనకి ఏం అర్థమవుతుంది? మనకి మనం ధర్మం పేరిట ఎక్కడో తప్పు చేస్తున్నాం.

ధర్మం అనుకుని చెప్పేడటువంటి ఉపాసనా పద్ధతులు, ధర్మం అని చెప్పుకునేటటువంటి యోగ పద్ధతులు, ధర్మం అని చెప్పుకునేటటువంటి అనేక నియమాలు మనని ఆ సర్వజ్ఞత్వం వేపు తీసుకెళ్ళటం లేదు.

మనని ఆ సర్వవ్యాపకత్వం వేపు తీసుకెళ్ళటం లేదు.

మనని ఆ సర్వసమర్థత వేపు తీసుకెళ్ళటం లేదు.

ఎందువల్ల అంటే మనం చేసేటటువంటి సాధనలు మనల్ని అటువేపు తీసుకెళ్ళాలి అనేడటువంటిది మనం గుర్తుంచుకోవటం లేదు. మీరు చేస్తున్నటువంటి ధ్యానము, మీరు చేస్తున్నటువంటి ప్రాణాయామము, మీరు మార్చుకున్నటువంటి ఆహార నియమాలు, మీరు ఏర్పరచుకున్నటువంటి కోడ్ ఆఫ్ కాండక్ట్. ఆచార వ్యవహారాలు మిమ్మల్ని అక్కడకు తీసుకెళ్ళ గలుగుతున్నాయా?

## ఈ రెండేళ్ళల్లో లక్ష్యం వేపు తీసుకెళ్ళే ఆచార వ్యవహారాల్ని తయారు చేసుకోవాలి

లక్ష్యం వేపు వెళుతున్నారా లేదా అన్నది ప్రతీరోజు మీరు చెక్ చేసుకోవచ్చు. ఎమ్.బి.బి.ఎస్. అయిదేళ్ళ కోర్సు. కానీ క్లాస్‌లో జాయిన్ అయిన మొదటి రోజు నుంచీ ఇంతింత సబ్జెక్ట్ కవరయిందని స్టూడెంట్‌కి తెలుస్తూ ఉంటుంది. అంతే తప్ప అయిదో సంవత్సరంనాడు అన్నీ ఒకేసారి కంప్లీట్ అవ్వవు. ప్రతీ రోజు కాలేజీకి వెళ్తాడు, కాలేజీ నుంచి వస్తాడు. ఒక నిర్ణీతమైనటువంటి టైం టేబుల్ ఉంటుంది. ఆ నిర్ణీతమైనటువంటి టైం టేబుల్‌కి అనుకూలంగా చదువుకుంటూ ఉంటాడు. సినిమాలు చూస్తూ ఉంటాడు, సిగరెట్లు తాగుతూ ఉంటాడు, అన్ని పన్లూ వాడు చేస్తూ ఉంటాడు. కానీ ఏ పన్లు చేస్తున్నా, వాడు ఎండాకాలం సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు సినిమాకు వస్తే, "ఏం బాబూ, ఏం చేస్తున్నావు?"' అని మనం అడిగితే సినిమా చూస్తున్నాను అనడు. ఏం చెప్తాడు? నేను డాక్టరీ కోర్సు చదువుతున్నాను, నేను ఇంజనీరింగ్ చదువు తున్నాను అంటాడు.

అలాగే మనం మన జీవితాలలో ఆ యోగవిద్యకి, ఆసర్వజ్ఞత్వానికి, ఆ సర్వవ్యాపకత్వానికి, ఆ సర్వసమర్థత వేపుకి అనునిత్యం వెళ్తున్నామా లేదా అంటే మనకు ఏం అర్థమవుతోంది? రామా, రామా, రామా, రామా అంటే చాలదు. ఇంజనీరింగ్ చదువుతోన్నవాడు సినిమా చూస్తాడు. సినిమా చూస్తోన్నప్పటికీ గూడ ఇంజనీరింగ్ స్టూడెంటే. డాక్టరు సినిమాకు వెళ్తాడు. అతనికి పెద్ద ప్రాక్టీస్ ఉంది, టెలిఫోన్ వస్తుంది. టెలిఫోన్ రాకముందు సినిమా చూస్తూ అందులో లీనమై ఉన్నప్పటికీ కూడ అతను డాక్టరే. పిలుపు రాగానే మళ్ళా ఆ డాక్టరీ విద్య బయటి కొస్తుంది. మనలో కూడ ఈచ్ మేన్ ఈజ్ పొటన్షియల్లీ డివైన్.

***మనలో కూడా ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వజ్ఞత్వము యొక్క బీజాలు ఉన్నాయి***

***ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వవ్యాపకత్వము యొక్క బీజాలు ఉన్నాయి.***

***ప్రతీ వ్యక్తిలో కూడ ఈ సర్వసమర్థత యొక్క బీజాలు ఉన్నాయి.***

ప్రతీ ధర్మము దీని గురించే చెప్తోంది అనేడటువంటి ఒక విశేషమైనటువంటి కోడ్ ఆఫ్ కాండక్ట్ ఈ రెండు సంవత్సరాలలో మనం తయారు చేసుకోవాల్సి ఉంది. ధర్మాల గురించి మనం వెంపర్లాడ వద్దు. మతాల గురించి మనం వెంపర్లాడ వద్దు. ఎక్కడ ఏ విధానమైనా మనల్ని సర్వవ్యాపకత్వం వేపు తీసుకెళ్తుంది అంటే ఓ.కె. ఫాలో ఇట్. (దాన్ని అనుసరించండి). అది ఏదైనా కావచ్చు. సర్వసమర్థత వైపు తీసుకెళ్తుంది, ఆ సాధనని మనం ఫాలో చేద్దాం.

## శరీరాన్నే భగవంతుని దేవాలయంగా మార్చండి

ఎక్కడ నుంచి ఏం చేస్తే అడుగడుగునా మనకు ఈ ధర్మము తెలుస్తుందీ అంటే ఒక్క విషయాన్ని మనం మర్చిపోయాం. దేహో దేవాలయ ప్రోక్తః జీవ భూత సనాతనః అది మర్చిపోయాం మనం. అన్ని సాధనలు చేస్తాం, అన్నీ చేస్తాం కాని ఆ దేవత్వము, **ఆ** దేవాలయము మన శరీరమే. మన శరీరంలో **ఆ దేవాలయం యొక్క వాతావరణం ఉండాలి.** మన శరీరము ఆ



భగవంతుడి యొక్క, ఆ దివ్యత్వము యొక్క దేవాలయంగా మారాలి అనేది మర్చిపోయాం. అడుగు అడుగునా ప్రతీ రోజూ మనం అది గుర్తు చేసుకుందాం. ఏ పని చేస్తున్నా ఫరవాలేదు. కబీరు దాసు బట్టలు అల్లేవాడు.

పాల్ బ్రంటన్ అనేటటువంటి యోగి, రమణ మహర్షిని మనకు అందించినటువంటి యోగి. ఎంత సిగ్గుచేటో చూడండి అసలు. పాల్ బ్రంటన్ ఒక జర్నలిస్ట్. లండన్‌లో ఉన్నటువంటి ఒక పబ్లిషరు భారతీయ యోగుల గురించి ఒక పుస్తకం వ్రాయాలి అని అతనికి ఖర్చులిచ్చి భారతదేశం పంపిస్తాడు. అతను భారతదేశం వచ్చి అనేక మంది యోగులు, వాళ్ళను కలసి చివరకి చిత్ర విచిత్ర పరిస్థితుల్లో రమణ మహర్షి దగ్గర ఆగుతాడు. ఆగిపోయాక అతను రమణ మహర్షి గురించి చెబితేనే మనకు తెలిసింది. లేకపోతే రమణ మహర్షి ఎవరో మనకు తెలిసేది కాదు. బ్రౌన్ దొర లేకపోతే వేమన ఎవరో, పోతన ఎవరో మనకు తెలిసేది కాదు. అద్భుతమైనటువంటి వ్యక్తులం మనం. నిస్సంగులం అన్నమాట. మనకి ఏ బాధలేదు. ఇంకోడు ఎవడో మనగురించి చెప్తే ఆహా అనుకుని పడుకుంటాం. అలాంటి మూఢత్వాన్ని వదలి, నిద్రమత్తును వదలండి.

## బ్లాక్ అండ్ వైట్ టీ.వీ. ని కలర్ టీ.వీ. గా మార్చండి

శరీరంలో నిబిడీకృతమైనటువంటి శక్తుల్ని బయటకి ఎలా తియ్యాలి? దేహో దేవాలయ ప్రోక్తః అదే ధర్మము మనము పాటిద్దాం. అలాంటి వ్యక్తుల దగ్గరికి మీకు ఏవైనా బాధలు ఉంటే అందరూ వెళ్తున్నారు. ఉరుసు జరుగుతూ ఉంటుంది. మనలో చాలా మంది భారతీయులే వెళ్తూ ఉంటారు దర్గా దగ్గరికి. ఎందుకు? అక్కడ శక్తి ఉంది కనక. కొన్ని దేవాలయాలు విపరీతంగా పనిచేస్తూ ఉంటాయి. తిరుపతి దేవాలయాన్ని చూస్తూ ఉంటే మనకే ఆశ్చర్యం వేస్తుంది, అసలు ఆ శక్తి ఎలాంటిదో ఇన్ని కోట్ల, లక్షల మందిని ఆకర్షిస్తోందని. ఆ జన సందోహమే సందోహం! మొన్న నేను వెళ్ళివచ్చాను. సర్వదర్శనం క్యూలో బయటకు రావటానికి 28 గంటలు పట్టింది. మీకు ఎందుకు ఆ ఓపిక వస్తోంది, 28 గంటలు మీరు ఎందుకు నుంచోగలుగుతున్నారు? వంద రూపాయల టిక్కెట్టు కొనుక్కుని మేము 4 గంటల్లో బయటకి వస్తాం మాష్టారు అన్నా, వంద రూపాయాలు టిక్కెట్ కొనుకున్నా 4 గంటలు పట్టింది కదా! ఏంటి అక్కడ ఉన్న ఆకర్షణ? రాయిముక్కే కదా! దాని గురించి ఆలోచించండి.

మతాల గురించి ఆలోచించకండి. ధర్మాల గురించి ఆలోచించకండే. ఏం ఆలోచించాలి? మన శరీరంలో ఆరు శక్తి కేంద్రాలు ఉన్నాయి. ఆ శక్తి కేంద్రాలు పనిచేస్తేనే మీరు బాహ్యాజగత్తులో ఉన్నటువంటి ఆ సర్వాంతర్యామితో సంబంధం ఏర్పరచుకోగలరు. లేకపోతే ఏర్పరచుకోలేరు. మీ దగ్గర బ్లాక్ అండ్ వైట్ టీ.వీ ఉందనుకోండి. ప్రోగ్రామ్ కలర్‌లోనే వస్తున్నప్పటికి మీకు మాత్రం బ్లాక్ అండ్ వైట్ గానే కనిపిస్తుంది. కలర్ ప్రోగ్రామ్ మీరు చూడాలి అనుకుంటే ఏం చెయ్యాలి? మీరు చేయగలిగింది ఏమీ లేదు, బ్లాక్ అండ్ వైట్ టీ.వీ. ని కలర్ టీ.వీ.గా మార్చేసుకోవాలి.

## ఈ రెండేళ్ళల్లో రాబోతున్న వైజ్ఞానిక ఆధ్యాత్మికత

ప్రస్తుతానికి మనం కూడ మన శరీరాలలో ఉన్నటువంటి 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలను పూర్తిగా ఉపయోగించుకోవటం ఎలా అనేదాని మీద కాన్సన్‌ట్రేట్ చేస్తే మీరు ఏ ధర్మాన్ని అయినా పాటించండి. ధర్మంలో ఏం లేదు. **మీలో ఉన్నటువంటి ఆ 5 ఇంద్రియాల యొక్క శక్తులు మీరు పూర్తిగా ఉపయోగించుకోగలుగుతే, ఈ 5 ఇంద్రియాల యొక్క శక్తుల్ని అధిగమించి ఉన్నటువంటి మనస్సుయొక్క శక్తిని ప్రేమతత్వంతో నింపుకోగలుగుతే అదీ నిజమైనటువంటి ధర్మము. ఆ ధర్మము మాత్రమే ధర్మము.** మిగతావన్నీ ధర్మాలు కాదు, నటన. నటించదల్చుకున్నారా లేకపోతే మీరు నిజంగా ఈ విధానానికి వచ్చి మీలో ఉన్నటువంటి ఆ సర్వజ్ఞత్వాన్ని, మీలో ఉన్నటువంటి ఆ సర్వవ్యాపకత్వాన్ని, మీలో ఉన్నటువంటి ఆ సర్వసమర్థతని పెంచుకుంటారా? ఆ సైంటిఫిక్ ఎనాలసిస్ ఈ రాబోయే రెండు సంవత్సరాలలో రాబోతోంది. ఈ మతాలు మనిషిని ఎక్కడికీ తీసుకెళ్ళటం లేదు. వివేకానంద ధర్మం పేరిట ప్రవహించిన నెత్తురు ప్రపంచ యుద్ధాలలో జరిగిన రక్తపాతంకంటే 6 రెట్లు ఎక్కువ అని చెప్పాడు. వివేకానంద తర్వాత ధర్మం పేరిట ఎన్ని యుద్ధాలు జరిగాయో, ఇప్పటికి అది ఎన్ని వేల రెట్లు ఎక్కువైపోయిందో మనకి తెలీదు. అదా ధర్మము?

## శరీరంలోని శక్తులను జాగృతం చేసేదే అసలైన ధర్మము

అంత సులభంగా మీకు సర్వజ్ఞత్వం వచ్చేస్తుందా? అంత సులభంగా మీరు యోగులు అయిపోతారా? ఆ యోగ సాధన చేస్తోన్నటువంటి వాళ్ళు ఎంత కష్టపడ్డారు? ఎందుకు మనం కొంచెం ఆలోచించం? దానికి కావలసినటువంటి స్టెప్ బై స్టెప్ డెవలప్‌మెంట్, మళ్ళీ అందరికీ ఒకే విద్య పనికిరాదు. అందరూ ఒకే విధంగా డెవలప్ కాలేరు. ఆ విధమైనటువంటి ధర్మము, శరీరంలో ఉన్నటువంటి శక్తులను, శరీరంలో ఉన్నటువంటి గ్రంధులను, శరీరంలో ఉన్నటువంటి చక్రాలను జాగృతం చేసే ధర్మానికి మీరు ఏదైనా పేరు పెట్టు కోండి. కాని అక్కడ చెప్పవలసింది ఏమిటీ అంటే మీకు 5 ఇంద్రియాలు

ఉన్నాయి. ముక్కును మీరు ఉపయోగించుకోగలుగుతే దివ్యగంధం వస్తుంది. కళ్ళను ఉపయోగించుకుంటే దివ్యదర్శనం వస్తుంది. చెవులను ఉపయోగించుకుంటే దివ్యశ్రవణం వస్తుంది. భగవద్గీత, ఏకాదశోధ్యాయాన్ని ఇవాళ రాత్రి కాస్త నిద్ర ఆపుకొని చదవండి. ఏం చెప్తున్నానో నేను, మీకు అర్థం అవుతుంది. ఈ స్థితికి తీసుకువెళ్ళేడటువంటి ధర్మము మాత్రమే మిగులుతుంది. మిగతా ధర్మాలు ఖచ్చితంగా నిరుపయోగమే. దానికి మీరు ఏ పేరైనా పెట్టుకోండి. ఏం చేస్తోంది మీ హిందూ ధర్మము? ఏం చేస్తోంది ఈ ముస్లిమ్ ధర్మము? ఏమి చేస్తోంది ఈ క్రిష్టియానిటి? శరీరంలోని శక్తులను జాగృతం చేసుకొనే విషయంలో అవేం చేయటం లేదు. అది అర్థం చేసుకోండి. మీరు అది చేయకుండా నేను హిందువుని, నేను క్రిష్టియన్‌ని, నేను పార్శీని, మీరు ఏం అవుతే ఏం లాభం? మీరు ఆధ్యాత్మిక విద్యార్థులు కారు. మీరు ఆధ్యాత్మిక విద్యార్థులే అవుతే ఈ విధమైనటువంటి కలహాలు ఉండవు.

## లక్ష్యాన్ని అర్థం చేసుకుని ఏ విధానంలో అయినా ముందుకు వెళ్ళండి

మీకు ఏ విధానం బాగా ఉపయోగిస్తే ఆ విధానాన్నే ఫాలో అవ్వండి. "మాష్టారు! ధ్యానం మార్చకూడదా, గురువును మార్చకూడదా, నేను ఒక ధ్యానం ఒకళ్ళ దగ్గర తీసుకున్నాను, మరి రెండవ రకమైనటువంటి ధ్యానం చేయవచ్చా?" అని నన్ను చాలా మంది అడుగుతూ ఉంటారు. నీకు ఆ ప్రశ్న వింటే చాలా బాధేస్తుంది. నిద్రపోవాలి. మాయింట్లో నాకు ఒక రకంగా పడుకోవడం ఇష్టం. నాకు ఏది అనుకూలమో దానికి తగ్గట్టుగా దోమ తెర కట్టుకోవడం, తలగడా పెట్టుకోవడం, తలగడా మళ్ళీ ఎత్తుగా ఉండటం కోసం మళ్ళీ దాన్ని మడతపెట్టడంలాంటివి రకరకాలుగా చేసి పడుకుంటాను. స్టేషన్ కెళ్ళాను, ఎక్కడ పడుకుంటాను? ఏ.సి. రూమ్ తీసుకున్నాను, ఎక్కడ పడుకుంటాను? స్నేహితుల ఇంటికొచ్చాను, మా రామకృష్ణ మాష్టారు వచ్చారని వాళ్ళు ఏదో కొంచెం స్పెషల్ ట్రీట్‌మెంట్ యిచ్చారు అనుకుందాం. పడుకున్నాను. ఎన్నిరకాలుగా నేను పడుకున్నాను? పడుకున్న తరవాత ఈ తలగడ్డాలు ఉంటాయా, ఈ ఏ.సీ.లు ఉంటాయా? ధ్యానస్థితికి మీరు ఏ ధ్యానాన్ని అయినా ఉపయోగించుకోండి. కావాలంటే 365 రోజులు 365 రకాల ధ్యానాల్ని ఉపయోగించుకోండి మీరు, ఎవడు వద్దన్నాడు? ధ్యానస్థితికి వెళ్ళండి. ధ్యానస్థితికి వెళితే ఇవేవీ అక్కర్లేదు. అవి ధ్యానస్థితికి వెళ్ళటానికి మాత్రమే. ఆకలికి ఇవాళ ఇది తిన్నాను, రేపు ఇంకోటి తింటాను. ధ్యానం ఎందుకు మార్చుకోకూడదు? "మార్చుకోకూడదు మాష్టారు' ' ధ్యానం అంటే ఏంటో తెలీని వాళ్ళు మీ బుర్రలో వేసినటువంటి విషబీజాలు అవి.

ధ్యానానికి ఏ పద్ధతినయినా మీరు ఉపయోగించుకోవచ్చు. విజ్ఞాన భైరవతంత్రంలో 112 రకాల పద్ధతులున్నాయి, 113వ రకమైనటువంటి పద్ధతి మానవజాతికి ఉండదు అని శివుడు చాలా స్పష్టంగా చెప్తాడు. ఆ 112 రకాలు మీరు ఉపయోగించుకోండి. అందులో దేవుడు గురించి మాట్లాడడు, ధర్మాల గురించి మాట్లాడడు, అవతార పురుషుడు గురించి మాట్లాడడు. విజ్ఞాన భైరవతంత్రంలో కేవలం మీ శరీరం గురించి మాట్లాడతాడు. మనం ఇప్పుడు ఎలాగవుతే ఎనాటమీ గురించి చదువుకుంటున్నామో అదేవిధంగా విజ్ఞాన భైరవ తంత్రంలో మనలో నిబిడీకృతమైనటువంటి ఆ ఆరు చక్రాల గురించి మాట్లాడతాడు. ఆ ఆరు చక్రాలు, ఆ ఆరు శక్తిధారలు ఏమిటి? మీకు ఏ విధమైనటువంటి నాలెడ్జి కావాలన్నా 5 ఇంద్రియాలు+మైండ్ ఉండాలి. మనసుకు ఆ ఇంద్రియాలతో యోగం లేకపోతే ఏం జరిగినా మీరు గమనించరు. మీరు ఏం చేయదల్చుకున్నా గూడ ఈ ఆరే. అలాంటి ధర్మ స్థాపనకు మీరు ఏమైనా సహాయపడగలుగుతే చేయూత అందివ్వండి.

## విశ్వధర్మంగా శరీరంలోని ఆరు శక్తికేంద్రాలను జాగృతం చేసే విధానం

యుగసంధికాలంలో ముందు మీరు గుర్తుంచుకోవలసింది ఏంటి అంటే ఎలాటి మార్పులు కావాలో అది ఆలోచించటం నేర్చుకోండి. ప్రతీరోజు రాత్రి మీరు చేయవలసిన పని అది. రెండవది ఏంటీ అంటే ఒకే ధర్మము. ప్రపంచంలోని ఏ వ్యక్తి అయినా కూడ సక్రమంగా, లయబద్ధంగా, ఆలోచనా బద్ధంగా, శాస్త్రీయంగా ఆలోచించి సాధనలు చేస్తే ప్రతీ వ్యక్తి గూడ ఒక క్రైస్ట్‌గా మారగలడు, ఒక కబీర్‌గా మారగలడు, ఒక పరమహంసగా మారగలడు. మీకు అలా అవ్వాలని ఉంటే ఆ రెండు సంవత్సరాలు చాలా అద్భుతమైన కాలము. సంవత్సరం అంతా అల్లరి చిల్లరగా తిరిగిన ఒక స్టూడెంటు పరీక్షలముందు పుస్తకం తీసి కూర్చున్నాడు. రేంక్ వస్తోన్నటువంటి కుర్రాడి దగ్గరికి వెళ్ళి పరిస్థితిని బట్టి "బాసూ!" లేకపోతే "ఏం గురు! నేను సంవత్సరం అంతా చదవకుండా తిరిగాను, టైమయిపోయింది. నాకు నాలుగు ఇంపార్టెంట్ క్వెచ్చన్స్ చెప్పు. రాత్రుళ్ళు నాలుగు క్వెచ్చన్స్ మాత్రమే చదవగలను" అన్నాడు. యూనివర్శిటీ ఫస్ట్ రేంకరు చెప్పాడు. తమాషా ఏంటీ, ఆ నాలుగు ప్రశ్నలే పరీక్షలో వచ్చాయి. పాపం రేంకర్ అన్నీ చదివాడు. ఏమవుతుందో మీరు ఊహించగలరు కదా! ఏమవుతుంది? యూనివర్శిటీ రేంకర్ కంటే ఆ నాలుగు ప్రశ్నలు బాగా చ్దివినవాడికి ఎక్కువ మార్కులు వస్తాయి. ఇన్ని వేల సంవత్సరాలు మీరు ఎలా జీవించినా గాబరా పడక్కర్లేదు. "మాష్టారు! మీరు ఇన్ని సంవత్సరాల బట్టీ సాధనలు చేస్తున్నారు!" ఖచ్చితంగా మీ వెనకనే



ఉంటాను నేను. మీకు ఇంపార్టెంట్ క్వెచ్చన్స్ చెప్పేస్తున్నాను. కదా! మీరు వాటి మీదే కాన్‌సన్‌ట్రేట్ చేస్తారు, నేను పిచ్చివాడిలాగ అన్ని పుస్తకాలు చదువుతూ ఉంటాను. చివరకు మీరు ముందు వెళ్ళిపోతారు, నేను వెనక్కి ఉంటాను. ప్రకృతి ధర్మం అది. మనం చేయగలిగేది ఏం ఉంది? ఏ పాయింట్ మీద మీరు కాన్సన్‌ట్రేట్ చెయ్యాలో దాన్ని పట్టుకోండి. ఒకే ధర్మము! మన శరీరంలో ఉన్నటువంటి ఆ 6 శక్తికేంద్రాలను పుష్పింప చేయగలిగేటటువంటి సాధనా విధానాలు పట్టుకోండి.

## సాధనా విధానాల మార్పు కూడ అవసరమే

శరీరంలోని ఆరు శక్తికేంద్రాలను పుష్పింపజేసే సాధనా విధానము ఏదైనా కావచ్చు. ఇదే చెయ్యాలి, అదే చెయ్యాలి అని ఏం లేదు. రోజుకి ఒక రకంగా చెయ్యొచ్చు మీరు. ఓ డాక్టరు దగ్గరికి ఓ భార్య వెళ్ళిందట. "నా భర్తకి మాట నిలకడ లేదు. ఒకసారి చెప్పింది రెండవసారి చెప్పడు" అంది. చాలా సీరియస్ కేసులా ఉందమ్మా, తొందరగా తీసుకురా అన్నాడు. తీసుకొచ్చింది. ఇంతకీ ప్రోబ్లమ్ ఏంటీ అన్నాడు. "నాలుగు రోజుల క్రిందట వంకాయ కూర చేశాను, ఎంతో బావుంది అన్నాడు. బావుంది అన్నాడు కదా అని రెండోరోజు వంకాయ కూర చేశాను, బావుంది అన్నాడు. మూడోరోజు వంకాయకూర చేస్తే మాట్లాడలేదు. నాలుగోరోజు చేస్తే కంచం విసిరేశాడు, మనిషికి అస్సలు నిలకడలేదు". మనసు యొక్క లక్షణం అది. ఒకే సాధనా విధానాన్ని మీరు కంటిన్యూ చేయలేరు. నెల నెలా మార్చుకోవాలి మీరు. ఎలా మార్చుకుంటారు, ఏం మార్చుకుంటారు? మళ్ళీ దాన్ని అవగాహనతో మార్చుకోండి. పై స్థాయి సాధనలు చేస్తూ మళ్ళీ క్రిందకి వెళ్ళారనుకోండి, మరి ఎలా తెలుస్తుంది మాష్టారు? అనుభూతి. మీలో మార్పు తీసుకువస్తే అది మీ కంటే పై స్థాయిది. మీరు ఎక్కడున్నారో అక్కడే ఉంటే సి ఏ టి -- కేట్, ఆర్ ఏ టి--రేట్ లోనే ఉన్నామని అర్థం.

## వసుధైక కుటుంబకం భావనని ఈ రెండేళ్ళలోను సాధించాలి

పైన చెప్పిన ధర్మాన్ని ఆచరణ చేస్తూ ఇంకొక లక్షణాన్ని మనం ఈ రెండు సంవత్సరాలలో సాధించవలసి ఉన్నది. అది వసుధైక కుటుంబకం అనేటటువంటి భావన. ఆ భావన ఇంకా రాలేదు మనకి. ఎల్లలు లేనటువంటి పృథ్వి. రష్యాకి, అమెరికాకి అక్కడికి వెళ్ళాలి అంటే పాస్ పోర్ట్ అక్కర్లేదు, వీసా అక్కర్లేదు. మనమందరము కూడ ఈ విశాలమైనటువంటి పృథ్విలో ఒక భాగమే. మరి ఆ ఒక భాగంగా ఇప్పుడు మనం జీవిస్తున్నామా? ఇదివరకు మనం ఫారిన్ వెళ్ళాలంటే ఎంతో అవస్థపడాల్సి వచ్చేది. ఇప్పుడు అంత అవస్త లేదుకాని ఇంకా మన ఆలోచనా విధానం ఎలా ఉంది అంటే అనేకరకాల విధానాల పేరిట రాష్ట్రాన్నే మనం విభజిస్తున్నాం. అలాంటిది రాబోయే భవిష్యత్తులో ఉండకూడదు. ఒకే విశ్వము, ఒకే ధర్మము.

## ప్రపంచమంతా ఒకే భాషను రెండేళ్ళలోను అందించాలి

ఈ విషయాన్నీ మనం మాట్లాడుకోవాలి అంటే ఒకే భాష ఉండాలి. నేను సోల్ (ఆత్మ) అంటాను, ఒకడు జీవాత్మ అంటాడు, ఒకడు పరమాత్మ అంటాడు, ఒకడు మనసు అంటాడు, ఒకడు ఇంద్రియాలు అంటాడు, ఒకడు కుండలినీ అంటాడు, ఒకడు ధ్యానం అంటాడు, ఒకడు సూఫీయిజం అంటాడు. ఏం, అంతా గందరగోళమే! ఆ గందరగోళం లేకుండా సైన్సులో ఏ విధంగా అయితే ఒక భావన మీరు అందజేయటానికి ఒకే శబ్దాన్ని ఉపయోగిస్తామో అదే విధంగా ఆధ్యాత్మిక జగత్తులో కూడ ఒక అనుభూతిని అర్థం అయ్యేటట్టు చెప్పటానికి ఒకే భాషను ఉపయోగించాలి. అనేక మంది యోగులు తమ అనుభూతులను ఏప భాషను ఉపయోగించి చెప్పారో కనక మనం క్రోడీకరించి ప్రపంచానికి అందించగులుగుతే ఒకే భాష వస్తుంది.

## 2000 నాటికి మానవజాతి చరిత్రలో అద్భుతమైన మార్పులు

ప్రపంచమంతా ఒకే కుటుంబము, ఒకే ధర్మము, ఒకే భాష అనేటటువంటి ఆదర్శము ఈ రెండు సంవత్సరాలలో మనం సాధించవచ్చు. ఎందుకు సాధించవచ్చు అంటే యుగసంధి కనక. ప్రొద్దున్న 9 గంటలకి మనం ఒకళ్ళ ఇంటికి వెళతాం, పదిన్నరకి వెళ్ళం. ఎందుకు వెళ్ళం అంటే ఆఫీసుకి వెళ్ళి పోయుంటాడు కనక. ప్రొద్దున్న 7 గంటలకి వెళితే నిద్ర లేస్తాడో, లేవడో అనే డౌట్. 8 గంటలకి వెళితే ఉంటాడు గాని స్నానం చేస్తున్నాడో, ఏం చేస్తున్నాడో? 9 గంటలకు వెళతాం. ఇది మనకి ఎలా తెలుస్తోంది? ఆచారసంహిత. ఆచార వ్యవహారాలు మనకు తెలుసు కనక. అలాగే ఈ విశాల ప్రపంచం యొక్క కాలగర్భంలో కలియుగము, కృతయుగము అని రకరకాల యుగాలు ఉన్నాయి. దాని కాలిక్యులేషన్స్ మనకు అనవసరం. అందరూ చెప్పేది ఏంటీ అంటే ప్రపంచం యొక్క గొప్ప వ్యక్తులయినా, అస్ట్రాలజర్స్ అయినా ఇన్‌క్లూడింగ్ సైంటిస్ట్స్, వాళ్ళందరూ చెప్పేది ఏంటీ అంటే 2000 ఎ.డి. మన మానవజాతి చరిత్రలో అద్భుతమైన మార్పులు తీసుకువస్తుంది. దాని కొరకు మనమందరం కలసి ప్రయత్నం చేద్దాం. ఆ ప్రయత్నంలో కళ్ళు మూసుకుని వాళ్ళేదో చెప్పారు, వీళ్ళేదో చెప్పారు అని కాకుండా ఒక నిశ్చితమైనటువంటి గమ్యం ఏర్పరచుకొని ప్రయత్నం చేద్దాం అని అడగటానికి ఈ సమావేశాన్ని పెట్టుకున్నాం.

-స్వస్తి-

## 100 కోట్ల రామనామ జపము - 10 కోట్ల లిఖిత రామనామము

6-5-98న సింగరకొండలోని జగన్మాతృకా పీఠములో మాస్టారిచే 1999 రామనవమినాటికి 100 కోట్ల రామనామము - 10 కోట్ల లిఖిత రామనామము సేకరించే కార్యక్రమము ప్రారంభించబడినది. ఇందులో భాగంగా మీ మీ ప్రాంతాల్లో ఇప్పటివరకు జరిగిన జపసంఖ్యను పత్రికకు తెలియజేయవలసినదిగా కోరుచున్నము.

20-6-98 నాటికి ఒంగోలు అనుగ్రహపీఠములో . . . . . . . . . . .27,27,. .8.

## "స్వర్ణ" యుగసైనికులు

ఏప్రిల్, మే. జూన్ నెలల్లో స్వర్ణయుగము పత్రికకు అత్యధిక చందారులను చేర్పించిన మొదటి 12 మంది "స్వర్ణ" యుగసైనికులకు స్వర్ణయుగము తన ప్రత్యేక అభినందనపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

| క్ర.సంఖ్య | పేరు | నివాసము | సంఖ్య |
|---|---|---|---|
| 1 | శ్రీమతి ఎ. శ్యామలాదేవి | విజయవాడ | 26 |
| 2 | శ్రీమతి ఎమ్. సీతామహలక్ష్మి | ఒంగోలు | 12 |
| 3 | శ్రీ జి. పుల్లారావు, శ్రీ సాంబశివరావు | విజయవాడ | 11 |
| 4 | శ్రీమతి ఎమ్. శ్యామల | ఒంగోలు | 9 |
| 5 | శ్రీ వి.ఎల్. సత్యనారాయణ | గోడి | 9 |
| 6 | శ్రీ వి. వెంకటేశులు, కు. మాధురి | అనంతపురం | 9 |
| 7 | కు. టి. భువన | ఒంగోలు | 9 |
| 8 | శ్రీ బి. జానకీనాథ్ (బాబి) | వరంగల్ | 8 |
| 9 | శ్రీ ఐ. అవతారం రాజు | హైదరాబాద్ | 7 |
| 10 | శ్రీ ఎమ్. సత్యనారాయణ మూర్తి | భీమవరం | 7 |
| 11 | శ్రీ జి. శివప్రసాదరావు | గుంటూరు | 7 |
| 12 | శ్రీ జి. మణికుమార్ | రేపల్లె | 7 |


## దంత సుధ

21వ శతాబ్దములో ప్రముఖపాత్ర వహించే కుటీర, లఘుపరిశ్రమలలో భాగంగా M.R.K. ప్రొడక్ట్స్ క్రింద ఈ సంవత్సరం రామనవరాత్రులనుండి అనేక లఘుపరిశ్రమలు ప్రారంభించబడుతున్నాయి.

ఇందులో భాగంగా సంజీవిని విద్య యంత్రమును ఉపయోగించి రూపొందించిన "దంత సుధ" పళ్ళపొడి ఈ దిగువ అడ్రసు వద్ద లభించును.

శాంపిల్ పాకెట్ వెల : రు. 1-00

అడ్రసు :

వి. వెంకటేశ్వరరావు

ప్రజ్ఞా విద్యా నికేతన్, నంబూరు, గుంటూరు జిల్లా

## ఋషి దర్శనము

ఋతుంభరా ప్రజ్ఞావతరణ మాసపత్రిక



మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ గారి సంపాదకత్వములో వెలువడుతున్న ఇంగ్లీషు మాసపత్రిక కాస్మిక్ విజన్‌కు తెలుగు అనువాదంగా వెలువడుతున్న మాసపత్రిక.

సంవత్సర చందా : రు. 84/-

మనియార్డరు ద్వారా :

శ్రీ ఎ.వి. శివరామకృష్ణారావు,

40-5-8, టిక్కిల్ రోడ్, లబ్బీపేట, విజయవాడ - 5200 010

ఫోన్ నెం : 473871





నెలనెలా స్వర్ణయుగంతో ప్రతినెలా ఒక ప్రత్యేక వ్యాసం మరియు ప్రింటింగ్ ఖరీదుకే అందించే ప్రత్యేక పుస్తకాలు.

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, భవ్యసమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణ గారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద.

త్రిముఖీ గాయత్రీ ధ్యాన విధానము



జూన్ 97

నేటి సామాజిక సమస్యలు - నివారణ



జులై 97

విశ్వకుండలినీ మంథన



ఆగస్టు 97

సూర్య కిరణ విజ్ఞానాన్ని అందించే గాయత్రీ మంత్రము




విశ్వ పరిపాలనా కూటమి బాహ్య అభివ్యక్తీకరణ



ప్రత్యేక పుస్తకాలు

ప్రకృతి ఎల్లప్పుడు కరెక్టే (Nature is always Right)



సెప్టెంబరు

పృథ్విపై స్వర్ణావతరణ జరిపిసున్న మహాపురుషులు



అక్టోబరు

నా లక్ష్యము నా సందేశము



నవంబరు

యజ్ఞ విద్య మేధా యజ్ఞములు



డిసెంబరు

శ్రీకృష్ణ నిర్యాణానంతర రహస్య సంఘటనలు



జనవరి

సంపూర్ణ సమర్పణే నిజమైన కుండలినీ జాగరణ



ఫిబ్రవరి

ఋషి ప్రణాళిక అవతరణ కూటమి



మార్చి

మంత్ర విజ్ఞానము రామ్ మంత్ర సాధన



ఏప్రిల్

### పాత సంచికలు :

సెప్టెంబరు 97 నుండి జనవరి 98 వరకు రూ. 50

మొదటి వచ్చిన ఆర్డర్స్‌కి 1997 జూన్, జులై, ఆగస్టు సంచికలు కానుకగా పంపించబడును.

### స్వర్ణయుగము చందా వివరములు :

6 నెలలకు - రూ. 60 (2 ప్రత్యేక పుస్తకాలతో)

సంవత్సరానికి - రూ.120 (4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా

పి. సీతారాముడు

☎ 24650

గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్, నటరాజ్ థియేటర్ వద్ద,

భీమవరం - 534 202. ప.గో॥జిల్లా.

# నవయుగ ఆరంభము చాలా దగ్గరలో ఉన్నది

ఈనాడు దృష్టిగోచరమవుతున్న విపత్కర పరిస్థితులు, విజ్ఞులు ఊహించే సంభావనలు-కల్పనలు కావు. వినాశనము జరిగి తీరుతుంది. కానీ సమయముండగానే కాలచక్రము మారి సత్యయుగధర్మాలు మళ్ళీ కన్పిస్తాయి. సాధారణ వ్యక్తుల ఇచ్ఛాశక్తి ప్రభావము చాలా పని చేస్తుంది. ప్రజాభిప్రాయము చాలా ప్రభావము చూపించగలదు. విశ్వమును నాశనం చేయుటకు ఈ రోజులలో ఎవరి చేతిలో శక్తి ఉన్నదో వారు జాగృతమైన ప్రజాభిప్రాయానికి లొంగిపోవలసివస్తుంది. ఈ ప్రజాభిప్రాయాన్ని మార్చుటకొరకే ' ప్రజ్ఞా అభియానము' నడుపబడుచున్నది. నిదానంగా ఇది శక్తిని పుంజుకుంటుంది. దీని ప్రభావము సమర్థులైన వ్యక్తులమీదపడి వారి కౌశల్యము, దక్షత, వినాశ ప్రణాళికలకు కాక, నవనిర్మాణముకొరకు ఉపయోగింపబడుతుంది. ప్రతిభ ఒక మహత్తరమైన శక్తి, అది ఎటువైపు మళ్ళితే అటువైపు అద్భుతమైన ఫలితాలను సాధించ గలుగుతుంది. వర్ధమాన సమస్యలు-అది వాతావరణ కాలుష్యానికి సంబంధించినదైనా, యుద్ధ సామాగ్రులను కూడబెట్టుటైనా, పెరుగుతున్న అవినీతియైనా లేక దుర్భిక్షములాంటి దైనా, ఇతర ఆపదలైనా ఇవన్నీ వేరు వేరు సమస్యలు కావు. అన్నీ ఒకదానితో ఒకటి ముడిపడియున్నవి. ఒకసమస్యను నివారించగలిగితే మిగతా సమస్యలకు సమాధానము దొరుకుతుంది.

శక్తులలో రెండే ప్రధానమైనవి. వాటిద్వారానే వినాశకర కార్యములుగాని, లేక శుభప్రదమైన కార్యములు కాని జరుపబడుతవి. (1) శస్త్రబలము - ధనబలము, (2) బుద్ధిబలము - సంఘటనా బలము. చాలా కాలమునుండి శస్త్రబలము - ధనబలము ఆధారంగా మానవత అణగద్రొక్కబడి అనుచిత మార్గాలలో ఇచ్ఛవచ్చినట్లు ప్రవర్తన జరుగుచున్నది. ఇది రాక్షసశక్తి, రాబోయే రోజులలో దైవశక్తి అయిన బుద్ధి-సంఘటన బలములు తమ ప్రభావాన్ని చూపిస్తాయి. దైవసామర్ధ్యము ఏమి చేయగలదో ప్రపంచము గుర్తిస్తుంది.

అందరూ కలిసిమెలసి ఉండుట, ఉన్నది పంచుకొని తినుట, నైతిక జీవన విధానము, న్యాయము పునఃస్థాపన మగుట అతిత్వరలో చూడగలుగుతాము. క్రొత్త ప్రణాళికలవల్ల నేటి సమస్యలకు సమాధానము దొరుకుటయే కాక మానవజాతి తమ చరమలక్ష్యాన్ని గుర్తింపగలుగుతుంది.

'ఆత్మవత్‌సర్వభూతాని, వసుధైక కుటుంబకమ్' ఈ రెండు సిద్ధాంతాలను మానవజాతి అంగీకరించిన వెంటనే అవాంఛనీయ పరిస్థితులను ఎదుర్కొని తిరిగి సత్యప్రతిష్ఠాపనకు ఏమి చేయవలెనో స్ఫురించగలదు. మానవుని సామర్థ్యము అపారము. చేసి తీరాలి అని నిర్ణయించుకుంటే ఏదీ అసంభవము కాదు. ఈజిప్టులోని పిరమిడ్లు, గ్రేట్‌వాల్ ఆఫ్ చైనా, తాజ్‌మహల్, సూయజ్, పనామా కాలువల లాంటివెన్నో మానవప్రయత్నసత్‌ఫలితాలుగా గుర్తించవచ్చును. స్థల, జల, వాయు మండలములలో రవాణా సౌకర్యములు ఆత్మ బుద్ధిబలమే కదా!

నూతనయుగ నిర్మాణానికి ప్రతిభావంతులను ప్రజాభిప్రాయము ద్వారా మంచివైపు త్రిప్పగలిగితే మానవునిలో దేవత్వము, పృథ్వీమీద స్వర్గావతరణము తప్పనిసరిగా జరిగి తీరుతుంది.

వచ్చే రోజులలో ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే ధర్మము విశ్వమంతా వ్యాపిస్తుంది. జాతి, లింగ, వర్ణ, ఐశ్వర్యం ఆధారంగా మానవవిభజన జరుగదు. ఇది జరుగుటకు ఏమిచేయవలెనో తెలియుటయేగాక ఆలోచనాపరుల చేత పరాక్రమోపేతంగా నిర్వహించబడుతుంది. ఈ శుభసమయము చాలాచాలా దగ్గరలో ఉన్నది. దాని కొరకు మనమందరము ఉత్సాహంతో ఎదురు చూడవచ్చును.

**- పండిత శ్రీరామ-శర్మ ఆచార్య**

Printed & Published by Editor P. Sita Ramudu, **SWARNAYUGAMU**, Gayatri Building Constructions, *Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, Bhimavaram, W.G. Dist. Pin - 534 202*


# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 జులై 1996 సంచిక - 6






మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

# విషయ సూచిక

1. సప్తఋషుల కార్యక్రమాల్ని గుర్తించండి..... 4

సూర్యుడు ఒక్కడే. కాని అతని కిరణాలు ఎన్నో కోట్ల మంది మీద పడుతున్నాయి. అలాగే ఒకే ఋషి అందరి మీద తన వెలుగుని ప్రసరింపజేస్తూ ఉండవచ్చు. ఏడుగురు ఋషులు ఏ ఏ పొలిటీషియన్స్ మీద, ఏ వ్యాపారవేత్త మీద, ఏ ఏ యాక్టర్ మీద, ఏ రిక్షా తొక్కేవాడి మీద వాళ్ళ ప్రభావాన్ని చూపిస్తున్నారో గుర్తించగలగాలి.

2. జీవన లక్ష్యసాధనలో భగవద్గీత......... 13

సాధకుడు అది లేదు, ఇది లేదు అనే విషాదంతో తన ప్రయాణాన్ని సాగిస్తూ కర్మానుసారం జీవితం సాగుతుంది అనే సాంఖ్యయోగానికి వస్తాడు. అక్కడ నుండి మహానుభావులు ఏర్పరచిన కర్మమార్గంలో ప్రయాణిస్తూ కర్మచేయుట ద్వారా వచ్చిన జ్ఞానాన్ని జీవితంలో ఉపయోగించు కోవడం ప్రారంభిస్తాడు.

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, భవ్యసమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు డా॥ ఎం. శ్రీరామకృష్ణగారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద **స్వర్ణయుగము.**

**స్వర్ణయుగము** చందా వివరములు:
6 నెలలకు - రూ. 60 (2 ప్రత్యేక పుస్తకాలతో)
సంవత్సరానికి - రూ. 120 (4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా ☎ 24650
పి. సీతారాముడు
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్, నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202. ప॥గో॥జిల్లా.



# స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారములు,

ఈ సమస్త విశ్వము ఇంత ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతూ ఉండటానికి కారణం భక్తులు భగవంతుడు అంటే సైంటిస్టులు శక్తి అంటున్నారు. ప్రతి గ్రహము వాటి వాటి నియమిత కక్ష్యల్లో తిరుగుతూ ఇంత యోజనాబద్ధంగా సృష్టి ముందుకు వెళ్ళటానికి కారణమైన ఆ అసలైన శక్తి ఏమిటో సైంటిస్ట్‌లకి ఇంతవరకు అంతుబట్టక పోయినప్పటికి భగవద్దర్శనము పొందిన అనేక మంది భక్తులు మనకు ప్రతీ కాలంలోను కనిపిస్తూనే ఉన్నారు.

అనేక జన్మల కఠోర సాధనా ఫలితంగా సంభవం అవుతున్న ఆ విశ్వపరిపాలనా చేతనత్వముయొక్క, ఆ అఖండ మండలాకారమైన గురుసత్తా యొక్క దర్శనము, అనుభూతి విచిత్ర పరిస్థితుల్లో చాలా తక్కువ సమయంలో ఈ 2000వ సంవత్సరము వరకూ ఉన్న యుగసంధి కాలములో జరుగుతుందని మాష్టారు, డా॥ యమ్. శ్రీరామకృష్ణగారు పదే పదే నొక్కి చెప్పడాన్ని గమనించి ఉంటారు.

24 కోట్ల సంవత్సరాల తర్వాత మాత్రమే మరలా వచ్చే ఈ అరుదైన యుగసంధి కాలములో సప్తఋషుల యొక్క అనుగ్రహం, దర్శనంతో భగవద్దర్శనం పొందటానికి తగిన మానసిక స్థితిని తెచ్చుకోవటానికి అవసరమైన నిరంతర గురు సాన్నిధ్య అనుభూతిని మరియు శారీరక, మానసిక మౌనాన్ని సాధించటానికి గాను ప్రతినెల 1 నుండి 9 వరకు, 11 నుండి 19 వరకు, 21 నుండి 29 వరకు మాష్టారు ( సుకృతవిల్లా, గుంటూరు) ఇంటివద్ద **నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరము జరుగుతోంది.** నూతనంగా ఏర్పడిన ఆశ్రమాలలో నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబి రములు ఏర్పాటు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

సుకృతవిల్లాలో జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములో పాల్గొన దల్చుకున్నవారు ఒక వారం ముందుగా శ్రీ వై. పి. రామసుబ్బయ్య, 3-18-22, పాత పట్టాభిపురం, 3వ లైను, గుంటూరు- 522 006 ఫోన్ నెం. (0863) 353164 వారికి తెలియజేసి పైన యివ్వబడిన తారీఖులలో పాల్గొన వచ్చును.

అనుగ్రహ పీఠములలోను, ఇళ్ళవద్ద మౌనానికి ప్రాముఖ్యత నిస్తూ, ఈ దిగువ టైమ్‌టేబుల్ పాటిస్తూ ఈ శిబిరములు ఏర్పాటు చేసుకొనవచ్చును.

**నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరము**

| | | |
|---|---|---|
| 4-30 AM | | : ఆత్మబోధ |
| 4-45 AM | 6-00 AM | : స్థలప్రదక్షిణ, సూర్యనమస్కారములు, ఆసనాలు |
| 6-30 AM | 8-00 AM | : జపం, యజ్ఞం, ప్రభాత హారతి |
| 9-00 AM | 1-00 PM | : స్వాధ్యాయం |
| 3-00 PM | 5-00 PM | : స్వాధ్యాయం |
| 5-00 PM | 5-30 PM | : దత్త ప్రదక్షణాలు |
| 6-30 PM | 8-00 PM | : జపం, యజ్ఞం మరియు సాయంహారతి |
| 9-00 PM | 10-30 PM | : స్వాధ్యాయం, తత్వబోధ |

(సాధకుడి యొక్క బాహ్య పరిస్థితులు, పూజలు, తపస్సులకి ఋషులు ప్రాధాన్యమివ్వరు. సాధకుడి మానసికస్థితికే అధిక ప్రాధాన్యమిస్తారు. చంద్రగుప్తుడ్ని అంతమొందించటానికి శతవిధాలా ప్రయత్నించిన రాక్షసమంత్రిని తిరిగి చంద్రగుప్తుడికే ప్రధానమంత్రిగా నియమించడంలో చాణుక్యుని అంతర్యం ఏ విధంగా గ్రహించగలం? బాధ్యతల్ని పరిపూర్ణంగా

### మానవజాతి ఉద్ధరణకై ఋషుల స్వీకారం

## సప్తఋషుల కార్యకమాల్ని గుర్తించండి

నిర్వర్తిస్తూ 2000వరకు అద్భుతరీతిలో వివిధ రూపాలలో, వ్యక్తుల్లో వారి అవతరణ ద్వారా జరిగే ఋషుల కార్యకలాపాలను సాధకులు నిరంతర జాగరూకతతో గమనించాల్సి ఉంది.

---

21.7.98 న సుకృతవిల్లా (మాష్టారి నివాసం) గుంటూరులో జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములో మాష్టారు యిచ్చిన ఉపన్యాసము..........

ఓం..............ఓం............ఓం...........

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మైశ్రీ గురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదినే
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

భారతీయ ఆధ్యాత్మికత గురించి మాట్లాడుతోన్నప్పుడు మీకు ఒక శుభవార్త ఏంటీ అంటే చాలా మంది ఋషులు మన ప్రపోజల్స్ అంటే మీ సాధనకి వాళ్ళ యాక్సెప్టెన్స్ (అంగీకారం) యిచ్చారు. అంటే మీరు ఖచ్చితంగా మీ సాదనలో చాలా తీవ్రమైన కృషి చేస్తున్నారు. అందులో దీనికి సీలు వేసింది దూర్వాసుడు. ఆ బాస్ ముద్ర పడితే అదృష్టవంతులు మీరు. మీకు అది ఒక చాలా హేపీ న్యూస్. మానవజాతి మొత్తానికే. కీపిట్ అప్. (దీన్ని భద్రంగా ఉంచండి) ఇంతకంటే నేను చెప్పగలిగేది ఏముంది? ఇంక చేసుకుంటూ పోవడమే.

కాని ఇది చేసుకుంటూ పోతున్నప్పుడు మీరు ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకోండి. మీరు భౌతిక జగత్తులో ఏం చేస్తున్నారు అన్నదాని గురించి పట్టించుకోకండి. అది ఋషులకి అవసరం లేదు. వాళ్ళు అక్బర్ బాదుషా కావచ్చు. అడవిలో ఉంటున్నటువంటి తాన్‌సేన్ గురువు కావచ్చు, ఇద్దర్నీ ఒకేలాగ చూస్తారు వాళ్ళు. **మీ సాధన కనుక కరెక్టుగా ఉంటే మీరు భౌతిక జగత్తులో ఏ రోల్ ప్లే చేస్తున్నారు అన్నది ఇంపార్టెంట్ కాదు.** మేరానామ్ జోకర్ సినిమా మీలో చాలా మంది చూసుంటారు. మేరానామ్ జోకర్, రాజకపూర్‌ది చూశారు కదా! ప్రొడ్యూసర్, డైరెక్టర్, పెట్టుబడిదారుడు... అంతా ఆయనే. కాని అక్కడ ఏమవుతుంది, అతను ఒక ఎక్స్‌ట్రాకి సర్కస్ గుడారం దగ్గర వాచ్‌మెన్ ఉద్యోగం ఇచ్చాడు. తన సినిమాలో యాక్ట్ చేయడానికి కొంతమంది యాక్టర్స్‌ని రష్యా నుంచి ఆయనే పిలిపించుకున్నాడు. సినిమాలో వాళ్ళను చూడ్డానికి జనం ఎగబడ్డారు. ఆ ఎగబడిన జనంలో మా రాజ్‌కపూర్‌గారు కూడా ఉన్నారు. వాచ్‌మెన్ ఏం చేశాడు, తోసిపారేశాడు. కరెక్టుగా తోసి ఉండకపోతే అతను? ఆ రోల్ (పాత్ర) ఇంకొకడికి ఇచ్చేవాడు. "అమ్మో రాజ్‌కపూర్ గారు, మీరు నాకు ఆ రోల్ ఇచ్చారు. మీరు నాకు ఓ రోల్ యిచ్చారు కనక నేను మిమల్ని ఎలా తోస్తాను? మీరు నాకు అన్నదాత". (అనుంటే?)

ఎందుకు ఆ ఉదాహరణ యిచ్చానో అర్థం చేసుకోండి. మీలో చాలా మందికి ఒక విధమైనటువంటి దుర్భావన. మీలో అంటే మీకని కాదు, మన సాదకులు అందరిలోకి కూడ ఒక దుర్భావన ఉంది. ఏంటా ప్రబలి పోయిన దుర్భావన? మీరు జపం చేస్తేనో, యజ్ఞం చేస్తేనో మీరు ఆధ్మాతిక సాధనలో ఉన్నారు అని కాదు. ఆధ్యాత్మిక సాధనకి, పూజలకి, జపాలకి తపస్సుకి ఏ విధమైనటువంటి సంబంధము లేదు. సంబంధము ఉంటే రావణాసురుడు చాలా గొప్ప సాధకుడు అయ్యుండేవాడు, ఋషి అయ్యుండేవాడు కదా! అతనంత తపస్సు ఎవడు చేయగలడు? మనం ఈ మాత్రం ఎండకే, కాస్త ఉక్కపెడితేనే విసురుకోవాలా, గాలి కావాలా, ఫేను కావాలా. మాష్టారు చెప్పేది ఎలా వినేది. వినుగ్గా ఉంది అనుకుంటున్నాం. మరి రావణాసురుడు చేసిన ఘోర తపస్సులు ఎలాంటివి? సినిమాల్లో చూపించినవి చాలా తక్కువ. దేవతల వరకు ఆ మంటలు వ్యాపించాయి అంటే భౌతిక జగత్తులో రావణాసురుడి సాధనలో ఎంత మంట అతనికి వ్యాపించి ఉంటుందో ఊహించుకోండి. కాని అతన్ని ఋషి అనమే. రాక్షసుడు అంటాం. అర్థమైంది గదా! అంచేత నేను జపం చేసుకోలేదు మాష్టారు, పూజచేయలేదు మాష్టారు, సాధనలు చేసుకోలేదు మాష్టారు. ఉహు. అసలు మీరు రాంగ్‌ట్రాక్‌లో ఉన్నారు. ఆ ట్రాక్‌ని కరెక్ట చేసుకోండి.

ఇక్కడ మీరు చాలా సఫలీకృతం అయ్యారు. దూర్వాసుడు లాంటి వాడు మీకు ఓ.కె. ఇచ్చాడు అంటే నాకే ఆశ్చర్యం. నా శారీరక పరిస్థితికి కొంచెం ఆయన కూడ కారణం అనుకోండి. కాని అది మీకు సంబంధించింది కాదుగాని, ఆయనలాంటి వాడు మిమ్మల్ని ఓ.కే. చేశాడు అంటే అనేక జన్మల బంధం గూడా కావచ్చు. మా వాళ్ళని మార్కులు వేసేశాడేమో నాకు డౌటే. ఏదైనా మార్కులు మార్కులే కదా!

ద్వారపాలకుడు తోసేశాడని చెప్తున్నానే, ఆ రోల్ మీరు కరెక్ట్‌గా చేయగలిగారా. లేదా గమనించుకోండి అంతే. మీరు భౌతిక జగత్తులో ఎక్కడున్నారు? వాచ్‌మన్‌గా ఉంటే ఆ రోల్‌లో ప్రొడ్యూసర్‌ని అయినా తోసి పారేయ్యాల్సిందే కదా! అలాగే భార్యగా, భర్తగా, ఉద్యోగస్తునిగా, వ్యాపారస్తునిగ మీ రోల్ కరెక్ట్‌గా ప్లే చెయ్యాలి తప్ప నేను వ్యాపారస్తుడిగా ఉన్నాను కదా, నేను అధర్మము చెయ్యను అంటే కుదరదు. ఈనాటి దేశ కాల పరిస్థితుల్లో ఏది ధర్మమో; ఏది ప్రజాభిప్రాయమో అది ధర్మం. అశ్వర్థామ హతః అని ఎవడి చేత అనిపించాడు జగద్గురువు. అంటే నేను మిమ్మల్ని అబద్ధం చెప్పమని చెప్తున్నానా? కాదు. మీ భౌతిక జగత్తులో, మీ సోషల్ రియాక్షన్స్‌లో అబద్ధాలు చెప్పవలసి వస్తే హాయిగా చెప్పండి. మీ వ్యక్తిగత సాధనలో అబద్ధం చెప్పకండి. ఆ తేడా అర్థం చేసుకోండి. తేడా అర్థమైపోతే మీరు సాధనలో ఇంకా హుషారుగ ముందుకెళ్లిపోతారు. మీరు ఏంచేశారు, గాయత్రీ మంత్రజపం చేశారా, యజ్ఞాలు చేశారా అన్నది ముఖ్యం కాదు. మరి ఇక్కడ చేయిస్తున్నారు గదా మాష్టారు! ఎందుకు ఇక్కడ చేయిస్తున్నానో కారణం చెప్పాను మీకు. ఇక్కడ (సుకృతవిల్లా లేదా ఆశ్రమాలు) చెయ్యండి. ఇక్కడ ఇదే ముఖ్యం మీకు. దాని కోసమేగదా ఇక్కడకు వచ్చేది. కాని ఇక్కడ్నుంచి వెళ్ళగానే మీ బాధ్యతలు ముఖ్యము. ఇది సెకండరి. కాని ఆ భావన సెకండరీ కాదు. ఏ భావన? మౌనంగా ఉండటం.

కోరికలే వద్దు. బాధ్యతలే. దాని ఫలితం ఏమవుతుంది. మనుషులు హర్షిస్తారా, హర్షించరా, నా స్నేహితుడు నా గురించి ఏమనుకుంటాడో ఇవంతా మీకు వద్దు. చెయ్యవలసింది కరెక్ట్‌గా చెయ్యండి. మీ కెమిస్ట్రీ డిపార్టమెంట్‌లో మీ హెడ్ ఏం చెప్తే అది చేస్తావా అని నన్ను చాలా మంది అడుగుతూ ఉంటారు. కెమిస్ట్రీ డిపార్టమెంట్ వరకు చేస్తా. కెమిస్ట్రీ డిపార్టమెంట్ వరకే. అంతే తప్ప కెమిస్ట్రీ, హెడ్ కనక నా జీవితంలో కెళ్ళి నువ్వు ఇంకోటి ఏదో చెయ్యి అంటే చేయను కదా! ఆ గీతలు గీసుకోవటం నేర్చుకుంటే మీకు ఏ కష్టాలు రావు. ఇలా జీవిస్తే అసలు మీరు సాధకులు అని మీరు చెప్పేంతవరకు ఎవరికీ తెలీదు గూడ. మీరు అలా జీవించగలుగుతే అదీ నిజమైనటువంటి యోగసాధన. రాజవిద్య రాజగుహ్యం. ఒక రాజు తన రహస్యాన్ని ఎలా కాపాడుకుంటాడో మీరు సాధకులు అనేది అంత కాపాడుకోవాలి. అసలు మీరు వేషధారణలోనే సాధకులు అని చెప్పుకుంటున్నారాయె! ఎక్కడ మన భారతీయ ఆధ్యాత్మికత దెబ్బతిందో చెప్తున్నాను. 33 కోట్ల దేవతలు భారతదేశంలో నివసిస్తున్నారు అంటే, ఆనాటి కాలంలో ఆ జనాభా అంత. అంటే అందులో ఉన్నటువంటి ప్రతీ భారతదేశీయుడు కూడ సాధకుడే. వాడు ఏం చేస్తున్నాడు, వాడు పిలక పెట్టుకున్నాడా, పసుపు రంగు బట్టలు వేసుకున్నాడా, ఎర్ర రంగు బట్టలు వేసుకున్నాడా అని మీరేం అడగక్కర్లే. (అందరూ వాళ్ళ వాళ్ళ బాధ్యతల్ని నెరవెరుస్తూనే సాధకులుగా ఉండేవారు.)

ఆ బాధ్యత మీకు ఎవరిచ్చాడు, ప్రొడ్యూసర్ ఇచ్చారు. ఆ భగవంతుడు ఇచ్చిన బాధ్యతేగ! మన ఇష్టానుసారం వచ్చుంటే అసలు మనమెవరం ఇక్కడ కొచ్చుండే వాళ్ళం గాదు. నేను మాత్రం ఖచ్చితంగా ఏ బిర్లాకో ఎవడికో మునిమనవడుగ పుట్టుండే వాడ్ని. మళ్ళా మనవడు అలా పుడితే కొన్ని బాధ్యతలు నెత్తిమీద పడతాయి. నా చేతిలో గూడ ఏం లేదు. ఎందుకు చెప్పాను, బాధ్యతలు మనము నెత్తిన వేసుకున్నవి కాదు. మనము నెత్తిన వేసుకున్నవి కాదు కనక ఆ ఒకే ఒక చేతనత్వము, దాని మీరు భగవంతుడు అనండి, గురువు అనండి, దేవత అనండి, కాళికా మాత అనండి, క్రైస్ట్ అనండి, మహమ్మద్ అనండి, మీరు ఏదైనా పేరుతో పిల్చుకోండి. నాకు ఏ భగవంతుడి పేరు అక్కర్లేదు, ప్రకృతి అనుకుంటాను అనుకున్నా అది ఒకటే ఉంది, ఒకే శక్తి ఉంది. ఈ జగత్తునంతా నడిపిస్తోన్నటువంటి శక్తి ఒకటే ఉంది. ఆ శక్తి మీకు ఆ బాధ్యతలు యిచ్చింది

కనక ఆ బాధ్యతను చాలా ఆనందంగ స్వీకరించండి.

సినిమాల్లో ఓ విలన్‌రోల్ ఇస్తే మీరు తీసుకుంటారా, తీసుకోరా? ఎంత ఆనందంగా తీసుకుంటామో! విలన్‌రోల్ అని మానేస్తామా ఏంటి? మరి బయట మీకు దేవుడు విలన్‌రోల్ ఇచ్చాడే అనుకోండి, మీ రోల్ అది. ఇన్విజిలేటర్‌గా ఉన్నాను, ఏం చేస్తా, విలన్ రోలేగా! నేనే వాళ్ళకి పాఠాలు చెప్పాను. నాయనా ఈ పరీక్షలో ఇది చాలా ఇంపార్టెంట్ క్వెచ్చను, ఇది వస్తుందేమో చదువుకోండి అని నేనేగా చెప్పాను. పరీక్షలో ఆ ప్రశ్న వచ్చింది. నేనే ఇన్విజిలేటర్‌గా ఉన్నాను. మరి నేను చెప్పాలా, వద్దా వాడికి? కూడదు కదా! మరి మా ప్రిన్స్‌పాల్ చెప్పమంటే? చెప్తాను. ఎంచేత, నేను చెప్పాలా, చెప్పకూడదా అన్న బాధ్యత ప్రిన్స్‌పాల్‌ది, నాది కాదు. ఆ దేశ, కాల పరిస్థితుల్ని అర్థం చేసుకోండి. లేకపోతే మునిగిపోతారు, ముక్క ముక్కలై పోతారు. అర్థమైందా పాయింటు. ధర్మరాజుకి కృష్ణుడు చెప్పింది కూడ అదే. శిఖండి ద్వారా చెప్పింది కూడ అదే. లేకపోతే మీరు సాధన ఏం చేస్తారు? ఇంక ఫినిష్, అక్కడే ఆగిపోతావు నువ్వు. నిన్ను ఉద్యోగం సమానంగా చెయ్యనివ్వడు, నిన్ను చుట్టు ప్రక్కలకు రానివ్వడు. నీకు తిండి ఉండదు. సమాజంలో గుర్తింపు ఉండదు. ఏమీ ఉండదు. కాని ప్రిన్స్‌పాల్ నీకు సహకరించాడనుకో అప్పుడు? స్టూడెంట్‌కి భయపడి మాత్రం కాపీ కొట్టనివ్వం. బాధ్యత ఎలా నిర్వర్తించుకోవాలనే తేడా అర్థమైందా? ఆ తేడాని మీ నిత్యజీవితంలో ఉపయోగించుకోండి. అవగాహన వచ్చింది కదా! ఇలాగే రకరకాలుగా మనం చర్చించుకుందాం. ఎంచేతంటే అది ఎప్పుడూ కన్‌ఫ్యూజనే.

మాష్టారు, నాకిక్కడికి రావాలనుంటుంది, అదే టైమ్‌లో నాకు పనిపడింది. ఆ పని ఎంత ఇంపార్టెంటు అనే గీత గీసుకోండి. చిన్న అబద్ధం చెప్పి ఆ పని తప్పించుకోవచ్చు అనుకుంటే తప్పించేసుకోండి. నో ప్రోబ్లెమ్! హాయిగా తప్పించుకుని వచ్చేయండి . కాని నిజంగా ఆ బాధ్యత మీది, ఏదో మంచం మీదున్నటువంటి ఒక ముసలావిడకో ఎవరికో తిండిపెట్టాలి అంటే, దాన్ని వదిలేసి మీరు ఇక్కడకు వస్తే అది తప్పేగా మరి. **అంచేత ఏది పాటించవలసినటు వంటి బాధ్యత,** ఏది అంతగా పాటించ కూడనటువంటి బాధ్యత మీరు నిర్ణయించుకో గలుగుతున్నారు అనేదే ఈనాడు మీకు నేను మొట్టమొదట యిచ్చినటువంటి దూర్వాసులుంగారి సందేశం. యూ ఆర్ ఓ.కె. నాట్ ఓన్లీ ఓ.కె. యూ ఆర్ రన్నింగ్. (మీరు అర్థమైతే. అర్థమైతే మాత్రమేం కాదు, ముందంజలో ఉన్నారు.) కొంచెం ఇప్పుడే బిగదీసుకోవాలి. ఎందుకంటే తెలుసా, యోగసాధనలో ఒక తీవ్ర మైనటువంటి అర్థంకి ఏంటీ అంటే మొదట ఉన్నటువంటి తీవ్రత తరవాత ఉండదు. మంత్రజపం మొదలెడతాం, గాయత్రీ మంత్రజపం. మిగతా వాళ్ళ అనుభూతి నాకు తెలీదు కాని, మొదట 20 రోజుల్లో, నెల రోజుల్లో ఆహా! ఎంత అద్భుతమైనటువంటి మంత్రాన్ని జపం చేస్తున్నాను నేను, ఎంత అద్భుతమైనటు వంటి గురువు నాకు ఈ మంత్రదీక్ష ఇచ్చాడు, ఒకానొకప్పుడు విశ్వామిత్రుడు, వశిష్ఠుడు లాంటి మహనీయులు జపం చేసినటువంటి మంత్రాన్ని ఈనాడు నేను ఉచ్చరించగలుగు తున్నాను కదా అనుకునేవాణ్ణి. ఇప్పుడో,వీళ్ళెవరూ గుర్తు రావటంలే నాకు. గాయత్రీమంత్రం చేస్తూ ఉంటే ఈ మహనీయులెవరూ గుర్తురావటం లేదు. ఏమయింది, క్వాలిటీపోయింది. ఆ క్వాలిటీని పోగొట్టుకోకండి. నాకూ పోయింది అది. అది చాలా సహజం. దేనికి మీరు అలవాటు పడతారో దాని క్వాలిటీపోతుంది. అందుకని ఏం చేస్తా ఉంటాం, ప్రతి నెలకి, 15 రోజులకి సాధనలు మార్చేది. సాధనలో ఏం లేదు. విధానం ఏంటి, మౌనంలో ఉన్నటువంటి ఆ సర్వాంతర్యామిని పట్టుకోవడమే కదా! కాని సాధన ఎందుకు మారుస్తాం అంటే అందుకు మారుస్తాం. మళ్ళా క్రొత్తగా ఉండి ఓ క్రొత్త ఉత్సాహం వస్తుంది.

## మౌనమే ఆధారం

పరబ్రహ్మ చేతనత్వము మనలో ఆవిష్కరింపబడాలి అంటే, గురుస్థాయికి మనము ఎదగాలి అంటే, మనలో సర్వజ్ఞత్వము, సర్వవ్యాపకత్వము, సర్వ సమర్థత రావాలంటే కేవలము మౌనమే ఆధారము. అందుకే వేదాలు మౌనాన్నే పరబ్రహ్మతత్వముగా చెప్పాయి.



వంకాయకూర గురించి నేను ఎప్పుడూ చెప్తూ ఉంటాను కదా! సైకాలజిస్ట్ దగ్గరికి వెళ్ళి ఒకావిడ "మా ఆయన అస్సలు నమ్మదగిన వాడు కాదు సార్" అంది. ఎందుకు అంటే మొదట రోజు వంకాయకూర పెట్టాను. చాలా బావుంది అన్నాడు. రెండవరోజు వంకాయకూర పెట్టాను, తిన్నాడు. మూడవరోజు పెట్టాను, మొహం మాడ్చాడు. నాలుగవరోజు పెడితే అస్తమానూ ఇదే కూరా అని విసిరి కొట్టాడు. ఒకసారి బావున్నది రెండవసారి బావుండక పోవటం ఏంటి సార్, నా భర్తను నేను నమ్మలేను అంది.

మన మనస్సు కూడ అదే గాయత్రీ మంత్రమా అంటుంది. మనస్సు! దాన్ని మనం ఏం చేయలేం. దాని స్వభావాన్ని అర్థం చేసుకుని మన సాధనా విధానాన్ని మనం మార్చుకుంటూ ఉంటాం. కాని మీరేం చెయ్యాలి అంటే ఆ సాధనా విధానాలలో ఉన్నటువంటి ఏకత్వాన్ని గుర్తించండి.

ఇంక సాధనలు మారతాయి. మీలో చాలామంది ఫర్‌స్ట్ ఫస్ట్ వచ్చారు. మీలో కొంతమందికి అప్పుడే తొమ్మిది రోజులు దాటిపోయి ఉంటాయి. లేకపోతే దగ్గర పడి ఉంటారు. లేకపోతే వాళ్ళు కదలరు. వాళ్ళ స్కేల్ కరక్ట్. మన స్కేల్ తప్పు. అంటే అర్థం ఏంటి. ఇంక రకరకాల సాధనలు నేను మీకు ఇంక ఇండివిడ్యువల్‌గా చెప్పాల్సి వస్తుంది. మీ అభిరుచిని బట్టి, బౌతిక పరిస్థితిని బట్టి సాధనలు మారతాయి. అందులో అక్కడ ఎక్కువ, తక్కువ అనేం కాదు ఒకే కాలేజీలో కామర్స్ చదవటానికి వెళ్తారు. సైన్సు చదవటానికి వెళ్తారు. ఇద్దరికీ డిగ్రీలు వస్తాయి. గ్రాడ్యుయేట్‌లు ఫలానా పోస్టుకి దరఖాస్తు పెట్టుకోవటానికి అర్హత ఉంది అంటే ఇటు బి.కాం. వాడు పెట్టుకోవచ్చు. అటు బి.యస్‌సి. వాడు పెట్టుకోవచ్చు, బి.యే.వాడు పెట్టుకోవచ్చు. అంచేత ఖచ్చితంగా అతి త్వరలో సాధనలు మారొచ్చు మీకు శుభవార్త అని ఇందాక చెప్పాను కదా! కాని ఆ మార్పులు వ్యక్తిగతంగానే ఉంటాయి. చాలా వ్యక్తిగతంగా ఉంటాయి. ఖచ్చితంగా గోపనీయత మీద, గోపనీయత అనే శబ్దం మీకు అర్థం అవుతోంది గదా! ఎంత రహస్యంగా మీరు వాటిని చేయగలిగితే అంతగా అవి ఫలితాన్నిస్తాయి. ఎంచేతంటే అవి నా ద్వారా మీకు ఇవ్వ బడవు. ఋషుల ద్వారానే ఇవ్వబడతాయి. అది ఎవరి ద్వారా మీకు వస్తోందో ఆ తేడా మీకు తెలుస్తుంది. మీకు కొంచెం అనుభవం ఉంటే ఆ ఋషుల్ని గూడ గుర్తించవచ్చు. దానికి నా బాధ్యతగా ముందునేను అది మీకు అందజేసేముందు ఏడుగురు ఋషులు గురించి గూడా చాలా స్పష్టంగా అవగాహన ఇస్తాను.

క్లాస్ జరుగుతోన్నప్పుడు మీకు లెక్చరర్ ఇట్టా చెప్పిస్తే క్లాసులో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఉంటారు, లేకపోతే జె.బి. శాస్త్రిగారు ఉంటారు, సాంబశివరావు ఉంటాడు అని చెప్పాననుకోండి, "ఇదిగో ఇలా ఉంటే ఆయన హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్. కాస్త జాగ్రత్త! ఇదిగో ఇలా ఉంటే ఆయన జె.బి. శాస్త్రిగారు,మీరు ఫ్రీగా అసలు కారణం ఏమీ లేదు, ఉత్తినే కెలవు పెట్టాడు అని చెప్పెయ్యొచ్చు. ఇంకోడు ఎవడో ఉన్నాడను కోండి,అసలు ఏమీ మాట్లాడకండి.మౌనంగా ఇచ్చేయండి" అని మీకు గుర్తింపులు గూడా చెప్తాను. మీరెప్పుడు ఆ ముగ్గుర్ని చూళ్ళేదు గదా, మరెలా గుర్తుపడతారు? అదే విధంగా ఈ ఏడుగురు ఋషుల్ని గూడా గుర్తుపట్టటానికి వీలుగా వాళ్ళ గురించి మీకు అవగాహన యివ్వటానికి నేను ప్రయత్నం చేస్తాను. ఆ ప్రయత్నం మొదలెట్టగానే మీలో చాలా మంది ఈ సాధనలో తీవ్రత తెచ్చుకోవాలి. తీవ్రత, అది అర్థం చేసుకోండి. తీవ్రతకి గంటలు గంటలు గాయత్రీ జపం చేసినా ఎంత అద్భుతంగా మౌనం పాటించగలిగాను? కాని చూసుకోండి,ఆ టైమ్ వస్తుంది. మీకు ముందే ఎందుకు చెప్పేస్తున్నానంటే ఆ తరవాత చెప్పటానికి ఫ్రీ టైము ఉండలేని స్థితిలో అప్పుడు నేను ఉండవచ్చు, చెప్పేసి వెళ్ళిపోవచ్చు. రకరకాల మంది ఇక్కడ కొచ్చి మీకు చెప్పవచ్చు. ఎవరొస్తారో, ఎప్పుడొస్తారో, ఏం వస్తారో మీకు తెలీదు. ఎవడొచ్చాడో వాళ్ళని మీరు గుర్తించగలగాలి. వాడు సఫారి డ్రస్సు వేసుకు రావచ్చు, పిచ్చి వేషం వేసుకురావచ్చు. కాని ఖచ్చితంగా ఆ ఏడుగురు ఋషుల్లో ఎవడో ఒకడై ఉంటాడు. కాని అతను ఇక్కడే ఉంటాడా? వాళ్ళు సర్వత్రా వ్యాపించి ఉంటారు. అది అర్థం చేసుకోండి.

ఓ అద్భుతమైనటు వంటి ప్రయోగం ఇక్కడ జరుగుతోంది. ఆ అద్భుతమైనటువంటి ప్రయోగంలో మీకు తెలియకుండా మీరు భాగస్వాములవుతున్నారు. కాని అర్హత ఉండి మాత్రమే అని మాత్రం అర్థం చేసుకోండి. చాలా మంది రావచ్చుగా, ఇక్కడేం మనం తలుపు వేశామా? ఎవరైనా రావద్దు అన్నామా? ఎందుకు కొంత మందే వచ్చారు? వాళ్ళ వాళ్ళ అదృష్టాలు! అంచేత రానివాళ్ళ గురించి వాళ్ళు దురదృష్ట వంతులా అని మీరు చింతించకండి, క్రింద పడతారు. మీ అదృష్టాన్ని గుర్తుంచుకోండి అంతే. వాళ్ళ

దురదృష్టం గురించి వాళ్ళని ఆలోచించుకోనివ్వండి. దురదృష్టమో, అదృష్టమో ఎవడు చెప్పగలడు.అది వాళ్ళ జీవితోద్దేశ్యం మీద ఆధారపడి ఉంటుంది. ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టైమ్‌కి అందుకోలేకపోతే దురదృష్టం ఎవడి కవుతుంది? ఇంజనీర్ అవ్వాలి అనుకుని ప్రిపేర్ అయిన వాడికి. అసలు ఇంజనీర్ అవ్వాలి అనుకోకుండా ఏ కామర్స్ చదువుతున్నాడు అనుకోండి. 'ఏంటట,డేట్ వెళ్ళిపోతే ఏంటట, ఎసెన్స్ కాకపోతే ఏంటట, పేపర్ లీక్ అవుతే ఏంటట, లీక్ కాకపోతే ఏంటట?' అంచేత ఆ మానసికస్థితి చాలా జాగ్రత్తగా ఉంచుకోండి, పవిత్రంగా ఉంచుకోండి. ఇతరుల గురించి, కుటుంబ సభ్యులయినా కూడా నో కమెంట్స్.

"వాళ్ళు కూడ మంచి మార్గంలోకి రావాలి అని నేను కోరుకుంటున్నాను." నీకు తెలుసా ఏది మంచి మార్గమో. తెలుస్తే ఇలా ఉంటామా? ఇదే మంచి మార్గం అని తెలుస్తే ఏం చేసి ఉండేవాళ్ళం? ఈ అవధూత లందరూ ఏం చేశారు? ఏం చేశారు వాళ్ళు? రప్ అని అన్నీ వదిలేసి ఆ క్షణం నుంచి మారిపోయారు. మరి మనం మార గలుగుతున్నామా? మారొచ్చు. నేను మళ్ళీ మళ్ళీ వార్నింగ్ ఇన్తున్నాను. ఈ సాధనలు జరుగుతోన్న కాలంలో అలా మారాలి అనిపించొచ్చు మీకు మారవచ్చు. మారాలి అని అనిపిస్తే, అలాంటప్పుడు ఖచ్చితంగా నా దగ్గరకి ఎక్కడున్నా పరిగెట్టుకుని వచ్చేయండి.

ఇంటిని వదిలే ప్రసక్తేలేదు, బాధ్యతల్ని వదిలే ప్రసక్తే లేదు. ఎక్కడున్న వాళ్ళం అక్కడే ఆ ఋషులకి ఆలంబనగా ఈ 2000 వరకు ప్రకృతిలో మనం నిలబడి ఉంటాం. ఇంకో చోటుకి వెళ్ళే వాళ్ళెందుకు మనం? మనం గూడ అడవిలోకి పోయాం అనుకోండి, అడవులు వదలి వాళ్ళు ఇక్కడకు వస్తుంటే నేను అడవికి పోతాను అంటే ఇంక మీకు సాధన ఏం అర్థమైంది? ఇవాళ చెప్తోన్న భావాలు అర్థం చేసుకోండి. టేప్‌ని మళ్ళీ మళ్ళీ వినండి. చాలా ముఖ్యమైనటువంటి విషయాలు, ముఖ్యంగా ఈ ఏడుగురు ఋషులు ఏ ఏ పొలిటీషియన్స్ మీద, ఏ వ్యాపారవేత్త మీద, ఏ ఏ యాక్టరు మీద, సినిమా అభినేతల మీద, ఏ ఏ మున్సిపల్ కౌన్సిలర్ మీద, ఏ కూలీ మీద, ఏ రిక్షా తొక్కేవాడి మీద వాళ్ళ ప్రభావాన్ని చూపిస్తున్నారో మీరు గుర్తించగలగాలి. ఎంచేత? సూర్యుడు ఒక్కడే కాని, అతని కిరణాలు ఎన్ని కోట్ల మంది మనుష్యుల మీద పడుతున్నాయి, మనుష్యుల మీద. ఇంకా చెట్లు చేమలు, జంతువులు వాటిని మర్చిపోండి మీరు. సూర్యుడు ఒక్కడే కదా! అలాగే ఆ ఒకే ఋషి అందరి మీద తన వెలుగుని ప్రసరింపజేస్తూ ఉండి ఉండవచ్చు. మీరు ఆ వెలుతురుని గుర్తించగలగాలి. ఖచ్చితంగా మీరు గుర్తించగలుగుతారు. దానికి తగినటువంటి బ్యాక్‌గ్రౌండ్ తయారు చెయటానికే నేను ఈ మూడు రోజులు సెలవు పెట్టి కూర్చున్నాను. కాని మీ మౌనంలో ఇంకాస్త తీవ్రత కావాలి. ఓ.కె. అసలు ఈ తీవ్రత లేకపోతే ఈ శుభవార్త చెప్పే స్థితే ఉండేది కాదు గదా! కానీ ఇంక అది సరిపోదు.

చాలా మంది చాలా రకాలైనటువంటి డౌట్స్ వ్యక్తపరుస్తూ ఉంటారు. కొంతమంది పరీక్షలు వ్రాయాలి. కొందరు పెళ్ళిళ్ళు కావలసిన వాళ్ళుంటారు. కొందరు ఇప్పుడే పెళ్ళయిన వాళ్ళుంటారు. వాళ్ళు మరి ఈ కాలంలో పిల్లలు పుట్టవచ్చా, పుట్టకూడదా మాస్టారు? దీనికి ఏం జవాబు చెప్తారు మీరు? దానికీ దీనికీ సంబంధం లేదని ముందేచెప్తా నేను. అది అదే, ఇది ఇదే. మీరు ఏమి చేసినా దీని కసలు సంబంధమే లేదు. మీ మానసికస్థితి ఎలా ఉంది అనేది ఇంపార్టెంట్ తప్ప మీరు పెళ్ళి చేసుకున్నారా లేదా, పిల్లల్ని కంటున్నారా లేదా, డబ్బు తెచ్చుకుంటున్నారా లేదా, స్వీట్స్ తింటున్నారా, చేదు తింటున్నారా, కామన్‌సెన్సు ఉపయోగించుకోండి అంతే అక్కడ. ఏ డెసిషన్ తీసుకోవాలి

### మౌనము ఒక ప్రక్రియస్థితి

మౌనం పాటించమంటే మాట్లాడకుండా ఉండటం మాత్రమే కాదు. వెనకాల కూర్చున్న వాళ్ళతో మాట్లాడుతూ స్కూటర్ నడుపుతూ ఉన్నప్పుడు సడన్‌గా ఏదైనా అడ్డువస్తే బ్రేక్ వేసేటప్పుడు ఏ మానసిక స్థితిలో ఉంటామో అలాంటి మౌనం పాటించాలి. అటువంటి డైనమిక్ మౌనం కావాలి.



అన్న దాంట్లో ఫుల్ కామన్‌సెన్సు తప్ప, మీరు భౌతికజగత్తులో ఏమి చేసినా పర్వాలేదు. ముసలితాతని శిఖండిని అడ్డుపెట్టుకుని బాణాలతో కూల్చి వేయడం ఏం న్యాయం? చేశాడుగా! కామన్‌సెన్స్. ఆ ఋషులు మనకి ఏ విధమైనటువంటి గైడెన్స్ ఇన్తున్నారో దాన్ని గమనించాలి, అందుకని చెప్తున్నాను. ఎవరు మీకు ఆ గైడెన్స్ ఇన్తున్నారో దాన్ని గుర్తించగలగాలి. నేను యివ్వాలి అని రూలేం లేదు. నా ద్వారా కూడా చాలా ఎక్కువ రావచ్చు ఎంచేతంటే అలవాటు పడ్డ ప్రాణులం కనక. అంత కంటే ఇంక ఏం లేదు. నేనే చెప్తే మీకు ఇంకా సులభంగా అర్థమవుతుంది. నా కంటే బాగా చెప్పినా ఇంకోళ్ళు చెప్తే మీకు అంత సులభంగా అర్థం కాకపోవచ్చు. కాని ఇంక తప్పదు. ఈ సీటుని నేను ఖాళీ చెయ్యాల్సిందే. మహానుభావులు, విజిటింగ్ ప్రొఫెసర్లు, విజిటింగ్ వేసేదారా? అందుకని ఇక్కడున్నప్పుడు గురువుల చరిత్ర మళ్ళీ మళ్ళీ చదవండి. ఇక్కడున్నప్పుడు. ఎందుకంటే ఇక్కడున్నప్పుడు మీకు వచ్చిన అవగాహన ఖచ్చితంగా ఎక్కడారాదు. ఇక్కడ అంటే నా ఉద్దేశ్యం ఆశ్రమాలలో, మన ఆశ్రమాలలోనే. ఎంచేతంటే అక్కడ మాత్రమే ప్రస్తుతము వాళ్ళు తమ శక్తిపుంజాలను ప్రసరింపజేస్తున్నారు. ఎక్కడో అక్కడ మొదలెట్టాలి గదా! బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ నైరుతి నుంచి మొదలెడతాం. ఎప్పుడో విశ్వం అంతా వ్యాపిస్తుంది. అందులో డౌటేం లేదు.

ఎక్కడో మనం బీజాలు వేసుకున్నాం. స్టార్టింగ్ పాయింట్స్ వేశాం. అక్కడ ఆ శక్తి ప్రసరిస్తుంది. అంచేత ఆశ్రమాలలో ఈ నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి శిబిరాలు ఎక్కడెక్కడ జరుగుతున్నాయో, ఆశ్రమాలలో జరగటం లేదు మాస్టారు! అనుగ్రహ పీఠాలలో జరుగుతూ ఉంటే ఓ.కే. ఇళ్ళల్లో జరిగితే ఇలాంటి వాతావరణం నిర్మించుకోగలగాలి. అభ్యంతరం ఏం లేదు. అంటే కుటీరాలు వేయమని నేను చెప్పటం లేదు. నేను ముందే చెప్పా, భౌతికజగత్తులో మీరు ఏం చేసినా నాకు అభ్యంతరం లేదు. పార్కు ఉంది, ఆ పార్కులో మీరు ఒక స్థలాన్ని, కూర్చోవటానికి

### ఋషుల్ని గుర్తించడమెలా?

సప్తఋషులు భూమిపై అవతరించారు. అందులో ఏమీ వంటి అనుమానమూ లేదు. కాని ఆ ఋషుల్ని మనం ఎలా దర్శించగలరి? ఎలా గుర్తించగలం?

బయో కెమిస్ట్రీలో నోబుల్‌ప్రైజ్ వచ్చిన "ఖొరానా" అనే శాస్త్రవేత్త క్రిందటి సంవత్సరం హైదరాబాద్ వచ్చాడు. ఆయన హైదరాబాద్ వస్తున్నట్టు ఎవరికి తెలుస్తుంది? ఆయన్ని కలవటానికి ఎవరు ప్రయత్నిస్తారు? బయో కెమిస్ట్రీ రంగంలో ఉండి, ఆయన్ని కలవటానికి తగిన బయో కెమిస్ట్రీ పరిజ్ఞానం ఉన్నవాళ్ళు ఆయన్ని కలుసుకుంటారు.

ఋషులయొక్క ఆవేదన ఏమిటంటే "ప్రపంచమంతా ఒకే కుటుంబం"అనే పరిస్థితుల్ని తీసుకురావటం. ఈ భావన ఉన్నవాళ్ళు మాత్రమే ఋషుల్ని, ఋషుల కార్యకలాపాలను దర్శించగలరు.

## మహాత్ముల మౌనం

మౌనంగా ఉండేవారు కనుక మునులు అనేవారు. హిమాలయాలలో ముగ్గురు మహాత్ములు ధ్యానంలో కూర్చున్నారు. అందులో ఒకాయన కళ్ళు తెరచి చూస్తే ప్రకృతి ఎంతో రమణీయంగా కన్పించింది. ఆయన "ఆహా! ప్రకృతి ఎంత అందంగా ఉంది!" అన్నారు. ఇది జరిగిన 500 సంవత్సరాలకు రెండవ మహాత్ముడు కళ్ళు తెరచి "అవును, ఎంత అందంగా ఉందో!" అన్నారు. ఇంకొక 500 సంవత్సరాలు గడిచిన తర్వాత మూడవ మహాత్ముడు కళ్ళు తెరచి అయితే "ఏమిటిట?" అన్నారు.

సరిపోయేది కేటాయించుకున్నా నాకు అభ్యంతరం లే, ఋషులకీ అభ్యంతరం లేదు. వాళ్ళు ఎక్కడికయినా రాగలరు, మీరు ఎక్కడున్నా, మిమ్మల్ని ఆ అనుభూతికి లోను చేయగలరు. మీరు మౌనంగా ఉండగలగాలి అంతే. పార్కులో అంత ఈజీగా మౌనంగా ఉండలేరు. అంతకంటే ఏం లేదు. అంచేత మళ్ళా ఇంత కుటీరాలు వేసుకోవాలా, ఆ కుటీరాల సైజు ఎంత మాస్టారు అంటే ఇంతసేపు నేను మీకు చెప్పింది వేస్టయిపోయింది. ఆ కామన్‌సెన్స్ రావాలి.

ఎంచేతంటే చాలా త్వరలో మిమ్మల్ని పరివ్రాజకులుగా మారుస్తాను. అంటే డ్రస్ మారుస్తామా, గుండు గీయిస్తారా మాస్టారు? అది మన పద్ధతే కాదు అని చెప్పానుగదా! ఋషుల పద్ధతి అసలు అది కానేకాదు. ట్రాన్స్‌ఫర్ రావచ్చు, ప్రమోషన్ రావచ్చు. ఖచ్చితంగా ఇంతకంటే సుఖమైన పరిస్థితుల్లో మీరుంటారు. అది మాత్రం గుర్తుంచుకోండి. గవర్నమెంటు పనిమీద వెళ్తోన్నప్పుడు, మీ స్వంత డబ్బుల్తో వెళ్తోన్నప్పుడు భోగాలలో తేడా రాదూ? ఆ తేడా ఉంటుంది. ఋషుల కార్యక్రమాల కోసం మిమ్మల్ని ఎక్కడికయినా వాళ్ళు మారుస్తే హాయిగా మారిపోండి. ఖచ్చితంగా అది ఇక్కడ కంటే ఇప్పుడున్న పరిస్థితుల కంటే హాయిగా ఉంటుంది. ఏదైనా జరిగిపోవచ్చు, ఎప్పుడు ఎక్కడ ఏం జరుగుతుంది అన్నది ఏమీ చెప్పలేను నేను. కాని ఏం జరిగినా ఎవ్విరీథింగ్ ఈజ్ ఓ.కె. ప్రతిదాన్ని స్వీకరించేటటువంటి మనస్తత్వంలో ఉండండి. ఒక్కొక్కసారి కొన్ని పరిస్థితులు అనుకూలంగా ఉండవు. ఎండాకాలంలో నైనితాల్‌కి వెళ్ళాలి. వెళ్ళాక సుఖంగానే ఉంటుందికాని ట్రైన్ ప్రయాణం సుఖంగా ఉండదు. అలాగే ఒక్కొక్కసారి మీ జీవిత ఈ మధ్యకాలంలో కొన్ని రోజులు మీరు కొంచెం ఇబ్బంది పడొచ్చు, ట్రైన్ జర్నీ. వెళ్ళేది నైనితాల్. ఎండాకాలంలో అక్కడ సుఖంగానే ఉంటారు. ఆ భావన, ఆ మానసికస్థితి అర్థమైంది గదా! అది మీరు నిరంతరం ఉంచుకోవటానికి ట్రై చేయండి. చాలా ఇంపార్టెంట్ అది.

ఈ మానసిక స్థితులు అన్నీ ఉంచుకుంటూ గురువుల చరిత్ర ఆశ్రమాలలో చదవండి అని చెప్తూ ఇదంతా చెప్తు కొస్తున్నాను నేను. కదా! ఎందుకు? షిర్డీసాయి-నానావళి. షిర్డీసాయి ఇలాగే కూర్చుని ఏదో మాట్లాడుతున్నారు , నానావళి వచ్చాడు. ఏమన్నాడు, గెటప్, ఫో అన్నాడు. ఏం చేశాడు, తను పోయి కూర్చున్నాడు. షిర్డీసాయి ఏం చేశాడు? షిర్డీసాయి శిష్యులు ఏమనుకున్నారు, ఏం సార్, వాడు అలా అంటే ఇదా? షిర్డీసాయి ఏం చెప్పాడు? షిర్డీసాయి చెప్పిన జవాబు మీకు తట్టగలగాలి. షిర్డీసాయి చెప్పాక కాదు. ఇంకోళ్ళు ఎవరో వచ్చి అదిరా అంతరార్థం, అందుకు అలా జరిగింది అని చెప్తే మీరు ఋషులకి ఉపయోగపడరు. గురువుల చరిత్ర చదవండి. మీకు అర్థం అవ్వాలి. నానావళి చేసినటువంటి ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్ లాంటివి ఈ 2000 సంవత్సరం ముందు గ్యారంటీగా మీ జీవితాల్లో కూడా అనేక సార్లు రీప్రొడ్యూస్ అవుతాయి. తప్పదుగదా, అదే గురువుల చరిత్ర. ఈ గురువులందరి వెనకాతల ఉన్నటువంటి ఋషులే మీ మీద కొత్తేని మిమ్మల్ని ఉపయోగించుకోవాలి అనుకుంటోన్నప్పుడు అదే మీ జీవితాల్లో గూడా జరుగుతుంది. అప్పుడు నానావళిలో ఉన్నటువంటి ఋషిని మీరు గుర్తించగలగాలి.

వాడెవడో, రోహిల్లా ఎవడో వస్తాడు. షిర్డీసాయితో కుస్తీపట్టు అంటాడు. షిర్డీసాయి సర్వసమర్థుడు అని మనకు తెలుసుగదా! ఆయనిలా అంటేనే ఫినిష్ వాడు మూలపడి పోతాడు. ఎవడో షిర్డీసాయిని పొడవటానికి వచ్చాడు గుర్తుందా, ఆయన కళ్ళల్లోకి చూసి ఆగిపోతాడు. అలాంటివాడు ఆ రోహిల్లాతో ఏమయ్యాడు? ఓడిపోయాడు. ఓడిపోయాక



ఏంచేశాడు. మళ్ళా ఆయన్ని తీసుకొచ్చి ఇక్కడ షిర్డీలో వదిలిందెవరు? రోహిల్లాయే.

మరి అలాంటి సంఘటన మీ జీవితాల్లో జరిగితే ఓడిపోవటానికి ఇష్టపడతారా? ఎప్పుడు ఇష్టపడగలరు, అక్కడ రోహిల్లాను చూస్తే ఎలాగూ ఇష్టపడం. నేనూ ఇష్టపడను. కాని అక్కడ గురువులని చూడగలిగితే, ఒక ఋషి వచ్చి మీ యొక్క సమర్పణని, మీ యొక్క ఆవేదనని టెస్ట్ చేస్తున్నాడు. అని చూడగలిగితే పరిగెత్తుకుంటూ వచ్చి ముందే ఓడిపోయాను అని ఒప్పేసుకుంటాం. ముందే ఓడిపోయానని వ్రాసిచ్చేస్తాను నాయినా, నీ వెంట వచ్చేస్తాను పద అంటాం గదా! మరి ఆ మానసికస్థితి మీరు ఆ గురువుల చరిత్ర చదువుకుని తెచ్చుకోవాలి. అది తెచ్చుకోనంత వరకు, ఏ ఋషి, ఏ మాస్టరు ఏం చేయలేడు. కాస్త కష్టపడండి.

ఏడుగురు గురువులు ఉన్నారు మనకి. సి.వి.వి., శాస్త్రి మహాశయ, రామకృష్ణ పరమహంస, షిర్డీసాయి, సత్యసాయి, అరవిందో, మా గురుదేవులు. మీ గురుదేవులు అనుకున్నా నాకేం అభ్యంతరం లే. అది ఇంక మీ ఇండివిడ్యువల్. గురుత్వం మాత్రం ఎవరిది. వాళ్ళదే. వీళ్ళు, ఇవి కాక ఇంకా చాలామంది అవధూతల గురించి నేను మీకు చెప్తా చెప్పాను. మూడురోజులు ఇంక ఇక్కడ మీరు ఉంటూ ఉంటారు కదా. ఇక్కడ కాకపోతే ఎక్కడైనా ఆశ్రమాలలోని శిబిరాలలో, వచ్చేవాళ్ళకు కాని, పోయే వాళ్ళకు కాని మీరిది చెప్పండి. ఈ లిస్ట్ ఇవ్వండి. ఈ గురువుల చరిత్ర కూలంకషంగా చదవండి. ఆ ఋషుల్ని ఎలా గుర్తించాలో నేను ఉదాహరణ యిచ్చాను గదా! నేను మీకు ఆ గుర్తులు చెప్తాను. ఇందాక చెప్పాను గదా, మీరు మా ఫ్రెండ్సుని ఎప్పుడూ చూసి ఉండకపోవచ్చు. లెటర్ ఇవ్వటానికి వెళ్తే చెప్పిన గుర్తులు బట్టి సులభంగా గుర్తించగలరు కదా! అలాగే ఆ ఏడుగురు ఋషులు ఈ ప్రకృతిలో ఎలాగ ప్రవర్తిస్తున్నారో, ఎక్కడెక్కడ ప్రవర్తిస్తున్నారో, ఓ రిక్షావాడుగా ఉండచ్చు.

ఏకనాథ్ మహరాజ్ పేరు విన్నారా ఎప్పుడైనా? ఏకనాథ్ మహరాజ్ అని మహారాష్ట్రలో ఒక భక్తుడు. జ్ఞానదేవుడి పేరు విన్నారా? భగవద్గీత మీద జ్ఞానేశ్వరి అనే కమెంటరీ వ్రాసినతను. ఆ జ్ఞానదేవుడికి ఏకనాథ్ మహరాజ్ సమకాలికుడు. ఈ ఏకనాథ్ మహరాజ్ గొప్ప కృష్ణ భక్తుడు. 14 సంవత్సరాలపాటు శ్రీకృష్ణుడు అతని ఇంట్లో బట్టలు ఉతికాడు. నీళ్ళు మోసాడు. మీ ఇంట్లో ఎవడు నీళ్ళు మోస్తున్నాడో? మీకు తెలీదు. ఈ ఉల్పన (గుంటూరు) రంగన్నబాబు గారని ఒక అద్భుత మైనటువంటి ఒక వీరఋషుల్లో సరిపోల్చదగినటువంటి వ్యక్తి నీళ్ళకావిడి మోసేవాడు. మీరు గుర్తించ గలగాలి కదా! అది గుర్తించటానికి ఏకనాథ్ మహారాజ్ లాంటి మహానుభావుడికి, మహా భక్తుడికి కుదర్లే. ఎంచేత? పూజలు చేస్తూ కూర్చున్నాడు. ప్రక్కనున్న కృష్ణుణ్ణి చూళ్ళేదు.

అందుకని నేను చెప్తున్నా, మీరు పూజలో అనకండి, యజ్ఞమో అనకండి. మహానుభావుల్నారా! కొంచెం నేను చెప్తోన్నటువంటి వాటిని గూడా గుర్తించండి. ఎవడు, ఏ ఋషి, ఏ రూపంలో ఈ ప్రపంచం మీద వ్యాపించ దల్చుకున్నాడో మీకు తెలీదు. ఓపెనింగ్స్ బట్టి కదా! ఓపెనింగ్స్ బట్టే అంతే. ఎవడూ ఏం చేయలేడు. ఋషులు ఏం చేయలేరు. మీరు

### ఋషుల దర్శనం - అనుగ్రహం

ఋషుల దర్శనం కావాలి అంటే, వివిధ వ్యక్తుల్లో వారి ప్రభావాన్ని మనం గుర్తించాలి అంటే వారికి తగినట్టుగ మన పరిస్థితుల్ని మార్చుకోవాలి. మనకు తగినట్టుగ వాళ్ళు మారరు. ఈనాడు ఋషులు మన వద్దకు రావటానికి అత్యుత పడుతున్నారు. కాని వాళ్ళను మనం రానివ్వాలి కదా! కశ్యప ఋషి ఏ యుగం వాడో.. ఆ యుగంలో ఆయన విషధర సర్పాల వల్ల మానవులకు హాని కలగకుండా ఉండటానికి తన తపస్సంతా ధారపోశాడు. అందుకే ఆయన్ని సప్తఋషుల్లో మొదటివాడిగ పేర్కొంటాం. ఆయన యొక్క అనుగ్రహం ఉంటే చుట్టూ ఉన్న పరిస్థితులు, సమాజం మొత్తం మనమీద విరుచుకపడినా, వ్యతిరేక పరిస్థితులు కల్పించినా మనకేం అవదు. కాని ఆయన అనుగ్రహం పొందటానికి మనమేం చేయాలి? ఎందుకు ఆయన తన అనుగ్రహాన్ని మనకు ఇవ్వాలి? ఆయన అనుగ్రహం మనం పొందాలంటే మనలో ప్రేమను పెంచుకోవాలి.

అవకాశం ఇవ్వాలి కదా, మానవజాతి వాళ్ళకి అవకాశం ఇవ్వాలి కదా! ఇంత తెలిసిన మీరే అవకాశం ఇవ్వకపోతే బయటి వాళ్ళు ఏం ఇస్తారు? కాని ఒక్కొక్కసారి వాళ్ళే ఇవ్వగలరేమో! అంచేత మనమేదో చాలా గొప్పవాళ్ళం అనుకోకండి. ఆ అమాయకత్వం ఉందే శ్రీ కృష్ణ చూస్తే మీకు తెలుస్తుంది.

సుధాముడికి అన్నీ ఇచ్చేశాడు. కాని ఇచ్చినట్టు సుధాముడికే తెలీదు. ప్రపంచంలో మిగతా వాళ్ళందరికీ తెలిసిపోయింది. సుధాముడు ఒక్కడికి తెలీలే. ఆ అమాయకత్వమే నాకు నచ్చింది అన్నాడు. అంచేత ఎంతోమంది అమాయకులు ఆ ఋషుల యొక్క వాహకాలుగ తయారవుతూ ఉండి ఉండవచ్చు. తెలీదు ఏమీ తెలీదు. అంతా గజిబిజిగా ఉంది. రెండు వేల సంవత్సరం దగ్గర పడుతోంది.

మరి మేం స్టూడెంట్సు కదా, ఏం చెయ్యాలి? చదువుకుంటూ ఉండండి. విద్యారంగంలో మీ ద్వారా ఏం మార్పు తెస్తారో? మేం బిజినెస్ ప్యూపుల్‌మి గదా, బిజినెస్ చేస్తూ ఉండండి. బిజినెస్ రంగాల్లో ఏం మార్పు చేయనున్నారో? మేం ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌లో చేస్తున్నాంగదా, ఏమో ఎలక్ట్రిసిటీలో ఏ విధానం మీ ద్వారా కనిపెట్టబడుతుందో ఎవరికి తెలుసు? మీరు యాక్టివ్ అవ్వండి. ఎవేర్‌నెస్‌లో జీవించండి. మీరు చేస్తున్న పనిని, వర్కు ఈజ్ వర్‌షిప్ అని ఉత్తినే అనలే. ఏదో ఒక మాట అనేద్దాం, అందంగా ఉంది, వినటానికి బావుంది, ఇదీ డబ్ల్యూలో స్టార్ట్ అయింది, అదీ డబ్ల్యూతో స్టార్ట్ అయింది అని ఏం అనలే వాళ్ళు. దీని వెనకాల అంత ఫిలాసఫీ ఉంది.

చదువురాదు, నాకు ఉద్యోగం లేదు, నేను గృహిణిని మాత్రమే. ఎంతమంది గృహిణులు భగవత్ సాక్షాత్కారం పొందలేదు? ఏమో మీ ద్వారా ఏ ప్రక్కనున్న వాడికి ఆ మంట అంటుతుందో? మీరు అంటిస్తానంటే మాత్రం అంటదు అది. మీరు ప్రయత్నం చేయకండి. ఆ స్పార్క్, ఆ ఆకర్షణ ఉందే అదే లాక్కుంటుంది. మీరు అనవసరంగా నా భార్య రావాలి, నా పిల్లవాడు రావాలి, నా మనవడు ఇందులోకి వచ్చేయాలి అని హైరానాపడకండి. వాళ్ళ అదృష్టం! కాని అదృష్టం అంటే వాళ్ళని చిన్న చూపు చూడకండి. అక్కడ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. వాళ్ళను మీరు చిన్నగా భావించారో, ఫినిష్! మీరు ఋషులకి పనికి రారు. అందుకని చాలా జాగ్రత్తగా మిమ్మల్ని మీరు కాపాడుకోండి. ఎదగండి. ఆ ఎదుగుదలతో పాటు ఆ మౌనాన్ని సాధించండి.

గురువుల చరిత్రని ఈ దృష్టికోణంతో చదవండి. మీ జీవితాలలో ఆ సంఘటన జరగవచ్చు. మీ ముందే జరగచ్చు. మీకు జరక్కపోవచ్చు, మీ ముందే ఇంకోళ్ళకి జరగవచ్చు. ఆ ఇంకోళ్ళకి జరిగినప్పుడు ఆ వ్యక్తి మీకు చెప్తే మీకేం లాభం? ఇంతసేపు ఈ కంఠశోషంతా వేస్ట్. ఈ సాధన అంతా వేస్ట్ కదా! ఇది మనసులో గుర్తుంచుకొని ఇక్కడ చదవాల్సినటువంటి పుస్తకాల లిస్టు తయారు చేయండి. తయారుచేసి, వీలయినంత ఆ పుస్తకాలు, ఇక్కడ డబ్బు కాదు ఇంపార్టెంట్. సైన్సులో రీసెర్చ్ చేస్తోన్నప్పుడు రెండు లక్షలు పెట్టి ఏదయినా ఆపరేటస్ కొనాలంటేఏం చేస్తాం? కొంటాం. కొనకపోతే ఆ రీసెర్చ్ జరగదు. ఏం జేస్తాం? ఫొటోస్టాట్ తీయించండి. ఒకవేళ ఆ పుస్తకం దొరక్కపోతే సంగతి చెప్తున్నాను. అలాంటిదేం ఉండదు. సరేనా! ఇది గుర్తుంచుకోండి.

గురువుల చరిత్ర మధించండి. ఆయన ఎక్కడ పుట్టాడు, వాళ్ళమ్మ పేరేంటి, వాళ్ళ నాన్న పేరేంటి, వాళ్ళ కెంతమంది పిల్లలున్నారు, వాళ్ళ మేనకోడలు పేరేంటి.....ఇవి కంఠతా పట్టకండి. ఇది కాదు నేనడిగేది. ఆధ్యాత్మిక సాధనలో వాళ్ళు ఆ ఉన్నత స్థాయిని జేరుకోవటానికి వాళ్ళు ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొన్నారు? ఖచ్చితంగా ఏ విధమైనటువంటి మార్పు లేకుండా ఆ పరిస్థితులన్నీ రేపో,మాపో మీ జీవితాల్లో ఖచ్చితంగా జరుగుతాయి. జరక్కపోతే మీరు ఎదగలేరు. చేసేదేం ఉంది? మీరు M.Sc., లో జాయిన్ అయితే ఫస్ట్‌సెమిస్టర్ పరీక్షలు, సెకండ్ సెమిస్టర్ పరీక్షలు మీరు తప్పించుకునే ప్రసక్తే లేదు. ఎలాంటి పరీక్షలు వస్తాయి, ఎలాంటి పరిస్థితులు వస్తాయి, అప్పుడు మీరు ఎలా వ్యవహరించాలి అనేది తెలియటానికి ఆ పుస్తకాలు మీకు గైడ్స్‌గా ఉపయోగపడతాయి. అందుకే ప్రతి గురువు ఏంచెప్పాడు అంటే మై లైఫ్ ఈజ్ మై మెసేజ్. నా జీవితాన్ని చూడండి. నా జీవితమే మీకు ఒక ఉదాహరణ కావాలి. శరీరానికి లొంగిపోకండి. కోరికలకి లొంగిపోకండి. బాధ్యతలకి పూర్తిగా లొంగిపోండి. మౌనంగా ఉండండి. ఆ ఋషుల అనుగ్రహం మీకు అతి త్వరలో లభించాలని ప్రార్థిస్తూ.

స్వస్తి.



## జీవన లక్ష్యసాధనలో భగవద్గీత

18 అక్షౌహిణుల సేన చుట్టూ ఉండగా మహాభారత యుద్ధభూమిలో జగద్గురువు శ్రీకృష్ణుడు చెప్పిన భగవద్గీత యాంత్రికంగా జరిగే పారాయణ గ్రంథంగా మారింది. చివరికి పరిస్థితి ఎంతగా దిగజారింది అంటే నాల్గవ అధ్యాయంలోని 6వ శ్లోకానికి వ్యాఖ్యానం వ్రాయ సంకల్పించిన హిమాలయ యోగి, జ్వాలకూల్ మహర్షికి ఇంత విశాల భారతావనిలో ఆయన యిస్తున్న వ్యాఖ్యానాన్ని యథాతథంగా అందించే ఒక్క వ్యక్తి దొరక్క చివరకు ఫ్రాన్సులోని ఏలీస్ ఏ బెయిలీని (A treatise on white magic) ఆయన ఉపయోగించుకోవలసి వచ్చింది.

కుండలినీ జాగరణ విధానాన్ని ఋషులు వేదాల్లో నిక్షిప్తం చేస్తే, వ్యాసమహర్షి భగవద్గీతలోని 11వ అధ్యాయం, విశ్వరూప సందర్శనయోగం ద్వారా అందించారు. ఈ కుండలినీ జాగరణ విధానాన్నే మాస్టర్ ఇ.కె.గారు మంద్రజాలం" ద్వారా అందిస్తే, మాష్టారు డా॥ ఎమ్.శ్రీరామకృష్ణగారు పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య జీవన విధానం ద్వారా అందించారు. If it is so simple, it is so *great* (గొప్ప విషయాలన్నీ సామాన్యంగా ఉంటాయి) అనే సూత్రాన్ని మనసులో ఉంచుకొని భగవద్గీతతో నిత్యజీవితాన్ని విశ్లేషించుకొని మానవుడు ఏ రంగంలో అయినా ముందుకు పురోగమించవచ్చు.

(28-6-98 నర్సాపురం పద్మశేషన్ (ప్ర) లిమిటెడ్ కార్యాలయంలో మాష్టారు యిచ్చిన ఉపన్యాసము)

### కాపీ కొట్టడం మానుకుని యుగధర్మాన్ని గుర్తించండి

ఆధ్యాత్మికత.....భక్తులు.....ఋషులు..........నేతలు, లీడర్సు...... మహానుభావులు.......భగవంతుడు మీద నమ్మకం ఉన్నా లేకపోయినా మంచి పనులు చేసేవాళ్ళు..... ఇలా రకరకాలైనటు గొప్పవాళ్ళు మనకి పరిచయం అవుతూ ఉంటారు. వీళ్ళందరూ గొప్పవాళ్ళే. భక్తులు ఒక్కళ్ళే గొప్పవాళ్ళు కాదు. భగవంతుడి మీద నమ్మకం లేకపోయినా ఒక ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూట్. ఓ అన్నసత్రమో నడిపేటటువంటి వాళ్ళూ గొప్పవాళ్ళే. ప్రశ్న ఏమిటి అంటే మనం చేస్తున్నది ఏమిటి అనే ఒక స్పష్టమైనటువంటి అవగాహన మనకు రావటంలేదు. ఎప్పుడూ కాపీ కొట్టటమే అలవాటు మనకి. అది ప్రకృతి నేర్పిందే. ఒక బీజం ఉందనుకోండి. ఇంక ప్రకృతి ఆ బీజాన్ని అనంతంగా అలా కాపీకొట్టుకుంటూ పోతుంది. ఏమీ మార్పదు దాన్ని. ఆ కాపీ కొట్టే అలవాటు మనకీ వచ్చేసింది.

ఈ కథ ఎంత నిజమో నాకు తెలీదు కానీ, మొన్న రాజమండ్రి దగ్గర సర్ ఆర్థర్ కాటన్ కట్టినటువంటి బ్రిడ్జి గందరగోళంలో పడితే అక్కడ క్రొత్తగా అపాయింట్ అయినటువంటి జూనియర్ ఇంజనీర్స్ లైబ్రరీ దగ్గరికి పరిగెట్టారట. ఎందుకంటే ఇలా ఎప్పుడైనా బ్రిడ్జి కొట్టుకుపోతే ఏం చెయ్యాలి? దాని కోసం వాళ్ళు వెళ్ళారు. అంటే వాళ్ళంతట వాళ్ళు ఆలోచించటం అనేది లేదు వాళ్ళకి. కథ ఎంత నిజమో తెలీదు విన్నాను అంతే. కానీ ఆ కథలో ఆ సంఘటనలో చెప్పబడినటువంటి విషయం మాత్రం మనందరికి వర్తిస్తుంది. ఇలా చెయి అని ఎవరో చెప్పాలి మనకి. లేదా ఇది వరకు వాళ్ళు ఏంజేశారో చూసి కాపీ కొట్టేస్తాం. ఏమీ లేకపోతే శ్రీకృష్ణ సీరియల్ చూసి సుధాముడ్ని కాపీ కొట్టేస్తాం. యుగాల కాలము ఎంత కరెక్ట్ తెలీదుకాని,. మన సైంటిస్టులు, మెటీరియలిస్టులు చెప్తోన్నటువంటి కాలమానం ప్రకారం అయిదారు వేల సంవత్సరాల క్రిందట జరిగినటువంటి సంఘటన అది. దాన్ని కాపీకొడతాం మనం. అంటే ఇదంతా ఎందుకు చెప్పుకొంటున్నాను అంటే ఆధ్యాత్మికతలో కాపీ కొట్టడం ఉండదు. ప్రతీ మహాత్ముడు, ప్రతీ సంస్కర్త, ప్రతి త్యాగి అనాటి దేశ కాల పరిస్థితులకి ఏది అవసరమో

తను నిర్ణయించు కుంటాడు. దాన్నే యుగధర్మం అంటాం. దాన్ని గుర్తించ గలిగేటటు వంటి వ్యక్తులుగా మనం మారాలి. అదీ మన లక్ష్యం. అది అలా స్పష్టంగా మీరు మనసులో పెట్టుకుంటే చాలా విషయాలలో మీకు గందరగోళం ఉండదు.

వాళ్ళు అన్నదానం చేస్తున్నారు మాష్టారు,మన ఆశ్రమంలో కూడ అన్నదానం పెడదామా? వాళ్ళు పెట్టారు కనుక అనటంలోనే కాపీ అయిందని మీకే తెలుస్తోంది. కాపీ కొట్టద్దు అని నేను అనటం లేదు. ఇళ్ళు కట్టుకోవాలి అంటే కాపీ కొట్టే కదా కట్టుకుంటాం. ఆ సిమెంటు, ఆ ఇటుకలే కదా!

కానీ నేను మిమ్మల్ని అడిగేది ఏంటీ అంటే ఇప్పుడు, ఈ దేశకాల పరిస్థితుల్లో, **ఈ యుగములో, 1998 జూన్ నెలలో ఉన్న మనం ఈ ఆధ్యాత్మిక విద్య ద్వారా ఏం సాధించాలను కొంటున్నాం?**

**ఉచిత భోజన వసతులా?**

**ఇంట్లో కరెక్ట్‌గా జీవించలేక వేరే ఆశ్రమంలో ఇల్లు కట్టుకుని ఉండిపోతాం మాష్టారు అనేటటువంటి వాళ్ళకి వాతావరణం కల్పించడమా?**

కొంచెం ఈ ప్రశ్నల వెనకాతల ఉన్నటువంటి భావాన్ని అర్థం చేసుకోండి. అది అర్థం చేసుకుంటే తప్ప ఇప్పుడు నేను చెప్పబోయేది మీకు అర్థం కాదు.

**గురుదేవులు యిచ్చిన గాయత్రీ మంత్రము మీరనుకునేది ఒకటి కాదు**

గురువుగారు చెప్పినటువంటి గాయత్రీ మంత్రము, మీరు అనుకుంటున్నటు వంటి గాయత్రీ మంత్రము ఒకటి కాదు అని నేను చాలా సార్లు చెప్తూ ఉంటాను. మీకు ఒకటే అనిపిస్తోంది. అది మరి గాయత్రీ మంత్రం యొక్క అదృష్టమో, గురువుగారి అదృష్టమో నాకు తెలీదుకాని ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥ ఇది గురువుగారు యిచ్చిన గాయత్రీ మంత్రం కాదు. గురువుగారు ఈ గాయత్రీ మంత్రాన్ని యివ్వలేదు. దీన్ని చాలా స్పష్టంగా అర్థం చేసుకోండి.

జేబులు, కత్తిరించే వాడి చేతిలో బ్లేడు ఉంటుంది, గడ్డం గీసుకునే వాడి చేతిలో కూడా బ్లేడు ఉంటుంది, బ్రెయిన్ సర్జన్ చేతిలో కూడా బ్లేడు ఉంటుంది. బ్లేడు అదే. ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥ బ్లేడు అదే. కాని గురువుగారికి బ్రెయిన్ సర్జన్ చేతిలో బ్లేడు యిద్దామని కోరిక. అదేమయిపోతోంది, పిక్ పాకెటర్ చేతిలో బ్లేడయిపోతోంది. ఎవర్ని పిక్‌పాకెట్ చేద్దామను కొంటున్నాం? దేవతల యొక్క జేబులు కత్తిరించేద్దామను కొంటున్నాం. వాళ్ళ చేతిలో ఏవైనా అనుగ్రహాలు ఉంటే, వాళ్ళ జేబులో ఏదైనా వరదానాలు ఉంటే, అవి పాపం ఏ భక్తులకో యివ్వటానికి వాళ్ళు తీసుకెళుతూ ఉంటే, మనం కూడా వాళ్ళ వెనకాతలే బస్సెక్కేసి ఆ వరదానాన్ని కొట్టేద్దామనుకుంటున్నాం. తేడా అది. అది అర్థం చేసుకోండి. ఒక వ్యంగోక్తిగా కాని, క్రిటిసిజమ్‌గా కాని నేను ఇది చెప్పటం లేదు. ఆ భావంలో ఉన్నటువంటి ఆ నీచత్వం! మనం ఏ స్థాయి వ్యక్తులుగా **ఉందాం అనుకుంటున్నాం, మన ఆలోచనలు ఏ స్థాయి కెళుతున్నాయి?** అది స్పష్టంగా ఉంటే తప్పు చెయ్యం మనం. మనం జేబు దొంగలం కాదు!

**వసుంధరా – కుచేలుల ఆదర్శం**

వసుంధర (కుచేలుని భార్య) దగ్గరకు విశ్వకర్మ వచ్చి నీకు మందిరం కట్టిస్తాను అన్నాడు. కృష్ణుడి దగ్గరకు పంపించింది మందిరం కోసమే కదా! సుధాముడ్ని కృష్ణుడి దగ్గరకు ఎందుకు పంపించింది? మనం కష్టాల్లో ఉన్నాం, మన కష్టాల్లో ఉన్నాం కనక నీకు చిన్ననాటి స్నేహితుడు కనక నువ్వు అడిగితే లేదనడు అవి అడగమనే కదా పంపించింది. వచ్చాడు విశ్వకర్మ. వచ్చి ఏమన్నాడు, నీకు యిల్లు కడతానన్నాడు. ఒప్పుకోలేదావిడ. ఏమంది "ఇవాళ నేను జీవించటానికి ఈ సమాజం కారణం" ఏదైనా కావచ్చు, ఆ సమాజంలో లోటుపాట్లు ఉండవచ్చు. సుధాముడ్ని వాళ్ళని ఆ సమాజం తిట్టి ఉండవచ్చు. గ్యారంటీగా తిట్టే ఉంటుంది. అంతే కదా! కాని ఏమంది "నేను జీవించి ఉండటానికి ఈ సమాజమే కారణం" ఈ సమాజాన్ని మనం ఎన్నో తిట్లు తిడుతూ ఉంటాం. కానీ ఈ సమాజమే లేకపోతే మనం జీవించి ఉండలేం. ఇది ఇలా మాట్లాడుకోగలిగాం అంటే ఈ మునిసిపాలిటీ వాళ్ళు, ఈ ఎలక్ట్రీషియన్స్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వాళ్ళందరి సహకారం ఉంటే కదా ఇక్కడ కూర్చుని మనం మాట్లాడుతున్నాం" వీళ్ళందరికీ కూడా నివిచ్చేటువంటి వరదానాన్ని అందచేస్తేనే నేను స్వీకరిస్తాను. లేకపోతే నాకు వద్దు అంది. విశ్వకర్మకి షేవులు మారాయి. పెద్ద ఫోజు కొట్టి వచ్చాడు. మీరు **అలాగ** షేవులు మార్చగలరా? **అసలు ఆ మానసికస్థితి** మనలో వృద్ధి చెందకుండా **భక్తులం అనేటటు వంటి** పేరు మాత్రం పెట్టుకోవద్దు. ఎంచేతంటే **భగవంతుడ్ని నువ్వు మోసం చేయలేవు.**

సుధాముడులోంచి ఆ మాట బయటపెడదాం అని ఎంత ట్రై చేస్తాడో శ్రీకృష్ణుడు. సుధాముడు తనకేం కావాలో బయట పెట్టలేదు. కానీ ఆ బయట పెట్టకపోవటం వల్ల సుధాముడు ఏమైనా నష్టపోయాడా? రుక్మిణీదేవి, ప్రకృతి గాభరాపడి నాయనా, బాబూ నువ్వు తిన్నది చాలు అని ఆపుతుంది. ఇంకో అటుకు తినేసి ఉంటే మనకి ప్రోబ్లమ్ ఉండేది కాదు.

**కృత్రిమ భక్తి నుండి కోరికల నుండి బయటపడండి**

**నిజమైన భక్తుని యొక్క మానసిక స్థితి రావటానికి** ప్రేమ ఒక్కటే మార్గము. ప్రేమ! ఆ ప్రేమని కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఆ ప్రేమతత్వం మీలో ఉందంటారు. అయ్యో, భగవంతుడి మాట వినగానే నాకు కళ్ళమ్మట ఎన్ని నీళ్ళొచ్చేస్తాయో మాష్టారు! జెన్నులు జెన్నులు కాదు, కడవలు కడవలు నీళ్ళు వస్తాయి. నాకు ప్రేమ లేదంటారా అంటారు.

చాలామంది ఇళ్ళల్లో బాలకృష్ణుడ్ని పూజచేస్తూ ఉంటారు. ఇక్కడ ఉందో లేదోగాని, మధుర, అయోధ్య, ముఖ్యంగా బృందావనంలో బాలకృష్ణుడి కోసం ఎన్నెన్నో చేస్తూ ఉంటారు, బంగారు ఉయ్యాల అంటారు, ముఖమల్ అంటారు, ఇరదంటారు, ...రదంటారు, అదంతా చేస్తూ ఉంటారు. వాళ్ళ మనవడు ...క్కుంటూ వస్తాడు. అయిపోయాడు, ఆ బాల కృష్ణుడు! ...తగొట్టేస్తాం) అది భక్తి! ఆ కృత్రిమ భక్తికి ఇవాళ ...కులిద్దాం. ఎలా ఇద్దాం అన్న దానికి పెట్టిన హెడ్డింగ్ ...టి అంటే నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా ...రము. దానికే ఇంకొక పేరు నిరంతర ప్రేమ ...ధన.

బాధలు. ఆ బాధలకి అంతే ఉండదు. ఒకడు తపస్సు చేశాడు. విష్ణుమూర్తి ప్రత్యక్షం అయ్యాడు. ఇంకా నాకు కొడుకు పుట్టలేదు, కొడుకుపుట్టాక రా అన్నాడు. కొడుకుపుట్టాడు. నీకు బుద్ధుందా, అసలు ఎప్పుడైనా పిల్లల్ని కన్నావా నువ్వు? కొడుకు పుట్టగానే వచ్చేస్తే ఎట్లా? వాడి ఆలనా పాలనా, ముద్దు ముచ్చట, పాకులాడటం, వాడిచేత తప్పటడుగులు తన్నించుకోవటం అదంతా ఉంది కదా కార్యక్రమం! అదయ్యాక రా అన్నాడు. సరే పెరిగాడు, కాస్త పెద్ద వాడయ్యాడు, స్కూలుకి వెళ్ళాడు. ఇంక స్కూలుకి వెళ్ళాక ఎలాగూ నీ మాట వినడు కదా వచ్చేయ్ అన్నాడు. పెళ్ళి అవ్వాలి అన్నాడు. పెళ్ళయ్యాక పిడ్ని పశువుల కొట్టంలో ఎక్కడో పడేసి, తిండి పెట్టకుండా ఉంటే నా కొడుకు అంతలో పాపం! వాడికి పిల్లలు పుట్టకపోతే ఎట్లా? మనవడు పుట్టాక వస్తానే! **మీకు అంతుండదు,** మీ కోరికలకు........ నా **కోరికలకు......మన కోరికలకు............ అంతే ఉండదు.**

**మొదటిమెట్టు - నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి**

మిగతా సాధకుల గురించి నేను మాట్లాట్టం లేదు, నాతో **లింక్ అయి ఉన్నటువంటి సాధకులు మాత్రము ఈ క్షణం** నుంచి నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధన చేస్తూనే ఉండాలి. ఆ నిరంతర గురుసాన్నిధ్య **అనుభూతి** ఏమిటీ అంటే మీరు అదేదో చాలా పెద్ద సాధన అనుకుంటున్నారు. మొదటి సాధన అది. భగవద్గీత, జగద్గురువు మన జాతికి అందించి నటువంటి, భారతీయులకి అందించినటువంటి మొట్టమొదటి మెట్టు అది.

గురువుని తప్ప ఇంక ఎవర్నీ ఆలోచించడు. **గురువుని కూడ ఏమీ అడగడు. ఈ గురువు గురించే నిరంతర స్మరణలో ఉంటాడు.**

ఇక్కడ నుంచి మీ కోరికలకి ఫుల్‌స్టాప్ పెట్టండి.
...బాధలు వస్తాయి, అలా ఉంటూ ఉంటాయి



మీ కోరికలకి అంతు వచ్చే లోపల కాలం ఆగమంటే ఒక్క నిమిషం ఆగదు. ఓ రెండేళ్ళు ఆగండి మాష్టారు, నేను కాస్త బిజినెస్ పని చూసుకుని వస్తాను, దేవుడి పనేకదా తొందర ఏముంది? అనంతమైనటువంటి కాలము తన చేతిలో ఉన్నటువంటి ఆ భగవంతుడి పనికోసం తొందరేముంది? అలాంటి వాళ్ళకి నేనిచ్చే జవాబు ఏంటీ అంటే మీ ఇష్టం అది. మీకు తొందర ఉందా లేదా అన్నది నేను తొందర పెడితే ఏం లాభం? కానీ ఆ తొందర ఉన్నవాళ్ళు ఈ తొందర లేనివాళ్ళ వల్ల ఆగిపోతున్నారు. మనం ఏమవుతున్నాం అంటే గురువులకి, గుది బండలం అవుతున్నాం. నేను స్పష్టంగానే చెప్తున్నాను. ఎందుకంటే వాళ్ళు చెప్పినటువంటి కార్యక్రమాలు ముందు మీకు అర్థమవటం లేదు. అర్థమైనటువంటి కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేయటం లేదు. తక్షణమే పూర్తి చేయలేని వాళ్ళు భగవంతుడికి ఏం ఉపయోగపడతారు? మనం ఆ తక్షణమే అనేటటువంటి పదాన్ని మర్చిపోయాం. చాలా కారణాలు చెప్తారు. ఆ బాధ్యతా స్వీకారము కూడా ప్రేమే.

మరి ఏ గురువు గురించి నిరంతర స్మరణలో ఉండాలి మీరు? ఎక్కడ ఆ మేజిక్ జరుగుతోంది? మీ అంతరంగంలో, మీ హృదయంలో ఉన్నటువంటి ఆ జగద్గురువు - సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వ సమర్థుడు అయినటువంటి గురువుతో మీరు లింకు పెట్టుకున్నాక కూడ మీరు బానిసలుగా ఉంటే ఎవరితో లింకుపెట్టుకున్నట్టు మీరు? సర్వ సమర్థులతో, సర్వజ్ఞులతో, సర్వవ్యాపకత్వంతో ఈ క్షణం నుంచి వాళ్ళతో లింకు పెట్టుకోండి. లింకు పెట్టుకుంటే, కరెంటులో చెయ్యిపెడితే ఏమవుతుంది? షాక్ కొడుతుంది. మరి సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వ సమర్థుడితో లింకు పెట్టుకుంటే ఏమవుతుంది? మీకు ఆ లక్షణాలు వస్తాయి. రాలేదు మాష్టారు, లింకులేదు. కరంటు ఉంది, స్విచ్ పనిచెయ్యలేదు అంటే తప్పు ఎవరిది? మనదే. కరెంటునేం అనకండి మీరు. సర్వజ్ఞుడు, సర్వవ్యాపి, సర్వసమర్థుడు అయినటువంటి ఆ గురువు నిరంతరము మీలోనే ఉన్నాడు.

### పరసువేది - ఇనప్పెట్టె

ఒక చిన్న కథ మీకు ఎప్పుడూ చెప్తూనే ఉన్నాను. ఒక గురువు దగ్గర పరసువేది ఉంది అని చెప్తూ ఉంటార్ట. ప్రజలందరికి కూడ ఆయన దగ్గర పరసువేది ఉంది అని చాలా నమ్మకం. పరసువేది అంటే మీకు తెలుసుగదా, ఇనుముని ముట్టిస్తే ఆ ఇనుము బంగారంగా మారిపోతుంది. ఆయన దగ్గర పరసువేది ఉంది అని అందరూ చెప్తూ ఉంటే, ఆ పరసువేదిని ఒకసారి చూసి వెళ్తాం అని చాలామంది ఆయుర్వేద నిపుణులు, ఇంజనీర్స్, సైంటిస్టు, రకరకాల గొప్పవాళ్ళు వచ్చేవార్ట. అదిగో ఆ ఇనప్పెట్లో ఉంది చూడవయ్యా అనేవాట్ట. వాళ్ళు రెండడుగులు వేసేసరికి నీకు చూసే అర్హతలేదు అని ఆపేసేవాడు.

ఒకసారి ఒక చిన్న పాప వచ్చి గురువుగారు నేను ఆ పరసువేదిని చూస్తాను అంటే అదిగో ఆ ఇనప్పెట్లో ఉంది చూడు అన్నాట్ట. వెంటనే ఆ పాప గురువుగారు మీరు అబద్ధం చెప్తున్నారు అందిట. అందరూ గురువుగారి మాటే కాదంటావా, లెంపలేసుకో, గుంజీలు తియ్యి అంటే కాదనక ఏమనాలి? ఆ ఇనప్పెట్లో పరసువేది ఉంటే ఆ ఇనప్పెట్టే ఎప్పుడో బంగారంగా మారిపోయి ఉండేది అందిట. నీకు పరసువేదిని చూసే అర్హత ఉంది, వెళ్ళు తలుపుతెరచి చూడు అన్నాట్ట. అది ఒక గుడ్డలో మూటకట్టి పెట్టి ఉంది. అంటే ఇనుముకి పరసువేదికి స్పర్శలేదు.

మీకు భగవంతుడికి స్పర్శలేదు. మీకూ గురువుకి స్పర్శలేదు. గురువేం చేస్తాడు? ఏ గురువైనా ఏమీ చేయలేడు. మీరుఎన్ని యుగాలు ఇలా గబ్బిళాల్లా ఆ గురువుని పట్టుకు వేళ్ళాడినా ఆ గురువు ఏమీ చేయలేడు. వేళ్ళాడటంకాదు కావల్సింది అక్కడ, ఆ స్పర్శ, ఆ కాంటాక్ట్ ఉండాలి.

### ఆధ్యాత్మిక జగత్తులోకి ప్రవేశింపజేసే మొదటి దీక్ష

గురువుతో కాంటాక్ట్ ఏర్పడిందో లేదో మీకు ఎలా తెలుస్తుంది మాష్టారు? మొదటిసారి పురిటికి తయారవుతున్నటువంటి కూతురు తల్లితో అందిట, అమ్మా, నాకు పురిటి నొప్పులు వస్తే లేపేయ్, నిద్రపోతున్నాను అని. అంత గాఢంగా నిద్ర పోయేది కాబోలు పాపం. నొప్పులు వస్తే వేరే వాళ్ళ అమ్మ లేపాలా? అలాగే గురువుతో కాంటాక్ట్, అయ్యిందా లేదా మాకు ఎట్ల తెలుస్తుంది మాష్టారు నాకు? సర్వజ్ఞత్వం వచ్చిందా, సర్వ వ్యాపకత్వం వచ్చిందా, సర్వ సమర్థత వచ్చిందా? వస్తే గురువుతో కాంటాక్ట్ ఉన్నట్టే. ప్రతి భక్తుడికి ఆ గురువుతో, ఆ దేవతతో సాక్షాత్కారం అయినప్పుడు, ఆ దేవతా శక్తులన్నీవాళ్ళకి వస్తాయి. అదే కదా మనం సిద్ధి అంటాం. అడ్డుకునేవి ఏవి, మన సంస్కారాలు, మన బలహీనతలు, మన కోరికలు.

ఒక సర్వాంతర్యామితో సంబంధం ఉన్నప్పుడు, ఒక సర్వ వ్యాపకత్వముతో సంబంధం ఉన్నప్పుడు, ఒక సర్వసమర్థతతో సంబంధం ఉన్నప్పుడు, ఒక సర్వజ్ఞత్వముతో సంబంధం ఉన్నప్పుడు మీకు అసలు ఆవేదనలు ఎందుకుంటున్నాయి అన్నది ప్రశ్న అసలు. క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరన్తప. భగవద్గీతయొక్క, ఆధ్యాత్మిక సాధనలో మనకి ఇవ్వబడేటటువంటి మొదటిదీక్ష ఇది. అలాగ 18 దీక్షలు ఉన్నాయి. మీరు ఏ దీక్షలో ఉన్నారో చూసుకోండి. మొదటి దీక్ష ఇది. మీరు మామూలుగా దేవాలయాలకి వెళ్ళండి, రండి. కాని ఈ దీక్ష లేకుండా మీరు ఆధ్యాత్మికతలోకి ప్రవేశించలేరు.

చాలా మంది నాతో అంటూ ఉంటారు, భక్తులు చాలా ఎక్కువైపోయారు మాష్టారు అని. అడుక్కునే వాళ్ళు ఎక్కువ అయ్యారు అని నేను స్పష్టంగా చెప్తాను. అడుక్కునే వాళ్ళు, ఎవర్ని ఏమడగాలో తెలియనివాళ్ళు. ఒక రాజుగారి దగ్గరకెళ్ళి నువ్వు అర్ధరూపాయి కావాలంటే ఎలా ఉంటుంది? భగవంతుడి దగ్గరకెళ్ళి మీరు చేసే పని అదే.



మీరు ఆయన్ని అడిగేది అర్ధరూపాయి విలువ కంటే ఏం కాదు. అంటే ఓ బిచ్చగాడికి ఉన్నటువంటి తెలివితేటలు కూడ లేవు మనకి. దాన్ని కొంచెం మనంసవరించుకోలేకపోతే ఆధ్యాత్మికతలోకి మీకు ప్రవేశం ఉండదు.

### అర్జున విషాదయోగం

విషాదంతోనే మొదలెడతాం మనం. ఈ కోరిక తీరలేదు, ఆ కోరిక తీరలేదు. నా తాతను నేను చంపాలా, నా మనవడిని నేను చంపాలా, నా కొడుకుని నేను చంపాలా? ఎవడూ చావడు. ఎవడి కర్మానుసారం వాడు వెళతాడు. మా వాడు ఇంజనీర్ అయిపోవాలి. డాక్టర్ అయిపోవాలి, మీరేదో వాళ్ళకు చేసేస్తున్నారు, అదో పెద్ద గందరగోళం.

ఇవాళ ప్రొద్దున్న నాకొక ఫోన్ వచ్చింది. వాళ్ళు వాళ్ళమ్మాయి పెళ్ళి సంబంధానికి వెళుతున్నారు. శుభం అన్నాను. చిన్న కోరిక మాష్టారు అన్నారు. ఏంటి? గురువుగారి అల్లుడున్నాడే, ఏ గురువుగారు, పండిత శ్రీరామశర్మ ఆచార్య గురువుగారి అల్లుడుకంటె ఒక మెట్టుపైనున్నఅల్లుడు దొరికితే చాలు మాష్టారు అన్నాడు. అప్పుడు నేను చెప్పాల్సింది ఏంటి? అయితే నువ్వు గురువుగారివి అవ్వాలి అని. అంతేకదా మరి. గురువుగారికి తగిన స్థాయిలో నీకు అల్లుడు కావాలి అంటే నువ్వు గురువు అయిపోతే, నువ్వు శ్రీరామశర్మ ఆచార్య స్థాయిలో ఉంటే నాచురల్‌గా ఆయనకు తగిన అల్లుడునీకూ దొరుకుతాడు. నేను ఎలాగూ చేయలేను గదా మాష్టారు, నా అల్లుడు చేస్తే ఆనందిస్తాను! ఎంత ఔదార్యమో! ఎంత హృదయ వైశాల్యమో! మనల్ని మనం ఎలా మోసం చేసుకుంటామో చూడండి. అలా మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. స్థాయి లేదు అంటే చాలా ఆనందిస్తాను. చాలా చాలా ఆనందిస్తాను. చిన్న పిల్లల ముద్దు పలుకులు వయసున్న వాడిమాటల కంటే

## పరిస్థితుల్ని ఆనందంగా స్వీకరించండి

మహర్షి దూర్వాసుని చాతుర్మాస వ్రత దీక్ష పూర్తయింది. యమునానదికి ఆవలి ఒడ్డున శిష్య సమేతంగా ఉన్న దూర్వాసుని వద్దకు శ్రీకృష్ణుడు కుటుంబ సమేతంగా వచ్చాడు. ఇంకా ఒక కార్యాన్ని పూర్తి చేయాల్సి ఉంది అన్నాడు దూర్వాసుడు. ఏమిటో చెప్పండి పూర్తి చేసేస్తామని సత్యభామ ఉత్సాహంగా అడిగింది. తను ప్రత్యేకంగా తయారుచేసిన పాయసాన్ని శరీరమంతా పూసుకుని శ్రీకృష్ణుడు రథంలో తనని ఊరేగింపుగా లాగుతూ నగర వీధులలో త్రిప్పాలన్నాడు. శ్రీకృష్ణుని అష్టభార్యల్ని పిలిచి బట్టలు లేకుండా శరీరంలో ఎక్కడా వదలకుండా పాయసాన్ని పూయమన్నాడు. పాయసాన్ని పూస్తూ, పాదాలకు పూయబోతూ ఉంటే అమ్మమ్మ, దూర్వాసుడి ప్రసాదం పాదాలకు రాయకూడదు అని కృష్ణుడు ఆపేస్తాడు. నగర వీధులలో దూర్వాసుడ్ని త్రిప్పిన తర్వాత చెప్పినట్టు శరీరమంతా పాయసం పూశారు కాదా అని శ్రీకృష్ణుని అష్టభార్యల్ని దూర్వాస మహర్షి అడిగాడు. పాదాలకు పూయలేదని కారణం చెప్పారు. శ్రీకృష్ణుడి ముందా తన తెలివితేటలు అని దూర్వాసుడు నవ్వుకున్నాడు.

దూర్వాసుని ఈ ప్రయత్నం వెనకాతల గల అంతర్యం ఏమిటంటే శ్రీకృష్ణుడిది అలౌకికమైన సౌందర్యం. మన దేహాలు పంచభూతాలతో నిర్మితమైతే శ్రీకృష్ణుడి శరీరం ఏడులోకాలలోని ఏడురకాల దివ్య కణాలతో నిర్మితమైంది. ఆ దివ్య శరీరానికి చావు లేకుండా బ్రతికి ఉండగానే భూమిపై అమరంగా ఉంచాలని దూర్వాసుడు ప్రయత్నించాడు. చనిపోయిన శరీరాల్ని మమ్మీలుగా మార్చడ ఈజిప్టువాళ్ళు తర్వాత చేశారు. కాని దూర్వాసుని ప్రయత్నాన్ని శ్రీకృష్ణుడు సాగనివ్వలేదు. చివరకు ఆ పాదంలో బాణం గుచ్చుకొనే కృష్ణుడు శరీరాన్ని వదిలేశాడు. ఋషులు కల్పించే పరిస్థితులు పైకి ఎంత నీచంగా కన్పించినా వాటిని ఆనందంగా స్వీకరించండి. రాజు నగర వీధులలో రథాన్ని లాగుతూ ఉండటం పైకి ఎలా కన్పిస్తుంది?

చాలా మనకు చాలా నచ్చుతాయి. కాని వయసున్న వాళ్ళు ముద్దువలుకులు వలికితే మనకి కొంచెం వినటానికి బాగుండదు.ఏదో లోపం ఉంది సార్, కొంచెం చూడండి అని డాక్టరు దగ్గరికి తీసుకెళ్ళాల్సి వస్తుంది. కొంచెం అక్కడ ఆ పాయింట్ అర్థం చేసుకోండి.

అర్జున విషాదయోగంతో స్టార్ట్ అయ్యాం మనం. నేను ఎందుకు ఇదంతా చెప్పున్నాను అంటే దీని తర్వాత ఇంత విశాలంగా, వివరంగా చెప్పేటటువంటి టైము రాదు. కాని ఇక్కడ మీ స్థాయి ఏంటో, ఏ గురువు స్థాయి ఏంటో మీరు నిర్ణయించుకోండి. ఏం తప్పులేదు. చివరకి ఎక్కడికి వెళ్తాం అంటే ఆ 18వ మెట్టు వరకు సహజంగానే వెళ్ళిపోతాం. కాని మొదట విషాదంతోనే స్టార్ట్ అవుతుంది. కూతురుపెళ్ళి కావటం లేదు, ఏదో బాధ ఉంది, బిజినెస్‌లో దెబ్బతిన్నాం. న్యా! ఏమీ తప్పు లేదు. దాంతో స్టార్ట్ అవ్వండి. ఇవి అందరికీ ఉన్న బాధలే. అందరం ఆ ఆధ్యాత్మిక స్థితిలోనే ఉన్నాం.

కాని ఆ ఆధ్యాత్మిక స్థితిలోనే ఉండి మనం చేసేటటువంటి తప్పు ఏంటీ అంటే ప్రకృతిలో ఉన్నటువంటి ఆ జగద్గురువు యొక్క శక్తిలో సంబంధం పెట్టుకోలేకపోతున్నాం. వదిలేస్తాం, గాండీవాన్నీ - రథాన్నీ వాటిని వదిలేస్తాం. ఇంక నేను ఈ సంసారాన్ని ఈదలేను,,మీరందరూ గంగలో కట్టకట్టుకు చావండి బాబూ అంటాం. **అంటాం అంతే**, వదలం. అది వేరే విషయం.

**విషాదాన్ని పారద్రోలే రెండవ దీక్ష సాంఖ్య యోగము - కర్మానుసారం సాగే జీవితాలు**

అర్జునుడు ఏం చేశాడు? ఈ సంసారాన్ని నేను ఈదలేను, ఈ యుద్ధాన్ని నేను చేయలేను అని గాండీవాన్ని వదిలి రథం మీద కూర్చుండిపోయాడు. అక్కడ మీరు ఒక చిన్న కామన్‌సెన్స్ ఉపయోగించి, **2వ అధ్యాయంలో చెప్పింది మీరు అర్థం చేసుకుంటే ఆ క్షణంలోనే మీ బాధలు అన్నిపోతాయి.** ఆ పాయింట్ అర్థం చేసుకుంటే చాలు మీరు, ఏం కష్టపడక్కర్లేదు. అర్జునుడికి ఈ తత్వబోధ చేసింది సాధనలు చేయించటానికి కాదు. ఇంకో క్షణంలో యుద్ధం మొదలుపెట్టబోతుంటే, నువ్వు ఆగు, నేను సమాధి చేస్తాను, ప్రాణాయామం చేస్తాను, జ్యేష్ఠ ప్రాణాయామం చేస్తాను, కనిష్ఠ ప్రాణాయామం చేస్తాను అని కూర్చుంటే అక్కడ బాణాలొచ్చి ప్రాణాలుపోతాయి. ***భగవద్గీత*** యొక్క రహస్యాన్ని మీరు **అర్థం చేసుకుంటే ఆ క్షణంలోనే** మీరు ముక్తులవుతారు. ఆ క్షణంలోనే మీరు భగవద్భక్తుల యొక్క స్థాయికి జేరుకుంటారు. **చేరుకోలేకపోతే** గీత అనవసరం.

రెండవ అధ్యాయంలో, సాంఖ్యయోగంలో ఏం చెప్పాడు? అసలైన విషయం ఏంటో చెప్పాడు. నువ్వు పండితుడివలె మాట్లాడుతున్నావు, కాని నువ్వు పండితుడివి కాదు. మనమందరం అలాగే లెక్చర్లు కొడతాం. బాధ్యత అంటాం, ఇంకోటేదో అంటాం, ఇంకోటేదో అంటాం, ఇంకోటేదో అంటాం, ఇంకోటేదో ............అలాగ లిస్ట్ చదివేస్తాం. ఒక్క నిమిషం **ఆలోచించి చూసుకోండి**, ఎవడి కర్మానుసారం వాడు జీవిస్తున్నాడు. ఆ ఒక్క పాయింట్ మీరు అర్థం చేసుకోగలుగుతే మీరు రెండవ స్టేజికి వస్తారు. ఆధ్యాత్మిక జగత్తులో మీలో చాలామంది ఆ స్థితిలో ఉన్నారు. మర్చిపోతూ ఉంటారు మీరు అంతే. మీరు ప్రపంచాన్ని మార్చలేరు.

**వ్యర్థమైన యుగశిల్పి బాధ్యతల్ని విస్మరిస్తే రాబోయేతరం నష్టపోతుంది**

హమ్మయ్య మాష్టారు, మాకు గొడవ వదిలిపోయింది. యుగశిల్పులు లేరు, ప్రపంచాన్ని మీరు మార్చలేరు అని స్పష్టంగా చెప్తున్నారు కదా, మరి ఈ గందరగోళం అంతా ఎందుకు?

ఎందుకంటే ఈ గందరగోళం, మేము **యుగశిల్పులుగా ఉంటాం అని ఆ** మహానుభావుడికి చెప్పి క్రిందకి దిగివచ్చారు మీరు. అది మర్చిపోయరు, అందుకు ఈ గొడవ అంతా. మీ స్వధర్మాన్ని( యుగశిల్పి బాధ్యతల్ని) మీరు ఆచరించక పోతే మీరు చాలా బాధపడతారు. మీ మనస్సు ఒప్పుకోదు. అంచేత మీరు ఈ బాదరబందీలంతా పెట్టుకుని **ఏ ఉద్దేశ్యము కోసమయితే ఈ అయిదారు సంవత్సరాల జీవితకాలం మీరు చాలా ప్రముఖంగా ఉపయోగించుకోవలసి వచ్చిందో అప్పుడే ఈ చిన్న చిన్న పనులు పట్టుకుని కనక మీరు దీన్ని వదులు కుంటే తరవాత తరం వాళ్ళు నష్టపోతారు. తరవాత ఇంత మంచి అవకాశం** మా తల్లిదండ్రులు పోగొట్టు కున్నారే అని ఖచ్చితంగా క్రిటిసైజ్ చేస్తారు అంటారు శ్రీరామశర్మ ఆచార్య. **మీరేం కంగారు పడకండి,** దుమ్మెత్తి పోస్తారు మిమ్మల్ని. **శ్రీరామశర్మ ఆచార్య లాంటి వ్యక్తికి సంపర్కంలోకి వచ్చి, ప్రపంచాన్నేమార్చివేస్తాను అనే కంకణం కట్టుకున్న వ్యక్తి సంపర్కంలోకి వచ్చి కూడ మీరు పరశువేదికి ఇనుముకి మధ్య ఒక గుడ్డ ముక్కని, వాసనలను, మీ కోరికలను అడ్డుపెట్టుకుంటే తరువాత తరం వాళ్ళు నష్టపోతారు.** రెండవ అధ్యాయంలో **అందుకోసమయినా** యుద్ధం చెయ్యి అన్నాడు. అది చూసుకోండి మీరు. జాగ్రత్తగా దాన్ని బట్టి మీ ఆధ్యాత్మిక స్థాయి అర్థం **చేసుకోండి.**



ఇందులో నేను చెప్పింది ఏం ఉంది? క్రొత్తదేం చెప్పటం లేదుగా, తెలుసున్నదే గదా! ఆ క్లాసు మీరు దాటిపోయారు కదా! ఏంటా క్లాసు అక్కడ? అయితే ఇదంతా వదిలేసి మేము యుగాన్ని మార్చటానికి మీ దగ్గరికి వచ్చేస్తాం మాష్టారు. ఎక్కడి వస్తారు? (సుకృతావిల్లా) వస్తాం మాష్టారు. నీళ్ళు లేక, మీకు భోజనాలు పెట్టలేక చచ్చానన్న మాట వచ్చి ఏం చేస్తారు. అక్కడ? ఏం చేస్తారు అక్కడ? ఏం యుగాన్ని మారుస్తారు మీరు? ఎక్కడ మార్చాలి యుగాన్ని? మీరేం ఎక్కడికి పారిపోవక్కర్లే. **మీరు ఎక్కడున్నారో అక్కడ యుగాన్ని** మార్చటానికి కావలసినటువంటి కార్యక్రమాలు మీరు చేపట్టగలుగుతే చాలు. మీరు ఎక్కడున్నారో అక్కడ ఉండండి.

**మీరున్న చోటనే క్రొవ్వొత్తులా వెలుగునివ్వండి**

రవీంద్రనాథ్ ఠాగూర్ వ్రాసిన గీతాంజలికి, నోబుల్‌ప్రైజ్ ఇచ్చారు. అందులో ఒక పద్యం సరోజనీ నాయుడుకి చాలా ఇష్టం ఉండేదిట. ఆవిడ దగ్గర్నుంచి నేను విని నేర్చుకున్నాను అని శ్రీరామశర్మ ఆచార్య తరచూ చెప్తూఉండేవారు. సూర్యుడు అస్తమిస్తున్నాట్ట. అస్తమిస్తోన్నటువంటి సూర్యుడు, సూర్యుడు యొక్క ప్రభ మీకు తెలుసు కదా! సూర్యుడు ఉదయించాడు అంటే సగం మానవజాతికి వెలుతురు వచ్చేస్తుంది కదా! పూర్తి వెలుతురు. ఇంక మనం ట్యూబ్‌లైట్ వెలిగించుకోవక్కర్లేదు. అదిరికే కారు హెడ్‌లైట్స్ కూడ వెలుగుతున్నట్టు డ్రైవింగ్ చేసేవాళ్ళకే తెలీదు. ఎదుటివాడు ఎవడో మీ లైట్స్ వెలుగుతున్నాయి, వేస్ట్ అయిపోతుంది అని చెప్పాలి. అంత వెలుతురు ఇచ్చేటటువంటి సూర్యుడు అస్తమిస్తున్నాడు. అస్తమిస్తూ ఉంటే [illegible] ఓ దిగులుంది. నేను అస్తమిస్తున్నాను, చీకటి పడుతోంది. మరి నా తర్వాత ఈ కార్యక్రమము ఎవరు చేస్తారు [illegible] ఓ చిన్న క్రొవ్వొత్తి వెలుగుతోంది. నేను చేయగలిగింది చేస్తాను అంది. క్రొవ్వొత్తి ఎక్కడ, సూర్యుడు ఎక్కడ? కాని ఆ క్రొవ్వొత్తి లేకపోతే చీకట్లో మన పరిస్థితి ఏమవుతుంది? అలా మారండి మీరున్నచోట. **మీరు క్రొవ్వొత్తులు** గా మారగలిగారా, **క్రొవ్వొత్తి బొమ్మలుగా మారుతున్నారా?** చాలా ప్రమాదం అక్కడ వచ్చేస్తోంది.

ఒక ఎగ్జాంపుల్ నేను మీకు తరచూ చెప్తూఉంటాను. లైటు మీద ఒక బుక్ ఉంది. **అద్భుతమైనటువంటి** సైంటిస్ట్ వ్రాసిన బుక్ సెల్ఫ్‌లో ఉంది. కరంట్ పోయింది. ఆ లైట్ అనే పుస్తకంలోంచి మీకు ఎంత కరెంట్ వస్తుంది, ఎంత లైటు వస్తుంది? కాని దాన్ని ఉపయోగించుకుంటే? **భగవద్గీత** యొక్క రెండవ **అధ్యాయము మనలో ఉన్నటువంటి వెలుతుర్ని జ్ఞానాన్ని ఉపయోగించుకోవటం** నేర్పుతుంది. మనలో ఉన్నటువంటి జ్ఞానం ఏముంది? మనం ఇతరులకి చిన్నకాంతిగా ఎలా ఉపయోగపడగలం?

**సాంఖ్యయోగాన్ని అర్థం చేసుకుని మీ బెంగలు, బాధలు వదిలెయ్యండి**

దేని కోసం మీరు బెంగపెట్టుకుంటున్నారో, దేని కోసం మీరు బెంగపెట్టు కోకూడదో, దాని కోసం మీరు బెంగ పడుతూ ఇతరుల్ని కూడ బెంగ పెట్టేస్తున్నారు, ఆ పని మానేయ్యండి. మొన్న ఎండాకాలంలో నేను కెనరాటవర్స్ (విజయవాడ) లో ఉన్నాను. ట్రాన్స్‌ఫర్ కాలం. మా బావగారికి హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అయింది. 15 రోజులపాటు మా చెల్లెలు, బావగారు నిద్రపోలేదు. ఎందుకు నిద్రపోలేదు, హైదరాబాద్‌లో ఇల్లు దొరుకుతుందా, దొరకదా? దొరుకుతే ఎక్కడ? డైరెక్ట్‌గానే ఎందుకు ఎగ్జాంపుల్స్ ఇస్తున్నాను అంటే నీకు ఇల్లు దొరకాలి అంటే నువ్వు హైదరాబాద్ వెళ్ళాలి వెళ్ళాక ఇల్లు గ్యారంటీగా దొరుకుతుంది. అసంభవం ఏం కాదు. గ్యారంటీగా దొరుకుతుంది. ఇంట్లో నీళ్ళు ఉంటాయా, ఉండవా? పెద్ద ప్రోబ్లమ్! హైదరాబాద్‌లో నాకు తెలుసున్నవాళ్ళు 100 మంది కంటే ఎక్కువే ఉంటారు. **వాళ్ళకి నీళ్ళు** ఎక్కడ్నుంచి **వస్తాయో మనకీ అక్కడ్నుంచే వస్తాయి.** అక్కడ వందమందేమిటి, లక్షలాది మంది ఉంటారు. వాళ్ళకి నీళ్ళు రావు, మనకీ రావు. ఏం చేస్తాం? దేని కోసం మనం బెంగపెట్టుకోకూడదో దాని కోసం బెంగ పెట్టుకుని కనీసం నాకు తెలిసి 1000 రూపాయలు పైగా వాళ్ళు యస్.టి.డి కాల్స్‌కి ఖర్చుపెట్టారు. నాకు తెలిస్తే నేను తిడతానని భయపడి అంత. ఇంతా చేస్తే ఆయన వెళ్ళిన రెండో రోజే ఇల్లు దొరికింది. దొరక్క ఏమవుతుంది? ఒకరోజు కాకపోతే మూడో రోజు దొరుకుతుంది. ఇదీ భగవద్గీత యొక్క రెండవ అధ్యాయం , సాంఖ్యయోగం. సంఖ్యయొక్క యోగం. **అందరికీ ఎలా జరుగుతోందో, మందిలో మంది మనక్కూడా జరుగుతుంది.** ఇది ప్రిన్స్‌పుల్‌గా మనం ఒప్పుకుంటున్నాం గాని ఆచరణలో మనం ఒప్పుకుంటున్నామా? ఒక్కసారి వెనక్కి తిరిగి చూడండి. పిల్లవాడు చదువుకోవటం లేదు. **మాష్టారు ఈ** మాటలు పిల్లవాళ్ళ ముందు చెప్పకండి, **పాడైపోతారు.**

భాగవతం గురించి ఒక కథ ఉంది అంటారు, నేను చదవలేదు దాన్ని. ఒకతను భాగవతం పూర్తిగా వింటే చాలా మంచిదని చెప్పి ప్రతీరోజు చెప్పించుకునే వాడు. వారం రోజుల్లో

భాగవతం పూర్తి చేసేస్తారు. అతను అలా చెప్పించుకునే వాడు. సంవత్సరాల తరబడి చెప్పించు కుంటున్నాడు. ఒక 20 యేళ్ళ బట్టే ఎప్పట్నుంచో చెప్పించుకుంటున్నాడు. ఒకరోజు ఏదో అర్జంటు పనిమీద ఈ కథ చెప్పించుకుంటున్నటువంటి వ్యక్తి పొరుగూరు వెళ్ళాల్సి వచ్చింది. బిజినెస్‌మేన్ అతను. వెళ్ళాల్సివస్తే **ఆత్మవత్ భావ్యతే పుత్రః** నీ బదులు నీ పెద్ద కొడుకు వింటే చాలులే భాగవతం, పర్వాలేదు నేనొచ్చి చెప్తాను అన్నాడు. ఒప్పుకోనన్నాడు. ఎందుకు అన్నాడు. మావాడు విని ఊరుకోడు. చెప్పింది చేస్తాడు. **నాకైతే భయంకరమైనటువంటి** విల్‌పవర్ ఉంది కాబట్టి నువ్వు భాగవతం చెప్తోన్నాగూడ నేను ఆగాను.'మావాడు ఆగడు. నువ్వు ఇలా అన్నావంటే అలా పోతాడు. పరీక్షిత్తుకయితే ఏడురోజుల్లో వచ్చింది ముక్తి. మావాడు ఒక్కరోజులోనే సాధించేస్తాడు దాన్ని!

సాంఖ్యయోగం పిల్లల గురించి నేను ఇచ్చే సలహా ఏంటంటే మీరు చేయవలసిన బాధ్యత చెయ్యండి. వాళ్ళ కర్మానుసారం వాళ్ళు జీవిస్తారు. అవునా, కాదా?సాంఖ్యయోగం, సంఖ్య యొక్క యోగం. దాన్నే మోడరన్ భాషలో స్టేటిస్టిక్స్ అంటాం. ప్రతీ వాళ్ళు వాళ్ల పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లు అయిపోవాలనుకుంటారు. మా నాన్నగారు కూడ నేను డాక్టర్ని అవుతే బాగుంటుందని అనుకున్నారు. అవలేదు. చాలా ప్రయత్నం చేశారాయన. అబ్బే, విశ్వప్రయత్నం చేశారు. మీరు ప్రయత్నం చేస్తే ఏం లాభం! వాళ్ళు ప్రయత్నం చెయ్యాలి. అమ్మో! నీకేం తెలుసు. నేను డాక్టర్ని అవుదామనుకున్నాను, మావాడ్ని డాక్టర్ని చేస్తున్నాను. మళ్ళా అహంకారం అక్కడ. అది ఆలోచించుకోండి. ఈ స్థాయి కనుక మీరు అర్థం చేసుకోగలుగుతే ఆధ్యాత్మిక జగత్తులో రెండవమెట్టు దాటేస్తారు. కాని ఈ రెండు మెట్లలో మీరు సాధన చేసేది ఏంలేదు. అవగాహన అంతే. జాగ్రత్తగా అర్థంచేసుకోండి.

**లక్షల మందికి ఆశ్రయం యిచ్చే స్థాయికి తీసుకెళ్ళే సాంఖ్య యోగము**

మనం పెట్టినటువంటి ఆశ్రమాల్లో ఈ నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా కార్యక్రమాలు ఈ ఒకటో తారీఖు నుంచి క్రమబద్ధంగా జరుగుతాయి. ఇది చెప్పేది అందుకు. మీరు ఏ కేటగిరిలోకొస్తారో ఆ కేటగిరిలో జాయిన్ కండి. మీరు ఏ స్థితిలో ఉన్నారో మీరు నిర్ణయించుకోండి. రెండవ స్థితి స్టేటిస్టిక్స్ చెప్పాను కదా! సామ్సంగ్ ఏదో టి.వి.ది అడ్వర్టయిజ్‌మెంట్ చేస్తున్నారు. లక్షరూపాయల పాలసీ ఇస్తాట్టవాడు. స్టేటిస్టిక్స్ ప్రకారం మీరు చావరు. అంచేత ఎల్. ఐ. సి. వాళ్ళు బ్రతుకు తున్నారు. లేకపోతే ఈ చచ్చిపోయిన వాళ్ళందరికి వాళ్ళు కట్టుకుంటూ ఉంటే చచ్చురువాళ్ళు. సాంఖ్య యోగం ప్రకారం వాళ్ళు చావరు. కానీ పాయింట్ అర్థం చేసుకుంటున్నారు కదా!

మీ పిల్లలు డాక్టర్లు అవ్వకపోతే ఏమవుతారు, ఇంజనీర్లు అవ్వకపోతే ఏమవుతారు, ఫారిన్ వెళ్ళకపోతే ఏమవుతారు? పట్టించుకోవటం లేదని పక్కింటి వాళ్ళ అంటారు మాష్టారు. ప్రక్కింటి వాళ్ళు 50 వేలు డొనేషన్‌కట్టి వాళ్ళ అబ్బాయిని ఎల్.కె.జి. లో జాయిన్ చేశారు, నా పిల్లవాడికి 50,001 రూపాయి కట్టకపోతే నా మర్యాద ఏమవుతుంది? పిల్లవాడు చదివాడో లేదో............జాగ్రత్త! ఈ స్టేటిస్టిక్స్ అర్థం చేసుకోండి. మీకు ఏమీ అవదు ఈ ప్రపంచంలో, ఏమీ అవదు. ప్రమాదం ఏం జరిగిపోదు ఎవరికి. **ఎవరి కర్మనుసారం అది జరుగుతూనే ఉంటుంది. ఆ కర్మను కనుక మీరు అర్థం చేసుకో గలుగుతే, ఆ కర్మ బంధాన్ని మీరు కనుక మార్చుకో గలుగుతే స్థిత ప్రజ్ఞత్వం వస్తుంది.** ఎలాంటి పరిస్థితుల్లోను మీరు విచలితులుకారు. ఎలాంటి పరిస్థితుల్లో అయినా గూడా మీరు ఒక మేరు పర్వతంగా నించోవడమే కాకుండా మీరు కొన్ని లక్షల మందికి ఆశ్రయం ఇవ్వగలిగేడటువంటి స్థాయికి ఎదుగుతారు. అదీ భగవద్గీత యొక్క రెండవ అధ్యాయం, మన ఆధ్యాత్మిక జగత్తులోని రెండవ మెట్టు. కాని ఇక్కడ గూడా మీరు సాధన ఏం చేయాలి, ఏం చేయక్కర్లేదు. ఇందులో నేను చెప్పిన దాంట్లో క్రొత్తదేమైనా ఉందా?

**పిల్లల్ని చదివించండి - ఏడిపించవద్దు**

కాస్త సాంఖ్యయోగం తెలుస్తే, జరగవలసిందే జరుగుతుంది తప్ప మీరు అనుకున్నవేం జరగవు అనేది మీకు అర్థమైపోతుంది. మరి ఫలానా వాళ్ళకి జరిగాయి కదా మాష్టారు! జరుగుతాయి, అది వాళ్ళ కర్మ. మరి మాకు జరగవా, ఇది మీ కర్మ. సాంఖ్యయోగం అర్థం చేసుకోండి. మనకు **అర్హత లేనిది, గురువు యొక్క ఆశీర్వాదం వల్ల జరిగిపోతే ప్రకృతి నియమాలు భగ్నమైపోతాయి, భగవంతుడు భగ్నమై పోతాడు.** అలాంటి భగవంతుడు అక్కర్లే మనకు అసలు. ఓ ఎలక్ట్రిసిటీ నాకు ఇంట్లో వెలుతురు వెలిగించు అని మీరు దణ్ణం పెట్టుకుంటే వెలిగిపోతే, ఇంక ఈ ఎలక్ట్రిసిటీ బిల్లులు ఎందుకు కట్టడం, ఈ ఎలక్ట్రికల్ ఇంజనీర్లు ఎందుకు చదవడం?



జరగదమ్మా అలాగ. ప్రకృతిలో మీరు దానికి తగినటువంటి సంస్కారాలు, దానికి తగినటువంటి కష్టం మీరు పడకుండా ఏదీ మీకు రాదు. కష్టపడండి గ్యారంటీగా వస్తుంది. కష్టపడండి, ఈ క్షణం నుంచీ కష్టపడండి. పాణిని ఉన్నాడు. వాడికి చదువురాదు అని చెప్పి నీళ్ళు మోసే పని అప్పజెప్పాడు గురువు. పాణిని వ్యాకరణం మీకు తెలుసుకదా! సంస్కృతంలో అంత అద్భుతమైనటువంటి బుక్కు మళ్ళా రాలేదు. అష్టాధ్యాయం.. నువ్వు ఎందుకూ పనికిరావు, నీకు చదువురాదు అన్నాడు గురువు. నాకెందుకు రాదు అనుకున్నాడు, ఈరోజు గొప్పగా చెప్పుకుంటున్నాం అతని గురించి.

మీ పిల్లలు ఇంజనీర్స్ అవ్వచ్చు, డాక్టర్స్ అవ్వచ్చు, యాస్ట్రనాడ్స్ అవ్వచ్చు. ఇప్పుడు ఇదొక క్రొత్తది మీకు నేను చెప్పదల్చుకున్నాను. క్రొత్త కాన్సెప్ట్ ఇంట్రడ్యూస్ చేయ బోతున్నాను. నాకిది ఎవరు చెప్పారు అంటే మా చెల్లెలు కొడుకు గౌరవ్ చెప్పాడు. ఏం రా నువ్వు ఏం అవుతావు అంటే ఆస్ట్రనాట్ అవుతానన్నాడు. అసలు అదేంటి అని అదిరిపోయాను నేను. తరువాత ఆలోచించుకున్నాను. అంచేత మీ పిల్లలు ఇంజనీర్లు, డాక్టర్లేకారు ఆస్ట్రనాడ్స్ అవ్వచ్చు. ఎప్పుడు? వాళ్ళల్లో ఆ సంస్కారం ఉంటే. మీరు అవస్థపడితే అవరు. కాని వాళ్ళల్లో ఆ సంస్కారం ఉందా లేదా చూసుకోండి. తప్పేంలేదు, వాళ్ళను చదివించుకోవడంలో తప్పేం లేదు. కాని మీరు వాళ్ళని ఏడిపిస్తు న్నారే, ఆ ఏడిపించడం మాత్రం చాలా తప్పు. ఆ గాడిద బరువులు చూస్తూ ఉంటాను నేను. మా ఇంటి ముందుగా పిల్లల్ని కొడుతూ తీసుకెళుతూ ఉంటారు. చిన్న చిన్న పిల్లల్ని, ఎల్.కె.జి. వాళ్ళని. ఎందుకంటే వాళ్ళు చదివి ఏదో అయిపోతారని.

**మూడవదీక్ష - కర్మయోగంలో గురువుల స్థాయికి తీసుకెళ్ళే పనులు చేయండి**

సాంఖ్యయోగం అర్థమయింది గదా. మూడో దానికి రండి. (ఈ స్థాయి లో) ఇక్కడ మనం ఉన్నాం. మనము, మన పరివార్‌లో ఉన్నటువంటి సభ్యుల్లో మెజారిటీ వాళ్ళం ఆధ్యాత్మిక విద్యలో కర్మయోగంలో ఉన్నాం. కర్మయోగం ఏం చెప్తోంది అంటే మహాజనోయోనగతః స్సపంథా మహాత్ముల్ని తు.చ. తప్పకుండా, మీరు వాళ్ళు ఏర్పరచినటువంటి రీతిలో నడవగలరా? ఓ శ్రీరామశర్మ ఆచార్య, ఓ షిరిడీసాయి, ఓ సత్యసాయి, వాళ్ళు చెప్పినట్టు మీరు జీవించగలరా? వాళ్ళలాగ డ్రస్సు వేసుకోమని కాదు. మీకుతెలుసా మాష్టారు, నాకు గురువుగారితో పరిచయం అయిన దగ్గర్నుంచి ఇద్దరు [illegible]వ్వ ఏమీ వాడలేదు అనిచెప్పిన స్నేహితులు చాలా



## సమర్పణకు పూర్వ రంగం

బాధ్యతా నిర్వహణలో పూర్తిస్థాయిలో ప్రయత్నించిన తర్వాత మాత్రమే భగవానుని సహాయం లభిస్తుంది. జగద్గురువు శ్రీకృష్ణుడు రథసారధి అవటానికి ముందు అర్జునుడు తన శక్తి సామర్థ్యాలతో శివుణ్ణి మెప్పించి పాశుపతాస్త్రాన్ని సాధించాడు. ఇంద్రసభలో అర్ధసింహాసనాన్ని పొందాడు. తన వద్దకు వచ్చిన ఊర్వశిని "అమ్మా" అని సంభోదించగలిగాడు. మహాభారత యుద్ధంలో తన శక్తి సామర్థ్యాలకు అందుబాటులో లేని భీష్ముడు, ద్రోణుడు, కర్ణుడు, జయద్రధుల్ని చూసి అప్పుడు మాత్రమే చేతులెత్తేశాడు. అటువంటి స్థితిలో శిష్యుడికి సహాయం చేయటానికి గురువే స్వయంగా వస్తాడు.

మంది ఉన్నారు నాకు. 1971 లో నేను శ్రీరామశర్మ ఆచార్య దగ్గరికి నేను మొట్టమొదటసారి వెళ్ళాను. 1950 నుంచి మేము శ్రీరామశర్మ ఆచార్య దగ్గర ఉన్నాం! అలాగ, ఏం చేశారు? అప్పటి నుంచి ఇప్పటి వరకు ఖద్దరు తప్ప ఇంకేమీ వేసుకోలేదు మాష్టారు. చాలా ఆనందించాను. ఆశ్రమానికి వచ్చినప్పుడే, మళ్ళా ఇళ్ళల్లో మామూలుగానే వాడేవారు. ఇదా కర్మయోగం అంటే.

గురువు వేషభాషల్ని కాదు, గురువు ఆహార నియమాల్నికాదు, గురువుయొక్క మానసికస్థితి. కెమిస్ట్రీ టీచర్ దగ్గరకెళ్ళిన వాడు కెమిస్ట్ అయినట్టు, ఫిజిక్స్ టీచర్ దగ్గరకి వెళ్ళినవాడు ఫిజిసిస్ట్ అయినట్టు, డాక్టరీకోర్సు చదివినవాడు డాక్టరు అయినట్టు, మీరు మీ గురువుగా మారాలి. గురువులు కోరుకునేది అది. గురువుని కాపీ కొట్టకండి. ఆ గురువు ఏ స్థాయికి ఎదిగాడో మీరు ఆ స్థాయికి ఎదిగి, మీరు ఆ విద్యని, ఆ గురువు చెప్పదల్చుకున్నటువంటి విద్యను మీరు అందుకోగలగటానికి కావలసినటువంటి ఫిజికల్ యాస్పెక్ట్స్ -పుస్తకాలు, శాస్త్రాలు, ఆయన వ్రాసిన పుస్తకాలు, ఆయన వ్రాసిన సాధనలు మీ దగ్గర ఏర్పరచుకోవటం మొదలెడితే మూడవస్థాయికి వస్తారు. అంటే ఏం చేశారన్నమాట మీరు.

మొదటి స్టెప్‌లో ఈ భౌతిక జీవితం యొక్క నిస్ప్రాణత, నిర్వీర్యత అర్థమయింది మీకు

రెండవస్థాయిల్లో ఎక్కడి కొచ్చాం, జరిగేదేదో అదే జరుగుతుంది. నాకు చాలా ఇష్టం అనిచెప్పాను కదా, పెద్దపులి పని ఏంచేస్తుంది? మీరేం చేస్తారు, మీరేంచేయరు, చేసేదేదో అదే చేస్తుంది ఆ మానసికస్థితి వస్తుంది

మూడవ దాంట్లోకి ఎక్కడకొచ్చాం మనం ఇప్పుడు, ఒక గురువుని ఎన్నుకుని. ఎలా ఎన్నుకుంటాం సార్ గురువుని? మీకు ఏ గురువు మీద ప్రేమ వస్తే ఆయనే మీ గురువు. బంధం సహజంగానే లాగుతుంది మిమ్మల్ని. మీకు ఎవరివైపు లాగకపోతే వెయిట్ చెయ్యండి. లాగింది, ఇంక అతణ్ణి పూర్తిగ అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేసుకోండి. వేషభాషల్ని కాపీకొట్టకండి. అదొద్దు. ఏం చెయ్యాలి మీరు? వాళ్ళు ఏ జ్ఞానాన్ని ఇవ్వదల్చుకున్నారో ఆ జ్ఞానాన్ని సంపాదించటానికి కావలసిన టెక్స్ట్‌బుక్స్. కావలసిన పుస్తకాలు వాళ్ళు వ్రాసి వెళ్ళారు. శ్రీరామశర్మ ఆచార్య స్వయంగా 3622 పుస్తకాలు వ్రాశాడు. అవి కాకుండా వేదాల్ని ట్రాన్స్‌లేట్ చేశాడు. వ్యాసుడు చేసిన పన్లన్నీ చేశాడు. సంస్కృతంలో ఉన్న ప్రతీది హిందీలోకి మార్చాడు. ఎందుకంటే ఈకాలం వాళ్ళకి హిందీ రాదు కదా అని. అవి కాకుండా 3622 పుస్తకాలువ్రాస్తే, శ్రీరామశర్మ ఆచార్య యొక్క శిష్యులకు ఆయన ఏం పుస్తకాలు వ్రాశాడో కూడా తెలీదు. అందులో నేను కూడ ఒకడ్ని. 3622 పుస్తకాలు చూశాను, టైటిల్స్ కూడ అన్నీ చూడలేదు. వ్రాశారన్నారు, ఓహో అనుకున్నాను. ఎందుకు వ్రాసుంటాడు ఆ గురువు? 3622 పుస్తకాలు వ్రాశాడు అంటే అది మనం చదవాలని వ్రాశాడా, లేకపోతే ఉత్తినే ఆయనకి ఏం తోచక, కొంత మందికి దురద ఉంటుంది, గోక్కుంటూ ఉంటారు. అలాగ వ్రాసేడటువంటి వ్యసనం వచ్చేసి ఆయనకి, తాగుడు అలవాటు అయినవాడు తాగుడు మానమంటే మానలేనట్టు, అయనకు వ్రాయడం అనేటటువంటి అలవాటు అయిపోయి పిచ్చిగీతలు గీశాడా? తెలుసుకదా, ఆయన ఎంత అద్భుతమైనటువంటి పుస్తకాలు వ్రాశారో? కర్మయోగంలో ఈ పని చెయ్యండి.

మీ ఆచరణలో, మీ నిత్య జీవితంలో ఈ మొదటి రెండు అధ్యాయాలలో చెప్పబడినటువంటి ప్రిన్సిపుల్స్ మీరు పాటిస్తున్నారా? లేకపోతే రేపటి బెంగ, రేపు ఏం జరుగుతుందో అనే భయంతో ఇప్పుడు జరిపే యుద్ధాన్ని ఆపేస్తున్నారా? మహాభారతం అంతే కదా!.......... అయిపోతుంది....... కుల క్షయం అయిపోతుంది, నాశనమయిపోతారు మనుష్యులందరు. నా తండ్రి మీద, నా తాత మీద బాణాలు వేస్తానా అని చెప్పి యుద్ధం చేయనన్నాడు. ఇన్ని బాధ్యతలుంటే ఎట్లా మాష్టారు నేను గురువు దగ్గరికి వెళ్ళేది? ఈ బాధ్యతలు అవన్నీ అలాగే ఉంటాయి మీకు. ఏ జన్మలోను మీ బాధ్యతలు తీరవు. ఈ చక్రం అలాగ తిరుగుతూనే ఉంటుంది. బయట పడటానికి ఎక్కడో అక్కడ మీరు కాస్త ఓపెనింగ్ పెట్టుకోండి, కర్మయోగం. ఎలా బయటపడాలి?

కర్మయోగం ఏం చెప్తుంది అంటే ఎవడో ఒక ఆదర్శ పురుషుడ్ని మీకు ఆదర్శంగా పెట్టుకుని ఆ మహాపురుషుడి యొక్క అడుగుజాడల్లో నడవండి. నడిచాం మాష్టారు, చాలా బాగుంది. ఇప్పట్నుంచి మొదలెట్టాం, గ్యారంటీగా నేను ఈ జన్మలో ఆ స్థితికి వెళ్ళలేను. మరి యోగభ్రష్టుడ్ని అయిపోయాను, ఉభయ భ్రష్టత్వం వచ్చింది ఇప్పుడు నాకు. ఇటు సంసారంలో ఉండేటటువంటి సుఖమూ నాకు రాలేదు, దేముడికి తెలియాలి వాడికేం సుఖమొచ్చిందో! అటు ఆధ్యాత్మిక జగత్తులో ఉన్నటువంటి సుఖమూ నాకు రాదు కదా? ఎందుకీ కర్మయోగాలు, ఈ సాధనలు, ఈ మహాపురుషులుచెప్పినవి చదవటాలు? అందులోనే చెప్తాడు, నువ్వేం కంగారు పడక్కరలేదు.



ఇది ఒక జన్మలో జరిగేది కాదు. అనేక జన్మల సంసిద్ధి. అనేక జన్మల సంసిద్ధత, ప్రిపేర్డ్‌నెస్ మిమ్మల్ని ఈ స్థితికి తీసుకొస్తుంది. అక్కడ ఆ గతజన్మల సంస్కారం వల్ల మళ్ళా మనం కలసి ఆ స్పార్క్, ఆ మంటని ఎత్తుకొని మళ్ళా మనం మొదలెడతాం. అంచేత మీ వయస్సు ఎలా ఉన్నా మీ బాధ్యతలు ఎలా ఉన్నా. ఏమీ కంగారు పడక్కర్లేదు. ఎక్కడయినా ఇది మీరు మొదలెట్టేయవచ్చు. కర్మయోగంలో అది నేర్చుకోండి.

## నాల్గవ దీక్ష - జ్ఞానయోగం

కర్మయోగాన్ని అర్థం చేసుకున్నాం, మరి ఏం చేయాలి? జ్ఞానయోగం వస్తుంది తర్వాత. మీరు పొందిన జ్ఞానాన్ని ప్రాక్టికల్‌గా మీరు ఎక్కడ ఉపయోగించు కుంటున్నారు? ఈ ఫోర్ స్టెప్స్ ముందు మీరు అర్థం చేసుకోండి. ఈ నాలుగు స్టెప్పుల్లోనే మనం ఉంటాం.

## నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధన

ఒక్క క్షణం కళ్ళు మూసుకుని నడుం నిటారుగా ఉంచుకోండి. మిమ్మల్ని మీరు మన హృదయాలలో నివసిస్తోన్నటువంటి ఆ జగద్గురువుకి అందజేసేయండి. తక్షణమే తీసుకుంటాడు. తనేం డిలే చేయడు. ఇచ్చేయటానికి మీరు భయపడకుండా ఉంటే చాలు. ఆపరేషన్ టేబుల్ మీద సర్జన్ చేతికి మన శరీరాన్ని ఎలాగు వదిలేస్తామో, మళ్ళా ఇదంతా బాగానే ఉంది మాష్టారు, ఇంటి కెళ్ళాక చేస్తాను ఎందుకు, ఇప్పుడే వదిలెయ్యండి. మళ్ళా దానికి ముహూర్తం గూడా కావాలా ఏంటి. వదల్టానికి. పట్టుకెళ్ళటానికి అయితే ముహూర్తం. వదిలెయ్యండి ఏంటి వదిలెయ్యాలి. నేను చేస్తున్నాను అనేటటువంటి ఆ చిన్న బంధాన్ని, ఆ ముడిని వదిలెయ్యండి. మీరు చేయటం లేదు. మీ ద్వారా జరుగుతోంది ఏం జరిగినా, ఏది జరిగినా మీ ద్వారానే జరుగుతోంది మీరేమీ చేయలేరు. అదొక్కటి గుర్తుంచుకోండి. మరి ఎవరు చేస్తున్నారు? మీ లోపల ఉన్నటువంటి ఆ చేతనత్వము, ఆ ఆత్మశక్తి. అది బయటకెళ్ళిపోతే ఇంత అందమయినటువంటి శరీరము, దేన్నీ ఎవడూ ఇంట్లో ఉంచడు. ఊడ్చి పారేస్తారు. ఉన్నాడుగా లోపల. ఎందుకు వాడి కివ్వలేరు మీరు మీ బాధలన్నీ? ఎందుకు మీరు మోస్తారు? నాకంటే మీ క్షేమము చూసేవాడు ఎవడూలేడని ఆ జగద్గురువు అంటాడు. ఇది కూడ ఆ జగద్గురువు ఇచ్చినటువంటి అవకాశమే. మీకు ఎంత అద్భుతమైనటువంటి అవకాశమో చూసుకోండి. దీన్ని కూడ మీరు వదిలేసుకుంటేఎట్లా?

మీరేమీ చేయకండి. లోపలున్నటువంటి ఆ జగద్గురువుకు వదిలేయండి. వదిలేశాక ఏం చేయాలి? మీ బాధ్యతలు మీకు చేతనయినంత చేయండి. చేతనయినంత అంటే అలసిపోయి పడిపోయేటంత వరకు. నేనంతా చేశానని మీరనుకోవటం కాదు. తరువాత ఏం జరుగుతుంది? ఆ జగద్గురువు ఏం చేస్తే అది జరుగుతుంది. నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధన మా మనుస్మర యుధ్యచ నువు యుద్ధం చేస్తోన్నప్పటికీ గూడ ఈ అనుభూతి ఉంచుకోగలవు. అది గీత యొక్క అద్భుతమైన రహస్యము.

## మేము చేస్తున్నాము అనే అహంకారాన్ని వదిలేయండి

నేను చేస్తున్నాను అనేసరికల్లా వస్తాయి గందరగోళాలంతా. నేను చేస్తోన్నటువంటి పని ఫలితం బాగా ఉంటుందా, ఉండదా? మీకెందుకు ఫలితం? ఆ అహంకారాన్ని వదిలేయండి. అహంకారం వల్ల నేను చెప్పింది వినవా, నీ ఖర్మ అన్నాడు భగవద్గీతలో కూడ. ఇదే అహంకారం అంటే. అహంకారం అంటే ఇంత విశాల విశ్వంలో 84 లక్షల జీవకోట్లు జీవిస్తున్నటువంటి జీవితంలో నీ శక్తి ఎంత? నీ సామర్థ్యం ఎంత? నువ్వు ఏం చేయగలవు? అయినా చేస్తున్నాను అనేటటువంటి ఆ భ్రమను విడిచేస్తే, చేయగలిగింది చేసుకుంటూ వెళితే చాలు. ఫస్ట్ స్టెప్ ఇది. చరమాంకము కాదు ఇది. మొదటిమెట్టు. కాని ఆ మొదటిమెట్టు మీరుఎక్కితే ఎస్కలేటర్ ఎక్కినట్లే. తర్వాత మెట్లు మీరు ఎక్కక్కర్లేదు. ఎస్కలేటర్ ఎక్కించేస్తుంది. కాని ఆ మొదటిమెట్టు ఎక్కకుండా ఎక్కేదా వద్దా? ఎక్కేదా వద్దా? ఎక్కేదా వద్దా? వదిలేయండి ఇవాళ.

మేం వదల్లేం మాష్టారు? పోనీ నన్ను వదిలేయండి. రెండే మీకు ఆల్టర్‌నేటివ్స్. మిమ్మల్ని మీరు వదులుకోగలుగుతే నేను మిమ్మల్ని పట్టుకుంటా. లేకపోతే నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేసేది ఏంటీ అంటే నన్ను వదిలేయండి. ఎంచేతంటే నేను చెప్పాను కదా, నేను చేసేడటువంటి కార్యక్రమాలకు అడ్డు వస్తున్నాయి అవి. ఊరికే............ మీకు తెలీదు మాష్టారు, అంతా గురువు మీద వదిలేసాం! అయినా.........మళ్ళా అయినా ఏంటి? మళ్ళా అయినా ఏముందక్కడ? చాలా బాధలో ఉన్నాం మాష్టారు! గురువుకి తెలీదా? చాలా కష్టాల్లో ఉన్నాం మాష్టారు! గురువుకి తెలీదా! ఆ వమర్పణ! ఏ గురువుకి? శ్రీరామశర్మ ఆచార్యకి కాదు, సి.వి.వి.కి కాదు, సత్యసాయికి కాదు, షిర్డీసాయికి కాదు. ఇవన్నీ బయట మనం

ఏర్పరచుకున్నటువంటి పెగ్గులు. అసలయిన గురువెవడు? మీ లోపల ఉన్నటువంటి సమర్పణా భావం. అది లేకపోతే ఏ గురువూ ఏమీ చేయలేడు. అది ఉంటే అందరు గురువులు మీ మీద పడతారు. ఆ చిన్న రహస్యం అర్థం చేసుకోండి ఈ రోజు.

**నిరంతర గురు సాన్నిధ్యాన్ని అనుభవించే వారికే నాతో ప్రయాణం సాధ్యం**

ఈ రోజు ఆ సమర్పణా భావాన్ని అర్థంచేసుకున్న తర్వాత, బాధ్యతలు వదిలేసి నాకు ఆ దేవుడు కనిపిస్తున్నాడు, వీడు కనిపించాడు, వాడు కనిపించాడు అనేటటువంటి ప్రగల్భాలు ఉన్నాయే ఎందుకూ పనికి రావవి. మీ జీవితంలో మార్పులేకపోతే కనిపిస్తే ఏంటట? వెంకయ్యస్వామి చాలా స్పష్టంగా చెప్పాడు, మైసూర్ మహారాజా రోడ్డు మీద వెళుతున్నాడయ్యా, చూశావు, ఆయన నీ వేపుచూశాడో లేదో గూడ తెలీదు. చూశాడు. ఏం చేస్తాడు? ఆయన ఏంచేయడు. మైసూర్ మహారాజా వెళ్ళాడు, చూశావు. ఏం చేస్తాడు? ఇందిరా గాంధీని చూశావా? చూశాను. నా స్నేహితుడొకతను నాకు మినిష్టర్లందరూ తెలుసన్నాడు. సరే అయితే పద అన్నాను. నాకు తెలుసుగాని, వాళ్ళకి నేను తెలీదు గదా అన్నాడు. అలాగే గురువుల అందరి పేర్లూ మనకి తెలుసుగాని, గురువులయొక్క ఆ సమర్పణా భావం ఏదీ ఎక్కడా కనిపించడం లేదు. ఏదో కామాలు, ఫులుస్టాపులు పెడతాం. కామాలు, ఫులుస్టాపులు పెట్టడానికి ఇంక టైము లేదు. గంగలో దిగటమే. దూకేయటమే. దూకేశాక ఏమవుతుంది మాష్టారు? మునిగిపోతాం. ఏమవుతాం?

రామకృష్ణ పరమహంస చెప్పాడొకటి, ఉప్పుతో చేసినటువంటి ఒక బొమ్మ సముద్రంలో దూకిందట. దూకేక ఏమవుతుంది? భలేగ ఉంటుంది. అదేమవుతుందో మనకి గూడ అదే అవుతుంది. దూకగలిగితే. దూకలేకపోతే నేనిచ్చిన సలహా ఏంటంటే గాభరా పడకండి. ప్రయత్నించండి. మరి ఈ ప్రయత్నం ఎలా ఉండాలి? సంవత్సరానికి ఒక పూట చేస్తే చాలా మాష్టారు, ఒప్పుకోన్నను. మీకు కేవలము నెలకి మూడురోజులు మాత్రమే సెలవు ఇస్తున్నాను దీనికి. 10వ తారీఖు, 20వ తారీఖు, 30వ తారీఖు, లేకపోతే 1 నుంచి 9, 11 నుంచి 19, 21 నుంచి 29 వరకు ఈ సాధన, ఏంచేసినా ఇదే. అన్నం తింటున్నా గురువు గుర్తుండాలి మీకు. ఇంక మీ బాధలు అవీ మీరు చెప్పారో నేను వినను. నాకు అనవసరం. ఎంచేతంటే నేను చేతకానివాడ్నని నేను చెప్పుకున్నా, నాకు చెప్తే నేను ఏం చేసేది? బాబోయ్ సీరియస్ కేసు, ప్రైవేటు డాక్టరు పనికి రాడు. గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్ళిపోండి అని చెప్తున్నాను నేను.

ఆ సర్వసమర్థత్వం ఉన్నటువంటి, సర్వవ్యాపి అయినటువంటి, సర్వజ్ఞుడు అయినటువంటి గురువుని హృదయంలో నింపుకోండి. ఆ నింపుకున్నస్థాయి ఈ క్షణం నుంచి కంటిన్యూస్‌గా ఉంచుకోండి. ఎంత వరకు? ఈ శరీరం వదిలేంత వరకు. అంతకంటే తక్కువ ఉన్నవాళ్ళు నాతో కలసి ఇంక ప్రయాణం చేయలేరు. మరవుతే ఏం చేయాలి మాష్టారు? మ్యాగజైన్సు వస్తూ ఉంటాయి, పుస్తకాలు వస్తూ ఉంటాయి. చదువుకుంటూ ఉండండి. ఆ పుస్తకాలు, ఆ మ్యాగజైన్సు బట్టి మీరు ఎంత ముందుకెళ్ళగలుగుతారో అంతముందుకు వెళ్తూ ఉండండి, నాకేం అభ్యంతరం లేదు. ఎంచేతంటే ఆ నిరంతర స్మరణలో ఉన్నటువంటి వాళ్ళని గుర్తు పెట్టుకోవడమే నాకు కష్టమవుతోంది. వాళ్ళు అయిదారుగురు ఉన్నా నాకు చాలు. ఎంచేతంటే అయిదారుగురు ఉన్నా చాలు నాకు అంటంలో నా సామర్థ్యాన్ని చెప్పుకుంటున్నాను. చేయగలియేవాళ్ళు లక్షల మందిని మోయగలరు. కాని ఏం కావాలో అర్థమవుతోంది గదా! ఈ క్షణమునుంచి ఆ నిరంతర గురు సాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములోని మెంబర్సు మీరు.

**ఆశ్రమాల ద్వారా వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోండి**

ఒక రిక్వెస్టు ఏంటీ అంటే నాది. కొన్ని ఆశ్రమాలు స్టార్ట్ చేశాం మనం. ఈ ఆశ్రమాల్లో మీకు దగ్గరగా ఉన్న వాటిల్లోకి వెళ్ళి మీరు చేయండి. జనరల్ టైం టేబులు మీకు ఇచ్చాను.

ఏం చేయాలి మీరు, ఈ 1 నుంచి 9,11 నుంచి 19, 21 నుంచి 29 ఖచ్చితంగా మీకు దగ్గరగా ఉన్నటువంటి ఆశ్రమాలకి మీలో వీలున్నటువంటి వాళ్ళు వెళ్ళాలి. హమ్మయ్య,మాష్టారు వీలున్నవాళ్ళు అన్నారు కనక నేను బ్రతికతపోయా. నాకు వీలవదు. మీ ఖర్మ. దానికి నేనేం చేయలేను. అవకాశం ఇచ్చాను. ఇంతకంటే మంచి అవకాశం మీకు మాత్రం రాదు. తర్వాత తర్వాత మనకంటే గొప్ప ఆధ్యాత్మిక స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులు అక్కడ జేరుతారు. జేరిన తర్వాత నేను వస్తాను.....నాకు బాగా గుర్తు, నాగార్జున యూనివర్సిటీలో LLB స్టార్ట్ చేసినప్పుడు అక్కడున్నటువంటి లెక్చరర్స్ బ్రతిమాలుకున్నారు. బాబూ లా ఉంది, జాయిన్ అవ్వండి అంటే అంటే ఎవడూ జాయినయ్యే వాడు కాదు. ఇప్పుడు 70 మార్కులు వచ్చినా లాసెట్ వ్రాయాలి మీరు. ఇప్పుడేమో బ్రతిమాలుకుంటున్నారు, చేతకాక కాదు గురువులకి. అవకాశం ఇద్దామని. మీరేదో ఊడబొడి చేస్తారు, మనమేదో చాలా గొప్పవాళ్ళం అని కాదు గురువు గారు చెప్పింది. అవకాశం ఇద్దామని. ముందు అవకాశం ఎప్పుడూగూడ తక్కువస్థాయిలో ఉన్నటువంటి వాళ్ళకే ఇవ్వబడుతుంది. ఇవ్వబడింది.

**ఆశ్రమాల్ని ఉపయోగించుకోవటానికి సిద్ధంగా ఉన్న 13 మానవేతర జాతులు**

ఆశ్రమాలకి పునాది రాళ్ళు వేశాం. ఆ ఆశ్రమాల్ని మీరు ఆశ్రమంగా తీర్చిదిద్దుతారో లేదా చాలా గొప్ప గొప్ప పుణ్య స్థలాలు చాలా వెగటు పుట్టించే స్థాయిలో ఉన్నాయి. స్వయంగా ఇంద్రుడు, సూర్యుడు తవ్వినటువంటి చెరువులో నేను స్నానం చేశాను. అది తలుచుకుంటూ ఉంటే ఇప్పటికీ వాంతి వస్తోంది నాకు. అరసువిల్లి. ఇప్పటికీ వాంతి వస్తోంది. అంచేత పుణ్యక్షేత్రాలను మీరు పుణ్యక్షేత్రాలుగా ఉంచుకోగలుగుతారో, మనం నిర్మించు కున్నటువంటి ఆశ్రమాలను మీరు ఆశ్రమాలుగా మారుస్తారో, వెగటు పుట్టించే స్థలాలుగా మారుస్తారో మీ యిష్టం. సూర్యుడు యొక్క సిద్ధక్షేత్రాన్నే తగలెట్టుకున్నాం మనం. సింగంకొండ దగ్గర కొన్ని వందల ఎకరాల్లో ఉంది చెరువు, భవనాశని. స్నానం చేయటానికి వీల్లేదు. అంత గొప్ప వాళ్ళం మనం. కాని ఆయన పేరు ఏంటటే ప్రసన్నాంజనేయస్వామి. నువ్వు ఎప్పుడూ ప్రసన్నంగా ఉండాలయ్యా అని ఆయనకి ఆ పేరు పెట్టాం. చచ్చాడు ఆయన. ఆయనకా విశేషణం పెట్టాం గదా అంచేత ఆయన కోపం తెచ్చుకోలేడు. మనం చాలా తెలివైనవాళ్ళం, గురువుకే నామాలు పెట్టగలం. అంత పరమ చెత్తగా ఉన్న కొలను ప్రక్కనే ఉన్నా గూడ భక్తులం మనం. అంచేత ఈ ఆశ్రమాల్ని అలాగే మారుస్తారా మీరు, మార్చుకోండి నాకేం అభ్యంతరం లేదు. కాని ఆ ఆశ్రమాల్ని మీరు ఉపయోగించుకోలేకపోతే మానవజాతి కాకుండా ఇంకా 13 జాతులు ఉన్నాయి. కంటికి కనిపించనటువంటి జాతులు. అవి ఉపయోగించు కుంటాయి. మీ ఇష్టం. అది.

**ఆంధ్రా నుంచే ఈ తరంగాలు వెళ్తాయి**

కాని ఆ చాన్సు ఉందే, ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు ఇవ్వబడిందో నాకు మాత్రం తెలీదు. కాని ప్రిడిక్షన్సు ఉన్నాయి. అంటే 5000 సంవత్సరాల నుంచి గూడ ఆంధ్రా మీదే కాన్‌సన్ట్రేట్ చేస్తారు, ఈ ఆంధ్రా నుంచే ఈ తరంగాలు వెళ్తాయి అని ప్రిడిక్షన్సు ఉన్నాయి. దానికి కావలసినటువంటి బేక గ్రౌండ్, కావలసినటువంటి పుస్తకాలు, దానికి కావలసి నటువంటి సాధనా మార్గాలు మీకు అందించే బాధ్యత నాది. ఆశ్రమాలను ఆశ్రమాలుగ తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆశ్రమవాసులది.

దమ్మున్న వాళ్ళు మీలో ఏవరైనా ఉంటే ఆశ్రమంలోకి వెళ్ళిపోండి. అక్కడ జీవించండి. ఏం, ఎందుకు వెళ్ళలేరు మీరు? మౌంట్ అబూకి వెళ్ళగలరు, కైలాసానికి వెళ్ళగలరు, చైనీస్ వాళ్ళపెర్మిషను తీసుకుని మానస సరోవరానికి వెళ్ళగలరు. కాని ఇక్కడ ఆశ్రమాలు పెట్టాం వెళ్ళండ్రా అంటే వెళ్ళలేం. వెళ్ళారో కొట్టుకు ఛస్తారు. వాడుంటే నేను వెళ్ళను మాష్టారు, వీడుంటే నేను వెళ్ళను మాష్టారు. శుభం, మీ యిష్టం. నాకు ఆశ్రమాలతో ఏమీ సంబంధం లేదు. ముందే చెప్తున్నాను నేను. మరి ఆశ్రమాలతో నాకున్న సంబంధం ఏంటి? ఆ ఆశ్రమాలలో ఏ విధమైనటువంటి కార్యక్రమాలు జరగాలో, ఆ కార్యక్రమాలకి తగిన రూపకల్పన చేసే బాధ్యత నాది. ఆ ఆశ్రమాలలో రేపు జూలై 1 నుండి ఆ డేట్‌లలో ఆ కార్యక్రమాలు జరిపించే బాధ్యత మీది.

**మీ సంకల్ప బలం ఉంటే ఆశ్రమాలకి గురువుల సహకారం**

ఎంత మందికి చెప్పావో మాష్టారు, ఆశ్రమానికి ఒక్కడూ రావటం లేదు. అంత బాగా చెప్పారన్న మాట. అంతకంటే నా కామెంట్ ఏం ఉండదు. మేం చాలామందికి చెప్పాం మాష్టారు, ఒక్కడూ కదల్లం లేదు.నువ్వెందుకు కదల్లేవయ్యా అని అడుగుతున్నాను. నా దగ్గర కొచ్చి చెప్తే అదీ ప్రమాదం జాగ్రత్త. ఆ ఆశ్రమాలయొక్క విశిష్టతను అర్థంచేసుకోండి. ఆ ఆశ్రమాలయొక్క విశిష్టత మన కార్యకర్తలకి ముఖ్యంగా ఆ ఆశ్రమాలకి బీజారోపణ చేయించటానికి ఎన్నుకోబడ్డ వ్యక్తులు, వాళ్ళ కర్మ, వాళ్ళు ఇది వరకు చేసినటువంటి సత్కర్మలు, ఇదివరకు గురువుల దగ్గర వాళ్ళు చేసునటువంటి సేవలకు ప్రతిఫలంగా వాళ్ళకి ఈ అవకాశము మొట్టమొదట ఇవ్వబడింది. అవకాశం అయితే గురువులు ఇస్తారు తప్ప దానికి కావలసినటువంటి పరికరాలను మీరు సృష్టించుకోవాల్సిందే. శ్రీరామశర్మ ఆచార్య లైఫ్ హిస్టరీ చదవండి, మేడమ్ బ్లావెట్స్కీ లైఫ్ హిస్టరీ చదవండి. ఎన్ని ఆర్గనైజేషన్స్ వాళ్ళు స్టార్ట్ చేశారో, వాళ్ళు స్టార్ట్ చేసిన ఆర్గనైజేషన్స్‌కి

పట్టిన దుర్గతి కూడ మీరు చూసుకోండి. సమర్థగురు రామదాస్ 700 మహావీరుడి యొక్క టెంపుల్స్ కట్టాడని చదువుతాం కదా! ఒక్కటి బందరు దగ్గర ఉందని తెలుసు నాకు. దాని పరిస్థితి ఎలా ఉందో నాకు తెలీదు. గురువుగారు 24,000 శక్తి పీఠాలుపెట్టారు. భగవంతుడికి తెలియాలి వాటి పరిస్థితి ఎలాగుందో. కాని స్వయంగా ఆయన నోట్లోంచి నేను విన్న మాటలు, ఆయన వ్రాసిన మాటలు ఏంటంటే చిరిగిపోయిన కంబళిలో పనికొచ్చే ముక్కలు ఏవైనా ఉన్నాయా అని వెతుక్కుంటున్నాను అన్నాడాయన. శ్రీరామశర్మ ఆచార్య స్వయంగా ఆయన 2400 శక్తి క్షేత్రాలకు వెళ్ళి, ఆయన పెట్టిన శక్తి క్షేత్రాలు, ఆయన సోకాల్డ్ శిష్యులు పెట్టినటువంటి క్షేత్రాలకి వెళ్తే, ఆయన యొక్క ఆవేదన ఏంటి అంటే ఎందుకు ఇవి, ఇలాంటి శక్తిక్షేత్రాలా నేను పెట్టించింది అని మూడురోజులు పాటు ఆయన ఆహారం తీసుకోలేదు. అంతకంటే గొప్పశక్తి నాకు ఉంది అని నేను అనుకోను. కాని అంతకంటే గొప్పశక్తి మీ సంకల్పంలో ఉంది, అది గ్యారంటీ అది. మీరు సంకల్పం చేసుకుంటే ఈ గురువులందరి సహకారంతో ఈ ఆశ్రమాలన్నీ గూడ పల్లవించి పుష్పిస్తాయి. కాని ఈ ఆశ్రమాలను మిగతా ఆశ్రమాలుగా మీరు చేయకండి.

**సంవత్సరం లోపల ఆశ్రమాలు నిర్మించండి**

ఈ కార్యక్రమాలు చేస్తున్నటువంటి వక్తులు, వాళ్ళు బాధ్యత ఎగ్గొట్టి, వాళ్ళ కుటుంబ బాధ్యతల్ని ఎగ్గొట్టి ఈ ఆశ్రమానికి వెళ్ళి కూర్చున్నారు అని తెలిస్తే ముందే చెప్తున్నాను ఓపెన్‌గా, అది నా బాధ్యత కాదు. మీరు చూసుకోండి అది. నేనేం చేస్తాను. హిపోక్రసీ వద్దు. కనీసం ఆధ్యాత్మికతలో అయినా హిపోక్రసీ వద్దు. ఉంటే చేయండి. లేకపోతే వదిలేయండి. ఎవడు బలవంతం పెడుతున్నాడు మిమ్మల్ని? బలవంతంగా చేయకండి. ఇదేదో నా కోసం, ప్రక్క వాళ్ళింటి కోసం చేయకండి. నచ్చితే చేయండి. కాని నచ్చింది అని చెప్పినవాళ్ళ ప్రవర్తన నాకు నచ్చినట్లు కనిపించాలి. ఆ ఆశ్రమాలలో, రాబోయే సంవత్సరం లోపల మీరు ఆశ్రమాలు నిర్మించండి. ఆ ఆశ్రమాలలో కావలసిన సాధనా విధానాలు, వ్యవస్థ నేను చూసుకుంటాను. ఈ రెండు బాధ్యతలు మనం పంచుకోగలుగుతే 1999 జూలై నాటికి ఋషుల కార్యక్రమాలకి మనం పూర్తిగ ఒక స్వరూపాన్ని ఇచ్చినట్టే. దాని తర్వాత అది సెల్ఫ్ సస్టైనింగ్ అయిపోతుంది, దానంతట అదే నడవటం మొదలెడుతుంది.


**వృధ్వీమాత దీక్షా కార్యక్రమంలో-నా సత్సంకల్పము**

ఇదంతా కాకుండా మీలో చాలామందిని నేను దోషులుగా నిలబెట్టాల్సి వస్తుంది. టి.వి. ఎఫెక్ట్, ఆప్ కి అదాలత్ చూసి చూసి నాకు అలవాటయిపోయింది ఏంటి అంటే ఎప్పుడో, ఎన్ని సంవత్సరాల క్రిందటో, ఎన్ని జన్మల క్రిందటో, ఎన్ని రోజుల క్రిందటో ఓ దీక్ష తీసుకున్నాం మనం. ఆ దీక్షలో కొన్ని పత్రాలు గూడా పంచాం, నా సత్సంకల్పము అని.

మీ సత్సంకల్పాల యొక్క కల్పం ఎంత పాకాన పడిందో నాకర్థం కాలేదు. చూస్కోండది. రివైజ్ చేసుకోండి. ఆప్ కి అదాలత్తే అది. మీ హృదయానికి మీరే సాక్షులు. దాన్ని రోజూ చదువుకోమని, ఫ్రేమ్ కట్టించుకోమని చెప్పాను నేను. ఈ పాటికి మీలో అందరికి కంఠత వచ్చేసుంటుంది! రోజూ చదువుతూ ఉంటే సహజం కదా! కంఠతా వచ్చేశాక అందులోని ప్రతి శబ్దానికి మీకు అర్థం తెలిసిపోయింటుంది! సహజం కదా! ప్రతి శబ్దానికి అర్థం తెలిసిపోయాక అందులో ఉన్నటువంటి ప్రతి గురువుకి మనం ఒక ఎడ్జెక్టివ్ (విశేషణం) తగిలించాం. అంచేత ఆ గురువు ఏ స్థాయివాడో మీకు అర్థమయి పోయింటుంది!

అంతే కాకుండా వృధ్వి అనేటటువంటి గ్రహం యొక్క ఆత్మతో మీరు సంబంధం పెట్టుకున్నారు. సంబంధం పెట్టుకుని ఆ ఆత్మ ఏదో దీక్ష తీసుకోబోతోందిట. ఆ దీక్షగూడా మీకు అర్థముయిపోయింది. మనము మన యొక్క ఔదార్యవశాన్నా, ఆ తల్లి మనని ఇన్నాళ్ళు పోషించింది కనుక ఆ తల్లి తీసుకోబోయే దీక్షలోగూడ మనం పాలుపంచుకోవటానికి కావలసిన సన్నాహాలన్ని చేసేశాం! ఆ సన్నాహాలన్నీ ఏ విధంగా చేసుకున్నారో, ఏం సన్నాహాలు చేశారో, ఆ దీక్ష ఏమిటో తరువాత ఎప్పుడైనా మీకు ఓపిక ఉంటే కొంచెం గుర్తుచేసుకోండి. మీలో చాలా మందికి ఆ దీక్ష అర్థమయింది, అయ్యింటుంది! నాకేం తెలుసు, చెప్పాలా ఏంటి నాకు. ఋషుల యొక్క దీక్ష ఇద్దాం అని రామ సుబ్బయ్య అడిగాడు నన్ను. ఇచ్చేస్తానయ్యా దీక్ష, ఇవ్వ టానికేముంది? కాని వీళ్ళు భూమి యొక్క దీక్షని పూర్తి చేయటానికి చాలా బిజీగా ఉన్నారు. ఇంకో యాడెడ్ కార్యక్రమం పెడితే వాళ్ళు చేయలేరు అన్నాను. అంచేత ఆ ఎక్స్‌ట్రా బర్డెన్ మీ మీద పెట్టలేదు. ఒక్కసారి ఆ సత్సంకల్పము లాంటిది ఏదో మనంతీసుకున్నామే, కనీసం ఈ అయిదారునెలల్లో ఆ సత్సంకల్పం గురించి కూడా మనం ఆలోచిద్దాం.





**మాష్టార్ని ఆనందపర్చటానికి చిన్న చిన్న చిట్కాలు**

ఇవన్నీ మనసులో ఉంచుకుని ఇది అర్థం కాలేదు మాష్టారు, అది అర్థం కాలేదు మాష్టారు అని మాత్రం దయచేసి నన్నేమీ అడక్కండి. ఇంత చెప్పినా అర్థం కాలేదు అంటే ఇంక అర్థం కాదు. అర్థం కాలేదు అనేం కాదు, అర్థం కాలేదు అంటే చాలా తేలికగా మీరు నన్ను వదిలించేసుకోవచ్చు. అర్థం కాలేదు! వెరీగుడ్. కీపిట్ అప్. ఏం చేస్తారో మీ యిష్టం! ఇంత స్పష్టంగా చెప్పాక మీరు ఏం చేయదల్చుకున్నారు అన్నది చాలా ఇంపార్టెంట్. ఏం చెయ్యాలి, ఎలా చెయ్యాలి?

18 యేళ్ళ బట్టీ నాతో ఉన్నటువంటి ఒక స్నేహితుడు మొన్న కలిశాడు.

"అంతా బాగానే ఉందిగాని మాష్టారు, నన్ను ఏం చేయమంటారు?" అన్నాడు.

భలే ఆనందించాను నేను.

................ స్వస్తి................



**జులై నెలలో స్వర్ణయుగ సైనికులు**

1. శ్రీమతి పి. భువనేశ్వరి - వేటపాలెం
2. శ్రీ ఎ. గోపాలరెడ్డి - హైదరాబాద్
3. శ్రీమతి ఎ. శ్యామలాదేవి - విజయవాడ
4. శ్రీ ఎన్.వి. సూర్యకుమార్ - హైదరాబాద్
5. శ్రీ వి. వెంకటేశులు - అనంతపురం

# స్వర్ణయుగపు ఉషోదయములో యోగులుగా భాగస్వాములవండి

డాక్టరీ విద్య తెలుసున్న వ్యక్తిని డాక్టరని, ఇంజనీరింగ్ విద్య తెలుసున్న వ్యక్తిని ఇంజనీర్ అని ఎలా అంటామో, అదే విధంగా అఖండ మండలాకారమైన ఆ భగవత్ చేతనత్వముతో నిరంతర సంబంధాన్ని కలిగిఉండే విద్య తెలుసున్న వ్యక్తి యోగి. యోగము అనేది ఒక మానసిక స్థితి. ఆ మానసిక స్థితి తెచ్చుకోవటానికి అత్యంత అనువైన ఈ యుగసంధి కాలము 2000 వరకూ మాత్రమే ఉంటుంది.

★ ★ ★

ఈశ్వరుడు మానవుడు చేస్తున్న పనులయొక్క మంచి లేదా చెడు కర్మఫలాలను ప్రసాదిస్తూ ఉంటాడు. గురువు మానవునికి అతడున్న పరిస్థితి నుండి ముందుకు వెళ్ళటానికి అవసరమైన మార్గదర్శనం చేస్తూఉంటాడు. గురువు, గోవిందుడు ఇద్దరూ ఒకేసారి వస్తే, ఇతను గోవిందుడు అని తెలియచెప్పిన గురువుకే మొదట నమస్కరిస్తానంటాడు కబీరు.

★ ★ ★

సాధారణంగా గురువు, ఈశ్వరులలో ఎవరో ఒకరి ప్రభావం మాత్రమే మనిషి జీవితంలో ఉంటుంది. కాని ఈ యుగసంధి కాలంలో ఇద్దరి ప్రభావాలు ఒకేసారి కలుగుతూ ఉంటాయి. ఒక వైపు ఈశ్వరుడు కర్మఫలాలను (మంచి లేదా చెడు) వెంటనే ప్రసాదిస్తూ ఉంటే గురువు తక్షణమే ఆ పరిస్థితుల నుండి ముందుకు వెళ్ళటానికి మార్గదర్శనం చేస్తూ ఉంటాడు. మౌనంతో ఆ మార్గదర్శనాన్ని పట్టుకోగలం.

★ ★ ★

హిమాలయాలలో ఋషిమండలిముందు ఈనాడు ఉన్న సమస్య ఏమిటంటే అసలు పృథ్వీగ్రహము యొక్క అస్థిత్వము ఉంటుందా, ఉండదా అనేది. ఏక్షణంలో అయినా ప్రళయం సంభవించటానికి అవకాశమున్న ఈ భయంకర పరిస్థితుల నుండి పృథ్వీగ్రహాన్ని రక్షించటానికి కనీసము 1000 మంది యోగపురుషుల అవసరం ఏర్పడింది. యోగుల గురించి ఏ అద్భుతాలు మనం విని ఉన్నామో అటువంటి 1000 మంది యోగుల్ని తయారుచేసే ప్రక్రియ ఈనాడు చాలా వేగంగా జరుగుతోంది.

★ ★ ★

ప్రతి 24 కోట్ల సంవత్సరాలకి పృథ్వి తన పరిణామ క్రమంలో ఒక బిందువు వద్దకు చేరుకుంటుంది. అటువంటి పరిస్థితి ఈ 2000 సంవత్సరము నాటికి మరల ఏర్పడుతోంది. ఈ పరిణామ క్రమము చక్రీయగమనములో ఉన్నప్పటికి ఎదుగుదలతో కూడుకొని ఉండటం వలన (స్పైరల్ గమనము) 24 కోట్ల సంవత్సరాల తర్వాత మరలా 2000 నాటికి సంభవించబోతున్న ప్రళయం నుండి పృథ్వి చాలా దగ్గరకువెళ్ళి తప్పించుకుంటుంది. ఇది మనద్వారానే (భారతీయుల ద్వారానే) జరుగబోతోంది. ఈ కాలంలో పుట్టిన మనమందరము కారణజన్ములమే. 2000 జనవరి 1 నాటికి సూర్యునియొక్క విశ్వకర్మ కిరణాలతో భూమియొక్క వాతావరణమే స్వర్గతుల్యంగా మార్చబడుతుంది.

**- డా॥ యమ్. శ్రీరామకృష్ణ**

(1-7-98 నుండి సుకృతవిల్లాలో జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములో మాష్టారు యిస్తున్న ఉపన్యాసముల నుండి)

Printed & Published by Editor P. SITA RAMUDU, SWARNAYUGAMU, Gayatri Building Constructions, Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, BHIMAVARAM, W.G. Dist. Pin - 534 202.


# స్వర్ణయుగము



వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 ఆగస్టు 1998 సంచిక - 7




మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.



# వేదాలను తిరగేస్తున్న భవిష్య బ్రహ్మ

భవిష్య బ్రహ్మ శ్రీరామభక్త హనుమాన్ దివ్య ఛాయాచిత్రం మీ ఎదురుగా ఉన్నది. ఆధ్యాత్మిక ధృవ కేంద్రమైన పావన హిమాలయా లలో ఉన్న మానససరోవర యాత్రలో పాల్గొన్న ఒక పుణ్యాత్ముడు ప్రకృతి రమణీయతను తన కెమేరాలో 'బంధించు ప్రయత్నంలో అనుకోని అనుగ్రహంగా లభించినదీ అపూర్వ చిత్రం. ఆ తేజో పుంజాన్ని భౌతిక కళ్ళతో చూసిన ఆ భాగ్యశాలి ఇంకా భౌతిక జగత్ చైతన్యంలోనికి రాలేదని తెలుస్తున్నది.

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, నవసమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు డా. ఎం. శ్రీరామకృష్ణగారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద స్వర్ణయుగము.

స్వర్ణయుగము

చందా వివరములు

6 నెలలకు - రూ. 60 (2ప్రత్యేక పుస్తకాలతో)

సంవత్సరానికి-రూ. 120 (4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్. ఓ. లేదా డి.డి. ద్వారా
పి. సీతారాముడు,
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,
డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202.
ప. గో. జిల్లా.
☎ 24650.



## విషయ సూచిక

1. శ్రీరామకృష్ణ సందేశము - 4
2. మౌనంతో సహజంగా జరిగే యోగప్రక్రియలు యమ, నియమ, ఆసన, ప్రాణాయామములు - 5
3. భగవంతుణ్ణి అడుక్కోకండి - ఆయన ఉనికిని గుర్తిస్తే చాలు - 13
4. రెండు మనసుల మల్లయుద్ధంలో ఉత్కృష్ట విజయం (పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆత్మకథ నుండి) - 16
5. గురువుల ఆపరేషన్‌కి సంసిద్ధులవండి - 19
6. నిరంతరం గురుసాన్నిధ్యాన్ని అనుభూతి చెందండి - 21
7. మన మధ్యనే తిరుగుతున్న మహాత్ముల్ని గుర్తించండి - 24

## స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారములు,

ఆధ్యాత్మిక జగత్తులో మౌనానికి గల ప్రాముఖ్యతను అనేక సార్లు మనం గమనిస్తూ ఉంటాం. అష్టాంగ యోగమార్గంలో మొదటి నాలుగు యోగ ప్రక్రియలైన యమ, నియమ, ఆసన, ప్రాణాయామాలలో సాధకుడు సహజంగా ముందుకు వెళ్ళటానికి మౌనం యొక్క అవశ్యకతను మరియు ఆ ప్రక్రియల యొక్క వివరణను ఈ సంచిక ద్వారా అందిస్తున్నాం.

అఖండ మండలాకారంగా వ్యాపించియున్న ఆ భగవత్‌శక్తి లేదా గురుసత్తా యొక్క ఉనికిని నిరంతరం అనుభూతి చెందే విధానం, ఆ అనంతశక్తి మనలో తీసుకురాబోయే మార్పులు కష్టాల రూపంలో ఉన్నా వాటిని చిరునవ్వుతో స్వీకరించే మానసిక సంసిద్ధతను తెచ్చుకునే విధానంతో పాటు, ఆ పరమ ప్రేమమయ శక్తి తన కృపాధారలను మన మీద వర్షించటానికి కొంత మంది స్థూల శరీరధారులలో వ్యక్తీకరించ బడుతున్నప్పుడు వారిని గుర్తించే విధానం గురించి మాష్టారు, డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు 1-7-98 నుండి సుకృతవిల్లా (గుంటూరు)లో జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనాశిబిరములో జులై మొదటి వారంలో యిచ్చిన ఉపన్యాసాల నుండి కొన్ని ఆర్టికల్స్ అందిస్తున్నాం.

ఆధ్యాత్మిక పయనంలో ఎదురయ్యే అడ్డంకుల్ని, ప్రలోభాలను దాటుకుని ముందుకు సాగటానికి సాధకుడు ఎటువంటి మానసిక స్థితిని అలవర్చుకోవాలో పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆత్మకథలోని రెండు మనసుల మల్లయుద్ధంలో ఉత్కృష్ట విజయం ఆర్టికల్ ద్వారా మనం స్పష్టంగా అవగాహన చేసుకోవచ్చు.

ఈ సంచిక ద్వారా యిస్తున్న మొత్తం ఆర్టికల్స్ యోగవిద్యకు సంబంధించినవి కావటం వలన పరిజనులు ఒకసారి చదివి ఊరుకోకుండా వాటిని అధ్యయనం చేసి పూర్తి లాభాన్ని పొందవలసినదిగా కోరుచున్నాము.

జై మహాకాల్ - జై జై మహాకాల్

# శ్రీరామకృష్ణ సందేశము



*అనేక జన్మల ప్రేమ బంధమంగల ఆత్మీయులైన పరిజనులకు,*

కాలచక్రము త్వరితగతిలో తిరుగుతోంది. 1980 నుంచి 2000 వరకు యుగసంధికాలము అని పూజ్య గురుదేవులు ఖచ్చితంగా తెలిపారు. యుగసంధి కాలములో ఆధ్యాత్మిక పథములో పయనిస్తున్న సాధకులు (మన మందరము కనీసము 30 జన్మలనుంచి గురుసత్తా సంరక్షణలో ఆధ్యాత్మిక పథములో సక్రియమైన అడుగులు వేస్తూనే ఉన్నాము.) విశేషమైన బాధ్యతలను స్వీకరించవలసి వస్తుంది. దేశ స్వాతంత్ర్యము కోసము ఉత్సాహము చూపిన అనేకమంది వ్యక్తులు ఏవిధముగా వారి వ్యక్తిగత, కుటుంబ సమస్యలు పక్కకుపెట్టి కార్యక్రమాలు నిర్వహించి ఈనాడు మన అందరి మన్ననకు పాత్రులయ్యారో, అదేవిధముగా ఖచ్చితంగా 2000సం॥ల నాటికి రానున్న అద్భుతమైన చేతనత్వపు క్రాంతి (*Revolution in consciousness*) కొరకు మనము మనలను సంస్కరించు కొనుటయేగాక, ఆతృత, అనేశము, తీవ్రమైన కోరిక ఉన్న అనేకులకు లక్ష్యము గురించి స్పష్టమైన అవగాహన ఇవ్వవలసి ఉన్నది. దీనికొరకు నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధన శిబిరము పేరుతో 2000సం॥ల లోపలనే కనీసము 1000మంది చేతనత్వక్రాంతిని సాధించిన వ్యక్తులను తయారు చేయవలసి ఉన్నది. ఈ కార్యక్రమములో, కనీవినీ ఎరుగని రీతిలో ఋషులే కాక, ఇతర గ్రహవాసులే కాక, 50,000 సం॥లకు మించి భౌతిక శరీరములోనే ఈ పృథ్వీ గ్రహము మీద జీవిస్తోన్న 16000 మందికి పైగా మహానుభావుల ఆశీస్సులు ఉన్నాయి.

ఋషులు ఉన్నారా, లేదా? నిజంగా 50,000 సం॥ల వయస్సుగల వ్యక్తులు పృథ్విపై ఉన్నారా? ఇతర గ్రహవాసులు నిజంగా ఉంటే మనమీద వాళ్ళకి ఉన్న ఆపేక్షకు గల కారణమేమిటి? అనే ప్రశ్నలకు నా దగ్గర జవాబు లేదు. అందువల్ల దయచేసి పైన చెప్పిన విషయాలలోని నిజానిజాల గురించి మీరు చర్చించుకొనవద్దు. నన్ను అడగవద్దు. ఇది కేవలము వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించిన విషయము. మీరు విశ్వసించినా, విశ్వసించకపోయినా మనము చర్చించుకుంటున్న సాధన విషయాలు శాస్త్రప్రమాణానికి, పెద్దలు చెప్పిన విభిన్న మార్గాలకు సరిపోతున్నాయో, లేదో చూసుకోండి. మీరు స్వయముగా ఆలోచించుకొని మన శిబిరాలలో చర్చించుకున్న విషయాలు మీకు, కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడతాయని విశ్వసించ గలిగితే, ఈ విచిత్ర క్రాంతికి మీరందరూ సహకరిస్తారని ఆశిస్తున్నాను. నేను మిమ్మల్ని మళ్ళీ మళ్ళీ కోరేది ఒక్కటే.

దయచేసి ఈ విషయాన్ని ఆచరణలో పెట్టనటువంటి వ్యక్తుల మధ్య ఒక చర్చనీయాంశముగా రానియకండి. ఒకవేళ అలాంటి పరిస్థితే వస్తే మీరు "ఎవరి నమ్మకాలు వాళ్ళవి. ఎవరి .. వారికి ఆనందము. మా వ్యక్తిగతమైన జీవిత విధానాలను, నమ్మకాలను మేము చర్చించుకోదలచుకోలేదు" అని చెప్పండి.

నిరంతర గురుసాన్నిధ్య శిబిరములో తరచూ పాల్గొంటారని, విషయాలను అవగాహన చేసుకొనుటయే గాక, 1000 మంది క్రాంతి దర్శనము చేసిన సాధకులలో మీరు కూడా ఉంటారని ఆశిస్తూ,

మీ..............

R.K.



# మౌనంతో సహజంగా జరిగే యోగప్రక్రియలు
## యమ, నియమ, ఆసన, ప్రాణాయామాలు

(5.7.98న సుకృతవిల్లాలో యిచ్చిన ఉపన్యాసము నుండి)

ఓం.........ఓం..............ఓం..............

గురుబ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మైశ్రీ గురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మైశ్రీ గురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువఃస్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥ 3 సార్లు ॥

### హైలైట్స్:

1. చెల్లించే మూల్యం బట్టి వస్తువు విలువ వుంటుంది.
2. ఒక డాక్టరో, ఒక ఇంజనీరో అవ్వాలంటే లక్షలు ఖర్చుపెట్టి 16, 17 ఏళ్ళు గంటలకొద్దీ కష్టపడాల్సి వస్తే, ముట్టుకుంటేనే రోగాలు నయంచేసి, చనిపోయినవాళ్ళను కూడ బ్రతికించగల యోగవిద్యకి ఇంకెంత శ్రమపడాలి?
3. ఆధ్యాత్మిక ఎడారిలో ఆముదపు వృక్షాలం మనం.
4. యమ, నియమాలు తర్వాతే ఆసనాలు. మొదటిరోజే ఆసనాలు కాదు.
5. యమములు - అహింస, సత్యము, అస్తేయము, అపరిగ్రహము, బ్రహ్మచర్యము.
6. నియమములు - శౌచము, సంతోషము, స్వాధ్యాయము, తపస్సు, ఈశ్వర ప్రణిధానము.
7. 72వేల నాడుల్లోకి శ్వాస ఎలా వెళుతోందో ప్రాణాయామం ద్వారా తెలియాలి.
8. మౌనంతో యమ, నియమ, ఆసన, ప్రాణాయామాలు సహజంగానే జరుగుతాయి.
9. నాడీశోధన లేకుండా పరమాత్మతత్వం మనలో దిగదు.
10. మౌనంగా ఉండి వింటే 72వేల నాడులు దొరుకుతాయి.
11. అంతర్ముఖ యాత్ర కొరకే నా దగ్గరకి రండి, సమస్యలుంటే విగతా గురువుల్ని అడగండి.
12. అవసరాల్ని మినిమమ్ చేసుకుని, మౌనానికి మాగ్జిమమ్ టైమ్ ఇవ్వండి.
13. నవ్వు మంత్రాల్లో మౌనంగా ఉండండి.

ఆధ్యాత్మిక విద్య గురించి మాట్లాడుకునేముందు కొన్ని విషయాల్ని మనం చాలా స్పష్టమైనటువంటి అవగాహనలోకి తీసుకోవాలి. ప్రకృతిలో ఉన్నటువంటి ఒక నియమం ఏమిటీ అంటే మీరిచ్చిన ఖరీదు బట్టి వస్తువు యొక్క విలువ ఉంటుంది. పది రూపాయలకి వజ్రం దొరుకుతుంది, కోట్ల కోట్ల రూపాయలకి వజ్రం దొరుకుతుంది. కాని పది రూపాయలకి దొరికినటువంటి వజ్రానికి, కోట్ల రూపాయలకు దొరికే వజ్రానికి తేడా మీకు తెలుసుకదా! ఒకటి ఇమిటేషన్, ఇంకొకటి ఒరిజినలు. ఆధ్యాత్మిక విద్య, అసలు నిజమైనటువంటి ఆధ్యాత్మిక విద్య ఏమిటో చాలా మంది భక్తులకే తెలీదు. భక్తులకి అంటే మీరాబాయికి, కబీరుదాసుకి కాదు. మనలాంటి భక్తులకు యాక్చువల్‌గా ఆధ్యాత్మిక విద్య అంటే ఏమిటో తెలీదు.

ఓ ఇంజనీర్ అవ్వాలి, ఓ డాక్టర్ అవ్వాలి అంటే మీరు 16, 17 ఏళ్ళు గంటలకొద్దీ శ్రమ పడాలి. మీరు గంటలు కొద్దీ శ్రమ పడితే సరిపోతుందా? నేను రెడీ మాష్టారు, రోజుకి 18 గంటలు నేను కష్టపడటానికి రెడీ, ఇంజనీర్ అయిపోతాను అంటే సరిపోతుందా? దానికి తగిన పుస్తకాలు కావాలి, ఆ పుస్తకాలు

సమకూర్చి పబ్లిష్ చేసేటటువంటి వ్యక్తులు కావాలి. ఉన్నారు. మార్కెట్‌లో పుస్తకాలు ఉన్నాయి. నీకు కొనిపెట్టేవాడు ఎవడు? కొనిపెట్టేవాడున్నాడు, 18 గంటలు నేను రోజుకి చదువుతాను అంటే తిండిపెట్టే వాడెవడు? కాని ఇంజనీర్ నయిపోతాను అనే ఒక్క మాట వెనకాతల ఇవంతా ఉన్నాయి. నాకు ప్రతిపూట తిండి తింటానికుంది, వేసుకోవటానికి బట్టలున్నాయి, అవసరమైన ఫీజు కట్టటానికి కావలసినటువంటి సామర్థ్యం ఉంది. ఒకవేళ సామర్థ్యం లేకపోతే కావలసినటువంటి అప్పుతెచ్చుకో గలిగేటటువంటి అవకాశం అయినా ఉంది. కాని ఇవంతా డిస్కస్ చేస్తామా, మనం చెప్తామా, ఇదంతా అనుకుంటామా? నాకు ఇంజనీర్ చదవాలనుంది, డాక్టర్ చదవాలనుంది అంటాం.

కాని యోగవిద్యలో మాత్రం మనం చేసేటటువంటి తప్పు ఏంటీ అంటే ఏదో 108సార్లు గాయత్రీమంత్రం చేసేశాం. ఓ అరగంట సేపు రామమంత్రం చేసేశాం, భక్తులం అయిపోయాం! చాలా గొప్ప భక్తులం! కారణం ఏంటంటే అది గూడ చేసేవాళ్ళు లేరు కనక. ఆముదం వృక్షం లాంటి వాళ్ళం మనమందరం. అది గూడ ఎవడూ చేయటం లేదు. కనక చాలా గొప్ప భక్తులం మనం. కాని ఆముదం వృక్షాన్ని ఎవడూ వృక్షం అనడు. ఎడారిలో దాన్ని మహావృక్షం అంటాం. చాలా చిన్నది ఆముదం చెట్టు. కాని దానివల్ల మనం ఆధ్యాత్మిక జగత్తులో ముందుకు వెళ్ళలేం కదా! అది చాలా స్పష్టంగా అర్థం చేసుకోండి. కనీసం మన దగ్గర, మన సాధనా శిబిరాలలో సత్యానికి కొంచెమైనా మనం క్రిందకి దిగటానికి ఒప్పుకోవద్దు. చేతనవుతే ఆ లెవెల్‌కి ఎదుగుదాం. లేకపోతే ప్రయత్నం చేద్దాం తప్ప తక్కువ ప్రయత్నం చేసి ఎక్కువ పేర్లు తెచ్చేసుకుందాం అనేటటువంటి పరిస్థితే వద్దు.

యోగవిద్యలో మనం ఏం చేస్తున్నాం? చాలామందిమి యోగాసనాలు వేస్తున్నాం అంటాం. టీ.వీ.లో గూడ నేను చూస్తు ఉంటాను. యోగాసనాలు వేస్తున్నాం అనే యోగాచార్యులు నాకు కనిపిస్తూ ఉంటారు. కాని యాక్చువల్‌గా ఆసనాల స్థితి అసలు ఎప్పుడు రావాలి?

యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి. ఇవి ఎనిమిది అంగాలు. Eight Steps మళ్ళీ చెప్తాను, దాన్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

మొట్టమొదట చెప్పేది యమము. యమము అంటే సమాజంలో మీరు ఎలా జీవించాలి. అయిదు లక్షణాలు చెప్పబడి ఉంటాయి. అహింస, సత్యము, అస్తేయము, అపరిగ్రహము, బ్రహ్మచర్యము. ఈ అయిదు లక్షణాలలో ఏ ఒక్క లక్షణం మీలో లేకపోయినా, మీరు యోగసాధనకి అన్‌ఫిట్. నేను సర్దుకుంటాను మాష్టారు అంటే కుదర్దు. అయిదు మీటర్ల పొడుగు వైర్ కావాలి అంటే నాలుగుమీటర్ల పైచిలుకు తెచ్చాను మాష్టారు, సర్దుకోండి అంటే కొంటురాదు. అక్కడ మాత్రం మరేమో రూల్ ప్రకారము వెళతారు, యోగాసనాలకి మాత్రం రూల్స్ అక్కర్లేదు అంటారు.

మీకు మీరు ఏర్పరచుకోవలసిన నియమాలు అయిదున్నాయి. శౌచము, సంతోషము, స్వాధ్యాయము, తపస్సు, ఈశ్వర ప్రణిధానము.

శౌచము అంటే క్లీన్‌గా ఉండటం.

ఈశ్వర ప్రణిధానము అంటే సరెండర్, సమర్పణ. ఆ సమర్పణే నేను మీకు నేర్పుతున్నాను. మిగతా తొమ్మిది మీకు వచ్చుననే నా ఉద్దేశం. కాని అవి మీరు ఇన్నాళ్ళు చెప్పలేదుగా మాష్టారు? స్కూల్లో జాయిన్ చేస్తాను రా అంటే ఫీజు కట్టటానికి డబ్బు తెచ్చుకోమని చెప్పాలా? కంప్యూటర్ సైన్సుకి డొనేషన్ కట్టాలని చెప్పాలా ఏంటి? నా దగ్గరకెవడో వస్తే, సరే లేవయ్యా, మా మానేజ్‌మెంట్‌తో చెప్పి నీకు కంప్యూటర్ సైన్స్‌లో సీటు ఇప్పిస్తాను అంటే వాడు చేతులూపుకుంటూ వచ్చేస్తే మానేజ్‌మెంట్ ఇస్తుందా? డొనేషన్ ఎంత సార్ అని వాడు మళ్ళా నన్ను గ్యారంటీగా అడుగుతాడు. అలాగే మరి ఇక్కడ (యోగవిద్యలో) డొనేషన్ ఏంటి అని? యమ, నియమాలు.

ఆ తర్వాత ఆసనం వస్తుంది. కాని ఆసనాలు మనం ఎప్పుడు మొదలెట్టేస్తున్నాం? మొదటిరోజే ఆసనం!

తరువాత ఏంటి, ప్రాణాయామం. 72వేల నాడులు మన శరీరంలో ఉన్నాయి. ఎన్నున్నాయి మన శరీరంలో, 72వేలు. ఎక్కడున్నాయి, వాటి ఏనాటమీ ఏంటి? మీరు నమ్మరేమో కాని, బెనారస్ యూనివర్సిటీలో నేను ఎమ్.ఎస్.సి. చేస్తున్న రోజులలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి మన ఆంధ్రాలోని ఒకానొక యూనివర్సిటీ నుంచి ఒక వ్యక్తి ఇంటర్వ్యూ కెళ్ళాడు. అప్పుడు నేను బెనారస్‌లో ఉన్నాను. అక్కడ క్వొడా ఈ కథ వెళ్ళిపోయింది. లివర్ ఎక్కడుంది అని అడిగార్ట వాళ్ళు. మోకాల్లో ఉంది అన్నాట్ట. ఎమ్.బి.బి.ఎస్. పాసయిపోయి, ఎమ్.డి. చేయటానికి వెళ్ళాడు. మోకాల్లో ఉందన్నాడో, ఎక్కడుందన్నాడో నాకు తెలీదు. ఉండవలసిన చోటు మాత్రం చెప్పలేదు. ఎమ్.బి.బి.ఎస్.



పాసయిపోయాడు. మనకు ఎన్ని నాడులున్నాయి? 72వేల నాడులున్నాయి. మాకు గాయత్రి మహవిజ్ఞాన్ కంఠతా వచ్చు, అట్లే మాట్లాడితే శ్రీరామశర్మ ఆచార్య మా గురువు. ఆయన గాయత్రి మహా పండితుడు. మా తాతలు నేతులు తాగారు..... ఏంటా 72వేల నాడులు, ఎక్కడున్నాయి? మీరు ప్రాణాయామంలో గాలి పీల్చి వదుల్తే ఎక్కడికి వెళ్తుందో తెలుసా?

ఎందుకు ఇదంతా చెప్తున్నాను అంటే మనం ఎంత హీనస్థితిలో ఉండి ఎంత అద్భుతమైనటువంటి విజ్ఞానాన్ని తెలిసి గూడా కోల్పోతున్నామో! 72వేల నాడులుంటాయి అని తెలిస్తే, 72వేల నాడులు ఎక్కడున్నాయి అని ఒక్కడు అడగడు నన్ను. కాని అసలు తమాషా ఏంటంటే నాకూ తెలీదు. కాని కనీసం మీరు నన్ను అడిగితే నేనేదైనా పుస్తకం చూసి బట్టీ కొట్టి చెప్తాను కదా! 72వేలు కాదు అంటే 101 నాడులున్నాయి. ఆ 101 నాడుల్లో ఒక నాడి మాత్రమే శిరస్సు వేపు వెళుతోంది, ఆ ఒక్క నాడి గురించి తెలిసినా చాలు ప్రాణాయామంలో అని యోగ చూడామణి అని ఒక ఉపనిషత్ ఉంది అది చెప్తోంది. ఇదంతా ఎందుకు చెప్పుకొస్తున్నానో అర్థమైంది కదా! ఆసనాల తర్వాత వచ్చే ప్రాణాయామంలో ఇది తెలీకుండా మీరు గాలిపీలుస్తే ఏం లాభం? "నేను చాలా బాగా ప్రాణాయామం చేస్తున్నాను మాష్టారు, 4 గంటలసేపు ప్రాణాయామం చేస్తున్నాను" నేను ఎంత ఆనందిస్తానో! ఎంచేతంటే నేను 5 నిముషాలు కూడా చేయను. వాడు నాలుగు గంటలు చేస్తున్నాడు.

ఎందుకు ఈ బేక్‌గ్రౌండ్ అంటే. మౌనంలో ఇది మీకు తెలుస్తుంది. మీరు నిజంగా మౌనంగా కూర్చుంటే ఇవంతా (ఈ జ్ఞానం) మీలోకి దిగుతాయి. మీరు బయట ఏ గురువుని అడగక్కర్లేదు. నేను ఇక్కడ మిమ్మల్ని మౌనంగా ఎందుకు కూర్చోమంటున్నాను అంటే ఇవి మీకు తెలుస్తాయని. ఇది తెలీలేదు అంటే మీరు మౌనంగా లేరని అర్థం. దానికేముంది, ప్రాక్టీస్ చెయ్యండి.

ఎమ్.ఎస్.సి. చదువుతున్నప్పుడు ఉమేష్ అని నేపాల్ నుంచొచ్చిన ఒక ఫ్రెండ్ ఉండేవాడు. చాలా బాగా పాటలు పాడేవాడు. ఎంతబాగా పాడేవాడు అంటే మేము సెకండ్‌షో సినిమాకు 5, 6గురం సైకిళ్ళమీద డబుల్స్ వెళ్ళేవాళ్ళం. అతను ఒక సైకిల్‌మీద ముందు కూర్చునేవాడు. గొంతెత్తి పాడేవాడు. కాసేపున్నాక చూస్తే వెనకాతల కొన్ని వందలమంది ఉండేవారు. వందలు అనేది అతిశయోక్తి అనుకోండి, ఒక గ్రూప్ ఉండేది. అంత అందంగా పాడేవాడు. సహజంగా బాగా పాటలు పాడేవారికి స్నేహితులు ఎలాంటి వాళ్ళుంటారు, నాలాంటి వాళ్ళుంటారు.

## సహజంగా వచ్చే యోగసిద్ధులు

ప్రతి మనిషి సిద్ధులు కావాలని కోరుకుంటాడు. పాతంజలి మహర్షి తన యోగసూత్రాలలో అవి సహజంగానే వస్తాయి అని వ్రాస్తాడు. వాటికి ప్రాణాయామాలు, యోగసాధనలు, గాయత్రీమంత్ర జపాలు చేసెయ్యక్కరలేదు.

అహింస : అహింసను నిజంగా పాటించగలుగుతే తత్ సన్నిధౌ వైర త్యాగః అతని సన్నిధానంలో శత్రువులు గూడ మిత్రులౌతారు. అతని సన్నిధానంలో మాత్రమే. మూర్ఖ గేటు దాటితే కొట్టేసుకుంటారు. అందుకే పూర్వం వాల్మీకి లాంటి ఋషుల ఆశ్రమాల్లో సింహము ఆవు కలసి ఒకే చోట నీళ్ళు త్రాగేవి. ఈ అహింస మీరు ప్రాక్టీస్ చేస్తే ప్రపంచంలోని వారందరూ నా మిత్రులే అనే భావన మీకు రావాలి.

అపరిగ్రహము : అపరిగ్రహము అంటే ఆహారము కాని, ఇంకేదైనా ఎంత అవసరమో అంత మాత్రమే తీసుకోవడం. ఇది 14 యేళ్ళు కనక ప్రాక్టీస్ చేయగలుగుతే భూమిలోపల ఉన్నటువంటి నిధి నిక్షేపాలన్నీ మీకు కనిపిస్తాయి అంటాడు వివేకానంద. దీనికి పెద్ద ఉదాహరణ ఏంటంటే ఇండియాను ఇండస్ట్రలైజ్ చేయాలని అనుకుంటున్నప్పుడు టాటా పూర్వజులు నౌసర్జీటాటాయో ఎవరో అడిగితే అలా ఎవరో తీసుకెళ్ళి ఇక్కడ ఐరన్ ఫ్యాక్టరీ పెట్టు అని చూపిస్తాడు. ఇప్పుడు మీకు తెలుసుగదా టాటా ఎంత గొప్పదో. పిల్లలకి తిండి కూరేయకుండా వాళ్ళకి అవసరమైనంత మాత్రమే పెడితే వాళ్ళల్లో మందగొండితనం పోయి, వాళ్ళ సబ్జెక్టుల్లోని లోతుపాతులు (నిధి నిక్షేపాలు) తెలుసుకుంటారు.

సత్యము : పన్నెండు సంవత్సరాలు ఎవరైనా అబద్ధం చెప్పకుండా సత్యం మాత్రమే చెప్తే వాళ్ళు ఏది అంటే అది జరుగుతుందని వివేకానంద అమ్యూజ్‌మెంట్ పార్కులో భాషిస్తాడు. కరెంట్ జాగ్రత్తగా అంటే చిన్నపిల్లలకి పన్నెండేళ్ళ వరకు అబద్ధం చెప్పాల్సిన అవసరం రాదు. వాళ్ళకి సత్యసంధత, ఆటోమాటిక్‌గా వస్తుంది. అప్పుడు ఆ యుగం ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఆ సమాజం ఎలా ఉంటుందో ఊహించుకోండి.

నన్ను చూసి అతనికి పాపం సిగ్గేసేది. నీకు అస్సలు సంగీత జ్ఞానం లేదు రామకృష్ణా, నీక్కూడా సంగీతం నేర్పుతాను అనేవాడు. అతను 'స' అంటే నేను కూడ 'స' అనేవాడిని. నువు 'స' అంటం లేదు 'గ' అంటున్నావ్ అనేవాడు. నాకు ఇప్పటికీ అర్థం కాలేదు, నేను 'స' అంటే అది 'గ' ఎలా అయ్యేదో?

ప్రాణాయామం మనం చేస్తున్నప్పుడు ప్రాణాయామంలో మనలో ఉండేటటు వంటి ఆ నాడులు ఏ విధంగా ప్రతి స్పందిస్తాయో, ఆ ప్రతిస్పందన తెలియకుండా, నాడీశోధన లేకుండా ఆ పరమాత్మతత్వం ఎలా దిగుతుంది? కరెంటు పాస్ అవ్వకపోతే మొట్టమొదట మనం చేసే పని ఏంటంటే వైర్ని కాస్త గీకుతాం. ఎందుకు, తుప్పట్టిందేమో, కిలుం పట్టిందేమో! కిలుం పడితే కరెంటు పాస్ కాదు. మరి ఎన్ని జన్మల చిలుం మనలో ఉందో? ఒక రోజా, రెండు రోజులా, కొన్ని వేల జన్మల చిలుం. ఒక రోజు, రెండ్రోజుల్లో ఎక్కడపోతుంది? మౌనంలో అవి పోతాయి. మీరు మౌనంగా ఉండగలిగితే ఒక్క ఊపులో కొట్టుకుపోతాయి. అందుకు మౌనంగా ఉండమనేది. అటు ఆసనానికి ఉపయోగపడుతుంది, ఇటు ప్రాణాయామంలో గూడ మీకు కావలసినటువంటి 72వేల నాడులని అది చూపిస్తుంది. ఆ స్థితిలో మీరు ఒక్కొక్కనాడిని పట్టుకుని, ఇదిగో ఈ నాడి ఇటు వెళుతోంది అని పట్టుకోగలరు. కాని ఎప్పుడు పట్టుకోగలరు? మీరు మౌనంగా ఉండగలుగుతే. మౌనంగా ఉండి ఈ దృష్టితో ఉంటే.

మీరు మౌనంగా ఉండి ఏదో ఆలోచిస్తూ ఉంటే, దూరంగా ఏదో పాట వస్తూ ఉంటే, ఆ పాట చరణాలు చెప్పగలరా అంటే చెప్పలేరు. ఎంచేత, మౌనంగా ఉండి మీరు వింటం లేదు. చాలా మంది అసలు ముందు మౌనంగానే ఉండటం లేదు. మౌనంగా ఉన్నా ఆ మౌనాన్ని ఎలా ఉపయోగించుకోవాలి? ఇలా ఉపయోగించుకోండి. గంటలు గంటలు ఋషులు మౌనంగా కూర్చుని ఏం చేసేవారని మీ ఉద్దేశ్యం? ఇది గమనించేవారు గంటలు గంటలు, సంవత్సరాలు ఋషులు తపస్సు చేసేవారు అంటే రాత్రి ఒంటిగంటకో, రెండు గంటలకో వాళ్ళు ఆసనం మీద నుంచి లేచి ఒక కప్పుడు పాలో ఏదో త్రాగేవారు. నిత్యకృత్యాలు, స్నానం అదీ ముగించుకుని మళ్ళా కూర్చుండిపోయేవారు. అలాగ సంవత్సరాలు, సంవత్సరాలు, వేల వేల సంవత్సరాలు చేస్తే ఆ 72వేల నాడులు వాళ్ళకు దొరికాయి.

అంతర్ముఖ యాత్ర. అంతర్ముఖ యాత్ర కావాలి మనకి. అదీ ఇక్కడ మనం నేర్చుకోవలసింది. అంతకంటే తక్కువ కావల్సిన

## మాటల్లోని విషం

శ్రీకృష్ణుడు నిర్యాణం చెందినప్పుడు ప్రక్కనే ఉన్నటువంటి ఒక మహర్షి హిమాలయాలలో ఇప్పటికీ జీవించే ఉన్నాడు. ఆయన పేరు జ్వాలాకూల్ మహర్షి. ఆయన భగవద్గీత యొక్క నాలుగవ అధ్యాయంలో ౩వ శ్లోకం మీద ఒక పుస్తకం వ్రాశాడు. ౨౦౦ పేజీల బుక్ వ్రాసి ఇంక వ్రాయలేను అని చెప్పి చేతులెత్తేశాడు.

ఆ పుస్తకంలో ఒకచోట దోమలు ఎందుకు ఎక్కువయ్యాయి అంటే నీ మాటలు ఎక్కువయ్యాయి కనక అని చాలా వ్రాస్తాడు. అతనేదో నవ్వులాటకి వ్రాశాడనుకుంటున్నారేమో, కాదు. చాలా సీరియస్‌గా వ్రాస్తాడు. ఈ విషపురుగులు కాని, తేళ్ళు, దోమలు లాంటివి కాని ఎందుకున్నాయి అంటే మీ మాటల్లో విషం ఉంది. కాబట్టి. మీరు నోరు తెరుస్తే విషం తప్ప ఇంకేం ఉండదుగ. ప్రక్కవాడి మంచి గురించి ఎప్పుడైనా చెప్పండి చూద్దాం.

మల్లాది వెంకట కృష్ణమూర్తి ఏదో ఒక నవల్లో ఒక సంఘటన వ్రాస్తాడు. అందులో మనిషి చెడుని నమ్మినంత తొందరగా మంచిని నమ్మడని వ్రాస్తాడు. ఆ సంఘటన ఏంటంటే ఒక కాలనీ పబ్లిక్ కుళాయి దగ్గర అందరూ మంచినీళ్ళు పట్టుకుంటూ ఉంటారు. ఇంతలో ఎవరో ఆ ప్రక్క ఇంట్లో ఉన్న రైటర్‌కి పదివేల రూపాయల బెస్ట్ రైటర్ అవార్డు వచ్చిందని అంటే వాడు రైటరా, వాడి మొహం వాడికేం వస్తుంది అన్నార్ట. రెండవరోజు ఫలానావాళ్ళ్ని పోలీసులు ఎత్తుకుపోయారు అంటే మాకు తెలుసుగా, వాడు మొదట్నుంచి అంతేగా అన్నార్ట. అవార్డు వచ్చిందంటే మాత్రం మనం ఒప్పుకోం. మన కేరక్టర్‌లో ఎంత విషం ఉందో చూసుకోండి. అది మౌనంలో పోతుంది.



వాళ్ళు నా దగ్గరికి రాకండి అంటున్నాను నేను. చాలా మంది గురువులున్నారు. సత్యసాయిబాబా ఉన్నాడు, షిర్డీసాయిబాబా ఉన్నాడు. పెట్టాం గదా వాళ్ళని, మీకు బాధలేవైనా ఉంటే అడగండి. మనిషికి బాధలుంటాయి, ఏం వదిలేయటం లేదుగా! తలనొప్పి ఉన్నప్పుడు మాత్ర వేయకుండా తలనొప్పికి లెక్చర్ కొడతానంటే ఏం లాభం? ముందు తలనొప్పి తగ్గాలి. తలనొప్పి తగ్గాలి అంటే మీరు నన్ను అడగక్కర్లేదు, కెమిస్ట్రీ లెక్చరర్ని తలనొప్పి మాత్ర అడగక్కర్లేదు. మీరు అక్కడ కాంపౌండర్ని అడిగినా తలనొప్పి మాత్ర చెప్తాడు. వేసేసుకుని వచ్చెయ్యొచ్చు. అంటే షిర్డీసాయిని కాంపౌండర్ అని అనటం లేదు. నాకు చేతకాని కోరికలు ఆయన తీర్చగలడు. ఆయన్ని అడగండి. అడిగే విధానం చెప్పాను కదా! అలాగ మనం ఒకటీ రెండూ కాదు, ఆరుగురు జంటల్ని ఏర్పరచుకున్నాం. మీకు కావలసినవి వాళ్ళని అడగండి.

ఇక్కడేం చెయ్యాలి మీరు? నేను చెప్పిందే చెయ్యండి. మీకు ఏం కావాలో నన్ను అడక్కండి. కాలేజీకి వెళ్ళి ఇవాళ మా యింట్లో వంట వండలేదు సార్ అని అడిగిన స్టూడెంట్‌ని నేను ఇంతవరకు చూడలేదు. ఇది కావాలి సార్, అది కావాలి సార్, పెన్ను కావాలి సార్ అని ఎవడు అడగలేదు.

ఆధ్యాత్మిక జగత్తులో ఈ మౌనములో మీరు గమనించుకోవలసిన నాలుగు విషయాలు యమ, నియమ, ఆసన, ప్రాణాయామాలు. ఇవి వాటంతట అవే జరుగుతాయనేది జాగ్రత్తగా అర్థం చేసుకోండి. చెట్టుకి మనం నీరు పోశాం. మీరేం పట్టకారు పెట్టి పీకి పొడుగు ఎదుగు, పొడుగు ఎదుగు అని అడగక్కర్లేదు. మీరేం చేయక్కర్లేదు, మీరేదైనా చేస్తే ఊడిపడుతుంది. మీరే చేయక్కర్లేదు. మీరు చేయడమే తప్పు. మౌనంగా ఉండండి. ఆ మౌనంలోంచే ఆ అంకురం ఉద్భవిస్తుంది. సైలెన్స్! కాని ఆ అంకురం ఉద్భవించటానికి ఎరువులు వేస్తాం, నీళ్ళు పోస్తాం, ఎండ పడుతోందో లేదో చూస్కుంటాం కదా! అది చూస్కోండి. ఆకలేస్తే కావలసింది తినండి. మితాహారంగా తినండి. ఎక్కువ తినకండి. ఎంత తక్కువ తినగలిగితే అంత. అది చాలా జాగ్రత్తగా పాటించండి.

రెండు విషయాలలో భక్తుల్ని చూసి భలే గర్విస్తూ ఉంటాను నేను. ఒక దానికి నన్ను ఉదాహరణగా చెప్పుకుంటాను. ఈ ఎండాకాలంలోనే ఒక ఆశ్రమానికి వెళ్ళాను నేను. మూడు రోజులు ఉన్నానక్కడ. మూడురోజులు ఉన్నాను కదా అని క్రింద గుడి ఉంటే ఆ గుడిలో వందరూపాయలు వేద్దామని నేను మనసులో అనుకున్నాను. మెట్లు దిగుతున్నాను, వంద ఎందుకులే యాభై వేద్దాం అనుకున్నాను. గుళ్ళోకి వెళ్ళి హారతి యిచ్చాక పర్సు తీస్తే మనస్కరించలేదు, పది రూపాయలు వేశాను. ఆధ్యాత్మిక జగత్తులో ఎక్కడైనా ఇవ్వగలిగినంత అంటంలో అర్థం ఏంటో తెలుసా, మాగ్జిమమ్ అని. మాగ్జిమమ్ పాజిబుల్ అని. మినిమమ్ పాజిబుల్ అని కాదు. కాని నేను ఘనుణ్ణి కదా, అక్కడ మూడు రోజులుండి పది రూపాయలు వేశాను. దీనికి రివర్స్ ఆహారంలో చేస్తాం మనం. అందుకు ఈ ఉదాహరణ చెప్పేది. ఆహారంలో తగినంత అంటే అర్థం ఏంటంటే ఎంత మినిమమ్ అయితే తక్కువ తినండి. ఆహారంలో ఎగ్జాక్ట్ రివర్స్ చేస్తాం. మాగ్జిమమ్ తింటాం. మిగతా విషయాల్లో మినిమమ్ చేస్తాం. అలా చేయకండి.

ఈ శిబిరానికి మూడు రోజుల్లో, నాలుగు రోజుల్లో వీలయినంత మాగ్జిమమ్ టైమ్ ఇవ్వండి. తొమ్మిది రోజులు ఐడియల్ టైమింగ్. వీలుంటే సరే, లేకపోతే ఈ నియమాల్ని గుర్తుంచుకోండి. మాగ్జిమమ్ టైం ఇవ్వండి. అందుకు ఈ ఉదాహరణ యిచ్చేది. డబ్బు గురించి నేను మాట్లాడ్డం లేదు. డబ్బు ఏం చేసుకుంటాం? ఆధ్యాత్మిక జగత్తులో డబ్బు ఎందుకూ పనికిరాదు. మీ టైం, మీ కాలాన్ని మాగ్జిమమ్ ఇవ్వండి. మొత్తం ఇదంతా చెప్పాక, నా దగ్గరికి ఒక ఎమ్.బి.బి.యస్. స్టూడెంట్ వచ్చాడు. మూడు సార్లు గాయత్రి చేసుకుంటే చాలా మాస్టారు అన్నాడు. భలే ఆనందించాను నేను. అసలు మూడుసార్లు కూడా ఎందుకయ్యా, ఒకసారి చేసుకో చాలు అన్నాను. పెద్ద ఎవర్ని ఉద్ధరించినట్లు? నీ బెస్ట్‌బుక్స్ ఎన్నిసార్లు చదువుతావు? పాయింట్ అర్థమైంది కదా! మౌనంలో ఎంతసేపు ఉండాలి అనే దాని గురించి చెప్తున్నాను. ఇక్కడయినా సరే, ఇంట్లో అయినా సరే.

మౌనంగా ఉండటం అంటే, చాలా సీరియస్‌గా చెప్తున్నాను, మీరు నవ్వుముఖాల్తో మౌనంగా ఉండండి. కొంతమంది మౌనంగా ఉన్నారంటే ఆ మొహం సీరియస్ అయిపోయి ఇంక ఆ చుట్టుప్రక్కల ఉన్నవాళ్ళకి భయం వేస్తుంది. మౌనంగా ఉంటే సీరియస్‌గా ఉండక్కర్లేదు. నవ్వుతూ ఉండొచ్చు. ఏం చేస్తున్నారో అని చాలా మంది మొహాల్లోకి నేను ఒకసారి అలా తొంగి చూస్తూ ఉంటాను. ఇంత చెప్పినా ఎంత కోపంగా ఉంటారో వాళ్ళు. అంటే వాళ్ళు కోపంగా లేరు. ఆ మౌనంగా ఉండేసరికల్లా లోపలున్నటు వంటి భావాలు బైటికొస్తున్నాయి. అలాగని గాభరాపడకండి. అవి

ఆటోమాటిక్‌గా రిఫ్లెక్ట్ అవుతాయి. అందులో తప్పేం లేదు. కాని మీరు కాస్త నవ్వు మొహం పెట్టుకుంటే అవి తొందరగాపోతాయి.

సాధ్యమైనంతసేపు మౌనంగా ఉండండి. ఈ మౌనం ద్వారా 5 సామాజికమైనటువంటి లక్షణాలు మీలో ప్రోది చెందాలి. ఈ అయిదు సామాజికమైనటువంటి లక్షణాలు మీలో ఉండకపోతే మీరు యోగసాధనకి ఎందుకూ పనికిరారు. వాటిని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

అహింస : దీన్ని మీరు చాలా తీవ్రంగా మాగ్జిమమ్ పాజిబుల్ ఎక్స్టెంట్ ప్రయత్నించండి. దీని యొక్క పరాకాష్ఠ ఏంటంటే,

14. అహింస - అహింస ప్రాక్టీస్ చేస్తే పాములు, క్రూర జంతువులతో సహజీవనం చేయవచ్చు.
15. మాటల్లో విషం కక్కుతూ చేసే యోగసాధన మాడి మసి అయిపోతుంది.
16. గురువుల కోపంలో కూడ ప్రేమే కన్పిస్తుంది. మన ప్రేమలో కూడ హింస కన్పిస్తుంది.
17. సత్యం - ఎప్పుడైనా పొరపాటున సత్యం చెప్తాం, తప్ప ఎప్పుడైనా నిజం చెప్తే కదా!
18. హాయిగా అబద్ధాలు చెప్పుకోండి (?)
19. అస్తేయము - మీది కానిదేదీ తీసుకోకండి.
20. అపరిగ్రహము - శరీరానికి అవసరమైనంత మాత్రమే ఇవ్వండి.
21. బ్రహ్మచర్యం - పరబ్రహ్మం గురించి, ఒక విశాలమైన పద్ధతి గురించి ఆలోచిస్తూ ఉంటే మిగతా ఆలోచనలు రావు.
22. మహావ్రతము - అహింస, సత్యము, అస్తేయము, అపరిగ్రహము, బ్రహ్మచర్యము.

యోగుల యొక్క చరిత్ర మనం చదువుతున్నప్పుడు పాములు, క్రూరజంతువులన్నీ గూడ వాళ్ళ ప్రక్కనే పడుకోవడం మనం గమనిస్తాం. మీరు అహింస ప్రాక్టీస్ చేస్తే మీకు గూడ ఆ స్థితి వస్తుంది. అహింస అనేది మౌనంలో ఎలా డెవలప్ అవుతుందో జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మౌనంగా ఉండి, ఆలోచనా రహితమైన స్థితిలో మీరుంటే ప్రక్కవాడు ఏదైనా అన్నా మీకు ఏ బాధ ఉండదు. లేకపోతే మహాభారత యుద్ధమే. ద్రౌపది నవ్వడం వల్ల మహాభారత యుద్ధం వచ్చిందని చెప్తారు గదా! కాని అది కరెక్ట్ కాదు, నమ్మకండి. పెద్దలు చెప్తున్నారు కనక ఉదాహరణకి సరిపోతుందని చెప్పానంతే. మౌనంగా ఉన్నప్పుడు మీరు దేనికీ రియాక్ట్ కారు. కాని నవ్వుతూ ఉంటారు. అది అర్థం చేసుకోండి. అహింస ఆటోమాటిక్‌గా ప్రాక్టీస్ అయిపోతుంది. ఆ స్థితిలో మీరు ఎవర్ని బాధ పెట్టగలరు? నోరు విప్పరు కాబట్టి మాటల ద్వారా బాధపెట్టలేరు. చేతలద్వారా బాధపెట్టరు. ఎంచేత? చెయ్యాలనే ఆలోచన వస్తేనేకదా కాళ్ళూ, చేతులూ కదిలేది. ఆ స్థితికి మీరు ఎదగగలగాలి.

అహింస ప్రాక్టీస్ లేకుండా అసలు మీరు యోగసాధనలో ముందుకెళ్ళ లేరు. కాని మన మాటలయొక్క తీక్షణత మీరు చూసుకోండి, అసలు ఎదుటివాణ్ణి అలా అనకపోతే మన నోరు ఊరుకోదు. అలా అలా ఏదో అనాలి. అది మౌనంలో పోతుంది. యోగసాధనకి మౌనం బేసిస్ అని ఎందుకు మిమ్మల్ని ఇలాగ కూర్చోపెట్టి వాయిస్తున్నాను అంటే అందుకు.

మీరు మీ వాక్కును ఉపయోగిస్తున్నప్పుడు, మీరు నోరు విప్పి మాట్లాడుతున్నప్పుడు ఎవర్నీ బాధపెట్టకండి. అసలు బాధపెట్టే ప్రసక్తే లేదు. కాని మనం ప్రతీదానికి ఆఖరికి పిల్లల్ని చదువుకోవడం లేదు అని తిట్టడానికి కూడ మన వాక్కుని అద్భుతంగా ఉపయోగిస్తాం. ప్రక్కవాళ్ళని అనవసరంగా కించపర్చకండి. ప్రక్కవాళ్ళని మాటలతో బాధపెట్టకండి. అది ట్రై చెయ్యండి. బై ఛాన్స్ మాట్లాడాల్సి వస్తే ప్రేమగా మాట్లాడండి. మంచిగా మాట్లాడండి. వాళ్ళకి హితము కోరేటట్టు మాట్లాడండి. ఇది లేకుండా నేను యోగసాధన చేస్తున్నాను సార్ అంటే అది ఎందుకూ పనికిరాదు. ఆ యోగసాధన మట్టి అయిపోతుంది, మాడి మసి అయిపోతుంది. కాలిపోయినటువంటి బీజం ఏం మొలకెత్తుతుంది? మొలకెత్తదు.

వాక్కు నిర్వీర్యమైపోతే అంతా వేస్ట్. ఆ వాక్కుకి శక్తి రావాలి అంటే దానికి బాధపెట్టేటటువంటి గుణం పోవాలి. అందుకే గురువులు ఎంత తిట్టినా మీకు బాధ వెయ్యదు. ఇంకా తిట్టించుకుంటాం మనం. షిర్డీసాయి వాళ్ళ కథల్లో మనం చదువుతాంగదా, ఇంకా తిట్టండి అంటాం. ఎంచేత, అహింస. వాళ్ళకి బాధపెట్టే గుణం లేదు. ఆ వాక్కు, ఆ శాపము, ఆ కోపంలో గూడా ప్రేమే కనిపిస్తుంది మనకి. మన ప్రేమలో గూడా హింస కన్పిస్తుంది.



అహింస, ఇది బాగా ప్రాక్టీస్ చెయ్యండి.

సత్యము : ఉన్నది ఉన్నట్టు చెప్పటం అంతే. అంతకంటే ఎక్కువా చెప్పొద్దు, తక్కువా చెప్పొద్దు. ఇది కనక మీరు పన్నెండేళ్ళు ప్రాక్టీస్ చేస్తే మీ నోటిలోంచి ఏం వస్తే అది సత్యం అవుతుందని అంటాడు వివేకానంద. పతివ్రతల కథలు అవీ చదివినప్పుడు రేప్రొద్దున్న సూర్యుడు రాడు అంటే ఆగిపోవడం మీకు అసంభవం, నాన్సెన్స్ అన్పిస్తుంది. నాన్సెన్స్ ఏం కాదు, అసలు మీరు సత్యం ఎప్పుడైనా మాట్లాడితే కదా, ఏదైనా ఆగటానికి. యాక్సిడెంటల్‌గ మీరు సత్యం చెప్పాలి తప్ప నిజంగా సత్యం అసలు మనం చెప్పలేమాయె. కాని నిజంగా పన్నెండేళ్ళు గనక నువ్వు సత్యం చెప్తే నువు ఏది అంటే అది జరుగుతుందని వివేకానంద థవుజండ్ ఐలండ్ పార్కులో ఛాలెంజ్ చేస్తాడు.

పేరెంట్సం గనక జాగ్రత్తగా ఉంటే చిన్నపిల్లలకి పన్నెండేళ్ళ వరకు అబద్ధం చెప్పాల్సిన అవసరం ఏం లేదు. వాళ్ళకసలు అబద్ధం చెప్పాల్సిన అవసరం ఏముందో చెప్పండి? వాళ్ళకి సత్యసంధత ఆటోమాటిక్‌గా వస్తుంది. అసలు ఆ యుగం ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఆ సమాజం ఎలా ఉంటుందో ఊహించుకోండి. కాని వాళ్ళకి మనం ఏం చెప్తాం, అంకుల్ వచ్చినట్టున్నాడు, లేనని చెప్పెయ్. ఇంక ఏం యోగసాధనలు చేస్తాం? ఇది కరెక్ట్ చేసుకోండి.

కాని ఇప్పుడు ఈ క్షణంలో మిమ్మల్ని మారిపొమ్మంటే చాలా ప్రమాదాలొస్తాయి. కామన్‌సెన్స్ ఉపయోగించుకోండి. ఈ కాలంలో ఉన్నటువంటి వాతావరణంలో కుదరదు. ప్రస్తుతం హాయిగా అబద్ధాలు చెప్పుకోండి మీరు. ఎక్కడ, బయట. ఇంటిలోపల చెప్పకండి. అందుకే సినిమాలు అన్నిట్లో గూడ డబుల్‌రోల్స్ వస్తున్నాయి. మీరు గూడ యోగసాధనలో డబుల్ రోల్స్ ప్లే చేయడం నేర్చుకోండి. మన ఆఫీసర్ని వాళ్ళతో వాళ్ళ గురించి ఏమనుకుంటున్నామో నిజం చెప్దామనుకోండి, రెండవ రోజు మనం ఆఫీసులో ఉండం. మరి అలాంటిపని మాష్టారు మీరు చెప్పారు గనక చేశాను అని నా దగ్గరికి వచ్చారనుకో, యోగసాధకుడిగా నువు రైటే, కామన్‌సెన్స్ యాస్‌పెక్ట్‌లో కొంపలంటుకుంటాయి. అంచేత గేటులోపలే యోగసాధన. ఇక్కడ చాలా స్ట్రిక్టుగా మీరు అబద్ధం చెప్పకండి. ఇంట్లో అబద్ధం చెప్పాల్సిన అవసరం ఏముంది, స్నేహితుల్తో అబద్ధం చెప్పాల్సిన అవసరం ఏముంది? ఆ గీతలు గీసుకోవడం నేర్చుకోండి.

అస్తేయము : మీది కానిది ఏదీ మీరు తీసుకోకండి. కనీసం ముట్టుకోకండి. స్టూడెంట్ చదువుకుంటున్నాడు. వాడికి పెన్ను ఎవరు కొంటారు? వాళ్ళ నాన్న. వాళ్ళ నాన్న అయినా పెన్ను స్టూడెంట్‌ది కాదు కదా! ఈ విధంగా ఆలోచిస్తే ఎక్కడి వరకు తీసుకెళుతుందో చూడండి. కామన్‌సెన్సు ఉపయోగిస్తూ దీనిని పాటించండి.

అపరిగ్రహము : అవసరమైనంతే తీసుకుని మిగతాది వదిలి వెయ్యటం. అపరిగ్రహంలో మీ శరీరానికి అవసరము లేనిది ఇవ్వకండి. ఎవరింటికైనా వెళ్ళినప్పుడు ఇంకొక అట్టు వేసుకోండి మాష్టారు, ఒక కప్పు టీ తాగండి మాష్టారు అంటారు. నీకు అవసరం లేకపోతే తీసుకోకు. అపరిగ్రహం అంటే అది.

శరీరానికి అవసరం లేనప్పుడు ఉంది కదా అని తినకండి. చాలామంది ఇళ్ళల్లో ఈ మాట వింటూ ఉంటాను, మిగిలిపోయింది కదా అని తినేస్తారు. అడుక్కునే వాళ్ళకు వెయ్యొచ్చు కదా! అడుక్కునే వాళ్ళకు వేస్తే రోజూ ఇంటికొస్తారు అంటే బయట ఎవరికో వెయ్యొచ్చు కదా, నువ్వెందుకు తింటం, డస్ట్‌బిన్‌లో వేసుకోవటం. ఎందుకు తింటున్నావ్ అంటే మిగిలిపోయింది అని, ఫ్రిజ్‌లో పెట్టుకుని మరీ తింటారు. వండేదే తక్కువ వండుకోండి.



## గురుదేవుల అపరిగ్రహం

గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్యస్వామి ఈ అపరిగ్రహంలో ఏ లెవెల్‌లో ఉండేది అంటే ఇలాగ మధ్యాహ్నం మూడుగంటలకి ఆయన మమ్మల్ని ఇంటర్వ్యూకి పిలిచేవాడు. హరిద్వార్‌లో కూడా ఎండలు గుంటూరులాగానే ఉంటాయి. అక్కడేం తక్కువ ఉండవు. మూడుగంటలకి మేం లోపలికి వెళితే అప్పుడు ఆయనలేచి ఫేన్ వేసేవాడు. ఆయన వేసుకునేవాడు కాదు. మా ఇంటర్వ్యూ అయిపోయి, మేం మాట్లాడాక బయటకు వెళ్ళిపోతే మళ్ళా ఫేన్ ఆపేసేవాడు. ఆయన ఫేన్ వేసుకు కూర్చునేవాడు కాదు. మీకు అవసరం లేనివి, ఎంత తగ్గించుకోగలరో చూసుకోండి. మీ అవసరాలను మినిమమ్ చేసుకోండి.

## అపరిగ్రహంలో చిట్కాలు



ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌గా చెప్తున్నాను. మనం తినే తిండిలో కొంతైనాతం మీరు తగ్గించుకుని తిన్నా మీకు శారీరకంగా ఏ లోటు రాదు. మాస్టారు, మా పిల్లవాడు పాలుతప్ప ఏం తాగటం లేదు! అదృష్టవంతుడు, ఎందుకు వాణ్ణి తగలెడుతున్నారు. మా పిల్లవాడు తిండి తింటం లేదు! అదృష్టవంతుడు, ఎందుకు వాడికి కూరటం. ఆడుకుంటూ ఉంటే, చురుగ్గా ఉంటే తినక పోయినా ఫరవాలేదు. చురుగ్గా ఉన్నాడో లేదో చూసుకోండి చాలు. ఆకలేస్తే పెట్టండి. వాడికి ఆకలేయకపోతే టైమయిపోయిందని కూరకండి.

అవసరం అయితే తప్ప నోట్లోకి ఏదీ వెళ్ళనివ్వకండి. దాహం వేసింది, వెళ్ళి మంచినీళ్ళు తాగేయకండి. కూర్చోండి. దాహం వేసింది అని చూడండి. ఆకలేస్తోంది, ఆకలేస్తోంది అని చూడండి. దాన్ని గమనించండి, తినకండి. ఇంక మూర్ఛవచ్చి పడిపోయే స్థితివస్తే అప్పుడు తినండి.

బ్రహ్మచర్యం : ఈ బ్రహ్మచర్యం గురించి కూడ చాలా పిచ్చి పిచ్చి ఆలోచనలున్నాయి. మీరు ఎప్పుడూ ఒక విశాలమైన పద్ధతి గురించి ఆలోచిస్తూ ఉంటే మిగతా ఆలోచనలు మీకు రావు. ఎగ్జామినేషన్ డేట్స్‌లో మీకు పరీక్షలు తప్ప ఇంకేం గుర్తు రావు. అదే విధంగా ఆ బ్రహ్మం గురించి ఆ పరబ్రహ్మం గురించి మీరు ఆలోచిస్తూ ఉంటే మిగతా ఆలోచనలు అసలు రావు. కాని అది తప్ప మిగతా ఆలోచనలే మీరు ఆలోచిస్తూ కూర్చుంటే అదే నెత్తికెక్కుతుంది. మనం చేసేటటువంటి తప్పు అది.

### మహావ్రతము

అహింస, సత్యము, అస్తేయము, అపరిగ్రహము, బ్రహ్మచర్యము - ఈ అయిదు యోగసాధకులు పాటించి తీరాల్సిందే. ఈ అయిదు రూల్స్‌ని కలిపి మహావ్రతము అంటాం. మహావ్రతమని ఎప్పుడు అంటాం అంటే ఎట్టి పరిస్థితుల్లోను ఈ నియమాన్ని జవదాటకూడదు.

ఇవి ప్రాక్టీస్ చేసుకుంటూ మౌనంలో ఎంతసేపు కూర్చోగలరో సాధన చెయ్యండి. ఎంచేత, ఇవంతా సహజంగా జరుగుతాయి. మీరేం చెయ్యొద్దు. మీరేం చెయ్యక్కర్లేదు. అన్నం ముద్ద నోట్లో వేసుకున్నారు అంటే మీ అన్ని ఇంద్రియాలకి శక్తి వెళ్ళిపోతుంది. కంటికి స్పెషల్‌గా ఒక శక్తి చెవులకి స్పెషల్‌గా ఒక శక్తి, డైజెషన్‌కి స్పెషల్ అనేం అక్కర్లేదు కదా! ఆహారం నోట్లోకి తీసుకుంటే, శక్తి అన్ని వైపులకి ఎలా వెళుతుందో అలాగే మౌనం ద్వారా ఇవన్నీ సహజంగా జరుగుతాయి.

స్వస్తి.


**COSMIC VISION**

(English Monthly)

Subscribe now to Cosmic Vision. Understand the Divine plan. Become a Co-worker along with Masters and Angles. Understand the laws of nature.

**ANNUAL SUBSCRIPTION : RS. 120/-**

By Cheque / D.D. to

**K.S.R.C. Srikar Murthy,**

Smarthugami Publications (Pvt.) Ltd.,

Geetha Nivas, Behind Hindu College,

GUNTUR.

Ph : 225822.




# భగవంతుణ్ణి అడుక్కోకండి

## అయన ఉనికిని గుర్తిస్తే చాలు



1. గురువుయొక్క సాన్నిధ్యాన్ని ఒక్క సెకండుపాటు అనుభూతి చెందగలుగుతే ఏ సమస్యలూ ఉండవు.
2. సాధనలు చేయకపోయినా పర్వాలేదు, మీ మనస్సు మాత్రం గురువువైపు ఉండాలి.
3. భౌతికస్థైన యూవ పోగొట్టుకోవటానికి సింపుల్ ఫార్ములా.
4. ఎల్లప్పుడూ గుర్తుంచుకోవలసిన విషయాలు - మృత్యువు, వివేకము.
5. లేనిపోని త్యాగాలతో బాధ్యతల్ని వదిలి పారిపోవటాన్ని ఏ గురువు హర్షించడు.
6. కరుణాసాగరుడు, సర్వసమర్థుడు అయిన భగవంతుడు కూడ మనకి ఆనందకర పరిస్థితుల్ని ఇవ్వలేకపోతున్నాడు. ఎంత శక్తిమంతులమో!
7. మీరు ఏ పరిస్థితుల్లో ఉన్నా అది భగవంతుడి అనుగ్రహమే.
8. మీ కర్మకు భగవంతుణ్ణి తిట్టకండి, దమ్ముంటే ఆయన ప్రక్కన కూర్చోండి.
9. ఖచ్చితంగా మీరు భగవంతుని అంశములే" - అబద్ధం చెప్పడం ఎరుగని ఋషుల గోడు.
10. ఒక వ్యక్తిమీద, ఒక సంస్థమీద, ఒక దేవతమీద ఆధారపడకండి, అడుక్కోకండి.

గురువు యొక్క సాన్నిధ్యాన్ని మీరు నిరంతరము అనుభూతి చెందుతూ ఉంటే మీ భౌతిక జగత్తులో నిరంతరము ఆ గురువు యొక్క అనుగ్రహం వస్తుంది. ఈ మాటల్ని జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కరెంటు ఉన్నప్పుడు ఫేన్లు తిరుగుతూ ఉంటాయి, లైట్లు వెలుగుతూ ఉంటాయి, కంప్యూటర్ పనిచేస్తూ ఉంటుంది, అన్నీ పనిచేస్తూ ఉంటాయి. అలాగే నిరంతరము ఆ గురువు యొక్క అనుగ్రహం ఉంటే మీ జీవితాలలో ఏ ప్రోబ్లము ఉండదు. సమస్య ఉంది అంటే అర్థం ఏమిటంటే లైటు వెలగలేదని. స్విచ్ వేశాక కూడ చీకటిగా ఉంది, ఏమీ కనిపించడం లేదంటే రెండే రెండు పన్లు జరుగుతూ ఉండి ఉంటాయి. మీరు కళ్ళయినా తెరచి ఉండకపోవచ్చు, లేకపోతే కరెంటు ఉండకపోవచ్చు. ఆ తప్పు చేస్తున్నాం మనం. గురువుయొక్క సాన్నిధ్యాన్ని ఒక సెకండుపాటు అనుభూతి చెందగలిగితే మీ జీవితంలో ఏ ప్రోబ్లమ్స్ ఉండవు. ఉన్నాయి అంటే లింకు లేదు. ఆ లింకు తెచ్చుకోండి. ఆ లింకు తెచ్చుకోవటానికే గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరాలు.

ఈ సాధనా శిబిరాలలో కర్మకాండకి ప్రాముఖ్యత యివ్వకండి. సాధనలు చేయకపోయినా పర్వాలేదు కాని, మీ మనసు మాత్రం గురువువైపు ఉండాలి. సాయి చెప్పింది అదే. You look to me. I look to you. నువ్వు నావైపు చూడు నేను నీ వైపు చూస్తాను. దానికి ఆయనకి 12 సం॥లు పట్టిందట. ఆ స్థాయి రావటానికి 12 సం॥లు పట్టిందని షిర్డిసాయే స్వయంగా చెప్పుకున్నాడు. మరి మాకెన్ని సం॥లు పడుతుంది మాస్టారు? ఖచ్చితంగా మీకు అన్ని సం॥లు పట్టదు. లైటు కనిపెట్టిన వాడికి 5, 6 సం॥లు పట్టి ఉండవచ్చుగాని, మీకు అంత టైము పట్టదు. ఆ బల్బు తయారుచేసుకోవటానికి టైం పడుతుంది తప్ప, ఆ బల్బుకి ఏం కలుపుకోవాలి, ఏం చేసుకోవాలి, ఏం ఫిలమెంట్ వాడాలి అనేదంతా రెడీమేడ్‌గా ఉన్నాయి కదా! అంచేత రెడీమేడ్‌గా మీకు నేను అందిస్తున్నటువంటి ఈ సూత్రాన్ని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఇది అర్థమైతే మీ జీవితాలు వెలుగులతో నిండిపోతాయి.

భగవద్గీతను శ్రీకృష్ణుడు ఎక్కడిచ్చాడు? యుద్ధభూమిలో ఇచ్చాడు. శంఖారావం అయిపోయింది, ఇంక నెక్స్ట్ స్టేజ్

యుద్ధం జరగాలి. అప్పుడు కూర్చుని నేను ప్రాణాయామాలు, సాధనలు చేస్తాను అంటే కుదురుతుందా? కుదరదు. అంచేత మార్పు ఎలా రావాలి, ఇన్‌స్టెంటేనియస్‌గా రావాలి. తక్షణం ఇలా ఉన్నవాడు అలా మారిపోవాలి. ఏమీ తెలియని స్థితిలో ఉన్నవాడు విశ్వరూపాన్ని దర్శించే స్థితికి ఎదగాలి. ఎదగాలి అంటే అక్కడ ఏం చేయగలగాలి? మనస్సులు మారాలి. మనస్సులు మారాలి అంటే ఆ భౌతికమైన యావ తగ్గాలి. ఆ యావ తగ్గకపోతే గురుసాన్నిధ్య అనుభూతి ఎప్పటికీ రాదు. అసంభవం అది. మీరు దాన్ని కట్ చేసుకోవటానికి ప్రయత్నించండి.

భౌతికమైన యావ. కట్ చేసుకోవటానికి ప్రయత్నించటానికి ఒక సింపుల్ ఫార్ములా మీరు గుర్తుంచుకోండి. అనేక జన్మలు ఎత్తాం, అనేకమందితో సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. అన్నదమ్ములుగా ఉన్నాం, అక్కచెల్లెళ్ళుగ ఉన్నాం, భార్యాభర్తలుగ ఉన్నాం. ఏదీ శాశ్వతం కాదు అని అర్థమైంది కదా! శ్రీకృష్ణుడు భగవద్గీతలో మొట్టమొదట అర్జునుడికి చెప్పింది అదే. పండితుడి వలె మాట్లాడుతున్నావు, నీకు ఈ యావ పోనంతవరకు నన్ను ఏం చేయమంటావయ్యా అంటాడు. వేదాంతం మనమందరం చెప్తాం కదా! వేదాంతం చెప్పనివాడు ఎవడు? కాని మన వేదాంతం ఎలాంటిది అంటే అందని ద్రాక్షపళ్ళు పుల్లన వేదాంతం. మనకు అందలేదు గనక వేదాంతం గుర్తొచ్చేస్తుంది. అందుతోన్నంత వరకు వేదాంతాలేం గుర్తురావు మనకి. ఆ మోహంలోంచి బయటపడండి.

రెండు విషయాలు గుర్తుంచుకోండి. ఒకటి - ఎప్పుడూ మన ప్రక్కన ఉండే మృత్యువు, రెండవది - వివేకము. ఖచ్చితంగా ఎప్పుడో అప్పుడు మనం చచ్చిపోతాం. గ్యారంటీ. ఎప్పుడు చచ్చిపోతామో చెప్పలేం. మాష్టారు ఇవాళ మాట్లాడుతున్నారు, రేపు లేరు అనొచ్చు. నాదే కాదు అందరిది అదే పరిస్థితి. ఈ కాలంలో ప్రతి ఒక్కరు ఆ స్థితిలోనే ఉన్నారు కదా! దాని గురించి మనం ఎంత వెంపర్లాడిపోతామో చూస్కోండి. ఈ ఇల్లు కట్టాలా, ఆ ఇల్లు కట్టాలా, ఈ కోట్లు సంపాదించాలా? తిండికి కావలసింది సంపాదించవద్దు అని నేనటం లేదు. అది అర్థం చేసుకోండి. ఈ లేనిపోని త్యాగాలు చేసేసుకొని జీవితంలోంచి పారిపోవటాన్ని ఏ గురువూ హర్షించడు. అసలు బాధ్యతల్ని వదిలేసి వెళ్ళిపోవటాన్ని ఏ గురువూ హర్షించడు. అసలు అది ఒప్పుకోడు.

ఎంచేతంటే ఆ బాధ్యతలు మీకు ఎక్కడ్నుంచి వచ్చాయో ఆలోచించండి. మీ పూర్వజన్మల కర్మలవల్ల వచ్చాయి. మీ భార్యలు, మీ పిల్లలు, మీ భర్తలు వీళ్ళందరూ కూడ పూర్వజన్మల కర్మల వల్లే లభిస్తారు. అంతకంటే మంచి అవకాశం ప్రకృతి ఇవ్వలేదు కనక ఆ పరిస్థితుల్ని ఇచ్చింది.

ప్రకృతి గురించి మనం తల్లి అని చెప్పుకుంటాం కదా! ప్రకృతిని ఏమనుకుంటాం మనం, మదర్. తల్లి ఎప్పుడూ గూడ పిల్లల ఆనందమే కోరుకుంటుంది. కాని మన కర్మ ఎలా ఉందంటే ఇంతకంటే ఆనందదాయకమైనటు వంటి పరిస్థితి ఆ ప్రకృతిమాత కాని, ఆ భగవంతుడు కాని మనకి ఇవ్వలేకపోతున్నాడు. ఎలాంటి భగవంతుడు మనకి ఇవ్వలేకపోతున్నాడు అంటే, దానిని బట్టి మనం ఎంత శక్తివంతులమో ఆలోచించు కోండి. దయాసాగరుడు, కరుణాసాగరుడు, ప్రేమసాగరుడు, అంతా సాగరాలే పాపం ఆయన. కాని ద ఓషన్ ఆఫ్ ఆల్ ఎవ్విరిథింగ్, ఆమ్నీ పొటెంట్, ఆమ్నీ ప్రెజెంట్, ఆమ్నీ సెంట్, సర్వసామర్థ్యము గలవాడు, సర్వజ్ఞత్వము కలవాడు, సర్వవ్యాపకత్వము కలవాడు కూడ మీ ప్రొబ్లమ్స్ సాల్వ్ చేయలేకపోతున్నాడు. కదా! ఏది ఎక్కడ సాల్వ్ చేయగలుగు తున్నాడు? మీరు అడిగితే ఇవ్వలేకపోతున్నాడు కదా! కారణం, మీరు లింక్ పెట్టుకోవడం లేదు. మీరు చేసే తప్పు అది.

భగవంతుణ్ణి మీ ప్రొబ్లమ్స్ అడగవద్దు అని నేనేం అనటం లేదు. కాని ఇవి అడుగుతూ కూర్చుంటున్నారు కనక ఆయనతో లింక్ లేదు. ఇప్పట్నుంచి మీరు ఈ డైరెక్షన్ బ్రేక్ చేసుకోండి. ఆయన్ని ఏం అడక్కండి. మీరు ఏ పరిస్థితుల్లో ఉన్నా అది భగవంతుడి అనుగ్రహమే. చాలా డైరెక్ట్‌గా అర్థం చేసుకోండి దాన్ని. రోగం వచ్చినపుడు ఎక్స్‌పర్ట్ డాక్టరు దగ్గరకు వెళితే వాళ్ళు మందులిస్తారు, రోగం తగ్గుతుంది. ఓ 60వేలో, 70వేలో అడుగుతాడు. ఏమంటాడు, నేను బాగుచేశాను, ఇంతమందికి నయం చేశాను అంటాడు కదా! చచ్చిపోయినవాడి గురించి ఏమంటాడు, "నేను చాలా ప్రయత్నం చేశాను, అంతకు మించి నేనేం చేయగలను, వాడి కర్మ" అంటాడు. ఈ ఉదాహరణ ఎందుకు ఇచ్చాను అంటే చచ్చిపోయినప్పుడు వాడి కర్మ అయినప్పుడు బ్రతకటం డాక్టర్ ప్రతిభా, వాడి కర్మా? మీరు అది అర్థం చేసుకోండి. ఆ పాయింట్ ఒక్కటి అర్థం అయితే మీ జీవితాలు మారిపోతాయి.

మీరు ఏ స్థితిలో ఎక్కడ ఎలా జీవిస్తున్నారో అది మీ కర్మ.



దయచేసి గురువునుకాని, భగవంతుణ్ణి కాని తిట్టకండి, దమ్ము ఉంటే వెళ్ళి భగవంతుడి ప్రక్కన కూర్చోండి. వెళ్ళి ప్రక్కన కూర్చుంటే ఏమవుతుంది? రాజుగారి కొడుకు బురదలోదొర్లి, మట్టి బట్టల్తో వచ్చి రాజుగారి నెత్తికెక్కాడు. వాడికి మీరు ప్రజంటేషన్స్ అవన్నీ తీసుకొని వచ్చారు. ఏం చేస్తారు మీరు, వాణ్ణి కొప్పడతారా, తిడతారా? ఆహా ఎంత బాగా ఎక్కాడు, బురదలో కూడ ఎంత అందంగా ఉన్నాడు, అసలు ఇంత అందమైన అబ్బాయిని చూడలేదు అంటామా, అనమా?

మరి మనము ఖచ్చితంగా భగవంతుడి యొక్క అంశములే అని అబద్ధము చెప్పడము ఎరుగనటువంటి వాళ్ళు ఋషులు మన గురించి చెప్పారు. వాళ్ళు అబద్ధం చెప్పరు. ఒకవేళ వాళ్ళు అబద్ధం చెప్పినా అది నిజమవుతుంది. వాళ్ళ శక్తి అలాంటిది. భగవంతుడి శక్తే అక్కర్లేదు, కరెక్ట్‌గా ప్రకృతియొక్క నియమాలను తెలుసుకొని జీవించగలిగేటటువంటి, ఆ గురుసాన్నిధ్యంలో జీవించగలిగేటటువంటి వ్యక్తులు ఏం మాట్లాడినా అది నిజం అవుతుంది. అనసూయ (సుమతీదేవి) సూర్యుడు రాడు అంది. రాలేదు! అంత మాగ్నటిక్ పవరు, ఇంత స్టెల్లార్ ఎనర్జీ మొత్తం అంతా ఆగిపోయింది. కదా! అలాంటి వ్యక్తులు మీరు భగవంతుడి యొక్క అంశాలే అని చెప్పున్నారు.

భగవంతుడి అంశ అయిన మీరు ఎందుకు ఇలా నిర్వీర్యంగా, నిరుత్సాహంగా, చేతకానివాళ్ళలాగ కూర్చుంటారు? అది మీ తప్పు. దానికి భగవంతుడేం చేస్తాడు? **It is your fault.** దాన్ని సవరించుకోండి.

ఒక వ్యక్తిమీద, ఒక నమ్మకంమీద, ఒక దేవతమీద ఆధారపడకండి. అడుక్కోకండి. మీకు దేవతలు ఏం చేయరు. మీరు మంచిపన్లు చేసి ఉండకపోతే దేవతలు ఏం చేయలేరు. మీరు చదివి ఉండకపోతే, క్లాస్‌లో చెప్పినటువంటి సిలబస్ పూర్తిచేసి ఉండకపోతే, ఏ దేవత కూడ మీకు మార్కులు వేయించలేదు. అసంభవం అది. చదువుకుంటే పాసవుతారు, చదువుకోకపోతే ఫెయిలవుతారు. కర్మ. మీ కర్మని మీరేమీ చేయకండి. మీరు మీ గురువులో కలిసిపోండి. ఎలా కలిసిపోతారు? మీరు ఏ పని చేసినా కూడ నిరంతరం మీ హృదయంలో ఉన్న గురువుయొక్క సాన్నిధ్యాన్ని అనుభూతి చెందుతూ, అలా గురువులో కలిసిపోండి. ఇది చేయగలుగుతే మన బదులు ఆ అంతర్యామే అక్కడ ఉంటాడు.

స్వస్తి.



దీర్ఘనిశీథము పటాపంచలగుచున్నది, దుస్సహయాతన తుదముట్టుచున్నది, మృత ప్రాయమగు కళేబరము చైతన్యవంతమగు చందమున సాగుచున్నది. చరిత్ర వినియోగింపని ప్రాచీన కాలము నుండి యొక దివ్యవాణి - జ్ఞానభక్తికర్మములకు అనంత హిమాలయమున ప్రాచీన భారతవర్షము నుండి శాంతమయ్యును నిష్పష్ట స్వరకల్పితమును నొక దివ్యవాణి వినవచ్చుచున్నది.... అదిగో; నిద్రాణమైయున్న మన భారతాంబ మేల్కాంచుచున్నది... తనె నెవ్వరు నిక ప్రతిఘటింపజాలరు, ఏ బాహ్యశక్తియు తమె నిక నిరోధింపజాలదు, తను మరల నిద్రపోవదు. అఖండ భారతశక్తి విజృంభించుచున్నది.

♣♣♣♣♣♣♣

స్వశక్తిపై నాధారపడి నిల్వుడు. నిక్కముగా మీరు భారత పుత్రులైనచో, నిదండదీక్షతో సింహముల సాహసములతో కార్యరంగమున ప్రవేశింపుడు. మనము భారతదేశమునే కాక ప్రపంచము నంతను మేల్కొల్ప వలసియున్నది.

♣♣♣♣♣♣♣

పరమేశ్వరుడెవరిని నాయుద్ధకంపునో వారే తగు పెద్దలు. స్వానుభవముచే నాకు తెలిసిన విషయమిది. వారే స్వకార్యమును నిర్వహింపగలరు. తదితరులున్నచో భగవంతుడు వారినసుగ్రహించి, నన్ను వారు బాధపడకుండ రక్షింపుగాక.

♣♣♣♣♣♣♣

పరమేశ్వరా బాల్యము నుండియు నాకు నవే శరణ్యుడవు. ధృవమందు కడు కంగనను, ఎడారుల కేగనను, పర్వతారణ్యముల నొంటరిగా దిరుగాడినను, సాగరగర్భమున దయనిందినను నీవు నన్ను విడిచి ఎరుగవు.

♣♣♣♣♣♣♣

నరుని సాయమునెంత! నరునిపై నాధారపడుట మాని నకాంధియు నారాయణుని సాయమునకే మగుచుండుము.

# రెండు మనసుల మల్లయుద్ధంలో ఉత్కృష్ఠ విజయం

నా మొదటి యాత్రలో సిద్ధపురుషుల, మహాత్ముల విషయంలో సత్యం గోచరించింది. నా పూర్వపు అభిప్రాయాలు, భ్రమలు నివారించబడి, ఇతరుల-భ్రమలను నివారించే వాడిని. ఋషుల సాక్షాత్కార సంఘటన వలన ముందుగా పాత్రతను పెంచుకొనక పోతే సూక్ష్మ శరీరధారులైన దివ్యాత్మల దర్శనము అసంభవమని తెలిసినది. అందువలన పాత్రతను పెంచు కొనకుండా తీర్థయాత్రలు, మహాత్ముల అనుగ్రహం కోసం ప్రాకు లాడుట, ఆశ్రమాలు, గోపురాలు అని తిరగటం అనవసర శ్రమ.

నా హిమలయ యాత్ర సాధకులకు కొన్ని ముఖ్యాంశాలను తెలుపుతుంది. ఒంటరితనము వలన ఏర్పడే భయానికి కారణము మానసిక దౌర్బల్యమే. మనస్సు దృఢంగా ఉంటే స్నేహితులు ఎందుకు? వాళ్ళు దొరకకపోతే వ్యథ చెందుట ఎందుకు? అడవిలో ఉండే పశుపక్ష్యాదులు ఒంటరిగానే ఉంటాయి. ఒకదాని మీద మరియొకటి దాడి చేసుకొంటూనే ఉంటాయి. మనిషి అంటే అన్నీ భయపడతాయి. అంతేకాక ఆత్మ రక్షణకు అనేక ఉపాయములు మానవునికి తెలుసు. ఆలోచనలలో భయము ఉంటే ప్రపంచంలో అన్నిటికీ భయపడాలి. సాహస ముతో పాటు కన్ను, ముక్కు, చెవి, కాళ్ళు, చేతులు లాంటి ఉపకరణాలే కాక, మనస్సు, బుద్ధి కూడా ఉంటే భయమెందుకు? వన్యమృగము లలో కొన్ని మాత్రమే హింసాత్మక మైనవి. అయినా మనిషి నిర్భయంగా ఉండి వాటిని ప్రేమ పూర్వకంగా ఆదరిస్తే ప్రమాద పరిస్థితులు ఎప్పుడో తప్ప ఎదురవ్వవు.

1.పాత్రతను పెంచుకొనకుండా తీర్థయాత్రలు, మహాత్ముల అనుగ్రహం కోసం ప్రాకులాడుట, ఆశ్రమాలు, గోపురాలు అని తిరగటం అనవసర శ్రమ.
2.ఒంటరితనము వలన ఏర్పడే భయానికి కారణము మానసిక దౌర్బల్యమే. ఆలోచనలో భయము ఉంటే ప్రపంచంలో అన్నిటికీ భయపడాలి.
3.పరిష్కరించబడి ఎదిగిన మనస్సు ఎల్లవేళలా ఆహ్లాదాన్ని కలుగజేస్తే ఆశ్చర్యమేమున్నది? ఆధ్యాత్మికత వల్ల మనసులో ఈ మాత్రము మార్పు దృష్టి గోచరము కావలసినదే.
4.అన్ని ఋతువుల బారి నుండి రక్షించుకొనుటకు భగవంతుడు అన్ని ఏర్పాట్లు చేసి ఉంచాడు. పరిస్థితులు మనకు అనుకూలంగా మారాలని కోరుకొనుటయే కష్టాలకు మూలకారణము.
5.ఆధ్యాత్మిక మార్గములో ఉన్న సాధకునికి భయం, ప్రలోభం కలుగజేసే పరిస్థితులు ఏర్పడతాయి. వాటిని ఎదుర్కోనటానికి ప్రతి సాధకుడు తయారుగా ఉండాలి.
6.పుణ్యము, పరమార్థము కలిగించే కార్యాలను ఆరాధన అంటారు. ఉత్కృష్టతను సిద్ధించుకున్న మనస్సు ఆరాధన తప్ప వేరొకటి చేయలేదు.
7.సాధకుడు మరలామైనా కోరుకున్న, ఓటయిని అంగీ కరించకపోతే, ఆఖరికి మనస్సు సాధకుడు చెప్పిన దానిలో నడిపించటానికి వీలుగా మలచబడుతుంది.
8.మన సామాన్య ప్రతిభతోనే ఆడంబర జీవితాన్ని నిర్మించుకొనగలిగినప్పుడు, హిమాలయాలను, తపశ్చర్యలను భగవంతుడిని ఎందుకు కించపర్చాలి?
9.కుసంస్కారపు పాత మనస్సు, సంస్కరింపబడుతున్న క్రొత్త మనస్సు మధ్య అనవరతంగా మల్లయుద్ధం జరుగుతుంది.

సత్యహరిశ్చంద్రుడు కాటి కాపరిగా పనిచేశాడు. కెన్యాదేశములో క్రైస్తవ మతప్రచారకులు సింహాలు ఉండే అడవిలోనే గుడిసెలు వేసుకుని ఉంటారు. ఆదివాసులు వన్యమృగాలు ఉండే చోటునే ఉంటున్నారు కదా! అలాంటప్పుడు ఆలోచనాశక్తిగల మానవుడు ప్రమాదకరమైన పరిస్థితులలో ఎందుకు ఒంటరిగా ఉండలేడు. పరమాత్మ నుండి ఆత్మ ఏకాకిగానే వస్తుంది. తినుట, నిద్రించుట, నడచుట కూడా ఒంటరిగానే నేర్చుకోవాలి. తిరిగి దైవసాన్నిధ్యానికి ఒంటరిగానే వెళ్ళాలి కదా! అలాంటప్పుడు మిగతా పరిస్థితులలో కూడా పరిష్కరించబడి ఎదిగిన మనస్సు అన్ని వేళల ఆహ్లాదాన్ని కలుగ చేస్తే ఆశ్చర్యమేమున్నది? ఆధ్యాత్మిక మనసులో ఈ మాత్రము మార్పు దృష్టిగోచరము కావలసినదే. శరీరానికి ఎలా అలవాటు చేస్తే అలా మారుతుంది. ఉత్తరధృవంలో ఉండే ఎస్కిమోలు చేపలతో జీవితం అంతా గడుపుతారు. ఆల్ప్స్ హిమలయ పర్వతాలలో ఉండేవారు అనేకములైన లేములలో ఉన్నా ఆరోగ్యవంతమైన దీర్ఘజీవితం గడుపుతారు. పశువులు గడ్డి తినే తమ జీవితాలను వెళ్ళబుచ్చుకుంటాయి కదా! మనిషి కూడా తనకు ఉపయోగపడే ఆకులను ఎంచుకొని, ఆహారంగా నిర్ణయించుకుని అలవాటు చేసుకుంటే వాటితోనే జీవితాన్ని హాయిగా గడపవచ్చును. ఈ విధమైన అనేక అనుభవాలు నాకు నా మొదటి హిమాలయయాత్రలో లభించాయి. సాధారణంగా ఎల్లప్పుడూ వక్రంగా ఆలోచించి ఎచ్చటెచ్చటికో తీసుకుపోయే మనస్సు అన్ని స్థితులలోను నాకు అనవరతంగా ఆనందం, ఉల్లాసకరమైన అనుభవాలను అందించేది.

ప్రతికూల ఋతువులను ఎదుర్కొనుటకు ప్రకృతి తగిన పరిస్థితులను కూడా నిర్మిస్తుంది. చుట్టూ మంచు కురిస్తే గుహలలో తగినంత వెచ్చదనం లభిస్తుంది. గోముఖక్షేత్రంలో పచ్చగా ఉన్న కొన్ని పొదలు సులభంగా మండుతాయి. చీకటిలో ఒక వనౌషధి మెరుస్తూ దారి చూపుతుంది. తపోవనం నందనవనంలో దేవకంద అనే కందమూలము దొరుకుతుంది. పైకి మామూలు గడ్డిలాగ కనిపించినా పెకిలిస్తే ఒక వారం రోజులకు సరిపోయే కందమూలము లభిస్తుంది. భోజపత్రకాండములో అక్కడక్కడ ముడులుంటాయి. వాటిని చితుక కొట్టి టీలాగ చేసుకొని త్రాగితే ఎంతచలిగా ఉన్నా చెమట పడుతుంది. భోజపత్రము యొక్క బెరడు కట్టుకోడానికి, పరచుకోడానికి, కప్పుకోటానికి ఉపయోగించవచ్చును. ఇదంతా ఎందుకు వ్రాయవలసి వచ్చిందంటే భగవంతుడు అన్ని ఋతువుల బారి నుండి మనలను రక్షించుకొనుటకు అన్ని ఏర్పాట్లు చేసే ఉంచాడు. మనిషి బాధలు మనోదౌర్బల్యము, లేక కొన్ని బానిసత్వముల వలన వస్తాయి. మనిషి తన కాళ్ళమీద తను నిలబడగలిగే అలవాటు చేసుకుంటే నూటికి డబ్బైపాళ్ళు కష్టాలు వాటంతటవే నివారించే ఉపాయాలను వెదుకుకొన వచ్చును. కొన్నిటితో కలసి సహజీవనం అభ్యసించవచ్చును. మనిషి అన్నిరకాల పరిస్థితులను అధిగమించగలడు. పరిస్థితులు తనకు అనుకూలంగా మారాలని కోరుకొనుటయే కష్టాలకు మూలకారణము. తను స్వయంగా మారగలిగితే అన్ని పరిస్థితులలోనూ ఆనందంగా ఉండవచ్చును. ఇది ఇంతకు ముందు అన్ని పరిస్థితులలోనూ వినుట, చదువుట జరిగినది. కాని అనుభవం లోనికి నా మొదటి హిమాలయయాత్రలో వచ్చినది. నన్ను నేను పూర్తిగా నిగ్రహించుకునే స్థితికి ఈ అభ్యాసము తీసుకొని వచ్చినది. ఇప్పుడు నాకు అన్ని రకాల క్లిష్ట పరిస్థితుల లోను ఏ విధమైన చికాకు కలుగుటలేదు. అన్ని విపరీత పరిస్థితు లను అనుకూలంగా మార్చుకొనుట నాకు చాలా సులువైంది.

ఒంటరి జీవితంలో కామ, క్రోధ, లోభ, మోహముల అవసరంలేదు. అందువలన ఏ విధమైన ఆటంకం రాదు. పరీక్షించుటకు ఎదురయిన భయము, ప్రలోభములను నవ్వుతూ గెలిచాను. పతనము, పరాభవము కలుగచేసే పరిస్థితులు ప్రకాశవంతుడైన, సమర్థుడైన నా ఆత్మను కదిలించలేవు. పతనం చేయలేవు. దృఢమనస్సుతో కూడిన నా వ్యక్తిత్వము ముందు భయము, ప్రలోభము; వెనుతిరిగి పోయినవి. హిమాలయాలలో ఉన్న ఆ సంవత్సరకాలంలో జరిగిన సంఘటనలు నేను జీవించి ఉండగా చెప్పదలచుకోలేదు. ఎందుకనగా కొంతమందికి అవి నా ఆత్మస్తుతిగా అనిపించవచ్చును. ఆధ్యాత్మిక మార్గములో ఉన్న సాధకునికి భయం, ప్రలోభము కలుగచేసే పరిస్థితులు ఏర్పడునని నా ఉద్దేశ్యము. వాటిని ఎదుర్కొనుటకు ప్రతి సాధకుడు తయారుగా ఉండాలి. సర్కస్‌లోని రింగ్‌మాస్టర్ ఏ మాత్రము అనుభవయోగ్యత లేకుండా క్రూరజంతువులను శాసింపదలిస్తే ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో, ఆధ్యాత్మిక సాధన కూడా అంతే అవుతుంది.

ఉపాసన, సాధన, ఆరాధన అనే త్రిపుటిలో సాధనదే ప్రాముఖ్యత. ఉపాసనా కర్మకాండన్ను ఎవరైనా యంత్రికంగా

చెయ్యగలరు. పుణ్యము, పరమార్థము కలిగించే కార్యాలను ఆరాధన అంటారు. తనని తాను సాధన ద్వారా మలచుకున్న వాడికి చేయవలసినది ఏదీ మిగలదు. ఉత్కృష్టతను సిద్ధించుకున్న మనస్సు ఆరాధన తప్ప వేరొకటి చేయలేదు. హిమాలయాలలో నా మొదటి సంవత్సరము ఆత్మసంయమనము, మనోనిగ్రహ సాధనలు చేయవలసి వచ్చింది. నా జీవితములోని చమత్కారములన్నీ ఈ సాధన ఫలితాలే. ఉపాసన కేవలం కాలం గడిపే సాధనగా మాత్రమే ఉపయోగపడింది.

ఇంటివద్ద ఉంటే అన్నిరకాల సౌకర్యముల వలన నా జీవితం సాఫీగా సుఖంగా గడిచినది. కానీ హిమాలయాలకు వెళ్ళగానే పరిస్థితి తలక్రిందులైనది. ఇంటివద్ద 4 గంటలు పడుకుంటే, ఇచ్చట ఆ సమయాన్ని పెంచి 6 గంటలు చేసాను. దీనికి కారణం ఇంటివద్ద అనేక రకాల ఇతర పనులుండేవి. ఇచ్చట ఉదయం వెలుతురు రాకుండా ఉన్నప్పుడు మానసిక జపము తప్ప మరేమి చేయలేము. చుట్టూ ఎత్తైన పర్వతాలు ఉండుటచేత వెలుతురు ఆలస్యంగా వచ్చేది. చీకటి తొందరగా పడేది. 12 గంటల వేసవికాలంలో 6 గంటలు నిద్రకు, 6 గంటలు ఉపాసనకు వినియోగించాను. స్నానము చేశాక ఉపాసన అనే నియమము లేదు. మధ్యాహ్నం స్నానంచేసి బట్టలు ఆరేసుకునేందుకు వీలుగా ఉండేది. పరిస్థితులు మారవుకదా!

మొదటి హిమాలయయాత్రలో పరిస్థితులకు అనుగుణంగా మనస్సును మలచుకునే అభ్యాసం బాగా చేసానని చెప్పాలి. అంటే ఆధ్యాత్మిక జీవితంలో సగం దూరం పూర్తి చేసినట్లే. ఈ విధంగా మొదటి సంవత్సరంలో అత్యధిక మానసిక ఒత్తిడిని తట్టుకుని దుక్క (పెళుసు) ఇనుము కొలిమిలోని వేడివలన అన్నివిధాలా పనికి వచ్చే ఉక్కుగా మారింది.

మొదటి హిమాలయయాత్ర యొక్క ప్రత్యక్ష ఫలితం ఏమంటే ఓడిపోయి నేను గెలిచాను. ఎదుర్కొనవలసిన పరిస్థితిని చూచి మొదటిసారి నాగలికి కట్టిన ఎద్దువలె మనస్సు గొడవచేసేది. క్లిష్టపరిస్థితి వచ్చినప్పుడల్లా వెనుదిరిగి పోవాలనిపించేది. కాని, దానికి ఎప్పుడూ సమర్థన ఇవ్వలేదు. ఈ రైతు మరణాన్నైనా కోరుతాడు కాని, ఓటమి నంగీకరించడు కదా! ఆఖరికి మనస్సు నాగలి చెప్పిన దారిలో నడిపించుటకు వీలుగా మలచబడింది. ప్రతీరోజూ ఏదో క్రొత్త విపత్తు వచ్చి మీద పడేది. అనేకసార్లు ఈ కఠోర పరీక్షలలో నా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందనిపించేది. నా భవిష్యత్ అంతా అంధకారమై పోతుందా అనిపించేది. మరలా జాగ్రత్తగా ఆలోచించుకుని తిరిగి వెళ్ళిపోదామా అనిపించేది.

ఒకసారి నా మనస్సులో మెదిలిన తమోగుణయుతములైన ఆలోచనలు దాచుకొనుట ఉచితము కాదేమో! అనేకమంది మోసగాళ్ళు హిమాలయముల పేరుతో ధర్మం పేరిట తమ తమ మార్గాలను ప్రతిష్ఠితము చేస్తున్నారు. అలాంటి సిద్ధపురుషుడనై జీవితాంతము ఐశ్వర్యముతో తులతూగవచ్చును కదా! ఈ విధమైన మార్గాన్ని అనుసరించి విలాసజీవితాన్ని గడుపుతున్న 15, 20 మందిని నేను స్వయముగా ఎరుగుదును. ఈ ఆలోచనలు రాగానే దానిని అణగద్రొక్కాను. నా మనోధారుడ్యము పరీక్షించ బడుతున్నదని గుర్తించాను. మన సామాన్య ప్రతిభతోనే ఆడంబర జీవితాన్ని నిర్మించుకొన గలిగినప్పుడు హిమాలయాలను తపశ్చర్యలను, భగవంతుడిని ఎందుకు కించపర్చాలి?

ఈ విధంగా హిమాలయాలలో నా మొదటి సంవత్సర నివాసం నాలో సమగ్రమైన మార్పు తెచ్చినది. కుసంస్కారపు పాత మనస్సు సంస్కరించబడుతున్న క్రొత్త మనస్సు మధ్య అనవరతంగా మల్లయుద్ధం జరిగేది. చివరకు పూర్తి విజయాన్ని సాధించి తిరిగి వచ్చాను.

**ఋషి దర్శనము**

ఋతుంభరా ప్రజ్ఞావతరణ మాసపత్రిక

మాష్టారు డా॥ ఎమ్.శ్రీరామకృష్ణగారి సంపాదకత్వములో వెలువడుతున్న ఇంగ్లీషు మాసపత్రిక కాస్మిక్ విజన్‌కు తెలుగు అనువాదంగా వెలువడుతున్న మాసపత్రిక.


సంవత్సర చందా : రూ. 84/-

మనియార్డరు ద్వారా :

శ్రీ ఎ.వి. శివరామకృష్ణారావు,ఫోన్ : 473871. 40-5-8, టిక్కిలిరోడ్, లబ్బీపేట, విజయవాడ - 520 010.



# గురువుల ఆపరేషన్‌కి సంసిద్ధులవండి



నిరంతర గురుసాన్నిధ్యం. ఆ గురువు ఎక్కడున్నాడు? మీలోనే ఉన్నాడు. ఋషులు నిరంతరం ఒకే ఒక మాట చెప్తుంటారు, భగవంతుణ్ణి మీరు బయట ఎక్కడా వెతక్కండి. బయట ఎక్కడా దొరకడు. ఎక్కడైనా దొరికితే మీ లోపలే దొరుకుతాడు. మౌనంగా ఉండి, అంతర్ముఖంగా వెళ్ళిపోండి. ఆ గురువుల యొక్క అవతరణ సూర్యకిరణాల ద్వారా నిరంతరం జరుగుతోంది. గాయత్రీమంత్రం అదే. ఒకరోజు, ఒకపూట లేదు, నిరంతరము ఆ గురువుల యొక్క అనుగ్రహవర్షం అలా వస్తూనే ఉంది. మీరు మౌనంగా ఉంటే దాన్ని చూడగలుగుతారు.

ఆ నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి, మీకు ఆ అనుభూతి రావాలి. ఆ అనుభూతి వచ్చింది అంటే పులకింత వస్తుంది. మీ కళ్ళమ్మట నీళ్ళు వస్తాయి. విశ్వరూప దర్శనం చూస్తోన్నప్పుడు అర్జునుడికి ఏ యే లక్షణాలు వచ్చాయో అవన్నీ మీకు వచ్చినప్పుడే ఆ అనుభూతి వచ్చినట్టు. లేకపోతే లేదు. కళ్ళుమూసుకున్నాను మాష్టారు, రాముడు కన్పిస్తున్నాడు! ఎందుకు కన్పించడు, కృష్ణుడు కూడ కనిపిస్తాడు. కావలసింది ఏంటీ అంటే ధనుస్సు బదులు మురళి అందించడం, కిరీటం బదులు నెమలి ఫించం పెట్టేస్తే కృష్ణుడు అయిపోతాడు. ఆ అనుభూతి నేను అడగడం లేదు. నిజమైన కృష్ణుడు కనక మీ దగ్గరకు వస్తే, వస్తే అనటం మాటల్లోని వీక్‌నెస్. నేను తప్పుమాట వాడుతున్నాను. మన మనసుల్లో, హృదయాల్లో ఉన్నాడు, .. అది అనుభూతి చెందాలి అంటే మాట్లాడకండి, మౌనం అలవాటు చేసుకోండి.

నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి చెందటంతో ఏం అవదు, మొదలవుతుంది. రామకృష్ణ పరమహంసకి నిరంతరము కాళికాదేవియొక్క అనుభవం వచ్చిన తరువాతనే మిగతా సాధనలు స్టార్ట్ అయ్యాయి. గురువుల చరిత్ర చదవండి. అంచేత ఈ నిరంతర గురు అనుభూతి మీకు వచ్చేస్తే సాధన పూర్తవదు. మొదలవుతుంది. ఇంతవరకు మనం నటిస్తున్నాం. మేం 2వేలు జపం చేశాం మాష్టారు, ఇన్ని పేజీలు రాసేసాం మాష్టారు అని చిన్నపిల్లల్లాగ మాట్లాడుకుంటున్నాం. మంచిదే, దానివల్లే ఇది మాట్లాడుకోగలుగుతున్నాం. లేకపోతే ఇది మాట్లాడుకోలేక పోదుం కదా!

1.సూర్య కిరణాల ద్వారా గురువుల అనుగ్రహం నిరంతరం వర్షిస్తూనే ఉంటుంది.
2.విశ్వరూప దర్శనం చూస్తోన్నప్పుడు అర్జునుడికి వచ్చిన లక్షణాలు వస్తేనే మీకు గురుసాన్నిధ్య అనుభూతి వచ్చినట్టు.
3.నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి వచ్చిన తర్వాతే సాధన మొదలవుతుంది.
4.24 కోట్ల సం॥ల తర్వాత వచ్చిన అవకాశాన్ని ఈ ఒకటిన్నర సం॥ంలో వదులుకోకండి.
5.గురుసాన్నిధ్య ప్రవేశం మీ ద్వారా జరగదు, గురువుల ద్వారానే జరుగుతుంది.
6.డా॥ గురువుగారి ఆపరేషన్ వర్ణన.
7.కష్టాల్ని, బాధల్ని గురువు అనుగ్రహంగా ఆనందంగా స్వీకరించండి.

కాని 24కోట్ల సంవత్సరాల తర్వాత వచ్చిన ఈ అవకాశాన్ని ఈ ఒకటిన్నర సంవత్సరాలలో మీరు వదులుకుంటే తరువాత మీరు అర్పి గీ పెట్టినా ఏమీ జరగదు. అందుకని 5000 సం॥ల నుంచి ఋషులు దీని గురించే ఇంతగా చెప్తుకొస్తున్నారు. ఎంచేతంటే వాళ్ళ సంతతి వాళ్ళం కనక. కాని ఈ భారతదేశంలోనే దీని యొక్క ప్రాముఖ్యత తెలియని వాళ్ళు కోకొల్లలుగ ఉన్నారు. కాని మీకు అర్థమవుతోంది కదా! మీరేంచెయ్యాలో డైరెక్ట్‌గానే చెప్తున్నాను కదా!

మనసుని చంపెయ్యండి. కోరికల్ని

చంపెయ్యండి. ఏమీ అడక్కండి. లోపల ఉన్నటువంటి ఆ గురువు యొక్క సాన్నిధ్యంలోకి వెళ్ళటానికి ప్రయత్నించండి. అ ప్రవేశించడం మీకు కుదరదు, మీ ద్వారా జరగదు. అది గురువుల ద్వారానే జరుగుతుంది. దానికి తగిన వాతావరణ యివ్వండి.

ఆపరేషన్ టేబుల్‌మీద మీరు పడుకున్నాక ఇంజక్షన్ ఇస్తాడు. ఇంజక్షన్ ఇచ్చిం తరువాత మీరు చేసేది ఏముంది? ఇంక చేసేదేదో సర్జనే చేస్తాడు. డాక్టర్ని కోయనివ్వండి.

ఖండ ఖండాలు చేయనివ్వండి.

శరీరాన్ని కుళ్ళబొడవనివ్వండి.

మీ యింటిలో నానారకాల గందరగోళాలు చేయనివ్వండి.

ప్రహ్లాదుడు భరించిన కష్టాల ముందు మీ కష్టాలెంత? అసలు మీకు ఏ కష్టాలు లేవు. మీరు ఊహించుకున్న లేనిపోని కష్టాలు తప్ప మీకు కష్టాలు ఏమీ లేవు. కష్టం ఏంటంటే ప్రక్కింటి కుర్రాడికి 70% వచ్చింది, మావాడికి 69.9% వచ్చింది మాష్టారు, ఏంటి మీ గురువులందరూను! మీరు చదవకపోయినా మార్కులు వచ్చేయాలి. వద్దు. అలాంటి అవగాహన రాహిత్యమైనటు వంటి భావనలు రానివ్వకండి. మౌనంగా ఉండండి. కోరికలు లేనటువంటి స్థితిలో ఉండండి.

బాహ్య జగత్తులో ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని బాధలు వచ్చినా ఆనందంగా, గురువు అనుగ్రహంగా జీవించండి. చెప్పకండి, జీవించండి. అది కూడ గురువు అనుగ్రహంగా మీరు భావించగలుగుతే ఈ రెండు మూడు నెలలలో ఏ విధమైనటువంటి చమత్కారాలు జరుగుతాయో, మీ జీవితాలలో ఏవిధమైనటువంటి మార్పులు వస్తాయో మీరే చూస్తారు. కళ్ళు మూసుకుని మౌనంలోకి వెళ్ళిపోండి. ఎంతసేపు స్థిరంగ ఉండగలిగుతే అంతసేపు ఉండండి. హాయిగా ఉండండి.

.........స్వస్తి

## ఋషి స్థాయి వ్యక్తుల అవతరణ జరగాలి

భారతీయ ఆధ్యాత్మికతను శివుడు అని, బ్రహ్మ అని, విష్ణువు అని, అనేకమంది దేవతలని, అనేకమంది దేవతా స్వరూపాలని అనేక రకాల టెక్నాలజీతో డెవలప్ చేశాం. మన జీవితంలో వచ్చేటటువంటి ఒడిదుడుకులకు, బాధలకు ఒక సాలేసుగా, ఒక మందుగా, ఒక ఆధారంగా మార్చుకోవటానికి ఆధ్యాత్మికత పనికొస్తుంది అని ఇన్నాళ్ళు మనం చెప్పకుంటూ వచ్చాం.

ఈ జులై ఫస్ట్ నుంచి ఋషులు ఒక విశేషమైనటువంటి సమూహాన్ని కావాలి అని కోరుకుంటున్నారు. ఎలాంటి సమూహాలు కావాలి అంటే, ఒక నానక్, ఒక గురుగోవిందసింగ్, ఒక కబీరుదాసు, ఒక విశ్వామిత్రుడు, ఒక వశిష్టుడు, ఓ వాల్మీకి, ఓ తులసీదాసు లెవెల్ వ్యక్తులు కావాలి వాళ్ళకి. ఈ ఉదాహరణలు ఎందుకు చెప్తున్నాను అంటే అందులో ముఖ్యంగా చివర చెప్పిన వాల్మీకి, తులసీదాసు కంటే శారీరకంగా కాని, మానసికంగా కాని, బౌద్ధికంగా కాని, కేరెక్టర్‌లో కాని మనం కొన్ని వేం రెట్లు మంచి స్థాయిలో ఉన్నాం.

విశ్వామిత్రుడు-వశిష్టుడు పేర్లు చెప్తే మీరు కంగారు పడతారు. కాని వాల్మీకి వెళ్ళగలిగాడు కదా! అతని కంటే బెటరే మనం. అంత ఈజీగా ఎవర్ని చంపేయలేం. అందులో డౌటేమి లేదు. తులసీదాస్‌లాగ ఒక చచ్చిపోయిన పామునో, ఓ శవాన్నో పట్టుకుని నది దాటి భార్య దగ్గరికి వంగెట్టలేం. అంత వీక్‌నెస్ లేదు మనకి. అంచేత ఆధ్యాత్మిక జగత్తులో వస్తోన్న మార్పు మీరు చాలా స్పష్టంగా అవగాహన చేసుకుని, ఆ మార్పుకి ట్రై చేయండి.

ఈ రోజు నుంచి ఋషి స్థాయి వ్యక్తుల అవతరణ జరగాలి. అవతరణ జరగాలి అంటే మీరు ఆ లెవెల్‌కి ఎదగాలి. ఎమ్.ఎస్.సి. స్టూడెంట్ టెన్త్‌క్లాస్ స్టూడెంట్‌లా ఉంటానంటే ఎలా కుదురుతుంది? టెన్త్‌క్లాస్‌లో ఉండటం పోయే. కాని మనం ఎదిగిపోయాం, ఏం చేస్తాం? ఎదక్కుండా ఉండాల్సింది. అంచేత ఆ ఎదుగుదలకి తగినట్టు మీరు మారాలి. సర్వాంతర్యామి అయిన గురువుకి శరీరాన్ని, మనస్సుని, బుద్ధిని అర్పించే స్థాయికి ఎదగాలి. నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి అంటే అర్థం అదే.



# నిరంతరం గురుసాన్నిధ్యాన్ని అనుభూతి చెందండి

నిరంతర గురుసాన్నిధ్యాన్ని అనుభూతి చెందటంలో ఆ నిరంతరం అనే మాటకి ఉద్దేశ్యం ఏమిటీ అంటే మహాభారత యుద్ధం జరుగుతోంది. కొన్ని లక్షలమంది రోజుకి చనిపోతున్నారు. అయినప్పటికీ కూడ మా మనుస్మరయుధ్యచ. అలాంటి భయంకరమైన యుద్ధభూమిలో కూడ మనం ఆ అనుభూతిని ఉంచుకోగలం అని ఆ జగద్గురువు చెప్పినప్పుడు మెకానికల్‌గా మనం చేసే పనుల్లో ఆ అనుభూతిని ఎందుకు ఉంచుకోలేం? ఏ పని చేయటానికి అయినా అసలు మనం బుద్ధిని ఉపయోగిస్తున్నామా అని నాకు చాలా అనుమానం. అంచేత ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా కూడా మనము నిరంతర గురుసాన్నిధ్యాన్ని అనుభూతి చెందాలి అంటే దానికి తగినటువంటి అలవాటు మనకి రావాలి. ఆ అలవాటు మనకి రావాలి అంటే నేనిచ్చినటువంటి సలహా ఏమిటీ అంటే 1 నుంచి 9, 11 నుంచి 19, 21 నుంచి 29 వరకు ఈ సాధనలు మీరు ఎక్కడ ఉంటే అక్కడ చేసుకోండి. నెలకి మూడు రోజులు మాత్రమే రెస్టు మీకు.

మరి ఈ సాధనలు చేసుకుంటూ ఉంటే మేం చేసే ఉద్యోగాలు ఏమవుతాయి మాష్టారు, నా పెళ్లాం, పిల్లలు ఏమవుతారు మాష్టారు? ఏమవరు. ఇంతకంటే మీరు వాళ్ళను బాగా చూడగలుగుతారు. ఎంచేతంటే ఇప్పుడు మీరు మోహంతో చూస్తున్నారు, అప్పుడు బాధ్యతతో చూస్తారు. బాధ్యతకి, మోహానికి చాలా తేడా ఉంది.

మీరు ఎప్పుడు ఎక్కడ ఎలా ఉన్నా కూడ మీ హృదయం లోపల ఉన్నటువంటి ఆ చేతనత్వము, ఆ జగద్గురువు అందరి హృదయాలలోను ఉన్నాడు. దాన్ని మీరు గాయత్రీ మాత అనొచ్చు. గాయత్రీమాత అనేమాట మీ కిష్టం లేకపోతే దత్తప్రభువు అనండి. దత్తప్రభువు అనే మాట ఇష్టం లేకపోతే క్రైస్ట్ అనండి. క్రైస్ట్ అనేమాట ఇష్టం లేకపోతే మహమ్మద్ అనండి. అసలు ఇవేం మాటలు మాకిష్టం లేదు అంటే చేతనత్వం అనండి. పేర్ల గురించి కొట్టుకోవటం మొదలెట్టకండి. అంతటా ఒకే ఒక చేతనత్వం ఉంది. దాన్నే మనం అఖండ మండలాకారం అన్నాం. అఖండ మండలాకారం అయినటువంటి ఆ చేతనత్వం మన హృదయాలలో లేకపోతే మనం చిటికెనవేలు కూడ కదపలేం. ఫినిష్! మనింట్లో

1. భయంకరమైన యుద్ధభూమిలో కూడ నిరంతర గురుసాన్నిధ్య అనుభూతిని ఉంచుకోగలం.
2. బాధ్యతకి, మోహానికి చాలా తేడా ఉంది.
3. అనేక పేర్లతో పిలవబడుతూ అఖండ మండలాకారంగా ఉన్న ఆ చేతనత్వము మీ హృదయంలోనే ఉంది.
4. నామ్రాన్ని గుర్తించి బంధాలనుండి బయటపడి గురుసాన్నిధ్యాన్ని అనుభూతి చెందండి.
5. గురుసాన్నిధ్యాన్ని అనుభూతి చెందే విధానం.
6. నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి ఒక్కరోజులో వచ్చేది కాదు.
7. నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనయొక్క మొదటిమెట్టు తీస్త ఆఖరిమెట్టు కాదు.
8. హృదయంలో ఉన్నటువంటి జగద్గురువుతో సంబంధం ఏర్పరచుకోవటమే నిజమైన యోగసాధన.

వాళ్ళే ఎంతో ప్రేమగా ఇంకా భోజనానికి రాలేదే అని ఎదురుచూసే వాళ్ళే ఇంట్లో ఉంటే భరించలేం. ఎంత తొందరగా కాల్చేసుకుంటే అంత తొందరగా మళ్ళా మనం తర్వాత రోజు కార్యక్రమాలు చేసుకోగలం అని ఈడ్చి అవతల పారేస్తారు. అవునా, కాదా? రోజూ ప్రపంచంలో జరిగేది చూస్తున్నాం కదా! మరి ఎందుకు ఆ బంధంలోంచి బయటపడలేక పోతున్నారు? బయటపడి ఏం చేయవమంటున్నాను, మీరు ఎక్కడికి పారిపోవక్కర్లే. హిమాలయాలకి, తీర్థస్థలాలకి వెళ్ళిపోవక్కర్లేదు. మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే నిరంతరం ఆ గురువు యొక్క సాన్నిధ్యాన్ని అనుభూతి చెందండి.

ఆ నిరంతర గురుసాన్నిధ్యాన్ని ఏ విధంగా అనుభూతి చెందగలం? ప్రక్కన మీ స్నేహితుడు ఉన్నప్పుడు, మీరు ఏ పని చేస్తున్నప్పటికీ మీ స్నేహితుడు ప్రక్కన ఉన్న అనుభూతి మీరు చెందుతున్నారా, లేదా? నేను చాలాసార్లు ఒక ఉదాహరణ ఇస్తాను, కాలేజీలో ప్రిన్సిపాల్ ఉన్నప్పుడు, లేనప్పుడు, ప్రిన్సిపాల్ కారు గేటు లోపలికి వస్తోన్నప్పుడు, ప్రిన్సిపాల్ కారు గేటు లోపల్నుంచి బయటకు వెళుతున్నప్పుడు కాలేజీ వాతావరణంలో ఎంత తేడా వస్తుందో! అక్కడ ప్రిన్సిపాల్ వచ్చి కర్రపట్టుకు నుంచోలేదే! కాని ఆ మార్పు ఎందుకు వచ్చింది? సాన్నిధ్యము.

గురువు యొక్క సాన్నిధ్యాన్ని మన హృదయాలలో అనుభూతి చెందుతూ ఉంటే మనం చేసేటటువంటి అనేకపన్లు గ్యారంటీగా మనం చేయలేం. చేయగలుగుతున్నామంటే ఆ క్షణంలో మనకి గురుసాన్నిధ్యం లేదు. నిరాశ చెందకండి. ఇది ఒక రోజులో వచ్చేసేది కాదు. అంచేత మేం ప్రయత్నించినా రాలేదు కాబట్టి మానేశాం అనకండి. పరీక్షలకి మార్చి-సెప్టెంబరు, మార్చి-సెప్టెంబరు పెట్టుకున్నట్లే ఇక్కడ ప్రతిరోజూ పెట్టుకుందాం. ఈ రోజు రాలేదు, తర్వాత రోజు ట్రై చేద్దాం. నెక్స్ట్ డే రాలేదు, ఆ తర్వాత ప్రయత్నం చేద్దాం. కాని ఈ సాధన ఉందే, ఇప్పుడు నేను చెప్తోన్నటువంటి సాధన నిరంతరం నా హృదయంలో ఆ గురువు ఉన్నాడు అనేటటువంటి సాధన సాధనయొక్క

## గురుసాన్నిధ్య అనుభూతి - సాధనా విధానము

కూర్చొని, కళ్ళు మూసుకుని నడుం నిటారుగా ఉంచుకోండి. కాని నడుం నిటారుగా ఉంచుకోవడమనేది రూలేం కాదు. మొదలెట్టటానికి మాత్రమే. ఏమీ ఆలోచించకండి. ఆ ఆలోచనా రహితస్థితిలో మీరుండరు, గురువుంటాడు. మీ ఇష్టదైవం ఉంటుంది. ఆ చేతనత్వానికి మీరేదైనా పేరు పెట్టుకోండి. మీరు ఆలోచించకుండా ఉంటే, ఆలోచించకుండా కూర్చుని ఉంటే ఉండేది ఆ గురువే. ఇంక మనలో ఎవడూ ఉండడు. ఆలోచన మొదలయితే నువ్వు ఉంటావు. నిన్నుల్ని మీరు వదిలేసుకోండి. అలా కూర్చుండిపొండి. కదలాలనిపిస్తే, కళ్ళు తెరవకుండా కాళ్ళూ, చేతులూ కదుపుకోండి.

నిశ్చింతగ, ఆ నిరంతర మౌనంలో అసలు మాట్లాడకండి. కదలకండి, పరిగెట్టకండి. చూస్తూ ఉండండి అంతే. ఏమీ చేయకండి మీరసలు. మీలో ఎంత దమ్ముందో, ఎంత సాహసం ఉందో, ఎన్ని గంటలు మీరు కదలకుండా కూర్చోగలరో చూసుకోండి. కాలు తిమ్మిరెక్కుతోంది, కూర్చోలేం అనుకుంటే ఇంటిచుట్టూ పచార్లు చెయ్యండి. కాని మనసు మాత్రం ఆ స్థితిలో ఉంచుకోండి. ఏ స్థితిలో, నిరంతరము అఖండంగా ఉన్నటువంటి ఆ చేతనత్వములోని భాగాలే మీరు. మీరు ఆ అఖండ చేతనత్వములో మునిగిఉన్నారు. బాధ్యతలు ఉంటే తప్ప కదలకండి.

ఆ నిరంతర ఆలోచనా రహితస్థితిలో బేలెన్స్‌డ్‌గా ఉండిపొండి. ఏ ఆలోచన్ని మనసులోకి రానివ్వకండి, ఏ ఆలోచన వెంట మీరు పరిగెట్టకండి. క్రొత్త క్రొత్త ఆలోచనలు, ఇప్పుడు నేను గాయత్రీ మంత్రజపం చేసుకుంటాను మాష్టారు, దయచేసి గాయత్రీ మంత్రజపం చేసుకోవద్దు. గురువుగారి రూపం తల్చుకుంటాను, వద్దు. మనసును ఉపయోగించవద్దు. మనసును ఉపయోగించుకుంటేనే ఈ ఆలోచనలు అన్నీ వస్తాయి. ఏమీ చెయ్యొద్దు మీరు. గురువుగారి రూపాలొద్దు, మంత్రాలొద్దు, తంత్రాలొద్దు. ఈ కార్యక్రమాలు చేయబోతున్నాననే ఆలోచన కూడా వద్దు. సాధ్యమైనంత వరకు ఆ స్థితిలోనే ఉండండి. ఒకవేళ కళ్ళు తెరిచినా ఈ స్థితిని మాత్రం మరవకండి.



మొదటిమెట్టు తప్ప ఆఖరిమెట్టు కాదు.

కాని ఆధ్యాత్మికతలో మన జీవితాలు ఎంత నీచంగా తయార య్యాయి అంటే ఒకసారి ముక్కుపట్టుకుని, ఒకసారి ఓం భూర్భువః స్వః అనేసి, ఒకసారి రామ అనేసుకుని మనం కూడ భక్తులమే అనుకుంటున్నాం. ఎంతసేపు ఆ నటన? ఇంక మీరు ఆ నటన చెయ్యకండి. యోగాభ్యాసము అంటే నిజమైన యోగ సాధన అంటే మనలో ఉన్నటువంటి ఆ పరమాత్మ తత్వంతో, మన హృదయాలలో ఉన్నటువంటి ఆ జగద్గురువుతో సంబంధం ఏర్పరచుకోవటం. ఆ సంబంధాన్ని ఎలా ఏర్పరచు కుంటారు? అది మీ చేతిలో లేదు. అది ఆ లోపలున్న వాడు చేస్తాడు. కాని వాడు చేస్తున్నప్పుడు మన మనస్సు ఎక్కడో ఉంది అనుకోండి, క్లాసులో టీచరు పాఠం చెప్తున్నాడు. ఆ క్షణంలో మీ మనస్సు ఎక్కడో ఉంది, ఆ ఇంపార్టెంట్ పాయింట్ మిస్సయి పోతారు. అది టీచర్ తప్పు కాదు గదా! తప్పెవరిది? మనది. అంచేత ఆ గురువు యొక్క సాన్నిధ్యాన్ని మీరు నిరంతరమూ అనుభూతి చెందుతూ ఆయనతో సంబంధాన్ని ఏర్పరచుకోండి.

**యుగసంధి ప్రబోధం**

(తెలుగు మాసపత్రిక)

ఈ యుగసంధి సమయంలో అమలు జరుగవలసిన దైవీ ప్రణాళికలు, జరుగుతున్న కార్యక్రమాలు అర్థము చేసుకొనుటకు, వీటిలో భాగస్వామ్యము వహించుటకు యుగసంధి ప్రబోధం పత్రికకు చందాదారులుగా చేరండి.

సంవత్సర చందా : రూ.36/- జీవిత చందా : రూ. 450/-

మనియార్డరు ద్వారా :
ఐ. విజయభాస్కర రెడ్డి,
ఎడిటర్, యుగసంధి ప్రబోధం,
అద్దరోడ్, సంతమాగులూరు P.O. & M.
ప్రకాశం జిల్లా - 523 302.

## సంబంధ బాంధవ్యాలు - బాధ్యతలు

అనేక జన్మలు ఎత్తాం. భార్య భర్త పిల్లలు, తల్లిదండ్రులు, స్నేహితులు, ఈ సంబంధ బాంధవ్యాలు ఇప్పటివి కావు. ఈనాటి భార్య ఒకనాటి శత్రువు కావచ్చు. లేదా ఈనాటి భార్యకి మనం ఒకనాడు శత్రువులం అయుండవచ్చు. వాళ్ళు మనకి శత్రువులు కాదు, మనమే వాళ్ళకి శత్రువులం ఏమో! పిల్లలూ అంతే. వాళ్ళకి మనకి ఉన్నటువంటి కర్మబంధాన్ని అనుసరించి ఈ బంధాలుంటాయి తప్ప ఒక అయోటా, మీరు ఎక్కువా ఇచ్చుకోలేరు, తక్కువా ఇచ్చుకోలేరు. దాన్ని చాలా స్పష్టంగా అవగాహన చేసుకోండి. ఇంక దయచేసి ఈ సంబంధ బాంధవ్యాలకు ప్రాముఖ్యత ఇవ్వకండి. నేనన్న మాట జాగ్రత్తగా వినండి. ప్రాముఖ్యత ఇవ్వకండి అంటున్నాను. వదలమని అనటం లేదు. మీ బాధ్యత మీరు మిగతావాళ్ళ కంటే బాగా చెయ్యాలి. ఎంచేత? లోపలున్న ప్రిన్సిపాల్, ది గాడ్ చూస్తున్నాడు. అతను చూస్తోన్నప్పుడు మీ బాధ్యతలు నెరవేర్చకపోతే ఎలా?

కుటుంబంలో భార్యతో ప్రేమగా మాట్లాడను అంటే అది తప్పే. ఆమెలో కూడ గురువే ఉన్నాడు. ఆ గురువుని ఎందుకు చూడరు? పిల్లల్లో కూడ గురువే ఉన్నాడు. కాదా? ఆ అనుభూతి కావాలి. నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి అంటే గురువే ఆ రూపంలో వస్తే ఏం చేస్తారు మీరు? ఆ ప్రేమతత్వం తెచ్చుకోండి. ఆ రోల్‌కి (పాత్రకి) తగినటువంటి ఆచరణకాన్ని, ఆ రోల్‌కి తగినటువంటి బాధ్యతకాని పూర్తిగా చేయండి. లేనిపోని త్యాగాలు చేసేసుకుని జీవితంలోంచి పారిపోవటాన్ని ఏ గురువూ హర్షించడు.

నిరంతర గురుసాన్నిధ్యాన్ని అనుభూతి చెందటానికి మీ వ్యక్తిగత బాధ్యతను ఎగ్గొట్టనక్కరలేదు. అదే మీకు టెస్ట్ అసలు. మీ ఉద్యోగాలు, మీ భార్యలు, మీ పిల్లలు, మీ శత్రువులు, మీ మిత్రులు గూడ. టైం వేస్ట్ చేసే మిత్రులు కావలసినంత మంది ఉంటారు. వాళ్ళందరూ మీకు టెస్టులే. వాళ్ళతో మాట్లాడుతూ వాళ్ళలో ఉన్న గురువుని చూడండి. మీలో ఉన్న గురువే వాళ్ళలో కూడ ఉన్నాడు. ఎటొచ్చి మిమ్మల్ని మంచి మార్గానికి ప్రేరేపిస్తున్నాడు, వాళ్ళు వినటం లేదు. మేము చాలా గొప్ప వాళ్ళం అనే అహంకారం వచ్చిందో కొంపలంటుకుంటాయి జాగ్రత్త. ఎదుటివాడి వీక్‌నెస్ చూడకండి, సాధన చేయుటం లేదని వాళ్ళని కించపర్చకండి.

# మన మధ్యనే తిరుగుతున్న మహాత్ముల్ని గుర్తించండి



అవతారాలు, గురువులు, శిష్యులు. ఈ మూడు మనకు కేవలం భారతీయ సంస్కృతిలోనే లభ్యమవుతాయి. ఇందులో అవతారాలు, గురువులు మీకు నిరంతరం లభిస్తూనే ఉంటారు. నిరంతరం లభిస్తారు. భారతీయ చేతనత్వము యొక్క గరిమ, దాని గొప్పదనం ఎలాంటిది అంటే ఈ గురువులు, అవతారాలు మీకు అడుగడుగున లభిస్తారు. నాకు తెలిసినంతవరకు అనేకమంది మహాత్ములు ఈ గుంటూరులోనే తిరిగారు. వాళ్ల గురించి వాళ్ళు చెప్పుకోకపోతే బావుండదు కనక చెప్పను కాని, ఇప్పుడు కూడ కొంతమంది జీవించి ఉన్నారు.

రంగన్నబాబుగారి పేరు మీరు వినే ఉంటారు. ఆయన ఏ ఋషిస్థాయికి తగ్గిపోడు. ఏదైనా కావాలి అనుకుంటే ఆయన సూక్ష్మలోకాల నుంచి తెప్పించే వాడు. మధ్యప్రదేశ్‌లో ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఒకతను అత్తవారింటికి, గుంటూరు వచ్చాడు. ఈలోగా అక్కడ ప్లాంట్ బ్రేక్‌డౌన్ అవడంతో ఇమ్మీడియట్‌గా రమ్మని టెలిఫోన్ మెసేజ్ వచ్చింది. సీనియర్ ఇంజనీర్లు ఉన్నారు కదా అంటే, వాళ్ళందరూ ప్రయత్నం చేసేశారు, ఏమీ చేతకావడం లేదు. అంచేత ఆ ప్లాంట్‌ని తిరిగి పనిచేయించడానికి అందరం కలిసిమెలిసి మాట్లాడుకుని ఏం చెయ్యాలో చేద్దాం, రావల్సిందే అన్నారు. ఇతనికేమీ అర్థం కాలేదు. ఇతనికి తెలుసున్న ఒకే ఒక వ్యక్తి ఎవరంటే రంగన్నబాబుగారు.


ఇంతకీ రంగన్నబాబుగారు ఏం చేసేవారు, నీళ్ళకావిడీ మోసేవారు. మన గుంటూరులోనే ఎలాంటి ప్రబుద్ధులు ఉన్నారు అంటే ఆయన నీళ్ళకావిడి మోస్తే - ప్రొద్దున్న రెండు బిందెలు, సాయంత్రం రెండు బిందెలు నీళ్ళు మోస్తే - రోజుకి రెండు అణాలు ఇచ్చేవారట. ఆయనకి ఇల్లు లేదు, చెట్టుకిందే పడుకునే వాడాయన. అంచేత ఈ డబ్బు నేనెక్కడ పెట్టుకుంటాను అని ఒక ప్రబుద్ధుడికి ఇచ్చాడు. మూణ్ణెల్ల తరువాత వాడు నువు నాకు ఏమిచ్చావు అన్నాడట. సరేలే అప్పు తీరిపోయింది అనుకున్నాడాయన.

సరే ఆ ఇంజనీరుగారు మధ్యప్రదేశ్ వెళ్ళటానికి ట్రైన్‌కి వెళ్తూ రంగన్నబాబుగారి దగ్గరకి వచ్చాడు. ఏం చేయక్కరలేదయ్యా, లోపల ఇంటీరియర్ పార్ట్ ఏదో చెప్పి అక్కడ బీట వేసుంది. దాన్ని మీరు మార్చేసుకుంటే యంత్రం పనిచేస్తుంది, పెద్ద కంగారేం పడక్కర్లేదు అన్నాట్ట. ఆ ఇంజనీరు అక్కడికెళ్ళి అదిపీకి, ఇదిపీకి, కాస్త ఫోజుకొట్టి మూడు రోజుల తరువాత మేకును బయటికి తీస్తే అది నిజంగానే బ్రేకిచ్చిందట. దాన్ని సరిచేస్తే ప్లాంట్ స్టార్ట్ అయింది.

ఈ సంఘటన ఎందుకు చెప్తున్నాను అంటే ఆ షిర్డిసాయే, ఆ కశ్యపుడే, ఆ భరద్వాజుడే, ఆ జమదగ్నే, ఆ దత్తాత్రేయుడే అక్కర్లే, అనేకమంది మహాత్ములు మన మధ్యనే ఉన్నారు. కాని గుర్తిస్తే. ఆ రంగన్నబాబుగార్ని ఎంతమంది గుర్తించారు. ఇక్కడే (గుంటూరు) విజయలక్ష్మి టాకీస్ ఎదురుగుండా నల్లమస్తాన్‌దర్గా ఉంది. దాన్ని చూస్తే నాకు ఎప్పుడూ ఆశ్చర్యం వేస్తుంది. షిర్డిసాయి దగ్గరికి ఎందుకెళ్తారు, ఇక్కడికి వెళ్తే చాలు గదా! ఆయన (నల్ల మస్తాన్) ఏ విధంగాను షిర్డిసాయికి తక్కువ కాదు. ఆయన టాలెంట్స్, ఆయన చూపించినవి కనక మనకు అర్థం అవుతే ఇంకా ఎక్కువేమో గూడ. ఇక్కడే జీవించారు. ఒకడు హిందువు అయితే ఒకడు ముస్లిం. కాని ఇద్దరూ మంచి ఫ్రెండ్స్. మనకి మాత్రం నచ్చదు.

ఇదంతా ఎందుకు చెప్పుకొస్తున్నాను అంటే గురువులు కాని, అవతారాలు కాని, యోగులు కాని మన మధ్యనే జీవించి నిరంతరం తిరుగుతూ ఉంటారు. మీరు వాళ్ళని గుర్తించాలి అంటే మీరు మౌనంగా ఉండాల్సిందే. మీ కోరికల లిస్టు తీసుకుని వాళ్ళ దగ్గరికి వెళ్ళారనుకోండి, మీ కోరికల లిస్టే అక్కడుంటుంది తప్ప ఆయన సామర్థ్యం మీకేం తెలీదు. కాని మీరు వాళ్ళు మాత్రమే కావాలి అంటే వాళ్ళతో పాటు వాళ్ళ శక్తి అంతా మీ దగ్గరికి వస్తుంది. ట్యూబ్‌లైట్ వెలిగితే దాని వెలుతురు ఎంతవరకు ప్రసరిస్తుందో అంతవరకు వెలుతురు వచ్చినట్లే, అది సహజంగా వస్తుంది.

1. భారతీయ చేతనత్వము యొక్క గరిమ, దాని గొప్పదనం ఎలాంటిది అంటే ఈ గురువులు, అవతారాలు మీకు అడుగు అడుగున లభిస్తారు.
2. గుంటూరులో ఈ మధ్యనే నడయాడిన మహాత్ముడు - రంగన్నబాబుగారు.
3. ఆ షిర్డిసాయే, ఆ కశ్యపుడే, ఆ భరద్వాజుడే అక్కర్లేదు. అనేకమంది మహాత్ములు మన మధ్యనే ఉన్నారు.
4. షిర్డిసాయికి ఏ మాత్రము తీసిపోని నల్లమస్తాన్ (గుంటూరు).
5. మన మధ్యనే తిరుగుతున్న మహాత్ముల్ని గుర్తించాలంటే మౌనంగా, కోరికలు లేకుండా ఉండాలి.



## సర్వాంతర్యామి అయిన గురువే ఆధారం

గురువు సర్వాంతర్యామి. అతనికి మీరు ఏ పేరైనా పెట్టండి. సిక్కులు గురుగోవింద సింగ్ పరంపరలో పెట్టుకుంటారు. ముస్లిమ్స్ - మహమ్మద్ ప్రవక్త పరంపరలో పెట్టుకుంటారు. క్రిస్టియన్స్ - క్రీస్తు పరంపరలో పెట్టుకుంటారు. మీరు దానికి ఏం పేరు పెట్టుకుంటే ఏం ఉంది? పేరులో అర్థమేమీ లేదు. ఆయన సర్వాంతర్యామి. ఆయన ఒక్కడే. ఎక్కువ మంది ఎలా ఉంటారు. సూర్యుడు ఒక్కడే ఉంటాడు. ఇంగ్లాండ్‌లో సూర్యుడు వేరుగా, అమెరికన్ సూర్యుడు వేరుగా, రష్యన్ సూర్యుడు వేరుగా ఉండడు కదా! ఆ దేశం నుండి చూస్తోన్నప్పుడు చూసే యాంగిల్ మారొచ్చు. అంటార్కిటికాలో చలిగానే ఉండొచ్చు, మనకి ఇక్కడ వేసవిలో వాంఛించ పడేవాడుగా! అతని స్వభావాలు మారాయి కనక అంటార్కిటికాలో సూర్యుడు మంచివాడు, ఇండియాలో మండుతోన్న సూర్యుడు మంచివాడు కాదు అని అనం కదా! ఏ పేరుతో అయినా ఆ గురువుని మీరు పిలుచుకోండి.

ఒక్కడే గురువున్నాడు. ఆ ఒక్కడే అఖండ మండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్ యత్పదం దర్శితం యేన, అతణ్ణి చూడండి. మీ బాధ్యతలు, మీ బరువులు, మీ రోగాలు ఏవైనా సరే ఆయన మీద పడేయండి. పడేయకపోయినా చూసేది ఆయనే. కాలికి దెబ్బతగిలితే పెచ్చుకడుతుంది. పెచ్చుకట్టాలో, పెచ్చుకట్టాలో అని మనమేమైనా ఆలోచించాలా? ఆ.పీ. పెరుగుతోంది. ఏం చెయ్యాలి? దానికి కావలసినటువంటి వాటర్ రిలాక్సింగ్ ఎఫెక్ట్ ఆటోమాటిక్‌గా శరీరమే చేస్తుంది. దానికి మందులు హెల్ప్ చేస్తాయి అనేది వేరే విషయం. మందులు వాడొద్దు అనటం లేదు.

మీ లోపల ఉన్నటువంటి ఆ సర్వజ్ఞుడైనటువంటి, సర్వాంతర్యామి అయినటువంటి, సర్వసమర్థుడు అయినటువంటి గురువు ఒక్కడే మీకు ఆధారము, అండదండలు. వాడికి మీరు ఈ క్షణం నుంచి సమర్పణ చేసుకోండి.



## దేవీ నవరాత్రి సాధనా శిబిరము

21-9-'98 సోమవారము నుండి 1-10-'98 వరకు 10రోజుల పాటు పూజ్య గురుదేవులు శ్రీ R.K. గారు గుంటూరు, వేణుగోపాలనగర్, 50 నందు 'దేవీ నవరాత్రి సాధనాశిబిరము' నిర్వహిస్తున్నారు. ఖచ్చితముగా 10 రోజులూ వుండగలిగిన వారికి మాత్రమే ఈ శిబిరమునకు వచ్చు అర్హత కలదు. మిగిలినవారు ఎవరికీ ప్రసంగ సమయములో తప్ప శిబిరములోనికి ప్రవేశార్హత లేదు. శిబిర రుసుము 10రోజులకు కలిపి రూ. 500/-లు. చాలా కొద్దిమందితో మాత్రమే ఈ శిబిరము నడపబడుతుంది. కావున first cum first పద్ధతిలో సాధకులను ఎన్నుకోవటం జరుగుతుంది కనుక త్వరపడండి. ఎవరు రాదలచు కున్న విధిగా అనుమతి తీసుకోవలసి వుంటుంది. వివరాలకూ, అనుమతికీ మన దేవమాత గౌతమీ ట్రస్టు కన్వీనర్‌గారికి ఫోన్‌చేసి తెలుసుకోండి.

వై.పి. రామసుబ్బయ్య, కన్వీనర్ దేవమాత గౌతమీట్రస్టు,
3వ లైను, పాత పట్టాభిపురం, గుంటూరు. ఫోన్ : (0863) 353164.



### ఆగస్టు నెలలో స్వర్ణయుగ సైనికులు

| | | | |
|---|---|---|---|
| 1. | శ్రీ వి. వెంకటేశులు | - | అనంతపురం |
| 2. | శ్రీ డి. హరిప్రసాదరావు | - | గుంటూరు |
| 3. | శ్రీమతి ఎమ్. శ్యామల | - | ఒంగోలు |
| 4. | శ్రీమతి ఎ. శ్యామలాదేవి | - | విజయవాడ |
| 5. | శ్రీ టి. రామకృష్ణారెడ్డి | - | ఆరవల్లి |
| 6. | శ్రీ ఎన్.ఆర్.కె. రాజు | - | రంగాపురం |

## ప్రజ్ఞా తరంగాలు

(మాష్టారి ఆడియో కేసెట్లు)

స్వర్ణయుగములో వస్తున్న ఆర్టికల్స్ తాలూకు కేసెట్లు మరియు వివిధ అంశాలపై మాష్టారు ఇచ్చిన ఆడియో కేసెట్లు ప్రక్కనున్న చిరునామా నుండి లభించును.
కేసెట్ వెల రూ. 25/- లు (పోస్టేజి అదనం)

చిరునామా :
జి. మతికుమార్,
స్వర్ణయుగామి పబ్లికేషన్స్ (ప్రై) లి., గీతనివాస్, జి.టి.రోడ్, గుంటూరు - 522 003.



# స్వర్ణయుగ అభిలాషులకు సువర్ణ అవకాశం

అనేకమంది భవిష్యత్ ద్రష్టలు గత ఆరు శతాబ్దాల నుంచి ఈ రానున్న రెండు సంవత్సరాలలో (16 నెలలలో) అనేక అద్భుతాలు జరుగనున్నాయి అని తెలుపుతున్నారు. ప్రకృతి ఎంత అనుకూలించినా, వాతావరణం ఎంత సహాయకారిగా ఉన్నా, మానవ ప్రయత్నం లేకపోతే కాలపురుషుడు తాను సాధించదలచిన మార్పులను సాధించటానికి అనేక కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అలా కాకుండా సమస్త మానవాళి ప్రేమతో, ఆనందంతో రాబోయే నూతన మార్పులను పరిపూర్ణ ఆదరణతో స్వీకరిస్తే మహాకాలునికి, అతని అనుచరులకు మార్గం సుగమం అవుతుంది.

21వ శతాబ్దం - ఉజ్వల భవిష్యత్తు అని చాటి చెప్పిన పూజ్య గురుదేవుల భవిష్యత్ కథనం మూడు లక్ష్యాలను సాధించటం వల్ల సాధ్యమవు తుంది.

1. వసుధైవ కుటుంబకం : ఏ విధమైన భౌగోళిక ఎల్లలు లేకుండా పృథ్వి అంతా ఒకే రాష్ట్రంగా జీవించగలగటం.
2. ఒకే ధర్మము : లక్ష్యశుద్ధి కలిగిన మానవులందరికి ఒకే గమ్యం తెల్పగలగటం.
3. ఒకే భాష.

- డా॥ M. శ్రీరామకృష్ణ
Msc., Ph.D.

కాలపురుషుని పిలుపును ఇంటింటికి చేరవేస్తూ
నూతన యుగ నిర్మాణంలో పాలు పంచుకుని
ఋషుల సంతతి వారమని,
భరతమాత ముద్దు బిడ్డలమని
గర్వంగా చెప్పుకోవాలని ఉవ్విళ్ళూరే
అమృత పుత్రులారా రండి!
స్వర్ణయుగపు ఆహ్వానాన్ని అందుకోండి.

స్వర్ణయుగము పత్రికకు
ఒక సంవత్సర చందాదారుని
లేదా
ఇద్దరు అర్ధ సంవత్సర
చందాదారులను చేర్పించి
సమ్మోహన సందేశాలతో ఉన్న

**మాష్టారి ఆడియోకేసెట్‌ను బహుమతిగా పొందండి**

ఒక చేతిలో స్వర్ణయుగము పత్రిక
రెండవ చేతిలో మాష్టారి ఆడియోకేసెట్‌లతో
సవ్యసాచులుగా మారండి

ఈ అవకాశం
1-8-98 నుండి
14-10-98 వరకూ మాత్రమే

గమనిక :
1. స్వర్ణయుగము చందాదారులను చేర్పించే వారికి మాత్రమే ఈ అవకాశం.
2. చందాదారులకు కేసెట్లు పంపబడవు.
3. మీరు పంపించే ప్రతి చందాతోపాటు మీ పేరు, మీ చందాకు ఇవ్వబడిన రిజిస్టర్ నెంబరు తెలియజేయవలెను. రిజిస్టర్ నెంబర్ మీకు పంపించే పత్రిక అడ్రసుపైన ఉంటుంది. ఉదా॥ 9901 A--7

# రెండువేల సంవత్సరాల తరువాత జరిగే అద్భుత ప్రయత్నం

దేవభూమి భారతావనియొక్క ప్రాచీన స్వర్ణయుగ నిర్మాణంలో అశ్వమేధ యజ్ఞం విశిష్టతమ పాత్రను నిర్వహించింది. దీని సత్ఫలితాల గౌరవానుభూతి ఈ దేశవాసులను జగద్గురువులుగా, జ్ఞాన-విజ్ఞాన చక్రవర్తులుగా రూపొందించింది. ఎ.ఎల్. భాశం అనే చరిత్రకారుడు వ్రాసిన "The Wonder that was India" అనే గ్రంథంలో దేశాన్ని ఉపాస్యదేవతగా భావించే వ్యక్తులు నివసించే భూభాగముగా వర్ణించాడు. ఎమిల్ బేనవేనిస్తే, "Vedic India"లో రాష్ట్రీయ ఉపాసనయొక్క వైదిక పద్ధతే అశ్వమేధముగా వర్ణించాడు. దీనిని శౌనకుడు, శ్రోత్రీయులు, జన సమూహాలు కలసి చేసేవారు.

సి.ఎ. బ్రౌన్స్, "A History of historical Writing" లో ఈనాడు కూడ విశ్వము - దేశము యొక్క రాజనీతిక ఏకీకరణ ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ ప్రాచీన వైదిక కాలములో అశ్వమేధ యజ్ఞాలు జరిగినపుడు లభించిన సుఖమైన పరిణామాలు లభించుట లేదన్నాడు. గ్రీక్, రోమ్‌ల విజయయాత్రలు రాజనీతిక ఏకత్వపు పరుగులు కాక మరేమిటి? బ్రహ్మ పరాయణుడైన చాణక్యుడు, అలెగ్జాండర్, సెల్యూకస్‌ల ప్రయత్నాలలో కూడ ఈ రాజనీతిక ఏకీకరణ ప్రయత్నమే కన్పిస్తుంది. "విశ్వమంతా ఒకటిగా చేస్తాను" అనే హిట్లరు సంకల్పము కూడ అదే. 20వ శతాబ్దపు రెండవ దశకంలో మార్క్స్‌వాదం పేరిట చిన్న పరిధిలో స్టాలిన్ అదే ప్రయత్నం చేశాడు. కాని వాటి చరమ పరిణతి అశ్వమేధ యజ్ఞములు జరిగినప్పటివలె దీర్ఘకాలికముగా లేవు.

ప్రాచీన భారతంలో అశ్వమేధములు చేసి దేవ సంస్కృతి గరిమను ప్రపంచమంతా వ్యాప్తి చేసిన అనేక రాజుల పేర్లు కనిపిస్తాయి.

గర్గసంహిత, అశ్వమేధ ఖండము 10/7 లో శ్రీకృష్ణుడు ఉగ్రసేన మహారాజుద్వారా అశ్వమేధము చేయించినట్లు తెలుస్తున్నది, శ్రీకృష్ణుని ప్రేరణవల్లనే యుధిష్ఠిరుడు వ్యాసుని సలహామేరకు మూడు అశ్వమేధాలు చేసినట్లు తెలుస్తోంది. ఆయన వారసులయిన పరీక్షిత్తు, జనమేజయుడు ఈ పరంపరనే కొనసాగించారు.

జనమేజయుని తరువాత అశ్వమేధ పరంపర విచ్ఛిన్నమయి పోయింది. దేశంలో సామాజిక, రాజనీతిక, నైతిక విశృంఖలత ఏర్పడసాగింది. 185 B.C. లో పుష్యమిత్రుడు పరిస్థితులను అర్థంచేసుకొని అశ్వమేధయజ్ఞముచేసి దేశసామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాన్నిచేశాడు. దీనివర్ణన "ఇపిగ్రాఫియా ఇండికా" లో స్పష్టముగా ఉన్నది.

పుష్యమిత్రుని తరువాత భారతదేశ సుదృఢస్థితి అగ్నిమిత్ర వసుమిత్రుని వరకు కొనసాగింది. కాలప్రవాహములో తిరిగి అశ్వమేధయాగ పరాక్రమము గుప్తవంశపు రెండవ సామ్రాట్ చంద్ర గుప్త-1 పుత్రుడు సముద్రగుప్తుడు చేశాడు. అతడు అశ్వమేధము ద్వారా సమతట, డుబాక్, కామరూప్, నేపాల్, కర్తపుర్, పూర్వ మధ్య పంజాబ్, మాళవ, పశ్చిమ భరత గణరాజ్యములు, కుషాణులు, శకులు మొ॥ వారికి ఏకత్వ శిక్షణ యిచ్చారు. కుమారగుప్తుని శిలాశాసనాలలో దీని వివరణ లభిస్తుంది.

ఈనాడు జరుగుచున్న అశ్వమేధ పరంపర, సముద్రగుప్తుని తరువాత ఆ స్థాయిలో జరిగే మొట్టమొదటి సఫల ప్రయత్నాలు. వీటివల్ల భారతదేశము తన ప్రాచీన గౌరవాన్ని తిరిగి పొందుటయేగాక, సత్యయుగ ఉషోదయము, సమృద్ధి, జ్ఞాన-విజ్ఞాన విస్తారము, విశ్వరాష్ట్రోదయము, వసుధైక కుటుంబములాంటి భావ విస్తార చమత్కారములు ప్రత్యక్షముగా అనుభవంలోకి వస్తాయి.

- పండిత శ్రీరామశర్మ ఆచార్య


Printed & Published by Editor P. SITA RAMUDU, SWARNAYUGAMU, Gayatri Building Constructions, Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, BHIMAVARAM, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 అక్టోబరు 1998 సంచిక - 9





మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

## విషయసూచిక


1. శ్రీరామకృష్ణ సందేశం 4
2. శ్రీకృష్ణావతార ప్రధాన భూమిక 6
3. శ్రీకృష్ణ సహాయకునిగా ద్రోణాచార్యుని పాత్ర 9
4. స్వర్ణయుగావతరణకై ఋషుల ప్రయత్నాలు 12
5. నిద్రాస్థితి ప్రాముఖ్యత 14
6. నిరంతర జాగరూకతే సాధన లక్ష్యం 17
7. ఆధ్యాత్మికతలో తీవ్ర అభిరుచి ఆవశ్యకత 19
8. సంస్కారాలను నాటుకొనే విధానం 20
9. పిరమిడ్‌లో పాల్ బ్రంటన్ అనుభవం 22
10. గురువుల దగ్గర ఈ తప్పు చేయకండి 25
11. సాధనాత్మక జీవితం 27


## విజ్ఞాపన

జగద్గురుతత్వము అంటే ఏమిటి, ఎందుకు శ్రీకృష్ణుడిని జగద్గురువు అంటాం అనేదాన్ని మనం కొంచెం అర్థం చేసుకుంటే అసలు బ్లావెట్స్కీ సీక్రెట్ డాక్ట్రిన్ (గుప్తవిద్య) ఎందుకు వ్రాసిందో, సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క అవసరము ఇప్పుడు అంత ఏం వచ్చి పడిందని గుప్తవిద్యని అర్థం చేసుకోమని నేను మిమ్మల్నందర్నీ ప్రాధేయపడుతున్నానో మీకు అర్థమవుతుంది. ప్రాధేయపడుతున్నాను అనేమాట కావాలనే వాడాన్నేను. అక్షరాలా నేను మిమ్మల్ని కోరుకుంటోన్నది అది. దయచేసి మీరు సీక్రెట్ డాక్ట్రిన్‌ని బాగా మథించుకోండి, అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేయండి. అదే నా కోరిక. అది చెప్పటానికే ఈ ప్రయత్నము.

డా. ఎమ్. శ్రీరామకృష్ణ M.Sc., Ph.D.

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు, భవ్య సమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాష్టారు, డా. ఎం. శ్రీరామకృష్ణగారి సందేశాలతో అందిస్తున్న అమూల్య జ్ఞాన సంపద

**'స్వర్ణయుగము'**

**'స్వర్ణయుగము'**
**చందా వివరాలు :**

విడిప్రతి : రూ. 10-00
ఒక సంవత్సరం : రూ. 120-00
(నాలుగు ప్రత్యేక పుస్తకాలతో)
3 సంవత్సరాలు : రూ. 360-00
(పన్నెండు ప్రత్యేక పుస్తకాలతో)


ఎం.ఓ లేదా డి.డి. ద్వారా
**పి. సీతారాముడు**
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,
డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202, ప.గో. జిల్లా
ఫోన్ : 24650






గుప్తవిద్య ఆవిష్కర్త
మేడమ్ బ్లావెట్స్కీ

ఓం___ఓం___ఓం___

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీగురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీగురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయత్

# స్వర్ణయుగము

పరిజనులకు నమస్కారము,

మాష్టారు 1995 జనవరి, ఫిబ్రవరి నెలల్లో గుంటూరులోని థియోసాఫికల్ సొసైటీ (దివ్యజ్ఞాన సమాజం)లో సీక్రెట్ డాక్ట్రిన్ (గుప్తవిద్య) పై యిచ్చిన ఉపన్యాసములు 4 ప్రత్యేక పుస్తకములుగా త్వరలో అందించబడుతున్నాయి.

మంచి పుస్తకం అంటే ఏమిటంటే ఒక తమాషా అయిన వివరణ చెప్తూ ఉంటారు, "ఏ పుస్తకాన్ని అయితే అందరూ బావుంటుందిట అని మెచ్చుకుంటారో, దాని పైన అనేక మంది కమెంటరీలు వ్రాస్తారో, ప్రతీవాళ్ళ ఇంట్లోను ఆ పుస్తకం ఉంటుందో, కాని ఎవరూ ఆ పుస్తకాన్ని చదవరో అది చాలా మంచి పుస్తకం"

1888లో సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాయుట పూర్తి చేసిన మేడమ్ బ్లావెట్స్కీ 1998లో అయినా దాన్ని చదివి అర్థం చేసుకుని, అందరూ సామూహికంగా ఉపయోగించుకుంటే ఆనందిస్తాను అని పేర్కొన్న విషయాన్ని పరిజనులు మనసులో గుర్తుంచుకొని త్వరలో ఒక్కొక్కటిగా మీకు అందబోయే గుప్తవిద్య ఉపన్యాసాలు, 4 భాగాలను సాధనాత్మక దృష్టికోణంతో అధ్యయనం చేయటానికి మీలో ఆసక్తిని రేకెత్తించటానికి ఈ సంచిక ద్వారా ప్రయత్నం చేస్తున్నాం. పైన పేర్కొన్న మంచి పుస్తకం కేటగిరిలో ఈ గుప్తవిద్య ఉపన్యాసాల పుస్తకాల్ని పెట్టరని ఆశిస్తూ...

జై మహాకాల్ - జైజై మహాకాల్



# శ్రీరామకృష్ణ సందేశం

సుకృతవిల్లా, 50,
వేణుగోపాలనగర్, గుంటూరు-4.
తేది. 1-10-98

నా ఆత్మీయ యుగసైనిక మిత్రులారా,

నవరాత్రి సుసంపన్నమైనది. మనకు తెలిసినా తెలియకున్నా కొన్ని అద్భుతాలు జరిగాయి. ఏమిటీ ఆ అద్భుతాలంటే శ్రీశైలం విలువ తిరుపతి కంటే మెల్లి మెల్లిగా పెరిగింది. (అంటే తిరుపతి విలువ తగ్గుతుందని కాదు. దాని విలువ దానిదే.) దానికి బీజాలు ఈ నవరాత్రులలో పడినవి. శ్రీశైలం అంటే ఏమిటో తెలియని మానవజాతికి దాని ప్రాముఖ్యత రానున్న కొన్ని నెలల్లో చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. దానికి కావలసిన పునాది ఈ నవరాత్రులలో పడింది.

రెండవ అద్భుతం అంతర గ్రహయాత్రకి పునాది పడింది. ఎలా పడింది? ఎప్పుడు పడింది? నేనేం చెప్పలేనిపుడు. శ్రీశైలంలో వున్న పృథ్వీ గ్రహ మూలాధార (ఇష్టకామేశ్వరి) జాగరణతో పాటు అంతర గ్రహాలకు చాలా మంది వెళ్ళగలరు. చంద్రగ్రహ యానం చేయాలంటే అమెరికాలోని నాసా కేంద్రంలో 4 సంవత్సరాలపాటు చాలా తీవ్రమైన ట్రెనింగ్ పొందాలి. మామూలు ట్రెనింగ్ కాదు, ఒళ్ళుహూనం అయ్యే ట్రెనింగ్ పొందాలి. అంతర్ గ్రహ యాత్రకు ట్రెనింగ్ పొందాలి అనే విషయానికి బీజాలు ఈ నవరాత్రులలో పడిపోయాయి. దీపావళి లోపు దీని గురించి పేపర్ల ద్వారానో లేక వేరే దాని ద్వారానో తెలుస్తుంది. ఈ 9 రోజులలో ఇతర గ్రహాలకు మన సాధకులలో కొంతమంది వెళ్ళివచ్చారు, గ్యారంటీగా. ఇది మాకు ఎలా తెలుస్తుంది మాష్టారు? మీ జీవితాలలో ఊహించని మార్పులు జరుగుతున్నాయంటే మీరు ఇతర గ్రహాలకు వెళ్ళి వచ్చినట్లే. నేను వెళ్ళాలంటే ఎలా మాష్టారు? మీ మానసిక దృక్పథంలో మార్పురావాలి. మీరు శరీరధారులుగా ఉన్నారు. బాధలు వచ్చినా ఆ బాధలు మీ శరీరానికే తప్ప మీకు కాదు అనే భావన స్థిరంగా ఉండాలి. ఈ విధమైన మానసిక స్థితి ఉంటే మీరు అంతర గ్రహయాత్రకి అర్హత సంపాదించినట్లే. మీ జీవితంలో మీరూహించని సంఘటనలు జరిగితే మీరు వెళ్ళి వచ్చినట్లే.

ఇంకొక అద్భుతం, మీరు వూహించలేని, నమ్మలేని అద్భుతం ఏమిటంటే మానవ శరీరధారులంతా, శరీరధారులు కాని జీవాత్మలు కూడా ఆధ్యాత్మిక జగత్తులో మొదటిమెట్టు దాటారు. మీరు చేసిన ఈ నవరాత్రి సాధన మానవజాతికి ఇంతటి మహోన్నతను అందించిదంటే అదో గొప్ప. నేనెప్పుడూ చెపుతుంటాను గదా, మా తాతగారు ఆయన బావమరిది కలిసి 100 ఉపవాసాలు చేసారు. అందులో 99 మా తాతగారి బావమరిది చేసాడు. ఒకటి మా తాతగారు చేసారు. కానీ 100 ఉపవాసాలు చేసిన ఘనత యిద్దరికీ కలిపి లభించింది. ముఖ్యంగా అష్టమినాడు రాత్రి జరిగిన మార్పు మానవ శరీరధారులందరిని ఆధ్యాత్మిక జగత్తులో మొదటిమెట్టు ఎక్కించింది. దానికి నవరాత్రులలో ప్రూఫ్స్ ఇక్కడే లభించాయి.

ఇంకొకటి ఏం జరిగింది? ఇతర లోకాల నుండి.... ఇది కొంచం తికమక. కానీ మీరు జాగ్రత్తగా అర్థం చేసుకుంటే మీలో కొందరిలో దానికి కావలసిన బీజాలు ఉన్నాయి. గత ఎన్నో జన్మలుగా దాన్ని సాధించుకోవటానికి ఆత్మాహుతి ప్రయత్నాలు కూడా చేసారు. ఏమిటంటే ఈ ఒకటిన్నర సంవత్సరాలలో పృథ్వి స్వయంగా దీక్ష



తీసుకోబోతుంది. అది ఎలా తెలుస్తుందీ అంటే మన శరీరం మీద అనేక బాక్టీరియాలు ఉన్నాయి. కంటికి కనిపించనంత చిన్నవి. 98.4 డిగ్రీల వేడి ఈ శరీరం నుండి బయటకు వస్తూంటే ఆ బ్యాక్టీరియాలు ఏమను కుంటున్నాయి? ఇక్కడో పెద్ద సూర్యుడున్నాడు. అందువలన ఇంత వేడి వస్తోంది అని. మీరు డిగ్రీ పుచ్చు కున్నారు, ఆ బాక్టీరియాకు అర్థం కాదు. ఎందుకని? అది అంత చిన్నది. దాని పరిధి అంతవరకే. అలాగే మనం కూడా పృథ్వి మీద నివశిస్తున్న బాక్టీరియాలమే. పారసైట్‌లమే. భూమి ఈ 9 రోజులలో క్రొత్త దీక్ష తీసుకుంది. మరి మానవులకర్థం కాలేదు కదా! మరి మీరు డిగ్రీ తీసుకుంటే బ్యాక్టీరియాకు అర్థం అవుతుందా? అలాగే ఇది. మరి మనకు ఎలా అర్థం అవుతుంది? భూమి ఎలా పుట్టింది? అది మనలను ఎలా భరిస్తుంది? అని పృథ్వి గురించి ఆలోచించే వారికి పృథ్వి యొక్క ఆత్మతో దగ్గర సంబంధం ఉంటుంది. కనుక మన కర్థం అవుతుంది.

ఇన్ని మార్పులు తెచ్చిన ఈ నవరాత్రి కొన్ని క్రొత్త బాధ్యతలు కూడా తీసుకువచ్చింది. శ్రీశైలం నాలుగు ద్వారాలను సాధకులకు అనుకూలంగా మర్చటం. త్రిపురాంతకం, ఉమామహేశ్వరము, అలంపురం, సిద్ధవటంలలో వాటి ధర్మకర్తలతో, పూజారులతో సంబంధం పెట్టుకొని అక్కడ అభివృద్ధి పథంవైపు నడవడం. ఈ నాలుగు క్షేత్రాలూ మూలా ధారం (శ్రీశైలం)నకు వున్న 4 దళాలకు ప్రతీకలు మాత్రమే. ఇంతేకాక శ్రీశైలం నుండి తిరుపతికి వెళ్ళే దారిమధ్యలో 5 సిద్ధక్షేత్రాలున్నాయి. అన్ని క్షేత్రాలలో ఆసుపత్రులు రావాలి. ఖచ్చితంగా అవి ఏర్పడతాయి. ఏ చక్రానికి సంబంధించిన జబ్బులు నయం చేయటానికి ఆ చక్రం వద్ద ఆసుపత్రి పనిచేస్తుంది. వీటిపై మీకున్న అవగాహన మీకే కాకుండా ఇతరులకి పంచగలిగితే ఆ స్థలాలలో హాస్పటల్స్ నిర్మాణం చేయగలరు.

ఇది 1971 లోనే మొదలు పెట్టబడినా... ఈ నవరాత్రికి అది చాలా అద్భుత రూపం దాల్చింది. భూమి దీక్ష తీసుకున్న ఈ తరుణంలో, మానవులంతా ఆధ్యాత్మిక జగత్తులో మొదటి మెట్టు ఎక్కిన ఈ తరుణంలో కొన్ని వేలమంది దివ్య శరీరధారులు భూమి చుట్టూ ఒక వలయంగా ఏర్పడ్డారు. రాబోయే రెండున్నర సంవత్సరాలలో ఆ దివ్య శరీరధారులతో మీరు సంపర్కం పెట్టుకోదలుచుకుంటే వారు రెడీ. కానీ భ్రమలలో పడిపోకండి. దివ్య శరీరధారులతో సంపర్కం అంత తేలిక కాదు. పరిణామ క్రమంలో వారు మనకంటే కోట్ల కోట్ల సంవత్సరాలు ముందున్న వారు. యముడు, విశ్వకర్మ మొదలైన వారితో సంపర్కం పెట్టుకోవచ్చు. రోజుకు 4 గంటల సమయం వెచ్చించగలగాలి. అనేక వనరులు సమకూర్చుకోవలసి ఉంటుంది.

ఈ నవరాత్రులలో జరిగిన ఇంకొక అద్భుతం, మానవ శరీరమే వేద స్వరూపం. ఆ నాలుగు వేదాలు కూడా ఈ శరీరం నుండి ఏ నాదం వినిపిస్తున్నాయో తెలియజేసే ప్రక్రియను తెలియజేసే బీజాలు కూడా ఈ నవరాత్రులలో పడ్డాయి. మనకందించబడిన అద్భుత వరాలు స్వీకరించండి. మీలో ఎవరు ఏ కార్యక్రమాన్ని తీసుకోగలరో. తీసుకోదలచు కున్నారో. తెలియజేసి దానికి సంబంధించిన విషయాలను ఈ రోజు నుండి మీరు ముఖ్యంగా ఈ క్రింది విషయాలను విధిగా పాటిస్తూ మీరు ఆచరణాత్మక జీవితాలను సాగించండి.

1. ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట విధిగా గాయత్రీ మంత్రజపం.

2. వారానికి కనీసం 4 గంటలు సాహిత్యపఠనం.

3. ఋషిమయ మానసికస్థితిలో జీవించుట.

4. పై మూడు సాధనలను విధిగా పాటిస్తూ, పైనిచ్చిన కార్యక్రమాలలో మీరు ఏ విధమైన ఎదుగుదలను ఎదిగేందుకు ఏ సాధనలు చేస్తున్నారో గమనిస్తూ ముందుకు కదులుతారని ఆశిస్తూ... స్వస్తి.

మీ.... శ్రీరామకృష్ణ

# శ్రీకృష్ణావతార ప్రధాన భూమిక



శ్రీకృష్ణుడు గురించి మనం చెప్పుకుంటూ ఉన్నప్పుడు ఋషులుకాని, మహా మహా పండితులుకాని కృష్ణుడికి రెండు డిజిగ్నేషన్స్ యిచ్చారు. ఒకటి శ్రీకృష్ణుడు అవతారమూర్తి, రెండవ డిజిగ్నేషన్ మనకిప్పుడు ముఖ్యమైనది, అది శ్రీకృష్ణుడు జగద్గురువు, జగద్గురుతత్వము.

భౌతికమైనటువంటి చరిత్ర, వైజ్ఞానికపరమైనటువంటి అభివృద్ధి గురించి మనం పెద్దగా చర్చించుకోనక్కర్లేదు. వాటిని సైన్సులో బాగా చదువుకున్నాం, చూస్తూనే ఉన్నాం మనం. కాని చేతనత్వము (Consciousness) యొక్క పరిణామము (evolution)లో శ్రీకృష్ణుడు చేసినటువంటి చాలా గొప్ప విషయాలు మనం ఇంకా గుర్తించలేదేమో అన్పిస్తుంది నాకు. శ్రీకృష్ణుడు చేసినటువంటి చాలా గొప్పవిషయం ఏమిటంటే అస్త్రవిద్య అన్నది లేకుండా జేశాడు. శస్త్రవిద్య మాత్రమే మిగిలిపోయింది.

ఇక్కడ శ్రీకృష్ణుడ్ని జగద్గురువు అని ఎందుకంటున్నామంటే మనం, మహాభారత కాలంలో అస్త్రవిద్య చాలా బాగా ప్రాదుర్భావము చెందినప్పుడు, అస్త్రవిద్య తెలిసున్న వ్యక్తులందర్ని ఒకచోటకి తీసుకొచ్చి 18 రోజుల్లో వాళ్ళని ఫినిష్ చేసి పారేశాడు. ప్రపంచాన్నేం చేయలేదతను. చేతనత్వములో అస్త్రవిద్య అనేది లేకుండా చేశాడు. అర్జునుడు అటు గురువు ఆశీర్వాదముతోను, స్వయంగా తన ప్రతిభతోను కూడ అస్త్రవిద్యలో నిష్ణాతుడు. అటువంటి వ్యక్తే శ్రీకృష్ణ నిర్యాణం తర్వాత ఆ రాణుల్ని ద్వారక నుంచి హస్తినాపురానికి తీసుకెళుతున్నప్పుడు మామూలు దొంగలొచ్చినప్పుడు కూడ ఏం చేయలేకపోయాడు. అస్త్రవిద్య అతనికి ఎందుకూ పనికిరాలేదు.

శ్రీకృష్ణుడు ఒకానొక విశిష్టమైనటువంటి కారణంవల్ల అస్త్రవిద్య అనేది భూమిమీద లేకుండా చేశాడు. కాని అస్త్రవిద్య అన్నది ఒక అద్భుతమైనటువంటి సైన్సు. ఒక అద్భుతమైనటువంటి శాస్త్రము. శాస్త్రాల్ని నాశనం చేయటం ఎంతసేపు? మన హిస్టరీలో ఈ క్రిస్టియన్ అండ్ ముస్లిం మతయుద్ధాలు జరుగుతోన్నప్పుడు ఇరువురు కూడ ఒకరి రాజ్యాల మీద ఇంకొకరు పడినప్పుడు ఆ లైబ్రరీస్ ఎక్కడెక్కడ

## నిరూపణ

ఈనాడు సైన్సు, శస్త్రవిద్యలో ఆటమిక్ ఎనర్జీని కనిపెట్టి పీక్‌కి వెళ్ళిపోయింది. ఇంక శస్త్రవిద్యలో అంటే జడపదార్థాన్ని ఉపయోగించి మారణహోమం చేయగలగటంలో ఆటమిక్ ఎనర్జీని మించిన శక్తి లేదు. కాని అస్త్రవిద్య కనకే ఉంటే ఈ ఆటమిక్ ఎనర్జీ ఎందుకూ పనికిరాదు అని చెప్తారు శాస్త్రజ్ఞులు. సీక్రెట్ డాక్ట్రిన్ దాన్ని నిరూపిస్తుంది గూడ. మనం అది ఎందుకంత పవర్‌ఫులో ఆలోచిద్దాం.



ఉన్నాయో, ఆ లైబ్రరీస్‌లో ఉన్నవన్నీ తగలెట్టేశారు అని మనం ఎన్నోసార్లు చదువుతాం. తగలెట్టటం చాలా సింపులు. తగలెట్టిన వాడ్ని గురువు అని ఎందుకంటాం మనం. అనం. మరి శ్రీకృష్ణుడ్ని జగద్గురువు అని ఎందుకంటున్నాం? ఒక ప్రక్క అస్త్రవిద్యను నాశనం చేసేస్తూనే రెండవవేపు అర్హత ఉన్న వ్యక్తి ఎవడైనా ఉంటే వాడికి అస్త్రవిద్య ఎలా పలికించుకోవాలో తెలపటానికి మహాభారత యుద్ధం ముందు భగవద్గీత అందించాడు.

అస్త్రవిద్యను కీలితం చేసేసింతర్వాత తన నిర్యాణ సమయంలో పెద్ద ప్రోబ్లమ్ వచ్చిపడింది శ్రీకృష్ణుడికి. "నేనూ వెళ్ళి పోతున్నాను, అస్త్రవిద్య తెలిసున్న మహామహుల్నందర్ని చంపేశాను. లేకపోతే ఏదో ఒక కారణంతో ప్రక్కకు పంపించేశాను. మరి రాబోయే తరాలలో మళ్ళా అస్త్రవిద్యని చెప్పాలి అంటే, భగవద్గీత ద్వారా నేను అస్త్రవిద్యను అందించినప్పటికి దాన్ని చదివి అర్థమయ్యేటట్టు చెప్పగలిగేవాళ్ళు ఎవరైనా, ఎక్కడైనా దొరుకుతారా? ఏం చెయ్యాలి?" అన్న ప్రశ్నకి అతను నిర్యాణం చెందుతున్నప్పుడు కేవలం ఇద్దరు వ్యక్తులే అతని దగ్గర ఉన్నారు. ఒకడు మైత్రేయుడు అనేటటువంటి మహర్షి ఒకడు, దాని తర్వాత పరిస్థితుల ప్రోద్బలంతో ఉద్ధవుడు అక్కడికి చేరుకుంటాడు, కావాలని చేరుకోడు. ఉద్ధవుడు మహాభారత యుద్ధంలో పాల్గొనలేదు. ఉద్ధవుడు కూడ చాలా మహారథి. అస్త్రవిద్యలో నిష్ణాతుడే. కాని తను అస్త్రవిద్యను వాడొద్దని చెప్పడం వల్ల అతను వాడడని శ్రీకృష్ణుడికి ఉద్ధవుడి మీద బాగా నమ్మకం.

మైత్రేయుడు, ఉద్ధవుడుతో అవతారమూర్తి తన గోడు చెప్పుకున్నాడు. సాధారణంగా మనుష్యులు భగవంతుడి దగ్గరికి దేహి అని వెళ్తారు. ఒక్కొక్కసారి భగవంతుడికి అడుక్కునే కర్మ పడుతుంది. ఇలాంటి యుగసంధి కాలాల్లో ఆ భగవంతుడే మనుష్యుల్ని అడగాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. శ్రీకృష్ణుడు ఇటు మైత్రేయుడ్ని, ఇటు ఉద్ధవుడ్ని ఇద్దర్నీ అడుగుతాడు, "నా టైమ్ అయిపోయింది, నేను ఈ శరీరాన్ని వదిలేశాక మళ్ళీ ఇంకో శరీరం దాలుస్తాను నేను. నేను మళ్ళా ఇంకో శరీరం దాల్చినప్పుడు, నాకు ఈ తంత్రము ('తంత్రము' అంటే మనం కూర్చుని ఈ విషయాలు చర్చించుకోవటానికి కుర్చీలు, ఫాన్‌లు, బిల్డింగ్స్, ఆ బిల్డింగ్‌లో

## దృష్టికోణం

గురువు గూడ స్పీడ్ లిమిట్ వేసేముందు స్పీడో మీటర్‌లో మాగ్జిమమ్ స్పీడ్ ఎంతో చెప్తాడు కదా! తర్వాత మనం నలబైకో, యాభైకో లిమిట్ చేసేస్తాం, సీల్ చేసేస్తాం. అలాగే మొత్తము మన భగవద్గీతలో అస్త్రవిద్యా రహస్యాలన్నీ పెట్టేశాడు. అందులో పెట్టేసిం తర్వాత, "ఇంక చాలులే అది. నీ యిష్టం వచ్చింది చెయి. నువు అస్త్రవిద్యను వదిలేస్తావా, వదలవా? యిదేచ్ఛసి తథాకురు" అన్నాడు. అప్పుడు అర్జునుడు అంతా అర్థం చేసుకున్నవాడై..... భగవద్గీతను ఈ యాంగిల్లో మనం ఎప్పుడూ చదివుండం. ఈ యాంగిల్లో చదవటానికి సీక్రెట్ డాక్ట్రిన్ ఉపయోగపడుతుంది. సీక్రెట్ డాక్ట్రిన్ చదివినప్పుడే భగవద్గీతను నేను ఈ దృష్టికోణంతో చదవగలిగాను.

## వర్ణన

శ్రీకృష్ణుడు నిర్యాణం చెందుతున్నప్పుడు పరిస్థితుల ప్రోద్బలంతో ఉద్ధవుడు ఆక్కడికి చేరుకుంటాడు. శ్రీకృష్ణుడు దగ్గరికి ఉద్ధవుడి ప్రవేశము ఏ విధంగా జరిగిందో పురాణాలలో చాలా తమాషాగా వర్ణిస్తాడు. ఈ వర్ణన మనకు సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఉపయోగపడుతుంది, ఈ సంఘటనను గుర్తుంచుకోండి. ఈ సంఘటనని మనం మళ్ళీ సీక్రెట్ డాక్ట్రిన్‌లో యింకో యాంగిల్లో వివరించుకోవాల్సి వస్తుంది.

## రాజగుహ్యం

శ్రీకృష్ణుడు నిర్యాణ సమయంలో "ఈ వాక్‌శక్తిని (అస్త్రవిద్యను) నేను తీసేశాన్నేను. దీన్ని మళ్ళా నేను ప్రపంచానికి అందజేయాలంటే నాకు మిస్టీరియస్ ప్లేస్ కావాలి" అన్నాడు. దాన్నే 9వ అధ్యాయంలో రాజవిద్యా, రాజగుహ్యం అని చెప్పాడు. నేను చాలా గుహ్యమైన విషయాలు చెప్తున్నాను అని ఓపెన్‌గానే చెప్పాడక్కడ. అంతా తెలిసినట్టు మనం చెప్పేస్తాం. శ్రీకృష్ణుడంతడి అవతారమూర్తి గుప్తంగా ఉంచదల్చుకున్న మాటల్ని మనలాంటి వాళ్ళు తకామని పట్టేసుకుంటే అది శ్రీకృష్ణుడికే సిగ్గుచేటు. లేదు, రాజవిద్యా రాజగుహ్యంలో చాలా గుప్తంగా దాచాడు.

కూర్చోవటానికి కొంతమంది వ్యక్తుల పర్మిషను మొదలైన వ్యవస్థ.) కావాలి. దీన్ని మీరు నిరంతరం ఏర్పాటుచేసి ఉంచండి, నేను అవసరమైనప్పుడు వాడుకుంటాను" అన్నాడు. 'సరే రైట్' అన్నారు.

శ్రీకృష్ణుడు శరీరము వదిలిన క్షణము నుంచి ఇప్పటి వరకు, ఈ రోజావరకూ గూడ హిమాలయాలలో సత్రయాగము జరుగుతోంది. ఈ సత్రయాగము జరుగుతోన్న చోట వాళ్ళేం చేస్తున్నారు అంటే ఎక్కడెక్కడ మానవజాతి అస్త్రవిద్యను మర్చిపోయేడటువంటి పరిస్థితి ఏర్పడుతోందో అక్కడక్కడ ఒక మహాపురుషుడ్ని పుట్టించి ఈ విద్య నాశనం అయిపోకుండా చూస్తూ వచ్చారు.

✿ ✿ ✿ ✿ ✿ ✿ ✿ ✿

గుప్తవిద్య

## శంబాల

శ్రీకృష్ణుడు శరీరము వదిలిన క్షణము నుంచి ఇప్పటి వరకు, ఈ రోజు వరకూ గూడ హిమాలయాలలో సత్రయాగము జరుగుతోంది. కల్కిపురాణంలో దీని గురించి చాలా డీప్ గా వర్ణన యిస్తాడు. సీక్రెట్ డాక్ట్రిన్‌లో దాని యొక్క వర్ణన చాలా స్పష్టంగా చెప్తుందావిడ. దాన్ని సాధారణంగా మన థియాసఫిస్ట్ (దివ్యజ్ఞాన సమాజం) భాషలో ఈ సత్రయాగం జరిగే ప్లేస్‌ని 'శంబాల' అంటాం.

# సర్వలోకేశ్వరీదేవి అవతరణ

ఈనాటి వరకు ఏ యుగంలో గాని, ఏ కాలంలో గాని భూమికి రానటువంటి విచిత్రమైన దివ్యశక్తి ఈ భూమి మీద దిగింది. ఆ శక్తిని నేను సర్వలోకేశ్వరి అనే పేరుతో సంబోధిస్తున్నాను. 7 ముఖములతో, 14 చేతులతో, పృథ్వీయే వాహనంగా కలిగివున్న ఈ సర్వలోకేశ్వరీదేవి భూమిపై అవతరించినది.

ఇది ఏ విధముగా రూపొందుతుందో? ఏ పరిణామక్రమం వైపు పయనిస్తుందో? ఏ విధమైన క్రొత్త చేతనత్వ స్థితులను తెస్తుందో తెలియదు. మనకున్న స్థూల, సూక్ష్మ, కారణ, తురీయ స్థితులు కాక మరో 3 చైతన్య స్థితులను ఈ శక్తి తీసుకొని రానున్నది. వీటన్నిటిని గురించి సాధనలతో పూర్తి వివరాలు తెలుసుకోవలసి ఉంది. దానికిగాను ఈ శక్తి ఏ గ్రహాల నుండి వస్తుంది, ప్రకృతిలోని ఏ నియమాల ననుసరించి వస్తుంది, ఏ విధమైన సాధనలతో ఉపాసన చేయాలి అనేది ఇంకా అర్థం కావటం లేదు.

అందుచేత ఈ వింత, విచిత్ర, క్రొత్త శక్తిని ఉపాసన చేసి దాని ప్రకృతి నియమాలను అవగాహన చేసుకునేందుకు, దానిని పరిష్కరించేందుకు నాతో పాటు మీరూ ప్రయత్నించాలి. మరి ఏం చేయాలి? మా వలన అవుతుందా అని మాత్రం అనకండి. ఎందుకంటే పూజ్య గురుదేవులు మనకు ఓ అద్భుత తాళం చెవిని ఇచ్చారు. అదే గాయత్రి. గాయత్రీ ఉపాసనతో సృష్టిలోని అన్ని శక్తుల తలుపులు తెరుచుకుంటాయి. దయానంద సరస్వతి ఆయన గురువైన విరజానంద, పండిత శ్రీరామశర్మ ఆచార్య ఆయన గురువు సర్వేశ్వరానందల ప్రయత్నంతో ఇది సంభవం అయినది.

కావున ప్రతి సాధకుడు ఈ ప్రయత్నములో తమ వంతు కృషి చేయాలి. దివ్య శక్తుల ఆవిష్కార మహాయజ్ఞంలో పాల్గొన్నామనే ఓ గొప్ప అనుభూతిని వదులుకోకండి. తిరిగి మరలా ఈ అవకాశం రావాలంటే కోట్ల సంవత్సరాలు పడుతుంది. కనుక జాగ్రత్తపడండి.

*(9-9-98వ తేదీన మాస్టారు ఇచ్చిన ఉపన్యాసం నుండి)*



# శ్రీకృష్ణ సహాయకునిగా ద్రోణాచార్యుని పాత్ర

మహాభారత యుద్ధము రెండు ఎనిమిదిల మధ్య జరిగిన యుద్ధము. భీష్ముడు 8వ వాడు. ఇటువేపు శ్రీకృష్ణుడూ 8వ వాడే. భీష్ముడికి ఇచ్ఛామరణం ఉంది. ఇంక శ్రీకృష్ణుడు చేతిలోనే మృత్యువు ఉన్నది అనే దాంట్లో మనకి సందేహం లేదు. శ్రీకృష్ణుడు అవతారమూర్తి, అవతారమూర్తి వచ్చేక మహాభారత యుద్ధం జరుగుతుంది, మహాభారత యుద్ధంలో ఇలా ఇలా సంఘటనలు జరగాలి అనేది ముందు తెలుసు అందరికి. భీష్ముడికి ఇచ్ఛామరణము ఉంది అని తెలిసినప్పుడు, భీష్ముడు చచ్చిపోవాలి అంటే ఒకే ఒక కండిషనుంది, శిఖండి రావాలి.

శిఖండి ఎవరో తెలుసుకదా మీకు, స్త్రీ పురుషుడుగా మారాడు. ఎవరి వల్ల మారాడు? ద్రోణుడు వల్లే మారాడు. ఈ శిఖండి ద్రుపదుడి కూతురు. సాధారణంగా మనమేమని చదువుతాం, ద్రోణాచార్యుడికి, ద్రుపదుడికి పడదు అని. అసలు ద్రోణాచార్యుడికి ఎంత కసి ఉంది అంటే అర్జునుడికి ట్రైనింగ్ ఇప్పించుకుని ద్రుపదుడ్ని పట్టి తీసుకొచ్చి అప్పుడు వదిలాడు అని చదువుతాం. ద్రుపదుడు అవమానం ఫీలయ్యి, ద్రోణాచార్యుడ్ని చంపగలిగేటటువంటి పిల్లలు కావాలి నాకు అని ఒక యజ్ఞం చేశాడు. సరే, ద్రౌపది, దృష్టద్యుమ్నుడు పుట్టారు.

అంతకు ముందే ద్రుపదుడికి ఒక కూతురు ఉంది. కొన్ని కారణాల వల్ల కూతురుని కొడుకని చెప్పి కాశీరాజు కూతురికి యిచ్చి పెళ్ళి చేస్తాడు ద్రుపదుడు. ఇంక కాశీరాజుగారు నేను కూతుర్ని పంపిస్తున్నానని కబురు పంపిస్తూ ఉంటారు. ఈయనకి భయం, అమ్మాయిని అబ్బాయని చెప్పి కదా పెళ్ళి చేశాడు. మరి కోడలొస్తే కొంపలంటుకుంటాయి. చివరికి ఒకరోజు రాత్రి, రెండవరోజు కోడలు రాబోతోంది అని ద్రుపదుడు, దృష్టద్యుమ్నుడు, ద్రౌపది కూర్చుని చర్చించుకుంటూ ఉంటారు. శిఖండి ఈ మాటలు బయటినుంచి విని నావల్ల కదా నా తండ్రికి ఇంత అవమానం వస్తోందని చెప్పి ఆత్మహత్య చేసుకోవటానికి వెళ్ళిపోతాడు. ద్రోణాచార్యుడు చూసి, ఆపి "ఎవరు నువ్వు" అంటాడు. ద్రుపదుడు యొక్క కూతుర్ని అంటాడు. మనం మామూలుగా

సీక్రెట్ డాక్ట్రిన్

## సహాయం

మహాభారతంలో ద్రోణాచార్యుడు యొక్క పాత్రను ఎంతగా భ్రష్టు పట్టించగలమో మనం, అంతగా భ్రష్టు పట్టించాం. కొంచెం జాగ్రత్తగా మనం అర్థం చేసుకుంటే శ్రీకృష్ణుడు యొక్క జగద్గురుతత్వము, అంటే అస్త్రవిద్యను ప్రక్కకు పెట్టించి, మళ్ళా అవసరమైనప్పుడు అస్త్రవిద్యను ప్రపంచానికి అందజేయగలిగేటటువంటి స్థాయిలో ఉన్నటువంటి చేతనత్వము. మీరు మహాభారతాన్ని గనక జాగ్రత్తగా పరిశీలిస్తే శ్రీకృష్ణుడికి చాలా సహాయపడింది ద్రోణాచార్యుడు, మిగతా వాళ్ళెవరూ కాదు. ఆలోచించండి. ఇది కూడా సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఉన్నది చెప్తున్నాను. ఇది నేను సొంతంగా కనిపెట్టింది కాదు.

గుప్తవిద్య

## సంభవం

ద్రోణాచార్యుడ్ని చంపగలిగేటటువంటి పిల్లలు కావాలి నాకు అని ద్రుపదుడు యజ్ఞం చేశాడు. యజ్ఞం పూర్ణాహుతి అయిన తర్వాత పూర్ణాహుతి క్షణంలోనే ఆ యజ్ఞ కుండంలోంచి ఒక రథంతో, కవచకుండలాలతో సంపూర్ణ యువకుడు దృష్టద్యుమ్నుడు బయటకు వస్తాడు. వాని వెనకాతలే 16 యేళ్ళ వయస్సు గల ద్రౌపది బయటకొస్తుంది. ఈ సంఘటన నేను ఎందుకు చెప్తున్నాను అంటే మీలో చాలామందికి యజ్ఞం చేయటమేంటి, యజ్ఞ ఫలితం వల్ల ఆ క్షణంలోనే రథాలు రావటమేంటి, ఆ క్షణంలోనే స్త్రీ మూర్తి బయటకు రావటమేంటి? ఇది అసంభవం అన్పిస్తుంది మీకు. సీక్రెట్ డాక్ట్రిన్ కనుక మనం మళ్ళీ చదువుతే అది అంత అసంభవం అన్పించదు మీకు. సంభవమే అన్పిస్తుంది.

చదువుకున్నది ఏంటి, ద్రోణాచార్యుడికి ద్రుపదుడికి పడదని. ద్రోణాచార్యుడికి ఇంతకంటే మంచి ఛాన్సు ఉంటుందా అవమానం తీర్చుకోవటానికి? అక్కడే చెప్పేసి ఉంటే ద్రుపదుడు అక్కడే ఎగిరిపోయేవాడు. అలా చేయలేదతను. ఏం చేశాడు, ఆ అమ్మాయిని స్థూలపర్ణుడు అనే యక్షుడు దగ్గరికి తీసుకెళ్ళి పురుషుడుగా మారుస్తాడు. సరే, ద్రుపదుడు ఆనందిస్తాడు.

ద్రోణాచార్యుడి జీవితంలో యింకో సంఘటన జరిగింది. పనికట్టుకుని ద్రోణాచార్యుడు కౌరవుల్ని, పాండవుల్ని వేటకు వెళ్దాం రమ్మన్నాడు. మహాభారతంలో మీరు ఆ సంఘటన చదవండి, చాలా తమాషాగా ఉంటుంది. వేటకి వెళ్ళి ముందు వేటకుక్కల్ని వదుల్తారు. అవి ఏకలవ్యుడు ప్రాక్టీస్ చేసుకునే చోటకి వెళ్ళి భౌభౌ మని అర్చి డిస్టర్బ్ చేస్తూ ఉంటే, ఏకలవ్యుడు కుక్క నోట్లోకి బాణాలు వేస్తాడు. కుక్క పాపం తోక ఆడించుకుంటూ వెనక్కి తిరిగి వచ్చేసింది. ద్రోణాచార్యుడు చూశాడు. కుక్క నోట్లో బాణాలున్నాయి, ఒక్క నెత్తురు బొట్టు కూడ చిందించ లేదు. "గురూ మోసం" అన్నాడు అర్జునుడు. "మీరు నన్ను గొప్ప విలుకాడ్ని చేస్తానన్నారు. బాణం తగిలి నెత్తురు చిందకుండా ఎలా ఉంటుంది, అసంభవం అది. అది నాకు నేర్పలేదు మీరు" అన్నాడు. "అది నేర్పితే వచ్చేది కాదయ్యా, అహింస యొక్క పరాకాష్ట" అంటాడు ద్రోణాచార్యుడు. అది నేను చేస్తే వచ్చేది కాదది, ఏ గురువూ చేయలేడు, అది శిష్యుడు యొక్క గొప్పతనము అని ఏకలవ్యుడ్ని పొగుడుతాడు. ఆ మాట ఎవడూ ఎక్కడా వ్రాయడు. ఎవడూ చెప్పుకోడు కూడా అది.

సరే, ద్రోణాచార్యుడు ఏకలవ్యుడి దగ్గరికి వెళ్తాడు. గురువుని చూస్తాడు. ఏకలవ్యుడి యొక్క స్థాయిని మీరు అర్థం జేసుకోండి. అహింసని అంతస్థాయికి తీసుకెళ్ళినటువంటి వ్యక్తి, గురువుయొక్క చిత్రంలో స్వయంగా గురువునే చూసుకుని గురువు అనుగ్రహాన్ని లాక్కున్నటువంటి వ్యక్తి. ఎదురుగుండా గురువు వచ్చి నిల్చున్నాడు. ఏం చేస్తాడు, పులకించి పోతాడు. ఆనందించాడు. ఆనందించి ఏం ఇవ్వమంటారు గురుదక్షిణగా అన్నాడు. నీ బొటకనవేలు యిచ్చేయ్ అన్నాట్ట. బొటకన వేలు నిజంగా యివ్వక్కర్లే, బొటనకవేలుతో బాణాలు తేస్తాం. అంటే ఏం చెప్పాడు ద్రోణాచార్యుడు, నేను అనుగ్రహంతో నీకిచ్చినటువంటి విలువిద్యని నువ్వు ఉపయోగించకు అన్నాడు.

ఎందుకు ఉపయోగించవద్దు అన్నాడు అంటే, ఆ కాలంలో దేశభక్తి దేశప్రేమ, రాజభక్తి చాలా ఎక్కువ. శ్రీకృష్ణుడు

సీక్రెట్ డాక్ట్రిన్

## పేరు

ద్రుపదుడి కూతుర్ని ద్రోణాచార్యుడు ఒక యక్షుడి దగ్గరికి తీసుకెళ్తాడు. ఆ యక్షుడి పేరు స్థూలపర్ణుడు. ఆ పేరులో ఉన్న సీక్రెట్ డాక్ట్రిన్‌ని మళ్ళా మనం తరవాత చదువుకుందాం. ఆ స్థూలపర్ణుడు రోజుకి 21 మాటలే మాట్లాడతాట్ట. వాక్కు కూడ అగ్నికి సమానము అని చెప్పుకుంటూ ఉంటాం మనం. ఈ లింక్ మర్చిపోయి మనం అస్త్రవిద్యను మర్చిపోయాం. ఈ సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క పరిచయంలో నేను చెప్పదలుచుకున్నది ఏంటి అంటే ద్రోణాచార్యుడు ఒక విశిష్టమైనటువంటి అస్త్రవిద్యా సాంప్రదాయాన్ని ఉపయోగించి స్త్రీని పురుషుడుగా మారుస్తాడు.

గుప్తవిద్య

## పంచతత్వాలు - కాలం

ఏకలవ్యుడు బాణాలు వెయ్యటం ప్రాక్టీస్ చేసుకునే చోటకి వేటకుక్క వచ్చి భౌభౌమని అర్చి డిస్టర్బ్ చేస్తోంది. ఏకలవ్యుడు కుక్కని చంపలేదు. ఒక్క బాణంతో చంపెయ్యొచ్చు అతను. ఏం చేశాడు, ఒక్క నెత్తురు బొట్టు చిందించకుండా దాని నోట్లో ఒకేసారి 5 బాణాలేసేట్ట. ఒక్క నెత్తురు బొట్టు కూడ చిందించలేదు. కుక్క యొక్క నోట్లో 5 బాణాలేశాడు. ఇక్కడ కూడ సీక్రెట్ డాక్ట్రిన్ ఈ కథలో మనకి చాలా విషయాలు చెప్తుంది. 5 బాణాలు - పంచతత్వాలు. కుక్క అనేది కాలభైరవుడు అది ఎప్పుడూ టైమ్‌కి సంకేతం, కాలానికి సంకేతం.



అవతారమూర్తి అని తెలిసినా భీష్ముడు, ద్రోణుడు గూడ దుర్యోధనుడి వేపు ఎందుకు దెబ్బలాడారు? కృతజ్ఞత, రాజభక్తి నెత్తురులో ఉంది. ఏకలవ్యుడు ఎవరి రాజ్యంలో ఉన్నాడు? దుర్యోధనుడి రాజ్యంలో ఉన్నాడు. రేపు మహా భారతయుద్ధం జరుగుతే దుర్యోధనుడి వేపే దెబ్బలాడతాడు. అర్జునుడి యొక్క లెవెల్‌ని ఏకలవ్యుడు ఎప్పుడో దాటిపోయాడు. ఏకలవ్యుడు, భీష్ముడు, ద్రోణుడు అందరూ అక్కడ నుంచొంటే అర్జునుడి గారి గతి ఏమవుతుంది? అంచేత ఏకలవ్యుడ్ని ఎప్పుడొతే "నాయనా! నువ్వు నీ బొటకన వేలు ఉపయోగించకు, బాణాలెయ్యకు అంటే ఏం చేశాడక్కడ? భగవంతుడికి సహాయ పడ్డాడు, శ్రీకృష్ణుడికి సహాయపడ్డాడు ద్రోణాచార్యుడు. తను తిట్లు తింటూ, ఈనాటికీ తిట్లు తింటున్నాడు. అదీ నిజమైన బ్రాహ్మణత్వం అంటే అసలు. మంచి చేసి తిట్లుతింటం కదా!

సీక్రెట్ డాక్ట్రిన్

## తాళం చెవి

ద్రోణాచార్యుడు అర్జునుడ్ని గొప్ప విలుకాడుగా తయారుచేస్తాను అని మాటిచ్చాడు. ఏకలవ్యుడు వల్ల ఆ మాట పోబోయింది. ఆ మాట పోవటం యిష్టం లేక గురుదక్షిణగా ఏకలవ్యుడి యొక్క బొటనవేలు అడిగాడు అని మహాభారతంలో మనం చదవుతాం. ఎంత ఘోరం! ద్రోణాచార్యుడి యొక్క ఔన్నత్యాన్ని మీరు గుర్తు చేసుకోండి ఒకసారి. తనకి పరమశత్రువు అయినటువంటి ద్రుపదుడు యొక్క కూతురుని కొడుకుగా మార్చి ఎంత పెద్ద గిఫ్ట్, బహుమతి యిచ్చాడో! అక్కడ శత్రువుకి బహుమతి యిచ్చి తన శిష్యుణ్ణి అంత నీచాతి నీచమైనటువంటి కోరిక కోరుతాడా అని మనం ఆలోచించం. ఎక్కడ తప్పుచేశామంటుదంటే బ్లావెట్స్కీ, మహాభారతంలో చెప్పిన సంఘటన 100% కరెక్ట్. కాని శ్రీకృష్ణుడు యొక్క జగద్గురు తత్వం మీరు అర్థం చేసుకోలేరు కనక ఈ కన్‌ఫ్యూజన్ వచ్చింది అంటుంది.

అసలక్కడ జరిగిందేంటే అంటే ద్రోణాచార్యుడు దగ్గరకి ఏకలవ్యుడు వచ్చాడు. ఏకలవ్యుడి యొక్క ప్రతిభను ద్రోణాచార్యుడు గుర్తించటం కూడా జరిగింది. ఒక ఫొటోను మాత్రమే పెట్టుకుని ఏకలవ్యుడు అంత పెద్ద అస్త్రవిద్యా దురంధరుడు అయ్యాడు అని మనమందరం ఒప్పు కుంటున్నాం కదా! అసలు గురువు అనుగ్రహం లేకుండా ఏ వ్యక్తి అయినా మామూలు విషయాలే నేర్చుకోలేకపోతే, ద్రోణాచార్యుడి యొక్క ఫొటో ద్వారా ద్రోణాచార్యుడి అను గ్రహమే లేకుండా అసలు ఏకలవ్యుడు అంత గొప్ప ధనుర్ధారి అయ్యుండేవాడా? మీరు కొంచెం ఆలోచించండి అంటుందావిడ. మీరు ఆలోచించండది.

ఈ కాలంలోనే సత్యసాయిబాబా జీవిత చరిత్రలో ఆయనెక్కడో పుట్టపర్తిలో ఉంటే, ఇక్కడ హైదరాబాద్‌లో ఉన్న హార్ట్ పేషెంట్‌కి ఆపరేషను అయి, ఆ ఆపరేషన్ చేసిన చిహ్నాలుండి, అతను జీవించడం అనేది మనం ఎరుగుదుం కదా! అంటే అక్కడ ఆపరేషన్ చేసింది సాయిబాబా ఫొటోనా, సత్యసాయియా? వాళ్ళింట్లో ఫొటో ఉంది, కరెక్టే. ఈయన సాయిబాబా భక్తుడే, కరెక్టే. కాని ఆయనకి హార్ట్ ఆపరేషన్ చేశాడు, బ్రతికాడు సుఖంగా ఉన్నాడు అంటే ఆ ఫొటో ఆపరేషన్ చేసిందా, ఫొటో వెనకాతల ఉన్నటువంటి ఆ చేతనత్వము ఆపరేషన్ చేసిందా? మరి ఏకలవ్యుడికి అంత అద్భుతమైనటు వంటి అస్త్రవిద్యా పారంగత్వం ఎవరిచ్చారు? ద్రోణాచార్యుడే యిచ్చాడు. తెలియకుండా ఇస్తాడా? ద్రోణాచార్యుడు మామూలు వ్యక్తి కాదు అని అతని జీవితం నుండి మనకు తెలుస్తూనే ఉంది కదా!

ఇవి అర్థం చేసుకోవటానికి, మన మహాభారతాన్ని, మన పురాణాలను సవ్యంగా అర్థం చేసుకోవటానికి మనకి తాళం చెవి యిస్తుంది సీక్రెట్ డాక్ట్రిన్. మహాభారతము, భగవద్గీత కలిపి వచ్చేదే సీక్రెట్ డాక్ట్రిన్.

# స్వర్ణయుగావతరణకై ఋషుల ప్రయత్నాలు



సీక్రెట్ డాక్ట్రిన్

**ధర్మం**

ఈసోటెరిక్ సైకాలజీ అండ్ అస్ట్రాలజీ ఏం చెప్తుంది అంటే భూమి మీద ఉన్నటువంటి ధర్మానికంతటకు కారణం ఏంటీ అంటే సీరీస్ నక్షత్రమే అని. ఆ నక్షత్రంలో వచ్చేటటువంటి మార్పులు మనం కనక జాగ్రత్తగా టేబుల్ వేసుకొని చూస్తే, భూమి మీద ఏయే ధర్మాలు వచ్చాయో, ఆయా ధర్మాలకి కరెక్ట్‌గా టాలీ అవుతుంది. ఆ టేబుల్ కూడ మీకు సీక్రెట్ డాక్ట్రిన్‌లో కనిపిస్తుంది. డైరెక్ట్‌గా ఇవ్వదు, మీరే టేబుల్ వేసుకోవాలి.

## మొదటి సంఘటన

శ్రీకృష్ణ నిర్యాణం అయిపోయింది. 20 రోజులు గడిచిపోయాయి. గంగానది ఒడ్డున ఇద్దరు మహర్షులు, ఒక మహర్షి ఆశ్రమానికి వెళతారు. వాళ్ళు ముగ్గురు 221 మంది శిష్యులకి ఆ తర్వాత రాబోయే 5,000 సంవత్సరాలలో ముఖ్యంగా 1995-2000 మధ్యన జరిగే విశిష్టమైన సంఘటనలలో పాలు పంచుకోవటానికి తగిన సీరీజ్ ఆఫ్ ఇన్‌కార్నేషన్స్ జరుగుతాయి. ఇంట్రస్ట్ ఉన్నవాళ్ళు థియోసాఫికల్ సొసైటీ వారి లైబ్రరీలో Rents in the veils of the time (కాలం అనే ముసుగులో చిరుగులు), ద 48 లైవ్స్ ఆఫ్ అల్సియోన్ అనే పుస్తకాలు దొరికితే వాటిలో చూడండి. ఇది ఒక సంఘటన.

## రెండవ సంఘటన

రెండవ సంఘటన శ్రీకృష్ణుడు చనిపోయిన 2000 సంవత్సరాల తర్వాత అంటే ఇవాల్టి నుండి లెక్క చూసుకుంటే 3000 సంవత్సరాల క్రిందట ఈజిప్టులో జరిగింది. ఆ సంఘటనలో ఒక పెద్ద పేలస్ వెనకాతల ఒక జలాశయం ఉంది. ఆ జలాశయం దగ్గర ఒక మార్బుల్‌తో తయారుచేసినటువంటి ఈజీ ఛైర్ టైప్ ఆసనం మీద ఒక వ్యక్తి కూర్చుని ఉంటాడు. అతని చుట్టూ ఒక 10, 15 మంది టీనేజ్ బాయిస్ గుమిగూడి ఉంటారు. అతను వాళ్ళతో ఒక మాట అంటాడు. The time has come. టైమొచ్చింది, ఆ జ్ఞానం మీకు యిస్తాను అంటాడు. అక్కడ ఒక సీతాకోక చిలుక ఎగురుతోన్న సీతాకోకచిలుకను చూస్తూ వాళ్ళామాటలు పట్టించుకోలేదు. ఆయన The time has not yet come. "ఆ కాలము ఇంకా రాలేదు" అని ఊరుకుంటాడు.

## మూడవ సంఘటన

ఇంకొన్నాళ్ళు గడిచింది. ఇంక నవీన వైజ్ఞానిక కాలంలోకి వస్తాం. భూమి మీద పరిస్థితులు చేయిదాటి పోతున్నాయి. చేయి దాటిపోతూ ఉంటే

***హిమాలయాలలో శ్రీకృష్ణుడు ఏర్పరచినటువంటి ఋషి కూటమి నుంచి సూర్యమండలంలోకి,***

***సూర్య మండలం నుంచి సప్తఋషి మండలంలోకి,***

***సప్తఋషి మండలంలోంచి ధ్రువ నక్షత్రంలోకి,***

***ధ్రువ నక్షత్రం నుండి డాగ్‌స్టార్ అనే సీరీస్ నక్షత్రంలోకి***

ఒక మెసేజ్‌ని పంపించారు. ఎంత లాంగ్ రూట్ మెసేజో చూడండది. ఏమని, ఈజిప్టులో 10, 15 మందిని మేం ట్రై చేశాం. సీతాకోక చిలుకను చూస్తూ వాళ్ళు ఈ జ్ఞానము మాకు వద్దన్నారు అని.



అక్కడ నుంచి రెస్పాన్స్ వచ్చింది, ఏమీ గాభరా పడకండి, మేం పంపిస్తున్నాం ఒక కిరణాన్ని అని. ఆదే రూట్‌లో ఒక కిరణం వచ్చింది. భారతదేశంలో కొంతమంది, ఈజిప్టులో కొంతమంది మాత్రమే దాన్ని పట్టుకోగలిగారు. మిగతావాళ్ళు, సైంటిస్ట్‌లు ఆ కిరణాన్ని వెలుగులాగ పట్టుకున్నారు. కాంతి ఆ విధంగా డిస్కవరీ అయిందని చెప్తుంది సీక్రెట్ డాక్ట్రిన్‌లో బ్లావెట్స్కీ. ఇది 1650 - 1670లో జరిగింది.

## 4వ సంఘటన

18వ శతాబ్దంలో అంటే భారతదేశంలో స్వాతంత్ర్య సంగ్రామం జరుగుతున్న రోజుల్లో, మీరు కిరణాన్ని పంపించారు కాని మాకేమీ చేతకాలేదు అని మళ్ళా ఒక ఎస్.ఒ.ఎస్ (Save our souls - అతి ప్రమాద పరిస్థితుల్లో ఉన్నప్పుడు పిలిచే పిలుపు) వెళ్ళింది. ఇంకొక కిరణం వచ్చింది. ఎక్కడ్నుంచి వస్తోందో చూడండి ఆ కిరణం, సిరీస్ నుంచి వస్తోంది. వచ్చింది ఆ కిరణం, పట్టుకోలేకపోయాం.

## 5వ సంఘటన

మేము పట్టుకోలేక పోయాం అని మళ్ళా ఎస్.ఒ.ఎస్ వెళ్ళింది. ఆ పీరియడ్ 1895-1900. సరే మేం మళ్ళా పంపిస్తున్నాం, ఈసారి మేము మూడు కిరణాల్ని పంపిస్తున్నాం, పట్టుకోండి మీరు అన్నారు. ఈసారి లక్కీగా పూర్వపు అనుభవం ఉంది కదా, హిమాలయాలలో ఉన్న ఋషులకి, వాళ్ళు ఏడు ఏడుగురుగా చీలిపోయారు వాళ్ళు. ఏడు ఏడులు 49గా చీలిపోయి దాన్ని పట్టుకొన్నారు వాళ్ళు.

కాని మనం వర్షం కావాలి అని దైవ ప్రార్థన చేస్తే, ప్రార్థన చేసిన వాడి పొలం మీద మాత్రమే వర్షం కురవదు కదా మళ్ళా సైంటిస్ట్‌లు పట్టుకున్నారు దాన్ని. 1895-1900 మధ్యన మూడు డిస్కవరీస్ జరిగాయి. మొట్టమొదటిది, రేడియో యాక్టివిటి, రేడియో ధార్మికత. రేడియో యాక్టివిటీ అన్నా, స్పిరిచ్యువల్ పవర్ (ఆధ్యాత్మిక శక్తి) అన్నా ఒకటే.

రెండవ డిస్కవరీ, ఎలక్ట్రాన్ యొక్క డిస్కవరీ. అంతా కాకుండా ఎలక్ట్రాన్ యొక్క డిస్కవరీతో పాటు మనకిప్పుడు చాలా బాధ కలిగిస్తున్నటువంటి ఆటమిక్ ఎనర్జీ (అణుశక్తి) కూడ ఆ పీరియడ్‌లోనే కనిపెట్టారు. 1898 ఆ ప్రాంతంలో జరిగింది. అదే తర్వాత మెల్లిమెల్లిగా మెల్లిమెల్లిగా ఆటమిక్ బాంబ్‌గా ఎక్స్‌ప్లోజన్ జరిగింది.

సీక్రెట్ డాక్ట్రిన్

**విశాలత**

హిమాలయాలలోని ఋషి కూటమి - సూర్యమండలం - సప్తఋషి మండలం - ధ్రువ నక్షత్రం - సీరీస్ నక్షత్రం - వీటి గురించి ఎందుకు చెప్పుకొస్తున్నాను అంటే సీక్రెట్ డాక్ట్రిన్ యొక్క ప్రాముఖ్యతని, ఎంత విశాలమైనటువంటి విషయం అందులో ఉందో తెలుసుకొని సీక్రెట్ డాక్ట్రిన్‌ని చదువుతారు అని.

గుప్త విద్య

**ఆనందం**

రేడియో ధార్మికత, ఎలక్ట్రాన్, అణుశక్తులు - ఇవి భౌతిక కిరణాలు. వీటికి తుల్యమైనటువంటి ఆధ్యాత్మిక కిరణాలను మనం సాధించుకోగలిగితే సీక్రెట్ డాక్ట్రిన్ చదివిన వాళ్ళము అని అర్థం. ఇది సాధించుకోలేకపోతే పుస్తకంలో మాత్రమే సీక్రెట్ డాక్ట్రిన్ ఉంటుంది తప్ప మనలోకి రాదు. సీక్రెట్ డాక్ట్రిన్‌ని మేడమ్ బ్లావెట్స్కీ 1888లో వ్రాసింది. సీక్రెట్ డాక్ట్రిన్ II వాల్యూమ్ ఎడిషను, అడయారు ఎడిషన్‌లో, పరిచయాన్ని (Introduction) గనక మీరు చూస్తే పేజి నెం. 22లో 1998లో అయినా ఎవరైనా సీక్రెట్ డాక్ట్రిన్‌ని చదివి, సామూహికంగా ఉపయోగించుకోగలిగితే, ఈ పుస్తకం వ్రాసినందుకు నేను చాలా ఆనందిస్తాను" అని వ్రాసిందట. అప్పటికే ఆవిడకి తెలుసు, దాన్ని ఇంకా అర్థం చేసుకునేటటు వంటి వ్యక్తులు రాలేదు అని.

# నిద్రాస్థితి ప్రాముఖ్యత



ఆధ్యాత్మిక విద్య మొదలెడుతున్నప్పుడు అనేక చోట్ల మూడు పదాలు (టినిటీలు) వస్తూ ఉంటాయి. దీన్నే భగవద్గీతలో త్రయీ విద్య అని చెప్తూ ఉంటారు. ఒక ట్రినిటీ ఏమిటంటే జడ పదార్థము - చేతనత్వము - జీవితము. జడ పదార్థము - జీవితము ఈ రెండూ ఎప్పుడైతే ఒకదానితో ఒకటి కలుస్తాయో (Interact అవుతాయో) ఏర్పడేది చేతనత్వము. ఆ తేడా గుర్తుంచుకోవాలి మనం.

ఇంకోరకమైనటువంటి ట్రినిటి మన జీవితంలో చూస్తూ ఉంటాం.

### జాగ్రదావస్థ - స్వప్నావస్థ - సుషుప్తావస్థ

ఇవి జీవితానికి (Life) సంబంధించినటువంటి స్థితులు కావు, చేతనత్వానికి (consciousness) సంబంధించినటువంటి స్థితులు. సాధారణంగా మనం నిత్య జీవితంలో జాగ్రదావస్థ చాలా సక్రియమైనటువంటి స్థితి అని అనుకొంటూ ఉంటాం. స్వప్నావస్థ, మనం మెలకువగా ఉన్నప్పుడు జరిగిన ఏవో చిల్లర మల్లర సంఘటనలు మన మనస్సు మీద రియాక్ట్ అయి, గుర్తుండి పోయిన మాలిన్యాల వంటివి అనుకుంటాం. నిద్రాస్థితిని ఎందుకూ పనికిరాని స్థితి అనుకుంటాం.

కాని ఆధ్యాత్మిక శాస్త్రజ్ఞులు ఈ నిద్రాస్థితిని కారణ జగత్తు అంటారు. ఈ సంపూర్ణ సృష్టికి గూడా, మనం మాట్లాడుకుంటూ ఉన్నటువంటి వాటన్నిటికి గూడ కారణము, the cause ఈ స్థితి. దేన్నవుతే మనం నిద్ర అంటున్నామో, దేన్నవుతే మనం అజ్ఞానం అంటున్నామో, దేన్నవుతే మనం చీకటి అంటున్నామో ఆ స్థితి అన్నిటికి మూలకారణం, The root cause. అక్కడ నుంచి ఇంకాస్త తగ్గిన స్థితి స్వాప్నిక స్థితి. ఆధ్యాత్మిక విజ్ఞానం ప్రకారం ఈ జాగ్రదస్థితి ఉందే, అసలు అది ఎందుకూ పనికి రాదు. దీంట్లో ఉన్నటువంటి వాస్తవాన్ని బ్లావెట్స్కీ వైజ్ఞానిక ఆధారాలతో సీక్రెట్ డాక్ట్రిన్‌లో నిరూపిస్తుంది.

కాని నిత్యజీవితంలో మనం అనుభూతి చెందడంలోని ఈ రివర్సల్ అంటే మెలకువగా ఉన్నప్పుడు అంతా అర్థమవుతోంది అని, ప్రతీది ఒక క్రమ ప్రకారం ఉంది అనుకుంటాం. స్వాప్నిక జగత్తులో ఏదీ ఒక క్రమంలో ఉండదు. ఒక మనిషి అలా వస్తూ ఉంటాడు. సడన్‌గా వాడు సింహమై పోతాడు, కోతై పోతాడు, సడన్‌గా వాడే భగవంతుడై పోతాడు. అంతా గందరగోళంగా ఉందనిపిస్తుంది. సరే గాఢ నిద్రాస్థితిలో ఏదీ జరగదు. ఈ ట్రినిటీస్‌ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. జాగ్రదావస్థ - స్వప్నావస్థ - సుషుప్తావస్థ. ఇందులో సాధకులు నిద్రావస్థకి ప్రాముఖ్యత నివ్వాలి. మనం గూడా చాలాసార్లు ఏదైనా సమస్యకి పరిష్కారం దొరక్కపోతే ఆ సమస్య మీద నిద్రపోదాం అంటూ ఉంటాం కదా!

ఒక కెమిస్ట్రీ లెక్చరర్‌గా నాకు చాలా మంది సైంటిస్ట్‌ల యొక్క జీవిత చరిత్రలతో టచ్ ఉంది. వీళ్ళందరూ గూడా వాళ్ళు కనిపెట్టినటు వంటి అమోఘమైనటువంటి రీసెర్చ్‌లు అన్నీ నిద్రలోనే కనిపెట్టారు. కొన్ని ఉదాహరణలు పరిశీలిద్దాం.

### నేల్స్‌భోర్ - పరమాణు నిర్మాణం

రూథర్‌ఫోర్డ్ లేబరేటరీ, కేంబ్రిడ్జిలో కొంతమంది శాస్త్రజ్ఞులు పరమాణు నిర్మాణం గురించి ఆలోచిస్తున్నారు. ఇప్పుడయితే న్యూక్లియర్ ఉంది, ప్రోటాన్స్ ఉన్నాయి. దాని చుట్టూరా ఎలక్ట్రాన్స్ తిరిగిపోతున్నాయి అని చాలా ఈజీగా చెప్పేస్తున్నాం మనం. కాని అది కనిపెట్టినప్పుడు అది అంత సింపుల్‌కాదు. తర్జన భర్జనలు సాగుతున్నాయి. 22 సంవత్సరాలు నేల్స్‌భోర్, రూథర్‌ఫర్డ్ లేబరేటరీలో రీసెర్చి చేస్తున్నారు. కాయితాలు మీద కాయితాలు నింపుతున్నారు. ప్రయోగం మీద ప్రయోగం చేస్తున్నారు. అన్నీ ఫెయిల్యూర్ అయిపోతున్నాయి. ఒకరోజు మధ్యాహ్నం అతను నిద్రపోయాడు. నిద్రలో అతను ఆ నమూనా చూశాడు. లేశాడు, అది ఒక హిస్టరీ అయింది. నేల్స్‌భోర్ తన జ్ఞాపకాలలో దాన్ని నేను దర్శించాను అని వ్రాసుకున్నాడు.

### కెక్కులే - బెంజీన్ ఇన్‌స్ట్రక్చర్

కెక్కులే పేరు మీలో చాలామంది వినుంటారు. బెంజీన్ ఇన్‌స్ట్రక్చర్ కనిపెట్టిన వాడు. అతనూ అంతే, బెంజీన్ ఇన్‌స్ట్రక్చర్ నిద్రలో చూశాడు. నిద్రలో 6 కోతులు ఒకదాని తోకను ఇంకొకటి పట్టుకుని డబుల్ బాండ్, సింగిల్ బాండ్ ఫార్మేషన్‌లో ఉన్నాయట. అది పట్టుకున్నాడు. నిద్రలో కోతి కన్పిస్తే మంచిది కాదని మనం అంటాం. కాని కెక్కులేకి మంచిదయింది.

### సూయింగ్ మెషీన్

సూయింగ్ మెషీన్ ని కనిపెట్టినతను, సూయింగ్ మెషీన్ కనిపెట్టి కుట్టటం అనేది చాలా ఈజీ చేద్దాం అని ఆస్తినంతటిని తగలెట్టేసు కున్నాడు. చివరకు రేపు ఇల్లు వేలం వేసేస్తారు అన్న పరిస్థితికి వచ్చాడు. ఆ రోజు రాత్రి నిద్రపోయాడతను. కల చూశాడతను. కలలో అతను సెంటర్లో ఉన్నాట్ట. రెడ్ ఇండియన్స్ అంటే కోయజాతి వాళ్ళు అతన్ని ఈటెలతో పొడుస్తున్నారు. ఇతను కెవ్వుమని కేకపెట్టి

---

**సీక్రెట్ డాక్ట్రిన్ — ఆది, అంతం**

**ఐన్‌స్టీన్, మేడం క్యూరీ ఒక మీటింగ్‌లో ఉన్నప్పుడు కొంతమంది ప్రెస్ రిపోర్టర్స్ క్వాంటమ్ మెకానిక్స్ అంటే ఏమిటి అని ఐన్‌స్టీన్‌ని అడిగారట. "ప్రపంచంలో మొత్తం పన్నెండుగురికి మాత్రమే దాని గురించి తెలును. మిగతా వాళ్ళెవరికీ దాని గురించి తెలియదు. అసలది ఏంటో, ఎలా ఉంటుందో, దాని యొక్క ఉపయోగం ఏంటో, అసలు ఏ ఉద్దేశ్యంతో ఆ విషయం కనిపెట్టబడిందో కొంచెం అర్థమయ్యేటట్టు చెప్పటం కష్టం" అన్నాడట. మీకే తెలియక పోతే మాకెక్కడ అర్థమవుతుంది అన్నారట ప్రెస్ రిపోర్టర్స్. అటువంటి పరిస్థితి ఈ సీక్రెట్ డాక్ట్రిన్ ఎక్కడ మంచి మొదలెట్టాలి అంటే ఏర్పడింది నాకు. ఏ విధంగా అవుతే సర్కిల్ (వృత్తం) యొక్క ఆది, అంతము మనం చెప్పలేమో సీక్రెట్ డాక్ట్రిన్ అటువంటి విషయాలు యొక్క, ఆది, అంతం గురించి మనం మాట్లాడలేం.**

---

**గుప్త విద్య — అర్థం కాదుట**

**1883లో కల్నల్ ఆల్కాటు, బ్లావెట్స్కీ బాంబేలో లాడ్జిలో ఒకసారి మాట్లాడుకుంటూ ఉన్నప్పుడు వాళ్ళిద్దరి మధ్య ఒక చర్చ జరిగిందట. సీక్రెట్ డాక్ట్రిన్ కంటే ముందు 1877లో పబ్లిష్ అయిన ఐసిస్ అన్‌వీల్డ్ (Isis unvieled) అని ఒక బుక్ వ్రాసింది బ్లావెట్స్కీ. ఆ పుస్తకాన్ని చదివిన వ్యక్తులందరూ గూడ పుస్తకం చాలా బావుంది. కాని మాకు అర్థంగాలేదు అన్నారట. వాళ్ళ రిపోర్టు అది. ఆధ్యాత్మిక పథంలో ఉన్న ఒక సాధకుడు కాని, ఆధ్యాత్మిక వేత్తకాని పుస్తకం వ్రాస్తే పరిస్థితి అలాగే ఉంటుంది. అరవిందో వ్రాసిన సావిత్రి గురించి కూడా అదే మాట్లాడు కుంటున్నాం మనం.**

---

**సీక్రెట్ డాక్ట్రిన్ — సమన్వయం**

సీక్రెట్ డాక్ట్రిన్ హెడ్డింగ్ కనక మీరు చూస్తే సీక్రెట్ డాక్ట్రిన్ అని వ్రాసుంటుంది. దాని క్రిందన సైన్స్, ఫిలాసఫీ అండ్ రెలిజియన్ (విజ్ఞానము, తత్వదర్శనము మరియు ధర్మము) అని వ్రాసి ఉంటుంది. సైన్స్, ఫిలాసఫీ మరియు ధర్మము యొక్క సమన్వయం అది. ఆ సమన్వయం ఆవిడ ఎలా చేసిందో, ఆ సైన్సు గురించి చెప్తున్నాను.

లేచి ఆ కలను నెమరేసుకుంటే అతనికో విచిత్రం గుర్తొచ్చింది. ఇతన్ని ఏ బళ్ళాలతో అయితే పొడుస్తున్నారో, ఆ బళ్ళెం చివర ఒక కన్నం ఉందిట. దాని గురించి ఆలోచించి సూదిలో చిన్న బెజ్జం పెట్టాడు. తెలుసుకదా, సూయింగ్ మెషీన్ రివల్యూషన్ అయింది. మనమేం అనుకుంటాం, ఆస్తి అమ్ముకునే పరిస్థితి వచ్చింది కనుక భయపడితే పీడకల వచ్చింది అని. కాని అందులోంచి అతను దేని గురించి అవుతే తన ఆస్తినంతటిని పోగొట్టుకుంటున్నాడో దాన్ని కనిపెట్టగలిగాడు.

### థామస్ ఆల్వా ఎడిసన్ - ఫిలమెంట్

థామస్ ఆల్వా ఎడిసన్ ఎలక్ట్రిసిటీ బల్బ్ తయారీ గురించి ఆలోచిస్తున్నాట్ట. రకరకాల ప్రయోగాలు చేశాట్ట అతను. రెండు మూడేళ్ళు జరిగిందట. అసిస్టెంట్స్, వాళ్ళూ ఏ పదార్థం దొరికితే ఆ పదార్థం తీసుకురావటం, వాటిని ఫిలమెంట్‌గా వాడితే అన్నీ ఫ్యూజ్ అయిపోయాట్ట. ఒక రోజు ఎడిసన్ అలసిపోయి మాగన్ను పట్టిందిట. లేచింతర్వాత ఆ టేబుల్ అంచుకి అతని కోటు బటన్ పట్టుకుని ఊడింది. ఆ బటన్ దారం బయటకి వచ్చింది. దాన్ని పీకి ఇది ఎందుకు ఉపయోగించుకోకూడదు అనుకున్నాట్ట. ఉపయోగించాడు, సక్సెస్ అయ్యాడు.

ఇక్కడ ఇవన్నీ నేను ఎందుకు చెప్తున్నాను అంటే ఆధ్యాత్మిక జగత్తులో మనం చేసే తప్పు ఏంటీ ఆంటే భౌతిక జగత్తులో మేలుకొని చేస్తున్నాం, అది సాధన అనుకొంటున్నాం. అది కాదు. కాని రెండు మూడేళ్ళ బట్టి ఆ బల్బ్ ఫిలమెంట్‌కి కావలసినటువంటి, జాగ్రదావస్థలో చేసినటు వంటి ప్రయోగాలు చివరికి అతనికి నిద్రావస్థలో స్వప్నములో దర్శించటానికి ఉపయోగపడింది. అక్కడ చెప్పదల్చుకున్నది ఏమిటీ అంటే మీరు సాధన చేస్తే జాగ్రదావస్థలో మాత్రమే సాధన చేయకండి. మీ నిద్రలోకి వెళ్ళిపోవాలి సాధన. నిద్రలోకి వెళ్ళని సాధన సాధన కానే కాదు. చిన్న పిల్లలు టెండ్యూల్కర్ హిట్ సిక్సర్ అని కలవరిస్తూ ఉంటారు. కరెక్ట్ సాధకులు వాళ్ళు. టీ.వీ. చూస్తున్నప్పుడు టెండ్యూల్కర్ సిక్స్ కొట్టాలి అనే ఆ కోరికను వాళ్ళు స్వప్నావస్థలో ఎలా రిప్రొడ్యూస్ చేసుకుంటున్నారో, భగవంతుడి మీద ఆ తీవ్రతని మనం పొందగలుగుతే ఎప్పుడో అక్కర్లేదు ఆ దర్శనం ఇప్పుడే వస్తుందంటారు.

❖ ❖ ❖ ❖ ❖ ❖ ❖ ❖

గుప్తవిద్య

## అయోమయం


శ్రీకృష్ణుడు కంటే గొప్పగా చెప్పగలిగినటువంటి వ్యక్తి భూమి మీద దొరకడు కదా! సాక్షాత్తు ఎవరి గురించి అవుతే సీక్రెట్ డాక్ట్రిన్ లాంటి పుస్తకాలు చెప్తున్నాయో ఆయనే స్వయంగా చెప్పదల్చుకున్నప్పుడు గూడా అర్జునుడు లాంటి శిష్యుడు వింటూ ఉన్నప్పుడు గూడ అంతా కన్‌ఫ్యూజనే (అయోమయమే). ఏదో మంచిది ఒక్కటి చెప్పు బాబు అంటాడు.

ఇది ఎందుకు చెప్తున్నానంటే మనం ఈ సీక్రెట్ డాక్ట్రిన్ చదువుతూ ఉన్నప్పుడు అనేకసార్లు వెనక్కి ముందుకి రావల్సి ఉంటుంది. ఆ రావలసి ఉండటం ప్రకృతి యొక్క నియమం అది. ఎంచేతంటే మనం మిగతా విషయాల్లాగ ఒక విశిష్టమైనటువంటి పరిధిలో ఉన్నటువంటి విజ్ఞానాన్ని మాత్రమే మనం చర్చించుకోవటానికి ఇక్కడ కూర్చోలేదు. **The life itself**, జీవితాన్ని పూర్తిగా, సమగ్రంగా అర్థం చేసుకోవటానికి కూర్చున్నాం. కాని జీవితాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవటం అంటే ఏమిటి అంటే అనంతాన్ని పూర్తిగా అర్థం చేసుకోవటం అని వివేకానంద ఒకచోట నిర్వచనం యిస్తాడు.

అదే ప్రోబ్లమ్‌ని మళ్ళా విశ్వరూప దర్శనంలో గూడ అర్జునుడు ఎదుర్కొంటాడు. చివరికి కన్‌ఫ్యూజ్ అయిపోయి, ఇదంతా నాకు వద్దు బాబోయ్ అని దణ్ణం పెట్టేసి, మళ్ళా నీ మామూలు స్వరూపంలోనే చెప్పు తప్ప, నీ సీక్రెట్ స్వరూపము, ఈ గుప్తవిద్య, ఈ విశ్వరూపము నాకు వద్దు అంటాడు. కాని మనం అర్జునుడు కంటే 5000 సంవత్సరాలు సీనియర్స్‌మి. అది మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. అంచేత అర్జునుడు కన్‌ఫ్యూజ్ అయ్యాడు అంటే మనం కన్‌ఫ్యూజ్ అవ్వాలి అనే నియమం లేదు. ఇది మనసులో ఉంచుకోండి.



# నిరంతర జాగరూకతే సాధన లక్ష్యం



క్రిందటి ఆర్టికల్‌లో మనం జాగ్రదావస్థ - స్వప్నావస్థ - నిద్రావస్థల గురించి మనం పరిశీలించాం. ఈ మూడు స్థితుల్లోను మనం ఉపయోగించు కొనేటటువంటి వెహికల్స్, వాహనాలు, పనిముట్లు ఏమిటంటే స్థూల శరీరము - సూక్ష్మ శరీరము - కారణ శరీరము. ఈ స్థూల, సూక్ష్మ కారణ శరీరాల్లో, స్థూల శరీరము, సూక్ష్మ శరీరాల్లో మనం అయిదు ఇంద్రియాల్ని ఉపయోగించుకుంటాం.

ఇంద్రియాల్ని మనం రకరకాల సంఖ్యలో చెప్పుకొంటూ ఉంటాం. కాని మన సీక్రెట్ డాక్ట్రిన్ వరకూ మనం మొత్తం మీద 11 ఇంద్రియాల్ని లెక్కిస్తాం. పదకొండు ఏమిటి, శివుడు భైరవ తంత్రంలో 36 కూడా చెప్పాడు. శ్రీకృష్ణుడు మహాభారతంలో ఒకసారి 64 ఇంద్రియాలున్నాయి అని చెప్పాడు. ఈ సంఖ్యల గురించి కన్‌ఫ్యూజ్ కావద్దు. అది మీరు ఏవిధంగా పరిశీలిస్తున్నారు అనేదాని మీద ఆధారపడి ఉంటుంది. కాని సాధారణంగా మనం 5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు వీటిని ఉపయోగించు కునేటటువంటి చేతనత్వము అనేటటువంటి మైండ్‌ని పరిగణలోకి తీసుకుంటాం. ఈ మైండ్ అనేది మనం జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి.

5 కర్మేంద్రియాలు, 5 జ్ఞానేంద్రియాలు గురించి అందరికీ తెలుసు. కాని వీటిని ఏ మనస్సు అయితే కంట్రోల్ చేస్తోందో దాని గురించి మనకి తెలీదు. ఎందుకు తెలియదు అంటున్నానంటే. బాగా రష్‌గా ఉన్నప్పుడు స్కూటర్ చాలా ఫాస్ట్‌గా నడుపుతున్నాం మనం. వెనకాతల ఫ్రెండ్ ఎవడో కూర్చున్నాడు, వాడితో ఏ సినిమాకి వెళ్దాం, ఏది బావుంటుంది అని చర్చిస్తున్నాం. ఇంతలో చిన్న కుర్రాడు అడ్డొస్తాడు. బ్రేకు వేస్తాం మనం. మీకు అందరికి అనుభవం ఉంది కదా, మీరు ఒక్కసారి గుర్తుంచుకోండి, ఆ కుర్రాడు అడ్డు రాకముందు వరకూ మీరు స్కూటర్ నడుపుతున్న అవగాహన మీకు ఉందా? ఆ అవగాహన లేదు. మరి బ్రేకు ఎలా వేశారు? ఈ ప్రశ్నలో ఉన్న సూక్ష్మతని పట్టుకోమంటుంది బ్లావెట్స్కీ.

సీక్రెట్ డాక్ట్రిన్

## చచ్చినా రాదు

సుభాష్ చంద్రబోస్‌కి సంబంధించి ఒక తమాషా కథ ఉంది. ICS కి సెలెక్ట్ అయ్యాట్ట. ఇంటర్వ్యూలో ఒక ప్రశ్న వేశార్ట "నువ్వు మెట్లెక్కి వచ్చావు కదా, ఎన్ని మెట్లున్నాయి" అన్నార్ట. "వెరీ సింపుల్! వెళ్ళేటప్పుడు నేను దిగుతాను కదా, ఎన్నిమెట్లు దిగుతానో అన్ని మెట్లు ఎక్కాను" అన్నాట్ట. సమాధానం కరెక్టే. కాని అది సరియైనదేనా? దాని వల్ల మనకి ఏమైనా అవగాహన పెరుగుతుందా? జాగరూకత పెరుగుతుందా? ఏం పెరగదు. ఆ విధమైనటువంటి ఆధ్యాత్మికతను కనక మీరు సీక్రెట్ డాక్ట్రిన్‌లో ఆశిస్తే అది మీకు చచ్చినా రాదు.

మీరు కాస్త జాగ్రత్తగా ఆలోచిస్తే, ఈ జాగరూకత లేనటువంటి పరిస్థితి ఇంకోకటుంది. ఇప్పుడు నేను మాట్లాడుతున్నాను. ఒక మాట తర్వాత ఒకటి, ఒక మాట తర్వాత ఒకటి, మాటలు అలా వచ్చేస్తున్నాయి కదా! ఎక్కడ నుండి వస్తున్నాయి? తెలుసా మనకి? మనమందరం మాట్లాడుతున్నాం. నోట్లోంచి వస్తున్నాయి అంటాం. కాని సైన్సు దాన్ని ఒప్పుకోవటం లేదు. నోటి ద్వారా అవి బహిర్గతమవుతున్నాయి తప్ప, నోట్లోంచి మాత్రం రావటం లేదు. మరి ఇవి ఎక్కడ్నుంచి వస్తున్నాయని? ఈ awareness సాధించడమే, జాగరూకత సాధించటమే మన లక్ష్యం.

ఈ జాగరూకతకి సంబంధించి బుద్ధుడు గురించి ఒక కథ ఉంది. చాలా కష్టపడి బుద్ధుడు బుద్ధత్వం పొందాడు. బుద్ధత్వం పొందిన తర్వాత మొట్ట మొదటసారి తన కుటుంబం దగ్గరకి వస్తాడు. అతని భార్య యశోధర, కొడుకు రాహులుడు బుద్ధత్వంలో దీక్షితులవుతారు. ఆనంద్ అని వాళ్ళ పెదనాన్న కొడుకు కూడా దీక్ష తీసుకుంటాడు.

ఒకరోజు బుద్ధుడు ఆనంద్‌తో మాట్లాడుతున్నాడు. ఇంతలో దోమో ఏదో కుడితే ఆటోమేటిక్‌గా చేత్తో ఆ దోమని కొట్టాడు. వెంటనే ఆనంద్‌ని ఆగమని, చెయ్యి వెనక్కి తీసుకుని మళ్ళా నెమ్మదిగా దోమ కుట్టిన చోట కొట్టాట్ట. అదేంటి అలా చేశారు అన్నాడు ఆనంద్. ఏమీ లేదు, ముందు నాకు తెలీకుండానే ఆటోమాటిక్‌గా దోమని కొట్టేశాను. అది ఆధ్యాత్మిక జీవితంలో తప్పు అది అన్నాడు. మీరు ఏది చేసినా, ఆఖరికి దోమని కొట్టినా అది అవేర్‌నెస్ (జాగరూకత) తో చెయ్యాలి. అంతే తప్ప నీతో మాట్లాడుతూ ఇలా అనుకుంటే అది ఆధ్యాత్మికత కాదన్నాడు. అక్కడ మనం మిస్సవుతాం, మనకేమీ అర్థం కావటం లేదే అనుకుంటాం.

ఈ నిరంతర జాగరూకత, మా మనుస్మర యుధ్యచ అంటాడు. నువ్వు యుద్ధం చేసినప్పుడు కూడా అవేర్‌నెస్‌తో చేయి. స్కూటర్ నడుపు తున్నారా, జాగరూకతతో నడపండి, చొక్కాకి బటన్ పెట్టుకుంటున్నారా, అవేర్‌నెస్‌తో చేయండి.

సీక్రెట్ డాక్ట్రిన్ **జాగరూకత**

సీక్రెట్ డాక్ట్రిన్ చదివినా, ఉపనిషత్స్ చదివినా, ప్రపంచంలో ఉన్నటువంటి ఏ ధార్మిక గ్రంథం అయినా చదవండి, దాని ఉద్దేశ్యం ఏమిటి అంటే అవేర్‌నెస్, జాగరూకత మీరు తెలుసుకోవటం. మెలకువగా ఉన్నప్పుడే అస్సలు మనకి జాగరూకత లేదేమో మీరు కాస్త జాగ్రత్తగా ఆలోచించండి.

గుప్తవిద్య **గందరగోళం**

ఆధ్యాత్మిక విద్యలో చాలా తమాషాలు జరుగుతూ ఉంటాయి. చాలా విషయాలు మనం మాట్లాడేస్తూ ఉంటాం. అర్థమైపోయింది అనుకుంటూ ఉంటాం. చివరికి మనం దేని గురించి మాట్లాడుతున్నాం అంటే కన్‌ఫ్యూజ్ అవుతాం. ఉదాహరణకి "నువు ఎవరివి?" నేను రామకృష్ణని. "నువ్వు రామకృష్ణవా?" కాదు, రామకృష్ణలో ఉన్నటువంటి చేతనత్వాన్ని. "రామకృష్ణలో ఉన్నటువంటి చేతనత్వానివా? అంటే ఎవరివి?" ఆత్మని. "ఆత్మవా?" జీవాత్మని.

కాని ఈ జీవాత్మ అంటే ఏమిటి? ఆత్మఅంటే ఏమిటి, ఆత్మకి జీవాత్మకి తేడా ఏమిటి? చేతనత్వానికి దీనికి తేడా ఏమిటి అని మనం అడగదల్చుకుంటే దాని గురించి మనకేమీ తెలీదు. ఆ పేర్లు తప్ప ఇంకేం తెలీదు. ఆ గందరగోళం నుంచి బయట పడితే తప్ప మనం సీక్రెట్ డాక్ట్రిన్‌లోకి ప్రవేశించలేం. ఆ గందరగోళం నుంచి బయట పడటానికి సీక్రెట్ డాక్ట్రిన్ మనకి ఒక చిన్న సొల్యూషన్, కీ (Key) ఇస్తుంది. వైరాగ్యము, రిపిటీషను అని చెప్తుంది ఆవిడ. దీన్నే భగవద్గీతలో వైరాగ్యము, అభ్యాసము అని చెప్తాడు.



# ఆధ్యాత్మికతలో తీవ్ర అభిరుచి ఆవశ్యకత

వివేకానంద అందర్నీ ఒక ప్రశ్న వేస్తూ ఉండేవాడు "నువు భగవంతుణ్ణి చూశావా?" ఎవ్వడూ చూశానని చెప్పలేదు. తమాషా చూడండి. కలకత్తాలో చాలా మంది యోగులు, సన్యాసులు ఉన్నారు. ఇంత మంది ఆధ్యాత్మికవేత్తల్లో ఒక్కడు కూడా నేను చూశానని చెప్పలేదు. మహేంద్రనాథ్ గుప్త మాత్రం ఈ ప్రశ్న వేసేసరికి ఖంగుతిని, నీవి యోగి కళ్ళు అన్నాట్ట. "నా మొహం లాగుందయ్యా, నేను అడిగిందేమిటి, భగవంతుణ్ణి చూశావా అని. నా కళ్ళు ఎలాగున్నాయో చెప్తావేంటి?" అని గొణుక్కుంటూ వెళ్ళిపోయాట్ట.



తర్వాత ఎవరో చెప్పారు, దక్షిణేశ్వర్‌లో రామకృష్ణ పరమహంస అని ఒకతను ఉన్నాడు. అతని దగ్గరకు వెళ్ళు అని. వెళ్ళాడు వివేకానంద. మామూలుగానే రామకృష్ణ పరమహంసని కూడా "భగవంతుణ్ణి నువు చూశావా?" అని అడిగాడు. "చూశాను" అన్నాడాయన. ఇమ్మీడియేట్‌గా "అయితే నాకు చూపిస్తావా?" అన్నాట్ట. చూపిస్తాను దానికేముంది, నిన్నెలాగ చూస్తున్నానో అలాగే చూపిస్తాను అని 'సరే, స్నానం చేద్దాం మనం. స్నానం చేద్దాం పద" అని హుగ్లీనదికి తీసుకెళ్ళాట్ట. వివేకానంద మునిగాడు. రామకృష్ణ పరమహంస నొక్కేశాట్ట.

వివేకానంద థవుజండ్ ఐలాండ్ పార్క్‌లో అమెరికన్ శిష్యులకి రామకృష్ణ పరమహంసతో నాకు ఇలా జరిగింది అని చెప్పి భావావేశంలోకి వెళ్ళిపోతాడు. Say sanyasin bold om tat sat (అదే ఆ భగవంతుడు అని ఆ సన్యాసి గంభీరంగా చెప్పాడు) అనే పాట అప్పుడు పాడతాడు. ఆ అనుభూతి అప్పటికీ మరవలేదు. రామకృష్ణ పరమహంస నీళ్ళలో ముంచేశాడే, అది అంత ఊపు ఊపిందిట.

ఏమనుకున్నాట్ట ఆ క్షణంలో "ఇందుకా అందరూ ఈయన్ని పిచ్చి బ్రాహ్మడు అంటారు! ఇవాళ నన్ను చంపేటట్టు ఉన్నాడు. ఫినిష్ అనవసరంగా వచ్చాన్నేను ఇక్కడికి" అనుకున్నాట్ట. సరే, రామకృష్ణ పరమహంస లక్కీగా వదిలేశాడు. వదిలేశాక, నీకేం అన్పించింది అంటాడు. వివేకానంద మనసులో అనుకున్నాట్ట, "చచ్చినా ఇంక నీ దగ్గరికి రాను. నువు పిచ్చివాడివి, నన్ను ఏం చేస్తావ్?" పైకి మాత్రం "గాలి కావాలన్పించింది" అంటాట్ట. "అప్పుడు గాలి కావాలని ఎంత తీవ్రంగా కోరుకున్నావో, నిజంగా భగవంతుడు నీకు అంత తీవ్రంగా కావాలా? కావాలంటే ఇక్కడే కన్పిస్తాడు" అంటాడు రామకృష్ణ పరమహంస.

గుప్తవిద్య **తీవ్రత**

ఊపిరాడనప్పుడు గాలి కావాలని ఎంత తీవ్రంగా కోరుకుంటావో, అంత తీవ్రంగా భగవంతుడు కావాలని కోరుకుంటే ఇప్పుడే కన్పిస్తాడు. ప్రహ్లాదుడు వాళ్ళ నాన్నకి అంత తీవ్రత తీసుకొచ్చి స్తంభంలో చూపించగలిగాడు. ఈ సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తూ మీలో ఆ తీవ్రత కనక రేకెత్తించగలుగుతే, నా ప్రయత్నం విజయవంతమైందని భావిస్తాను.

సీక్రెట్ డాక్ట్రిన్ **విద్యార్థి మనస్తత్వం**

సీక్రెట్ డాక్ట్రిన్‌ని మనం నేర్చుకోదల్చుకున్నప్పుడు ఒక విద్యార్థి యొక్క మనస్తత్వంతో సీక్రెట్ డాక్ట్రిన్ దగ్గరికి వెళదాం. విద్యార్థి యొక్క మనస్తత్వము అంటే ఇప్పుడు మనం చదువుతోన్న విషయాన్ని ఇది వరకు మనకు తెలుసున్న దానితో పోల్చి చూసుకోకుండా, ముందు మొత్తము సమగ్రంగా చదివి, ఆ తర్వాత దాని గురించి ఒక అవగాహన ఏర్పరచుకోవటం. ముఖ్యంగా అదీ ఇప్పుడు మనకి కావలసింది.

# సంస్కారాలను నాటుకొనే విధానం

విత్తనం నాటతాం మనం. ఎక్కడ నాటతాం? చీకట్లో నాటతాం, భూమిలో నాటతాం. ఎటువంటి భూమిలో నాటాలి మీరు? ఏ భూమిలో వడితే ఆ భూమిలో నాటారనుకోండి, మొలకెత్తదు. ఒకవేళ మొలకెత్తినా విత్తనం ఏ అద్భుతమైన రీతిలో ఎదగాలో, అంత అద్భుతమైనటువంటి రీతిలో ఎదగదు. దానికి భూమిని సాగు చేసుకోవాలి, పరిష్కారం చేసుకోవాలి.

ఆధ్యాత్మిక భాషలో సంస్కారవంతం చేసుకోవాలి అనే పదం వాడతాం. సంస్కారవంతులవటం అంటే అర్థం ఏంటి? జాగ్రదావస్థలో సంఘ సంస్కరణ ఎలా జరుగుతోందో, అలాగే మనల్ని మనం సంస్కరించుకోవాలి. ఎప్పుడైతే మనని మనం సంస్కరించుకోవటం మానేశామో, ఏ విధంగా అవుతే ఒక పొలంలో కలుపు మొక్కలు, పనికిరాని మొక్కలు, పనికిరాని చెత్తా చెదారం పొగవుతోందో, మనకీ అదే అవుతోంది.

ఈ మనల్ని మనం సంస్కరించుకోవటం అనేది నిద్రావస్థలో జరుగుతుంది. ఈనాడు ఉన్నటువంటి మొత్తము బాధలకి కారణం ఏంటి అంటే నిద్రావస్థని మనం కరెక్ట్‌గా ఉపయోగించుకోవటం లేదు. దాన్ని ఎలా ఉపయోగించుకోవాలో గూడ మనకి తెలీదు. కాని అధ్యాత్మికత, సీక్రెట్ డాక్ట్రిన్, గుప్తవిద్య ఏం చెప్తోంది అంటే ఈ జాగ్రదావస్థ మొత్తము గూడ నిద్రావస్థలో ఉన్నటువంటి సంస్కారాల యొక్క పుష్పించడం, వికసించడం లేదా పెరగడం మాత్రమే. అంటే రాత్రి మనం నిద్రపోయి రెండో రోజు నిద్రలేచాం అంటే కారణం ఏమిటీ అంటే ఈనాడు మనం నాటుకున్నటువంటి సంస్కారాలు.

కాని అసలు కొన్ని సంస్కారాలను మనం నాటుకొంటున్నాం అనే ఉద్దేశ్యంతో మనం జీవిస్తున్నామా? ఇప్పుడు పిచ్చిగడ్డి ఉంది. దాన్ని మనం నాటుకోవక్కర్లేదు. అదే పెరుగుతుంది. మన జీవితాలలో గూడ అలాగే గడ్డి పెరుగుతున్నాయి తప్ప, ఇంకేం పెరగటం లేదు. అంచేత ఈ సీక్రెట్ డాక్ట్రిన్ మనం చదువుతోన్నప్పుడు నిద్రాస్థితిలో సంస్కారాల్ని ఎలా నాటుకోవాలి అనే దానికి ఎడ్గార్ కెసీ జీవితాన్ని మనం ఉదాహరణగా పరిశీలిద్దాం.

ఎడ్గార్ కేసీ అనేటటువంటి ఆ మహావ్యక్తి ఈ నాటుకోసుకో అనేటటువంటి సిద్ధాంతంలో ఎంత ఎత్తుకి ఎదిగాడంటే మీరు ఇండియా నుంచి నాకు ఫలానా వ్యాధి ఉందని ఆయనకి లెటర్ వ్రాస్తే ఆయన అక్కడ అమెరికాలో కూర్చుని కళ్ళు మూసుకుంటాడు. మీకు ఇక్కడ రోగ నివృత్తి జరుగుతుంది. మొన్న మొన్ననే 1950 ఆ ప్రాంతంలో చనిపోయాడతను. ఏ సంస్కారాలవల్ల మీకు ఈ శక్తి వచ్చింది అని ఆయన్ని అడిగితే అతని క్రిందటి జన్మలో ఒక సంఘటన జరిగిందట. ఫ్రాన్స్‌లో ఒకానొక యుద్ధంలో ఓడిపోయినటువంటి కొంతమంది వ్యక్తులు యుద్ధరంగం నుంచి ఒక పడవలో దాక్కుని పారిపోతున్నారు. ఆ పడవలో ఆరుగురు పెద్దవాళ్ళు, ఒక చిన్న కుర్రవాడు అలా వెళ్తున్నారు. వాళ్ళ దగ్గరున్నటువంటి ఆహార సామాగ్రి అయిపోతొంది, మెల్లిగా ఒకొక్కళ్ళు చచ్చిపోతున్నారు. చివరికి ఆ బోట్‌లో మిగిలింది, ఎడ్గర్ కేసి, ఆ చిన్న కుర్రాడు. ఆహారం కొంచెం ఉంది. ఎడ్గర్ కేసి ఆ కుర్రవాణ్ణి రెండు దెబ్బలు కొట్టేసి లాగేసుకోవచ్చు. కాని వీడు చిన్న కుర్రాడు, వీడికి జీవితం ఇంకా చాలా ముందు ఉంది కదా అని చెప్పి తన దగ్గరున్నటువంటి ఆహారాన్ని గూడా ఇచ్చేసి చాలా స్వేచ్ఛగా మరణిస్తాట్ట ఎడ్గర్ కేసి. దాని వల్ల ఈ జన్మలో నాకు ఈ లాభం వచ్చింది అంటాడతను.

ఈ సంఘటన నేను ఎందుకు చెప్తున్నానో జాగ్రత్తగా అర్థం చేసుకోండి. సంస్కారాలు ఎలా ఏర్పడతాయి, మనలో ఏర్పడినటువంటి సంస్కారము జీవితంలో యోగశక్తిగా ఎలా ఏర్పడుతుంది అన్నదానికి ఈ ఉదాహరణ అవగాహనని యిస్తుంది.

సీక్రెట్ డాక్ట్రిన్

## అనుగ్రహం

సెంటినరీ సెలబ్రేషన్స్ జరుగుతున్నప్పుడు థియోసాఫికల్ సొసైటీ (గుంటూరు) కి ఇ.కె.గారు (మాస్టర్ ఇ.కె.గా పిలవబడే శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్య) వస్తున్నారు, ఆయన మాట్లాడతారు అని తెలిసింది. ఇ.కె. గారు ఎవరో తెలీదు, కాని థియోసాఫికల్ సొసైటీలో మీటింగ్ జరుగుతోంది అనే ఆట్రాక్షన్ నన్ను లాక్కొచింది. అంచేత మామూలుగానే ఆయనకి చేయి అందించాను. ఆయన ఏం మాట్లాడలేదు, చేయి తీసుకున్నారు. ఠక్మని నా నోట్లోంచి ఏమొచ్చింది అంటే "సీక్రెట్ డాక్ట్రిన్ అర్థం కావటం లేదు" అన్నాను. "అర్థం కావటం లేదా?" అని చూసి నవ్వి, ఆయన ప్రసంగంలోకి వెళ్ళిపోయారాయన. ఆ రోజు రాత్రి నుంచి వరుసగా మూడురోజుల్లో నేను సీక్రెట్ డాక్ట్రిన్‌ని అర్థం చేసుకున్నాను.

ఇది నేను ఎందుకు చెప్తున్నాను అంటే సీక్రెట్ డాక్ట్రిన్ లాంటివి అర్థం చేసుకోవటానికి వెనకాతల ఆ గురువుల అనుగ్రహం కూడా కావాలి. "హమ్మయ్య- మాష్టారు! బ్రతికించారు. ఇంక మేం సీక్రెట్ డాక్ట్రిన్ చదవక్కర్లేదు అన్నమాట. ఎందుకంటే ముందు గురువుకావాలి, ఆ గురువు అనుగ్రహం కావాలి, అది వచ్చాక కదా సీక్రెట్ డాక్ట్రిన్ మాకు అర్థమయ్యేది. మీకూ అంతే కదా!"

అందుకే ఇక్కడ క్లాసెస్ పెడుతున్నాను. ఈ అయిదేళ్ళలో (1995-2000) అద్భుతమైన శక్తి, అత్యద్భుతమైన అనుగ్రహం వర్షిస్తోంది. దీన్ని ఉపయోగించుకోండి. సీక్రెట్ డాక్ట్రిన్ ఇది వరకు చదివిన దానికి, ఇప్పుడు చదివినదానికి గూడ చాలా తేడాలు వస్తాయి మనకి. అసలు నిత్యనూతనంగా ఉండి, శాశ్వత సనాతనంగా ఉండటమే ఆధ్యాత్మికత.

సీక్రెట్ డాక్ట్రిన్

## సంస్కారాలు

సీక్రెట్ డాక్ట్రిన్ ప్రకారం మనం ఖనిజరూపంలో ఉన్నప్పుడు నాటుకొన్నటువంటి సంస్కారాలు దగ్గర్నుంచి, ఇవాళ ఈ క్షణం వరకూ నాటుకుంటోన్నటువంటివి, నిద్రపోయేటప్పుడు నాటుకుంటోన్న సంఘటనలు మొత్తం అన్నింటినీ గూడ ప్రోది చేసుకుంటున్నాం. నిద్రాస్థితిలో సంస్కారాలను ఎలా నాటుకోవాలి అనే దానికి సీక్రెట్ డాక్ట్రినే మనకు జవాబు చెప్తుంది.

గుప్తవిద్య

## సంకేతాలు

పిరమిడ్స్ మీద కొన్ని సంకేతాలు కన్పిస్తూ ఉంటాయి. పిచ్చి పిచ్చి గీతల్లాగ ఉంటాయి అవి. అసలు మొత్తము ఆధ్యాత్మ శాస్త్రము ఆ సంకేతాలలో ఉంది అని సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తుంది. సంస్కారాలను మనం సంకేతాల రూపంలోనే పట్టుకుంటాం తప్ప యధాతథంగా పట్టుకోలేం. ఈ వాక్యాన్ని మీరు మనసులో బాగా ముద్రించేసుకోండి. సీక్రెట్ డాక్ట్రిన్ రెండవ భాగంలో దాన్ని ఆవిడ వివరిస్తుంది. అరవిందో వ్రాసిన సావిత్రి గూడ ఒక లెజెండ్ అంటాం. లెజెండ్ అంటే ఒక పురాణిక కథ లేదా ఒక సంకేతం. సంకేతంగా పట్టుకుంటే అది సంస్కారంగా మారుతుంది. కథలాగ చదివితే కథలాగ ఉంటుంది. పురాణాలన్నీ గూడ అంతే. పురాణాలలో ఉన్నటువంటి కథల్ని గనక మనం జాగ్రత్తగా అర్థం చేసుకోగలుగుతే అవి సంకేతాలుగా మారి మన నిద్రాస్థితిలో ఉన్నటువంటి సంస్కారాలను మారుస్తాయి.

# పిరమిడ్స్‌లో పాల్ బ్రంటన్ అనుభవం

పాల్ బ్రంటన్ రమణ మహర్షి శిష్యుడు. రమణ మహర్షి గురించి మీకందరికీ తెలుసు. కాని పాల్ బ్రంటన్ యొక్క గొప్పదనం మనకి అంతగా తెలీదు. ఇంగ్లాండ్‌లో పాల్ బ్రంటన్ అధ్యయనం చేస్తున్నప్పుడు ఇండియా గురించి ఏదైనా చెప్పాల్సి వస్తే "అడుక్కునే వాళ్ళ దేశం" అని చెప్పేవారట. కాని తమాషా ఏంటి అంటే వాళ్ళు ఎంతలాగ అక్కడున్నటువంటి వ్యక్తుల బుర్రని పాడుచేయాలని ప్రయత్నించినా భారతీయ యోగుల యొక్క ప్రభ ఎలాగో అలాగ వెళ్ళిపోతూ ఉండేది. పాల్ బ్రంటన్ చిన్నప్పుడు తన స్నేహితులతో ఎప్పుడో అప్పుడు ఒకసారి మనం ఇండియా వెళ్ళాలి. ఇండియాకి వెళ్ళి భారతీయ యోగులు ఎంత కరెక్ట్, అసలు నిజంగా యోగులు ఉన్నారా? ఉంటే వాళ్ళలో ఏవైనా శక్తులు ఉన్నాయా అనేది పరిశీలించాలి అంటూ ఉండేవాడట.

తర్వాత ఏదో కారణాల వల్ల పాల్ బ్రంటన్ ఇండియాకి వచ్చి కంచి పరమాచార్య గైడెన్స్‌లో రమణ మహర్షి దగ్గరకి వెళ్ళాడు. వెళ్ళిం తర్వాత "నేను ఎవర్ని?" అనే సాధనా విధానం నేర్చుకుని ఇంగ్లాండ్ వెళ్ళిపోతాడు. తర్వాత రమణ మహర్షి ఆదేశంతో 'ది క్వెస్ట్ ఆఫ్ ది ఓవర్ సెల్ఫ్' అనే పుస్తకం వ్రాస్తాడు.

కొన్నాళ్ళ తర్వాత అతను ఈజిప్టు వెళ్ళి పిరమిడ్స్ చూశాడు అక్కడ. ఈనాటికి గూడ అసలు పిరమిడ్స్ ఎందుకు కట్టారో చాలామందికి అవగాహన లేదు. సాధారణంగా మనం అవి రాజుల సమాధులు అని చెప్తాం. కాని ఒక విషయం చాలామందికి అర్ధం కాదు, రాజుల సమాధి అంత కష్టపడి ఎందుకు కట్టారు అని? ఎక్కడ, ఎలాంటి స్థితిలో కట్టారు? ఎడారిలో కట్టారు. ఒక్కొక్క రాయి కనీసం 200 నుంచి 300 టన్నుల బరువుంటుంది. అలాంటి కొన్ని వేల రాళ్ళు కలుస్తే ఒక పిరమిడ్ తయారవుతుంది. ఈనాడున్నటువంటి వైజ్ఞానిక, రవాణా సౌకర్యాలు లేనప్పుడు అవి ఎలా కట్టారో తెలియదు కాని 1973 - 74లో పేరిస్‌లో ఒక ఇంజనీరింగ్ కాన్ఫరెన్స్‌లో పిరమిడ్స్ గురించి చర్చ వచ్చింది. చర్చ వస్తే సైంటిస్టులు అందరూ ఏకగ్రీవంగా ఏం చెప్పారు అంటే ఈనాడు ప్రపంచంలో ఉన్నటువంటి ఇంజనీర్స్ అందరూ కలిసి, ప్రపంచంలో ఉన్నటువంటి వనరులు అన్నిటిని ఉపయోగించుకున్నప్పటికీ గూడ అలాంటి పిరమిడ్‌ని మేము అంత ఖచ్చితంగా ఒక బిందువు దగ్గరికి తీసుకొచ్చి కలపలేము అన్నారు.

పిరమిడ్‌ని చూసింతర్వాత పాల్ బ్రంటన్‌కి "ఒకరోజు రాత్రంతా నేను అందులో ఉంటే ఏలా ఉంటుంది?" అనే విచిత్రమైన ఊహ వచ్చింది. అప్పుడు కైరో వెళ్ళి ఒకరోజు రాత్రి అక్కడ ఉండటానికి ప్రభుత్వపు అనుమతి అడిగాట్ట. "మేం ఇస్తామయ్యా, కాని ఇంతవరకు ఇద్దరు, ముగ్గురు అలాంటి ప్రయత్నాలు చేసి ప్రస్తుతం మెంటల్ హస్పిటల్‌లో ఉన్నారు. మరి నీకు పిచ్చెత్తితే?" అని అడిగారట వాళ్ళు. దానికి నేనే బాధ్యత వహిస్తాను, నన్ను ఉండనివ్వండి అన్నాడు. సరే, వాళ్ళు అనుమతి యిచ్చారు.

మూడు రోజులపాటు అతను తులసి జలం మాత్రమే తీసుకుని తనని తాను సిద్ధం చేసుకుని పాల్ బ్రంటన్ పిరమిడ్ లోపలికెళ్ళాడు. పిరమిడ్ లోపల కింగ్స్ చాంబర్ అని, క్వీన్ చాంబర్ అని ఉంటాయి. ఆధ్యాత్మిక భాషలో హృదయం, హృదయం యొక్క గుహ అన్నా, పిరమిడ్ అన్నా ఒకటే. పాల్ బ్రంటన్ కింగ్స్ చాంబర్, హృదయంలోకి ప్రవేశించాడు. మీకు ఈ వివరణ " ఏ సెర్చ్ ఇన్ సీక్రెట్ ఈజిప్టు బై పాల్ బ్రంటన్" అనే పుస్తకంలో దొరుకుతుంది. సరే, వెళ్ళాక అక్కడ టార్చిలైట్‌తో అంతా చూశాట్ట. 12 గంటలు దగ్గరవుతున్న కొద్దీ విపరీతమైనటువంటి భయం వేసిందట. నేను చచ్చిపోతున్నానేమో అనుకుని, కింగ్స్ చాంబర్ మీద ఒక ప్లాట్‌ఫార్మ్ లాంటిది ఉంటే దానిమీద పడుకుని రమణ మహర్షి యిచ్చిన అనుభూతి ఒకటుంది, నిద్రపోతున్నట్టు ఫీలింగ్ అవుతూ నేనెవర్ని, నేనెవర్ని అనేటటువంటి సాధన చేసుకుంటున్నాట్ట. విపరీతమైనటువంటి భయం వేసిందట. చివరికి అతనికి ఏం అన్పిస్తుంది అంటే రేపొద్దున్న తలుపులు తెరుస్తారు వాళ్ళు, ఇంకొక మూర్ఖుడు బలయిపోయాడు అనుకుంటారు అని వ్రాస్తాడు అతను.

సడన్‌గా 12 గంటలు ట్రిమ్ కొట్టడం వినిపిస్తుందట. 12 గంటలు ట్రిమ్ కొట్టడం విన్పించాక సడన్‌గా వాతావరణం మార్పు వస్తుంది. అంతవరకు భయంకరంగా ఉన్నటువంటి వాతావరణం మెల్లిమెల్లిగా ఏదో ఒక వెలుగులోకి వస్తోన్నట్టు ఫీలవుతాట్ట. ఇంతలో అతను పడుకున్న ప్లాట్‌ఫార్మ్ దగ్గర ఈజిప్షియన్ ప్రీస్ట్ డ్రెస్‌లో ఉన్న ఒక వ్యక్తి ప్రత్యక్షం అవుతాట్ట. ప్రత్యక్షమయి ఈజిప్షియన్ మమ్మీస్ పొజిషన్ ఎలా ఉంటుందో అలాగ ఇతని చేతుల్ని హృదయం మీద పెట్టి, రెండు కాళ్ళు దగ్గరికి పెట్టాక, ఆ పిరమిడ్ లోపల్నుంచి ఇంకొక వ్యక్తి బయటకు వస్తాట్ట. వాళ్ళిద్దరూ కలిసి "ఎందుకొచ్చావు నువ్వు ఇక్కడికి?" అని అడిగార్ట. అప్పుడు వరల్డ్ వార్స్ జరుగుతున్నాయి. "మానవ జాతి చాలా బాధ పడుతోంది. మనుష్యులు సుఖంగా, శాంతిగా జీవించటానికి ఏమైనా దారిలేదా?" అని అంటాడట. "ఉంది. మార్గం ఉంది, మాతో పాటు రా" అంటార్ట. "కాని ఒక కండిషను జాగ్రత్తగా గుర్తుంచుకో, నువ్వు వెనక్కి తిరిగి చూడకూడదు అంటాడట ఆ ప్రీస్ట్. పాల్ బ్రంటన్ అలాగే అంటాడు. "సరే అయితే నాతో రా" అన్నాడట. పాల్ బ్రంటన్ లేస్తే అతని శరీరం అక్కడే పడుకుని ఉంది, ఇంకొక శరీరం బయటకు లేచింది. అంటే సూక్ష్మ శరీరం అన్నమాట.

ఆ సూక్ష్మ శరీరంతో కింగ్స్ చాంబర్‌లోనే ఇంకొంచెం లోపలికి వెళతాట్ట. వెళితే ఎదురుగుండా ఒక గోడ ఉంటే ప్రీస్ట్ గోడలోంచి లోపలికి వెళ్ళిపోయి రా అంటాడు. ఇతను గూడా లోపలికి వెళ్ళిపోతాడు. లోపలికి వెళ్ళిపోతే ఒక అద్భుతమైనటువంటి నీలిరంగులో ఉన్నటువంటి సొరంగం కనపిస్తుందట. ముందు ప్రీస్ట్ వెళుతున్నాడు, వెనకాతల పాల్ బ్రంటన్ వెళుతున్నాడు. ఈయనకి మనసులో ఆపుకోలేనటువంటి ఒక తీవ్రమైనటువంటి ఇచ్ఛ ఏర్పడిందట, "నిన్న సాయంత్రం అనగా పిరమిడ్ లోపలికి

---

సీక్రెట్ డాక్ట్రిన్

## మృత్యోర్మా అమృతంగమయ

**సీక్రెట్ డాక్ట్రిన్‌లో పిరమిడ్స్ యొక్క వర్ణనకి ముందు బ్లావెట్స్కీ ఒక తమాషా అయిన మాట వదుల్తుంది. ఏమని వదుల్తుందంటే, "నాకు చావుని ఎలా గెలవాలో తెలుసు. ఎందుకంటే మూడుసార్లు నా గురువులు శబ్దము యొక్క శక్తితో నన్ను మృత్యుముఖం నుండి రక్షించారు". ఆవిడ జీవితంలో జరిగింది అది. ఏ విధంగా అంటే, అక్షరాలు అంటాం. శబ్దము అంటే అక్షరాల కూర్పే కదా! ఈ అక్షరాల్ని మీరు కొత్త జాగ్రత్తగా గమనిస్తే అవి సంకేతాలే. ఈ శబ్దాలు గురించి మనం మాట్లాడు కుంటున్నప్పుడు, మన నోట్లోంచి వరసగా వస్తున్న పదాలు ఏ స్థితిలో ఏర్పడుతున్నాయో డాక్టర్స్ కూడా పట్టుకోలేరు. దాన్ని మనం నిద్రాస్థితిలో కనక పట్టుకోగలుగుతే "మృత్యోర్మా అమృతంగమయ" అనేటటువంటి కోరిక ఈ 1995-2000వ సంవత్సరం లోపల జరగబోతోంది అని తారీఖులతో సహా సీక్రెట్ డాక్ట్రిన్ చెప్తోంది.**

---

గుప్తవిద్య

## యోగుల రోగాలు

**1888లో సీక్రెట్ డాక్ట్రిన్ పబ్లిష్ అయింది. మార్చి 1887లో మేడమ్ బ్లావెట్స్కీకి కిడ్నీ ఇన్‌ఫెక్షన్ మొదలయింది. అది ఎంత సీరియస్ అయిందంటే ఆ బాధ భరించలేక బ్లావెట్స్కీ గంటలు గంటలు స్పృహలో ఉండేది కాదట. అంత బాధలోను మెలకువ వచ్చినప్పుడల్లా సీక్రెట్ డాక్ట్రిన్ వ్రాసింది. మామూలు స్థితిలో వ్రాయలేదు. కొంచెం జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఇది ఎందుకు చెప్తున్నాను అంటే పుట్టపర్తిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మొట్టమొదట బాబా హార్ట్ సెంటర్ స్టార్ట్ చేశారు. అనాహత చక్రము, కింగ్స్ చాంబర్. ఇప్పుడు తర్వాత కిడ్నీ సెంటర్ ఓపెన్ అయింది. కొంతమంది యోగులకు వాళ్ళ చరమదశలో గొంతుక అయినా ఎఫెక్ట్ అయింది లేదా కిడ్నీస్ అయినా ఎఫెక్టయ్యాయి. అది రోగం అనుకోకండి. అది అర్థం చేసుకొని ఈ 2000 సంవత్సరం లోపల మనం ఏ దిశలో ప్రయోగాలు చెయ్యాలో ఆలోచిద్దాం.**

వెళ్ళాను, కింగ్స్ చాంబర్‌లో ఉన్నాను. అన్నీ టెస్ట్ చేశాను కదా. ఈ తలుపు ఎక్కడా చూడ లేదే, ఎక్కడ్నుంచి తీసుకెళుతున్నాడు నన్ను?" అని అనుకుని గబుక్కున వెనక్కి చూసాడు. తక్కుమని మళ్ళా తన శరీరంలో ఉన్నాడు. అక్కడ కింగ్స్ చాంబర్‌లో "ఇంకా టైమ్ రాలేదు, ఇంకా టైమ్ రాలేదు" అనే మాటలు విన్పిస్తాయట.

జాగ్రత్తగా గుర్తుంచుకోండి, ఇప్పుడు ఆ టైమ్ వచ్చింది. అందుకు ఈ కథంతా చెప్తున్నాను. పాల్‌బ్రంటన్ లాంటి వాళ్ళు ఏ సాధన చేసి ఈ జగత్తుకి అందించారో, యాక్చువల్‌గా ఆ తర్వాత సాధన మనం చెయ్యాలి. సైన్సులో మనం ఏం చేస్తాం. అంతవరకూ చేసినటువంటి ప్రయోగాలు తర్వాత క్రొత్త ప్రయోగాలు చేస్తాం, కాని అసలు ఆధ్యాత్మిక జగత్తులో మన యోగులుకాని, మిగతా వాళ్ళుకాని ఏం సాధనలు చేశారో, ఆ సాధన పై సాధన మనం చెయ్యాలి అనేటటువంటి దృష్టికోణం మనకి రావటం లేదు. అది కాస్త జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

ఇక్కడ ఇంకొక విషయం గూడా మనం గుర్తుంచుకోవాలి. అనవసరమైన ఉత్కంఠ ఉంటే అవకాశం దొరికినా జారవిడుచుకుంటాం. సరే రా నేను నీకు మార్గం చూపిస్తాను అని అతను కింగ్స్ చాంబర్ లోంచి తీసు కెళ్తున్నాడు. నువు వెనక్కి చూడకు అని అతను ముందే వార్నింగ్ ఇచ్చాడు. వెనక్కి తిరిగి చూశాడు. అలాగే మనం గూడా వెనక్కి తిరిగి చూడొద్దు. మొదలెట్టాం. ఎక్కడి కెళ్తున్నాం. ఎలా వెళ్తున్నాం అనేటటువంటి జడ్జిమెంట్ మనకి వద్దు. చూద్దాం ఎలా వెళ్తామో.

గుప్త విద్య

## దర్శనం

సీక్రెట్ డాక్ట్రిన్ గురించి చాలామంది మహాత్ములు చెప్పేది ఏంటి అంటే మీరు సీక్రెట్ డాక్ట్రిన్‌ని రాత్రిళ్ళు పేజీలు తీసి చదువుతే అక్కడ వ్రాసున్న సంఘటనలన్నీ మీ ముందు దృశ్యాలలాగ గ్యారంటీగా వస్తాయి అని వ్రాశారు. నా అనుభవం గూడా దాన్నే ధ్రువీకరిస్తోంది. మీ అనుభవం గూడా దాన్ని ఖచ్చితంగా ధ్రువీకరిస్తుంది.

సీక్రెట్ డాక్ట్రిన్

## ఐదు ధర్మాలు

సీక్రెట్ డాక్ట్రిన్ పరంగా మనం నేర్చుకోవలసిన విషయం ఏంటీ అంటే మనకి 5 ధర్మాలున్నాయి. ఏమిటా 5 ధర్మాలు? భౌతిక మైనటువంటి ధర్మం ఒకటుంది, ప్రాణమయమైనటువంటి ధర్మం ఒకటుంది. మనోమయమైనటు ధర్మం ఒకటుంది. విజ్ఞాన మయమైనటువంటి ధర్మం ఒకటుంది. ఆనంద మయమైనటువంటి ధర్మము ఒకటుంది. ఈ ధర్మాలు పూర్తిగా ఎప్పుడయితే కలుస్తాయో, దానిని వేదాల్లో మనం పంచీకరణ అంటాం. ఈ 5 ధర్మాలను మనం వదిలేయగలిగాం అనుకోండి, సూక్ష్మీకరణ అంటాం. లేకపోతే కుండలినీ జాగరణ అంటాం.

గుప్త విద్య

## శ్వాస

సీక్రెట్ డాక్ట్రిన్‌లో మేడమ్ బ్లావెట్స్కీ AH-HI (హా-హి) అనే పదం ఉపయోగించింది. కేవలం ఆ పదం గురించి తెలియజెప్పటానికి వ్రాసిన పుస్తకమే సీక్రెట్ డాక్ట్రిన్. సింపుల్‌గా మనం హా-హి అనే పదానికి ఎలా వివరణ యిచ్చుకోవచ్చు అంటే శ్వాస లోపలికి వెళుతోంది - శ్వాస బయటకు వస్తోంది. ఈ శ్వాస ఉన్నంతవరకు మనకు ఈ ప్రపంచం ఉంది. శ్వాస ఆగిపోయిన వీడికి ప్రపంచం ఉందో లేదో తెలీదుగాని, మనకి మాత్రం వాడులేడు. మనిషి, జంతువులే కాదు, చెట్లుగూడా శ్వాస పీల్చుకుంటున్నాయి అని బోటనిస్టులు చెప్తున్నారు. శ్వాస గురించి ఎక్కడ ఎక్కడ ఉందో అక్కడ సీక్రెట్ డాక్ట్రిన్‌లో AH-HI (హా-హి) అనే పదంలో చెప్పాడు. భక్తి, జ్ఞాన, కర్మ మార్గాలలో ఆసక్తి కలగనివారిని శ్వాస విజ్ఞానం ద్వారా ముందుకు తీసుకెళ్ళే అద్భుతమైనటువంటి ప్రక్రియ హిమాలయాలలో ఉన్న ఋషికూటమి నుంచి లాహిరీ మహాశయ ద్వారా అందించబడింది.



# గురువుల దగ్గర ఈ తప్పు చేయకండి

మేడమ్ బ్లావెట్స్కీ, సెన్నెట్ అనే అతనికి వ్రాసిన లెటర్‌లో నేను సీక్రెట్ డాక్ట్రిన్‌ని 4 భాగాలుగా వ్రాద్దాం అనుకుంటున్నాను. మొట్టమొదట సిద్ధి స్థాయికి చెందిన వ్యక్తుల జీవిత చరిత్ర. దాని తర్వాత వాళ్ళు ఆనాటి ఆధ్యాత్మిక శక్తిని ఆనాటి రాజనీతిజ్ఞులను తగిన విధంగా వాడుకోవటానికి ఎలా ఉపయోగించుకున్నారో వ్రాద్దాం అనుకుంటున్నాను. దాని తర్వాత సృష్టి ఎలా ఉత్పత్తి అయ్యిందో వ్రాద్దాం అనుకుంటున్నాను. దాని తర్వాత మనిషి ఎలా అభివృద్ధి అయ్యాడో వ్రాద్దాం అనుకుంటున్నాను" అని వ్రాసింది.



ఆవిడ అలా అనుకుంటే కొంతమంది సోకాల్డ్ సైంటిస్టులు ఆవిడ దగ్గర కూర్చున్నారు. ఆవిడ అలా వ్రాసుంటే ఎంత బావుండేదో అని నా బాధ. అందుకని సోకాల్డ్ సైంటిస్టులు అంటున్నాను. ఛట్, అలా వ్రాయకండి మేడమ్ మీరు. మీకు తెలీయదు అసలు, అలా వ్రాయకూడదు. ముందు సృష్టి ఎలా ఉత్పత్తి అయిందో వ్రాయండి. తరవాత మనిషి ఎలా వచ్చాడో వ్రాయండి. ఆ తరువాత మిగతా రెండూ వ్రాసుకోవచ్చు లెండి అన్నార్ట. "మీ అభిప్రాయం సరైనదేనా" అని అడిగిందిట ఆవిడ.

మీరు గురువులు దగ్గరికి వెళ్ళినపుడు ఈ తప్పు చేయకుండా జాగ్రత్తపడండి. చాలామంది గురువులు మనకి కావలసింది ఇవ్వగలిగే స్థితిలో ఉన్నారు. కాని దురదృష్టవశాస్తూ మనకి ఏది కావాలో మనకి తెలీదు. వాళ్ళని ఇవ్వనివ్వండి. గురువు దగ్గరికి వెళ్ళి అది చేయం మనం. ఎప్పుడూ ఏం కావాలో గురువుకి మనం చెప్తాం. ఆ తప్పు చేయకుండా ఉండటం గనక మనం నేర్చుకోగలుగుతే సీక్రెట్ డాక్ట్రిన్ వచ్చేస్తుంది. నా ఉద్దేశ్యంలో అది సరిపోతుంది. ఎంచేత, మనకి అనేక మంది మహాత్ముల జీవిత చరిత్రలు అందుబాటులో ఉన్నాయి. వాళ్ళందరూ కామన్‌గా చెప్పేదేంటీ అంటే మేము ఏదో ఇద్దామని వచ్చాము. అది మాత్రం మీరు అడగరు, మిగతాదంతా అడుగుతారు అని.

ఒకతను బాబా దగ్గరకి వెళ్ళి "బాబా, నాకు మోక్షం కావాలి" అన్నాట్ట. సింపుల్ అన్నాట్ట ఆయన. ఇంకోటేదో అడిగితే కష్టంకాని, మోక్షం చాలా సింపుల్ అన్నాట్ట. నాకు - కావాలి తీసేయ్. నాకు మోక్షం కావాలి. నాకు తీసేయ్, కావాలి తీసేయ్. మోక్షం ఉంది కదా అన్నాట్ట. కాని వాళ్ళని మనం అది అడుగుతున్నామా అని?


## మూలాధార జాగరణ సాధనా శిబిరము

పృథ్వి యొక్క మూలాధార కేంద్రమైన శ్రీశైల పుణ్యక్షేత్రము నందు నవంబరు 20, 21, 22 తారీఖులలో మూలాధార జాగరణ సాధనా శిబిరము జరుగును. 19వ తేదీ రాత్రికి సాధకులందరూ శ్రీశైలం నందలి రెడ్డి గారి సత్రమునకు చేరుకోవలెను. శిబిరములో పాల్గొను సాధకులు తమ వివరాలను నవంబరు 15 లోగా

శ్రీ వై.పి. రామసుబ్బయ్య, ఫోన్ : 353164, పాత పట్టాభిపురం, 3వ లైను, గుంటూరు - 522 006 వారికి తెలియజేయవలెను.

శిబిర రుసుము : రు 300/-

శిబిరములో పాల్గొను సాధకులు సంపూర్ణ మౌనం పాటించవలసి ఉంటుంది.

## గుప్తవిద్య — అక్కడే ఉన్నాయి

సీక్రెట్ డాక్ట్రిన్‌లో మేడమ్ బ్లావెట్స్కీ, ఒకవైపు సృష్టి ఎలా ఆవిర్భవం అయ్యిందో చెప్తుంది. రెండవవేపు మనిషి ఎలా ఉత్పత్తి అయ్యాడో చెప్తుంది. ఇదంతా చెప్తూ, మీకు దీని గురించి బాగా అర్థం అవ్వాలి అంటే 3వ భాగం, 4వ భాగం చూడండి అని పేజ్ నెంబర్లు ఇస్తూ ఉంటుంది ఆవిడ. ఆ 3వ భాగం, 4వ భాగం ఎక్కడున్నాయి అనే సమస్య వాళ్ళకి ఇప్పటికీ పరిష్కారం అవలేదు. అసలు అవి ఉన్నాయా లేవా? వాటిని ఆవిడ వ్రాసిందా లేదా? వ్రాయలేదు అని అందామంటే ఆవిడే రిఫరెన్సు ఇస్తోంది. ప్రింటయి ఉన్నాయా అంటే ఎక్కడా కనిపించడం లేదు. కాని అవి సీక్రెట్ డాక్ట్రిన్‌లోనే ఉన్నాయి.

## సీక్రెట్ డాక్ట్రిన్ — పుస్తకం లభించు చోటు

### సీక్రెట్ డాక్ట్రిన్ (ఇంగ్లీష్)

మేడమ్ బ్లావెట్స్కీ ఇంగ్లీషులో వ్రాసిన సీక్రెట్ డాక్ట్రిన్ పుస్తకము

ద థియోసాఫికల్ సొసైటీ,
అడయారు, మద్రాసు.

పై అడ్రసు వద్ద లభించును.

*Volume first -*
**COSMOGENESIS**

*Volume Second -*
**ANTHROPOGENESIS**

## ప్రజ్ఞా తరంగాలు (మాష్టారి ఆడియో కేసెట్లు)

| | | | |
|---|---|---|---|
| 1. గాయత్రీ మహావిజ్ఞాన్ పరిచయం | - 3 కేసెట్లు | 10. గాయత్రీ ఉపనిషత్ | - 5 కేసెట్లు |
| 2. వేదాలు - ఋక్కుల విశిష్టత | - 2 " | 11. గాయత్రీలోని 24 శక్తులు | - 4 " |
| 3. సర్వలోకేశ్వరీదేవి అవతరణ | - 1 " | 12. పంచకోశ జాగరణ | - 5 " |
| 4. సూక్ష్మ జగత్తు - కలలు | - 1 " | 13. గాయత్రీ వర్ణ ధ్యానము | - 1 " |
| 5. గాయత్రీ హృదయం | - 1 " | 14. గాయత్రీ ఋషులు, ఛందస్సు | - 1 " |
| 6. గాయత్రీ రామాయణం | - 7 " | 15. గాయత్రీ సంహిత | - 1 " |
| 7. గాయత్రీ గీత | - 2 " | 16. చతుర్వింశతి గాయత్రి | - 1 " |
| 8. గాయత్రీ స్మృతి | - 2 " | 17. గాయత్రీ ఉపాసన, సాధన, ఆరాధన | - 1 " |
| 9. గాయత్రీ చిత్రావళి | - 4 " | 18. దేవాలయాలు, పండుగల విశిష్టత | - 2 " |

పై కేసెట్లు ఈ క్రింది చిరునామా నుండి లభించును.

**జి. మణికుమార్,** స్మర్తుగామి పబ్లికేషన్స్ (ప్రై) లి.,
గీతానివాస్, జి.టి.రోడ్, గుంటూరు - 522 003
ఫోన్ నెం. 225822

**సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు - 18 క్యాసెట్లు**

**కేసెట్ వెల : రు 40-00**
**పోస్టేజి అదనం**

మాష్టారి ఇంటివద్ద జరుగుతున్న నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి సాధనా శిబిరములో ప్రస్తుతం భగవద్గీతపై సాయంత్రం 6-30 నుండి 7-30 వరకు మాష్టారి ఉపాన్యాసం జరుగుతోంది.



# సాధనాత్మక జీవితం

## నామజపం

ఈ 2000 సంవత్సరంలోగా శబ్ద తత్వము ఒక క్రొత్త రూపము దాల్చి మన ముందుకు రాబోతోంది. ఆల్ట్రా సౌండ్స్ అని, ఈ సౌండ్స్ అని, ఆ సౌండ్స్ అని రకరకాలుగా చెప్పుకుంటున్నాం మనం. కాని అక్షరబ్రహ్మ యోగము, శబ్దము యొక్క సృజనాత్మక శక్తి అని ఏదవుతే భగవద్గీతలో చెప్పబడి ఉన్నదో అది చాలా త్వరలో భూమి మీదకి రాబోతోంది, అవతరించబోతోంది అన్నది అనేకమంది యోగుల యొక్క భవిష్యత్ వాణి. దాని కొరకు నేను మిమ్మల్ని ఏమని కోరుతున్నాను అంటే, మీకు నచ్చినటువంటి గురునామం కాని, భగవన్నామం కాని నిరంతరమూ జపించుకోండి. ఆ నిరంతరం అనేది నిరంతరంగానే ఉండాలి. మళ్ళా అక్కడ ఆ నిరంతరం అనే విశేషణాన్ని తగ్గించకండి. కాని మొదటి రోజులో మనం ఆ స్థితికి వెళ్ళలేం కనుక, ఏదో ఒక టైమ్ పెట్టుకుని జపం చేయటానికి ప్రయత్నం చేయండి.

## అనపానసతి యోగము

ఇప్పుడు నేను చెప్పబోయే సాధనని బుద్ధుడు అనపానసతి యోగము అని అందించాడు. అది ఏమిటంటే రాత్రి మీరు పడుకునే ముందు ఆ రోజు మొత్తాన్ని ఒకసారి రివైండ్ (వెనక్కి చూసుకోవడం) చేసుకోండి. దీన్ని ఎలా చేసుకోవాలి అంటే మంచం మీద పడుకున్నాక సాధారణంగా మనం ఆఖర్న చేసే పని ఏమిటంటే బాత్రూమ్‌కి వెళ్ళి కాళ్ళు కడుక్కుంటాం. కాళ్ళు కడుక్కునే ముందు ఏదో టి.వి. ఆఫ్ చేశాం. టి.వి.లో చూసినదాంట్లో ఏదైనా చివరి దృశ్యం ఉంటే గుర్తు చేసుకోండి. అలాగ మీరు వెనక్కి చూసుకుంటూ (ఆరోజు మీరు పాల్గొన సంఘటనలు) ఆరోజు మీరు ప్రొద్దున నిద్ర లేచిన స్థితి వరకు గుర్తుచేసుకోవటానికి ప్రయత్నం చేయండి. ఇది ఇలా ఒక 6, 7 నెలలు చేసుకుంటే మీ పూర్వ జన్మలలోకి మీరు ప్రవేశిస్తారు. ఈ సాధన 5 నిముషాలు చేసుకున్నాక శ్వాసను గమనిస్తూ నిద్రలోకి వెళ్ళండి.

## సెప్టెంబరు నెలలో స్వర్ణయుగ సైనికులు



1. శ్రీ వి. వెంకటేశులు - అనంతపురం
2. శ్రీ వి. సుబ్బారావు - చీరాల
3. శ్రీమతి ఎ. శ్యామలాదేవి - విజయవాడ
4. శ్రీ ఐ. అవతారంరాజు - హైదరాబాద్
5. శ్రీమతి కె. లక్ష్మి - నిజాంపట్నం.



## 2000 సంవత్సరంలోగా ఆధ్యాత్మిక శక్తి ఆవిర్భావం

యుగయుగాలుగా ఏ రహస్యమైనటువంటి శక్తి ఈ జగత్తు అంతటిని ప్రేరేపణ చేస్తోందో అది ఈనాడు జడజగత్తులో భౌతిక విజ్ఞానంగా రూపొందింది. ఆ శక్తే. కాని భౌతిక విజ్ఞానంగా రూపొందినటువంటి ఆ శక్తిని మనం కాస్త అవగాహన చేసుకుంటే, ఆ శక్తి యొక్క ప్రభావాన్నే మనం ఈనాడు పరమాణు శక్తిగా చూస్తున్నాం. కాని ఈ పరమాణు శక్తిని ప్రేరేపించిన శక్తి దగ్గరికి మీరు వెళ్ళదల్చుకున్నప్పుడు ఎంత జాగ్రత్తగా, ఎంత అణకువగా ఆ శక్తి దగ్గరకి మీరు వెళ్ళాలో అర్థం చేసుకోండి.

2000 సంవత్సరం లోగా ఒక అద్భుతమైనటు వంటి ఆధ్యాత్మిక శక్తి యొక్క ఆవిర్భావము జరుగబోతోంది. అనేకమంది మహాత్ములు దాన్ని రకరకాలుగా వర్ణించారు. మేడమ్ బ్లావెట్స్కీ సీక్రెట్ డాక్ట్రిన్‌లో దాన్ని గుప్తవిద్య అని చెప్తుంది. ఈ గుప్తవిద్య యొక్క ప్రాకాట్యము ఈ 2000 సంవత్సరాలలోగా జరగాలి. ఈ 2000 సంవత్సరాలలోగా గుప్తవిద్య యొక్క ప్రాకాట్యము జరగాలి అంటే దానికి తగిన వాతావరణము ముందే ప్రకృతిలో ఏర్పడి ఉండాలి. దానికి తగిన వాతావరణం ఏర్పడి ఉన్నప్పుడు ఎవరి ద్వారా ఆ గుప్తవిద్య క్రిందికి దిగుతుందో, ఎవరి ద్వారా ఈ ఆధ్యాత్మికత యొక్క సమగ్రమైనటువంటి స్వరూపము మనుష్యులందరి చేత ఉపయోగించు కునేటట్లు చేస్తుందో, ఆ సామర్థ్యము ఎవరి ద్వారా వస్తుందో మనకి తెలీదు. కాని దానికి తగిన వాతావరణం ఎలా వస్తుంది అంటే ఈ చర్చల వల్ల వస్తుంది. ఒక అవతరణ యొక్క మూడ్‌లో, ఒక అవతరణ రాబోతోంది అనే మూడ్‌లో ఈ చర్చలు చేసుకోవడంవల్ల ఆ వాతావరణం వస్తుంది. అది మొదటి పాయింట్.

రెండవ పాయింట్ ఏం చెప్తుంది అంటే బ్లావెట్స్కీ "సీక్రెట్ డాక్ట్రిన్" పుస్తకంలో ఉందేమో అని మీరు అపోహపడుతున్నారు. సీక్రెట్ డాక్ట్రిన్ పుస్తకంలో లేదు. అదే అసలైన సీక్రెట్. సైన్సు పుస్తకాల్లోలేదు. బాహ్య జగత్తులో ఉన్నటువంటి ప్రాకృతిక నియమాలను మనం ఎలా ఉపయోగించుకోవచ్చో విజ్ఞానం (సైన్స్) చెప్తుంది. వాటిని ఉపయోగించుకుని ఫలితాలను పొందుతాం.

అలాగే ఆధ్యాత్మిక జగత్తులో గూడా కొన్ని నియమాలున్నాయి. ఆ నియమాలు పుస్తకాల్లో లేవు. శరీరమనే ప్రయోగశాలలో కనుక మీరు ఆ నియమాలను ఉపయోగించుకొని ఫలితాన్ని పొందగలుగుతే, అనేకసార్లు అదే ఫలితాన్ని గనక మనం పొందగలుగుతే వాటిని ప్రపంచానికి అందజేయవచ్చు.

-డా॥ యం. శ్రీరామకృష్ణ

Printed & Published by Editor **P. SITA RAMUDU**, Gayatri Building Constructions,
Dr. Subhadra Hospital Complex, Near Nataraj Theatre, **BHIMAVARAM**, W.G. Dist. Pin - 534 202.

# స్వర్ణయుగము

వైజ్ఞానిక ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి - 2 సెప్టెంబరు 1998 సంచిక - 8





మాష్టారు : డాక్టర్ ఎం. శ్రీరామకృష్ణ
M.Sc., Phd.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | నిత్య జీవితంలో గాయత్రీ మంత్రము | 4 |
| 2. | ధర్మో రక్షతి రక్షితః | 13 |
| 3. | భారతీయ ఆధ్యాత్మికతలో దేవాలయాల పాత్ర | 17 |
| 4. | ఈనాటి ప్రయోగం - రేపటి పరిణామాలు | 20 |
| 5. | ప్రకృతి శక్తి ముందు మనమెంత? | 22 |
| 6. | యోగవిద్య యొక్క లక్ష్యము - ప్రకృతిలో అభిన్న అంగంగా మారటం | 24 |


## పార్ట్‌టైమ్ జాబ్‌కి అభ్యర్థులు కావలెను

రెగ్యులర్ ఉద్యోగం చేస్తూ పార్టటైమ్ జాబ్ చేసేవాళ్ళు చాలా మంది ఉంటారు. కాలేజీలో లెక్చరర్‌గా ఉండొచ్చు, ఇంకోచోట ట్రైపిస్ట్‌గా ఉండొచ్చు. అలాగే ఈ ఆధ్యాత్మికతను కూడా మీరు 24 గంటలు చెసేయ్యక్కర్లేదు. పార్ట్‌టైమ్ జాబ్‌లాగ "నేను ఈ మూడుగంటలో, 4 గంటలో, 5 గంటలో నా మనస్సుని, నా బుద్ధిని, నా శరీరాన్ని గురువుకి సమర్పిస్తున్నాను." - ముందు ఆ నిర్ణయం తీసుకోండి. అంతకంటే తక్కువ కుదరదు. దానికంటే తక్కువతో మీకు పెద్ద లాభం రాదు. క్లాస్‌లో ఫస్ట్‌క్లాస్ అదీ రావాలి అంటే 3, 4 గంటలు చదవకుండా ఫస్ట్‌క్లాస్ ఎక్కడ్నుంచి వస్తుంది? అలాగే ఆధ్యాత్మిక జీవితంలో కూడ మీరు 3, 4 గంటలు రోజుకి శ్రమపడాలి.

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ, M.Sc., Ph.D.,

ఋషి సాంప్రదాయ అభిమానులకు, ఆధ్యాత్మిక సాధకులకు,
భవ్య సమాజాన్ని కోరుకుంటున్న వారికి పూజ్య గురుదేవులు
పండిత శ్రీరామశర్మ ఆచార్య మరియు మాస్టారు,
డా॥ ఎం. శ్రీరామకృష్ణగారి సందేశాలతో అందిస్తున్న
అమూల్య జ్ఞాన సంపద స్వర్ణయుగము.


### స్వర్ణయుగము చందా

6 నెలలకు - రూ. 60
(2 ప్రత్యేక పుస్తకాలతో)
సంవత్సరానికి - రూ.120
(4 ప్రత్యేక పుస్తకాలతో)

ఎమ్.ఓ. లేదా డి.డి. ద్వారా
పి.సీతారాముడు ☎ : 24650
గాయత్రీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్,
డా॥ సుభద్రా హాస్పిటల్ కాంప్లెక్స్,
నటరాజ్ థియేటర్ వద్ద,
భీమవరం - 534 202, ప.గో. జిల్లా.






## ఓం......... ఓం......... ఓం.........

గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మః తస్మై శ్రీ గురవే నమః

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్
యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవే నమః

ఆయాతు వరదాదేవి అక్షరే బ్రహ్మవాదిని
గాయత్రీం ఛందసాం మాతా బ్రహ్మయోనిర్నమోస్తుతే

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

# స్వర్ణయుగము

పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య అందిస్తున్న గాయత్రీ మంత్రము, మనము అనుకొంటున్న గాయత్రీ మంత్రము ఒకటి కాదు అని మాస్టారు పదే పదే చెప్తూ ఉంటారు. చిన్న పిల్లవాడి చేతిలోని బ్లేడు, జేబుదొంగ చేతిలోని బ్లేడు, బ్రెయిన్ సర్జన్ చేతిలోని బ్లేడు ఒకటే, బ్లేడు అదే. కాని చిన్న పిల్లవాడి బ్లేడు చేతిని కోసుకోవటానికి, జేబుదొంగ బ్లేడు జేబులు కత్తిరించటానికి, బ్రెయిన్ సర్జన్ బ్లేడు మెదడుకు ఆపరేషన్ చేయటానికి ఉపయోగపడతాయి. ఆ బ్రెయిన్ సర్జన్ చేతిలోని బ్లేడుగా గాయత్రీ మంత్రాన్ని ఉపయోగించుకోవాలని మాస్టారు చెప్తూ ఉంటారు. అందుకు అవసరమయిన అవగాహనని నిత్యజీవితంలో గాయత్రీ మంత్రము (గాయత్రీ స్మృతి) ఆర్టికల్ ద్వారా మనం పొందవచ్చు.

ధర్మం, అధర్మం అంటూ అనేస్తూ ఉంటాం. కాని అసలు ధర్మాన్నే మనం ఎందుకు పాటించాలి, అసలు ధర్మం అంటే ఏమిటి అనే విషయాన్ని మనం ధర్మో రక్షతి రక్షితః నుండి అర్థం చేసుకోవచ్చు.

భారతీయ ఆధ్యాత్మికతలో దేవాలయాలు నిర్వహించాల్సిన పాత్ర, అనంత ప్రకృతి యొక్క శక్తి సామర్థ్యాల ముందు మానవుని అస్తిత్వం, అల్పులం అయినప్పటికీ యోగవిద్య ద్వారా ప్రకృతిలో అభిన్న అంగంగా ఎలా మారవచ్చును అనే విషయాల్ని ఈ సంచికలో ఉన్నస్తున్న వ్యాసాల ద్వారా అర్థం చేసుకోవచ్చును.

ఈ సంచికలో ఉన్నస్తున్న మొత్తం ఆర్టికల్స్ వైజ్ఞానిక దృష్టికోణంతో ఉన్న ఆధ్యాత్మిక విషయాలు కావటం వలన పరిజనులు వాటిని విశ్లేషనాత్మకంగా పరిశీలించి పూర్తి లాభాన్ని పొందవలసినదిగా కోరుచున్నాము.

- జై మహాకాల్ జై జై మహాకాల్

# నిత్య జీవితంలో గాయత్రీ మంత్రము

## గాయత్రీ స్మృతి

అన్ని వేదాలకు మూలమైన కల్పవృక్షము వంటి ఈ గాయత్రీ మంత్రమును అత్యంత ప్రతిభా సంపన్నులయిన ఋషుల వారసత్వముగా మనము పొందినప్పటికి, ఉపయోగించుకోవటం చేతకాక రత్నగర్భ" అని పేరొందిన భారతదేశాన్ని అత్యంత హీనమైన స్థితికి మనమే తెచ్చుకొన్నాము. మంత్రశక్తి సాధకునికి అపారమయిన సంపదను మనోవాక్కాయకర్మలతో ప్రతీతమైన తపస్సు ద్వారానే అందిస్తుంది. అతి కొందరలో, భక్తి శ్రద్ధలు లేని మనస్సుతో చిన్నపూజగా మాత్రమే మిగిలి, మంత్ర విశిష్టత తెలియని వ్యక్తులు, ఈ మంత్ర ప్రభావాన్ని ఏ విధంగాను పొందజాలక నిరాశాజన్య మనస్సుతో మంత్రశక్తినే శంకిస్తూ, దీనివల్ల పొందే లాభాలకు దూరమవుతున్నారు.

గాయత్రీ మంత్ర సాధన ఎటువంటి మానసికస్థితిలో జరుపుకోవాలో, 24 గంటలు గాయత్రీ సాధకుని స్మృతిలో అనవరతంగా ఏది మెలుగుతూ ఉండాలో ఋషులు అందించిన గాయత్రీ స్మృతి తెలుపుతుంది. ఆచరణలో లేని జ్ఞానము పాపమని చెప్తారు. ఆ విధంగానే సద్బుద్ధిదాయకమయిన గాయత్రీ మంత్రమును జపిస్తున్నామని చెప్పకునే వారిలో లేశమాత్రమయినా ఆ సద్బుద్ధి ప్రభావము కనిపించక పోవటం శోచనీయము.

గురుదేవులయిన వేదమూర్తి తపోనిష్ఠ పండిత శ్రీరామశర్మ ఆచార్య అఖండ దీప సమ్ముఖాన, గో సంస్కారిత ఆహారాన్ని స్వీకరిస్తూ 24 సంవత్సరాలు సంవత్సరానికి ఒక గాయత్రీ మహాపురశ్చరణ చేస్తూ గాయత్రీ మంత్రసాధన వల్ల గాయత్రీ సిద్ధి పొంది, హరిద్వార్‌లో గాయత్రీ తీర్థము" స్థాపించారు. యుగప్రష్ఠ గాయత్రీని సర్వమానవాళికి అందిస్తూ రెండు వేలకు పైగా ఆచరణ యోగ్యమయిన, నేటి విషమ పరిస్థితులకు సమాధానాలు తెలిపే అనేక గ్రంథాలు వ్రాసినారు. వాటిలో ఒకటయిన గాయత్రీ స్మృతి మీద వారు వ్రాసిన వివరణ అమూల్యమయినది. సాధకులు దీనిని హృదయాధ్యయనం చేసి, సత్ఫలితాలు పొందుతారని ఆశిస్తున్నాము.

– డా॥ ఎం. శ్రీరామకృష్ణ, M.Sc., Ph.D.,



**ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్**

## ఓం భూర్భువః స్వః

*భూః భువః స్వః ఇవి మూడు లోకములు. ఈ మూడు లోకములలోను ఓం అనే బ్రహ్మ వ్యాపించియున్నాడు. ఏ బుద్ధిమంతుడు అది బ్రహ్మమని తెలుసుకుంటాడో అతడు వాస్తవముగా జ్ఞానియే.*

పరమాత్మ యొక్క వైదిక సంజ్ఞ 'ఓం'.

ఈ ఓంకారము మూడు లోకములందును వ్యాపించి యున్నది. భూః అంటే పృథ్వి, భువః అంటే పాతాళము, స్వః అంటే స్వర్గము. భూః అంటే శరీరము, భువః అంటే సంసారము (ప్రపంచము), స్వః అంటే ఆత్మ. ఈ మూడు భగవంతుడి యొక్క క్రీడా స్థలములు. ఈ మూడు ప్రదేశముల సమస్త బ్రహ్మాండమును భగవానుని విరాడ్రూపముగ తెలుసుకొని, అట్టి ఆధ్యాత్మిక ఉన్నత భూమికను పొందటానికి ప్రయత్నం చేయాలి. అటువంటి విరాడ్రూపమునే గీతలోని ఏకాదశోధ్యాయములో శ్రీకృష్ణుడు అర్జునుడికి విశ్వరూపముగా చూపిస్తాడు.

**పరమాత్మను సర్వత్ర, సర్వ వ్యాపకునిగ, సర్వేశ్వరునిగ, సర్వాత్మగ తిలకించిన మానవుడు మాయ, మోహము, మమత, సంకీర్ణత, ఔదార్యము లేకపోవుట, చెడు తలంపులు మొదలైన చెడు సంస్కారాలను అగ్నిలో భస్మీపటలము చేస్తాడు. నిరంతరము పరమాత్మ యొక్క దర్శనం చేయటం వలన పరమానంద సుఖంలో ఓలలాడుతూ ఉంటాడు. ఓం భూర్భువః స్వః" అనే అక్షరములలోని తత్త్వజ్ఞానము తెలుసుకున్న వాడు బ్రహ్మజ్ఞానియై జీవన్ముక్తుడు అవుతాడు.**

### 1.తత్ - బ్రాహ్మణత్వము

*తత్త్వదర్శి విద్వాంసుడునైన బ్రాహ్మణుడు తన తపస్సుద్వారా, సంసారమందలి అజ్ఞానము వల్ల ఉత్పన్నమైన అంధకారమును తొలగించుకొనవచ్చును.*

భగవంతుడు ఎవరిని తత్త్వదర్శిగా, విద్వాంసునిగ చేసే ఏర్పాట్లు, ప్రేరణ యిచ్చాడో, ఆ బ్రాహ్మణులు తమ బాధ్యతను తెలుసుకోవలసి ఉంటుంది. జీవితము యొక్క ఉద్దేశ్యము, ఆనందము, సాఫల్యత పొందు విద్య తెలిసినవారే బ్రాహ్మణులు. బ్రాహ్మణత్వము విశ్వములో అన్నిటికన్న మిన్నయైన సంపద. ఏ శరీరం తపస్సుచేత పవిత్రమో, తపస్సుతో సంయమముతో, త్యాగముయొక్క అగ్నిలో తపించబడి శరీరమనే పేటిక గట్టిగా భద్రపరచబడినదో అందులోనే బ్రాహ్మణత్వం నిలిచి ఉంటుంది. అవిద్య అనే అంధకారంలో దారితప్పి తిరుగుతున్న ప్రజలకు నిజమైన బ్రాహ్మణుడు తన సద్జ్ఞాన సంపదను ఇవ్వకుండా ఉండలేడు.

**గాయత్రీ మంత్రంలోని మొదటి శబ్దము తత్" బ్రాహ్మణత్వం యొక్క ఈ గొప్ప బాధ్యతను చూపిస్తుంది. తత్త్వదర్శనము, విద్య, తపస్సు ఎంత ప్రమాణంలో ఉంటుందో వ్యక్తి యొక్క బ్రాహ్మణత్వం అంత ప్రమాణం కలిగి ఉంటుంది. ఈ బ్రాహ్మణత్వము ఏ వర్ణము, కులము, వంశములకు చెందిన మనుష్యుల్లో ఉంటుందో వారు అజ్ఞానాంధకారాన్ని దూరం చేయటానికి ఎంత కృషి చేయగలుగుతారో అంత చేయవలసి ఉంటుంది.**

### 2.స - క్షాత్రము

*శక్తిమంతుడైన వీరుడు ప్రపంచమును రక్షించుటకుగాను క్షత్రియుడై అన్యాయము వలన, అశక్తత వలన కలిగిన ఆపదలను నశింప చేయవలెను.*

జనబలం, శరీరబలం, బుద్ధిబలం, సత్తాశక్తి, పదవి, శాసనగౌరవం, గొప్పదనం, సంఘటన (organisation), తేజస్సు, పురుషార్థము, చాతుర్యం, సాధన, సాహసం, శౌర్యం అనేవి క్షత్రియుల లక్షణాలు. ఈ లక్షణాల పరిమితిని బట్టి అతనిలోని క్షత్రియత్వాన్ని కొలవాలి.

**బాధితుల్ని, బలహీనుల్ని చేయిపట్టి లేవదీసి సహాయం చేసి, వారిని సతాయించే దుష్టులకు బుద్ధి చెప్పటానికి తన శక్తిని వినియోగించాలని గాయత్రీ మంత్రంలోని స" అనే శబ్దం వివరిస్తుంది. చెడును ఎదుర్కొనటానికి, మంచిని పెంచటానికి భగవంతుడు మనకు శక్తిని ప్రసాదించాడు. దానిని సద్వినియోగం చేసుకోవాలి.**

### 3. వి - ధనము

*ధనము యొక్క శక్తిద్వారా తనలోని లోటుపాట్లను పూరించుకోవటానికి ప్రయత్నించాలి. ధనము యొక్క శక్తితో అహంకారము, ఉద్దండత ప్రదర్శించ వద్దు.*

విద్య, బలం లాగ ధనం కూడ ఒక మహత్వపూర్ణశక్తి. తన యొక్క,

ఇతరుల యొక్క ఉచితమైన అవసరాలను తీర్చుకోవటానికి మాత్రమే ధనాన్ని సంపాదించాలి. కొందరు వ్యక్తులు ధనం కూడబెట్టడమే పరమావధిగా భావిస్తారు. గొప్ప ధనవంతుడు కావటమే ప్రతిష్టగా భావిస్తారు. ఎక్కువ ఖరీదైన వస్తువులు ఉపయోగించటం, ఎక్కువగా ఖర్చు పెట్టటం, అధిక భోగాలు, అధిక విలాసాలు, జీవన సఫలతకు చిహ్నంగా భావిస్తారు. అందువల్ల ధనం ఎలాగయినా సరే సంపాదించాలన్న కాంక్ష పెరుగుతుంది. దీని కోసం ధర్మాధర్మాలను ఉచితానుచితాలను వదిలేస్తాడు. ఈ విధంగా ధన సంపాదనతో తన్మయుడై పోయి ఆరోగ్యము, మానసోల్లాసము, స్వాధ్యాయము, ఆత్మోన్నతి, లోకసేవ, ఈశ్వరారాధనము మొదలైన ప్రయోజనకరమైన మార్గాలవైపు దృష్టి పెట్టడు.

**మన వాస్తవికమైన అవసరాలను తీర్చుకోవటానికి ధనాన్ని కోరటం సమంజసమే. సరియైన ప్రయత్నం, పరిశ్రమతో ధన సంపాదన చేయమని గాయత్రీ మంత్రమందలి ఖ' అనే శబ్దం సంకేతాన్నిస్తుంది.**

## 4. తుః - పరిశ్రమ

*మంచుపడుతున్నప్పుడు కూడా ప్రయత్నం చెయ్యడమనేది ఆత్మయొక్క ధర్మం. శ్రమ యొక్క మహిమ, ప్రతిష్ఠ అపారమైనవని ఇక్కడ చెప్పబడుతున్నది.*

పరిశ్రమ, ప్రయత్నం, కర్తవ్యం ఈ మూడూ మానవుడికి గౌరవాన్ని, వైభవాన్ని ప్రాప్తింపజేస్తాయి. సోమరి, అంతా తలవ్రాత అనుకునేవాడు, పనిచేయనివాడు, సంఘర్షణకు భయపడేవాడు, లౌక్యం తెలియనివాడు ఎల్లప్పుడూ అవజయాన్ని పొందుతూ ఉంటాడు. కష్టాలనుండి విజయాన్ని పొందదలచినవాడు, ఆనందమయ జీవనము యొక్క రసాస్వాదన చేయదలచినవాడు, ఈ గాయత్రీ మంత్రములోని "తు" అక్షరాన్ని ఉపదేశం పొందాలి.

**పరిశ్రమ చెయ్యి. కర్తవ్యపథంలో తలెత్తి అడుగువేయి. పురుషార్థం యొక్క మహిమ అపారమైనది. పురుషార్థం కలవాడే పురుషుడు" అని ఈ తు" శబ్దం ఉపదేశిస్తుంది.**

## 5. వ - స్త్రీల ఉన్నతి

*మనుష్యులను తయారుచేయడానికి స్త్రీకన్న వేరెవరున్నారు? మనుష్యులను నిర్మించడం, స్త్రీ యొక్క రచనాశక్తి మహత్యమేనని తెలుసుకోవాలి.*

నారి వల్లనే నరుడు ఉత్పన్నమవుతాడు. బాలకుని మొదటి గురువు వాని తల్లియే. తండ్రి పాత్ర ఒక బిందువు వంటిది మాత్రమే. బాలకుని అంగ ప్రత్యంగాలన్నీ తల్లి రక్తమాంసాలతో ఏర్పడినవి మాత్రమే. తల్లి రక్తంలో ఎటువంటి స్థిరత్వము, ప్రతిభ, ఆలోచనలు ఉంటాయో వాటిని బట్టి బాలకుని శరీరము, మేధస్సు, స్వభావం ఏర్పడతాయి.

**గాయత్రీ మంత్రంలోని వ" అక్షరం తెలిపేదేమంటే మనుష్యజాతి తమ ఉన్నతిని కోరుకుంటే ముందు స్త్రీలలో శారీరక, బౌద్ధిక, సామాజిక, ఆర్థిక రంగాల్లో పాటవాన్ని పెంపొందించాలి. అప్పుడే సమాజంలో బలము, తెలివితేటలు, సమృద్ధి, సద్బుద్ధి, సద్గుణములు, మహనీయత మొదలైన సంస్కారాలు వికసిస్తాయి. స్త్రీలను వెనుకబడేటట్లు చేయడం తమ పాదాలమీద తాము నిప్పులు పోసుకున్నట్లే.**

## 6. రే -స్త్రీల గౌరవం

*సజ్జన పురుషులు ఎల్లప్పుడు నర్మదానదివలె నిర్మలమైన స్త్రీలను పూజించాలి. స్త్రీలను ఈ ప్రపంచంలో సాక్షాత్తు లక్ష్మీదేవిగా విద్వాంసులు గౌరవించారు.*

స్త్రీ లక్ష్మి యొక్క అవతారము. ఎక్కడ స్త్రీ మంచి లక్షణములు కలిగి బుద్ధిమతియై, సహయోగినిగా ఉంటుందో అక్కడ దారిద్ర్యంతో తలమునకలవుతున్నా, సంపన్నులకన్న అధికంగా ఆనందం వెల్లివిరుస్తుంది.

**వైధవ్యం, ఎవరికో మృత్యువు సంభవించడం లాంటి దుర్ఘటనలు కలిగినప్పుడు అవి అప్పుడే అడుగుపెట్టిన నవ వధువు వల్ల కలిగాయని భావించడం చాలా అనుచితం. అవి జరగవలసి ఉండబట్టే జరుగుతాయి. స్త్రీ లక్ష్మి యొక్క అవతారం కాబట్టి ఆమె ఎల్లప్పుడు కళ్యాణకారిణిగా, మంగళమయిగా నిలిచి ఉంటుంది. గాయత్రీ మంత్రంలోని రే' అనే అక్షరం నారీ సమానత యొక్క అభివృద్ధిని కాంక్షిస్తుంది. అందువల్ల ప్రజలకు మంగళమయ వరదానము ప్రాప్తిస్తుంది.**

## 7. "ణ్యం" - ప్రకృతి అనుసరణ

*ఏ మనుష్యుడు ప్రకృతియొక్క ఆజ్ఞానుసారము అడుగులు వేస్తాడో ఆ మనుష్యుడు ఆరోగ్యవంతుడై నిశ్చయంగా రోగాలనుండి విముక్తుడు కాగలుగుతాడు.*

ప్రకృతి ఆదేశానుసారంగా నడవడం, ప్రకృతికి అనుగుణంగా ఆహార విహారాలు, ప్రకృతిననుసరించి జీవించడం మన ఆరోగ్యాన్ని పెంపొందించు కోవటానికి రాజ మార్గాలు.



**ప్రాకృతిక జీవనం గడపడం వల్ల పోగొట్టుకున్న ఆరోగ్యాన్ని తిరిగి పొందటం, పొందిన ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుకోవటం చాలా తేలిక. గాయత్రీ యందలి ణ్యం" అనే అక్షరం ఈ ఉపదేశాన్ని ఇస్తుంది.**

## 8. భ - శాంతి, సామరస్యాలు

*మానసిక ఉత్తేజాలను విడిచిపెట్టు. సర్వకాల సర్వావస్థలలోనూ మనస్సును శాంతితోను, సామరస్యంతోనూ నింపు.*

విపత్కర పరిస్థితులలో మానవుడు చింత, శోకము, నిరాశ, భయము, గాభరా, కోపము మొదలైన విషాదాత్మక ఆవేశాలకు లోనవుతాడు. సంపద పెరిగినకొద్దీ అహంకారము, మదము, మాత్సర్యము, అతి సంతోషము, అమర్యాద, నాస్తికత, భోగలాలస, ఈర్ష్యాద్వేషాలు మొదలైన విధ్వంసక ఉత్తేజాలకు లోనవుతాడు. అంధుడువలె ప్రవర్తిస్తాడు. అతడు ఆరోగ్యంగా కన్పించినప్పటికి అతని అంతరంగస్థితి పిచ్చి పిల్లవానివలె, బాలునివలె, ఉన్మత్తునివలె ఉంటుంది. వీటివల్ల మానవుడికి విపత్తు, భయం, అనిష్టం, అనర్థం సంభవిస్తాయి.

**గాయత్రీ మంత్రములోని భ" శబ్దం మానవులను ఆవేశాలకు లోనుకావద్దని హెచ్చరిస్తుంది. వివేకము, శాంతి, నిలకడలతో పనిచేయాలి. క్షణక్షణానికి రంగులు మారినట్లు మారుతున్న పరిస్థితులవల్ల మానసికశాంతిని పోగొట్టుకోకూడదు. మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవాలి. చిత్తాన్ని శాంతితో నింపాలి. ఆవేశాలకు లోనుగాకుండా వివేకంతో ముందు చూపుతో ఆలోచనలను, ప్రణాళికలను రూపొందించుకోవాలి.**

## 9.గో - సహనము, సమయస్ఫూర్తి

*మన మనోభావాలను గోప్యంగా ఉంచుకోరాదు. సహనాన్ని కోల్పోకూడదు. ఇతరుల స్థితిననుసరించి వారిపట్ల ప్రవర్తించాలి.*

మనస్సులోని భావాలను దాచుకోవడం అనేది మోసము, కపటము మాత్రమే కాదు, పాపం కూడ. లోపల ఒకటి బయట ఒకటి ఉండకూడదు. కల్లాకపటం లేనిది పాపనివృత్తికి రాజమార్గం వంటిది. ఎవరి ఆలోచనలను అనుసరించి వారు ప్రవర్తిస్తారు. అందువల్ల సంఘర్షణ దూరం చేయాలి. భేదభావాలను సర్దుకుపోవడం నేర్చుకోవాలి.

**ప్రపంచంలో ఎన్నో రకాల మనుష్యులుంటారు. మూర్ఖులు-విద్వాంసులు, రోగులు-ఆరోగ్యవంతులు, పాపులు-పుణ్యవంతులు, పిరికివారు-వీరులు, కటువుగా మాట్లాడేవారు-వినయంగా మాట్లాడేవారు, చోరులు-గౌరవనీయులు, నిందితులు-ఆదరం పొందదగిన వారు, స్వధర్మంలో మెలగేవారు-ఇతర ధర్మాలను వరించేవారు, నీరసులు-సరసులు, భోగులు-త్యాగులు మొదలైన పరస్పర వ్యతిరేకమైన లక్షణాలు కలిగి వుంటారు. వారి లక్షణాల ననుసరించి వారితో మాట్లాడాలి, వ్యవహరించాలి, సహవాసం చేయాలి. వారికి తగిన సలహా సహకారాలనంద జేయాలి. అందరితో ఒకే రకంగా ప్రవర్తించటం కూడదు. అందరూ ఒకే మార్గంలో పయనించటం సాధ్యం కాదని మనకు గో" అనే అక్షరం వివరిస్తుంది.**

## 10. దే - ఇంద్రియ సంయమనము

*మనుష్యుడు తన ఇంద్రియాలన్నింటిని తన వశంలో ఉంచుకోవాలి. లేకపోతే ఇంద్రియాలు మనుష్యుడ్ని తినేస్తాయి.*

ఏ ఇంద్రియంతోను భోగాలను అనుభవించటం పాపం కాదు. ఆకలి, దాహము తీర్చకపోతే ఏ విధంగా శరీరం కృశించిపోతుందో అదే విధంగా సూక్ష్మ శరీరం యొక్క కోరికల్ని ఉచితరీతిలో తీర్చకపోతే అనేక మానసిక రోగాలు తలెత్తుతాయి. కాని ఇంద్రియ భోగాలను విచ్చల విడిగా అనుభవించడం మంచిది కాదు. ఈ రోజుల్లో మానవజాతిలో అధికభాగం ఇంద్రియాలకు గులాములు. వాసనలను అదుపులో ఉంచకపోతే ఇంద్రియాలు వాటి యజమానినే తినేస్తాయి.

**గాయత్రీలోని దే" అనే అక్షరము ఆత్మ నియంత్రణను ఉపదేశిస్తుంది. ఇంద్రియాలు మన వశంలో ఉండాలి. నిగ్రహింపబడిన ఇంద్రియాలు మంచి మిత్రులు. వశంలోలేని ఇంద్రియాలు శత్రువులు.**

## 11. "వ" - పవిత్రత

*మానవుడు లోపల బయట కూడ పవిత్రంగా ఉండాలి. ఎందుకంటే పవిత్రతలోనే ప్రసన్నత ఉంటుంది.*

పవిత్రత! ఆహా ఎంతటి చల్లని, శాంతినిచ్చే, చిత్తానికి ప్రసన్నత నందించే శబ్దం! పరిశుభ్రత, నిరాడంబర అలంకరణలతో కూడిన వ్యవస్థ పవిత్రతగా పిలువబడుతుంది. ఆలస్యము, దరిద్రము, పాపము, పతనము ఎక్కడ ఉంటే అక్కడ మాలిన్యం ఉంటుంది. మనస్సులో, శరీరంలో, వస్త్రాలలో గంట గంటకి మురికి ఏర్పడుతుంది. నిరంతరం జీర్ణమయ్యే లక్షణాలు కనిపిస్తాయి. ఆ మలినాన్ని మాటిమాటికి కడిగివేసే ప్రయత్నం చేయకపోతే శుభ్రంగా ఉండటం అనేది కల్పనగానే మిగులుతుంది.

**గాయత్రీ మంత్రం యొక్క వ" అక్షరం స్వచ్ఛతను సూచిస్తుంది.**

స్వచ్ఛమైన శరీరం, వస్త్రాలు, ఇల్లు, సామానులు, స్వచ్ఛమైన జీవితం, ఆలోచనలు, స్వచ్ఛతగల వ్యవహారం మొదలైన వాటితో మూర్తీభవించిన మానవుడు ఏ రంగంలో అయినా అభివృద్ధి సాధిస్తాడు.

## 12. స్వ - పరమార్థము

*ఇతరులకు ప్రయోజనం కలిగించటాన్ని పరమార్థమని పెద్దలు చెప్తారు. తెలివైన వాళ్ళు ఇతరులకు ఆనందాన్ని కలిగించటం వల్ల తమ కష్టాలు పోగొట్టుకుంటారు.*

లోకవ్యవహారానికి మూడు మార్గాలున్నాయి.

1. అర్థము : ఇందులో ఇరుపక్షాలవారు సమానంగా ఇచ్చి పుచ్చుకోవటాలు జరుగుతాయి. ఇది మన నిత్యకర్మ. ఇది లేకుండా జీవనం గడవదు.

2. స్వార్థం : ఇతరులకు నష్టం కలిగించి తమ లాభం చూసుకోవటం. ఇది పాపమూలికమైనది. దీన్ని విడిచిపెట్టాలి.

3. పరమార్థం : తమకైనా హాని కలిగించుకుని ఇతరులకి లాభం కలిగించటం. దీని వల్ల మనకు త్యాగం, ఉదారత అలవాటవుతుంది. దీనివల్ల ఇతరులు లాభపడి దానికి బదులుగా ప్రత్యుపకారం చేసి, కృతజ్ఞులై ఉంటారు.

**గాయత్రీ మంత్రంలోని స్వ" అక్షరం పరమార్థం కొరకు ప్రేరణ ఇస్తుంది. ప్రతిమనిషి ధనం సంపాదిస్తూనే త్యాగాన్ని అవలంభించి, స్వార్థాన్ని విడిచి పెట్టాలి. పొట్ట నింపుకోవటమనేది పశువులు, పక్షులు కూడా చేస్తాయి. కానీ దానివల్ల ఇతరులకు ప్రయోజనం చేకూర్చటమే ప్రశంసనీయం.**

## 13. ధీ - 8 దిశల ఉన్నతి

*ధీరుడైన పురుషునికి ఒకే విధమైన ఉన్నతివల్ల తృప్తి కలగకూడదు. మనిషికి జీవనం యొక్క అన్ని దిశలలో ఉన్నతి లభించాలి.*

కేవలం ఒకే దిశలో ఉన్నతి కోసం ప్రయత్నించి మిగతా దిశలను ఉపేక్షించటం మంచిది కాదు. తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం, ఈశాన్యం, వాయువ్యం, నైరుతి, ఆగ్నేయాలనే ఎనిమిది దిక్కులున్నట్లే, జీవితానికి 8 దిశలు, బలాలు ఉన్నాయి. అవి (1)ఆరోగ్యబలం (2)విద్యాబలం (3)ధనబలం (4)మిత్రబలం (5)ప్రతిష్ఠాబలం (6)చతురతా బలం (7)సాహసబలం (8)ఆత్మబలం. ఈ ఎనిమిదింటిని ఒకేచోట సంచయనం చేయాలి.

**గాయత్రీ మంత్రం యొక్క ధీ" శబ్దం మనకు తెలిపేదేమంటే 8 బలాలను పెంచుకో, 8 మూలలను మెలకువగా ఉంచుకో, 8 చేతుల దుర్గాదేవిని ఉపాసనచేయి, 8 దిశలను రక్షించు. అప్పుడే అన్ని అంగాల ఉన్నతి జరుగుతుంది. ఆరోగ్యకరమైన ఒకే అంగాన్ని బలంగా ఉంచుకొని మిగతావాటిని దుర్బలంగా ఉంచటం బుద్ధిమంతుల లక్షణం కాదు.**

## 14. "మ" - న్యాయ, నియమాల పాలన

*పరమాత్మ న్యాయపూర్ణమైన నియమాలను అర్థం చేసుకొని వాని సత్తా స్వీకరిస్తూ ఆ పరమాత్మని ఉపాసన చేయాలి.*

పరమాత్ముని నియమాలు న్యాయమైనవి. సృష్టిలో అతని ప్రధానమైన పనులు రెండే రెండు. (1)ప్రపంచాన్ని నియమబద్ధంగా ఉంచటం (2) పనులకు తగిన ఫలితాన్ని ఇవ్వటం. పరమాత్మ పూజా, ఉపాసనకు ఎన్నో సాధనలు, కర్మకాండలు ఉన్నాయి. వాటి ఉద్దేశ్యం సాధకుడికి భగవంతుడి ఉనికి, సర్వజ్ఞత, సర్వవ్యాపకతలపైన నమ్మకాన్ని కలిగించటమే. ఈ విశ్వాసం ఎంత దృఢంగా ఉంటే, అంతగా భగవంతుని నియమాలు, న్యాయాల స్మరణ ఉంటుంది. ఈ విశ్వాసమే సన్మార్గంలో నడిచేవారి ప్రేరణకు కారణం అవుతుంది. సోమరితనం నుంచి చెడ్డపనుల నుంచి ఎంతగా తప్పుకుంటాడో, అంతగా అతను భగవంతుని భక్తుడవుతాడు.

**గాయత్రీ మంత్రం యొక్క మ" అక్షరం ఈశ్వరోపాసనలోని రహస్యాన్ని స్పష్టం చేస్తుంది. ఈశ్వరుని నియమాలను, న్యాయాలను ధ్యానంలో ఉంచుకొని మంచిమార్గంలో నడవాలని చెప్తుంది.**

## 15. హి - హితాన్ని అనుసరించి పరంపరల మార్పు

*హితకారి జ్ఞానకేంద్రాన్ని అర్థం చేసుకొని స్వతంత్రంగా ఆలోచించాలి. ఎవ్వడూ ఇతరులను గుడ్డిగా అనుసరించరాదు.*

దేశం, కాలం, పాత్ర, అధికారం, పరిస్థితుల్ని అనుసరించి మానవ జాతి సౌకర్యం కోసం వివిధ రకాలైన నియమాలు, ధర్మాదేశాలు, చట్టాలు మరియు ఆచారాలు నిర్మించటం జరుగుతుంది. మనుష్యజాతి మనుగడ కోసం అవి ఏర్పడ్డాయి. ప్రపంచంలో ఆదికాలం నుంచి అనేకమైన పరివర్తనలు జరుగుతున్నాయి. అనేక రివాజులు ఈ కాలానికి సరిపోయేవి కావు. పరంపర, మోహం కారణంగా వాటిని గుడ్డిగా అనుసరించి తీరాలని అనుకోవటం మంచిది కాదు.



**గాయత్రీ మంత్రం యొక్క హి" అక్షరం మనుష్య సమాజం యొక్క హితం దృష్టిలో ఉంచుకొని దేశం, కాలం మరియు వివేకాలను అనుసరించి ఆచారాలను, పరంపరలను మార్చమని చెప్తుంది. ప్రస్తుతం హిందూ సమాజంలోని లెక్కలేనన్ని ఆచారాలను మార్చవలసి ఉంది.**

## 16. "ధి" - లక్ష్యంపై ధ్యానం

*మనస్సులో మృత్యువు యొక్క ధ్యానం ఉంచాలి. జీవితమర్మాన్ని తెలుసుకోవాలి. తను లక్ష్యంవైపు నిరంతరం నడవాలి. అనగా నిరంతరం నీ లక్ష్యంపై ధ్యానం ఉంచాలని అర్థం.*

జీవితం మరియు మృత్యువుయొక్క రహస్యాన్ని వివేకంతో గంభీరతతో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. జీవితం ఒక నాటకం, మృత్యువుదాని తెరదించటం. ఆ జీవితాన్ని ఇతరులు ప్రశంసించే విధంగా, వారికి ఆనందం కలిగించే విధంగా మలచుకోవాలి. ఏ సమయంలో మృత్యువు మనముందు వుంటుందో తెలియదు. అందువల్ల ఇప్పుడున్న సమయాన్ని అతి మంచి పనులకు వినియోగించాలి. మృత్యువు జీవితానికి చివరి అతిథి. దానికి స్వాగతం చెప్పటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి. మన సంసిద్ధత ఎట్లా ఉండాలంటే, దానితో వెళ్ళటానికి మనకి లోటు ఏమీ కనిపించకూడదు.

**గాయత్రీ మంత్రంలోని ధి' అక్షరం జీవితం మరియు మృత్యువు యొక్క సత్యాలను తెలుపుతుంది. జీవితాన్ని ఎలా తయారు చేసుకోవాలంటే మృత్యువు వచ్చినప్పుడు పశ్చాత్తాప పడరాదు. వర్తమానంలో భవిష్యత్తును ఉత్తమంగా తయారు చేసుకునే ప్రయత్నశీలురు మృత్యువు, జీవితం యొక్క రహస్యాలను బాగా తెలుసుకోగలరు.**

## 17. "యో" - ధర్మాచరణ

*ఏ ధర్మమైతే ప్రపంచానికి ఆధారమో, ఆ ధర్మాన్ని ఆచరణలోనికి తీసుకురావాలి. దానిని ఎగతాళి చెయ్యకు. అది నీ మార్గానికి ఒకే ఒక అద్వితీయమైన సహాయకారి.*

చెడ్డపనులు కూడా మంచిని అడ్డం పెట్టుకుని చేయబడతాయి. ఇందువల్ల అర్థమయ్యేదేమంటే దుష్టులు కూడా ధర్మాన్ని ఆశ్రయించి అధర్మం చేయగలిగేటంతటి పటిష్ఠమైనది ధర్మమని. అలాంటి దృఢమైన ఆధారాన్నే మనం అవలంబించాలి. చాలా మంది ధర్మమంటే కర్మకాండ, పూజాపాఠం, తీర్థవ్రతాలు, దానాలు మొదలైన వాటికి సంబంధించిన విషయంగా అనుకుంటారు. కొంత సమయం వీటిలో గడిపి మిగతా సమయం నైతిక, అనైతిక కార్యాలు చేయవచ్చని అనుకుంటారు. ఇది భ్రాంతి మాత్రమే.

**గాయత్రీ మంత్రంలోని యో" అక్షరం చెప్పేది ఏమంటే, ధర్మాన్ని ఎగతాళి చేయకు. దానిని ఆడంబరంగా ఆచరించకు. అంటే దాన్ని జీవితంలోకి చొచ్చుకుపోయేలా చేయాలి. ఏది చేసినా, ఏది ఆలోచించినా అది ధర్మానికి అనుకూలంగా ఉండాలి. రక్షింపబడిన ధర్మం మనను రక్షిస్తుంది. ధర్మాన్ని చంపినవాడిని ధర్మం చంపుతుంది." అని శాస్త్రాలలో చెప్పబడింది. ఈ సత్యాన్ని గుర్తుంచుకొని మన జీవనంలో ధర్మాన్నే పూర్తిగా ఆచరించాలి.**

## 18. యో - వ్యసనాల విసర్జన

*వ్యసనాలనుంచి యోజనమంత దూరంలో ఉండాలి. అంటే వ్యసనాల నుంచి రక్షింపబడాలి. ఎందుకంటే అవి మనుష్యులకు శత్రువులు. ఈ వ్యసనాలన్నీ సమయం చూసి మనుష్యులను చంపివేస్తాయి.*

వ్యసనం మనిషికి ప్రాణాపాయమైన శత్రువు. మాదక ద్రవ్యాలు వ్యసనాలలో ప్రధానమైనవి. పొగాకు, గంజాయి, భంగు, సారాయి మొదలైన మత్తుపదార్థాలు ఒక దానిని మించి ఒకటి హానికరమైనవి. వీటివల్ల క్షణికమైన ఉత్తేజం కలిగినప్పటికి జీవనశక్తి క్షీణిస్తుంది. మత్తుపదార్థాలే కాక ఇంకా శరీరానికి, మనస్సుకి హాని కలిగించే వ్యసనాలు ఉన్నాయి. సినిమా, వ్యభిచారం, కోడిపందాలు, గుర్రపుపందాలు మొదలైన వాటిని ఆనందం అనుకొని వాటిపై ధనం సమయం అన్నింటినీ వృథా చేసుకుంటున్నారు.

**గాయత్రీ మంత్రం యొక్క యో" అక్షరం వ్యసనాలను దూరం చేసుకోవాలని ఆదేశమిస్తుంది. ఎందుకంటే ఇవి శరీరాన్ని, మనస్సుని నాశనం చేస్తాయి. వ్యసనపరుని పనులు నీచమార్గాన పడతాయి.**

## 19. "నః" - జాగరూకత

*మాది ఈ ఒక్కమాట విను, ఏదంటే నువ్వు ఎల్లప్పుడూ జాగరూకుడివై ఉండు. ఎందుకంటే నిద్రపోతున్న మనిషిపై శత్రువులు నిశ్చయంగా ఆక్రమణ చేస్తారు.*

ఆరోగ్యరక్షణ మీద జాగరూకతలేని వానిపై రోగాలు దాడి చేస్తాయి. మానసిక శత్రువులైన కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యాల గతి విధానాలను గమనించని వాడు చెడు ఆలోచనల, చెడుకర్మల గుంటలో పడకమానడు. ప్రపంచంలోని మోసము, అబద్ధం, అన్యాయం, స్వార్థం, దొంగతనాల నుంచి దూరంగా ఉండకపోతే అతనిని సతాయించేవారు, వెర్రివాడిని చేసేవారు

అనేకమంది ఉద్భవిస్తారు. జాగరూకతలేని వాడిని ప్రపంచంలోని సైతాను తత్వాలు కొల్లగొట్టి తినేస్తాయి.

**గాయత్రీ మంత్రంలోని నః' అక్షరము మనల్ని సావధానంగా ఉండమని, మేలుకొని ఉండమని, శత్రువులు ఆక్రమణ చేయనీయవద్దని చెబుతుంది. వివేకపూర్వకముగా త్యాగం చేయటం, ఉదారతతో పరోపకారం చేయటం మంచిదే. కాని వెర్రితనంతో మోసగాళ్ళను గుర్తించలేకపోవటం అవాంఛనీయం, పాపమూలం అవుతుంది.**

## 20."ప్ర" - ఉదారత

*స్వభావసిద్ధంగా ఉదారంగా ఉండు. ఎప్పుడూ ఉదారత లేకుండా ఉండకు. ఉదారదృష్టితోనే ఆలోచించటం వల్ల చిత్రము పరిశుభ్రంగా ఉంటుంది.*

ఉదారత లేకపోవటం పశుత్వానికి సూచన. ఇతరుల ఆలోచనలు, తర్కాలు, స్వార్థాలు, పరిస్థితుల్ని వారు ఇతర మతస్థులైనప్పటికి అర్థం చేసుకోవటం నేర్చుకోవాలి. ఇతరులు తమ సౌకర్యాన్ని, స్థితిని అనుసరించి ఆలోచనలు చేస్తారు. మన మాటలు సరియైనవని దృఢమైన అభిప్రాయం మనకు ఉన్నప్పుడు, అలాంటి ఇతరుల దృఢత్వాన్ని మనం విమర్శించటం ఎందుకు?

**గాయత్రీ మంత్రంలోని ప్ర' అక్షరం ఇతరుల కోరికలు, అవసరాల పట్ల మన సానుభూతి ఉండాలి అని తెలుపుతుంది. ఇతరుల పరిస్థితిలో మనమే ఉంటే మనం ఏమి కోరతాము అనేది దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాలి. మత భేదాలను పాటించక, ఇతరులతో ఎంతవరకు ఏకీభవించగలిగితే, అంతవరకు ఏకీభవించటం మంచిది.**

## 21. "చో" - సత్సంగము

*సత్సంగం బుద్ధిని ప్రేరేపిస్తుంది. ఈ సత్సంగం యొక్క ఫలం చాలా గొప్పది. అందువల్ల విద్వాంసులు తమ చుట్టూ ఎప్పుడూ సత్పురుషులను ఉంచుకుంటారు.*

మనిషి మస్తిష్కం నిర్మల జలంతో సమానం. వాతావరణం, సంస్కారం, అనుసరణలు దానిని వివిధ దిశలలోకి తిప్పుతాయి. నీటి ప్రవాహం దానిలోని పడవను తనతో తీసుకెళ్ళుతుంది. గాలి ఎటువైపు వీస్తే, గాలిపటం కూడా అటే వెళ్తుంది. మనిషి ఏ వాతావరణంలో ఉంటే అతని మనోప్రవృత్తులు అదే విధంగా ఉంటాయి. ఇద్దరు బాలకులు, ఒకడు కసాయివాడి ఇంట, ఒకడు బ్రాహ్మణుని ఇంట పుట్టి పెరిగి పెద్ద అయినవుడు వారి గుణములలో, కర్మలలో, స్వభావంలో భూమికి, ఆకాశానికి ఉన్నంత తేడా ఉంటుంది.

**సాధ్యమైనంత వరకు మంచి వ్యక్తులతో సంపర్కంతో పాటు మంచి పుస్తకాలు చదవటం అలవర్చుకోవాలి. సత్సంగం దొరకనప్పుడు మంచి పుస్తకాలు చదివి సత్సంగం యొక్క లాభం పొందవచ్చు. ఏకాంతంలో మంచి ఆలోచనలు మననం చేసుకోవాలి. ఈ అన్ని సత్సంగాలు ఆత్మోన్నతికి అవసరం. గాయత్రీ మంత్రం యొక్క చో" అక్షరం ఈ సత్సంగం యొక్క మహత్వము తెలుపుతుంది. దాని కోసమే ప్రయత్నం చేయమని ఉపదేశిస్తుంది.**

## 22. "ద" - ఆత్మగౌరవ రక్షణ

*ఆత్మను దర్శించు, ఆత్మ గౌరవాన్ని గుర్తించు. అది తెలుసుకొని ఆత్మను పూర్ణోన్నతి యొక్క మార్గంలోకి తీసుకు వెళ్ళు.*

మనిషి యొక్క గౌరవం అతని శరీరం వల్ల రాదు. ఆత్మోన్నతి వల్ల వస్తుంది. ఏ పనులవల్ల మన ప్రతిష్ట, గౌరవం, ఆదరం, శ్రద్ధ పెరుగుతుందో అవే ఆత్మగౌరవాన్ని పెంచేవి. ఆత్మ ప్రతిష్ట అన్నిటికంటే ఎక్కువ సంపన్నమైనది.

**ఆత్మగౌరవం తగ్గి, ఆత్మగ్లాని పెరిగేటటువంటి ధనం, సుఖం, భోగం, పదవిపొందేకన్నా, ఆకలితో దీనంగా ఉండటం మంచిది. గాయత్రీ మంత్రం యొక్క ద" అక్షరం అటువంటి ఆత్మగౌరవాన్ని రక్షించటానికి ఎంతటి త్యాగం చేయటానికైనా వెనుకాడరాదని బోధిస్తుంది. ఎవరివద్ద ఆత్మధనం ఉంటుందో అతడే అందరికంటే ధనవంతుడు. ఎవరివద్ద ఆత్మగౌరవం సురక్షితంగా ఉంటుందో అతడే ఇంద్రుడంతటి పదవిధనం ఉన్నవాడు. బంగారం, వజ్రాలు అతని ముందు మూల్యం లేనివి.**

## 23."యా" - కర్తవ్యపాలన

*తండ్రి తన ఉత్తరదాయిత్వాన్ని నిర్వహిస్తూ జీవించాలి. ఎందుకంటే కుపితా, కుపుత్రునివలె పాపి.*

పుత్రుడు, శిష్యుడు, స్త్రీ, ప్రజ్ఞాజనులు, సేవకులు మొదలైనవారు చెడిపోవుట, క్రమశిక్షణా రహితంగా కావటంలాంటి ఉదాహరణలు వినే వుంటాము. ఈ తప్పులకు, లోపాలకు తండ్రి, గురువు, భర్త, శాసకుడు, స్వామి మొదలైన వారిపై కూడ బాధ్యత ఉంటుంది. ఎందుకంటే నేర్పే శక్తి వీరి చేతుల్లో ఉన్నది కనుక. ప్రతి సంబంధంలోను రెండు పక్షాలు ఉంటాయి.



అయినప్పటికి నేర్పరులైన పక్షముయొక్క ఉత్తరదాయిత్వము విశేష ప్రభావం కలిగి ఉంటుంది. ఇరుపక్షాలవారు తమ తమ బాధ్యతలను ఉపేక్షించకపోతే, సంఘర్షణ అవసరమే ఉండక వారి సంబంధం మధురంగా ఉంటుంది.

**యా' అక్షరం పితా-పుత్రుల, పెద్ద-చిన్నల సత్ సంబంధాలను ఎలా పటిష్ఠం చేసుకోవాలో చెపుతుంది. ఇద్దరు వారి అధికారాలతో వచ్చే హక్కులను, కోరికలను తగ్గించుకుని, కర్తవ్యపాలన దృఢంగా చేయాలి.**

## 24. "త్" - ఆత్మీయత

*మనిషి ఇతరులు తనతో ఎలా ప్రవర్తించాలనుకుంటాడో, అదే విధంగా తాను ఇతరులతో ప్రవర్తించాలి. వ్యక్తికి కృతజ్ఞత, వినమ్రత, సత్యం పలుకుటతో పాటు ఇతరుల గురించి సహయోగ" అనే భావన ఉండాలి.*

ప్రతి మనిషి, ఇతరులు తనతో నమ్రతగా మాట్లాడాలని, సభ్యతగా వ్యవహరించాలని, తన వస్తువులు దొంగిలించరాదని, ఆపద వచ్చినప్పుడు సహాయము చేయాలని, మర్యాదగా ప్రవర్తించాలని, ఏదైనా తప్పు చేస్తే క్షమించాలని, మార్గంలో రౌడీలు తనను అటకాయించకూడదని, తన చెల్లెళ్ళపై, పిల్లలపై చెడుదృష్టి వెయ్యరాదని, ఉదారత, సహాయశీలతతో ఉండాలని ఇతరుల నుంచి కోరుకుంటాడు. మనం ఇతరుల నుంచి ఇలాంటి వ్యవహారం కోరుకున్నప్పుడు, మనం కూడ ఇతరులతో ఇలాగే ప్రవర్తించాలి. ఎందుకంటే ఎల్లప్పుడు క్రియకు ప్రతిక్రియ జరుగుతుంది. చెడ్డ పనులు చేస్తే వాటి యొక్క చెడ్డ ప్రతిఫలం లభిస్తుంది. కాని మంచిపనులు జరిపితే ప్రేమ, సద్భావనల ప్రతిక్రియ జరిగి తనకు, ఇతరులకు కూడ సుఖశాంతులు లభిస్తాయి. ఇతరులలో ఎలాంటి భావన రావాలని కోరతామో అలాంటి తత్వాన్ని మన ఆలోచనల్లో, కార్యాల్లో నింపుకొంటె ప్రపంచంలో సుఖశాంతుల స్థాపన చేయగలుగుతాము.

**గాయత్రీ మంత్రంలోని చివరి అక్షరం త్' శాస్త్రకారులు చెప్పిన సూక్తి ఆత్మనః ప్రతికూలాని పరేషాం న సమాచరేత్"ని ఉద్ఘోషిస్తుంది. దీనిని క్రియాత్మక రూపులోనికి తీసుకురావటం, గాయత్రీ శిక్షణకు ఒక మహత్వపూర్ణమైన ముందడుగు అవుతుంది.**


**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## ఏ యోగీ బాధ్యతల్ని విస్మరించలేదు

బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించలేనివాడు ఆధ్యాత్మిక జగత్తు యొక్క మొదటి మెట్టుకు కాదు, ఆ దరిదాపులకు రాలేడు. మీరు యోగుల చరిత్ర చూసుకోండి. ఏ యోగి బాధ్యతల్ని విస్మరించలేదు.


మరి బుద్ధుడు భార్యని, పిల్లల్ని వదిలేశాడు కదా అని ఇమ్మీడియేట్‌గా ప్రశ్న వస్తుంది. మీరేమో కబుర్లు చెప్తారు, మరి బుద్ధుడు? ఎలాంటి స్థితిలో వదిలాడో మీరు ఆలోచించుకోండి. భార్యకి, పిల్లవాడికి తిండికి లోపం లేదు. దేనికీ లోపం లేదు. అనామకులుగా గాలికేం వదిలేయలేదు. ఫారిన్‌లో మీకు అయిదేళ్ళు అపాయింట్‌మెంట్ వచ్చింది. భార్యని పిల్లల్ని తీసుకురావటానికి వాళ్ళు ఒప్పుకోరు కదా! మీ ఒక్కరికే అపాయింట్‌మెంట్ వచ్చింది. ఏం చేస్తారు మీరు? భార్యని, పిల్లల్ని వదిలేసి ఫారిన్‌కి వెళ్ళిపోతారు. ఎందుకు, అప్పుడు బాధ్యత ఉన్నట్టా, లేనట్టా?

బుద్ధుడు అదే చేశాడు. వదిలేసి వెళ్ళిపోలేదు, మళ్ళీ వాళ్ళ దగ్గరికే తిరిగొచ్చాడు. మొట్ట మొదట, నేను సంపాదించినటువంటి జ్ఞానానికి హక్కుదారివి నువ్వే నమ్మా యశోధరా అన్నాడు. అది చూడం మళ్ళా మనం. బుద్ధుడు బాధ్యతని వదల్లేదు. తండ్రికి చెప్పాడు, అన్నకి చెప్పాడు. ముందు ఆ జ్ఞానం మీకు యిస్తున్నాను నేను, మీరు వద్దు అంటే అప్పుడు బయటి వాళ్ళకి. బాధ్యత అది. జాగ్రత్త! బాధ్యతేంటి, మోహం ఏంటి అనే గీత చాలా జాగ్రత్తగా గీసుకోవాలి.






# ధర్మో రక్షతి రక్షితః



భారతీయ ఆధ్యాత్మికతను అవగాహన చేసుకొనే ముందు ధర్మమంటే యేమిటో తెలునుకోవాలి. **ధర్మమనేది ఎక్కడో అవతలనుండి వచ్చే విషయం కాకుండా ప్రతివస్తువులోను ఇమిడి వుంటుంది.** ఉదాహరణకి వేడిగా ఉన్న వస్తువును ముట్టుకుంటే చేయి కాలుతుంది. అది దాని ధర్మం. కరెంటు ప్రవహించేటప్పుడు Insulation లేని తీగను ముట్టుకుంటే విద్యుత్ ఘాతానికి (shock) లోనవుతారు. అది విద్యుత్ యొక్క ధర్మం. అందువల్ల ధర్మాన్ని మనం వేరు వేరుగా తెలునుకోవడానికి ప్రయత్నం చెయ్యనక్కర్లేదు. అది అనాదిగా, శాశ్వతంగా మనలో ఉన్న లక్షణమే. ప్రతి ***మానవునిలోను పరివ్యాప్తమై ఉన్న ధర్మం, అంటే అతని స్వధర్మాన్ని తెలుసుకొనడమే సత్యాన్వేషణ, నిజమైన సాధన గూడా.*** ఈ స్వధర్మాన్ని తెలునుకోవడం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ గీతలో శ్రీకృష్ణభగవానుడు అతి శక్తివంతమైన పదాలను వాడుతూ "స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః" పర ధర్మాచరణ భీతావహ పరిస్థితులను కల్పిస్తుంది. కాబట్టి స్వధర్మాన్నే ఆచరించమని ఉద్బోధిస్తాడు.

## స్వధర్మం అంటే ఏమిటి?

స్వధర్మం అనే పదాన్ని అనేకసార్లు ఉపయోగించినప్పటికీ గూడ హిందూ ధర్మం యొక్క వైజ్ఞానిక ప్రతిపాదనను సుస్పష్టంగా అర్థం చేసుకోవడానికి స్వధర్మం యొక్క నిర్వచనాన్ని మనం తెలునుకోవాలి. కాని జీవితంలో అనుక్షణము మనకు సహాయపడుతు, ఆనందాన్ని చేకూర్చే ప్రేమ, దయ వంటి అందరికీ తెలిసిన పదాలను గూడా నిర్వచించడానికి ప్రయత్నం చెయ్యడం ఏవిధంగా అసంభవమో, అదే విధంగా స్వధర్మాన్ని కొన్ని విశిష్ట పదాల కూర్పువల్ల నిర్వచించలేము. స్వధర్మం అన్న భావన వెనకాల ఉన్న సమగ్రమైన అనుభూతిని మట్టుకు ఒక ఉదాహరణ ద్వారా తెలుసుకొనవచ్చును.

విద్యుచ్ఛక్తితో పనిచేసే పరికరాలు రేడియో, ఫేను, ఫ్రిజ్ లాంటివి మానవాళి సుఖంకోసం ఉపయోగపడుతున్నాయి. ఈ సుఖ సాధనాల నిర్మాణం వెనకాల ఉన్న ఆధార సూత్రం ఒక్కటే. అది విద్యుత్ ధర్మం యొక్క శాస్త్రజ్ఞుని పరిపూర్ణ అవగాహన. ఈ పరికరాలన్నిటిలోను విద్యుచ్ఛక్తి పాటించే నియమాలలో యే విధమైన మార్పు ఉండదు. కాని విద్యుచ్ఛక్తి యొక్క సహజ ధర్మాన్ని ఉపయోగించుకొంటూ (విద్యుచ్ఛక్తి ప్రభావం మిగతా వస్తువుల మీద) అంటే గాలి కావలసి వచ్చినప్పుడు ఫేనును, వార్తలు-పాటలు మోగనవి వినాలంటే రేడియోను, చల్లని పానీయాలకు, ఇతర వస్తువుల శీతలీకరణకు ఫ్రిజ్‌ను ఉపయోగించుకొంటున్నాము. కాని వీటిలో ఏదైనా పాడయితే, అనగా మానవ జీవితానికి ఉపయోగపడకపోతే, దాన్ని మళ్లీ ఉపయోగపడేరీతిగా మలచుకోవడానికి మనకి విద్యుచ్ఛక్తి యొక్క ధర్మం పూర్తిగా అవగాహన అయి ఉండాలి. అదే విధంగా ***దేశకాల పరిస్థితులవల్ల, గుణకర్మ స్వభావాల వల్ల మానవుల క్రియాకలాపాలలో వైవిధ్యం కల్పించినప్పటికీ, ఈ క్రియాకలాపాలన్నీ మానవునిలో అంతర్గతంగా ఉన్న చిన్మయ చైతన్యం వల్ల ప్రేరేపింపబడతాయి. ఈ చిన్మయ చైతన్యమే మానవుని ధర్మం. దీని యొక్క అస్తిత్వం ప్రతి మనుజుని జీవితంలోను వైవిధ్యాన్ని చూపుతుంది. అంటే విద్యుచ్ఛక్తి తన ధర్మానుసారము విభిన్న యంత్రాలలో విభిన్న ఫలితాలను ఏ విధంగా ఇస్తోందో అదే విధంగా ఒకే చిన్మయశక్తి విభిన్న వ్యక్తులలో వాళ్ళ వాళ్ళ స్వధర్మంగా రూపొందుతోంది.***

స్వధర్మాన్ని తెలుసుకొనే ముందు మనిషి యొక్క జీవిత విధానాన్ని బాగా అవగాహన చేసుకోవాలి. మనిషి పైకి భౌతిక పదార్థంగా లేక స్థూల పదార్థంగా కనిపించినా అతను చేసే ప్రతిచర్యా ఒక నిర్దుష్టమైన ఆలోచనా ప్రణాళిక వల్ల యేర్పడుతుంది. ఆఖరుకు ఒక చోటుకు వెళ్ళాలనుకొన్నా దానిని గూర్చి ముందుగా ఆ చోటుకు వెళ్ళాలనే ఆలోచన వస్తుంది. ఆ తరువాత ఆ ఆలోచన ఒక తీవ్రమైన కోర్కెగా అతనిలో చోటుచేసుకొని భౌతిక జగత్తులో క్రియారూపాన్ని దాలుస్తుంది, అంటే మన

చుట్టూరా ఉన్న అన్ని క్రియలు మూడుస్థాయిలలో ఉద్భవిస్తా యని అనుకోవచ్చు. మొదట ఆ క్రియకు సంబంధించిన ఆలోచనలు, రెండు ఆ ఆలోచనలన్నీ ఒకే దిశలో తీవ్రమైన కోర్కెగా రూపొందడం, మూడవది ఆ కోర్కె భౌతిక జగత్తులో ఒక క్రియగాను అగుపిస్తుంది. మనలో చాలా మంది బాహ్య స్వరూపంగా ప్రస్ఫుటితమయ్యే క్రియను చూడగల్గుతున్నామేగాని దాని ముందున్నటు వంటి ఆలోచనా పరంపరలు, దానివల్ల ఉద్భవించే భావనలు అంటే కోర్కెల పరంపరలను తెలుసుకొనే ప్రయత్నమే చేయుట లేదు. కాని మనకు తెలిసినా తెలియక పోయినా బాహ్యజగత్తులో జరిగే ప్రతి చిన్న సంఘటన వెనకాల ఖచ్చితంగా ఈ మూడు స్థితులు ఉండే తీరుతాయి. ఇందులో ఏ స్థితి లోపించినా అది కార్యరూపం దాల్చలేదు. దాల్చదుకూడా.

ఒక చిన్న ఉదాహరణద్వారా పై తథ్యాన్ని నిరూపించవచ్చు. అనేకమంది అనేక దురలవాట్లకు బానిసలై ఆ అలవాట్లను మానుకోవడానికి ప్రయత్నాలు చేస్తూ విసుగొందుతూ ఉంటారు. దీనికి కారణం పైన పేర్కొన్న మూడు స్థితులలో చివరి రెండు అంశాలు లోపించడమే. అంటే ఆ ***దురలవాటు మానుకోవాలనే ఆలోచన ఉన్నప్పటికి తీవ్రమైన కోర్కె ఏర్పడకపోవడం.*** దానివల్ల అది క్రియారూపం దాల్చక పోవడము. అందుచేతనే మన ఋషీశ్వరులు మానవుని నిర్మాణాన్ని విశదీకరిస్తూ అది స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలద్వారా నిర్మితమైనదని తెలిపారు. ఇక్కడ ***కారణ శరీరమంటే ఆలోచనలు.*** ఎందువల్లనంటే ఆలోచనలే బాహ్య జగత్తులో కనిపించే క్రియల యొక్క కారణాలు. ***సూక్ష్మ శరీరమంటే మానవునియొక్క కోర్కెలు ఉద్భవించే స్థానమని అనుకోవచ్చు.*** ఒకే రకమైన ఆలోచన ఈ సూక్ష్మ శరీరంలో అనేక విభిన్న కోర్కెలుగా పరిణమిస్తూ ఉంటాయి. సరే ఇక ***స్థూల శరీరమంటే మనకు బాహ్యంగా కనిపించే అన్ని కర్మలకు ఆధారమైనటువంటి శరీరం.***

***ఈ స్థూల సూక్ష్మ కారణ శరీరాలు మానవునియొక్క అంతర్గత ధర్మం కాకుండా in-sulators లాగ పనిచేస్తూ అతని సహజ ధర్మాన్ని కప్పివేస్తున్నాయి.***

అయితే ధర్మం మనలోనే ఉన్నప్పుడు, ఈ అన్వేషణలు, సాధనలు ఎందువల్లనంటే, యే విధంగా అయితే విద్యుత్ యొక్క ధర్మము insulator యొక్క ధర్మముచేత కప్పబడి ఉండి, తీగలో ప్రవహిస్తూ ఉన్న విద్యుత్ ధర్మాన్ని గాక ఆ Insulator యొక్క ధర్మాన్ని బట్టి - అంటే రంగు, పరిమాణము మొదలగు వానినిబట్టి, తీగలను వేరు వేరుగా గుర్తింప ప్రయత్నిస్తున్నామో, అదే విధంగా నేటి సమాజంలో మానవుని అంతర్గత ధర్మాలను బట్టిగాక, రంగు బేధాలవల్ల, వర్ణబేధాలవల్ల సమాజాన్ని ఛిన్నాభిన్నం గావించుకొంటున్నాము. మానవుని స్వధర్మం, అతని ఆచరణలు - అంటే స్థూల శరీరము యొక్క ప్రవృత్తి (Physical body); భావనలు లేక కోర్కెలు, (Astral Body) యొక్క ప్రవృత్తి; విభిన్న ఆలోచనా పంథాలు (Mental Body) ప్రవృత్తిలాంటి Insulators యొక్క లక్షణాల ద్వారా గుర్తిస్తున్నాం తప్ప, అతనిలో సహజంగా ఉద్భవించే ధర్మాన్ని బట్టిగాదు.

మనలో నిబిడీకృతమైనటువంటి ఈ ధర్మాన్ని బహిర్గతం చేయడానికి కావలసిన ముఖ్య ప్రతిపాదనలను విశదీకరిస్తూ, సర్వమును గ్రహించి జ్ఞానులైన ఋషీశ్వరులు "ధర్మో రక్షతి రక్షితః" అని పేర్కొన్నారు. అంటే ధర్మాన్ని నీవు రక్షించు. నీ ద్వారా రక్షింపబడిన ధర్మము నిన్ను రక్షిస్తుంది.

దీనినే మనము ఇంకో విధంగా కూడా అర్థం చేసుకోవచ్చు. నేడు విద్యుచ్ఛక్తితో పనిచేసే అనేక సుఖ సాధనాలన్నీ కూడా

***ధర్మో రక్షతి రక్షితః అనే భావనని మహాభారతములోని ఒక చిన్న సంఘటన ఆధారంగా తెలుసుకోవచ్చును.***

***ఒకానొకప్పుడు పంచపాండవులు అరణ్యంలో నుండి వెడుతూ ఉన్నప్పుడు ధర్మరాజుకు దాహంవేసి సమీపంలో ఉన్న ఒక కొలను నుండి నీళ్ళు తీసుకురమ్మని అందరికన్నా చిన్నవాడైన సహదేవుణ్ణి పంపించాడు. ఆ కొలను ఒక యక్షుని అధీనంలో ఉంది. అతను సహదేవుణ్ణి తన ప్రశ్నలకు జవాబు చెబితేగాని నీరు తీసుకోనివ్వనని అంటాడు. సహదేవుడు ఆ ప్రశ్నలకు జవాబులు చెప్పలేక మరణిస్తాడు. క్రమంగా నకులుడు, అర్జునుడు, భీముడు కూడా యక్షుని ప్రశ్నలకు జవాబివ్వలేక మరణిస్తారు. చివరికి యుధిష్ఠిరుడు స్వయంగా కొలను దగ్గరకు వెళ్ళినప్పుడు ఆ యక్ష ప్రశ్నలకు ఉచితమైన జవాబులిస్తాడు. యక్షుడు ప్రసన్నుడై ఒక కోర్కె కోరుకోమంటాడు. అప్పుడు ధర్మరాజు కుంతీపుత్రులలో నేను బ్రతికి ఉన్నాను కాబట్టి, మాద్రి పుత్రులైన నకుల సహదేవులలో ఒకరిని బ్రతికించమని కోరుతాడు. ధర్మరాజ యొక్క ఈ ప్రవర్తన వల్ల యక్షుడు సంతోషించి అందరినీ బ్రతికిస్తాడు. ఆనాడే ధర్మరాజ స్వార్థచింతనకులోనై ధర్మ ప్రవర్తనకు కట్టుబడకుండా ఉంటే మహాభారతము ఏ విధంగా పరిణమించేదో మనము ఊహించలేము.***



శాస్త్రజ్ఞులు విద్యుత్ ధర్మాన్ని అర్థం చేసుకొని, దాన్ని రక్షిస్తూ ఉపయోగించుకొంటున్నారే కాని - విద్యుత్ యొక్క స్వధర్మాన్ని ఉల్లంఘిస్తూ దాన్ని ఉపయోగించుకోలేరు. ***విద్యుచ్ఛక్తి మనమను కొన్నట్టుగాక దాని ధర్మ ప్రకారమే విభిన్న ప్రభావాలను చూపిస్తుంది. అంటే ధర్మో రక్షతి రక్షితః" నీవు ధర్మాన్ని రక్షించు. ఆ ధర్మం నీకు లోబడి ఉంటుంది. అందువల్ల ధర్మాచరణకు అవసరమైన వస్తువు లను మనము రక్షించుకొంటూ ఉంటే ఆ ధర్మమే మనలను రక్షిస్తుంది.***

***మన హిందూధర్మానికి ఆధారం పునర్జన్మ సిద్ధాంతము, దానిపై ఆధారపడినటువంటి కర్మ సిద్ధాంతము.*** అనేక మంది ఈ కర్మ అనే పదాన్ని రకరకాల భావాలతో వాడినప్పటికీ కూడా, అనేకమంది పునర్జన్మలను గూర్చి మాట్లాడుతూ ఉన్నప్పటికీ కూడా పునర్జన్మ, కర్మ సిద్ధాంతాల సమగ్రమైన అవగాహన, నేటి సమాజంలో ముఖ్యంగా "మేము హిందువులమని" గొప్పగా చెప్పుకొంటూ ఉన్నవాళ్ళలో పూర్తిగా లోపించింది. ఈ రెండు సిద్ధాంతాలను ఒక వైజ్ఞానిక పంథాలో అమర్చుకొనకపోతే హిందూ ధర్మానికి సక్రమమైన పద్ధతిలో సేవచేయకపోవటమే గాక దాని వినాశానికి కారణమౌతాము.

## పునర్జన్మ

పునర్జన్మ హిందూ జీవిత విధానంలో చాలా ప్రముఖపాత్ర వహిస్తుంది. చాలామంది అనుకొనేటట్లు పునర్జన్మ హిందూ, బౌద్ధ ధర్మాల మౌలిక ప్రతిపాదనేగాకుండా ఈ నమ్మకం హిందూయేతర ధర్మాలలో కూడా కనిపిస్తుంది. గ్రీకు తత్త్వవేత్తలకు కూడా ఈ సత్యం విదితమని మనకు తెలుసు. పైథాగరస్ అనే పరమగురువు తన ఇదివరకటి జన్మలలో Troy నగరాన్ని ముట్టడించిన సైనికులలో ఒకడినని, ఆ తర్వాత Hemotimus అనే తత్త్వవేత్తగా బ్రతికిన సంఘటనల గూర్చి విశదీకరిస్తాడు. యూదుల సిద్ధాంతాలలో కూడా Talmud లో పునర్జన్మ యొక్క అనేక సంఘటనలు తెలుపబడి ఉన్నాయి.

పునర్జన్మ అనేది ప్రకృతి యొక్క తథ్యము అయినపుడు దీనిని నిరూపించే అనేక తథ్యాలు ప్రకృతిలోనే దొరకాలి. ప్రకృతిలోని ఏ సంఘటనా ఏకాకిగా నిలబడలేదు. ప్రతీది ఒక విస్తృతమైన కార్యకారణ సంబంధాల మధ్య వారధిగా నిలబడుతుంది. అందువల్ల ఓపిక ఉండి పునర్జన్మను గూర్చి తెలుసుకోగోరు వారికి ప్రకృతిలో అనేక మానసిక, భావనాత్మక సంఘటనలలో పునర్జన్మ అనేది ప్రకృతిలో ఉన్న ఒక సత్యమే అని, అది ఒక సిద్ధాంతముకాదని అవగాహన అవుతుంది. భగవద్గీతలో పునర్జన్మ యొక్క తథ్యాన్ని నొక్కి చెబుతూ శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన మాటలు ఏమంటే,

శ్లో॥ బహూనిమే వ్యతీతాని జన్మాని తవ చార్జున ।
తాన్యహం వేద సర్వాణి నత్వం వేత్థ పరంతప ॥

***అర్జునా! నీవు నేను లెక్కలేనన్ని జన్మలనెత్తాము గాని అవి నీకు గుర్తులేవు. కాని నాకు గుర్తున్నవి.***

## కర్మ సిద్ధాంతం :

స్థూల సూక్ష్మ కారణ శరీరాల కార్యాచరణ పద్ధతులు పూర్తిగా కర్మసిద్ధాంతంపై ఆధారపడి ఉంటాయి. కర్మ సిద్ధాంతాన్ని క్లుప్తంగా చెప్పుకొంటే "As you sow, so shall you reap" నీవు నాటిన విత్తనాన్ని బట్టే ఫలము లభిస్తుంది అని చెప్పవచ్చు. న్యాయశాస్త్రాలు, ధర్మశాస్త్రాలు అన్నీ గూడా ఒక విధంగా ఈ సిద్ధాంతాల మీదనే ఆధారపడి ఉన్నాయి.

కర్మ సిద్ధాంతం యొక్క ముఖ్య ప్రతిపాదన యేమంటే జీవాత్మ తన కర్మల ఆధారంగా కర్మ పరిపాకము చెందవలసిన పరిస్థితులలో జన్మిస్తూ ఉంటుంది. అందువల్ల ***హిందూ ధర్మాన్ని సక్రమమైన పద్ధతిలో ఆచరించాలనుకొనే వ్యక్తి మొట్టమొదట తాను ఉన్నటువంటి, రుచించనటువంటి పరిస్థితులకు ఇంకొకరినేవరినో బాధ్యులను చేయకుండా ఆ పరిస్థితులు తాను ఇది వరకు చేసిన కర్మల ప్రభావమే అని అర్థం చేసుకొని, ఆ ప్రభావాల నుండి ఆ పరిస్థితుల నుంచి మళ్ళీ కర్మ సిద్ధాంతం ఆధారంగానే ముక్తుడు కావచ్చును.*** తాను చిక్కుకొన్న విపత్కర పరిస్థితులకు కారణము ఈ జన్మలో చేసిన కర్మ ప్రభావాలవల్ల కాదని పూర్తిగా నిర్ధారణ చేసుకొన్న తర్వాత దానికి కారణాలు ఇదివరకటి జన్మలలో వెతుక్కోవాలి. దీనికి ఉపయోగించ వలసిన ధ్యాన పద్ధతి ఒక విశిష్టమైన పద్ధతి. దీనిని బట్టి విశదమయ్యేది యేమంటే హిందూధర్మము, మన సమాజంలో ఉన్న కాలుష్య పూర్ణ వాతావరణానికి వేరొకరిని

ఈ 20వ శతాబ్దంలో కూడా Edgar Cacey అనే Mystic 2500మంది వ్యక్తుల జీవితములో పునర్జన్మ ప్రభావాన్ని సూక్ష్మదృష్టితో వివేచన చేసి వారి వారి భౌతిక, మానసిక వ్యాధుల నివృత్తికి మార్గాన్ని చూపించేడు. పునర్జన్మను గూర్చి అధ్యయనం చెయ్యదలచుకున్న వారికి Many Manisons, Life Beyond Death అన్న పుస్తకాలు కావలసినంత ప్రమాణాలను ఇస్తాయి.

బాధ్యులను చేయకుండా దానికి బాధ్యత మన కర్మలే అని తెలుసుకొని విశిష్ఠమైన వైజ్ఞానిక కర్మ ప్రక్రియలద్వారా మళ్ళీ ఒక శాంతియుతమైన ఆహ్లాదపూరిత వాతావరణాన్ని నిర్మించమని ప్రతిమనిషిని ఉద్బోధిస్తుంది.

*కుటుంబానికిగాని, సమాజానికిగాని యే విధంగాను ఉపయోగపడని నేటి జీవచ్ఛవాలను మళ్ళీ ప్రాణవంతులుగాను, చైతన్యవంతులుగాను తీర్చిదిద్దడానికి, హిందూధర్మం శబ్ద విజ్ఞానాన్ని ఆధారంగా చేసుకొని అనేక మంత్రాలను మనకు ఇచ్చింది.* సాధన చేస్తున్నప్పటికీ గూడా అనేకమంది ఈ మంత్రాల ప్రభావాన్ని గుర్తించ లేకపోతున్నారు. దీనికి కారణం మానవునికి తన ఆలోచనా స్రవంతిమీద పూర్తిగా సంయమనం లేకపోవడమే. నిత్య జీవితంలో అనేకసార్లు అనేక పరిస్థితులలో మనకు వినబడే మాటలేమిటి? "నేనలా చేద్దామనుకోలేదు, కాని అలా జరిగిపోయింది" అని. ఈ శబ్దాల వెనుకగల భావమేమిటి? నేటి సమాజంలో ఉన్న ఈ బాధనే అర్జునుడు శ్రీకృష్ణ పరమాత్మను అడిగిన ప్రశ్నలో గోచరిస్తుంది.

"అధకేన ప్రయుక్తోయం పాపం చరిత పూరుషః ।

అని చ్ఛన్నపి వార్ష్ణేయ బలాదివ నియోజితః ॥

చెయ్యకూడదని తెలిసి కూడా మానవుడు పాపం ఎందుకు చేస్తాడు అంటే చెయ్యాలని నేనా పనిని చేయలేదు అది అలా జరిగిపోయింది అన్న బాధేకదా! అంతేగాక, *అనేకమందిలో ఉన్న సందేహం గూడా యేమంటే మానవుని శరీరంలో ఆ పరమాత్మ నివసిస్తూ ఉన్నప్పుడు అసలు జుగుప్సను కల్గించే కార్యాలు, పరిస్థితులు ఎందుకు ఎదురవుతున్నాయి? వీటన్నిటికీ జవాబు ఒక్కటే. ఇవన్నీ గూడ జీవాత్మ చుట్టు* Insulators *లాగ ఏర్పడినటువంటి కారణ సూక్ష్మ స్థూల శరీరాల యొక్క ధర్మాలే తప్ప అతనిలో నివసిస్తూ ఉన్న పరమాత్మ యొక్క ధర్మం కాదు.* కానేరదు కూడా. కాని మానవుడు తన ధర్మం కానటువంటి కారణ శరీరముయొక్క ధర్మమయిన ఆలోచనల పరంపరల్లో కొట్టుకు పోవలసినదేనా? దీనికి నివృత్తి లేదా అని అంటే దానికి ఖచ్చితమైన, నిర్దిష్టమైన ప్రక్రియలు ఉన్నాయి. ఆ ప్రక్రియలే మంత్ర శాస్త్రంలో మన ఋషీశ్వరులు ద్వారా ఉద్బోధించబడ్డాయి.

పునర్జన్మ, కర్మసిద్ధాంతాల వైజ్ఞానిక వివేచనను అర్థం చేసుకొనడానికి "ధ్యానము" ఆధారము. నిర్దిష్ట ప్రక్రియల ద్వారా క్రమము తప్పకుండా ధ్యానాన్ని చేసేవ్యక్తిలో అతని ధర్మం క్రమక్రమంగా ఉద్భవిస్తుంది. *ధ్యానము ఒక ప్రక్రియ కాదు. మానవుని మనస్సు క్రియారహిత స్థితిని అందుకొన్నప్పుడు అతని స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల ప్రకంపనలు ఆగిపోయినప్పుడు, ఆ నిశ్చల స్థితినుండి అతనిలో నిబిడీకృతమైన ధర్మము తన సంపూర్ణ ప్రభావాన్ని సుస్పష్టంగా బహిర్గతం చేస్తుంది.* ఈ ధ్యానస్థితిలో మనలోని సంస్కారాలకు కేంద్రమైన, అనేకసార్లు జన్మలను ఎత్తుతూ వస్తూ ఉన్నటువంటి జీవాత్మయొక్క ధర్మాలను తెలుసుకొనడమే గాకుండా పంచ జ్ఞానేంద్రియాలు, పంచ కర్మేంద్రియాల ద్వారా పొందుతూ ఉన్నటువంటి అనుభవాలను గూడా అన్ని కోణాలనుండి పూర్తిగా అవగాహన చేసుకోగల్గుతాము.


ఈ విధంగా హిందూధర్మం ప్రతివ్యక్తి, ఈ జీవిత రంగంలో రకరకాల పాత్రలను వహిస్తూ, అనేక అనుభూతులకు లోనవుతు, తనలో ఉన్న చిన్మయచైతన్యానికి స్థూల సూక్ష్మ కారణ శరీరాల ద్వారా బహిర్గతమయ్యే కార్యకలాపాల మధ్య ఒక సమగ్ర సమన్వయాన్ని ఏర్పరచుకొని కర్మసిద్ధాంతంమీద సంపూర్ణ అధికారాన్ని యేర్పరచుకొని, కాలప్రవాహంలో ఎటువెళు తున్నామో తెలియని అయోమయ పరిస్థితిని దాటి, తనకీ తన కుటుంబానికి ఒక విశిష్టస్థానాన్ని యేర్పాటు చేసుకొని, ఆహ్లాదపూరిత సమాజ నిర్మాణానికి కేంద్రబిందువుగా పరిణతి చెందమని ఉద్బోధిస్తుంది. అందుకే "ధర్మో రక్షతి రక్షితః!" అన్నారు శాస్త్రీయ దృక్పధంగల పెద్దలు.

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

*మంత్ర శాస్త్రంలో విభిన్న ప్రక్రియలను అర్థం చేసుకొనేముందు మానవుని ధర్మాన్ని కప్పివేస్తూ ఉన్నట్టి స్థూల సూక్ష్మ కారణ శరీరాలను, వాటియొక్క లక్షణాలను బట్టి మన ఋషీశ్వరులు పంచకోశాలుగా అభివర్ణించడమే గాకుండా... వాటికి విశిష్టమైన వైజ్ఞానిక ఆధారం గల పేర్లను అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ శరీరాలుగా తెలిపారు. పేరుకు 5 శరీరాలు ఉన్నప్పటికీ, అంటే పంచకోశాలు ఉన్నప్పటికీ నేటి మానవాళి మొదటి మూడు అయిన అన్నమయ, ప్రాణమయ, మనోమయ శరీరాలలోనే జీవిస్తున్నది. విజ్ఞానమయ, ఆనందమయ కోశాలు ఇంకా పరిణతి చెందలేదు. పంచకోశాల పరిష్కారం ద్వారా మనలో నిబిడీకృతమైనట్టి పరమాత్మ యొక్క లేక మన స్వధర్మాన్ని ప్రస్ఫుటితం చేసి, బాహ్య పరిస్థితులకు ఉపయోగపడేందుకు వీలుగా ఋషీశ్వరులు అందించిన మహాప్రసాదమే గాయత్రీ మంత్రము.*



# భారతీయ ఆధ్యాత్మికతలో దేవాలయాల పాత్ర



లెక్చరర్ పాఠం చెప్తున్నప్పుడు స్టూడెంట్ ఎంత మౌనంగా ఉంటే అంత బాగా లెక్చరర్ చెప్పేది అర్థమవుతుంది. అలా కాకుండా లెక్చరర్ చెప్పేది రైటా, తప్పా అని ఆలోచిస్తూ ఉంటే? మన సాధనలలో కూడ ఇలాగే చెయ్యాలా, ఆరతి ఎడం చేత్తో యివ్వాలా, కుడిచేత్తో యివ్వాలా అంటూ కర్మకాండకి ప్రాధాన్యత యిస్తున్నాం. *స్టూడెంట్ ఎడంచేత్తో వ్రాస్తూ వుంటే ఇంకేం ఉంది కొంపలంటుకుపోతాయి, సరస్వతీదేవికి కోపం వచ్చేస్తుంది, వెంటనే కొట్టేస్తుంది అంటామా? మీరు ఎడం చేత్తో హారతి యిస్తే ఏమవుతుంది? ఏమవదు.* కాని కర్మకాండకి ప్రాముఖ్యత యిచ్చేసి గాయత్రీ మంత్రం 5 మాలలు అయిపోయిందా లేదా అనే దానిమీద దృష్టి పెడుతున్నాం తప్ప, ఒక్కొక్క మాల గాయత్రీ మంత్రం చేస్తోంటే, ఒక్కొక్క గాయత్రీ మంత్రాన్ని మనం ఉచ్ఛారణ చేస్తూ ఉంటే మనలో ఏం మార్పు వస్తోంది అనేది గమనించుకోలేక పోతున్నాం. కారణం ఏమిటంటే రుచి లేదు.

మనం చేస్తోన్నటువంటి పనిలో అభిరుచి, టేస్ట్, రుచి కలిగించు కోలేకపోతున్నాం. చిన్న పిల్లవాడు పుట్టగానే కారం తినడు. మీరు కారం పెట్టదల్చుకుంటే ఉమ్మేస్తాడు, అరిచి గగ్గోలు పెడతాడు. మీరు ఏం చేస్తారు, మెల్లి మెల్లిగా, మెల్లి మెల్లిగా అలవాటు చేస్తారు. చివరికి వాడికి చప్పని పదార్థాలు పెడితే వాడు తినను అంటాడు. మొదట చప్పని పదార్థాలు తప్ప ఇంకేమీ తినను అనేవాడికి, మీరు ఎన్ని రకాల గందరగోళాలు చేయగలరో అన్ని రకాల గందరగోళాలు చేసి మెల్లిగా రుచి పెంచారు. ఇది మంచా, చెడా అని నేను చెప్పటం లేదు. ఇష్టం లేనిదాని మీద ఒక చిన్న పిల్లవాడికి మీరు ఎలాగైతే రుచి కలిగిస్తున్నారో, మీరు కూడా ఆధ్యాత్మికతలో అలా రుచి సంపాదించుకోవాలి.

ఆధ్యాత్మికతలో అభిరుచిని పెంచాల్సిన దేవాలయాలు ఇప్పటికే సర్వనాశనం అయ్యాయి. దేవాలయాలలో ఆధ్యాత్మికత ఎక్కడుంది? విష్ణు దేవాలయానికి వెళ్తే ఏ మానసికస్థితిలో వెళ్ళాలో, ఏ డ్రస్సు వేసుకుని వెళ్ళాలో, ఏ పువ్వులు తీసుకెళ్ళాలో, ఏ మంత్రాన్ని అక్కడ ఉచ్ఛారణ చెయ్యాలో, ఏ

*1. సాధనలకు చెప్పబడిన ఫలితాలను పొందలేకపోవటానికి కారణం వాటిపై రుచిలేకపోవడమే.*

*2. ఆధ్యాత్మికతలో రుచిని కలిగించే విధానాలు దేవాలయాల్లో లభించాలి.*

*3. మన అంతరాలలో, మన నెత్తురులో చొచ్చుకుపోయిన ఆధ్యాత్మికత తగిన వాతావరణం ఉంటే మనల్ని అంతర్ముఖం అవటానికి వివశుల్ని చేస్తుంది.*

*4. దేవాలయాల్లో అంతర్ముఖం అవటానికి తగిన వాతావరణం ఉండాలి.*

*5. సర్వాంతర్యామి అయిన గురువుయొక్క ఆచరణను అవగాహన చేసుకోమంటున్న శఠగోపురంపైన ఉండే పాదుకలు (ఆ-చరణాలు).*

*6. ప్రపంచాన్ని నడిపించే శక్తిని దేవాలయాల ద్వారా అందివ్వాలి.*

*7. దేవాలయాలు తీర్థక్షేత్రాలుగా మారాలి.*

మంత్రాన్ని అక్కడ ఉచ్చారణ చెయ్యకూడదో ఎవరికి తెలుస్తోంది? ఎందుకూ పనికి రాకుండా రాత్రిపూట పేకాట ఆడుకునే వాళ్ళకు వీలుగా దేవాలయాల్ని మార్చుకున్నాం. కాలేజీలో ఎవడైనా పేకాట ఆడితే మనం ఒప్పుకుంటామా? కాలేజీలో ఎవరైనా నలుగురు కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ ఉంటే ఒప్పుకుంటామా? మరి దేవాలయాల్లో ఎవరేం చేసినా మీకు ఎందుకు పట్టడం లేదంటే, అసలు దేవాలయాల్లో ఏం నేర్చుకోవాలో మీకు అర్థం కావటం లేదు.

దేవాలయాల్లో అసలు ఏం నేర్చుకోవాలి? తిరుపతి వెంకటేశ్వర స్వామికి మీరు మొక్కుకుని, ఓ సంవత్సరం పాటు వెళ్ళటానికి, కాటేజీల రికమండేషన్‌కి ప్రయత్నించి, రెండువేల రూపాయల టికెట్టు అంతా కొని చివరికి ఎట్టకేలకు వెంకటేశ్వర స్వామి ఆలయంలోకి ప్రవేశించి గర్భగుడిలోకి ప్రవేశించారు. అప్పుడు ఏం చేస్తారు? రెండు చేతులు కలుపుకుని తలదించు కుంటారు. దించుకుని ఏం చేస్తారు? కళ్ళు మూసుకుంటారు. ఎందుకు కళ్ళు మూసుకోవడం? ఇంత డబ్బు ఖర్చు పెట్టుకుని కళ్ళు మూసుకోవటానికా అక్కడికి వెళ్ళింది? మీకు బుద్ధి ఏమైనా ఉందా? కాని ఎందుకు కళ్ళు మూసుకుంటున్నాం? అది భారతీయత యొక్క గొప్పతనం. మన అంతరాలలో, మన నెత్తురులో ఆ అధ్యాత్మికత చొచ్చుకుపోయింది. కళ్ళు తెరచి మీరు దణ్ణం పెట్టలేరు. కావాలంటే చూడండి, ఎవడైనా ఏ గుళ్ళో అయినా కళ్ళు తెరచి దేవుడికి దణ్ణం పెడుతున్నాడేమో, పెట్టలేడు. పెట్టగలిగాడంటే వాడింక ఉన్నతస్థాయికి వెళ్ళి పోయాడన్నమాట. వాణ్ణింక మనమేం చెయ్యలేం.

ఎందుకు కళ్ళు మూసుకుంటాం, ఆ భగవంతుడు లోపలున్నాడుకాని, బయటలేడు. కాని బయట ఉన్నట్టు ఎందుకు భావిస్తున్నాం, మనస్సుకి ఒక అలంబన కావాలి, పాకటానికి ఒక ఆధారం కావాలి. టేబులు, బల్ల, కుర్చీ, లైటు, ఫేను, శాంత వాతావరణం ఉంటే బాగా చదువుకోగలం. కూరగాయల మార్కెట్టులో అంత ఈజీగా చదువుకోలేం కదా! దేవాలయాల్లో అంతర్ముఖులం అవటానికి తగిన వాతావరణం ఉండాలి. భారతీయ అధ్యాత్మికత యొక్క పునాదుల్ని ఏర్పరచే దేవాలయాల్ని మళ్ళీ మనం కరెక్ట్‌లైన్‌లో పెట్టకపోతే చాలా గందరగోళంలో పడతాం.

దేవాలయాలనుండి నేర్చుకోవాల్సింది ఇంకొకటుంది. మీరు ఏ దేవాలయానికి అయినా వెళ్ళండి, అభ్యంతరం లేదు. శివుడి దేవాలయమా, విష్ణు దేవాలయమా, ఆంజనేయస్వామి దేవాలయమా ఏదైనా వెళ్ళిపోండి. వెనక్కి తిరిగి వచ్చేస్తున్నప్పుడు శఠగోపురం పెడతాడు. దాని పైన ఏం ఉంటాయో ఎప్పుడైనా చూశారా మీరు? శఠగోపురం పైన పాదుకలు ఉంటాయి. గురువు యొక్క పాదుకలు, ఆ సర్వాంతర్యామి యొక్క పాదుకలు. దాన్ని తీసుకుని, ఆ అవగాహనని తీసుకుని వెనక్కి వస్తాం. సర్వాంతర్యామి అయినటువంటి, సర్వసమర్థుడు అయినటువంటి, సర్వజ్ఞుడైనటువంటి ఆ గురువుయొక్క చరణాలను, అంటే ఏ చరణాలు? ఆయన యొక్క ఆచరణ మీలో రావాలి. నేను మిమ్మల్ని మౌనంగా ఉండమని కోరుకునేది అందుకు.

ఆ ఆచరణ కొంచెమైనా మీలో కొచ్చేస్తే, స్వల్ప మప్యస్య ధర్మస్య - అవతారమూర్తితోపాటు జగద్గురువు కూడా అయినటువంటి శ్రీకృష్ణుడు గ్యారంటీ ఇస్తాడు - స్వల్ప మప్యస్య ధర్మస్య, మీరు 24 గంటలు ఋషుల్లాగా ఆ స్థితిలో ఉండలేక పోవచ్చు, కంగారు పడకండి. జస్ట్ ఒక క్షణమైనా ఆ స్పర్శలోకి వస్తే త్రాయతే మహతో భయాత్. మహతో భయాత్, మామూలు భయాలు కాదు. ఇంక మీరు భయం యొక్క పరాకాష్ట స్థితికి వెళ్ళినటువంటి భయాన్నుంచి కూడా మీరు రక్షింపబడతారు అనేటటువంటి ప్రామిస్ ఉంది.

ఇంకొక ప్రామిస్ ఉందక్కడ. అపిచేత్ సుదురాచారి, దురాచారి అంటే మీకు అర్థం తెలుసు కదా! సుదురాచారి, దురాచారులలో ఎక్స్‌పర్ట్ అన్నమాట వాడు. అయినా పర్వాలేదు అన్నాడు. ఎందువల్ల? సమ్యక్, కరెక్ట్‌గా దార్లో పడ్డాడు. వాడికి పాయింట్ అర్థం అయింది, అదే లాగేస్తుంది.

ఈ ప్రపంచాన్ని ఏ శక్తి నడిపిస్తోందో, ఏ శక్తిని దేవాలయాలలో పొందాలో అది ఇప్పుడు దేవాలయాల్లో లేదు. గ్యారంటీగా లేదు. కాని నేను చెప్తోన్నటువంటి విషయం ఏంటీ అంటే ఆ శక్తిని మీరు పొంది మీ వల్ల దేవాలయాలకి ఆ శక్తి రావాలి. దేవాలయాలు తీర్థక్షేత్రాలుగా మారాలి. పూర్వకాలం ఋషులు ఆ పనిచేసేవారు. తీర్థీ కుర్వంతి తీర్థాని, వాళ్ళ వల్ల తీర్థస్థలానికి పేరొచ్చేది. తీర్థస్థలాలు ప్రతీచోటా గూడ ఆ ఋషుల యొక్క తపఃశక్తి ఉంటుంది. ఇప్పుడు మనం ఆ పని చేపట్టాలి.



# జ్ఞానవాహిని

## భౌతిక శరీరధారిని పట్టుకుని వేళ్ళాడకండి

భౌతిక శరీరధారి అయిన గురువు దగ్గరికి వస్తే ఏమీ అవదు. భౌతిక శరీరధారి అయిన గురువునుంచి అభౌతికమైనటువంటి గురుత్వాన్ని పొందండి. కెమిస్ట్రీ లెక్చరర్ దగ్గరికి వెళ్ళి వాడు కళ్ళజోడు పెట్టుకున్నాడా, గడ్డం పెంచుకున్నాడా, లాల్చీ వేసుకున్నాడా అని చూస్తామా? అతని దగ్గర ఏం నేర్చుకుంటాం? కెమిస్ట్రీ నేర్చుకుంటాం, నేర్చుకుని యింటికి వచ్చేస్తాం. ఇంటికి వచ్చేశాక భౌతిక శరీరధారి దగ్గర నేర్చుకున్నటువంటి కెమిస్ట్రీ మీ దగ్గర ఉంటుంది తప్ప, వ్యక్తి ఉండడు.

మీరు వ్యక్తిని పట్టుకుని వేళ్ళాడుతున్నారు. వ్యక్తుల్ని వదిలేయండి. వాడు ఎవ్వడైనా సరే, ఎంత గొప్పవాడైనా సరే వదిలెయ్యండి. వాడు పనికిరాడు. ఎందుకు పనికిరాడు అంటే వాడు మీ బయట ఉన్నాడు. మీ కంటే ఇతరంగా ఉన్నాడు. కాని వాడు ఎంతవరకు మీకు పనికొస్తాడు అంటే మిమ్మల్ని అంతర్ముఖం చేయగలుగుతాడు.

నేను చెప్పినటువంటి మాటల్ని మీరు అర్థం చేసుకుని బాహ్యజగత్తులో వెతుక్కోకండి. బయట మీరు ఏమీ సవరించుకోనక్కర్లేదు. లోపల మీరు సవరించుకోగలిగితే బయట ఆటోమాటిక్‌గా సవరింప బడుతుంది.

## మౌనంతో అద్భుతమైన మార్పులు

మౌనాన్ని మీరు ప్రాక్టీస్ చేస్తే మీలో ఏ ఒక్కరికి ప్రస్తుతం ఉన్నటువంటి బాధలు గ్యారంటీగా రెండు, మూడు నెలల్లో ఉండవు. బాధలు అంటే గుర్తుంచుకోండి, అందరికీ రోల్స్‌రాయిస్ కారు వచ్చేస్తుందా మాష్టారు అంటే నేనేం గ్యారంటీ యివ్వలేను. మీరు సుఖంగా ఉంటారు, అది గ్యారంటీ. ఇప్పుడున్నటువంటి ఆవేదన, సైకలాజికల్ ప్రెషర్స్ గ్యారంటీగా మీకుండవు.

పంచదార తిన్నాక తీపి ఎలా ఉంటుందో, గురువు యొక్క అనుగ్రహం గ్యారంటీగా మీ జీవితాల్ని మార్చివేస్తాయి. మార్పు నివ్వండి. మళ్ళా అక్కడ మీరు చాలా జాగ్రత్తగా గమనించుకోండి, మార్పు వస్తోన్నప్పుడు మానవ సహజం ఏమిటంటే మార్పుని ఇష్టపడం. గురువు యొక్క శక్తి మీ జీవితాలను ఒక తుఫాన్‌లో కొట్టేసినట్టు కొట్టేస్తుంది. చాలా తీవ్రగతిలో మారుస్తుంది.

గురువుగారు శ్రీరామశర్మ ఆచార్య చాలా అద్భుతమైనటువంటి ఉదాహరణ యిచ్చారు. ఎండిపోయినటువంటి ఆకు తుఫాన్ గాలిలో ఎలా పైకి లేచిపోతుందో, దానికి కంట్రోల్ వుండదు. ఇంక అది అలా పైకి లేచి పోతుంది. మీ జీవితాలు గూడా అలా పైకి లేస్తాయి. అక్కడ మీ కంట్రోల్‌లో ఏం ఉండదు. కాని అక్కడ మీరు ఏం చేయగలరు? ఎగురుతోన్నటువంటి ఆకు ఓ రాయిని పట్టుకోగలదు. గాలి పైకెత్తేస్తోంటే నేను ఎగర్నని రాయిని పట్టుకుని కూర్చోకండి. దేవతా విగ్రహాలు కూడా రాళ్ళే. విగ్రహాన్ని పట్టుకుని కూర్చోకండి. గురువుయొక్క భౌతికశరీరం కూడా రాయే, పట్టుకు కూర్చోకండి.

## యోగవిద్యకి, పరిస్థితులకు సంబంధం లేదు

మీరు ఏ స్థితిలో ఉన్నా యోగవిద్య నేర్చుకోవచ్చు. కబీరుదాసు బట్టలు అల్లేవాడు. రైదాసు చెప్పులు కుట్టేవాడు. మీరాబాయి యువరాణి. త్యాగరాజు, సక్కుబాయి, ఈ కాలంలోనే జీవించినటువంటి మన చివటం అమ్మ, మాల అవధూత పిచ్చమ్మ. ఒకావిడ కూరలమ్ముకునేది, ఇంకొకావిడ మాలపల్లిలోనే పుట్టింది, చదువు అదీ లేదు. ఆవిడ్ని గురించి కూడ మనం యోగవిద్య గురించి చెప్పుకునేటప్పుడు కబీరుదాసుతో పాటు తలుచుకుంటున్నాం. ఎందుకిది చెప్తున్నాను అంటే నాకు చదువు రాదు, నేను ఆ పుస్తకం చదవలేదు, నేను అది చేయలేదు, నేను యోగవిద్యకి అర్హురాలను కానేమో అనుకుంటే అది భ్రమ. యోగవిద్యకి అందరూ అర్హులే.

యోగవిద్య ముఖ్యంగా మనస్సుకి సంబంధించినది. మనస్సు కరెక్ట్‌గా ఒకానొక స్థితిలో ఉంటే మీరు చేసేది ప్రతిదీ యోగమే. ఆ మానసికస్థితి ఈ క్షణంలో తెచ్చుకోవచ్చు మీరు. నా మాట పూర్తయ్యే లోపల మీరు యోగులయిపోతారు. దాన్ని నిలబెట్టుకోండి. ఆ నిలబెట్టుకోవటానికి టైం పడుతుంది.

# ఈనాటి ప్రయోగం - రేపటి పరిణామాలు

నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి! ఆ అనుభూతికి మీరు ప్రయత్నించండి. అద్భుతమైనటువంటి అనుభూతి అది. అది ఒకసారి మీకు క్లిక్ అయిందంటే మీరు డాన్స్ చేస్తారు. అప్పుడు కంట్రోల్ చేయడం నా బాధ్యత. అప్పుడు మీరేం చేయలేరు. అది నేను చేయగలను. ఆ కంట్రోల్ యిచ్చేది ఆ గురువే. ఎలక్ట్రిసిటీ ప్రకృతిలో ఉన్నటువంటి శక్తి, అయస్కాంతము ప్రకృతిలో ఉన్నటువంటి శక్తి, లైట్ ప్రకృతిలో ఉన్నటువంటి శక్తి. వాటిని నేను సృష్టించలేను. కాని వాటి నియమాలు తెలుస్తే అవసరమైనప్పుడు వాటిని కావలసినట్టు ఉపయోగించుకోగలను.

ఇక్కడ నేను చేస్తోన్నటువంటి ప్రయోగం ఏమిటంటే, మీ జీవితాలలో ఆ అద్భుతమైనటువంటి గురుశక్తి అవతరణ జరిగితే - తప్పు చెప్పానేమో, జరిగిపోయింది. దాన్ని మీరు అనుభూతి చెందగలుగుతే దాంతో పాటు వచ్చేటటువంటి ఆ వైబ్రేషన్స్ మీకు తెలియకుండానే మీలో మార్పు తీసుకురావాలి.

*ఈనాటి వరకు భారతీయ ఆధ్యాత్మిక జగత్తులో నాకు తెలుసున్నటువంటి ప్రతీ గురువు, వాళ్ళ శిష్యులు కనీసం ఒక అయిదారేళ్ళు ఒక భావాత్మకమైనటువంటి బాధలో వెళ్ళాల్సి వచ్చింది. వివేకానందకాని, రామకృష్ణ పరమహంస కాని, వెంకయ్యస్వామికాని, చివటం అమ్మకాని, మాంపిచ్చమ్మకాని, ఒక అయిదారేళ్ళు ఒక విధంగా వాళ్ళు ఏమవుతారంటే భౌతిక జగత్తుతో సంబంధం పోయినట్టు తిరుగుతారు. అది మీకు రాకుండా చెయ్యాలి అని నా కోరిక. ఆ స్థితి రానివ్వను నేను. మీరు చెప్పినట్టు చేస్తే మీకు తెలీకుండానే ఆ మార్పు వస్తుంది. మీలో మార్పు వచ్చిందని బయటివాళ్ళు చెప్తారు, మీకు తెలీదు.*

ఇప్పుడు నేను చేసే ప్రయోగము, ఋషులు చేస్తోన్నటువంటి ప్రయోగము ఏమిటంటే ఎమోషనల్ కంట్రోల్ తప్పకుండా, భావావేశాలకు లోనవ్వకుండా సాధారణ దైనందిక జీవితం జీవిస్తూ, ఎవరి బాధ్యతలు వాళ్ళు నిర్వర్తిస్తూ కూడ అత్యున్నతమైనటు వంటి ఆధ్యాత్మికస్థాయికి ఎదిగేటట్టు చేయటం. కాని ఎదగాలి అంటే సినిమా చూస్తోన్నప్పుడు ఉండేటటువంటి ఏకాగ్రత, ఆ మానసిక స్థితి తెచ్చుకోండి. అది రాకుండా మాత్రం రాదు.

మీ సమస్యల్ని నన్ను అడగొద్దు అనడంలో నేను బాధ్యత నుంచి తప్పించుకోవటం లేదు. నన్ను అడగొద్దు అనడంలో కారణం ఏమిటంటే నాకు తెలుసు మీ బాధ. కాని నా కోరిక ఏంటీ అంటే మీ లోపల ఉన్నటువంటి గురువుని మీరు అడగ్గలుగుతే ఎంతో అద్భుతంగా ఉంటుంది. అప్పుడు రామకృష్ణ అక్కర్లే, శ్రీరామశర్మ ఆచార్య అక్కర్లే. మీ అంతర్యామి, మీ లోపలున్నటువంటి వాణ్ణి మీరు పట్టేసు కోగలుగుతే, అది నేను మీకు నేర్పగలుగుతే, మీరు ఇంకో పది మందికి నేర్పగలుగుతే ఆ సమాజం ఎంత శాంతంగా ఉంటుందో, ఎంత హాయిగా ఉంటుందో ఊహించుకోండి.

1. *నిరంతర గురుసాన్నిధ్య అనుభూతి ఒకసారి క్లిక్ అయిందంటే మీరు డాన్స్ చేస్తారు. అప్పుడు కంట్రోల్ చేయడం నా బాధ్యత.*
2. *ఈనాడు ఋషులు చేస్తోన్నటువంటి ప్రయోగము ఏమిటంటే ఎమోషనల్ కంట్రోల్ తప్పకుండా, భావావేశాలకు లోనవ్వకుండా సాధారణ దైనందిక జీవితం జీవిస్తూ, అత్యున్నతమైనటు ఆధ్యాత్మిక స్థాయికి తీసుకెళ్ళటం.*
3. *మీ లోపలున్నటువంటి అంతర్యామిని మీరు పట్టుకోగలుగుతే, మీరు ఇంకో పదిమందికి నేర్పగలుగుతే ఆ సమాజం ఎంత శాంతంగా ఉంటుందో, ఎంత హాయిగా ఉంటుందో ఊహించుకోండి.*
4. *పూర్వకాలం యోగవిద్య నేర్చుకుంటావా, సరే ఓ పది జన్మలు మౌనంగా ఉండవయ్యా తర్వాత చూద్దాం" అనేవారు. ఇప్పుడు ఋషుల దృష్టికోణం కూడా మారింది. ఆధ్యాత్మికతలో మొట్ట మొదటిసారిగా తొందర అనేది ప్రవేశ పెట్టబడింది.*
5. *ఇది వరకు అనేకసార్లు ప్రళయానికి లోనయిన పృథ్వి, ఈసారి ప్రళయానికి అతి చేరువగా వచ్చి తప్పించుకుంటుంది.*
6. *నేర్చుకోదల్చుకున్న వాళ్ళు అవగాహన చేసుకోదల్చుకున్న వాళ్ళు ప్రతీ టేప్‌ని కనీసం 15సార్లు వినండి.*
7. *రాత్రికి రాత్రి ఒక ఊరు సుధామానగర్‌గా మారిపోయింది. మీ జీవితాలను మార్చటం ఎంత వాళ్ళకి?*



నేను చెప్పదల్చుకున్నదేదో నాకు చాలా స్పష్టమైనటు వంటి అవగాహన ఉంది. కాని దాన్ని మీ వరకూ ఎలా తీసుకెళ్ళాలో అనే దాని గురించి గత రెండు సంవత్సరాల నుంచి నేను చాలా గందరగోళం పడుతున్నాను. మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్ళాలో నాకు చాలా స్పష్టమైనటువంటి అవగాహన ఉంది. మీలో ప్రతి ఒక్కళ్ళని మీ మీ స్థాయిని బట్టి ఈ జీవితంలో ఎంతవరకూ తీసుకెళ్ళవచ్చో గూడ నాకు అవగాహన ఉంది. కాని తొందరగా అక్కడకు తీసుకెళ్ళాలనే తొందరపాటు ఉంది నాకు. అది ఆధ్యాత్మిక జగత్తులో మొట్ట మొదటిసారి ప్రవేశపెట్టబడింది.

సాధారణంగా ఇది వరకు ఆధ్యాత్మికతలో తొందరేం లేదు. పైథాగరస్ "నేర్చుకుంటావా, సరే ఓ 5 ఏళ్ళు మౌనంగా ఉండు, తర్వాత చూద్దాం" అనేవాడు. లేదా "ఓ పది జన్మలు మౌనంగా ఉండవయ్యా, తరువాత చూద్దాం", పూర్వకాలం అలా ఉండేది. ఇప్పుడు ఆ ఋషుల యొక్క దృష్టి కోణం గూడా మారింది.

గుర్తుంచుకోండి, ఇలాంటి పరిస్థితి పృథ్వీమీద ఇది వరకు ఎప్పుడూ రాలేదు. కంపేర్ చేయటానికి ఏం లేదు. ఇది సైకిలింగ్ ప్రాసెస్సే కాదనటం లేదు కాని, ఈ సైకిలింగ్ ప్రొసెస్ స్పైరల్ మూమెంట్ (సర్పిలాకార గమనం)లో ఉంది. సర్పిలాకారం అంటే ఒక బిందువు నుంచి ఒక బిందువుకు, ఒక బిందువు నుంచి ఒక బిందువుకు గుండ్రంగా పైకి ఎక్కుతుంది. అంచేత ఆ బిందువులన్నీ ఒకేచోట ఉన్నట్టు ఉన్నా వాటి స్థాయిల్లో తేడా ఉంది.

ఇది వరకు అనేకసార్లు ప్రళయానికి లోనయినటువంటి పృథ్వి - ఇప్పుడు ప్రళయానికి అతి చేరువుగా ఉండి తప్పించు కోబోతున్నటు వంటి పృథ్వి! రాబోయే ప్రళయం నుంచి పృథ్వి గ్యారంటీగా తప్పించుకుంటుంది. అది కూడా గ్యారంటీగా మీ వల్లే. ఎవరి వల్లో కాదది. భారతదేశం మీద ఎవరైనా ఆక్రమణ చేస్తే, ఆ ఆక్రమణను మనం త్రిప్పికొట్టగలిగాం అంటే ఎవరి వల్ల త్రిప్పికొట్ట గలుగుతాం? మన మిలట్రీవాళ్ళ వల్లే. అంచేత ప్రళయానికి అతి చేరువగా ఉన్నటువంటి ఈ పృథ్విని మళ్ళీ మనం త్రిప్పి, దాన్ని కరక్ట్ ఫ్రేమ్‌వర్క్‌లోకి తీసుకురాగలుగుతాం అంటే మీ వల్లే. ఇంత తెలిసిన మీరు చేయలేకపోతే అసలు ఏమీ తెలీనివాళ్ళు ఏం చేస్తారు? మాష్టారు ఏదేదో చెప్పేస్తున్నారు అని కంగారు పడకండి. మీరేం చేయకండి. మీరేం చెయ్యాలి, మౌనంగా ఉండండి. ఆ నిరంతర మౌనాన్ని మీ జీవితంలోకి ప్రవేశించనివ్వండి.

చెప్పింది జాగ్రత్తగా వినండి. ప్రతీ టేప్‌ని కనీసం 15 సార్లు వినండి. ఇది ఒక ఆదేశం. నేర్చుకోదల్చుకున్న వాళ్ళు, విషయాన్ని అవగాహన చేసుకోదల్చుకున్నవాళ్ళు 15సార్లు కంటే తక్కువ వింటే అర్థం కాదు. ఇప్పుడు నేను చెప్పింది గూడా మీకు కొంచెం కొంచెం అర్థమయింది. కానీ నేను చాలా చెప్పాను. భవిష్యత్ ప్రణాళిక గురించి చెప్పాను, ఋషులు ఏం కోరుకుంటున్నారో చెప్పాను, పృథ్వి పరిస్థితి ఏం కాబోతుందో చెప్పాను, మీ పరిస్థితి ఏం కాబోతుందో చెప్పాను, మీరు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో కూడా చెప్పాను. జాగ్రత్తగా గమనించండి. ప్రతీ టేప్‌ని జాగ్రత్తగా వినండి.

మళ్ళీ మళ్ళీ నేను మిమ్మల్ని కోరుకునేది ఏమిటంటే మీ లోపల ఉన్నటువంటి గురువు దగ్గరకి వెళ్ళిపోండి. ఈ అవకాశాన్ని మీరు వదులుకుంటే మళ్ళా మీ దగ్గరకు వచ్చి స్పూన్ ఫీడింగ్ చేసేటటువంటి పరిస్థితి మరి రాదు. ఈ పరిస్థితుల్లో మళ్ళా మీరు మీ వ్యక్తిగతమైనటు వంటి ప్రోబ్లమ్స్ చర్చించాలి అనుకుంటే, నేను చెప్పింది మీకు ఇంకా అర్థం కాలేదు. నాకు తెలుసు మీ ప్రోబ్లమ్స్. నాకు తెలీక కాదు. అక్షరాల తెలుసు. ఏ కారణాల వల్ల ఆ ప్రోబ్లమ్స్ వచ్చాయో మీకు తెలీదు కాని, నాకు తెలుసు. ఒక విషయం ఏంటంటే ఆ ప్రోబ్లమ్ లేకపోతే మీరు ఇక్కడకు వచ్చేవారు కాదు. *అది అదృష్టమో, దురదృష్టమో మీరే నిర్ణయించుకోండి.* మరి అలాంటి ప్రోబ్లమ్ మిమ్మల్ని ఎక్కడకు తోస్తుంది, ఖచ్చితంగా మంచివైపు తోస్తుంది. దాన్ని తొయ్యనివ్వండి. కంగారుపడకండి.

రాత్రికి రాత్రి ఒక ఊరు సుధామానగర్‌గా మారిపోయింది. మీ జీవితాలను మార్చటం ఎంత నాళ్ళకి? వాళ్ళని మార్చ నివ్వండి. ఆ శక్తికి పూర్తిగా లొంగిపొండి. ఆ శక్తితో ప్రవహించండి. ఆ శక్తిలో, ఆ ప్రవాహంలో ఉండేటటువంటి ఆ తేలికతనాన్ని, ఆ ఆనందాన్ని, ఆ ఆత్మీయతను, ఆ ప్రేమను అనుభూతి చెందండి.

# ప్రకృతి యొక్క అనంతశక్తి ముందు మనమెంత?



మీ మానసికస్థితిలో మొట్టమొదట మీరు తెచ్చుకోవాల్సిన మార్పు ఏమిటంటే, నేచర్ ఈజ్ ఆల్‌వేస్ రైట్. ప్రకృతి ఎప్పుడూ రైటే. ప్రకృతిని మనం తల్లి అంటాం. తల్లి అనే కాదు, ప్రకృతి యొక్క శక్తిని మీరు అవగాహన చేసుకోవడం లేదు.

మొత్తం పృథ్వీ బరువెంత? ఊహించుకోండి. ఎన్ని లక్షల టన్నుల బరువో మీరు అంచనా వేయలేరు. దాన్ని ఏ ఆధారము లేకుండా సూర్యుడు తన చుట్టూ తిప్పుకోగలుగుతున్నాడు. అలాంటివి ఎన్ని గ్రహాలు? మానవజీవితాన్ని ప్రభావితం చేసేవి తొమ్మిది. మిగతా ఇతర గ్రహాలు ఉన్నాయి. అవి మన జీవితానికి ఉపయోగపడవు. మన గదిలో లైటు వేసుకుంటే మనకి ఉపయోగ పడుతుంది. కాని ప్రక్కింట్లో లైటు మనకి ఉపయోగపడదు. అలాగే అనేక ఇతర గ్రహాలు ఉన్నాయి. వాటి ఉపయోగాలు, ఉద్దేశ్యాలు వాటికున్నాయి.

ఈ తొమ్మిది గ్రహాలను తన చుట్టూ త్రిప్పుకొంటోన్నప్పుడు సూర్యుడు యొక్క శక్తిని మీరు అంచనా వేసుకోండి. అలా ఎన్నిసార్లు త్రిప్పుతున్నాడు, రెస్ట్ ఎంత పుచ్చుకుంటున్నాడు? సూర్యుడు కనీసం రెండు సెకన్లపాటు రెస్ట్ పుచ్చుకుంటే, మనకి చాలా హాయి. మనం ఎవరం ఉండం, పృథ్వే ఉండదు, గ్రహాలే ఉండవు, ఈ క్లాసులు, ఈ గందరగోళాలు ఉండవు. అంటే ఆ శక్తిని మీరు అంచనా వెయ్యండి. ఆ శక్తిలో ఒక భాగం మనం. మీరు ఏం చేస్తే ఆ శక్తికి విరుద్ధంగా చేయగలరో ఊహించుకోండి. ఏం చేయగలరు మీరు ఆ శక్తికి విరుద్ధంగా? సూర్యుడి యొక్క అంత అలౌకికమైనటువంటి, అద్భుతమైనటువంటి, మీరు ఊహించలేనటువంటి ఆ అద్భుతమైనటువంటి శక్తి ఈ విశాల సౌరకుటుంబాన్ని నడుపుతోంది. నేను సౌరకుటుంబం గురించే మాట్లాడుతున్నాను. ఇది కాక అసలు ఇంకా విశాలమైనటువంటి విశ్వశక్తి ఉంది. ఆ గెలాక్సీస్ అవీ, ఆ శక్తి ఏం నడిపిస్తోందో భగవంతుడికి తెలియాలి. ఆ సూర్యుడు దాన్లోని భాగమే.

కాని ఎంత నియమబద్ధంగా జీవిస్తాడు సూర్యుడు, అంత శక్తి వంతుడు! మీరు ఠంచన్‌గా ఎప్పుడు, ఏ క్షణంలో పృథ్వీనుంచి ఎంత దూరంలో ఉంటాడో, ఏ సంవత్సరంలో ఎక్కడుంటాడో, సూర్యగ్రహణం ఎప్పుడొస్తుందో, సూర్యుడికి-పృథ్వీకి మధ్య చంద్రుడెప్పుడు అడ్డు వస్తాడో మీరు ఠంచన్‌గా చెప్పొచ్చు. కాని మనం రేపు ఏం చేస్తామో మనకే తెలీదు. రేపు వరకు ఎందుకు, ఇప్పుడు మీకు మూడ్ ఆఫ్ అయిపోయింది అంటే యోగమూ లేదు ఏమీ లేదు పద పోదాం అంటారు. నెక్స్ట్ మూమెంట్‌లో ఏం చేస్తామో మనకే తెలీదు.

కాని ఇదంతా ఎందుకు చెప్పుకొస్తున్నానో అర్థం చేసుకోండి. ఆ విశాలమైనటువంటి సౌరకుటుంబంలో నియామకమైనటు వంటి శక్తి ముందు మన శక్తి ఎంత? ఇంక ఎందుకు నేనేదో మార్చగలనని అనుకోవటం? నేనేదో వీళ్ళ భవిష్యత్తు మార్చేయ గలను, నా భవిష్యత్తును మార్చేసుకోగలను అని ఎందుకు అహంకారాలు? నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. కొంచెం ఆ భావనని పరిపక్వస్థితికి తెచ్చుకోండి. యోగి మొట్టమొదట నేర్చుకోవాల్సింది నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.

1. ప్రకృతి యొక్క శక్తిని మీరు అవగాహన చేసుకోవడం లేదు.
2. లక్షలాది టన్నుల బరువుండే పృథ్విలాంటి అనేక గ్రహాల్ని తన చుట్టూ త్రిప్పుకొంటున్న సూర్యుడి శక్తికి విరుద్ధంగా మీరు ఏం చేయగలరు?
3. సూర్యుడులాంటి అనేక సౌరకుటుంబాలను నడిపిస్తున్న విశ్వశక్తి గురించి ఆ భగవంతుడికే తెలియాలి.
4. అంత శక్తివంతుడైన సూర్యుడు ఎప్పుడు ఎక్కడుంటాడో ఠంచన్‌గా చెప్పొచ్చు. మరి మన సంగతో?
5. విశాల సౌరకుటుంబంలో నియామకమైన శక్తి ముందు మన శక్తి ఎంత? ఎందుకు ఇంకా అహంకారాలు?
6. యోగి మొట్ట మొదట నేర్చుకోవలసింది - నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్.



## అకర్మణ్యత - బాధ్యతా రాహిత్యము

యోగవిద్యలో నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ (ప్రకృతే ఎల్లప్పుడూ రైట్) అనేసరికల్లా భారతదేశంలో ఏం చేశాం, పనులు చేయడం మానేశాం. ఎందుకూ పనికిరాని అకర్మణ్యత ఎక్కడైనా కనిపిస్తుందా అంటే భారతదేశంలో కన్పిస్తుంది. యోగసాధన చేసే యూత్ కంటే ఫుట్‌బాల్ ఆడే యూత్ కావాలన్నాడు. ఎవరు, వివేకానంద అన్నాడు. యోగసాధన చేసే యూత్ నాకొద్దన్నాడు. ఎందుకు? యోగసాధన అంటే నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్, పడుకో, గుర్రెట్టి పడుకో. కాని ఆకలేసినప్పుడు మాత్రం ప్రకృతే పెడుతుంది అని పడుకుని నిద్రపోడు. తిండి మాత్రం కావాలి. నేచరే నోట్లో తిండి పెడతుంది అని ఊరుకోవచ్చు కదా! అక్కడ మాత్రం వీడు ప్రయత్నిస్తాడు. మళ్ళా ఇష్టమైన తిండి దొరక్కపోతే కంచం విసిరేస్తాడు. అక్కడ కూడ నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్ అని దొరికింది తినొచ్చు కదా! మనల్ని మనం ఎలా మోసం చేసుకుంటామో, జాగ్రత్త!

అకర్మణ్యత, బాధ్యతా రాహిత్యము భారతీయుల్లో నరనరాల్లో పాతుకుపోయింది. దాన్ని మీరు సవరించుకోవడమే ఇక్కడ నేను ఖచ్చితంగా మీ నుంచి కోరుకునేది.

బాధ్యతా రాహిత్యము - స్టూడెంట్స్‌కి బాధ్యత లేదు. వాళ్ళు సబ్జెక్ట్ చదువుతారు, కంఠతా పడతారు, ప్రశ్నలు వేస్తారు, ఆన్సర్స్ వ్రాస్తారు, రాంకులు వస్తాయి. కానీ సైన్స్‌లో మన సైంటిఫిక్ డిస్కవరీ ఏదైనా ఉందా అంటే ఏమీ లేదు. చూడండి, ఏ భారతీయుడి పేరుంది? బాధ్యతారాహిత్యం, సబ్జెక్ట్ రాదు. విషయ పరిజ్ఞానం లేదు. అదే అన్ని విషయాల్లోను. ప్రతిదాంట్లోను అంతే.

వంటలు చేస్తాం, ఏ ఆహారాన్ని తింటే అది ఏ రోగానికి మంచిది అనేది ఇళ్ళల్లో ఎంతమందికి తెలును? వాళ్ళది ఎందుకు నేర్చుకోరు? బాధ్యతగా వంట వండటం అంటే అర్థం అదే. ఈ బాధ్యతా రాహిత్యాన్ని వదలండి. మన బుద్ధిని, మన సామర్థ్యాన్ని, మన జ్ఞానాన్ని పెంచుకుంటూ నేచర్ ఈజ్ ఆల్వేస్ రైట్. నేను ఏమీ మార్చుకోరను. ప్రకృతి నన్ను ఎక్కడుంచిందో అక్కడే ఉంటాను అనేది మొట్టమొదటి పాయింట్.

రెండవది ఏంటి, ప్రకృతి మీకు ఏం నేర్పుతోందో తెలుసుకోండి. దత్తస్వామి అవతార రహస్యం అదే. ప్రకృతిలో ఉన్నటు వంటి 24 శక్తులు, మీ శరీరంలోనూ ఆ 24 శక్తులు ఉన్నాయి. ఆ 24 శక్తుల్నే మనం ఏమని చెప్పుకుంటున్నాం? గాయత్రీ మంత్రం అని చెప్పు కుంటున్నాం. మరి ఇన్నేళ్ళ బట్టి గాయత్రీ మంత్రం గురించి మనం చర్చించుకుంటున్నాం. ఆ 24 శక్తులు మీ శరీరంలో ఎక్కడున్నాయి, ఎలా మీరు ఉపయోగించుకుంటున్నారో మీకు తెలుసా? బాధ్యతారాహిత్యం.

# యోగవిద్య యొక్క లక్ష్యము

యోగవిద్య ద్వారా మీకు అనుభూతిలోకి వచ్చేది, లేకపోతే మీరు సాధించవలసింది ఏమిటంటే ప్రపంచాన్ని ఏ శక్తి అయితే నడిపించు చున్నదో, దాన్ని భగవంతుడు అనండి - నమ్మకం ఉంటే ఆ పదం మీద, ప్రకృతి అనండి, లేదూ బుద్ధుడు చెప్పినట్టు అదొక మహాశూన్యం అనండి. పేరు గురించి గందరగోళం పడకండి. ఈ మొత్తం సృష్టిని, మొత్తం సృష్టిని - ఆ పదాన్ని మీరు చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. మొత్తం సృష్టిని అంటే భగవంతుడు కేవలం మానవజాతి కొరకు మాత్రమే లేడు. మీ ఉద్దేశ్యం అది, మీ కోసం వీళ్ళున్నారు అని. మీ



కోసం కూడా ఉన్నారు. మానవజాతి లేనంత మాత్రాన ఈ సృష్టి ఆగిపోదు. మీరు ఊహించుకోండి, మానవజాతి కేవలం పృథ్వీగ్రహము యొక్క ఉపరితలం మీద మాత్రమే ఉంది. భూమి లోపల లేదు, ఆకాశంలో లేదు. భూమియొక్క పైన మనం జీవిస్తున్నాం. నిజం చెప్పాలంటే భూమి అనే శరీరధారి ఉంటే మన శరీరం మీద బాక్టీరియాలు, జీవాణువులు ఎలా జీవిస్తున్నాయో అలా మనం పరాన్నభుక్కులుగా భూమి మీద ఆధారపడి జీవిస్తున్నాము. కాని ఈ సృష్టినంతా నియమించే టటువంటి ఒక శక్తి వున్నదే, ఆ శక్తిలో మనం కూడా ఒక భాగమే. ఎంత చిన్నవాళ్ళం అయినా ఎంత అల్పులం అయినా మనం గూడా ఆ సృష్టిలో ఒక భాగమే. యోగసాధన ఏం చెప్తోంది మీకు, మీరు కొంచెం ప్రయత్నించ గలుగుతే, కొంచెం అవగాహన్ని తెచ్చుకోగలుగుతే మీరు గూడా ఈ జగత్తును శాసిస్తున్నటు వంటి శక్తి యొక్క కార్యక్రమాల్లో పాలుపంచు కొనగలుగుతారు. యోగసాధన ఎందుకో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. యోగ సాధన మీలో అతీంద్రియ శక్తులు రావటానికి కాదు. అతీంద్రియ శక్తులు రావచ్చు. మీరు కలెక్టరు అయ్యారు అనగానే జిల్లాలో ఉన్నటువంటి మొత్తం పోలీస్ యంత్రాంగం మీ చేతిలోకి వస్తుంది. వాడు సాధన చేశాడు, దానికి కావలసిన IAS పరీక్ష వ్రాశాడు. నేర్చుకున్నాడు, మ్యాజిక్కులు వచ్చాయి,

1. ప్రపంచాన్ని నడిపిస్తున్న శక్తి యోగవిద్య ద్వారా అనుభూతిలోకి వస్తుంది.
2. భగవంతుడు కేవలం మానవజాతి కొరకు మాత్రమే లేడు.
3. భూమి అనే శరీరధారి ఉంటే, ఆ శరీరం మీద ఉండే బాక్టీరియా లాంటి వాళ్ళం మనం.
4. ఎంత అల్పులం అయినప్పటికీ యోగవిద్య ద్వారా ఈ జగత్తును శాసిస్తున్నటువంటి శక్తియొక్క కార్యక్రమాల్లో పాలుపంచుకొనగలుగుతాం.
5. యోగసాధన మీలో అతీంద్రియ శక్తులు రావటానికి కాదు.
6. యోగ సాధన వల్ల వచ్చే దివ్యశక్తుల్ని మీ కోసం ఉపయోగించుకుంటే మీరు మహాపరాధం చేసిన వాళ్ళవుతారు.
7. యోగసాధన ద్వారా విశాలమైనటువంటి ప్రకృతిలో ఒక అభిన్న అంగంగా మారాలి.
8. ప్రకృతియొక్క అభిన్న అంగానివి కనుక ప్రకృతియొక్క శక్తి అంతా నీదే. కాని ప్రకృతి దేని కోసం ఉపయోగిస్తోందో, దాని కోసం ఉపయోగించండి.



జిల్లా పోలీస్ యంత్రాంగం అంతా అతని చేతిలోకి వచ్చింది. అలాగే మీరు యోగసాధన చేస్తోన్నందువలన ప్రకృతిలో ఉండే టటువంటి అనేక దివ్యశక్తులు మీ వశంలోకి రావచ్చు. కాని పోలీస్ యంత్రాంగం అంతా కలెక్టర్ చేతిలో ఉంది కదా అని, పోలీసుల్ని నా యింట్లో అంట్లు తోమండి అంటే కుదరదు. రెండో రోజు పేపర్‌కి ఎక్కుతారు, మూడో రోజు డిస్మిస్ అంటారు.

అలాగే యోగశక్తులు మీ కోసం కాదు. ఆ అపోహ మీరు తొలగించుకోవాలి. యోగసాధన వల్ల వచ్చేటటువంటి శక్తులు ఏవైనా ఉంటే వాటిని మీ కోసం ఉపయోగించుకుంటే మీరు మహాపరాధం చేసిన వాళ్ళవుతారు. కాని మనం యోగసాధన ఎందుకు చేస్తాం, నా రోగాలు పోవాలి, నా బాధలు పోవాలి. పోతాయి, అది వేరే విషయం. కలెక్టరుగారి అబ్బాయి వచ్చాడంటే వాడికి ఆటోమాటిక్‌గా మర్యాద వస్తుంది. వాడేం చెప్పుకోనక్కర్లేదు. కాని అది ఎందుకు వచ్చింది అంటే ఆ పేరుతో పాటు ఉన్నటువంటి సాన్నిహిత్యం వల్ల వచ్చింది. అలాగే యోగసాధన చేస్తున్నారు గనక, ప్రకృతి యొక్క శక్తులకి అనుకూలంగా మీరు జీవిస్తున్నారు గనక, సహజంగానే మీలో ఉన్నటువంటి చాలా అసమానతలు సెట్ కావచ్చు. కాని దానికోసం యోగసాధన చేయకండి.

కాని మీరు సాయిబాబా చరిత్ర తెరవండి, వెంకటేశ్వరస్వామి చరిత్ర తీయండి, ప్రతీచోటా ఏంటంటే నాకీ బాధలు పోయాయి, నాకీ కష్టాలు పోయాయి! దాని కోసమే వాళ్ళు అవతరించినట్టు! మీకు తలనొప్పి పోగొట్టటానికి పాపం హిమాలయాలనుంచి, ***శివావతారం అయినటువంటి షిర్డీసాయికాని, సత్యసాయికాని ఎందుకు వచ్చారు అంటే మీ తలనొప్పి పోగొట్టటానికి.*** ఆ తలనొప్పి ఎందుకొచ్చింది అంటే మీరు చేసిన వెధవ పనుల వల్ల. మనం చేసిన మంచి పనుల వల్లేంరాదది. మీరేమో విచ్చలవిడిగా, జీవించకూడని విధానంలో జీవించి గందరగోళం పడితే, ఆ యోగిపుంగవుడేమో మీకు దాన్ని సవరించాలి! ఆ స్థితిలోంచి బయటపడండి.

కేన్సరుతో బాధపడుతున్నాడు రామకృష్ణ పరమహంస. థ్రోట్ కేన్సర్. ఆహారం తీసుకొని కొన్ని నెలలయింది. గొంతుకనొప్పి, ఏం చేయలేడు. ఆయన ద్వారా వ్యాధి నివారణ పొందినవాళ్ళు చాలామంది ఉన్నారు. వివేకానంద అడిగాడు, "అమ్మ-కాళికాదేవి మీ మాట వింటుంది కదా! అమ్మా నేనేం తినలేకపోతున్నాను, చాలా రోజులయింది అసలు మంచి నీళ్ళు గుటకవేసి అని ఒక్కసారి అమ్మతో చెప్పు. అడుగుతానన్నాడు. ఎంత సింపుల్, అసలు రామకృష్ణ పరమహంస యొక్క జీవిత చరిత్ర మీరు చదువుతే, నిజంగా ఒక యోగి ఎంత బాలత్వం, ఆ మాట కరెక్ట్ అవునో కాదో నాకు తెలీదు కాని, ఆ భావం అర్థమయింది కదా! ఇన్నోసెన్స్, అమాయకత్వం, చిన్నపిల్లవాడి అమాయకత్వం. అడుగుతానన్నాడు, అంతే తప్ప నువ్వెవడివి నాకు చెప్పటానికి, నువు నా శిష్యుడివి అనేం అనలేదు. శారదామాత, వివేకానంద చాలారోజుల తర్వాత ఆ రోజు సుఖంగా నిద్ర పోయార్ట. ఎంచేతంటే ఈయన అడిగేక ఆవిడ కాదనే ప్రసక్తే లేదు కదా! రామకృష్ణ పరమహంస అడిగేక నో అనే ప్రసక్తే లేదక్కడ. అంచేత హాయిగా నిద్రపోయార్ట వాళ్ళు.

రెండోరోజు ప్రొద్దున్న వివేకానంద, శారదామాత చాలా ఆనందంగా రామకృష్ణ పరమహంస దగ్గరికి వెళ్ళారు. "అడిగారా?" అడిగానన్నాడు. మరి ఆ పాటికే తగ్గిపోయి ఉండాలి కదా! అమ్మతో చెప్పింతర్వాత ఎంతసేపు ఉంటుంది? "అడిగాను, ఇంతమంది నోళ్ళతో నువ్వు తింటున్నావు కదా! ఇంక నీ నోరుతో కూడా తినాలా అని అడిగింది" అన్నాడు. షేపులు మారి పోయాయి ఇద్దరికీను.

యోగము, కొంచెం ఆ మానసికస్థితిని అర్థం చేసుకోండి. మీ కోసం కాదు యోగము. భగవంతుడు మీ కోసం తన శక్తుల్ని ధారపోస్తే, శక్తి ఉంది కదా అని పూజచేసిన వాడికి మాత్రమే వరాలిచ్చి, పూజచేయనివాడ్ని పాపం గంగలో పడేస్తే, ఇంక వాడి యొక్క Justice న్యాయము - భగవంతుడియొక్క నాయ్యానికి ఇంక విలువ ఎక్కడుంది? లేదు.

కాని మీరు భగవంతుడిలోనే ఐక్యం అయిపోయారనుకోండి, మా స్టూడెంట్స్, నా దగ్గర కెమిస్ట్రీ చదువుతారు. రేపు కెమిస్ట్రీ లెక్చరర్ అయి మా డిపార్ట్‌మెంట్‌లోకే రావచ్చు. వాళ్ళూ లెక్చరర్స్, నేనూ లెక్చరరే. మీరు ఆ స్థితికి రావచ్చు. కాని వాడు ఆ స్థితికి వచ్చాక ఇంక వాడు స్టూడెంట్ కాదు. స్టూడెంట్ లాంటి కోరికలు, స్టూడెంటులాగ ప్రవర్తిస్తే ప్రిన్సిపాల్ పిలిచి "ఏం నాయనా! నువ్వు టీ షర్ట్ వేసుకొచ్చావు, గోచీ పెట్టుకొచ్చావు, కాలేజీకి అలా రాకూడదు, లెక్చరర్ హుందాగా రావాలి, వచ్చేచోటుని బట్టి నీ డ్రస్సు ఉండాలి" అని చెప్తాడు కదా!

ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే యోగవిద్య సాధన మీ

కోసం/మీరు చేసుకోవడం లేదని మొట్టమొదట మీరు అర్థం చేసుకోవాలి. మరి ఎందుకు చేయాలి? ఈ విశాలమైనటువంటి ప్రకృతి యొక్క శక్తిలో మీరు కూడ ఒక అభిన్న అంగంగా మారిపోవాలి. అది మీరు నేర్చుకోవాలి. అందుకు అలా మీరు మారాలి. అలా మారితే ప్రకృతియొక్క శక్తి అంతా మీ దగ్గర ఉంటుంది. ప్రకృతిలో అనంతమైన సంపద ఉంది కనక ఆ అనంతమైన సంపద మీది కూడా అవుతుంది. మీది మాత్రమే అవదు. ఆ మాటల్లోని తేడా అర్థం చేసుకోండి. గాలి ప్రకృతిలోని సంపద. దాన్ని నాది అంటే ఎలా కుదురుతుంది. ఈ భావన మీరు అర్థం చేసుకోండి, కేవలము మీ కొరకు మీరు యోగసాధన చేసుకోవడం లేదు.

మరి ఎవరికోసం యోగసాధన చేస్తున్నారు? మీరు ప్రకృతిలో భాగంగా వెళ్ళిపోవడానికి.

*అఖండ మండలాకారం*
*వ్యాప్తం యేన చరాచరమ్*
*యత్పదం దర్శితం యేన*
*తస్మైశ్రీ గురవేనమః*

ఈ అఖండమైనటువంటి ప్రకృతిలో నేను కూడ ఒక అభిన్న అంగాన్నే. నువ్వూ ప్రకృతియొక్క అభిన్న అంగానివి కనుక ప్రకృతియొక్క శక్తి అంతా నీదే. కాని ప్రకృతి దేనికోసం ఉపయోగిస్తోందో, దాని కోసం ఉపయోగించండి. సాధనలో ఈ మానసిక స్థితి తెచ్చుకోండి.

నేను గాయత్రీ చేశాను కనక నాకేం లాభం అయింది, నేను సూర్యనమస్కారాలు చేశాను కనక నాకేం లాభం అయింది? ఊహూ మీరు ప్రకృతికి ఎంత అనుగుణ్యంగా మారగలిగారు అన్నది నేర్చుకోండి.

## యోగవిద్యకి ఎంట్రన్స్ టెస్ట్

ఋషుల యొక్క తపఃశక్తి ఈ రోజులలో ప్రతి ఒక్కడి దగ్గరికి వచ్చి తలుపుకొట్టి మరీ పిలుస్తోంది. తలుపు కొడుతోంది అని ఎలా తెలుస్తుంది మాస్టారు? భక్తుల చరిత్ర చదవండి, మీకు తెలుస్తుంది. కుటుంబంలో భరించరాని ఆవేదనలు ఉంటే మీకు తలుపులు తెరుచుకుంటున్నాయి అనేదానికి అదొక నిదర్శనం.

ఇంకొక క్రైసిస్ వస్తుంది - ఇంక ఎవ్వరూ మిమ్మల్ని ఆదుకోవటం లేదు, ఎవ్వరూ మిమ్మల్ని కాపాడటం లేదు, మిమ్మల్ని రక్షించేవాడు ఎవడూ లేడు, మీ జీవితం అంతా ఇంక అంధకారమయం కాబోతోంది అనే ఫీలింగ్ మీకు వస్తే, మీరు కరెక్ట్ లింక్‌లో ఉన్నారు. అందరూ ఆ స్థితిలోనే వచ్చారు. ప్రతి ఒక్కడూ ఆ స్థితిలోనే భగవంతుడి యొక్క ద్వారాలను తెరుచుకున్నాడు.

బుద్ధుడి జీవితంలో గూడా అంతే. కాని అతని క్రైసిస్ అద్భుతమైనటు వంటి క్రైసిస్. ఆ క్రైసిస్ ప్రతీరోజు మన జీవితంలో వస్తుంది కాని, మనం ఆ క్రైసిస్‌ని గుర్తించం. ఓ ముసలాణ్ణి చూస్తాం. మనం గూడా ముసలాళ్ళం అయిపోయి అలాంటి పరిస్థితిల్లో ఉంటాం అని ఆలోచించం. ఓ రోగగ్రస్తుణ్ణి చూస్తాం, ఎప్పుడో అప్పుడు మనకి రోగం వస్తుందని ఆలోచించం. చచ్చిపోయిన వాణ్ణి చూస్తాం, మనం గూడా గ్యారంటీగా చచ్చిపోతాం అని ఆలోచించం. జీవితంలో చచ్చిపోవడమొకటే గ్యారంటీగా జరిగే సంఘటన. కాని ఆ క్రైసిస్ మనల్ని కదపలేదు. తామరాకుమీద నీటిబొట్టులాగ ఏదీ అంటదు. *అసలు మనం పెద్ద యోగులం.* భయపడాల్సినచోట అస్సలు భయపడం. మృత్యువు అంటే ఎంత గడగడలాడాలి మనం! మొన్న ఈ మధ్యనే ఒక వ్యక్తిని కలిసాన్నేను. ఆయన అద్భుతమైన మాట వాడాడు. మరణోత్సవం అన్నాడాయన. మరణం కూడ ఒక ఉత్సవం లాగ జరుపుకోవాలి అనేమాట వాడాడాయన. అంటే ఏ స్థాయికి ఆ వ్యక్తి ఎదిగాడో!



## స్వర్ణయుగ అభిలాషులకు సువర్ణ అవకాశం

అనేకమంది భవిష్యత్ ద్రష్టలు గత ఆరు శతాబ్దాల నుంచి ఈ రానున్న రెండు సంవత్సరాలలో (15 నెలలలో) అనేక అద్భుతాలు జరుగనున్నాయి అని తెలుపుతున్నారు. ప్రకృతి ఎంత అనుకూలించినా, వాతావరణం ఎంత సహాయకారిగా ఉన్నా, మానవ ప్రయత్నం లేకపోతే కాలపురుషుడు తాను సాధించదలచిన మార్పులను సాధించటానికి అనేక కఠిన చ[illegible] తీసుకోవలసి ఉంటుంది. అలా కాకుండా సమస్త మానవాళి ప్రేమతో, ఆనందంతో రాబోయే నూతన మార్పులను పరిపూర్ణ ఆదరణతో స్వీకరిస్తే మహాకాలునికి, అతని అనుచరులకు మార్గం సుగమం అవుతుంది.

21వ శతాబ్దం - ఉజ్వల భవిష్యత్తు అని చాటి చెప్పిన పూజ్య గురుదేవుల భవిష్యత్ కథనం మూడు లక్ష్యాలను సాధిం[illegible]బం వల్ల సాధ్యమవుతుంది.

1. *వసుధైక కుటుంబం* : ఏ విధమైన భౌగోళిక ఎల్లలు లేకుండా పృథ్వి అంతా ఒకే రాష్ట్రంగా జీవించగలగటం.
2. *ఒకే ధర్మము* : లక్ష్యశుద్ధి కలిగిన మానవులందరికి ఒకే గమ్యం తెల్పగలగటం.
3. *ఒకే భాష*

- డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ
MSc., Ph.D.,

కాలపురుషుని పిలుపును ఇంటింటికి చేరవేస్తూ
నూతన యుగ నిర్మాణంలో పాలు పంచుకుని
ఋషుల సంతతి వారమని,
భరతమాత ముద్దు బిడ్డలమని
గర్వంగా చెప్పుకోవాలని ఉవ్విళ్ళూరే
అమృత పుత్రులారా రండి!
స్వర్ణయుగపు ఆహ్వానాన్ని అందుకోండి.

స్వర్ణయుగము పత్రికకు
ఒక సంవత్సర చందాదారుని
లేదా
ఇద్దరు అర్థ సంవత్సర
చందాదారులను చేర్పించి
సమ్మోహన సందేశాలతో ఉన్న

**మాస్టారి ఆడియోకేసెటను**
**బహుమతిగా పొందండి**

ఒక చేతిలో స్వర్ణయుగము పత్రిక
రెండవ చేతిలో మాస్టారి ఆడియోకేసెట్‌లతో
సవ్యసాచులుగా మారండి

ఈ అవకాశం
1-8-98 నుండి
14-10-98 వరకూ మాత్రమే

గమనిక :
1. స్వర్ణయుగము చందాదారులను చేర్పించే వారికి మాత్రమే ఈ అవకాశం.
2. చందాదారులకు కేసెట్లు పంపబడవు.
3. మీరు పంపించే ప్రతి చందాతోపాటు మీ పేరు. మీ చందాకు ఇవ్వబడిన రిజిస్టర్ నెంబరు తెలియజేయవలెను. రిజిస్టర్ నెంబర్ మీకు పంపించే పత్రిక అడ్రసుపైన ఉంటుంది. ఉదా॥ 9901 A-7.